PRESENTED BY
GUMPARTHI RA...IAH
in memory of my Late ...
SRI GVRS SUBRAHMANYAM
H NO 6-12-569
NAYUDUPET ...
NELLORE DIST. A...

శ్రీరస్తు.

కళాపూర్ణోదయము.

పింగళి సూరనామాత్యప్రణీతము.

బ్రహ్మశ్రీ, శతావధాని
పురాణం. సూర్యనారాయణతీర్థులవారిచేఁ
బరిశోధితము.

నావిళ్ల-రామస్వామిశాస్త్రులు
అండ్ సన్సు వారిచేఁ
ప్రకాశితము.

తండియార్పేట, చెన్నపురి.

1910.

All Rights Reserved.

THE INDIA PRINTING WORKS, MADRAS.

PLAC'D ON THE SHELF
Date 1-9-95

035,1ʻJ60,1
E10

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE,
Acc. No 23812
Date
TIRUPATI.

భూమిక.

ఈకళాపూర్ణోదయ మనుకల్పితప్రబంధమును సహృదయహృదయానురంజకముగా నపూర్వకథాకథనవైచిత్రీధుర్యంబుగా శృంగారాదిరసములను దత్తముచితభంగిని బొందుపఱచి మంచిశైలిని రచించి తనపాండిత్యమును బుద్ధిచాతురిని లోకుల కత్యాశ్చర్యం బగునట్లుగా వెల్లడిచేసినమహానుభావుఁడు పింగళి, సూరన యనుమహాకవి. ఈతఁడు రచించినగ్రంథములలో నెల్ల నిదియే ముఖ్యమైనది.

ఈకవి కృష్ణదేవరాయలయాస్థానములోనికవీశ్వరులలో నొకఁ డని కొందఱందురు గాని యది సరి గాదు. ఈయన నంద్యాలసంస్థానాధిపతి యైనకృష్ణరాజునాస్థానములో నున్నవాఁ డని గ్రంథమే చాటుచున్నది. కృష్ణదేవరాయలు 1530 వ సంవత్సరమున మృతి నొందె ననియును, నంద్యాలకృష్ణరాజునకు 1560 ప్రాంతముల నీగ్రంథము కృతి యీఁబడి యుండె ననియు మ-రా-శ్రీ, కందుకూరి-వీరేశలింగముపంతులవారియాంధ్రకవులచరిత్ర నుడువుచున్నది.


తెలుఁగుప్రబంధములలోఁ బ్రాముఖ్యతను గన్నయీప్రబంధమును ముద్రింపింపవలయు నని మేము చాలాదినములనుండి కృతప్రయత్నుల మయ్యును నితరగ్రంథములఁ గొన్నిఁటిని ముద్రింపించి పిమ్మట దీని ముద్రింపింత మనుకొనుచుండఁగా నింతట శ్రీమత్పిఠాపురసంస్థానప్రభువు లగు శ్రీరాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావు బహదరువారీగ్రంథముద్రణకుఁ దగినధనసహాయ మొనర్చి మా కెంతయుఁ బ్రోత్సాహము గలిగించినందున నిప్పటికి దీనిని 1888 వ సంవత్సరమున ముద్రిత మైనయొక్కప్రతినే యాధారముగాఁ జేసికొని వీలయినంతవఱకు సవరించి ముద్రింపించితిమి. ముద్రణావస్థలోఁ దటస్థించినలోపము లెవ్వి యైననున్నచో "గచ్ఛతః స్ఖలనం క్వాపి" యన్నన్యాయము తా మెఱిఁగినదియే కనుక మన్నింపవలయు నని చదువరులఁ బ్రార్థించుచు మ మ్మింకను నుద్గ్రంథముల ముద్రింపించుచుండుట కై ప్రోత్సాహము గలిగించుచుందురు గాక యని శ్రీవారికిఁ గృతజ్ఞతాసూచకముగా ననేకధన్యవాదములఁ జేయుచున్నారము.

ఈగ్రంథముపై శ్రీమైసూరుమహారాజావారికాలేజీలో హిస్టరీప్రొఫెస రగు మ-రా-రా-శ్రీ, కట్టమంచి- రామలింగారెడ్డి ఎమ్, ఏ. గారు వ్రాసినవిపుల మగు విమర్శనము కొలఁదిదినములలోనే ముద్రించి కళాపూర్ణోదయపాఠకమహాశయుల కందింతుము.

ఇట్లు భాషాసేవకులు,

వావిళ్ల- రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

ఏతద్గ్రంథస్థనామావళి.



పూర్వకథ. *

1 కలభాషిణి (కథానాయిక).
2 నారదుఁడు.
3 మణికంధరుఁడు (నారదశిష్యుఁడు).
4 రంభానలకూబరులు.
5 కృష్ణుఁడు-మొ.
6 మణిస్తంభుఁడు.
7 దేవలోకపుచిలుక.
8 ఇంద్రుఁడు.
9 మృగేంద్రవాహన.
10 మాయారంభ.
11 మాయానలకూబరుఁడు.
12 సుగాత్రి (సుముఖాసత్తి).
13 శాలీనుఁడు (మణిస్తంభుఁడు).
14 అలఘువ్రతుఁడు (మళయాళపుబ్రాహ్మణుఁడు).
15 మణికంధరహారము.

ఉత్తరకథ. *

1 కళాపూర్ణుఁడు (కథానాయకుఁడు).
2 మధురలాలస (నాయిక).
3 బ్రహ్మ.
4 సరస్వతి.
5 మదాశయుఁడు (నాయికతండ్రి).
6 రూపానుభూతి (నాయికతల్లి).
7 అభినవకౌముది (గంధర్వస్త్రీ).
8 ప్రథమాంగమాదులునలుగురు (మంత్రులు).
9 స్వభావుఁడు (సిద్ధుఁడు).
10 సత్వదాత్ముఁడు.
11 దత్తాత్రేయుఁడు.
12 యజ్ఞశర్మ.
13 దేవవిమానము.

* ఈగ్రంథమందలి మొదటినాలుగాశ్వాసములు పూర్వకథగను దక్కినవి యుత్తరకథగను సూచించునది.



శ్రీరస్తు.

ఓం నమః కామేశ్వర్యై.

కళాపూర్ణోదయము.



పీఠిక.



లావణ్యానతికుచద్వితయకాశ్మీరప్రభాచారువ
క్షోలంకారమణిప్రకాండము నవీనార్కాంశుగా సన్మనో
నాళీకావిరతప్రభాత మగుచున్ భాసిల్లుతత్త్వంబు నం
ద్యాలశ్రీనరసింహకృష్ణవిభు నిత్యశ్రీయుతుం జేయుతన్. 1

చ. ప్రమదవిలాసనర్తనవిభాసురగోపకిశోరమూర్తితోఁ
దమ కిలువేలు పై వెలయుతాండవకృష్ణపదాబ్జసేవ ను
త్తమతనయాదిసంపదలు తామరతంపర లై ప్రవర్ధిలన్
రమణఁ దనర్చుఁ గావుత ధరన్ నరసింగయకృష్ణుఁ డెంతయున్. 2

మ. వలకేల్ దాపలికిం గుచస్తబకసేవాలోలతం బోవ డాఁ
పలికేల్ సిగ్గున మాన్ప నల్క నది తత్పార్శ్వంపులేఁజెక్కుఁ గో
మలపాదంబును ముట్టుచున్ వలచుబ్రహ్మాం బర్ధనారీశ్వరుం
డెలమిన్ నిత్యముఁ బ్రోచుఁ గృష్ణవసుధాధీశున్ నృసింహాత్మజున్. 3

చ. అనయము ప్రేమ సంధిలఁగ నాస్యచతుష్టయయోగపద్యచుం
బనఘనకాంతుఁ బోలె నిగమంబులపేరిట నాల్గురూపులం
దనరెడుభార్యమాట జనదాఁటక సృష్టి యొనర్చువారిజా
సనుఁడు నృసింహకృష్ణవిభుఁ జాలఁ జిరాయువుఁ జేయుఁ గావుతన్. 4

చ. ఒనరఁగ నూర్ధ్వలోకమున • నుండి ధరిత్రికి డిగ్గు గంగకున్
మనసిజవైరిమౌళియు హి • మక్షితిభృత్కటకంబువోలె శో
భనరసభవ్యకావ్యమయ • భారతికిన్ వసతిస్థలంబు లై
తనరెడువామలూరుభవ • తాపసు సాత్యవతేయుఁ దెల్పెదన్. 5

చ. పలుకఁ దలంప దవ్వు లగు • భారతరామకథార్థముల్ విభా
సిలఁగ నరంటిపం డొలిచి • చేతికి నిచ్చినరీతి నాంధ్రవా
క్సులలితశక్తి నందఱకు • సుప్రథితంబులు చేసినట్టిధ
న్యుల నుతియింతు నన్నయబు • ధోత్తముఁ దిక్కన నెఱ్ఱసత్కవిన్. 6

ఉ. మెచ్చి యొకింత గౌరవము • మెచ్చక యుండి లఘుత్వలేశమున్
దెచ్చుటకున్ సమర్థులె కృ • తిక్రియకుం గుకవిత్వగర్వితుల్
తచ్చరితం బుపేక్ష కుచి • తం బగుఁ గాక నగంగ నైన వా
క్రుచ్చి యజాగళస్తనస • గోత్రుల వారల నెన్న నేటికిన్. 7

సీ. విశ్రాంతి విరతి గా • వింపక సారవ, త్సాహిత్యసామన • స్యంబు లెఱిఁగి
సమయంబు దప్పక • శ్రవణకఠోరంబు, లైనశబ్దముల న • త్యాకులాత్మఁ
జేయక సత్పరి • చితసుకుమారవా, క్సరళితాభిప్రాయఁ • గా నొనర్చి
పదబంధశిథిలతఁ • బాటిల్లఁగానీక, యేచందములయందు • నేమఱిలక

ఆ. పరఁగుకవియు దోహ • కరుఁడును యశము దు, గ్ధమును బడయు నట్లు • గానినాఁడు
కృతి దురాప మొదవు • కీర్తియుఁ బాలు సీ,కుంట గాదు హాస • యోగ్యుఁ జేయు.

వ. అని యిష్టదేవతాప్రార్థనంబుఁ గావించి సుకవుల సేవించి కుకవు లుపేక్షాపా
త్రదండ్యు లగుట భావించి సకలలక్షణలక్షితం బైనమహాప్రబంధంబు కీర్తికార
ణం బనియు నితరం బపహాసకారణం బనియు నూహించి యెద్దియేనియు నొ
క్కసరసప్రబంధనిబంధనంబునకు జాతకౌతూహలుండ నై యుండునంత. 9

సీ. తనకీర్తి సకలది • గ్దంతిదంతానంత, కాంతిపంక్తికిఁ జెలి • కత్తె గాఁగఁ
దనప్రతాపంబు మా • ర్తండమండలచండి, మోపదేశమునకు • నొజ్జ గాఁగఁ
దననీతిపస యుగం • ధరభట్టిచాణక్య, ఘనచాతురికి నిద • ర్శనము గాఁగఁ
దనవిలాసంబు కం • దర్పేంద్రనందన, వార్తకు ఖండన • వాది గాఁగ

తే. వెలయుమనుమార్గవర్తనా • విరతవిహిత, ధరణిపరిపాలనాపరి • స్ఫురితరాజ్య
వైభవుండు నృసింహభూ • వరసుతుండు, జిష్ణుతుల్యుండు నంద్యాల • కృష్ణవిభుఁడు.

వ. అనర్ఘ్యమణిమయాభరణకిర్మ్మీరితదిగంతరుండును, గంధసారకస్తూరికాద్యను
లేపసౌరభసంవాసితపర్యంతభాగుండు నగుచుం జెలువు మీఱు కొలువుకూటంబు
న గురుశుక్రనీతిచాతురీవిఖ్యాతవంచనాచుంచుపంచాంగనయజయాతిశయభూ
షితశేముషీవిశేషవైయాత్యు లగునమాత్యులును, సదనూచానసంప్రదాయసి
ద్ధాధ్యయనశుద్ధిగరిమపరిపూర్ణశక్తివిభ్రాజమాననానావేదమంత్రతంత్రసంతా

యమానశాంతికర్మదూరవారితదైవికాత్యాహితు లగుపురోహితులును, కాణా
దకాపిల గౌతమీయ జైమినీయ వైయాసికపాతంజలతంత్రరాద్ధాంతపూర్వపక్ష
వైపరీత్యకరణచణయుక్తికల్పనానల్పకల్పితప్రతివాదిబుద్ధివిధ్వంసు లగువిద్వాం
సులును, బ్రాహ్మపాద్మవారాహవైష్ణవమాత్స్యమార్కండేయభాగవతబ్రహ్మ
కైవర్తకౌర్మగారుడస్కాందాది నిఖిలపురాణకథాకథనపాండిత్యపరితోషితాంత
ర్వాణికు లగుపౌరాణికులును,ఆశుమధురచిత్రవిస్తారకవితావిజృంభణస్తంభితబా
ణభవభూతికాళిదాసముఖ్యవిఖ్యాతిగౌరవు లగుకవులును, బహువిధపురాతనజ్యో
తిష సిద్ధాంతసంఘర్షనిశితమతిచతురిమసమధిగతకళాకాష్ఠానిమేషాదిసూక్ష్మసూ
క్ష్మతరసూక్ష్మతమకాలకలనాకౌశలప్రకాశకీర్తికు లగుమౌహూర్తికులును, ధ
న్వంతరిదస్రచరకప్రముఖనిఖిలాద్యవైద్యవైశారద్యదృష్టాంతభాజ నాయుర్వేద
వేదిత్వవైభవాలంకారు లగునగదంకారులును, విశ్వావసుతుంబురునారదాంజ
నేయభరతమతంగకోహళదత్తిలప్రభృతిగాంధర్వకౌశలగౌరవస్మరణగానమాధు
రీధురీణతాప్రీణితబుధశ్రేణికు లగువైణికులును, రూపలావణ్యవిభ్రమవిలాసవి
భవవిస్మాపితవివిధజనస్వాంత లగువారకాంతలును, నిరంతరపరిణతబహువిధప్ర
హారవ్రణకిణగణకాఠిన్యఖండితకంకటాపేక్షవక్షోవిభాగజోఘుష్యమాణశౌర్య
సాహసోద్భటు లగుభటులును, యథోచితప్రదేశవర్తు లగుచుం గొలువ వేత్ర
హస్తజనసమాఖ్యాసందర్శితసామంతకుమారుల సేవలు కటాక్షహాసభాషణా
దుల నాదరింపుచు గీతవాద్యతాళానువర్తినర్తకీనర్తనప్రవర్తనంబు లవధరింపు
చు ననేకవిధరాజ్యకార్యవినియుక్తు లైనయధికారిపురుషులవిన్నపంబు లాలిం
పుచు వందిబృందపఠ్యమానబిరుదావళీప్రబంధమందరశబ్దార్థచమత్కారంబులు
పరికింపుచు నొడ్డోలగం బై కూర్చుండి కార్యప్రసంగవశంబున. 11

సీ. శోభితాపస్తంబ♦సూత్రుఁ గౌతమగోత్రు, సుచరిత్రుఁ బింగళి♦సూరసుకవి
పౌత్త్రు నన్నపరతి♦భావనదౌహిత్త్రు, నమరధీనిధికి న♦బ్బమకుఁ బుత్త్రు
ననుజన్ము లైనట్టి♦యమరనమెట్టనా,ర్యులు భక్తి సేవింప♦నలరువాని
సత్కావ్యరచనావి♦శారదుం డగువాని, సూరననామవి♦శ్రుతుని నన్నుఁ

ఆ. బ్రియము సంధిలంగఁ♦బిలిపించి బహువస్త్ర, భూషణాదిదాన♦ములఁ గరంబు
సంతసం బొనర్చి♦యెంతయు గౌరవ, మెసఁగ మధురఫణితి♦నిట్టు లనియె. 12

శా. నీచే నొక్కమహాప్రబంధము గడున్♦నిర్నిద్రసారస్యలీ
లాచిత్రం బగుదాని నోయనఘ వా♦లాయంబు సేయించుకో
మాచిత్తంబున వేడ్క యుండునది నీ♦మాధుర్యధుర్యోరువా
గ్వైచిత్రిన్ సఫలంబు సేయుము సుధీ♦వర్గంబు లోహో యనన్. 13

మ. ఇటమున్ గారుడసంహితాదికృతు లీ♦వింపొందఁగాఁ బెక్కొన
ర్చుట విన్నారము చెప్ప నేల యవి సం♦స్తుత్యోభయశ్లేషసం

ఘటనన్ రాఘవపాండవీయకృతి శ♦క్యంబే రచింపంగ నె
చ్చట నెవ్వారికి నీక చెల్లె న[illegible]భా♦షాకావ్యముం జేయఁగన్. 14

క. అని యాదరణము మిగులం, దనర నియోగింప నేను ♦ నాకొలఁది గనుం
గొన కీయకొంటిఁ దగ నా, యనఘుఁడు సంకల్పసిద్ధుఁ ♦ డనునమ్మికచేన్. 15

వ. ఇవ్విధంబునం బూని యమ్మహాప్రభువునగౌరవనియోగంబునకు ననుగుణంబుగ
మదీయశక్త్యనుసారంబున విచారించి యపూర్వకథాసంవిధానవైచిత్రీమహనీ
యంబును శృంగారరసప్రాయంబును బుణ్యవస్తువర్ణనాకర్ణనీయంబును నగుకళా
పూర్ణోదయం బనుమహాకావ్యంబు నిర్మింపం గడంగితి నట్టిమదీయకృతి కధీశ్వ
రుం డగుచుం బెంపొందునంద్యాలకృష్ణభూవిభునివంశావతారం బెట్టి దనిన. 16

తే. సకలకువలయపాలనై♦శ్వర్యయుతుఁడు, చండధామకృతశ్రీఘ♦నుండు నైన
రాజచంద్రుండు జగతిఁగ♦రంబు వెలయు, సంతతోదయసౌభాగ్య♦శాలియగుచు.

తే. అత్రిలోచనభవుఁ డయ్యు ♦ నతఁడు మీఱె
నపరిమితతారకావళి ♦ కధిపుఁ డగుచుఁ
దాఁ ద్రిలోచనభవుఁ డయ్యు ♦ ధరఁ గుమారుఁ
డేకతారకజయ మొందు ♦ టేమియరుదు. 18

క. ఆచంద్రునివంశంబున, భూచంద్రుం డారెవీటి♦బుక్కనరేంద్రుం
డాచక్రవాళశైల, క్ష్మాచక్రస్ఫూర్తికీర్తి♦సాంద్రుఁడు పుట్టెన్. 19

క. ఆబుక్కనృపాలునిబా, హాబలముకొలంది తదసి♦హతరిపువీర
ప్రాబల్యనిరాకృతనల, కూబరునకుఁ దెలియఁ దెలిసి♦కొనఁ గలఁడేనిన్. 20

చ. మతి నజుఁ డంచు రూపమున ♦ మన్మథుఁ డంచు నయోన్నతిన్ బృహ
స్పతి యనుచున్ వదాన్యతను ♦ భానుసుతుం డనుచున్ నుతించు నా
ర్యతతి "నిరంకుశాః కవయ" ♦ యం చది యోర్చుట గాని బుక్కభూ
పతికి సముండు లేఁడు తలఁ♦పన్ భువనంబున నేగుణంబులన్. 21

క. పావనగుణ యగునబ్బల, దేవిని గులశీలగుణని♦ధిన్ మఱి బల్లా
దేవిని వివాహ మయ్యె మ, హావిభవుఁడు బుక్కనరవ♦రాగ్రణి వేడ్కన్. 22

క. అందును బల్లాదేవికి, నందను లుదయించి రింద్ర♦నందనసదృశుల్
చందనవిశదయశుల్ సం, క్రందనవైభవులు రామ♦రాజప్రముఖుల్. 23

ఉ. భూమహనీయశీలుఁ డగు♦బుక్కయయగ్రవధూటి కబ్బలాం
బామణికిన్ జనించిరి స♦మస్తగుణాఢ్యుఁడు సింగరయ్యయున్
రామవిభుం డహోబళధ♦రారమణుండును విక్రమాన్వయో
ద్దామత నొప్పునీతికి ను♦దగ్రజయాభ్యుదయంబులుం బలెన్. 24

ఉ. అందును సింగభూరమణుఁ ♦ డోబళదేవిని బెండ్లి యాడి సం
క్రందనతుల్యవైభవులఁ ♦ గాంచెఁ దనూజుల మువ్వురన్ బుధా

PRESENTED BY
... PARTH... H
In memory of my La...
SRI ... RUDRA ... YAM
H NO 6-12-5..

నందవిభాయి నిర్మలగుణ♦ప్రకర[illegible]
నందనతుల్యు నారవిభు ♦ నవ్యపురారిపూ దిమ్మపార్థిపున్. 25

ఉ. ప్రాలినకీర్తిఁ బెం పెసఁగి ♦ వారలలో నరసింహరాజు నం
ద్యాలపురాధిపత్యవిభ♦వాతిశయంబు వహించి మించె ను
ద్వేలనిరూఢి నెల్లెడల ♦ విశ్రుత మై తనవంశ మెల్ల నం
ద్యాలపదప్రసిద్ధిఁ దన♦రారుచు నెంతయుఁ దేజరిల్లఁగన్. 26

క. ఆనరసింగక్షితిపతి, మానవతీతిలక మైన♦మాదలదేవిన్
భూనుతసమస్తగుణాల, క్ష్మీనిధిఁ దగఁ బెండ్లియాడెఁ ♦ గీర్తి దలిర్పన్. 27

సీ. మందారమందాక్ష♦సందాయిదానప్ర, సిద్ధుండు సింగర♦క్షితివరుండు
గర్వితారాతిదో♦ర్గర్వనిర్వాపణో, దీర్ణుండు నారధా♦త్రీవిభుండు
భూభువనప్రశం♦సాభిశోభితమహో, ప్రాభవాఢ్యుఁడు కుమా♦రాబళుండు
శరదిందుచంద్రికా♦పరిశుద్ధవిహాసన, స్ఫురదనర్గళకీర్తి ♦ వరదరాజు
తే. ప్రచురవిక్రమరఘుపతి ♦ రఘుపతియును, దనయు లేవురు గల్గి రు♦దాత్తసకల
గుణగరిష్ఠులు నరసింగ♦కుంభినీత, లాధినాథున కమ్మాద♦మాంబయందు. 28

క. నరసింగవిభునిసింగరి, నరవరుఁ డసమానుఁ డధిక♦నయసారత ని
ర్భరశూరత నతిధీరత, నరు దగుదానక్రియావి♦హారత నిలలోన్. 29

క. నారాయణభక్తుఁడు సుజ, నారాధనపరుఁడు జలరు♦హాక్షీసుమనో
నారాచుఁడు నరసింగయ, నారావనిపాలకుండు ♦ నరవిభుఁ డాజిన్. 30

సీ. స్వారాజభావంబు ♦ కారణంబుగ నేమొ, శక్రుండు నెలవున ♦ జడియ కునికి
మిత్రపుత్త్రితఁ దాను ♦ మిత్రుండ నని యేమొ, యముఁ డాత్మపురమునఁ ♦ దెమల
వారుణీసేవామ♦దారూఢిచే నేమొ, జలభర్త దనవీటఁ ♦ గలఁగ కునికి [కునికి
తల్లడం బేల యే ♦ ధనదుండ నని యేమొ, ధనరాజు నిజపురిఁ ♦ దలఁగ కునికి
తే. తమకు మఱి దిక్కు లేమిని ♦ దలఁకి యేమొ
కడమనలువురు మూలల ♦ నడఁగి యునికి
వీరవరుఁ డైననంద్యాల♦నారవిభుని
యాజి ఘోరభేరీధ్వను ♦ లడరునపుడు. 31

చ. పగ లనుశబ్దమాత్రము న♦భఃకుసుమంబు నిజంబు నారభూ
జగదధిపప్రతాపగుణ♦సంపదచే గవిఁ దత్సమానుఁగాఁ
దగు నె నుతింప నారవి ప్ర♦తాపమహత్త్వముచేతఁ బేర్చుచుఁ
బగ లొకనాఁడు దప్పక య♦పారతఁ జొప్పడుఁ గాక మాను నే. 32

చ. వదలక యుత్కళేంద్రుని స♦వాయిబరీదు నడంచుదుర్జయుఁ
గుమపనమల్క దల్లడిలఁ ♦ గొట్టె మహాద్భుతసంగరంబులో

నెదిరిచి కొండవీటికడ • నెవ్వరు సాటి విచిత్రశౌర్యసం
పదపస నారసింహవిభు•పట్టికి నారనృపాలమౌళికిన్. 33

సీ. శ్రీవిష్ణుపదభక్తి•చే ధర్మసంపత్తి, ధర్మసంపత్తిచే•తను జయంబు
జయసిద్ధిచేత నుజ్జ్వలబాహుశౌర్యంబు, శౌర్యగౌరవముచే • జతురనీతి
నీతిపెంపున మహా•నియసామ్రాజ్యంబు, సామ్రాజ్యమహిమచే • శాంతిగుణము
శాంతిచే వేదాది•సకలసద్విద్యలు, విద్యలచే బుద్ధి•విలసనంబు

తే. దానఁ బాత్రవివేకంబు • దాన నీగి, దానఁ బ్రవిమలకీర్తియు • దానఁ గులము
ప్రేమ నత్యంతము నలంక•రించుకొనియె, భళిర నంద్యాలనారభూ•పాలకుండు.

చ. ఘనతరదానచాతురిన • కాదు శ్రుతిస్మృతిశాస్త్రనైపుణం
బునను బుధానురంజనుఁడు • భూరిశుచిత్వమునంద కాదు శో
భనవుఁ బ్రతాపసంపదను • బానకుఁ డానరసింగిభూపనం
దనుఁడు కుమారయోబనసు•ధాతలనాయకుఁ డెన్నుసుంధరన్. 35

ఉ. సాత్త్వికతాపరాయణుఁడు • సత్యవచస్కుఁడు దానశాలి దో
స్సత్త్వవిజృంభితుండు రణ•శౌర్యధురీణుఁ డకల్మషుండు ధీ
రత్వముమన్కిపట్టు చతు•రత్వనిధానము నీతిపద్ధతీ
తత్త్వవిశారదుండు వర•దక్షితిపాలుఁ డలోలుఁ డెయ్యెడన్. 36

క. కరుణాఘనవీక్షణమున, శరణాగతరక్షణమున • సంగరశౌర్యా
భరణాహితశిక్షణమునఁ, దిరముగ రఘుపతియ రఘుప•తిం దలపోయన్. 37

ఆ. అందు సింగరయ్య • యనవద్యగుణ గౌర,మాంబఁ బెండ్లియాడి • యాత్మజులను
గనియె నారసింహ•జననాథు రఘుపతి, క్ష్మాతలేంద్రు నోబ•మనుజవిభుని. 38

క. ఆనారసింహవిభుఁ డస, మానగుణుఁడు రఘుపతిక్ష•మావరుఁడు యశ
శ్శ్రీనిధి యహోబళాఖ్యధ, రానాథుఁడు సకలగుణవి•రాజితుఁ డయ్యెన్. 39

క. ఆముప్పురలో నగ్రజుఁ, డై మించునృసింహునకుఁ డ•దంగన యగు శ్రీ
రామాంబకు నుదయించె మ, హామతి నావళిచినోబ•ళాఖ్యుఁడు వెలయన్.

ఉ. దేవవిభుండు భోగమునఁ • దీవ్రమయూఖుఁ డఖండచండతే
జోవిభవంబునం దపన•సూనుఁ డనూనవితీర్ణిపెంపునన్
దైవతమేదినీధరము • ధైర్యమహత్త్వమునం దలంపఁగా
నావళిచిన్నయోబమను•జాధిపముఖ్యుఁడు రాజమాత్రుఁడే. 41

క. ఇది సింగరయ్యసంతతి, తదనుజుననుజుఁ డగునోబ•ధరణిపువంశా
భ్యుదయక్రమ మభివర్ణిం, చెద నిక భువనప్రసిద్ధి • చెన్నెసఁగంగన్. 42

ఆ. ఆకుమారయోబ•భూకాంతుఁ డింపుతోఁ, బెండ్లియాడె గుణగ•భీరచరితఁ
దిరుమలాంబ నెంధుఁ • బరమపాతివ్రత్య, పావనతఁ ధనర్చు•భాగ్యనిధిని. 43

సీ. నానాగుణైకని♦ధానంబు నా నొప్పు, నరసింగమేదినీ♦నాథవర్యు
నిద్ధాంగపుంగీర్తులఁ ♦ దద్దయు విలసిల్లు, నట్టిపెద్దయహోబ♦ళాధిపతిని
నాదిమనృపగతి ♦ మేదినీజనములఁ, బ్రోది సేయుచు నొప్పు♦మాదవిభుని
సన్నుతోన్నతవృత్తి♦ నెన్నికఁ గన్నట్టి, చిన్నయహోబళ♦క్షితితలేంద్రు
తే. సారతరచారుచారిత్రు♦నాగనృపుని, నాకుమారాహోబళుండు తి♦మ్మాంబయందుఁ
గనియె నేపురుసుతుల స♦త్కాంతియుతుల, విష్ణుసేవాభిరతులఁ బ్ర♦వీణమతుల.
క. ఆదు నరసింగవిభుఁ డిం, పొందఁగఁ దాఁ బెండ్లియాడె ♦ నుభయకులశ్రీ
సౌందర్యగుణచరిత్రము, లందిరమై తనరుఁ దగిన♦లక్ష్మీదేవిన్. 45
స్రగ్ధర. ఆలక్ష్మీదేవియందా♦యతమతి నరసిం♦గావనీశుండు గాంచెం
దైత్రైలోక్యస్తుత్యులన్ నం♦దనుల నురుయశో♦భవ్యు నోబాహ్వయాఖ్యా
పాలోత్తంసుం గవిత్వ♦ప్రముఖబహుకళా♦పారగుం దిమ్మరాజున్
బాలాదిత్యోపమాన♦ప్రచురతరరుచి♦స్ఫారు నాగక్షితీంద్రున్. 46
ఉ. వైభవజృంభణానమతి♦నాగనృపుం డిందుముఖీనవీనచే
శోభనమూర్తి కల్పకవి♦దూరుఁడు నిత్యరమావిహారగే
లాభవనాయమానసువి♦లాసనికేతనకీర్తిఁ డాకుమా
రాబళునారసింహసుతుఁ ♦ డోబళు నెన్నికె కెక్కు నెంతయున్. 47
శా. ఆత్రాసోజ్జ్వలశూరతాగుణకుమా♦రాహోబళక్ష్మాపస
త్పుత్త్రశ్రీనరసింహతిమ్మవిభుకీ♦ర్తుల్ మీఱి యత్యంతమై
చిత్రాదిస్థితులన్ నటింపనని దా♦ శీలింపుచున్నట్లు తత్
స్తోత్రాకారసరస్వతీనతి నటిం♦చున్ సూరిరాజిహ్వలన్. 48
క. ఏసీమ నెదురు లేక వి, భాసించు నంద్యాలతిమ్మ♦పార్థివుబలముల్
నాసి గలయతివిభాసి, ప్రాసాదులతోడ సత్ప్ర♦బంధములగతిన్. 49
ఉ. భూలలనాలలామ కనుఁ ♦ బొల్పసలారెడువేడ్కతోడ నం
ద్యాలకుమారయోబనర♦నాథునృసింహునినారి శౌరియు
గ్రాలుభుజాగ్ర మొక్కటియుఁ ♦ దక్కక యెక్కెఁ దదీయకీర్తియున్
బాలసుమేరుశృంగము సపత్నికి మచ్చర మెచ్చ కుండునే. 50
ఆ. అతనిపిన్నతండ్రి ♦ యగుపెద్దయోబభూ, నాయకుండు గాంచె ♦ నందనులను
సారసుగుణమహిప♦యోరాశి నుద్దండ, యోబళేంద్రుఁ జిన్న♦యోబళునిని. 51
ఉ. నీరజనాభివర్ణ్యుఁడు త♦దీయకనిష్ఠపితృవ్యుఁ డుజ్జ్వలా
కారుఁడు పిన్నయోబళుఁడు ♦ గాంచెఁ దనూజుల మువ్వురన్ మనో
హారిగుణోన్నతుం దిరుమ♦లయ్యను రాజమనామకుఁ గృష్ణభూ
మీరమణోత్తమున్ దిశల ♦ మించి నిజాన్వయకీర్తి వర్తిలన్. 52
క. ఇల నంద్యాలకుమారా, బళువంశచరిత్ర మిది సు♦పావనవృత్తిం

బాలు పొందుతదనుజన్ముని, విలసితవంశక్రమంబు ♦ వివరింతు నికన్. 53

ఉ. సంగరపార్థుఁ డావరద♦శౌరి సుతత్రితయంబుఁ గాంచె నా
త్మాంగన యైనశ్రీతిరుమ♦లాంబికయందు మహాగుణాఢ్యు శ్రీ
రంగజనాధిపుర్ బుధవ♦రప్రణుతుర్ నరసింగమేదినీం
ద్రుం గవిపోషణాతిచతు♦రుం గనకక్షితిపాలశేఖరున్. 54

తే. అందు శ్రీరంగరాజు స♦మస్తగుణని, కేతనుం డాశ్రితసుపర్ణ♦కేతనుండు
తనకుఁ గులరూపగుణములఁ ♦ దగినయట్టి, తిరుమలాంబికఁ బెండ్లి ♦ యై తేజరిల్లె.

సీ. శోభనజయలాభ♦సౌభాగ్యభూభర, ణాభిశోభితుఁ డైన♦యౌబళేంద్రు
నిర్మలసత్కర్మ♦ధర్మనిర్మితబుధ, సమ్మోదుఁ డై యొప్పు♦తిమ్మవిభుని
సురదంతిశరదభ్ర♦హరదంతిరిపునిభ, స్ఫురదుదంచితకీర్తి ♦ వరదవిభుని
విష్ణుసేవాధ్యంభ♦విష్ణు నిత్యాచార, నిష్ణాతహృదయుని ♦ గృష్ణనృపుని

తే. నందనులఁ గాంచె నలువుర ♦ నందనద్రుమ, మానువర్తనకీర్తనీ♦యానవరత
దానముదితార్యతతుల♦ననూనమతుల, రమణిఁ దిమ్మాంబయందు శ్రీ♦రంగరాజు.

తే. అట్టిశ్రీరంగవిభుద్వితీ♦యానుజునకుఁ
గనకవసుధాధిపతికిని ♦ గలిగె సుతుఁడు
ధరణిఁ గనగిరియౌబళే♦శ్వరుఁ డనంగ
నభినుతాహ్వాయుఁ డగుచుఁ బెం ♦ పారె ఘనుఁడు. 57

వ. ఇది వరదరాజువంశక్రమంబు. 58

తే. ఇట్టివంశాభివృద్ధికి ♦ హేతువు లయి, తనరుసౌజన్యనిధు లన్న♦దమ్ము లెపుడు
తనదుసౌభ్రాత్రమునకుఁ జి♦త్తముల నలర, వెలసె నంద్యాలనారపృ♦థ్వీవరుండు.

క. ఆనారక్షితిపాలుఁ డ, నూనశ్రీవిభవసముచి♦తోద్వాహవిధిం
బూని వరియించె నిజరూ, పానుగుణం దిరుమలాంబ ♦ నధికప్రీతిన్. 60

తే. పుణ్యకులశీలమహిమల♦ప్రోక యనఁగ, నిష్కళంకపాతివ్రత్య♦నిధి యనంగ
వెలయు నంద్యాలనారభూ♦విభుని దేవి, పరమశుభగుణ నికురుంబ ♦ తిరుమలాంబ.

క. ఆతిరుమలాంబయందుఁ బ్ర, భూతయశుఁడు నారవిభుఁడు ♦ పుత్త్రులఁ గనియెం
బూతాత్ముల నరసింగ, క్ష్మాతలవిభు మాదనృపునిఁ ♦ గనకక్షితిపున్. 62

ఉ. ఉన్నతిఁ బేర్చి యందు వెల♦యుర్ నరసింగవిభుండు శౌర్యసం
పన్నుఁ డటంచు విద్యఁ బ్రతి♦పన్నుఁ డటంచుఁ గవీంద్రకోటికిన్
సన్నిధి యంచు నిత్యహరి♦సన్నిధి యంచు విపన్నరక్షణా
సన్నుఁ డటంచు నెప్పుడుఁ బ్ర♦సన్నుఁ డటంచు జనుల్ నుతింపఁగన్. 63

క. నారయనరసింహుఁడు మది, నారయ నరసింహుఁడే య♦థార్థము కరజ
శ్రీరచితార్యస్థితి యై, భూరిప్రహ్లాదభరణ♦మున శోభిలుటన్. 64

శా. స్ఫూర్తిప్రౌఢి నిరంతరం బగుచు నె♦చ్చోటం బ్రకాశింపఁగా
వర్తిల్లున్ భువనంబులందును సహా♦వస్థానవత్కౌముదీ
మార్తండద్యుతివైభవంబులు నని♦ర్మర్యాదవైచిత్రితోఁ
గీర్తింపన్ వశమే నృసింహవిభుస♦త్కీర్తిప్రతాపోన్నతుల్. 65

ఉ. భానుసమానతేజుఁడు వి♦భాసురరూపమనోజుఁ డుజ్జ్వలా
నూనయశోవిభాసి విభ♦వోదయనిత్యవిలాసి విశ్వస
న్మానితవర్తనుండు కవి♦మండలనిర్మితకీర్తనుండు ల
క్ష్మీనవమాధవుండు నర♦సింహునినారయమాధవుం డిలన్. 66

క. వితరణమున రణమున ను, న్నతవినయంబున నయంబు♦నం దన కిలలోఁ
బ్రతి లేక నారభూపతి, సుతుఁ డామాదప్రభుండు ♦ శోభిలు మిగులన్. 67

క. కనకమహీభృద్వరుఁ డల, కనకమహీభృద్వరుండు ♦ గట్టిగ శౌర్యం
బున విబుధాధారత్వం, బునఁ బరహితధర్మభావ♦మునఁ దలపోయన్. 68

శా. స్థానం బెన్నఁడుఁ ఛాయ దుత్సవఘన♦స్వస్త్రీసుఖక్రీడ పై
పై నొందన్ భువి నర్థిలోకము దివిం ♦ బ్రత్యర్థిలోకంబు న
న్యూనుం డాకనకయ్య యుద్యతకృపా♦ణుం డైనమాత్రంబునన్
దానక్షాత్రము లింత యంత యనుచుం ♦ దర్కింపఁగా శక్యమే. 69

సీ. సంతానసురధేను♦చింతామణిశ్రీకి, లజ్జఁ దా నొనరించు ♦ నొజ్జ యగుచు
నలకాధిపతిసూను♦నలకాములకు దర్ప, రహితత్వ మొనరించు ♦ సుహితలీల
నరభీష్మకోదండ♦గురుభీష్మసమరంబు, దక్కువ యనిపించు ♦ నిక్కువముగఁ
గుంభీనసక్రోడ♦కుంభీనగిరులకు, విశ్రమంబు నొనర్చు ♦ నశ్రమమున
తే. సంతతౌదార్యసౌందర్య♦శౌర్యధరణి, భరణనైపుణగుణముల♦ప్రౌఢి మెఱసి
వరుస నరసింగమేదినీ♦శ్వరునినార, నరవరేణ్యునికనకభూ♦నాయకుండు. 70

క. ఆమువ్వురందు నగ్రజుఁ, డై మించిననారసింహుఁ ♦ డతులితవిభవ
శ్రీ మెఱయఁ బెండ్లి యాడెం, బ్రేమం బెదకొండమాంబఁ ♦ బినకొండాంబన్.

చ. నిరుపమవిక్రమంబును వి♦నీతియు నీతియుఁ బోలెఁ దత్త్వవి
త్పరిచయమున్ విరక్తియును ♦ భక్తియుఁ బోలె సుయోగవర్తనా
దరవిభవంబు శాంతియును ♦ దాంతియుఁ బోలెఁ గరం బలంకరిం
చిరి తమనిత్యసేవ నర♦సింగయ నిద్దఱుకొండమాంబలున్. 72

ఆ. అందుఁ బెద్దకొండ♦మాంబయం దానర, సింగభూపవరుఁడు ♦ శిష్టమతులఁ
గాంతియుతుల సుతులఁ♦గనియెమూర్తిమా,రమణుఁదిమ్మవిభుని♦రమణమీఱ.

ఉ. ఆనరసింగభూపతి ప్రి♦యం బెసఁగం జినకొండమాంబయం
దానమితాఖిలాహితస♦మాజుఁ దనూజుని గాంచె బంధుసం

తానసురావనీజ సము◆దంచితభోగబిడౌజు సూరినై
శ్రీనవభోజు భానునిభ◆ తేజునిఁ గృష్ణమరాజు నున్నతిన్. 74

వ. అందు. 75

సీ. శేషుదర్పము చివ్వి◆ శీతాంశు రుచి నవ్వి, పాలమున్నీటిపైఁ◆ గాలు ద్రవ్వి [చి
యాదిత్యుపసయాఁచి◆ హాలహాలంబునులోఁచి, హుతవహుగర్వము◆జుఱ్ఱుతలూఁ
కల్పశాఖిని గెల్చి◆ కర్ణుకీర్తి మరల్చి, ఖచరువార్త దరల్చి◆ ఘను నదల్చి
కందర్పు మఱపించి◆ యింమని నిందించి, నలకూబరు హసించి◆ నలుని మించి
తే. తనరుకీర్తిప్రతాపవ◆దాన్యతాను, రూపవిలసనములచేత◆ రూఢి కెక్కె
ధరణి నంద్యాలనరసింగ◆నరవరేణ్యు, పట్టియైనట్టిమూర్తిభూ◆పాలకుఁడు. 76

క. తిమ్మక్షితిపతి శోభిలు, నిమ్మహిలో మిగుల వాసి◆ కెక్కెను గాంభీ
ర్యమ్మున ధైర్యమ్మున శౌ, ర్యమ్మునఁ బ్రఖ్యాతుఁడై జ◆నావళి పొగడన్. 77

సీ. శ్రీపుత్రితులనాను◆రూపంబు రూపంబు, నిర్మలాంగిరసవి◆నీతి నీతి
మహనీయతానుప◆మానంబు మానంబు, భూతిమద్రిపుదావ◆హేతి హేతి
ధాత్రీసురశ్రేణి◆దానంబు దానంబు, తులితమారుతిభీమ◆బలము బలము
గోవిందచింతాస్వ◆భావంబు భావంబు, కోవిదబంధుసం◆కులము కులము
తే. తరమె వర్ణింప వసుభృ◆త్తటకుటీర, కటురటద్ఝల్లికాచ్ఛటా◆ఘటితబిరుద
కాహళారవశంకాప్ర◆కంపితప్ర, తీపనృపజాలు నంద్యాల◆తిమ్మవిభుని. 78

ఉ. చెన్నసఁగెన్ నృసింహనృప◆శేఖరుతిమ్మనృపాలమౌళి య
భ్యున్నతకీర్తి ముజ్జగము◆ నూనఁగ మానవకన్యలట్లు తా
రెన్నఁడుఁ బోనిపున్నమస◆మృద్ధులఁ గాంచితి మంచు నుబ్బుచున్
వెన్నెలకుప్ప లాడుదురు◆ వేలుపుకన్నెలు నాగకన్యలున్. 79

ఉ. శ్రీయుతుఁడైనయట్టినర◆సింహునితిమ్మనికీర్తివైభవ
శ్రీ యనుమార్తికావళికిఁ◆ జెల్వధికంబుగ దిక్కులన్ నిజ
స్థాయదకీర్తిసీలపట◆సంవరణం బొనరించు మున్నుగా
నాయనశత్రువర్గము ప్రి◆యం బిక నెవ్వఁడు సేయ కుండెడున్. 80

మ. క్షితి నంద్యాలనృసింహుతిమ్మవిభుస◆త్కీర్తిప్రతాపంబు లు
న్నతిఁ బర్వన్ నవఫేనవిద్రుమములై◆ నానాబ్ధులన్ సింహాసం
తతిధాతుప్రకరంబులై వలయగో◆త్రంబులన్ స్రవచ్చామరో
ర్జితసిందూరములై దిశాగజములం◆ జెన్నొందఁ గైసేయుచున్. 81

మ. అతిధన్యుం డగునారసింహవిభుతి◆మ్మాధీశుహస్తాబ్జసం
గతిచే వింతగ దానవారి సముద◆గ్రప్రౌఢిచే విప్రసం
తతియందున్ నెఱపున్ ధ్రువస్థితినిదా◆నత్వంబు ప్రహ్లాదపో
షితయుం గాక యశేషభోగపరతం◆ జెన్నొందు సౌభాగ్యమున్. 82

ఆ. ఇట్టిరీతిమ్మేదినీశ్వరుం డనుఁగుఁద, మ్ముఁడు సభక్తివినయ•మోదగరిమఁ
దను భజింప నలరు•చినకొండమాంబగా, రాబుఁబట్టి కృష్ణ•భూపవరుఁడు. 83

సీ. ఆఖండలాహంక్రి•యాఖండనోదంచి, తాఖండవిభవోద•యాంచితుండు
నారణారిప్రతా•పారణాజస్థలా, వారణాంచద్భుజా•పౌరుషుండు
మందేహారిపుదీప్తి•సందేహఘటనాత్మ్య, మందేహ తేజస్స•మన్వితుండు
బంధురాజీపయ•స్సంధురాజీభవ, ద్బంధురాజీజయ•భ్రాజితుండు

తే. నలయు నిఖిలదిగంతకృ•త్స్వాతిలాధి, పతిశశాంకాంకకంపిత•శ్రుతివలక్ష
మహిమతల్లీఘృణిప్రతి•మల్లమల్లి, కీర్తివిభవుండు సంద్యాల•కృష్ణవిభుఁడు. 84

మ. అనఘాత్మన్ నరసింహకృష్ణవసుధా•ధ్యక్షున్ విరాజద్గుణై
కనిధిన్ వర్ణన సేయఁగాఁ దరమె ది•క్చక్రంబునం దెల్ల శో
భనతత్కీర్తినదీమతల్లి ప్రవహిం•పం బూని మున్నున్నగా
ఘనసైన్యం బుబ్బఁగ నీప్రభు లక్షేలమిలం • గావ్యామృతం బెంతయున్. 85

చ. అవిరళనిత్యభోగవిభ•వాతిశయోల్లసితుండు నారసా
ర్థివునరసింహుకృష్ణజగ•తీపతి నిత్యసువర్ణవర్షముల్
కవినికరంబుపైఁ గురియఁ•గాఁ బ్రవహించును హృద్యగద్యప
ద్యవివిధకావ్యరూపత సు•సంతతసువర్ణమహాప్రవాహముల్. 86

ఉ. దానమునందుఁ గృష్ణవసు•ధావరుఁ డప్రతిముండు యుక్తమున్
దీని గణించినన్ సురమ•ణీతతి గొల్చుచు నుండు సప్తసం
తానసమృద్ధి చేకుఱుట • తద్విసయాదిగుణంబు లన్నియుం
భూనిక మీఱఁగా నసయ•మున్ సురభిత్వము దాల్చి యుండుటన్. 87

మ. తమి సంద్యాలనృసింహకృష్ణనిముఖ•దానక్రియాకౌశలం
బున సాత్త్వంబున నర్థిబృందము ధనం•బుం జెందఁ బ్రత్యర్థిబృం
దము చెందున్ నిధనంబు నింతయు మదిం•దర్కింప యుక్తంబు త
థ్యము వర్ణాధికు లెందుఁ గోరుదురు వ•ర్ణాధిక్యవద్యోగమున్. 88

మ. ఒకప్రద్యుమ్నునిఁ గాంచెఁ దొల్లి యదువం•శోద్భూతిఁ బెంపొందుచున్
సకలత్మాసురులం గరం బిపుడు శ్రీ•సంద్యాలకృష్ణక్షితీం
ద్రకరాజాన్వయసంభవంబుకతనం • బ్రద్యుమ్నులం జేయుచుం
బ్రకటం బయ్యెడు దానవారి యవతా•రం బొంది ధాత్రీస్థలిన్. 89

చ. కలన నృసింహకృష్ణుఁ డతి•కౌశలతన్ ఝుళిపించుఖడ్గమ
గ్గలికఁ దటిల్లతల్ వెడలఁ • గ్రాయు నరాతిసరాధిపుల్ మనన్
వలసిన నీని గైకొనుఁడు • వక్త్రిములం దని పంపుపూరిపు
ల్లలు వెద చల్లెనో యనుత•లంపులు మాటికిం జనింపఁగన్. 90

క. బల్లిమఁడు కృష్ణభూపతి, పెల్లుగ ఝుళిపించువాలు•పెనునాకకు భీ

తిల్లినపగిదిం దడవిని, భిల్లవిలాసినులచూపు • బెళుకుల కలుకున్. 91

చ. పొలుపుగ నారసింహనృప • పుంగవుకృష్ణుం డనంతవైభవో
జ్జ్వలుండు ప్రతాపకుంకుమపుం • జర్చలం బొందుయశఃప్రసూనపుం
జల నలరించు విశ్వమును • జక్రి విరాట్తను వౌ టెఱింగియో
భళీ యిది యో మహాద్భుతం(పు) • భక్తి మనంబున నెన్ని చూడంగన్. 92

చ. సుమధురమూర్తిం గృష్ణవిభుం • జూడనియింతు లెటన్న నంద్రుం గా
ని మది నోకింతం జేర్చి యత • నిం గనుంగొన్నతుదన్ సుధాంశురూ
పము ప్రియ మన్నవారు మఱి • భావజు మేలనువారు గల్గుట
బ్రమిదియ సాక్షి యానృపుని • రాజమనోజులరూపువాసికిన్. 93

మ. అనసీకాంత కరంబు రంజిలెడు నం • ద్యాలాధిపుం గృష్ణపా
ర్థివునిం జేరి సదా యనంతవిభవా • ధిక్యంబుసొంపున్ వరా
హావసత్కౌశలజృంభణంబు కులగో • త్రౌన్నత్యమున్ మానసో
త్సవ మైనట్టియనేకపావనగుణో • దారత్వముం గల్గుటన్. 94

సీ. శ్రీవిష్ణుభజనైక • శీలుం డలోలుండు, వైదికమతరక్ష • ణాదరుండు
నెఱబంటుతనమున • మెఱయుజోదులయందు, గజహయారోహాది • తోగురుండు
కీర్తిప్రియుండు సం • గీతసాహిత్యాది, సకలకళావిచ • క్షణుండు రసికుం
డీవిపట్టునం గొంచె • మెఱుంగండు తగవరి, కల నైన నెఱుంగండు • కల్ల లాడం
తే. ధీరుండు గభీరుం డుచితవి • హారుం డార్య, వర్తనుండు శరణాగత • వత్సలుండు
శేషునకు నైన వర్ణన • సేయ వశమె, యనఘు నంద్యాలకృష్ణధ • రాధిపతిని.

షష్ఠ్యంతములు.

క. ఈదృశగుణరమ్యున క, న్యాదృశధరణీవరదురభి • నయసామ్యునకున్
వైదికపథరక్షునకు న, లాదికనృపనయతిరస్క్రి • యాదక్షునకున్. 96

క. ఆధునికరామభద్రున, కాధిక్యచణాహవక్రి • యారుద్రునకున్
మాధవపదపద్మసమా, రాధనవిధిసాధితావి • రతభద్రునకున్. 97

క. జయలక్ష్మీపరిణయసహ్రూ, దయకీర్తిసతీసమర్పి • తస్ఫుటతేజో
మయహారిద్రాక్షతసం, చయమధురితదిక్పురంధ్రి • జననిటలునకున్. 98

క. దానోదకధారామహి, మానారతశీతలీకృ • తాంగణభూభా
గానుష్ఠితయాచకసం, తానాకించన్యజన్య • తాపక్షితికిన్. 99

క. ఇభకర్ణతాళవృంత, ప్రభవానిలసుఖితపరస్ప • ప్రహితసువ
స్తుభరవహాజనసమాకీ, ర్ణభవనగోపురబహిర్ధ • రాభాగునకున్. 100

క. శ్రీనంద్యాలనృసింహ, క్ష్మానాథతనూజునకు స • మంచితవిభవ
శ్రీనవ్యబిడౌజునకును, దానకళాతులితదైవ • తక్ష్మాజునకున్. 101

క. ఆత్రేయమానిగోత్రప, విత్రునకు విరోధిమదల • విత్రునకు దిశా

జైత్రునకు లోచనోత్సవ, గాత్రునకును గొండమాంబికాపుత్త్రునకున్. 102

క. విశ్రుతతిరుమలతాతా, ర్యశ్రేష్ఠాన్వయసుదర్శనాచార్యతనూ
జశ్రీనివాసగురుచర, ణాశ్రయణసమార్జితాఖిలాభ్యుదయునకున్. 103

క. జిష్ణుయశోధిక్షేపణ, ధృష్ణుమహాశౌర్యపద్ధతీఖేలునకున్
వైష్ణవమతశీలునకున్, గృష్ణమహీపాలునకును గృతిలోలునకున్. 104

వ. అభ్యుదయపరంపరాభివృద్ధియు నాయురారోగ్యసమృద్ధియు నగునట్లుగా నాయొనర్పం బూనినకళాపూర్ణోదయం బనుమహాప్రబంధంబునకుం గథాక్రమం బెట్టి దనిన. 105

ప్రథమాశ్వాసము.

కథారంభము.

క. శ్రీలకు నాకర మై వి, ద్యాలతలకు నాలవాల మై హరికి సదా
కేళీభువనం బై మహిఁ, జాలన్ ద్వారవతి యొప్పు సౌభాగ్యములన్. 106

ఉ. తోయధియంకభాగమునఁ దోరపుఁబెంపులతోడఁ దత్పుర
శ్రీ యతఁ డూర్మిహస్తములచేఁ దను నిట్టటు ముట్టి లాలనల్
సేయఁగ నొప్పు నంగగుణలీలల నెంతయుఁ బెద్ద యయ్యు నే
ప్రాయము లైనఁ దండ్రియెడఁ బట్టరు వేఱొకరీతిగా జనుల్. 107

చ. సురుచిరవస్తుసంపదలసొంపునఁ బెంపు వహింపుచున్నయ
ద్వారపురి యాత్మసామ్యపువివాదముఁ దీర్చుకొనంగఁ బిల్చు ని
ర్జరనగరిన్ సువర్ణమయసౌధకరప్రసరంబుచేత నం
బరము గ్రహించి భూరితరపౌరజనారవగౌరవంబుచేన్. 108

చ. అహిమకరప్రచారసుదురాసద మై నిబిడాంధకారస
న్నహనముఁబోల్పఁ దెల్పుచుఁ దనర్చు సముద్రమహాదకంబుచే
బహిరభివేష్టితం బగుచు భాసిలుఁ దత్పురికోట మిక్కిలిన్
మహిమను జక్రవాళగిరిమాడ్కిని జూడ్కికి వేడ్క సేయుచున్. 109

చ. నలుగడలందుఁ గంబము లనం దగి రైవతకాదిపర్వతం
బులు పయికప్పుతాచలువపోలికి నింగియు నందుఁ జిత్రభం
గులు పచరించుసౌధమణికూటమరీచులు నొప్ప నొప్పు మి
క్కిలి పురలక్ష్మి కొల్వుచవికెం గొలు వున్నగతిన్ శుభస్థితిన్. 110

చ. కొలఁదికి నెక్కు డై వరుణుకోటలు మేడలు గోపురంబులుం
గొలువఁగ వచ్చు నప్పురముకోటలు మేడలు గోపురంబులున్
జలనిధితుంగభంగచయసంగతతత్ప్రతిబింబసంతతి
చ్ఛలమున నంత మ్రొక్కు ధరఁ జాఁగిలి యీ డనువారు చిన్నపోన్. 111

ఉ. శైవలనీలముం గమల♦శాలియు నైనయగడ్తనీట ప
ద్మావళి వ్రాతతోడికరి♦కించుగ నొప్పుచుఁ గోట శాటిలా
సైగ వలలంగ హర్మ్యకన♦కాంశునికాయము పేరఁ బత్తుం
శ్రీ విలసిల్లు నభశ్చర♦సింధువు మాలిక మల్లెదండగన్.

చ. విలసితవీచికాయతర♦విప్రతిబింబమిషంబునన్ మహా
జలనిధి లక్ష్మ్యపార్శ్వశయ♦చక్రిపయిం జెయి చాచి యున్న సం
ధ్యలఁ బురలక్ష్మి ధర్మవిధు♦లన్నియు నొజ్జలపుచ్చుకాయ గా
నలయక విడం డతండు రస♦వత్పరిఖామిష బాహుబంధమున్.

చ. అగణితలీల నప్పురము♦నందు విరాజిలుచుండు నెంతయున్
మృగమదలేపపంకముల♦మేలిమికోటలు పువ్వుఁదోఁటలున్
నిగనిగ మన్విటంకములు♦నీలపుమేడలు పైఁడిగోడలుం
బగడపుటంచుపాంకములఁ♦బచ్చలతిన్నెలు వింతవన్నెలున్. 1

లయవిభాతి. అలికులము నీలముల♦చెలువము వహింప నవ♦దళిములు హాటక[illegible]
పొలుపునఁ దలిర్పం, దలిరుగమి కెంపులుఁగ♦బలుదెఱఁగు క్రొవ్విరుల♦విలసన
ముత్తియపు♦గుళికలకుఁ దక్కుం, గలమణులకుం బసిఁడి♦తళుకులకు [illegible]
వెలయఁగఁ బరాగములు♦లలితపువితానం, బులుఁగ గృహముఖ్యముల♦చెలు
ప్రతిబింబములు♦బలెఁ బురమునద్దెసలఁ♦బొలుచును వనంబుల్. 1

చ. అనుపమితస్వవాద్యనివ♦హంబులతో సరిమ్రోయుటల్ సహిం
పనియది యై పురం బెదురు♦పౌఁజులు దీర్చెనొ మచ్చరంబునన్
వనధి కనంగ నయ్యుపవ♦నంబులు పొల్చు మిళిందబృందముల్
ఘనమకరాకృతిం దనరఁ♦గాఁపులఁ జిందు మరందబిందువుల్. 1

చ. కొలఁదికి మించు కెంజిగురు♦గుత్తుల మొగ్గలపుష్పగుచ్ఛకం
బులఁ బువుఁదేనెఁ బుప్పొడులఁ♦బూపలఁ బిందెలఁ గాయలన్ ఫలం
బుల నెపుడున్ సమగ్రపరి♦పూర్తి వహింపుచుఁ దద్వనవ్రజం
బెలమి రహించు నందనస♦మృద్ధికిఁ గోటిగుణాధికంబుగన్. 11

బ్రాహ్మణవర్ణనము.

శా. చాతుర్యాధిగతాఖిలశ్రుతిచయుల్♦షడ్దర్శనీపారగుల్
శ్రౌతస్మార్తవిధిప్రసిద్ధపదవీ♦సంచారలీలాధ్వగుల్
చేతోనామవిలోచనాచలితల♦క్ష్మీనాథసంజ్ఞాదిమ
జ్యోతిర్నిత్యనిరీక్షు లప్పురములో♦నున్నట్టియుర్వీసురుల్. 11

క్షత్రియవర్ణనము.

శా. నానాయుద్ధవిహారశూరులు గుణా♦నందజ్జయశ్రీనఖాం
కానూనభ్రమదాయుధవ్రణకిణో♦దంచచ్ఛరీరుల్ సదా

దానప్రౌఢియశోవిశేషజితమం • దారుల్ గభీరుల్ మహా
మానాధారులు రాకుమారు లతిభూ • మర్ మింతు రవ్వీటిలోన్. 119

వైశ్యవర్ణనము.

చ. తమతమపెద్దవారు మును • దాఁచినద్రవ్యము లున్నయట్ల యుం
డ మితము లేక యొప్పెడుధ • నంబులు తారు గడించి యుర్వి ని
త్యము నమితంబుగా నవని • ధానము లున్పుచు నప్పురంబులో
నమరెడుకోమటుల్ నగుదు • రల్లకుబేరునిధీశ్వరత్వమున్. 120

శూద్రవర్ణనము.

క. ద్విజులను శాస్త్రనియుక్తిని, భజియింపుచు నిండ్ల సకల • భాగ్యవిభవ మ
క్కజ మై తనర సుఖింతురు, సుజనులు తత్పురములోని • శూద్రులు నెమ్మిన్.

పురవర్ణనము.

క. ఎప్పట్టున ఘనసారపుఁ, గుప్ప లగుగజాశ్వసుభట • కోటులచేతం
గప్పురముక్రోవి యనఁ దగి, యప్పురము కరంబు వెలయు • నవనీస్థలిపై. 122

వేశ్యావర్ణనము.

బంధురము. అరుదుగఁ బిడికిట • నడఁగెడునడుముల్ • హస్తిసమానపుయానములున్
గురుజఘనములును • గుచములభరముం • గొప్పలగొప్పతనంబులు మే
గరగరికలు సిరి • గలనగుమొగముల్ • కల్కిమెఱుంగుఁగనుంగవలున్
దొరయఁగ వెలపడఁ • తులు విటధనముల • దోఁతురు చొప్పడ నప్పురిలోన్.

చ. అమరఁగ వింత నింపొసఁగు • నందు విటాలికి వేశవాటిహ
ర్మ్యములు విమానమానహర • హారిశిరోగృహభాగభోగభా
గమరభుజంగసంగహృద • యంగమరంగదనంగసంగర
క్రమరమణీమణీమణిత • కల్పన నేర్చినపారువాలచేన్. 124

ఉ. మాటలు వేయు నేటికి ర • మావరుఁ డుండుఁ బదాఱువేలపై
నూటెనమండ్రుభార్యలు ద • నుం బరిపూర్ణరతోత్సవంబునన్
గాటముగాఁ దనర్చుకుతు • కంబులఁ గొల్వఁ గదుర్ సుఖించు నే
నాట నెఱుంగు నివ్విలస • నంబు లతం డల తెల్లదీవిలోన్. 125

ఉ. అందును వారు వీ రనక • యందఱు ధర్మధురీణు లైనవా
రందఱు శుద్ధభాగవతు • లందఱు వేదనిరూఢి నున్నవా
రందఱు సాత్త్వికప్రవరు • లందఱుఁ దత్త్వ మెఱింగినట్టివా
రందఱు సత్కృపానిరతు • లందఱుఁ బావను లెన్నిచూడఁగన్. 126

క. ఇట్టట్టన నేటికిఁ ద, త్పట్టణమున నున్నయట్టి • ప్రజ లేజాతిం
బుట్టిన వారలు వంద్యులు, గట్టిగఁ దద్వినుతి నెల్ల • కలుషము పాయున్. 127

క. అం దొకనటముఖ్యునిప్రియ, నందని శైశవమునంద • నానాగుణరే

ఖిం దనరారుచుఁ గ్రమమున, నందంబుగ యౌవనోద♦యముఁ బ్రాపించెన్.

క. కలభాషిణి యనుపేరా, వెలఁది మును వహించు సహజ♦విలసత్కలభా
షలకుఁ దగఁ జాల దప్పు డది, కలికితనముఁ జతురతయును ♦ గలపలుకులకున్.

క. బాలిశకేళిశతాలస, తాలసదచిరావతరణ♦తరుణిమతరుణీ
లోలాలసాలసవిలస, నాలోకనములు విటాళి ♦ నట్టిటు చేసెన్. 130

ఉ. కూఁకటివేఁశిఖోఁ గురులు ♦ గూడకమున్న కుచప్రరోహముల్
పోఁకలఁతోడిసామ్యమును ♦ బొందకమున్న నితంబసీమకున్
వ్రేఁకఁదనం బొకింత ప్రభ♦వింపకమున్న ప్రసూనబాణుఁ డ
ట్టాకలఁ బెట్టెఁ దా నరవ ♦ నామెత బాలికకై విటావళిన్. 131

చ. తనదుమెఱుంగుఁజెక్కిళులు ♦ దాఁకఁగనీక మొగంబు నాఁపుచుం
జనుబొగడల్ నఖాకలనఁ ♦ జక్కిలిగింతలు వోవ లోఁగుచున్
మనసిజు మించుభీతియును ♦ నానయుఁ బూనుచు నీమృగాక్షి యిం
పొనరుచు జెన్నుఁడొక్క యని ♦ యువ్విళులూరుదు రత్తఱిన్ విటుల్. [నం

క. తొలుప్రాయపుమగకొదమల, తలఁపులతమకములు మిగులఁ ♦ దను నెదురుకొ
జలజాక్షి జవ్వనము గను, వెలసెఁ బ్రతిక్షణము వింత♦వింతగ నంతన్. 133

తే. మొదల బలురేఖ గలదఁట ♦ యదియుఁ గాక
వయసు క్రొత్తఁట వెలయాలి♦వంగడమఁట
వనితచక్కఁదనంబును ♦ వన్నెలాఁడి
తనముఁ గల్కితనంబును ♦ దరమె పొగడ. 134

సీ. మెఱుఁగుటద్దపుమించు♦మించుబాగులనింపు, నింపుచక్కనిముద్దు♦నెమ్మొగంబు
నవచంద్రికల నవ్వు♦నవ్వుఁదీవులఁ జూపు, చూపులచొక్కంపు♦సోయగంబు [బుఁ
నారూఢిఁ బలుమాఱు♦మారువిండ్లకు నేర్పు, నేర్పుకన్బొమదోయి♦నెఱతనా
గటికచీఁకటిఁ గప్పు♦కప్పుఁ బూనినకొప్పు, కొప్పు తోరంపుజ♦క్కువబెడంగు

తే. గుబ్బపాలిండ్లు లేఁగాను ♦ గొప్పపిఱుఁదు
బాహులతికలు మృదుపద♦పల్లవములు
బంగరుశలాకపస భంగ♦పఱచుమేను
గలిగి చెలువొందుచుండు నా♦చెలువ మిగుల. 135

చ. బెళుకులఁ జిమ్ముచుం గలికి♦బిత్తఱిచూపు సరత్నకుండలాం
చలకపణోజ్జ్వలత్వముప♦సల్ నెఱపన్ ఝళిపించుచున్ భుజం
గులహృదయస్థలుల్ వ్రుడిచి ♦ కొంచక తోడన పోటుగండ్లఁ దూ
ఱె లలన యౌర యొక్కొకత♦ఱిం బువ్వుఁబోండ్లు కటారికత్తియల్. 136

ఉ. కీర్తనపాత్రచిత్రమృదు♦గీతకళాకలనప్రవీణతన్
నర్తననైపుణీవిలస♦నంబుల పెంపుల నత్యపూర్వని

ర్వర్తితపంచబాణసమ♦రక్రియలన్ హరిణాక్షి యప్సరః
కీర్తిబలెన్ హరింపఁ దొడఁ♦గెన్ విటసంచయచిత్తవిత్తముల్. 137

ఉ. ఆరమణీశిఖామణి మ♦హావిభవంబున నొక్కనాఁడు సిం
గారము లెంతయున్ మెఱయఁ♦గాఁ జెలికత్తెలతోడఁ జేటికా
వారముతోడ వింతచెలు♦వం బనయంబు దలిర్పఁగా వసం
తోరువిలాసభాసురపు♦రోపవనంబున కేగి యచ్చటన్. 138

సీ. కొన్నినల్ వలరాచ♦మన్ననల్ గరగర, మల్లికల్ గొనియున్న♦మల్లికలును
సంతానముల కళి♦సంతానములయాట, పాటల ములు చూపు♦పాటలములు
ఠీవి చేకొన్నపూఁ♦దావిచేఁ బథికాంత,రంగముల్ నొంచునా♦రంగములును
మారుమే లైనబం♦గారుమేడలఁ బోల్ప, భంగి యై మించుసం♦పంగిగములు
తే. మంజులములై కనంబడు♦వంజులములు,కుందములునువాసంతికా♦బృందములును
గేసరములును నవనాగ♦కేసరములు, కాంతలార కంటిరె కడు♦వింత లగుచు.

క. పూఁబోఁడి యొఱసికొని చనఁ, గాఁ బయ్యెద యొడిసిపట్టెఁ♦ గనుఁగొంటె చెలీ
లేఁబొన్నను భళిరా యిది, గో పురుషాహ్వయమునిలుపు♦కొనుసమయంబున్.

క. ఆలికుచంబులు నాగ, య్యాలికుచంబులును వాదు♦లాడెడురొద గాఁ
బోలు ననఁ దనరె నూపుర, కోలాహలచకితకీర♦ఘోషము వింటే. 141

క. లేఁగరువలిచే ముంగలి, పూఁగొమ్మలు పాయఁబడుచు♦భుజగతి నెఱపం
గాఁ గురువక మిదె తివిరెడుఁ, గాఁగిటికిన్ నీకుఁ దగునె♦కైకొనమి చెలీ. 142

చ. పయఁటచెఱంగు శాఖ యను♦పాణిఁ దెరల్చుచు నోలతాఁగి తాఁ
బ్రియమున భృంగకైతవని♦రీక్షణముల్ కుచకుట్మలంబులం
గయికొన నొప్పుపల్లవశి♦ఖామణి మామిడి రిత్తఁ బోవునే
భయ మిఁక నేల యే మిచటఁ♦ బత్రిముఁ బుష్పము వేడ్కనందితో. 143

వ. అని యీప్రకారంబుల మఱియు నొండొరులతో ననేకవిధసరససల్లాపంబులం బిసాళింపుచు నింపు దళుకొత్తఁ గ్రొత్తవిరిగుత్తులచేత నేత్రపర్వం బగుచున్న యాపువ్వుఁదోఁటఁ దఱియం జొచ్చిన. 144

సీ. అర వీడుకొప్పుల♦విరులవాసనకుఁ దో, రపుటూర్పుఁదావులు♦ప్రాపు గాఁగ
నడలమందతఁ బెంచు♦బడలికలకుఁ బిఱుం,దులబ్రేఁగు చనుబ్రేఁగు♦తోడుపడఁగఁ
జెమటచిత్తడిఁ గ్రొత్త♦చెలువుగాంచినవళుల్, మొలనూళ్ల కాంతికి♦బలిమి నొసఁగఁ
బయ్యెద లాడింపఁ♦ బ్రభవించుకంకణ, నాద మందెలమ్రోఁత♦ప్రోద్ది సేయ
తే. మిగుల రొదగాఁ గికాకిక♦నగుచు రతుల
యాయములు సోఁక నెద్దియే♦నాడుకొనుచు
సందడింపుచుఁ బుష్పాప♦చయము సలిపి
యంతఁ గడఁగిరి డోలావి♦హారములకు. 145

వ. అప్పు డాకాశమార్గంబునం గృష్ణసేవాలాలసుం డగుచు నేగుదెంచునారదమ
హామునీంద్రుని మణికంధరుం డనుగంధర్వకుమారుండు గానవిద్యావిశేషాభి
లాషంబునం గొలిచి వచ్చుచునుండి యమ్మగువలప్రగల్భతాగరిమకు వెఱఁగం
దుచు శతానందనందనున కిట్లనియె. 146

మ. తమిఁ బూఁదీఁగెలతూఁగుటుయ్యెలలఁ బం◆తా లాడుచుం దూఁగునా
కొమరుంబ్రాయపుగబ్బిగుబ్బెతలయం◆ఘ్రుల్ చక్కఁగాఁ జాఁగి మిం
టిమొగం బై చనుదెంచుకీవిఁ గనుఁగొం◆టే దివ్యమౌనీంద్ర నా
కమృగీనేత్రలమీఁదఁ గయ్యమునకుం◆గాల్ దాఁచులా గొప్పెడున్. 147

వ. అనుటయు నారదుండు. 148

మ. భళిరా సత్కవి వౌదు నిక్కము తగన్◆భావించి నీ వన్నయా
మెలప్రాయంపుమిటారికత్తెలబెడం◆గే నెందునుం గాన వా
రలడోలాచలనోచ్ఛలచ్చలనముల్◆త్రైవిష్టపస్త్రీలయా
దలఁ దన్నం జనునట్లు మించె ననినం◆ద ప్పేమి యొప్పె యగున్. 149

క. అని పలుకునపుడు నికటం, బున నలకూబరుఁడు దాను◆మొగులుమఱుఁగునన్
ఘన మగుదివ్యవిమానం, బునఁ జనుచున్ రంభ విశద◆ముగ నది వినియెన్.

ఆ. విని యొకింత కనలి◆మన సొకలాగైన, నతని నారదుఁ డని◆యాత్మ నెఱిఁగి
భావవికృతి యెఱుక◆పడనీక యడఁచియ, మ్మగువ తనదుప్రియుని◆మొగముఁ జూచి.

క. ఆలించితె యాపలుకుల, పోలికఁ దెలియంగఁ గలహ◆భోజనముని గాఁ
బోలు మన మితనిఁ గని యుచి, తాలాపము లాడి చనుట◆యభిమత మనియెన్.

ఉ. నారదుఁడుం దదీయవచ◆నంబు వినంబడుదిక్కుఁ జూచె నె
వ్వారలొ మాట లాడుచును◆వచ్చుట తోఁచె నటంచు నచ్చటన్
వారివిమానరత్నమును◆వారిధరంబుమఱుంగు వాసె బా
లారుణభానుబింబ ముద◆యాద్రిమఱుంగును బాయుచాడ్పునన్. 153

క. ఆరంభయును గుబేరకు, మారుఁడు నవ్వేళఁ దమవి◆మానోత్తమమున్
నారదమౌనీంద్రుపదాం, భోరుహములక్రిందిచాయఁ◆బో నిచ్చి తగన్. 154

ఆ. పారిజాతకుసుమ◆సౌరభంబులు వెద, జల్లుతమశిరంబు◆లల్ల నల్ల
నద్దుచును దదీయ◆మగుపాదయుగళి వా, సించి రంతఁ గొంత◆సేపు నిలిచి.

క. ఆవరమౌనియు నొండొరు, పై వదలనిప్రేమ కలిగి◆భాసిలుఁ డనుచున్
దీవించె రంభ యపు డా, దైవతమునివర్యుఁ జూచి◆దరహాసముతోన్. 156

క. ఓమునివర మీఁదీవన, చే మాపైఁ బ్రేమ కొంత◆చెడక నిలుచునో
యేమో కాని యిఁకన్ నర, భామలపోఁడుముల కితఁడు◆భ్రమయక యున్నె.

వ. అని తనమనంబునం గలయీరసంబు సైరింపం జాలక యెక్కసక్కెయంబుగా
నాడుమాటలకు సందియంబు నొందుచు నిది యేమి యనుట వివరింపు మని

మునివరుండు నిలిచి యడుగుటయు దేవరకుం బ్రస్తుతగమననిరోధంబు గాకుం
డ విచ్చేయుఁడు విమానంబుమీఁదికి రా నవధరింపుఁ డన్నియు వివరింపుచు న
రుగుదెంచెద మహానుభావులం గొంతమేర యైనం గొలిచి వచ్చుట భాగ్యంబు
గాదె యనుచు శిష్యసమేతంబుగా నతనిం దమవిమానంబునందు నునిచికొని
తదలంకారచామరంబులు రెండును విచ్చి పుచ్చుకొని తనప్రియుండునుం దాను
నిరుగెలంకుల నిలిచి యల్లనల్లన వీచుచు నప్పుడంతి మునివర్యా యప్పుడు మీ
ర లాన్దోలికావిహారిణులప్రసంగంబున శిష్యుతోడ నే మని పలికితి రది యానతీ
వలయు ననుటయుఁ జఱునగవుతో నతండు. 158

మ. భళిరా సత్కవి వౌదు నిక్కము తగన్ ♦ భావించి నీ వన్నయా
యెలప్రాయంపుమిటారికత్తెలబెడం ♦ గే నెందునుం గాన వా
రలన్దోలాచలనోచ్ఛలచ్చరణముల్ ♦ త్రైవిష్టపస్త్రీలయా
దలఁ దన్నం జనునట్లు మించె ననినం ♦ దప్పేమి యొప్పే యగున్. 159

క. అని పలికితి నిం దేమై, నను గాని తెఱంగు గలిగి♦నం జెపుమా యో
వనజాక్షి యింక దాఁపం, బని యేమి మనంబులోని♦భర మని పలికెన్. 160

వ. అని పలికిన నవ్విలాసిని యతనిం జూచి. 161

క. మీరలు పెద్దలు త్రైలో, క్యారాధ్యుల రేమి యన్న ♦ నంటిరి గా కె
వ్వారలు మాన్పెద రిట నే, మారసి యాడితిరొ యనుచు ♦ నడిగితి ననఘా.

ఉ. ఊహ యొనర్పరో యతిశ♦యోక్తులవర్ణనలందు నిట్టియ
వ్యాహతి చెల్లు నంచునో యి♦ట్లాడితి రింతియ కాక యేవరా
రోహలు మమ్ముఁ బోలమికి♦రూఢిగ నిమ్మెయి నున్న యీజగ
న్మోహనమూర్తి యర్థపతి♦ముద్దుకుమారుఁడె సాక్షి నావుడున్. 163

ఉ. అల్లన నవ్వుచున్ ముని సు♦రాంగనఁ జూచి యెట్టాడుకొన్ననుం
జెల్లుఁ గదమ్మ నీకుఁ గడుఁ ♦ జెల్వుఁడు నిర్భర మైనప్రేమ రా
జిల్లఁగ నిట్లు వర్తిలుటఁ ♦ జేసి మృగేక్షణ యైన నిట్టు రా
వెల్లదినంబులున్ సవతి ♦ యేగతిఁ గల్గునో మీఁదు గంటివే. 164

క. నినుఁ బోలువనిత నీకును, వనజముఖీ యితనిఁ బోలు♦వాఁ డితనికి నెం
దును గల్గి కలఁచునో యి, ట్టనిగాఢపుముదముసొంపు♦తీవులు చను నే. 165

క. అనుటయు నవ్వాల కనినన్, మునివర మీమాట యిట్ల♦మోఘం బగునో
వినలే నిట్టివి మానుఁడు, నను మన్నన చేసి యనుచు ♦ నాతుక మ్రొక్కెన్.

వ. అంత నమ్మహామునీంద్రునియాజ్ఞానుసారంబునం దద్విమానంబు కలభాషిణివిహా
రింపుచున్న మెలదోఁటలోనికిం దిగియె నట్టియెడ రంభానలకూబరులు వినయ
పూర్వకంబుగా నతనిచేత ననిపించుకొని యప్పు డెదుటఁ గాన్పించువాసుదేవుని
ప్రాసాదరాజంబునకుం జెయ్యెత్తి మ్రొక్కి తమవిమానంబుతోడ నిజేచ్ఛం

జనిరి. కలభాషిణియు నట మున్ను తన కనతిదూరంబున వినంబడువారలసల్లాపంబు లాలకించి యుండి తదనంతరంబ ధగద్ధగితదిగంతరం బగుచుం జేర నేతెంచువిమానంబు నవలోకించియు నాశ్చర్యంబు నొందుచుండి యప్పు డట్లు డుగునలకూబరునిరూపలావణ్యాదిసౌభాగ్యంబునకు మిక్కిలి మెచ్చుచుఁ దదాలోకనంబునం దనియక కొంతమేర తద్విమానంబుక్రిందటిచాయం బొదరిండ్లయీరమిమఱుంగున వారిసల్లాపంబు లాలకించుచుం జని యంత నది మిక్కిలి దూరంబుగా నేగుటయుఁ దిరిగి వచ్చుచుఁ దనమనంబున. 167

ఆ. ఇంత రూపవంతు • నెంతయుఁ దనకుఁ గై, వశము చేసికొని య•వార్యగర్వ
మతి చెలంగ భాగ్య•వతి యీలతాంగి యెవ్వతెయొకో మనంగ•వలదె యిట్లు.

చ. మునుపు నిజేశు నర్థపతి•ముద్దుకుమారుఁ డటంచు నానితం
బిని పలుకంగ వింటిని గు•బేరతనూజునకుం గరంబు మో
హిని యగుకాంత రంభ యని • యాడుకొనంగ వినంబడుఁ గా మనం
బున నిపు డెన్న నామెయుఁగుఁ•బోఁడియ కావలయుఁ గా నిజంబుగన్. 169

క. ఇప్పు డిది నిశ్చయంబుగ, నప్పరమమునీంద్రుఁ జేరి • యడుగఁగ వలయుం
దప్పఁ డతఁ డమరమౌనియు, నప్పటి కప్పటికి వచ్చు • యదుపతికడకున్. 170

క. అని చింతించుచు నాయం, గన దా నొక్కతియ యేగి • కడుఁ జేరువ నా
యనుపమతేజుని నారద, ముని గాఁగ నెఱింగి వినయ•మునఁ బ్రణమిల్లెన్. 171

వ. ప్రణమిల్లి లేచి విరచితాంజలి యై నమస్కరించి నిలువంబడి యంజలిబద్ధురా లై. 172

క. మౌనీంద్రచంద్ర యిపుడు వి, మానముతో నేగినట్టి•మహితాత్ములు రం
భానలకూబరులే యన, నానారదుఁ డట్ల యగుదు • రని యాయకతోన్. 173

క. నీ వె ట్లెఱిఁగితి చెపుమా, నా వుడు మీ రాడుకొన వి•నంబడుమాటల్
భావింప నట్ల యౌ నా, భావమునకుఁ దోఁచె ననుచు • భామిని పలికెన్. 174

చ. పలికిన నింత నాడుకొను•పల్కులు వింటివొ యన్న వింటి నో
యలఘుతపోనిధాన తన•యత్యధికం బగురూపసంపదం
జెలువుఁడు కైవశం బనుచుఁ • జెల్లుబడిం బచరించి పల్కె నా
కలికి తదుక్తి కోర్వమి ప్ర•కాశిత మయ్యెను మీవచస్స్థితిన్. 175

క. అనుటయు మునినాయకుఁ డో, వనితా యె ట్లోర్వ వచ్చు • వలవనిగర్వం
బునఁ గన్నుగాన కాడెడి, యనుచితవాక్యంబు లేరి • కైనం దలఁపన్. 176

క. తరుణీ యేరికిఁ జెల్లునె, యరయఁగ నే నింతవార • మనుకొన నిదిగో
పిరువీఁకుఁగ నున్నది తాఁ, గర మద్భుత మైనసవతి•కయ్యముచేతన్. 177

క. సవతి యన నింక నొకతెఁ, భువిలోపల వేఱ వెదకఁ • బోవలయునె యో
ధవళాక్షి నీవ కా నే, రవె దైవనియుక్తిఁ గొంత • ప్రాప్తి గలిగినన్. 178

క. నావుడు సంతతవిరూప, శ్రీవైభవసతికిఁ గాక ♦ సిద్ధించునె యీ
దైవనియుక్తియు మాకో, ల్లైవిధముసఁ బొల్లఁ బడిన ♦ సిద్ధవివేకా. 179

తే. అనుచు నామాట కేమి యో ♦ యంబుజాక్షి
రంభ మొదలైనయేయచ్చ ♦ రలకు నైనఁ
దక్కవే నీదురూపసౌం ♦ దర్యమహిమ
లెక్క సేఁ గాక మిగుల నూ ♦ హించి చూడ. 180


ఆ. అది యటుండ నిమ్ము ♦ ముదిత నిన్నును జూచి
నట్లు దోఁచుచున్న ♦ యది యొకంత
సలిసనాభుకొలుప్ర ♦ సరు వత్తునో యని
వత్తు మిమ్ముఁ జూతు ♦ వరమునీంద్ర. 181

సీ. అని యింతి పల్కిన ♦ ముని పల్కె నప్పుడు, నెలఁత నిన్నడుగుదుఁ ♦ దెలుపుకొంటి
మాశిష్యుఁ డైనయా ♦ మణికంధరాహ్వయుఁ, డిటఁ గొన్ని నాళ్లక్రిం ♦ దటను గ్రొత్త
గాఁగ హాదిం బాడఁ ♦ గానంగఁ దా వచ్చి, దండకరూపసం ♦ స్తవనరచన
మొనరింప నేకసం ♦ తన గ్రహించి పఠించి, సట్టినేర్పరివి గం ♦ దమ్మ నీవు

తే. పేరు కలభాషిణివి గద ♦ బిరుసుచదుర
నగుదు భళిభళి యిపుడు నీ ♦ కది ముఖస్థ
మగుచు నున్నదియే శక్య ♦ మగునె చదువ
ననుచు శక్యంబు గా కేమి ♦ యనుచుఁ బలికె. 182

వ. అమ్మదిరాక్షి మధురగంభీరస్వరంబున నిట్లని చదివె. 183

దండకము. శ్రీకామినీకామితాకార సాకారకారుణ్యధారానవాంకూరితానేకరా
శోణరేఖామయూఖాళికమ్రీకృతాలోకనాలోక లోకైకసంస్తుత్యనిత్యప్రభావా
విభావైభవాధిక్యధిక్కారితానంతబ్రహ్మాండకోటీర, ఆటీకమానామలాస్తంభ
సంభద్యశఃపూరకర్పూరసౌరభ్యమైత్రీపవిత్రీకృతామ్నాయ నాయప్రచారా
నిశాపాదితాపారసంసారసంతాపనిర్వాపణా పాపనిర్వాపణోపాయనామప్రసంగ
సానుభావా భవాభావలోభాకులీభూతచేతస్సునిర్వాతనిర్ణీతసంప్రాప్తసద్భక్తి
మార్గైకవిశ్రామభూమీభవత్తత్త్వరూపా సురూపావళీమధ్యరూపస్వరూపా
గురూపాసనాసాదితానారతానస్యనాంకర్యశక్త్యైక్యమాధుర్యధుర్యప్రసన్నాప్ర
సన్నావళీమానసోద్దిష్టభోగాపవర్గాభిలాషా హృషీకేశ యీశానవాగీశముఖ్యుల్
ముఖ్యుల్ సువిఖ్యాతమైనట్టినీదివ్యచారిత్రచాతుర్యప్రచారంబు పారంబు ముట్టంగ నెట్లెం
పంగ లేరంచు నెంచంగ వించుం బ్రపంచస్వభావంబు నేమానక ట్టెయ్య నీమున్
దటన్ జాటువాచాటతల్ చూపుచున్నార మిన్నేరముల్ నున్నవెల్ల చేసి సర్వజ్ఞ
పు మోహ వాసుదేవా సదానంద గోవింద సేవించుమావిందనై సుందరాకారా


23812

మొందింప నెందుఁ విచారంబు లేమిఁ వచోగోచరాగోచరత్వంబు లూహింపలే మైతి మోదేవ మీపాదసేవాదరంబుఁ మదిం గోరుచుఁ వేదవాదుల్ శమాదుల్ కడుం జాల నార్జించి భోగేచ్ఛ వర్జించి నానాతపశ్చర్యతాత్పర్యవ్యాకులత్వంబునం గైకొనఁ మాకు నేయత్నముల్ లేక యోకృష్ణ యీవై వడిఁ మీకృపాలోకసంసిద్ధి సిద్ధించుటల్ బుద్ధిఁ దర్కింప నత్యంతచిత్రంబుగాదే జగన్నాథ యీరీతిఁ జెన్నార ము న్నేఋషుల్ మిమ్ముఁ గన్నారఁ గన్నారు మాకన్ను లెన్నంగ నేపుణ్యముల్ చేసెనో యీవిశేషంబుఁ గాంచెఁ విరించోదయస్థాననాభీసరోజా సరోజాతజాతాండముల్ తండతండంబు లై యుండ నొండొండు నీరోమకూపంబు లేపారఁగాఁ దాల్చుటల్ చెప్పఁగా నీవు గోవర్ధనం బెత్తి తంచుఁ వరాహావతారంబునఁ ధారుణీచక్రముం దాల్చి తంచుఁ మహాకూర్మభావంబునఁ మందరగ్రావముఁ మోచి తంచుఁ జగంబుల్ సమస్తంబు త్రైవిక్రమప్రక్రియావేళఁ బాదత్రయిం జాలఁ బూరించి తంచుఁ నుతింపంగ యుక్తంబె భక్తప్రజాధీన దీనిఁ వివేకించి లోకంబులోఁ గొంద ఱార్యోత్తముల్ సర్వవేదంబులుఁ సర్వవాదంబులుఁ సర్వయాగంబులుఁ సర్వయోగంబులుఁ సర్వమౌనంబులుఁ సర్వదానంబులుం జూడ నీదాసదాసానుదాసాంఘ్రిసంసేవలోఁ గోటికోట్యంశముం బోలఁగాఁ జాల వంచుం దదాచారముం బూని వర్తింతు రత్యున్నతిఁ సర్వసంకల్పనిత్యోదయా యేము నీ నామమాత్రంబు మానాలుకం జేర్చుటల్ దక్క నొక్కింతయుఁ దక్కుత్రోవల్ భవన్నాయ దాఁటంగ లే మవ్యయా భవ్యయోగీంద్రసాంద్రాదరా కాంక్షితైకాంతసంసేవనా భావనాతీతకల్యాణనానాగుణశ్రీసముద్భాసితాంగా మముం గేవలం బైన కారుణ్యదృష్టిం గటాక్షించి రక్షించు లక్ష్మీమనోవల్లభా దేవదేవా నమ స్తే నమ స్తే నమ స్తే నమః. 184

మ. అని యీవైఖరి నంతయుం జదివి దైత్యారాతి యీదండకం
బునకుఁ మెచ్చుచు నిచ్చినట్టిది గదా ♦ భూరిద్యుతిఁ నీదుశి
ష్యునికంఠంబున నొప్పునావిమలర♦త్నోదారహారంబు స
న్మునిలోకోత్తమ యంచుఁ బల్కి మఱియుం ♦ బూఁబోఁడి దా నిట్లనున్. 185

సీ. పొసఁగ ముత్తెపుసరు♦ల్పోహళించినలీలఁ, దమలోన దొరయుశ♦బ్దములు గూర్చి
యర్థంబు వాచ్యల♦క్ష్యవ్యంగభేదంబు, లెఱిఁగి నిర్దోషత ♦ నెసఁగఁ జేసి
రసభావములకు న♦ర్హంబుగ వైదర్భి, మొద లైనరీతు లి♦మ్ముగ నమర్చి
రీతుల కుచితంబు ♦ లై తనరారెడు, ప్రాణంబు లింపుగాఁ ♦ బాదుగొల్పి
తే. యమరనుపమాదులునుయమ♦కాదులు నగు,నట్టియర్థశబ్దాలంక్రి♦యలుఘటించి
కవితఁ జెప్పంగ నేర్చుస♦త్కవివరునకు, వాంఛితార్థంబు లొసఁగని♦వారుగల రె.

లయవిభాతి. చలువ గలవెన్నెలల◆చెలువునకు సౌరభము ◆ గలిగినను సౌరభముఁ◆
జలువయుఁ దలిర్పం, బొలు పెసఁగుకప్పురపుఁ◆బలుకులకుఁ గోమలత ◆ నెలకొనిన
సౌరభముఁ ◆ జలువపసయుం గో,మలతయును గలిగి జన◆ముల మిగులఁ బెం పె
సఁగు◆మలయపవనంపుఁగొద◆మలకు మధురత్వం, బలవడిన నీడు మఱి ◆ కల ద
నఁగవచ్చుఁ గడు◆వెలయఁ గలయీసుకవి◆పలుకులకు నెంచన్. 187

క. ఊరక యటు మిముబోఁటులు, చేరువఁ బఱియింపఁ గనిన ◆ సిద్ధింపవె యే
కోరిక లైన నజస్రముఁ, గోరుదు మీవీణ మోసి◆కొని కొల్చుటకున్. 188

సీ. మునినాథ యిట మున్ను ◆ వనజదళాక్షుని, యంతఃపురంబున ◆ కరుగువేళ
మణికంధరునిఁ దదం◆గణమున నిల్పి మీ, వీణియ మీరలే ◆ పాణిఁ బూని
పోవఁగాఁ జూతు న◆ప్పుడు దానినేఁ బుచ్చు,కొని కొల్చి వత్తునో◆యని తలంతు
దేవరచిత్తంబు ◆ దెలియమినట్లు సే,యఁగ నేమి దోఁచునో ◆ యనుచు వెఱతుఁ

తే. గరుణనంతమాత్రపుటాడి◆గంబు నాకు, ముదలఁ బెట్టుఁడటంచు కే◆ల్మొగిచి మిగుల
వినయ మొప్పఁగ నాయింతి◆ వేఁడుకొనియె, నతఁడునట్ల కానిమ్మని◆యనుమతించె.

వ. అనుమతించుటయు నమ్మహాత్మునియనుగ్రహం బీపాటి గలిగె దీనం జేసి నావాంఛి
తంబును సఫలం బగు నని సంతసిల్లి రంభానలకూబరులవలనఁ గడపట వినంబడి
నవాక్యం బొకటి దలంచుకొని యది తెలియుటకుఁ గృతాంజలి యై వినయభ
రంబునఁ గొంకుచున్నదాన మణికంధరుండు రహస్యశంక నెడఁగలుగఁ జనఁగ
నమ్మహాముని కిట్లనియె. 190

సీ. మహితాత్మ మీర లి◆మ్మహి నుండ సంకోచ,పడియే మొమిక్కిలి◆పొడవుచనఁగ
నీకవిమానంబు ◆ నిలచేర్పునన కొంత, మేరఁ బోనిచ్చె న◆మ్మిథున మిప్పు
డేను వృథాభ్రాంతి ◆ సింతనంతను దాని, వెంబడిఁ జని పల్కు ◆ వింటి నొకటి
వినుఁ డది యర్థేశ◆తనయుఁ డోయబల యి, న్నారదుమాటలు ◆ నడుమ వేఱ

తే. పొడమె నేమయ్యె నలకళా◆పూర్ణుసుద్ది, కడమ చెపుమన్న రంభయ◆ప్పుడ తెలుపనె
నీకు మఱి చెప్పరా కుంట ◆ నీకథయును, నీకు నాతోడుసుమ్ము బ్బ◆నీకుమనియె.

తే. ఏ నెఱుఁగ వేడ్కపడుచున్న◆దాననోత, పోధనోత్తమ యాకళా◆పూర్ణుఁడనఁగ
నెవ్వఁ డాతనిసుద్ది ము◆న్నేమి చెప్పె, నెద్ది చెప్పరా దనియె నా◆యిగురుఁబోఁడి.

వ. ఇది యానతీవలయు ననిన నతండు వెఱఁగంది యిది యంతయు నపూర్వంబు
దీనిఁ దెలిసెదం గాక యని కొంతదవ్వు నిశ్చలుం డగుచు విశ్వప్రపంచంబునం
గలభూతభవిష్యద్వర్తమానవర్తనంబు లన్నియు విమర్శించి తత్ప్రకారంబుఁ
గాంచి కలభాషిణిం జూచి యారంభప్రియునకుఁ జెప్ప రా దనినకథ యత్యపూ
ర్వంబు నాకునుం జెప్పఁ దగ దని పలికిన. 193

తే. అనఘ చెప్ప రానికథాంశ◆మట్ల యుండ, నిమ్ము నలకూబరునకున◆య్యింతి యేమి
కారణమ్మున నీప్రసం◆గము వచించెఁ, దెలుపుఁ డన దాని కిట్లని◆ తెలిపె మౌని.

సీ. ఈరంభయును వీఁడు ♦ నేవేళయును రతి, క్రీడాపరాయణుల్ ♦ కేవలమును
వీరి నెండొరుహాస ♦ వీక్షణోక్తులు దక్కి, నట్టిచేష్టితములు ♦ నట్టి వైన
మన్మథోద్దీపన ♦ మహిమఁ జొక్కించునో, కొక్కకప్రేమచూ ప్పిది ♦ యుర్విఁ గలదె
కావున మము నేఁడు ♦ కనుఁగొనుటకు మున్ను, రంభ సమీపమునఁ ♦ [illegible]
తే. శుభ్రఘనరేఖవర్తిల్లఁ ♦ జూచి నగుచు, బ్రహ్మతో నున్న శారదా ♦ రమణిఁ [illegible]
ధనదసుతుఁడు నమ్మాటకుఁ ♦ దరుణిమోవి, దంతశిఖి నొత్తిన త్తఱిఁ ♦ దనరుతమిని.
క. ఒత్తుటయు నెందుఁ గలుగని, క్రొత్త తెఱంగునఁ జెలంగు ♦ కోమలకలవా
గ్వృత్తి యపు డొకటి బహువి, చ్ఛిత్తికమై దానికంఠ ♦ సీమం బొడమెన్. 196
ఉ. ఏమెడ నెన్నఁడుం గనని ♦ యింపులు గుల్కెడుతద్గళస్వనం
బాయత మైనకౌతుకము ♦ నద్భుతముం మొలపింప నేది యే
దీ యిది చాలఁ గ్రొత్త భళి ♦ యింకొకమా ఱేక నొక్కమా ఱటం
చాయలినీల వేణి నల ♦ కాధిపసూనుఁడు వేఁడ వేఁడినన్. 197
క. నాచేత నింకఁ గా దిది, యోచెలువుఁడ యనఁగఁ గాక ♦ యున్నం గా విడ నీ
నోచెలువ యనఁగ వచనా, గోచరసల్లాపరసము ♦ కొం తపు డొదవెన్. 198
వ. అంత నక్కాంత కాంతునికి సంతసంబుగాఁ గొంతకొంత తత్ప్రార్థనంబు సఫలం
బు చేసె నతం డంత నింతకు మున్నిది యెన్నండును విన్నయది గా దిప్పు డి
ప్పగిది నొదవెఁ జెప్పు మని గ్రుచ్చి గ్రుచ్చి యడుగ నిది నేఁడు నేర్చినది కాదు
తడవులనుండియు నే నెఱుంగునదియ యొక్క కారణంబున నిది యెఱుకపడకుం
నెఱియ మఱచియు నేఁడు బాలభానుపాండుమేఘసంసర్గవిశేషవీక్షణంబునఁ
దలంచిన మానసంబులోనన పూని యుండి యిప్పటినిముండగంబునలసఁ గలిగి
వెలివిరియ నిచ్చితి నని పలికిన నతం డి ట్లనియె. 199
తే. ఏమికారణమున దాఁచి ♦ తిన్నినాళ్లు
తరుణి యెఱుఁగింపు మనుఁడు నే ♦ తత్ప్రసంగ
మునఁ గళాపూర్ణకథలు వ ♦ చ్చునె యనియెడు
తలఁపుచే దాఁచితి న టంచు ♦ వెలఁది పలికె. 200
సీ. పలికి యోపౌరుషా ♦ భరణతత్కథలు వచ్చిన నేమి యంటేని ♦ వినుము వెలియు
నాకథ లింకఁ జెప్పి ♦ నట్టివారును విని, నట్టివారును ధాత్రి ♦ యందుఁ బుత్ర
పౌత్రప్రపౌత్రాది ♦ బహుసంతతియుఁ దన, ర్చుచుఁ జిరకాలంబు ♦ ప్రచుర[illegible]
దభివృద్ధిశోభిత ♦ శుభసౌఖ్యములు గాంతు, రనుమాట యున్నది ♦ యా[illegible]
తే. యేను నీ కది చెప్పిన ♦ దీనికొఱకు, నవనిఁ బుట్టంగ వలయునో ♦ యని వెఱచితి
ప్రాణవల్లభ యవి తావ ♦ కాంగసంగ, సౌఖ్యమునఁ జేర్చునాకుని ♦ ష్టంబులగునె.
తే. అదియు వింటివి గద యని ♦ యనియెదేని, యేను వినినట్టివిమ్మట ♦ నిట్టిమాట
పలికె నొక్కయమోఘవా ♦ గ్విలసనుండు, కావున వచింప వినని కఁ ♦ గాదు నాకు.

వ. అని చెప్పె నని చెప్పి నారదుండు. 203

తే. అతివ విను రంభకును గల • యట్టిభయము
నాకుఁ గల్గుటఁ దత్కథ • నీకుఁ జెప్పఁ
గూడ దట్లయ్యు మిక్కిలి • కువలయమున
వెలయఁ గల దది వెలయుత్రో • వలును గలుగు. 204

వ. అది యట్లుండె రంభానలకూబరు లవ్విధంబున సల్లాపం బొనరించినయనంతరంబ తద్విమానంబు మత్సమీపంబున కేతేర మీఁదోలికాప్రసంగంబులు నడియె నని కలభాషిణికిం జెప్పె నప్పుడు తద్వనలక్ష్మీవిలోకనకౌతుకంబున కెడగాఁ జని యున్నమణికంధరుం బిలిచి యంబుజాక్షునికొలువువేళ దప్పకుండం బోవలయు ర మ్మనుచు నచ్చటఁ గదలి చనియెఁ గలభాషిణియు నంతఁ దనుఁ జేర వచ్చిననెచ్చెలులుం దానును నిజగృహంబున కేగి వేగంబ కొలువుసింగారంబు సంఘటించుకొని కృష్ణునగరి కరిగె. 205

శా. శ్రీనంద్యాలపురాంక వాగ్విభవల • క్ష్మీనాథపర్యంక సు
జ్ఞానశ్రీమిథిలేంద్ర సూనృతనచ • స్సంధాహరిశ్చంద్ర వి
ద్యానైపుణ్యసముద్భటార్భటికవి • ద్వద్వాదవాచాలితా
స్థానీమందిర యిందిరారమణప • త్పంకేరుహేందిందిరా. 206

క. అంభోనిధిసాధారణ, గాంభీర్య యరాత్యసుప్ర • కాశనచయకు
జ్జృంభరితరవారిమహా, కుంభీనసవర్య సమర • గురుభుజశౌర్యా. 207

మాలిని. శేషసుభాషణ • శీలవిభూషణ, సేవకపోషణ • చిత్తరిపూ
న్మేషనివర్తన • నిర్మలకీర్తన, నిత్యనవర్తన • నీతికళా
పోషవిచక్షణ • పుణ్యవిధిక్షణ, భూసురరక్షణ • భూరిమద
ద్వేషణశాసన • ధీజలజాసన, దీప్తివిభాసన • ధీరమతీ. 208

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళియమరనార్యతనూభవసౌజన్యగేయసూరయనామధేయప్రణీతం బైనకళాపూర్ణోదయం బను మహాకావ్యంబునందుఁ బ్రథమాశ్వాసము.


శ్రీ రస్తు.

ఓం నమః కామేశ్వర్యై.

కళాపూర్ణోదయము.



ద్వితీయాశ్వాసము.



ఖండాద్రిహిమాచల
మేఖలికావిలసదపరి • మితహయరింఖా
లేఖితజయలాంఛన నృప
శేఖర నంద్యాలనార • సింహునికృష్ణా. 1

వ. అవధరింపు మవ్విధంబునం గలభాషిణితోడ సంభాషించి యరుగుచు నారసిం
హు తనమనంబున. 2

చ. హృదయము వ్రేఁగొకింత శమి • యించెను జెల్వపుఁగ్రొవ్వు పెంపున
బొదలెడు రంభకున్ సవతి • పోరు గణించుట కంకురార్పణం
బిది యిటు గొంత చేసితి న • పేక్షిత మంతయు నైనయట్ల యీ
సుదతియ చాలు దానికి న • సూయయు నున్నది మాట లారయన్. 3

క. ఎంచఁగ నాగమనమునకు, నించుక చుట్టైన నయ్యె • నిది యోగ్యము సా
ధించుట కెవ్వారిని బో, రించనికుణ మొక్కటియుఁ ద • రింపఁగ వశమే. 4

వ. అని తలపోయుచు శిష్యుండునుం దానును బురప్రవేశమార్గంబున నరుగు
చుండె నప్పుడు. 5

సీ. దవుదవ్వులనె నేఁడు • ధరణికి దిగివచ్చు, చున్నవాఁ డిది యేమి • యొకొ యనియు
గయ్యంబులిడ నెందు • గతిగల్గునోయని, వెదకుచు నేతెంచు • విధమొ యనియు
బవనేరితము లైన • పాదపాంసువులనిం, దఱఁగృతార్థులఁ జేయు • కొఱకొ యనియు
నీమార్గమహిపుణ్య • మెట్టిదియో ఫలం, బునకు రాకదిరిత్త • చనునె యనియు

తే. దను నెఱుఁగువార లతిదూర • మునన లేచి
రెండుచేతులు మొగిచి న • మ్రిల్లుచుండ
నికటమునఁ గన్నవారలు • నేలఁ జాఁగి
యాదరమునఁ బ్రణామంబు • లాచరింప. 6

చ. అలఘువినీతిసంభ్రమస • మాకులతన్ వెసఁ బల్లకీలు సా
దలములు వారువంబులును • దంతులు నాదిగఁ గల్గువాహనం
బులు డిగి వచ్చి మ్రొక్కుదొర • మూఁకలప్పెల్లునఁ ద్రోవ చాల సం
కులముగ నందుఁ గొంద ఱొక • కొంత బరాబరిఁ జేసి కొల్చి రాన్. 7

మత్తకోకిల. కొందఱం గడకంటిచూపులఁ • గొందఱన్ నెఱిమాటలం
గొందఱం జిఱునవ్వుడాలునఁ • గొందఱం దగుదీవనం
గొందఱం జెయి చాఁచి తెమ్మని • కొందఱం గిలుదండ గొం
చుం దపోధనుఁ డాదరించెను • సొంపుగాఁ బ్రణతాత్ములన్. 8

వ. అవ్విధంబున సకలజనసేవనం బాదరించుచు శిష్యగణంబును దాను నమ్మునివరుండు
పరస్పరవిఘట్టనవాచాలవీచీహస్తసమార్జితచర్చరీమచర్చికాచర్చాంకురంబులన
లసను, సంకులకలహంసచక్రవాకపుష్కరాహ్వయప్రముఖజలపక్షిసందోహకో
లాహలంబులవలనను, అవిరళవికసితశతపత్రఖండమండలీపాండిమచ్ఛలవిలసి
తప్రహసితంబులవలనను, నికటంబునం బొదలుజలధివిలసనంబులఁ జెలరేఁగి గతి
సేయుసోయగంబునం బరిగిన పరిఖావలయంబులను, పరిఖావలయసలిలనిధన
ముత్తాలకల్లోలశీకరాసకీర్యమాణంబు లగుచుం బెనయుచు నుభయతటమాక్ర
మ్యమాణభోగిప్రభోగవేష్టనప్రకారానుకారిణంబులై రాణించుచుం ది
రుగుమెఱుఁగుదీఁగెలు ప్రకాశింప నైశాఖపర్వతసితాంబడంబరవిడంబనచతురం
బులై చూడ నొప్పు నైదూర్యప్రాకారంబులును, ప్రాకారవలయవిపులకపిశీర్ష
సముదయసముత్కీర్యమాణమాణిక్యనివహవివిధకాంతిసంతానసోపానసమాలి
కాస్తోమాభిరామపర్యంతభాగం బగుచుం బౌరవిభవలక్ష్మికిం బట్టినయాతపత్త్రం
బురీతి నుద్ద్యోతించుగగనమండలంబునకుం బాండురత్వసంపాదనంబున సొంపొన
ర్చుసమున్నతశిఖరసంసక్తనిర్ణిక్తమహార్ఘకళశవిశేషంబులతోడం బసిండికాము చెలువు
నలవరించువాసుదేవప్రాసాదరాజంబును, వాసుదేవప్రాసాదరాజకైతవద్యో
తమానశాతకుంభకుంభినిధరంబునకుఁ బ్రత్యంతపర్వతభంగి నంగీకరించి య
లంకారంబు గావించువసుదేవసంకర్షణసాత్యకిప్రద్యుమ్నాదియాదవసంఘసౌ
ధయూథంబులును, సౌధయూథభూధరవ్రాతజాతమహాతరంగిణీబృందసందే
హంబు ప్రభవింపం జేయునుభయపార్శ్వభాగహీరమయగృహాభిత్తిసంతతతంతి
న్యమానసమరీచినిచయపూర్ణరాజమార్గంబులును, రాజమార్గసజ్జితశైవాలినీశై
వలభావభాసురంబులై పాలుపారుగారుత్మతబహిర్ద్వితర్దికానికాయంబును, బ

హిర్వితర్ది కానికాయవిరచితకురంగనాభిగోముఖోపరితరంగితరంగవల్లీమతల్లి
మనోజ్ఞమౌక్తికమండలీపాండిత్యంబు లత్యంతకాంతంబు లగుచు నుత్తుంగహర్మ్య
శిఖరకేతుసంఘసంఘర్షణశకలితపతితాంతరిక్షఖండలక్ష్యమాణనక్షత్రస
త్ప్రతీతిసంధుక్షణవిచక్షణంబు లై వీక్షణపర్వంబు నిర్వహింపం బెంపు మీ
చుం దదవలంబనలంబమానవివిధాంబుదకదంబకంబు డంబుఁ జూపుకలువడం
లును, గలువడంబులం దవిలినమిళిందంబులచందంబు నందపఱచుచంద్రశా
ఖేలనాలోలనాళీకలోచనాలోచనంబులమరీచివీచికలపెల్లు చిల్లునం జిమ్మనగ్గ
వులఁ జిమ్ముగంధసారకస్తూరికాసీరధారాప్రసారంబులతెఱం గెఱుంగింప బ
రురంగుపసలఁ బసవువసంతంబు లాడుభావంబున ఠీవి నెఱపుభర్మహర్మ్యశ్రీల
లాసంభ్రమోచ్ఛ్వసితవిశరారుకేశబంధంబులో యనంగబంధురంబు లగువా
ఘరగంధవహనివహవిహరణవిస్మృమరకాలాగురుధూపధూమంబులును ధూ
ధూమశ్యామికామిషంబున నిజస్వామికొలువునకు నిబ్బరంపుఁ బేరుబ్బుస
బ్బకొనుచుఁ జేరినశృంగారరససముద్రంబునకు నిర్ణిద్రవిద్రుమకుడుంగస
సాంగత్యసౌభాగ్యంబు ననుగ్రహింపుచుఁ బ్రత్యగ్రజాగ్రదగ్రస్థలస్థాపితకురు
దకలశకందళచ్ఛవిచ్ఛటాజటాలితంబు లగుగోపురంబులును, గోపురద్వారతో
ణవ్యాజవిభ్రాజమానమంగళసూత్రసువ్యక్తనిర్వర్తితపరిగ్రహగృహస్థభవ
ముపభోగనిస్తంద్రు లగుసకలజనులును, అత్యంతచిత్రతరమహత్త్వంబున
ర్తిల్లునుత్తమోత్తమకీర్తులం బొగడొందు తద్ద్వారకానగరంబు దరియ
జొచ్చి రంత. 9

సీ. మహనీయకురువింద•మాణిక్యకాంతుల, చేతఁ బల్లవితమై • చెలువు మీఱు
మరకతమణిసము•త్కరమరీచిచ్ఛటా, పత్రసంతతిచేత • బాగు మీఱు
నకలంకనవ్యమా•క్తికచాకచక్యప్ర, సూనసంపదచేత • సొంపు మీఱు
నింద్రనీలజ్యోతి•రిందిందిరశ్రేణి, విలసనంబులచేతఁ • బొలుపు మీఱుఁ
తే. దనసమున్నతిచే నభ•స్తరువుఁ బ్రోచి
విమలశిఖరాగ్రకనకకుం•భములచేత
సఫలితంబుగఁ జేయుచుఁ • జాల వెలయు
నంబుజాక్షునికొలువుకూ•టంబు గాంచె. 10

క. కాంచి మణికంధరునితోఁ, గాంచనగర్భజుఁడు వలికెఁ • గలకాలము నీ
క్షించిన నిది నిచ్చలు నొక, యంచితరుచి నెఱపుచున్న•యది కనుఁగొంటే. 11

శా. ఆవైకుంఠముఁ జూచినట్లు కడు నిం•పై యీసభామంటప
శ్రీ విస్ఫూర్తికతంబునన్ మిగుల • నాచిత్తంబు నానందము
దావైచిత్రిఁ గరంచుచున్నయది • యేతద్ద్వారకాపట్టణం
బీవిశ్వంబునఁ గల్గుమే లిదయ • పో యెందున్ వివేకించినన్. 12

వ. అని పల్కుచుఁ జేరం బోవునంత. 13

క. ఆఋషియాగమనం బపు, డారసి చని చెప్పి రంబు•జాక్షునకు బహి
ర్ద్వారిణు లగుపరిచారిక, లారీతిని జెప్ప నతని•యానతికల్మిన్. 14

సీ. బంగారుగొలుసులు • పవడంపుఁదరమైన, కోళ్లును వింతబా•గులబొగడలు
రత్నంపుఁజిలుకలు • రాయంచప్రతిమలు, పసిఁడిపువ్వులవ్రాఁత•పనులసొబగు
వివిధంబు లగుచిత్ర•విరచనలును దసి, లీనూలుపట్టెయ•ల్లికబెడంగు
పలుతెఱంగులపట్టు•తలగడబిల్లలు, మవ్వంపుఁగుంకుమ•పువ్వుపఱుపు
తే. గలిగి మెఱుఁగులు దిక్కులఁ • గడలుకొనఁగ
మించుదంతపుటుయ్యాల•మంచమునను
బాలుపు మీఱుచుఁ దనయంతి•పురముసతుల
యూడిగంబులు గైకొంచు • నున్నశౌరి. 15

ఉ. అప్పలుకుల్ చెవిం బడిన•యంతన దిగ్గున లేచి యెట్టిటా
యప్పరమేష్ఠినందనుఁడె • యా నెహజారపుఁద్రోవ వచ్చెనే
యెప్పుడు నంతరంగుగతి • నిచ్చటికే చనుదెంచు నివ్విధం
బిప్పుడు చాలఁ జిత్ర మిది • యేమకొ యంచు ససంభ్రమంబునన్. 16

సీ. తూఁగుటుయ్యాలఁ దూఁగు•చోఁ గొంత చెదరిన, యరవిరివన్నెబా•గట్ల యుండ
నడపంబుతొయ్యలి • మడిచి యిచ్చినకీల, నాకుచిలిక చేతి•యంద యుండ
నట్టెటు తొడిగిన•యంఘ్రులరత్నంపు, సమ్మాళిగలు సారె • జాఱుచుండ
రాణివాసపుఁజామ•రగ్రాహిణులు గూడె, నరుగుదెంచితమంత • మరలుచుండఁ
తే. దనకుఁ గైదండ యొసఁగిన•తరుణకేలు
వదల నెఱుఁగమి నది త్రోవ • వచ్చుచుండఁ
గనిన వా రెల్ల నెదురుగుచుఁ • గలఁగుచుండ
మురరిపుఁడు వాకిటిహజారి•మునకు వచ్చె. 17

తే. ఇట్లెదుర్కొని ప్రణమిల్లి • యుంపుపెంపు
దనరఁ గైదండ యొసఁగి త్రో•డ్కొనుచు నేగి
యతనియాజ్ఞ వెంబడిని శు•ద్ధాంతనికట
భాసి యగునొక్కమణిసభా•భవనమునను. 18

మ. జగదీశుండు తపోధనాగ్రణికిఁ బూ•జావర్తనల్ నాఁడు క్రొ
త్తగ నేతెంచినవానికిం బలె మహా•తాత్పర్యసంయుక్తుఁ డై
తగఁ జేసెం గడుఁ గ్రొత్తక్రొత్తగుచు న•త్యంతాదరం బెక్క ధ
ర్మగరిష్ఠాత్ములబుద్ధి పూజ్యు లగువా•రల్ పల్మఱుం వచ్చినన్. 19

ఉ. అప్పుడు తత్సభాగృహస•మాగమనార్హులు కొల్వునేత కై
యెప్పటియట్ల యందఱు బ•హిస్స్థితు లై యెఱిఁగించి పంపఁ దా

నప్పురమర్షి వీడ్కొలుపు◆నంతకు రమ్మనఁ గొంకి యచ్యుతుం
డప్పలుకుల్ గణింపక త◆దంచితగోష్ఠిన యుండె నింపుతోన్. 20

ఉ. మానినవరేణ్యుఁ డిట్లనియె ◆ మా కొక పెద్దతనం బొనర్చి రా
జ్యానుగుణప్రవర్తనల ◆ కక్కట యిమ్మెయిఁ గొంకితేని న
న్నోనలినాక్ష పొమ్మనుట◆ యుక్తము నీ కిపు డట్లు గాక మీ
వానిగఁ జూచితేని కొలు◆వం బిలుపింపుము వారి నావుఁడున్. 21

మ. చెలులం జుట్టల దండనాథుల విప◆శ్చిద్వర్యులన్ సత్కవీం
ద్రుల మంత్రీశుల వారముఖ్యుల ముకుం◆దుం డెంతయుం బ్రీతితోఁ
బిలుపించెం బొడగాంచి రవ్విభవశో◆భిన్ వారలన్ వేత్రహ
స్తులు దమ్మందఱ నప్డు పేరెలుఁగుతోఁ ◆ దోడ్తో నెఱిఁగింపుచున్. 22

తే. కమలనాభుండు నపుడు శీ◆ఘ్రంబ తనదు
కొలువు వీడ్కొంచు మౌనిఁ దో◆డ్కొనుచు నేగె
నంతిపురమున కాతండు ◆ నాత్మశిష్యు
వెలుపలన నిల్పి తాఁ దన◆వీణెఁ గొనియె. 23

ఆ. అప్పు డతనిచేతి◆యావీణెఁ దాఁ బుచ్చు, కొనియె సంభ్రమమునఁ ◆ గూడ నేగి
కరము వినయ మొప్పఁ◆గలభాషిణిముకుందుఁ, డపుడుదానిఁ జూచి◆యల్లనగుచు -

క. ఏమీ శిష్యత్వంబున, నీమునివరుసేవ సేయ ◆ నిచ్చ వొడమెనో
యోమగువ యనిన విని యది, యేమియు లే దని వినీతి ◆ నిటు నటు నొదిగన్ -

ఉ. ఒదుగుటయున్ యదుప్రవరుఁ◆డోహరిణాక్షి తలంక నేల నీ
కిది కడు లెస్సబుద్ధి కృప ◆ నిట్టిమహామహు లాత్మసేవకుల్
హృదయమునందు నియ్యకొను ◆ టెవ్వరి కున్నది వేయు నేటికిం
బ్రదికితి సేవ సేయుము శు◆భప్రదు నిమ్ముని నిట్ల యెప్పుడున్. 26

ఉ. నీమతి పెంపు పాడుకొను◆నేరుపులున్ మృదుమంజులస్వర
శ్రీమధురత్వముం గనుచుఁ ◆ జిత్తములోపల నేను నెంతు ని
క్కోమలి కొంత నారదున◆కుం బరిచర్య యొనర్చునేని వి
ద్యామహిమం గడున్ వెలయు◆ నంచు నినుం గనుఁగొన్న వేళలన్. 27

మ. అనుచున్ జాంబవతీగృహంబునకుఁ దా ◆ నమ్మౌనిలోకాధినా
థునివెంటం జని శిష్యురాలి నొకతెం ◆ దోడ్తెచ్చితిం దీనిఁ గై
కొని శిక్షింపు మటంచు నల్ల నగుచున్ ◆ గోవిందుఁ డాయింతిఁ బి
ల్చి నయం బొప్పగఁ బల్కె నమ్మగువయుం ◆ జిత్తంబు రంజిల్లఁగన్. 28

క. నాకు మును మీరు చెప్పెడి, యాకలభాషిణియె యిది య◆టంచును వినయో
త్సేకమునఁ బలికె మునికి వి, వేకిత నుచితోపచార◆విధు లొనరించెన్. 29

సీ. అంతట గోవిందుఁ ♦ డాయింతిఁ జూచి యో, వనజాక్షి యిచటికి ♦ మునివరేణ్యుఁ
డేతేగ దొరకొని ♦ యెన్నియో నాళ్లయ్యె, నీ వేమి దిద్దితి ♦ వెలుఁగఁ జెపుమ
గానచాతురిఁ దాను ♦ గడుఁ బ్రోడయయ్యుఁ దం, బురుమీఁదిమత్సరం ♦ బునను జేసి
మనవిద్య సాధింతు ♦ నని పూని నాఁ డిది, యెందు నెవ్వరును ము ♦ న్నెఱుఁగ కునికి
తే. గావున విశేషములు నీకుఁ ♦ గలవి వరుసఁ, దెలిపి నీనేర్చిన ట్లెల్ల ♦ దిద్దు మనుచు
నొప్పగించితి నిమ్మహా ♦ యోగివర్యు, ననుచు జాంబవతీసతి ♦ వినయ మొప్ప. 30

క. ఎప్పుడును మీవచస్స్థితిఁ, దప్పక యే నడుపుచున్న ♦ దాన నిపుడు నా
తప్పొప్పులు మీ గరయుట, యొప్పుగ విన నవధరింపుఁ ♦ డొకకొం తనుచున్. 31

క. కుందనపుఁగమ్మిఁ దిగిచిన, యందంబున జవరతనము ♦ నలరూఁదేనెల్
చిందినగతి మాధుర్యము, పొందుపడఁగ వీణె మీటి ♦ పొలఁతుక పాడెన్. 32

సీ. ప్రౌఢితో సరిగమ ♦ పధనిస్వరంబుల, ప్రతినియతశ్రుతి ♦ క్రమము లెఱిఁగి
రాగభేదములన ♦ ర్ఘములఁ దొలఁగించి, లయతాళశుద్ధి నెం ♦ తయుఁ దలిర్ప
గ్రామవిశేషమూ ♦ ర్ఛన లేర్పడఁగ మంద్ర, మధ్యమతారసా ♦ మగ్రి దనరఁ
ధాతుమాతువులు గీ ♦ తప్రబంధములందు, సమానలీలమై ♦ నతిశయిల్ల
తే. దోర మగుప్రేమరసమునఁ ♦ దోఁచి త్రోఁచి
వీనులకు నింపుఁ జలువయు ♦ విస్తరిల్ల
నాకరణిఁ దనకాంత య ♦ నేకగతుల
నాత్మగుణగానములు సేయ ♦ నచ్యుతుండు. 33

ఆ. ముదిత మేలు మేలు ♦ కొనగ లే దెందు నీ
యనఘచరితు దిద్దు ♦ మనుచుఁ జనియె
జాంబవతియు నొక్క ♦ సంవత్సరము దాఁకఁ
బాట నేర్పె మునికిఁ ♦ బాటవమున. 34

ఉ. అంతఁ గ్రమంబునం బ్రియుని ♦ యాజ్ఞను సత్యయు భోజకన్యయుం
సంతస మొప్ప నప్పరమ ♦ సంయమి నొక్కొకయేఁడు దిద్ద ర
త్యంతమనోజ్ఞగానపటి ♦ మాతిశయోన్నతుఁ గాఁగ నవ్విభుం
డంతటఁ దాను దిద్దె నొక ♦ యబ్దము పూర్ణము గాఁగ నాతనిన్. 35

వ. అప్పుడు మణికంధరుండు కలభాషిణికిఁ బోలె నంతఃపురకాంతలవలనిశిక్ష యే
మియు లేకుండియుఁ బుండరీకాక్షునియనుగ్రహవిశేషంబున సకలరహస్యసంగీ
తవిద్యాసంపన్నతచేత నారదకలభాషిణులయట్ల యత్యధికుం డయ్యె. 36

క. అమ్మువ్వురకు గానము హరి, యిమ్మెయి నఖిలంబు నేర్పి ♦ యిక మీసంగీ
తమ్మునకు నీడు లేదు జ, గమ్ముల నని పలికి మోద ♦ గరిమం దేల్చెన్. 37

ఆ. అంతిపురములోని ♦ కరిగినప్పుడు తదీ, యాంగనలును దత్ప్ర ♦ సంగ మైన
మానితోడ నీడు ♦ గానవిద్యకు సరి, లే దటంచుఁ బలికి ♦ రాదరమున. 38

క. మణికంధరుఁడును గలభా, షిణియుఁ గొలిచి రాఁగి నాబుు♦ [illegible]
మణి యొక్క నాఁడు యదుభూ, మణు నీడ్కొని వేడ్క [illegible]

ఆ. చనుచు నుండి తనదు♦సంగీతచాతురీ, గరిమపసకు మున్ను ♦ [illegible]
చెలువ లాత్మ మెచ్చి ♦ సలిపినయట్టిప్ర, శంసచాదములు [illegible] 40

వ. వారితో ని ట్లనియె నివ్విధంబున నవ్వారవర్ణినులు మున్ను [illegible]
మదీయసంగీతచాతుర్యంబురీతు లతినూతనంబు లనియు [illegible]
దొరక వనియుఁ బలుకుట గల దది నిజహృదయంబునఁ గలవిధ [illegible]
దికి ముదం బొనరించుకొఱకున్నో యెఱుంగ రాదు [illegible]
ది నైన సమ్మదం బొదవించుట పరమధర్మం బని తలంతురు [illegible]
గట్టిగ నమ్మ రాదు తమ చెలులతోడ నేతత్ప్రసంగంబున [illegible]
తదవబోధంబు గలుగునందాఁక డెందంబు సందియంబు [illegible]
యు నప్పరమతపోధనునకుం గలభాషిణి యిట్లనియె. 41

క. మీవెంట రాకపోకలు, గావింపఁగ నగరిలోనఁ ♦ గలజనములు [illegible]
న్నో వాచంయమ యెఱుఁగుదు, రా వనితలకడకు నాకు ♦ [illegible]

తే. ఇట్లరిగి వారు సఖులతో ♦ నిష్టగోష్ఠి, నాడుకొనుమాటలను [illegible]
నేను మీదాన నగుట మీ♦గానకథలు, వడిన వ్వేళఁ [illegible]

సీ. నా కపేక్షిత మైన♦నాతిరూపు ధరింప, సామర్థ్య మబ్బిన ♦ [illegible]
సఖులరూపముఁ దాల్చి♦సముచితంబగు వేళఁ, జని [illegible]
నన నిది నెపముగా♦ను నిధీశసుతుని దా, రంభ మై [illegible]
యదియమదీయకా♦ర్యానుకూలము కదా,యనియాత్మ [illegible]

తే. యువిద నీ కిట్టిసామర్థ్య ♦ మొదవుటకును, వర మొసఁగితి నేను [illegible]
యంగనలరూపుఁదాల్చియా♦యబ్జనాభు,వనితలతలంపుఁదెలిసి [illegible]

సీ. పనిచిన నా చెల్వ ♦ వనజదళాక్షుని, సతులపాలికిని దత్ ♦సఖులరూపు
ధరియించి వార లొ♦ద్దను లేనివేళలఁ, జని ప్రసంగము దెచ్చి ♦ [illegible]
సంగీతచాతుర్య♦భంగు లనన్యసా,ధారణం బగుట త♦ద్వాక్యసరణి
చేత నెంతయుసుని♦శ్చితముగాఁ దెలిసి య,మ్ముని కది యెఱిగించి ♦ [illegible]

తే. సంయమియు నాయకం జూచి ♦ జాంబవతియు
సత్యభామయు భోజాత్మ♦జయును హరియు
గురువులుగఁ గానకళ లెల్ల ♦ గరిడిముచ్చుఁ
దనముతో నేర్చితివి గద ♦ యనుచుఁ బలికి. 45

తే. కొమ్మ మున్ను నీవాత్మలోఁ♦ గోరినట్టి,కాంతు రంభామనోహరా♦ [illegible]
మెఱయువానిని గూడి ర♦మింపఁగలవు, నమ్ము పొమ్మిఁక నీభవ♦నమును [illegible]యె. 46

న. అని యవ్వనిత ననిపి మణికంధరుండును దానును సముచితభాషణంబులు గొంతి
తడవు నడపి నారదుండు నిజేచ్ఛం జనియె మణికంధరుండును దచాదేశంబునం
దీర్ఘయాత్ర కేగ నటమున్న కలభాషిణియు నట్ల నారదుచేత ననిపించుకొని
నిజగృహంబునకుం జని గానాభ్యాసం బుడుగుటం జేసి నగరిశాకపాకలతికా
లంబు చాలమిం గ్రీష్మంబునం దనచిత్తంబు నలకూబరచింతాయత్తం బగుచుం
డం దత్సమీపాగమనంబున కుపాయంబు గానక బహుకాలంబు గడపి కాల
యాపనంబు దుష్కరం బగుటయు నొక్కనాఁడు దా నొక్కతియ వీణఁ గొని
గృహారామంబున కరిగి యుండునంత. 47

చ. లలితపుభూతిపూఁతయును • లాతపుఁగోలయుఁ గక్షపాలయుం
మలకొనుచిన్నకెంజడలు • మందులపాత్రము నాగబెత్తముం
లలిఁ గనుపట్టుకిన్నెరయు • లాహిరిమోదము శృంగినాదముం
జెలు వలరంగ నొప్పు నొక • సిద్ధుఁడు సింగపునారునంబుశ్లోకన్. 48

తే. అభ్రపదవి నేతెంచి య • య్యబల యున్న
తోఁటలోనికి డిగియె న • ద్భుతము గాఁగ
నదియుఁ దన్మహిమకు వెఱఁ • గందు మనము
నల్ల నూల్కొల్పి యర్ఘ్యపా • ద్యాదు లొసఁగె. 49

తే. అతఁడు నొకలభాషిణి • యాత్మగురుని, గృష్ణుఁ గొలువఁగ నేసుజే • గీతవిద్య
పూర్ణముగ నేర్చితే శాక • పాక లిపుడు, మానినాఁడు గి దా దివ్య • మానినరుఁడు.

క. దానం జేసియ నీకును, మానస మితరప్రచింత • మాని తిరముగా
నానలకూబరునందె య, ధీనం బై నిలిచి యున్న • దియె తరలాక్షి. 51

చ. కడపటినాఁడు నిన్ను నిటు • కాంచనగర్భతనూజుఁ డంపుచోఁ
గడమయభీష్టసిద్ధియును • గాఁ దగుదీవన యిచ్చెఁ గావునం
బడఁతి యమోఘ మాయనఘు • పల్కు చలింపఁగనీదు తాల్మి నీ
బడలుటఁ జూడ నోపుదురె • ప్రాణసఖుల్ క్షణమాత్ర మేనియున్. 52

సీ. తడవులనుండియుఁ • దపము సేయఁగఁ బూని, మణికంధరుఁడు పాట • మానియునికి
నుపవాసఖేదంబు • నపనయింపఁగ లేక, వ్రేగుచున్నవి నాను • వీను లిపుడు
వీణె వాయింపు మో • వెలఁది నేఁ డైనఁ దు, ష్టిగ విని పారణ • సేయుఁ గాని
యీభువనముల మీ • యిరువుర గానంబ, కాని యన్యము లింపు • గావు నాకు
తే. నని పలుక మాటమాటకు • నద్భుతంబు, చాలఁ బ్రబలంగ వినివిని • యాలతాంగి
కరసరోజముల్ ముకుళించి • కరము వినయ, మతిశయిల్లంగ నిట్లను • నతనితోడ.

క. ఓయనఘ దేవుఁడవొ యో, గాయతకపిలాదిసిద్ధు • లందు నొకఁడవో
నీయనుభావం బద్భుత, మై యున్నది నామ మెద్ది • యానతి యీవే. 54

క. అని పలుక మణిస్తంభుం, డనుసిద్ధుఁడ నేను జలరు • హానన నీ వెం

చినవారలలో నెవ్వాఁ, డను గా నని యతఁడు వల్కు◆టయు విసయమునన్ ·

ఉ. ఓమహితాత్మ మీవచన◆ మొక్కొకటే పరికించి చూచినన్
నామదిలోన నెంతయు ఘ◆నం బగుచున్నది యద్భుతంబు మీ
కేమహిమన్ యథార్థముగ◆ నిట్లిది సర్వముఁ గంటి రిట్టిమీ
కీమహిఁ గానరానియది◆ యేమియు లేదు గణించి చూడఁగన్. 56

తే. నాకుఁ దార్కాణ యయినయం◆తయును దిరుగ
నడుగఁ జెప్పంగ వలవ దో◆యనఘచరిత
యిపుడు మణికంధరుని మీరు◆ తపము సేయఁ
జెప్పితిర యది మొదలుగాఁ◆ జెప్పవలయు. 57

వ. అనుటయు నతం డాయింతిం జూచి యోకాంత నాకు దూరదృష్టిదూరశ్ర[illegible] ణంబులు గలవు దానంజేసి యే నున్నచోటన యుండి సమస్తంబును గ[illegible] నిందు నీ వెఱింగినయర్థం బెల్ల సరిదాఁకును గదా యింక నీ వనిపించుకొ[illegible] పోయిన వెనుకటి నారదమణికంధరసంభాషణప్రకారంబు తపఃపర్యంతం బై[illegible] మణికంధరవర్తనంబును వివరించెద వినుమని యిట్లని చెప్పం దొడంగె న[illegible] నారదుండు గానశిక్షాపరిపూర్తి యైనవెనుక నిన్ను నీగృహంబున కనిపి య[illegible] మణికంధరుం జూచి. 58

క. నీసంగీతవిశేషా, భ్యాసము సఫలముగ విష్ణుఁ◆ బరమేశ్వరు న
త్యాసక్తితోడఁ బాడుచు, వేసరక భజింపు మెల్ల◆వేళలయందున్. 59

క. ఆదేవున కెంతయుఁ బ్రియ, మై దురితవినాశహేతు◆ వగు నిది యని యే
నాదరమున నామోక్షా, పాదిన్ వీణియ ధరించి◆ పాడుదు నెపుడున్. 60

సీ. బృహతీసమాఖ్యతోఁ◆ బెంపుమీఱెడు వీణె, వహియించి యెపుడు వి◆శ్వావసు[illegible]
జగతిఁ గళావతీ◆సంజ్ఞ నొప్పెడివీణె, తోడ నెప్రొద్దును◆ దుంబురుండు
మహతీసమాహ్వయ◆మహనీయ మీవీణె, మానక నిత్యంబుఁ◆ బూని యేను
గచ్ఛపి యనుపేరఁ◆ గరము శోభిలువీణె, సవరించి జగదంబ◆ శారదయును

తే. బాయ కెంతయుఁ బాటించు◆భంగు లరయ
విద్యలం దెల్ల సంగీత◆విద్య మిగుల
నుత్తమము గాదె యిది పురు◆షోత్తమునకు
నర్పితం బగునేని నే◆ మని నుతింతు. 61

ఉ. నీదుకృతార్థతామహిమ◆ నెమ్మది నెన్నఁగ నంత యింత నా
రాదు తపంబులం గనఁగ◆రానిజగత్పతి కృష్ణుఁ డిట్టిభా
గ్యోదయశాలికిన్ దొరకు◆ నుల్లమునం బరికించి చూడు మా
శ్రీదయితుండు నీకుఁ గృప◆చేసె గురుం డయి గానసత్కళల్. 62

క. కావున నీవిద్య సదా, యావర్తింపుము కుమార◆ యది సకలాభీ

ష్టావాప్తికిఁ గారణ మిం, పావహిలం జేయునప్పు ♦ డటు మనమునకున్. 63

శా. ఏనున్ వేగమ యేగి నాపడినపా ♦ ట్లీడేర నాకంబులోఁ
గానీ కాంచనగర్భుకొల్వునడుమం ♦ గానీ పురద్విట్సభం
గానీ తొల్లిటివిష్ణుదేవుకడనే ♦ కానీ మదీయోల్లస
ద్గానప్రౌఢిని వాదు పూని గెలుతున్ ♦ గర్వోన్నతుం దుంబురున్. 64

వ. అనిన నాపలుకు లాకర్ణించి మణికంధరుం డమ్మునీంద్రునకు ముకుళితకరకమలుం
డగుచు ని ట్లనియె మీకు గానవిద్యచేతఁ దుంబురుని గెల్చుసంభ్రమం బిప్పటిమా
టలవలన నెఱుంగంబడియె నతనియం దిట్టిబద్ధమత్సరం బేల పుట్టెఁ దజ్జయంబున
కేమిపాట్లం బడితిరి నాకు నింతయు నెఱింగింపవలయు ననుటయు నతం డి ట్లనియె.

శా. వైకుంఠంబున నొక్కనాఁ డతులితై ♦ శ్వర్యుండు విష్ణుండు నా
ళీకప్రోద్భవముఖ్యదేవగణముల్ ♦ సేవింప యోగీశ్వరా
నీకంబుల్ నిగమాంతసూక్తులను వ ♦ ర్ణింపగ నొడ్డోలగం
బై కూర్చుండె మహాసభన్ సదవన ♦ వ్యాపారపారీణుఁ డై. 66

శా. కౌండిన్యాత్రిమరీచిదక్షకపిలా ♦ గస్త్యాక్షపాదాంగిర
శ్శాండిల్యక్రతుకణ్వకుత్సభృగువి ♦ శ్వామిత్రమైత్రేయమా
ర్కండేయాసురివామదేవకపిదు ♦ ర్వాసోబకవ్యాఘ్రపా
న్మాండవ్యాదిమహామునుల్ చనిరి ప్రే ♦ మ ల్మీఱఁ దత్సేవకున్. 67

వ. ఇవ్విధంబున దేవమునిసంఘంబులు వచ్చి సేవింప విష్వక్సేనుండు వేత్రహస్తుం
డగుచు నందఱి నెడ గలుగ జడియుచు బరాబరి యొనరింప దివ్యవారాంగనా
నాట్యంబు లవలోకించుచు నద్దేవదేవుండు పేరోలగమ్మున నున్నసమయంబున. 68

ఉ. వారిదపంక్తిలో వెడలి ♦ వచ్చుమెఱుంగులపిండు నా సఖీ
వారముతో రమారమణి ♦ వచ్చెను హెగ్గడికత్తె లెందఱేఁ
గోరి భజింప నాకొలువు ♦ కూటముముందఱివంక నొప్పుసిం
గారపుదోఁటనుండి యధి ♦ కం బగువైభవ మింపు మీఱఁగన్. 69

ఉ. నెచ్చెలిపిండుఁ దానును వ ♦ నిస్థలిదండ నొకింత గానఁగా
వచ్చెనొ రాదొ యాకమల ♦ వాసిని యంతనె యేమి చెప్పుదున్
హెచ్చినసంభ్రమంబున న ♦ నేకులు బద్దలహార లెక్కుడన్
వచ్చియు మోఁది రాకొలువు ♦ వారు గకాపిక లై చనన్ వడిన్. 70

క. అప్పుడు మముబోంట్లకతల్, చెప్పఁగ నేమిటికిఁ దార ♦ సిలి వేత్రధరుల్
రొప్పఁగఁ జనిమేన్ నిలువక, యప్పరమేష్ఠియును నచటి ♦ కతిదూరమునన్. 71

క. ఆతఱిని వేత్రహస్తులో, హో తుంబురుఁడా యటంచు ♦ నుచ్చైస్స్వర ము
ద్యోతింపఁ బిల్చి క్రమ్మఱ, నాతనిఁ దోడ్కొనుచుఁ బోయి ♦ రతివేగమునన్. 72

వ. అట్లు దోడ్కొని పోవుచుండ. 73

చ. కని తమలోనఁ దా రితనిఁ • గ్రమ్మఱఁగాఁ బిలుపించె నేమొకో
యనియెడువారు గానవిధు•లందుఁ బ్రసంగము లేమి గల్గెనో
యనియెడువారు తచ్చతురు • లన్యులు లేరె యితండ కాని యిం
దనియెడువారు నై మనము•లందును సందియ మొంది రందఱున్. 74

ఉ. అప్పుడు నేను నామనము•నం దితనిం బిలుపించు టెట్లొకో
యిప్పు డటంచు నిల్చి యర•యింప వినంబడియెన్ నిజంబుగా
నప్పురుషోత్తముండు దన•యంగనతో వినుచున్నవాఁడు సొం
పొప్పఁ దదీయగాన మని • యొద్దఁ జరించెడివారు చెప్పఁగన్. 75

క. మ మ్మెల్లఁ దోలి యొక్కని, ని మ్మెయిఁ బిలుపించి హరియు • నిందిరయుఁ గడున్
సమ్మదమునఁ దుంబురుగా, నమ్మును వినుచునికి విని • మనం బెఱియంగన్. 76

సీ. అని పెనా యేమిచ్చె•ననుచును సంభ్రమం, బున సందడించుచు•మూఁగువారు
సర్వేశ్వరుండు శ్రీ•సతితోడ గానంబు, వినుట యడుగ నేల • యనెడువారు
కడు ననుగ్రహము నె•క్కడ లేనియీయాగి,పనయ తెల్పెడునంచుఁ•బలుకువారు
నీ వెక్కడవు మఱి • యేవార లైన న, య్యెడ నుండిరో యని • యడుగువారు
ఆ. నగుచు సురలు మునులు • నరుదంద మేపూఁత,డంబుతోడ వచ్చెఁ•దుంబురుండు
కడలవారిని గన•కస్నాన మాడించు, పదకమును సునేత్ర•పటముఁ దాల్చి. 77

క. ధగధగ యనుపదకంబున, నిగనిగ యనుక్రొమ్మెఱుంగు•నేత్రపటమునన్
భుగభుగ యనుమేపూఁతన్,భగభగ యనిపించె నతఁడు • నాహృదయంబున్.

సీ. తనుఁ గ్రమ్మఱంగఁ బి•ల్చినవేళయందు నా, తో విచారింపక • పోవు టెట్లు
పోయెబో ననుఁ బిల్వఁ•జేయక తా నొక, నెఱజాణ యై విద్య • నెఱపు టెట్లు
నెఱపెఁబో ప్రభువు మ•న్నించినాఁ డని మీఁదు, పరికింప కీసొమ్ము • పట్టు టెట్లు
పట్టెఁబో దొంగఁ దే • ల్గుట్టినట్టివి డాఁచి, కొంచుఁ బోవక మెఱ•యించు టెట్లు
తే. లేఁడు తగవరి యెందును • మూఁడి చొచ్చె
వాఁత వెళ్లెడువాఁడె యె•వ్వాఁడు నంచుఁ
బాపి తుంబురుఁడా యంచుఁ • బల్లు గొఱుకు
కొంచు లోలోన నుడికితిఁ • గొంతతడవు. 79

క. నాకంటెఁ దాను ఘనుఁడే, యాకొలఁదియు బయలు సేయు•నంతకు నేయే
పోకలఁ బోయినఁ బో ని, మ్మాకరణిం జణిగి పోవ•నిత్తునె వీనిన్. 80

వ. అని యాగ్రహించునతనితోడ నెందేనియు వాదు వెట్టుకొని భంగపఱిచి యతులితం బైనమదీయసంగీతచాతుర్యంబువార్తలు క్రమంబున నిజ్జగన్నాయకునకు వినంబడునట్టియుపాయంబు వెట్టెదం గాక యని యూహించి తదనంతరంబ. 81

చ. తలఁగక యిప్పు డిట్లు సము•ద్రగతఁ బేర్చినయీర్ష్య బుద్ధిలో
పలన యడంచి మైత్రి గను•పట్టఁగ నింతనఁ గొంత రాకపో

కలు ఘటియించి యే నతని♦గానములో గుణదోషవర్తనల్
దెలియుట నీతి యా తెలివి ♦ లేకగునే జయ మంచు నెంచితిన్. 82

ఆ. ఎంచి యతనియింటి ♦ కేగితి నొక్కనాఁ, డతఁడు నపుడ పాట ♦ కాయితముగ
వీణె మేళగించి ♦ వెలుపలి మోసల, నునిచి లోని కరిగి ♦ యున్నవాఁడు. 83

ఉ. ఏనును దుంబురుం డెచటి ♦ కేగె గృహంబున నున్నవాఁడె యం
చానికటంబునన్ మెలఁగు♦నట్టి జనంబులఁ బల్కి వీణె యి
చ్చో నిడి లోని కేగె నను♦ సుద్ది వినంబడ నీవిపంచి యె
వ్వానిదొ యంచు నుండి తమి ♦ వారిదె చూత మటంచు సల్లనన్. 84

తే. పుచ్చుకొని పలికించి య♦పూర్వమైన, శ్రుతుల పెంపు నిర్దోషత♦నతులమగుచుఁ
గడు వెలుఁగొనర్ప దాని న♦క్కడన పెట్టి, మిగుల లజ్జించి వచ్చితి♦మగుడి యపుడు.

వ. ఆసమయంబున నంతర్గతంబున. 86

మ. కడుఁ బ్రావీణ్యధురీణుఁ డీతఁ డయినన్ ♦ గాంధర్వసంపూర్తి నె
ల్లెడఁ బ్రఖ్యాతి వహించునాకు సకటా ♦ యీతుంబురుం డంతయె
క్కుడుగాఁ గానము నేఁటిదాఁక నని ♦ సంక్షోభించుచున్ దాఁడిఁ ద
న్నెడు వానిం దలఁ దన్ను వాఁడు గలఁడ♦న్వేషింప నంచెంచితిన్. 87

చ. అటమును చెల్మి పెంపు ♦ దనరారఁగ నేనును దాను నప్పట
ప్పటికని గూడి పాడుదుము ♦ పద్మభవాదులయొద్ద నప్పు డె
చ్చటఁ దన కంతగానకళ♦సంపద కల్మి యెఱుంగనీఁడ ము
చ్చటపడి యిట్లు విష్ణుఁడు ప్ర♦సన్నతఁ జాఁ బిలుపించు నంతకున్. 88

క. తమవిద్య నెవ్వ రేమా, త్రముఁ గనఁ జాలుదురు ♦ వారిదండను దన్మా
త్రము ప్రకటింతురు బుధులు, త్తముల మహిమ సిరుకొలఁది♦ తామరసుమ్మీ.

క. ఇటు గాక విను జనంబుల, పటిమకు నెక్కుడుగ విద్య ♦ ప్రచరించుట య
క్కట విఫలము గాదే యె, చ్చటఁ జెవిటికిఁ బట్టినట్టి♦సంకును బోలెన్. 90

వ. అది యట్లుండె నేను నదిమొదలుగాఁగ నెక్కడెక్కడ నెక్కుడగు గానవిద్య గ
లవారు గలరు వారి నరసి యరసి తద్విద్య సాధించుచు నెందునుం దుంబురున
కు సాటిగాఁ జాలమి యెడనెడం బరికించుచుం బెద్దకాలంబు ప్రవర్తిల్లి యీమ
నోరథంబు సర్వజ్ఞుండైన పుండరీకాక్షుని యనుగ్రహంబునను గాని ఫలియింపనే
ర దని నిశ్చయించి తద్దేవునిం గూర్చి చిరకాలంబు తపం బొనర్చితి నంత. 91

సీ. అంజనాచలగర్వ♦భంజనాచలలీల, నీలవర్ణపుమేని♦డాలు దనరఁ
బుండరీకముల ను♦ద్దండరీతుల గెల్చి, చెన్నొందు నిడువాలు♦గన్ను లమర
మకరకుండలరుచి♦ప్రకరకుంఠితము లై, దినకరప్రభలు వె♦న్వెనుక కొదుగ
నురమురత్నము సాంచుఁ ♦ గరిమ రంజిలు నిడు, శోభనపడగ లక్ష్మి ♦ క్రీడ లాడ

తే. శంఖచక్రాదిపరికర♦సహితుఁ డగుచు
మఘవముఖదేవతాసేవ్య♦మానుఁ డగుచుఁ
బతగరాజాధిరోహణో♦ద్భాసి యగుచుఁ
గృప దలిర్పంగఁ గాన్పించెఁ ♦ గేశవుండు. 9

ఆ. కానుపించి యేమి ♦ గావలయును వరం, బడుగు మనిన నేను ♦ నాత్మ
గోలఁది నతులునుతులు♦సలిపితుంబురు గాన, కలన వలస గలున♦వలయు

చ. అనుటయు నన్నుఁ జూచి కృప ♦ నచ్యుతుఁ డిట్లను నేను ద్వాప
బున వసుదేవనామునకుఁ ♦ బుత్త్రుఁడనై యుదయింతు శిష్టపా
లనమును దుష్టశిక్షను ని♦లాస్థలిఁ బ్రోవఁగ నప్డు ద్వారకా
ఖ్యనగరియందు నీ కభిమ♦తార్థ మొసర్చెద రమ్ము నాఁటికిన్. 9

క. అని యంతర్ధానము నొం, దినఁ జిరకాలంబు నేఁ బ్ర♦తీక్షించుచు ను
తను వాసుదేవుకడ ని, ట్లనుపమసంగీతకౌశ♦లాఢ్యుఁడ నైతిన్. 9

క. ఏ నిన్నిపాట్లఁ బడి యీ, గానమహిమఁ గంటి నీవుఁ ♦ గలభాషిణియుఁ
మేను చెమర్పక యుండఁ, బూనితి రిది యప్రయాస♦మున హరికరుణన్. 9

క. అనుడు మిముఁ గొలుచుపుణ్యం, బున కిది యరు దయ్యె ఘనత♦బోధన
దినవారు తనంత లనక, వినరే లోకోక్తి మీరు ♦ విశ్వంభరులన్. 9

మ. అది యట్లుండె నొకప్డు తుంబురుని ♦ దా నారీతిఁ బిల్పించి
పు దలిర్పన్ హరిపాట వింటి మిగులం ♦ బూజ్యంబుగాఁ జెప్ప నే
కొదయున్ లేక సదా నివాసముగ వై♦కుంఠంబులో నుండి యా
సదయున్ విష్ణునిఁ గొల్వఁ గల్గెడుమహా♦సౌభాగ్య మెట్లబ్బునో. 9

క. అనుటయు నమ్మాటకు నె, మ్మన మలరఁగ నతనిఁ జూచి ♦ మణికంధరుఁ
త్యనఘుఁడవు మేలు మే లీ, యనుపమసద్బుద్ధి యేరి ♦ కైనను గలదే. 9

క. వినరే యెవ్వరు పాపం, బనఁ బుణ్యం బన నిషేధ ♦ మన విధి యనఁ గ
డన మే లనఁ బరలోకం, బనఁ దలఁపఁగ లేరు గాక ♦ యాత్మహితంబున్. 10

చ. అలయక వేదశాస్త్రసత♦తాభ్యసనవ్యసనప్రసంగతిం
దెలివి యొకింతఁ గాంచినగతిన్ ♦ నుతి కెక్కియు "నెత్తి దీర గోఁ
కలి దలఁ జుట్టు"మన్నక్రియఁ ♦ గా నొకకొందఱు దల్తు రప్పటిం
గలుషపథప్రవర్తనమె ♦ కర్మపువాసన నన్యుఁ గొల్వఁగన్. 10

సీ. వినుము గంధర్వనం♦దనభూతములయందుఁ, బ్రాణులుత్తమములు ♦ ప్రాణులం
బుద్ధిజీవులు మేలు ♦ బుద్ధిజీవులయందు, మనుజులు శ్రేష్ఠులు ♦ మనుజులందు
బ్రాహ్మణు లధికులు ♦ బ్రాహ్మణులందు వి, ద్వాంసులు ఘనులు వి♦ద్వాంసులం
విదితార్థకృతిలోల♦హృదయులు ముఖ్యులు, విదితార్థకృతిలోల♦హృదయులం

తే. గర్త లెంతయుఁ బూజ్యులు • కర్తలందు
బ్రహ్మవిదు లెక్కుడౌ మీఁదఁ • బరమ మొకటి
గలుగ దనుచును మున్న తాఁ • బలికె మనువు
ధర్మశాస్త్రప్రసంగవ • ర్తనలవేళ. 102

ఉ. నీవిధ మారయం బరిగ • ణించినయప్పటితారతమ్యపుం
ద్రోవ కరంబు దూరముగఁ • ద్రొక్కినవాఁడవు నిక్కువంబు ల
క్ష్మీవరనిత్యసన్నిధివి • శేషమహత్త్వ మెఱింగినంతనే
యావిభవంబు గాంచుటకు • నాస యొనర్చితి గాన నిమ్మెయిన్. 103

క. కావున నీ వడిగినయ, ద్దేవునియనవరతసన్ని • ధిమహత్త్వవిశే
షావాప్తికిఁ బెద్దలచే, నే వినినయుపాయ మిప్పు • డెఱిఁగింతుఁ దగన్. 104

క. అధికారి గానివానికి, నధికపదవిఁ దెలుపఁ బ్రాప్త • మయ్యెడుపాపం
బధికారి యైనవానికి, నధికపదవిఁ దెలుప కున్న • నగు నిక్కముగన్. 105

వ. అని యిట్లని చెప్పె. 106

సీ. తనశక్తికొలఁది సత్కర్మముల్ ఫలవాంఛ, మాని కృష్ణార్పణమ•తి సలుపుట
ప్రతిషిద్ధకర్మంబు • పరిహరించుట విష్ణు, భక్తిపైఁ గ్రమమునఁ • బాదుకొనుట
తద్భక్తి గలపుణ్య•తములసంసర్గంబు, దుర్జను లున్నట్టి•త్రోవఁ జనమి
విష్ణుసన్నిధికళా•విఖ్యాతవివిధది, వ్యక్షేత్ర తీర్థయా•త్రాచరణము
తే. బ్రహ్మచర్యంబుఁదపము•వైరాగ్యగుణము,నలయువైకుంఠమును•గోరువారి కెల్ల
వీనిలోపలఁగొన్ని గా•వింపఁ గనిన, నృథఁజనవుచేర్చుఁ గ్రమమున•విష్ణుపదము.

వ. అని చెప్పి నీవు నిజశక్తికొలఁది నిందుఁ బ్రవర్తిల్లుము కృష్ణానుగ్రహంబు నం గలిగినయీయనన్యసాధారణసంగీతచాతుర్యంబు వృథ సేయక శ్రీపురుషోత్తమశ్రీరంగాదిదివ్యక్షేత్రములందు ముకుందసన్నిధిం దద్దివ్యగుణనామసంకీర్తనగానంబు గావింపు మది సకలశ్రేయోనిదానం బని పలికి తత్ప్రసంగవచనంబున. 108

ఉ. అక్కజ మైనభక్తి దన•రార నతం డనయంబుఁ గృష్ణునిం
దక్కక యాత్మఁ జూచి ప్రమ•దంబునఁ బొంగుచుఁ జెంగలించుచుం
జొక్కుచు మ్రొక్కుచుం బొగడు•చుం బలికించుచుఁ గన్ను మోడ్చుచున్
మిక్కిలి చోద్య మందుచును • మెచ్చుచుఁ బాడుచు నాట్య మాడుచున్. 109

క. కేవలము నతిప్రేమర, సావేశవశంవదాత్ముఁ • డై తద్గుణముల్
భావించుచు నెకరీతిం, ద్రోవఁ గనుచు నేగె నార•దుండు నిజేచ్ఛన్. 110

వ. మణికంధరుండును దచ్చరితంబులకు నతివిస్మయప్రమోదహృదయుం డగుచు నితం డింతధన్యతామహిమంబున నొప్పునే యని కొనియాడుచుం దనదృష్టిమార్గంబు గడచునందాఁక వీక్షించి యెట్టకేలకు నాలోకనంబులం ద్రిప్పికొ

నియె నివ్విధంబున గురుం డరిగిన నతండు తదుక్తప్రకారంబునఁ బుణ్యాకర్మం
బులు నడపుచుఁ గ్రమంబున విష్ణుభక్తిహృదయంబునం బొదలఁ దీర్థయాత్ర
గావించె నందు. **111**

మ. యమునం జూచెను వీచికాచయమునం ♦ బ్రాంచద్ఘనశ్యామతా
యమునన్ సారసకైరవోచ్ఛ్రయమునన్ ♦ సారావభృంగీనికా
యమునం జక్రమరాళసంచయమునన్ ♦ వ్యాఘోషితాఘవ్యపా
యమునన్ సంతతపుణ్యనిశ్చయమునన్ ♦ హర్షప్రకర్షంబుగన్. **112**

శా. నిధ్యానోత్సవకారణంబు లగుచున్ ♦ మించెం గరం బానదీ
మధ్యేతీరవనద్విజప్రకరస♦మ్యగ్వర్తితారణ్యక
స్వాధ్యాయాధ్యయనస్వరాభినయలీ♦లాందోళనభ్రూలతా
బుధ్యాపాదననైపుణీవిలసితాం♦భోవీచిచాంచల్యముల్. **113**

చ. ఇరుగడలందు మించిన♦యహీశ్వరశయ్య తెలుంగుఁ దాల్చి క్రొ
న్నురువులపంక్తి రాజిలఁగ ♦ నూతనపీతపటంబుకైవడిం
దరళసరోజరేణుసము♦దాయముసొం పెసఁగంగఁ జూడ్కి కా
తరణితనూజ యొప్పె శయి♦తం బగువిష్ణునిమూర్తియో యనన్. **114**

క. ఆవైణికుండు తత్తీ, ర్థావళిఁ దగువిధు లొనర్చి ♦ యాయాచోట్లన్
శ్రీవరుగుణములు వీణా, ప్రావీణ్యము పొలుపు మీఱఁ ♦ బాడుచు నంతన్. **115**

వ. మధుర సేవించి యంతట హరిద్వారంబును సాలగ్రామపర్వతంబును బదరికా
శ్రమంబును నైమిశారణ్యంబును గురుక్షేత్రంబును బ్రయాగయుఁ గాశియు
నయోధ్యయు గంగాసాగరసంగమంబును స్నానదానాదివిధు లనూనంబుగా
నడపుచు దర్శించి యంత నుదధితీరంబున నీలాచలసన్నిధికి నేతెంచి. **116**

క. ఇది సాక్షాద్వైకుంఠం, బిది నానామునితపః♦సమృద్ధివిపాకం
బిది పరమం బిది శరణం, బిది పుట్టినయిల్లు సిరుల ♦ కెల్లఁ దలంపన్. **117**

తే. అనినుతించియింద్రద్యుమ్న♦మనుసరసిని,రోహిణీకుండమునసమా♦రూఢభక్తి
దీర్థమాడుచునాతఁ డా♦త్మీయగాన,నైపుణివెలార్చుచునుజగ♦న్నాథుఁ గొలిచి

సీ. ఇత్తెఱంగునఁ బురు♦షోత్తమశ్రీజగ,న్నాథునిసంసేవ♦నమునఁ దనరి
శ్రీకూర్మవిభునియం♦ఘ్రిసరోరుహంబులు, గనుదమ్ములకు విందు♦గా నొనర్చి
సింహాచలాధీశ♦సేవావిశేషలీ,లలను జన్మంబు న♦లంకరించి
శ్రీమదహోబల♦స్వామిపాదనఖోడు, జాలసంఘము ఫాల♦శశికి నొసఁగి

తే. వేంకటేశ్వరచరణార♦విందగంధ, నందదిందిందిరశ్రేణి♦నైల్యమునను
నిజశిఖాకాంతికిని బుష్టి ♦ నిర్వహింపఁ,జనియె నాదరమేదుర♦స్వాంతుఁ డగుచు

మ. కమనీయోజ్జ్వలశీలశాలి యగునా♦గంధర్వుఁ డంతన్ ఘన
ప్రమదప్రేమవిశేషసంభృతపరీ♦రంభక్రియాసంభ్రమ

భ్రమకారాభిముఖప్రసారలహరీ♦బాహాసమూహానమా
నమనోజ్ఞం బగుస్వామిపుష్కరిణికిన్ ♦ వచ్చెం గడుక్ వేడుకన్. 120

తే. అంత హరిసంతతాశ్రిత♦స్వాంతమైన, స్వామిపుష్కరిణియును ♦ నాశౌరిభక్తు
తనువు నన్యోన్యపావన♦త్వము భజించె, మిగుల మజ్జనసమయస♦మ్మేళనమున.

వ. అంత నిత్యనియమములు సమస్తమును నొనర్చి యాచెంతఁ జెలువు మీఱుచున్న
క్షితివరాహమూర్తి శ్రీకాంతుఁ గొలిచి భక్తివినయకౌతుకప్రమోదసంక్రాంతి
శబలతావిశేషకలితచిత్తవృత్తియై. 122

సీ. మణిమయప్రాకార♦మంటపగోపురో, దీర్ణకాంతులచేతఁ ♦ దేజమునకుఁ
జారునదీహస్త♦చామరవీజన, వ్యాపారములచేత ♦ వాయువునకు
నారాధనార్థయా♦తాయాతజనవిభూ, షణరజోవృష్టిచే ♦ ధారుణికిని
హృద్యచతుర్విధ♦వాద్యస్వనోపయో, గప్రవర్తనముచే ♦ గగనమునకు

తే. నిజనవాగరుధూపజ♦నీరవాహ, జననసంబంధమహిమచే ♦ సలిలమునకుఁ
బావనత్వంబు గలుగంగఁ♦బరఁగు వేంక, టేశునగరు దాఁ జేరియుఁ♦ బెసక మెసఁగ.

క. మునుపు తనివార చేనత, లను దగ సేవించి నిర్గ♦ళప్రేమభరం
బున మేను గగురు పొడువఁగ, ననఘుఁ డతఁడు లోని కరిగి ♦ యగ్రమునందున్.
[యును

సీ. మృదుపదాంబుజములు♦మెఱుఁగుటందెలు పైఁడి, దుప్పటియును మొల♦ముప్పిడి
మణిమేఖలయు బొడ్డు♦మానికంబును వైజ, యంతియు నురమున ♦ నలరుసిరియు
వరదహస్తము కటి♦వర్తిలు కేలు శం, ఖము చక్రమును దాల్చు♦కరయుగంబు
తారహారంబులు ♦ చారుకంఠంబు ని, ద్దపుఁ జెక్కులును నవ్వు♦దళుకుపసలు
[బొమలు

తే. మకరకుండలములును దా♦మరలఁ దెగడు, కన్నులు మనోజ్ఞనాసయుఁ ♦ గలికి
ముత్తియపునామమును రత్న♦ముకుటవరము, నెసఁగఁ గనుపట్టు శ్రీవేంక♦టేశుఁ
[జూచె.

శా. ప్రత్యంగంబును మిక్కిలిం దడవుగా ♦ భావించి భావించి యా
దైత్యారాతితనూవిలాసము సమ♦స్తంబుక్ విలోకించెఁ దా
నత్యంతంబును వేడ్కఁ బొంగుచు నితాం♦తాశ్చర్యముం బొందుచుం
గృత్యం బేమియుఁ గొంతప్రొద్దెఱుఁగక♦క్షీణప్రమోదంబునన్. 126

వ. పదంపడి నిజానుభవం బిట్లని యుగ్గడింపం దొడంగి. 127

సీ. పదపద్మములఁ జిక్కి ♦ పాయదు నాదృష్టి, కనకాంబరమున కే♦కరణిఁ దెత్తుఁ
గనకాంబరమునఁ గీ♦ల్కొనినఁ జలింపదే, నుదరబంధమున నె♦ట్లొనరఁ గూర్తు
నుదరబంధమున నిం♦పొంది భేదిల్లదు, శ్రీవత్సమున కెట్లు ♦ చేరఁ దిగుతు
శ్రీవత్సమునఁ దార♦సిలిన రానేరదు, కేలుఁదామరల కే♦క్రియ మరల్తుఁ

తే. గేలుఁదామరలను గళ♦శ్రీల మోవి, మకరకుండలముల గండ♦మండలముల

నాసఁ గనుఁగవబొమలఁగుం♦తలములందు, నెందుఁ బర్విన విడఁజాల ♦ దేమి చెప్ప.

వ. అని పరమానందంబున నితరప్రపంచంబు సర్వంబును మఱచి కొంతతడవు నిరీ-
క్షించి తదనంతరంబ దండప్రణామంబు లనేకంబులు గావించి విపంచీసమంచిత
మృదుమధురనినదంబును గంఠస్వరంబును నేకంబగుచు లోకుల నస్తోకసమ్మదా-
శ్చర్యసంభృత స్తంభభావులఁ గావింప నద్దేవునిదివ్యమంగళగుణగానంబు లొనరిం-
చె నివ్విధంబున మూఁడహోరాత్రులు సేవించి వేంకటనగంబు డిగ్గి చన-
చని ముందట. **129**

సీ. ఏపట్టణము ము♦క్తిహేతుసప్తపురాంత, రభిగణనాతివి♦ఖ్యాతశాలి
ఏపట్టణము ఖేల♦దేకామ్రవిభుశిర, స్సింధుమత్సరిసర♦చ్ఛ్రీవిభాసి
ఏపట్టణము సము♦దీర్ణకామాక్షీత, పఃపరిపాకసం♦పద్విధాయి
ఏపట్టణము సరి♦ద్రూపవాగ్దేవతా, సంశ్రయాంచితసమ♦స్తద్విజాళి
తే. బ్రహ్మయజ్ఞవపాహోమ♦పరిమళసహ, జాతసాక్షాత్పరబ్రహ్మ♦సన్నిధాన
భాగ్యసౌభాగ్యయోగ్యమే♦పట్టణంబు, పుణ్యతరమైనయాకాంచి♦పురముఁ గనియె.

తే. కని మనంబున మోదంబు ♦ గడలుకొనఁగ
నందు నేకామ్రనాథుఁ గా♦మాక్షిఁ దక్కఁ
గలుగు వేల్పుల నర్చించి ♦ కరిగిరీంద్ర
మునకుఁ జని యుక్తగతి నెక్కి ♦ పోవ నెదుట. **131**

సీ. తనశంఖరుచికి నా♦తనిమనస్సత్త్వోద, యంబు ప్రత్యుత్థాన ♦ మాచరింపఁ
దనచక్రమునకు నా♦తనిదివ్యతేజంబు, గురుభావమున నెదు♦ర్కోలు సేయఁ
దనకృపాలక్ష్మి కా♦తనిభక్తి నెనరుపెం, పెసఁగఁ గౌఁగిటఁ జేర్చి ♦ యెత్తుకొనఁగఁ
దనకౌస్తుభమున కా♦తనిశుద్ధచిత్తప్రకా, శము మైత్రి నెఱపుచు ♦ సరస మాడ
తే. వరదరాజదేవుఁడు భ♦క్తవత్సలుండు
మిగులఁ గనుపట్టె నతఁడు న♦జ్జగదధీశుఁ
గని పులకితాంగుఁ డగుచును ♦ వినుతిఁ జేసి
పాడుచు భజించె నెంతయు ♦ భక్తి మీఱ. **132**

శా. ఆకాంచీనగరంబు వెల్వడి సము♦ద్యత్పూగపున్నాగరం
భాకంకేళిరసాలసాలసుమనః♦పాళీజధూళీమధూ
ళీకేళీనరగంధవాహపృథుకా♦ళీచంక్రమాలంకృత
శ్యాకప్రాంగణచోళమండలమహా♦గ్రామంబు లీక్షించుచున్. **133**

చ. చెఱకును రాజనంబు వరి♦చేలును దట్టపుఁ బోఁకమ్రాఁకులుం
దఱిఁ జగుపూవుఁదోఁటలును ♦ దమ్మికొలంకులు నేటికాల్వలుం
బఱ పగునారికేళవన♦పంక్తులు మామిడితోఁపులుం గడున్
మెఱయుచు నాత్మకున్ ముదము ♦ మెచ్చును నచ్చెరువున్ ఘటింపఁగన్. **134**

శా. ఆవీణాధరుఁ జేరి కన్గొనియెఁ బు♦ణ్యఖ్యాతదర్పోల్లస
ద్దైవద్వీపవతీసమత్సరవివా♦దప్రౌఢిమానర్గళ
వ్యావల్గత్కరభావభృల్లహరికా♦వర్గానృతవ్యోమమున్
గావేరీతటినీలలామము నఘౌ♦ఘచ్ఛేళనోద్దామమున్. 135

ఆ. కని తదీయ మైన♦యనితరసదృశశో, భనతరప్రభావ♦ఘనత దనకుఁ
గరము మెచ్చినర్పఁ♦ బరమనిరూఢి నా, దరము నోడిభక్తి♦గరిమఁ దనరి.

క. పావనగుణానుభావము, భావన గావింప నెట్టి♦పరమనదులు నీ
కావేరికి సదృశంబులు, గావేరికి నైనఁ బొగడఁ♦గా వెర వగునే. 137

లయగ్రా. ఈనదిప్రవాహయుగ♦ళీనిభవిభాసితభు♦జానియతరంగస♦దనూనపరిరంభం
బీనది భజన్నిఖిల♦మానవమనఃకలుష♦తానిరసనాతిపటు♦తానుతజలౌఘం
బీనది సమస్తతటి♦నీనికరముష్కరత♦రానుపమచిద్విభవ♦దానమహనీయం
బీనది పవిత్రతర♦మీనది శుభైకనిధి♦ యీనది విముక్తికిని♦దానము గణింపన్.

ఉత్సాహ. అమితరంగధామలక్ష్మి ♦ నరయఁ బృషతమణినికా
యములఁ బూజ సేయఁ♦ దాల్చినట్టినేత్రభుజసహ
స్రములు గాని జలరుహములు ♦ జలరుహములు గావు భం
గములు భంగములును గావు ♦ గణన సేయ నీనదిన్. 139

మానిని. బాగగుచేలయుఁ ♦ బద్మనిభాక్షులు ♦ బాహుచతుష్కము ♦ భవ్యవిభో
త్సంగితశంఖసు♦దర్శనశార్ఙ్గగ♦దాముఖచిహ్నము ♦ తత్త్వము నీ
లాంగము నీనది ♦ యారసృజించు ని♦జాశ్రితదేహికి ♦ నంతికస
ద్రంగశయానుఁ ది♦రంబుగఁ జూచి క♦రం బిదియో చతు♦రత్వ మనన్. 140

వ. అని ప్రశంసించుచున్నయచటిజనులవాగ్జన్మసాఫల్యంబునకు నుల్లసిల్లుచు న
రవిందకుముదకల్హారతల్లజసముల్లసితగంధసంబంధబంధురగంధవహకిశోరవారం
బులు దూరంబునన యెదుర్కొని చక్రచక్రాంగబకక్రౌంచసారసారావంబులు
సారస్యవికస్వరస్వాగతభాషణంబులవేషంబు నుపచరింప నుత్కంపమానకల్లోల
జాలంబులు సమాలింగనలీలాలోలబాహుకాండపాండిత్యంబు లత్యంతంబు ప్ర
కటింపఁ దటస్థలస్థాపితస్థూలడిండీరఖండమండలవిలాసంబులు రజతాసనసమర్ప
ణప్రకారంబు నేర్పరింప నింపు మీఱుచు నిష్టబంధుసందోహంబులలాగున నా
గంతుజనసంతతులు సంతసంబున నుపశోకింపఁ బెంపు మీఱుచున్నయాకావేరి
యందు నుచితవిధులు దీర్చి యందు మిక్కుటం బగుపెక్కువ నుక్కు మిగులు
జక్కువలచక్కఁదనంబును వెక్కరించునిరుత్తరీయవర్తులోత్తుంగరంగత్కుచ
యుగంబుల సరససరసంబు లాడం జేరినతెఱంగునం గానుపింపఁ జంకల నిడినక
నత్కనకకలశంబులతోడఁ బొలుపారుచు నీరాటిరేవునఁ వి నెఱపుదాఁవిడయు

వతీవితతులయతులచతురిమపరిమళితలలితవచనరచనలరుచులు గొనవలసి తెత్తె
సియుఁ దెరువడుగు తెరువరులం గూడుకొని పురంబు ప్రవేశించి వేదాధ్యయన
ద్దంబులతోడియుద్ధులై యుద్దిఁ బెంచుషడ్దర్శనవ్యాఖ్యానఘోషంబులచేతఁ
బూతాతిథిశ్రోత్రంబు లగుబ్రాహ్మణగృహవాటికలు దాటి కోటకోటికోటు
కోటకొమ్మలయందు నవ్యుత్పన్ననిర్వాణంబు లగుమాణిక్యదీపంబులు మార్తాం
డమండలమునకు మాఱు మండుచు ఖండితబహిరంతరతమస్సముచ్చయంబులగు
గతి హెచ్చు నచ్చెరువున విలోకించుచు శ్రీరంగరాజభజనయాత్రాయాతవర్తన
ర్తకీమణివిభూషణఘోషణపోషణంబుల సినుమడించి యేపారుపారావతారా
వాపారపారంపర్యంబులం బర్యాకులాంకణంబు లగువిశంకటవిటంకంబుల నలం
కృతంబు లగుగోపురంబులు విలోకించుచుఁ బ్రాకారంబులు సొత్తెంచి యగ్ర
చిత్రక్రంబున వైనతేయాదుల సేవించుచు రంగసంజ్ఞితంబైనదివ్యధామంబుఁ
గ్గఱ నేగి యందు. **141**

సీ. ఒనపరిపస మించుపసిఁడిదుప్పటివాని, శుభమైనయురముకౌస్తుభమువాని
దెలిదమ్మిరేకులఁ దెగడుకన్నులవానిఁ, గమ్మకస్తురితిలకంబువానిఁ
దొలుపల్కుఁగిల్కుఁబావలఁ జరించెడువానిఁ, జలువతావులసెజ్జనలరువాని
నింద్రనీలపుడాలు నేలువర్ణమువాని, సిరిమరుల్ గొలుపుమైచెలువువాని

తే. మకరకుండలదీప్తిడంబరమువాని
డంబు నెఱపెడుమణికిరీటంబువాని
రంగనాయకుఁ గాంచి సాష్టాంగనతులు
సలిపి తన్మూర్తి యంతయుఁ గలయఁ జూచి. **142**

చ. తెమి యమరంగ నొక్కొకటిఁ దక్కఁగ నేలెడు నోర మద్విలో
కముల మణికిరీటమును గస్తురినామము నవ్వుమోము హా
రములును వైజయంతియు నురఃస్థలరత్నము శంఖచక్రము
ఖ్యములును బొడ్డుఁదామరయుఁ గంకణకాంచిపదాంగదాదులున్. **143**

సీ. దివ్యసంయమిమనస్థ్సితిఁ బొల్చుమత్కృల, దైవంబుపదములఁ దలఁపుఁ జేర్చు
నఖిలలోకస్రష్ట యగుబ్రహ్మఁ గన్నమ, త్ప్రాణబంధువునాభి నాత్మఁ జేర్చు
వైనతేయకంఠనిర్ఘర్షణంబులైననా, స్వామిహస్తముల భావంబుఁ జేర్చు
లక్ష్మిచన్గవకు నలంకారమైననా, తండ్రిపక్షమునఁ జిత్తంబుఁ జేర్చు

తే. నుల్లమునకును జూడ్కికి వెల్లిగొలుపు
నావరదుమోమునందు మనంబుఁ జేర్చు
ననుచు గీతరూపములుగా నాశుకవిత
నుతుల రచియించి పాడుచు నతఁడు గొలిచె. **144**

వ. అంత నాగంధర్వుం డచ్చటు వాసి యెక్కించుక తూర్పుగాఁ జని చని. **145**

చ. అలరుచుఁ గాంచె ముందట స◆హస్మతిసిరస్కఘనప్రవీణముక్
విలసితసౌధవజ్రరుచి◆నిర్జరనిర్ఝరిణీప్రవాహసం
వలనమిళత్ప్రమత్తఝష◆వారివతిప్రదచంద్రశాలికా
లలితవతీవిలోలదృగ◆లంక్రియమాణముఁ గుంభకోణమున్. 146

వ. అందుఁ గందళదమందసందీప్తప్రభాహసంతూళితదిగంతరాళసంతమసజంబాలంబు లగుగోపురప్రాకారంబుల దీపించుమాణిక్యమయమందిరంబునందు. 147

సీ. నునుఁగాంపుదూది నిం◆చినయట్టిచల్లని, పానుపుపై లీలఁ ◆ బవ్వళించి
పటువులై హారంబట్టు◆బటువులోయననొప్పు, రమచన్నుదోయిఁ బాం◆దములు చేర్చి
చెలువు దీపించంగ ◆ శిరముక్రిందట నొక్క, కేలు దలాడగాఁ ◆ గీలుకొలిపి
బంగారువలువచే ◆ రంగారుకటిమీఁదఁ, జక్కఁగా నొక్కహ◆స్తంబు చాఁచి
తే. యన్యకరయుగ్మమునఁ బాంచ◆జన్యమును సు
దర్శనంబును దాల్చి సుం◆దర్శనమున
నచటిజనములచూడ్కి ధ◆న్యముగఁ జేయు
శార్ఙ్గపాణిని గొల్చె నుం◆త్సవ మలర్ప. 148

వ. మఱియు నందుఁ గుంభేశ్వరుని సేవించి దర్భశయనంబున కరిగి యందు రామభద్రుని న్నిద్రభక్తతాత్పర్యంబుల సేవించుచు వీణానాదనానువాదమేదురగానకౌశలంబుతోడ నిట్లని స్తుతించె. 149

తురగవల్గనరగడ. దశరథావనీశవిమల◆తరతపఃఫలావతార
నిశితశరలఘుప్రయోగ◆నిహతతాటకావిహార
కపటపటుసుబాహుదళన◆ఘటితగాధిసూనుయాగ
అపరిమేయగౌతమాంగ◆నాఘదమనపదపరాగ
కోమలేక్షుదళనసదృశ◆ఘోరశంభుచాపభంగ
భూమిజావివాహవిభవ◆పూర్ణసమ్మదాంతరంగ
పరశురామగర్వపవన◆పానపీనబాహునాగ
గురువచోనుపాలనార్తి◆కుతుకవిధుతరాజ్యభోగ
పాదభజనవితరణాతి◆ఫలితగుహసమస్తపుణ్య
పాదుకాప్రదానవిహిత◆భరతసౌహృదానుగుణ్య
ఘనవిరాధమదవినాశ ◆ కలితబహువిపన్నిరాస
వినుతపదనివేశపూత◆వివిధవానసికులనివాస
తతనిశాచరీవిరూప◆తాకృతప్రియావినోద
అతులబలఖరాదిదనుజ◆హననజనితవిబుధమోద
హరిణరూపధారిదారు◆ణాసురాసుహరణబాణ

పరమఘోరబాహుబలక♦బంధమర్దనప్రవీణ
అమలశబరికాఫలోప♦హారరుచిఘనాభిముఖ్య
సమదవాలిదర్పదమన♦సఫలితార్కతనయసఖ్య
శరణవరణపరపరాను♦జప్రదీపితప్రసాద
అరుణితాక్షికోణవిరచి♦తాంబురాశిగర్వసాద
పర్వతౌఘరచితసేతు♦బంధసుతరసింధుకాండ
గర్వపంక్తికంఠకంఠ♦ఖండనప్రచండకాండ
సకలదివిజనుతచరిత్ర ♦ జానకీమనోజ్ఞగాత్ర
సకరుణాతరంగనేత్ర ♦ సాధుభవలతాలవిత్ర
యతిజపార్హపుణ్యనామ ♦ యతివితీర్ణభక్తకామ
సతతసితయశోభిరామ ♦ సర్వలోకపూర్ణధామ
అహితవిదళనాతిరౌద్ర ♦ యార్తపాలనావినిద్ర
మహితనిఖిలగుణసముద్ర ♦ మమ్ముఁ బ్రోవు రామభద్ర. 150

క. పరమం బగునీనామము, కర మామ్నాయములు తార♦కబ్రహ్మముగా
నిరతిఁ వినుతింపఁగ నా, తరమే నిను నభినుతింప ♦ దశరథరామా. 151

వ. అని వర్ణించి యచటఁ గదలి సేతుబంధంబునకుం జని యందు రామేశ్వరు [illegible] హుభక్తివిశేషంబుల నారాధించి యనంతశయనంబున [illegible] భునిం గొలుచుచు నతనిసన్నిధిం గొన్నినాళ్లు [illegible] గా నెఱపె నేను గానప్రియత్వంబునం జేసి చెవి యొగ్గి తత్తత్ప్ర[illegible] డు పాడెడుపాటలు వినుచు దృష్టియుం బాఱ విడిచి యిది యం[illegible] గొంటి నివ్విధంబున ననంతపద్మనాభునిసన్నిధినుండి యంతం [illegible]. 152

క. ఆపడమటిదిశ దళకళి, కాపుష్పఫలాదిగరిమ♦కతన సమీప
శ్రీపకలాపమణీపట, లీపటిమస్పర్ధ వర్ధి♦లెడువనవాటిన్. 153

క. హరిఁ గూర్చి తప మొనర్పఁగ, దొరకొనియెను దానఁ జేసి ♦ [illegible] యజముఖ [illegible]
సరసునిగానకళామా, ధురి యేమియు ననుభవింప ♦ దొరకదు నాకున్. 154

క. అని యాదిక్కునకు విలో, కనములు నిగుడించి యదె ని♦గాఢప్రబద్ధా
సనమునఁ గూర్చున్నాఁడో, వనిత యిపుడు దృఢసమాధి♦న [illegible] మీనన్. 155

చ. అనుటయు నాలతాంగి కడు ♦ నద్భుత మింతయు నో మహాత్మ మీ
కనుఁగవ కిప్డు డెమ్మెయిఁ బ్ర♦కాశతఁ దత్సకలప్రవర్తనల్
గనఁబడుచున్నవే యనినఁ ♦ గంజముఖీ యనుమాన మున్న ని
ష్ఠనుపుము దవ్వుగాఁ జెలుల ♦ నచ్చటితత్క్రియ లెల్లఁ జెప్పెదన్. 156

సీ. అనుడు మహాత్మ మి♦మ్మంత నే నెఱయంగ, నర్హ నే మీపల్కు♦[illegible]
యనుమానమనుటయు♦నై నని౦దేమి దప్పిదియు వినోదమో♦యింతి యనుచుఁ

బలిమి నాయకు చేతఁ ◆ జెలుల నిద్దఱిఁ గను, దవ్వుగా నంపించి ◆ తత్క్రియలును
దద్వాక్యములు చెప్పి ◆ తార్కాణ చేసియో, యబ్జాక్షి యిది యెట్టు ◆ లట్టులతని
తీర్థయాత్రయుఁ దపమును ◆ చేటపఱుప, నెదవినపుడుగదా మది ◆ కొదవ దీఱు
దూరతారతమ్యవి ◆ చారము నుంప, నేమొ లేదొకో తెరువిది ◆ యెఱుపఱుప.

అన విని యట్టివేళ నిక ◆ టావనిజంబున నున్న చిల్క యో
యనఘచరిత్ర నీపలుకు ◆ సం దొకచోట ససత్యశంక గ
ల్గునె మును చెప్పినట్టికత ◆ లుం దలపోయ యథార్థముల్ మనం
బున సరిదాఁకె నా కనినఁ ◆ బుల్గుఁ గనుంగొని యద్భుతంబుతోన్. 158

కలభాషిణి యిట్లను నీ, తలఁపున కెట్లు సరిదాఁకెఁ ◆ దథ్యము చెపుమో
చిలుక మును పెచట నుంటివి, తలపోయఁగ నీవు చతుర ◆ తరమతివి గదున్.

అనుటయు నాశుకి యి ◆ ట్లనియె నోపూఁబోఁడి, నానివాసంబు నం ◆ దనవనంబు
వనజాక్షుఁ డిచటికి ◆ మును పారిజాతంబు, దెచ్చుచోఁ దత్పక్షు ◆ లిచ్చ గలిగి
నుఱలి పాలుచునుండ ◆ సుబ్భార్య యవ్వేళఁ, బ్రసవార్తయైయుండి ◆ బఱవ లేక
గను శ్రుతి సయ్యనే ◆ నిచటన యుండెద, నని యొక్కఁదొఱ్ఱలో ◆ నడఁగి యుండె

వెనుకఁ దోడ్కొనిపోవ నా ◆ కనువు పడదు, పిల్ల లీఁకలు వచ్చి స ◆ ద్ధిల్లుదాఁక
సంతఁ బెంపుమాఱునచ్చిర ◆ మ్మనుచుఁ జిగుల, నెత్తులిడియెడు నన్ను నా ◆ యింతిచూచి.

శుభ నైర్త్యాభ్యాసంబుల, సౌభాగ్యముగలిగిని మాన ◆ సమునకుఁ గడు నిం
పైభాసిల్లుచు సుందర, వైభవమునం బెట్టు ప్రేమ ◆ వదలదొ నీకున్. 161

అనుచు ని నసినట్ల సాహా ◆ స్నైన మనకుఁ, గలుగుబాధువు లెల్లన ◆ క్కడనె యునికి
నచటు నెఱియంగ బాయలే ◆ నని యొనర్తు, రాకపోక లివ్వీటికి ◆ నాకమునకు.

అట్టి యే నిప్పు పుష్పాపిథ నేగుచుండి మణికంధరుం డనుచు మీర లాడుకొను
మాట చెవిం బడిన సతనిసుతి యిక్కడఁ గలుగుటకు నిమిత్తం బేమి గలిగెనో
వెలిసెద నని నిలిచితి నిసిద్ధుండు నీకుం జెప్పిన తీర్థయాత్రాతపశ్చర్యల వృత్తాంతం
బు నిక్కువంబుగాఁ దెలిసిన ప్రకారంబు వివరించెద వినుము. 163

నచియును దాను నాసప్పుఁ డలనందన, వనములోనికి నేఁడు ◆ వచ్చియుండ
నొకచాయఁ గతెంచి ◆ యోదేవ నే నున్న, వనములోనికిఁ దీర్థ ◆ వాసి యొక్కఁ
డిట్టఁ గొన్నినాళ్లక్రిం ◆ దటవచ్చి యచ్చోటఁ, దపము సేయఁగఁ బూనెఁ ◆ దానికొలఁది
మెఱుఁగునంతకు నేను ◆ నిన్ని నాళ్లాలసిం, చితి నది నానాఁటి ◆ కతుల మైనఁ
జెప్ప వచ్చితి నతఁడు కా ◆ శీగయాప్ర, యాగపురుషోత్తమాహోబ ◆ లాద్యులైన
పుణ్యభూములు బహుతీర్థ ◆ ములును జూచి, నాఁడట వచించె మొదల నే ◆ వేఁడుకొనగ.

ఉగ్రతపఃప్రభావవిభ ◆ వోద్ధతి నుద్భవ మందె నోసుప
ర్వాగ్రణి యిప్డు డాతపసి ◆ యాదల నిత్య జలావగాహని

ష్ఠాగ్రహణాభిపాటలజటా•పటలస్ఫుటలాలనాభృశో
వ్యగ్రసమగ్రదీప్తినివ•హప్రవహద్దహనాంకురచ్ఛటల్. 165

క. ఇది మాసాష్టకమున సి, ద్ధిద మిచ్చటి కెవ్వ రేగు•దెంచి తపమునన్
బొదలినఁ జెప్పుము నా కని, త్రిదశేశ్వర నన్ను నంపి•తిరి తద్వనికిన్. 166

క. అని చెప్పినఁ గలదు కలదు, నిను నట్ల వచించి యందు • నిలిపితి నని యా
యనిమిషవిభుండు చారుని, ననుపుచుఁ బిలుపించె రంభ • నచటికి వేగన్. 167

క. పిలుపించి యవ్వధూటికి, నలఘుతరం బైనయట్టి•యాతపసితపో
బల మెల్లఁ దాను జారుని, వలనన్ వినినట్ల చెప్పె • వాసవుఁ డంతన్. 168

ఉ. ఓలలితాంగి యాతపసి యు•గ్రత నింత నితాంతదుర్గమా
భీలతపోధురంధరతఁ • బేర్చుట నాసురరాజ్యలక్ష్మిఁ దా
నేలఁగఁ గోరి గావలయు • నిప్పుడు దీనికిఁ బ్రత్యుపాయము
జాలఁగ నెంచి చేయఁ దగు • సంశయ మంతయు మానునట్లుగన్. 169

క. చింత యొనర్పక యిది యొ, క్కింత యుపేక్షించి యున్న • నెట్లగునో గో
రంతాలస్యంబునఁ గొం, డంతప్రయోజనము దప్పు • ననఁగా వినమే. 170

క. విను మిట్టిపనుల కెంతయు, ననుకూలం బగుసహాయ • మచ్చర లిపుడీ
పని కరయ వారిలోనన్, ఘనతరముగ నీకు నేర్పు • గల దని తోఁచెన్. 171

సీ. కడునల్లికలుకొను•కలికిబిత్తరపుఁజూ, పుల క్రొమ్మెఱుఁగులు • వలలు గాఁగఁ
నెఱయంగఁ బర్వెడు•నిద్దంపులేనవ్వు, వెలినిగ్గుదరఁగలు • తెరలు గాఁగఁ
గొమరొందు నవవిలా•సముల కన్బొమలులి, వాడుచూపుఁ బుసుగోల•లగుచుఁ దనరఁ
దేనె లుట్టెడుమాట•తేటలపసలు వా, కట్టుమంత్రంబుల•కరణి సమర

ఆ. నీవు గడఁగి యమ్ము•నీంద్రశార్దూలుత, పోమహత్వదర్ప•ములు హరించి
కీరవాణి యతనిఁ • గ్రీడామృగంబుగాఁ, జేయవలయుఁ గుసుమ•సాయకునకు.

వ. అనిన విని యారంభ జంభవైరిం జూచి యమ్మునీంద్రుం డనఁగ నెవ్వాఁ డని దేవ
రచిత్తంబున నున్నదియో యతండు నారదశిష్యుండై నమణికంధరుం డని వా
కు వినంబడియె నతని నిటమున్ను పరికింపుచుండుదు మన్మథాదులవిలాసంబు
లెవ్వియు నెన్నండును సరకుగొని చూచినవాఁడు గాఁడు నేఁడు విశేషించి తా
శ్చర్యాతాత్పర్యంబునం బ్రవర్తిల్లుచున్నవాఁడు గావున నవశ్యంబు దేవకార్యం
బు నిర్వహింతు నన తే ననుటయు నతం డవ్వాలుఁగంటిం జూచి నీకుఁ దొల్లిటి
కంటె వయోరూపలావణ్యవిలాసంబు లెక్కుడుగ వరం బొసంగితి సందియంబు
వలదు పొమ్ము కార్యసిద్ధి యయ్యెడు నీచాతుర్యంబు నెఱపుము. 173

క. అనుపలుకుల నలరించుచు, ననుప మహోత్సాహ మాత్మ • ననుపమలీలం
దనర మణీభూషణములు, దనరమణీయాంగకాంతి • దద్దయు మెఱయన్. 174

క. నెచ్చెలులు దాను ధరణికి, నచ్చెలువ కృతప్రయాణ • యయ్యె నపుడ యా

యచ్చరవదువ బెడఁగు వి, యచ్చరపదవికి మెఱుఁగు ♦ లై కనుపట్టెన్. 175

వ. అని చెప్పి దీనంజేసి యోకొమ్మ యిమ్మహాత్మునివాక్యపద్ధతి యంతయు సత్యంబ యగుట యేర్పడియె నని పలికి యిట్లనియె. 176

శా. ఏ నానందన మాతటన్ వెడలి యిం ♦ దేతెంచితిన్ మున్నుగా
నోనారీమణి యిప్పు డేగెడువిధం ♦ బూహించినం దత్తప
స్స్థానం బింతకుఁ జేరఁ బోవుదురు త♦ద్రంభాదులున్ నావుడుం
డా నాచిల్కవచోవిలాసమున క♦త్యంతంబు రంజిల్లుచున్. 177

సీ. అఖిలంబునందు న♦త్యంతంబు వెలసి వ, ర్తిల్లెడుశుకసంజ్ఞఁ ♦ దేజరిలుచు
సత్యోదారాగమా♦ఖ్యవ్యాసనందన, భూయోర్జితానంద♦మునఁ దనరుచు
ఘనపక్షవిలసనం♦బున హరితత్త్వంబు, దెల్లంబుగాఁ జేసి ♦ యుల్లసిలుచు
నరయ నైసర్గికం ♦ బైనవిష్ణుపదైక, గతికత్వమునఁ జాల ♦ నతిశయిలుచు

తే. నున్న యోచిల్క నీమధు♦రోక్తిమహిమ
వీనుల కమృతరసములు ♦ వెల్లిగొలుపు
చునికి యుచితంబు మిగుల నీ♦యోగవిభవ
మింత యం తని పొగడ ♦ నే నెంతదాన. 178

క. కాన్పున నినుఁ బెడఁబాయఁగ, నోవిహగవరేణ్య కొలుప ♦ దుల్లం బైనం
బోనలయుఁ గదా నీకును, నీవనితం జూడ ననుచు ♦ నెలఁతుక యనిపెన్. 179

ఉ. వాసుకిపూర్వజన్మకిటి♦వర్యదిశాగజకచ్ఛపేంద్రఖే
లాసుఖసక్తతద్బ♦లాహృదయాంతరసంతతాదరా
శాసితనిత్యభూభరణ♦శక్తిలసద్భుజదండ కీర్తిసం
వాసితపద్మజాండపరి♦వర్ధితభూసుర కాంతిభాసురా. 180

క. కృష్ణాత్మనాయక శ్రీ, కృష్ణధ్యానామృతాబ్ధి♦ఖేలనలీలా
తృష్ణ జ్ఞానసయానహా, ధృష్ణద్బాహాబలావ♦ధీరితభీమా. 181

మంగళమహాశ్రీవృత్తము.

శీలితశుభాచరణ ♦ శిష్టజనతాశరణ ♦ చిత్తవిజయాభరణ యుద్ధా
భీలభుజవిస్ఫురిత ♦ భీరుదయనత్వరిత♦ప్రేమపద సచ్చరితభావా
లోలకరుణాసహిత ♦ లోకభరణాదహిత ♦ లోభకలనారహిత విద్యా
ఖేలనసముచ్ఛ్వసిత ♦ కేవలసుఖోల్లసిత ♦ కేశవనుతప్రసితధీరా. 182

గద్య. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళియమరనార్యతనూభవసౌజన్యజేయసూరయనామధేయప్రణీతం బైనకళాపూర్ణోదయం బనుమహాకావ్యంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

ఓం నమః కామేశ్వర్యై.

కళాపూర్ణోదయము.



తృతీయాశ్వాసము.



నిత్యవిహారస్థల
తానుతలీలాకటాక్ష ♦ ధర్మవిధానా
నూనాపేక్షువిలాస
శ్రీనవ్యమనోజ నార♦సింహతనూజా.

క. అంతట సిద్ధుం డాసీ, మంతిని నీక్షించి యేను ♦ మది [illegible]
చెంతకు వచ్చుట చెవులకు, వింత చెలువు గులుకుపాట ♦ విను[illegible] సుమ్ము

క. కావున విపంచిఁ గైకొని, నీ వించుక గానపటిమ ♦ నెఱపఁగ వలయుఁ
నావుడు నట్టుల కాకని, యావిద్యం బ్రౌఢిగ్గ ప్రుచ్చె ♦ [illegible].

వ. ఇవ్విధంబునఁ గలభాషిణి తనగానవిద్యాకౌశలంబున [illegible] నుబునుఁ
తకమున్న రంభాదులును మణికంధరునితపోవనంబు దగ్గఱ [illegible] యు
రప్పుడు.

చ. వనదచయంబుతో నలిగి ♦ వచ్చుచునున్న మెఱుఁగుఁదీఁగెలో
యనఁగఁ దనూలతల్ మెఱయఁ ♦ నవ్విరహంబున కోర్వలేక [illegible]
టన చనుదెంచునంబుదగ♦ణం బన వేణిభరంబు లింపుగా
ననయము భూజనంబులకు ♦ నచ్చెలువల్ గనుపట్టి రంతటన్.

చ. కరపదపల్లవద్యుతు ల♦కాలపుసంజ ఘటింపఁ దన్నఖ
స్ఫురణలు తారకానికర♦ముం దలఁపింపఁగ వారిమోముఁదా
మరలబెడం గనేకవిధు♦మండలవిభ్రమకారి యై మహీ
చరులకు నెల్ల నద్భుతము ♦ సౌఖ్యము నెంతయుఁ జేసె నయ్యెడన్.

035,1ˣ 560,1
E10

క. ఇలమీఁదికి డిగి వేలుపుఁ, బొలఁతులు మణికంధరునిత•పోవనమున కిం
పలరఁ జనిరి తమచూడ్కులు, తొలుతగ నీలోత్పలముల•తోరణ కట్టన్. 7

చ. ప్రసవపరాగముల్ పసపుఁ•బయ్యెదచాడ్పున నుద్గమింప ను
ల్లసదళిపుంజముల్ కచక•లాపములీలఁ జలించుచుండఁ బ
క్షిసముదయంబు భూషణవి•శేషములుం బలె మ్రోయ వారి కిం
పొసఁగ వనాంతలక్ష్మి ప్రియ• మొప్ప నెదుర్కొన లేచెనో యనన్. 8

చ. అళులుఁ గచంబులున్ లతలు• నంగములుం బువ్వుగుత్తులుం గుచం
బులును జిగుళ్లుఁ బాణులును• బుష్పవిలాసము మందహాసముం
గలసి తడంబడన్ విబుధ•కామిను లావనలక్ష్ము లిందుశో
భలు మిగులం బ్రవర్తిలిరి• పాలును నీరునుబోలె నేకమై. 9

సీ. ఆవులు నాకఁ గ•న్న యమోదపుపులులును, బులులచన్ గుడువంగఁ•బోవు లేళ్లు
లేళ్లపెల్లాట రం•జిల్లెడుహరులును, హరులు గోళ్లను గోఁక• నలరుకరులు
కరులకట్టాళ్లై వై•ఖరి నాడుపాములు, పాముల లాలించు•బభ్రితతులు
బభ్రితతులప్రక్కఁ• బాయనియెలుకలు, నెలుకలఁ బెంచుపి•ల్లులును గలిగి
తే. యపుడు వెలుఁ గొనరించె నా•యంగనలకుఁ, గీరభాషితపోషితా•ఖిలతపస్వి
పటలతారకబ్రహ్మవి•భావనంబు, భావితశుభావనంబు త•పోవనంబు. 10


సీ. ప్రత్యక్ష మైనట్టి•పావనత్వంబు నాఁ, బుంజీభవించిన•పుణ్య మనఁగ
సాక్షాత్కరించిన•శాంతరసంబు నాఁ, గరుడు గట్టినతపో•గరిమ యనఁగఁ
గరువునఁ బోసిన•పరమసత్త్వంబు నా, రాశి యై యున్నవై•రాగ్య మనఁగఁ
గరచరణాదులు • గలయోగవిద్య నా, బూదె గట్టినతత్త్వ•బోధ మనఁగఁ
తే. బరఁగుసన్మౌనిఁ గనిరి త•చ్చరణనఖర, చంద్రచంద్రికాముకుళిత•చారుహస్త
నలినసంఘభృంగాయమా•ణభ్రమరక, నికర లగుచు నావేలుపు•నెలఁత లంత.

క. కని యాతని యసమసమా, ధినిశ్చలత నుగ్ర మైనదృ•ష్టి కెదురుగాఁ
జనఁ గొంకుచు భయవశమున, వెనువెనుకకుఁ జని రొకింత•వేలుపుచెలువల్.

ఉ. అప్పుడు రంభ చాల భయ • మందుచు నిమ్మునియుగ్రరూపముం
దప్పక చూడ మేను గరు • దాల్చుచునున్నది యింద్రుకార్య మే
చొప్పున నౌనకో యరసి • చూడఁగ నేరక యియ్యకొంటి నే
నిప్పని కంచు బుద్ధిఁ బొరి•యించె దృగంచలచంచలత్వమున్. 13

క. తదనంతరంబ మగుడం, ద్రిదశాధిపకార్యమునకు • ధృతిఁ బాదుకొనన్
మది నిలిపి చెలులు దానున్, ముదిత మెలఁగెఁ దత్సమీప•మున ఘనకేళిన్.

ఉ. లోఁగక వార లవ్వనము•లో విహరించి రొకళ్లొకళ్లకై
వేగుచుఁ గమ్మపుంబొదరు • లీగుచుఁ దేనియసోనవానలం



దోఁగుచుఁ దూఁగుటుయ్యెలలఁ • దూఁగుచు నొక్కతె కోయిలగుత్తికిన్
మూఁగుచుఁ గంతువీణె లన • మ్రోఁగుచు నొండొరుచేతు లాఁగుచున్. 15

సీ. చిగురాకుఁబోఁడి యీ • చిగురాకుపోఁడిమి, మఱి లేదె యచటికి • మఱి లెదే
కయ్యంబు వలదు నీ • కయ్యంబుజాక్షితోఁ, గేలికి మఱియుఁ గం • కేళి గల
లీలాగుళుచ్ఛంబు • లీలాగునఁ దలిర్పఁ, గలహంసగమనరో • కలహ మేల
కుందరాజికి నింకఁ • గుంద రాజీవాక్షి, యేటికిఁ జాలు నీ • యేటి కెల్ల

తే. ననుపలుకు లెంతయును హాళా • హాళిఁ జెలంగ
రహి వసంతహిందోళాది • రాగకలిత
గానములు మీఱ భూషణ • క్వణన మమర
నమరకాంతలు విహరించు • నవసరమున. 16

ఉ. అంచితలీల రంభ ముని • యగ్రమునన్ విహరించె నెంతయున్
మించునొయారమున్ గులుకు • నెన్నడయున్ విడఁ బాఱుకొప్పు నొ
క్కించుక జాఱుపయ్యెదయు • నిట్టటుఁ దూలెడుహారముల్ మిఱా
రించుకుచంబులున్ జలద • రించువలగ్నముఁ బొల్పు మీఱఁగన్. 17

ఉ. దైవనియుక్తిఁ జేసి విర • తం బగుచున్న మనస్సమాధితోఁ
భావనమూర్తి యాతపసి • భామలయాగ్రోదవించు నక్షిప
ద్మావళు లంత విచ్చుచుఁ ద • దంగనఁ గన్గొని దానిరూపు చే
తోవికృతిన్ ఘటింప ధృతి • తోఁ గను మోడ్చి హరిం దలంచుచున్. 18

ఉ. కొమ్మబెడంగుసొంపుఁ గనుఁ • గొన్నకనుంగవ దత్తరింపఁగా
నమ్ముని యాఁప నోప కపు • డల్లన ఱెప్పలు విచ్చుఁ గ్రమ్మఱన్
గ్రమ్మఱఁ గృష్ణ కృష్ణ యని • గ్రక్కున మోడ్చు మగుడ్చుఁ గ్రమ్మఱన్
గ్రమ్మఱ మూయు మన్మథవి • కారము ధైర్యముఁ గ్రుమ్ములాడఁగన్. 19

ఉ. అంతట భావికార్యఘట • నానుగుణంబుగ నీశ్వరేచ్ఛచేఁ
గంతుఁడు మిక్కిలిం బ్రబలి • కాంతపయిం బరఁగంగఁ జేసె న
త్యంతము మానిమానసము • తద్ఘనధైర్యకఠోరశృంఖలా
సంతతి యెంతయుం గుసుమ • శస్త్రికలం దెగఁ గోసివైచుచున్. 20

తే. దర్పకోగ్రప్రతాపసం • తప్తమైన, తాపసునిచిత్తమప్పు డా • తలిరుఁబోఁడి
చెలువ మనియెడునమృతంపుఁ • గొలనిలోన, నోలలాడుచుఁ దిరిగిరాఁ • జాలదయ్యె.

వ. ఇట్లు తెఱంగున బద్ధానురాగుం డగుచు మణికంధరుం డాగంధగజయానయా
రేఖావిలాసంబు లెంతయుఁ బరికించి. 21

తే. రంభయే యిది కాదొ లేఁ • బ్రాయపుఁ జెలు
వంబు నుజ్జ్వలరూపలా • వణ్యములను

నగుమొగముసొంపు నింత యెన్నఁగను గాన
దీని కీవింతమహిమ సంధిలుట యెట్లు. 23

వ. అని యాపల్లవాధరసల్లాపపరిరంభణాదులకు నువ్విళ్లూరుచుఁ దదీయలీలావిహారంబు లత్యాదరంబున విలోకించుచుఁ దనమనంబున. 24

సీ. చెలువమోమెత్తి నాసికఁ జూచియో వింత, గతులఁ బువ్వులు చంపకము సృజించె
వెలఁది కౌఁగిట నది వికసించెఁ దొలుమేనఁ, గురువకద్రుమ మెంత పరమముని యొ
ఘల్లున నందియల్ గదలంగ నది దన్నెఁ, గాంత యక్కజ మశోకంబ యగును
నాతి కెంగేల సంటఁగఁ బులకించుచున్నది చూత మెంతపుణ్యంపుఁదరువొ

తే. యెంతజాణయొ ప్రేంఖణ మింతిపాట
కలరె నూర్పుఁదావులకు వావిలియుఁ బోలె
మగువనగుచూపులఁ దనర్చు మ్రాఁకులార
పురుషతిలకవిఖ్యాతి మీ కరుదు గాదు. 25

క. మగువముఖాసవవాసనఁ, దగ నలరఁగ నేర్చురసికతకు సుకవీంద్రుల్
పొగడం బొగడం బొగడం, బొగడంబుల కలరుతరులు పొగులవె లజ్జన్. 26

క. ఈనెలఁతతోడిసంగతిఁ, గాననియపవర్గపదము గలుగుటకంటెన్
దీనివిహారంబుల నిం, పూనెడువనతరువు లగుట యుత్తమ మరయన్. 27

మ. మునిధర్మంబుల కెల్ల దవ్వని జనంబుల్ నవ్విరన్ నవ్వనీ
ఘన మైనట్టితపోధనంబు నెఱయం గాఁ బోయినం బోవనీ
మునుముట్టంగఁ బ్రబోధవాసనలపెంపు ల్మాసినన్ మాయనీ
వనితారత్నముఁ గూడ కెట్లును దమిన్ వారింపలే నియ్యెడన్. 28

క. అని సాహసమున నాతం, డనుమానము లెల్ల విడిచి యచటు గదలి యా
వనజాక్షి వనవిహారం, బొనరించుసమీపమునకు నెయ్యాన చనియెన్. 29

తే. చని చకోరాక్షి యువ్వనంబునకు నెచట, నుండి వచ్చితి నెచ్చెలిపిండుతోడ
రాకకు నిమిత్త మెయ్యది నాకుఁ జెవుల, పండువుగ వినుపింపు నీపలుకు లనియె.

తే. అనుడు నది దనరాక క్రీడార్థ మనిన, వినుచు నది యెల్లఁ గల్ల యో వెలఁది నాత
పఃఫలంబవు నీ వని పల్కె మౌని, ముదిత ముసిముసినగవుతో మోము వంప.

ఉ. చంచలనేత్ర యిట్లు వనసంగతి కోప్పుటఁ గాంచి మౌని దాఁ
కొంచకఁ బట్టెఁ బై చెఱఁగుఁ గొమ్మయు మీ రెటువంటిపెద్దవా
రెంచ రొకింతయుం గెలని యింతుల నంచుఁ బెనంగ నాత్మచే
లాంచలముం దదీయ మగుహస్త మురోజము లూఁది పట్టుచున్. 32

ఉ. అయ్యెడ నింత నంతఁ గుసుమాపచయం బొనరించుపువ్వుఁబోం
డ్లొయ్యన దవ్వుగా నరిగి రొండొరుమోములు చూచి యద్దిరా

యయ్యెకు మన్మథాభ్యుదయ • మంచుఁ గరంగనివాఁడు గల్గునే
యెయ్యెడ రంభ దాను మెఱయించుబెడంగుల కంచు నవ్వుచున్. 33

చ. బలిమిఁ దపోధనాగ్రణియుఁ • బైకొనుకోర్కులఁ దత్తరిల్లుచున్
జెలువను గౌఁగిలించుకొని • చెక్కును జెక్కును సంఘటిల్లఁ దో
ట్రిలుచుఁ బదంబు లొక్కటొక • టిన్ బెనఁగన్ మెలు పొప్పఁ దార్చె లేఁ
దలిరులజొంపముల్ గలుగు•దట్టపుఁబూఁబొదరింటిలోనికిన్. 34

వ. ఇట్లు దార్చి. 35

తే. క్రొవ్విరికలహించుతుమ్మెద•కొదమకదుపు, రాయడిని గడుదళివఁగా • రాలిన
ప్రసవదళములు పఱువని•పఱుపు లగుచు, నెసఁగ నిం పొందునాపొద•రింటిలోన.

సీ. బెరు కెఱుంగనిగాఢ•పరిరంభమున నల్లి, బిల్లిగొంచుఁ బెనంగు•పెనఁకువలను
బెరిఁగెడిపేరాస•పేర్మి ననర్గళ, లీలఁ బర్వెడుకుచా•స్ఫాలనముల
నడ్డమాఁకలు లేక • యబ్బినయ ట్లిల్ల, నమరించునఖరరే•ఖాంకములను
గొదగొన్నతమిఁ గొంకు•కొసరులే కొనరించు, వివిధదంతక్షత•విభ్రమముల

తే. మన్మథావేశవిలసన•మహిమ నెఱపు
తపసిఁ గని సాదురేఁగినఁ • దల పొలాన
నిలువ దనుమాట నిజమయ్యె • నేఁ డటంచు
మగువ నవ్వుచుఁ జేతకు • మాఱు సేసె. 37

వ. ఆసమయంబున నటమున్న ద్వారకానగరంబునం గలకలభాషిణిగానం...
వినుచున్నసిద్ధుండు తత్ప్రశంసాప్రసంగంబున మణికంధరునిమాటఁ దడవుటయు
దలఁచుకొని యాచంచలాక్షి సిద్ధుని నభివీక్షించి. 38

తే. అమరపతిపంపునను వచ్చి•నట్టిరంభ, కతన నేమయ్యెనో మణి•కంధరునిత
పం బిపుడు మీర లటుదృష్టి•పఱపి చూడుఁ, డనిన నొకకొంతతడవ•తఁ డట్ల చే...

క. నగుచు నిఁక నేమితప మో, మగువ సలుపుచున్నవాఁడు • మణికంధరుఁ డా
మృగలోచనతో నదె యొక, చిగురుంబొదరింటిలోనఁ • జిత్తజలీలల్. 40

వ. అనిన విని కలభాషిణి యమ్మణిస్తంభునిబోధమహిమకు వెఱఁ గందుచు నానా
ప్రకారంబులఁ బ్రశంసించి యోమహాత్మ యొకటిరెండుపూఁటలు మాయింట ని
లిచి యేము సేయుపరిచర్యఁ గైకొనవలయు ననిన నతండు గానలోభంబున వచ్చి
టింతియ కాని మఱి వీరువారునుం బలెఁ బట్టణంబుల నెట్టుకొని యి...
నట్టు మహిమ లుపచరించువారము గాము గూఢప్రకారంబున నిలువ నోపుదే...
నీయుపచారంబులు గైకొనియెద ననుటయు నట్ల సేయుదు నని తనగృహారా
మంబునంద నిలిపి యతిరహస్యంబుగా నాసిద్ధునకు నిష్టంబు లైనయన్నపానా
దుల మోదం బొనర్చుచు నచ్చట నెవ్వరిం బోనీక తాన పరిచర్య సేయుచు...
రెండుమూఁడుదినంబులు హృదయంబు రంజిల్లఁ జేసి యంత నంతరంగంబున నిట...

కూబరసంగమాభిలాషం బతిశయిల్ల నతని ప్రియవనిత యైనరంభ తెఱం గెఱుం
గుటకుఁ గ్రమంబునఁ బ్రసంగంబు దిగిచి సిద్ధునితో ని ట్లనియె. 41

తే. అనఘ మణికంధరుం డట్లు ♦ తనదుతపము
విఘ్న మొందించుకొనుటకు ♦ వెఱ పొడమెనుఁ
దిరుగఁ దప మొనరింపంగ ♦ దొరకొనియెనొ
యిపుడు రంభతో నున్నాఁడొ ♦ యెఱుఁగవలయు. 42

క. అనుటయు నతఁ డమ్మునిదెశఁ, దనదృష్టి నిగుడ్చి నగుచుఁ ♦ దరుణి యికఁ దపం
బనుమాట గలదె యిదె యా, ఘనుఁడున్నాఁ డిపుడు రంభ ♦ కౌఁగిట ననియెన్.

ఆ. అనిన వార లింక ♦ నచ్చోటువాసిపో, యెదరొ యుండువారొ ♦ యెఱుఁగ వలయు
మఱియుఁజూచి చెప్పుఁడు ♦ మాటికిఁ దదభీప్సి, తుణము వెలయ నేఁడు ♦ శంకవిడిచి.

ఆ. అనుఁడు లేవు నాకు ♦ నాశంక లెవ్వియు, నెన్నిమార్లు చూపు ♦ మన్నఁ జూతుఁ
బడఁతి కలదె జాతి ♦ ప్రతిమకుఁ జిక్కులి, గింత నాదుధృతికి ♦ గొంటు లేదు. 45

సీ. అని పల్కి మణికంధ ♦ రుని దిక్కునందు దృ, ష్టినిగుడ్చి యొక్కింత ♦ చెవియు నొగ్గి
యొక కేల మాట లా ♦ డకయుండఁ గలభాషి, ణికి సంజ్ఞ సేయుచు ♦ నిశ్చలత్వ
మున నొకించుక సేపు ♦ విని యూర వారకా, మినులమే లిట్టిదె ♦ యనుచు నగిన
నదియేమి యెఱిఁగింపు ♦ మని యాలతాంగి త, న్ననయంబున నడుగని ♦ ట్లనియె నతఁడు

తే. నీకు నేమని చెప్పుదు ♦ నీరజాక్షి
యడఁచుకొనియెద ననిన న ♦ న్విడఁప రాదు
పరమసంయమిఁ దా నట్లు ♦ బతిము చెఱిచి
మిగులఁ దుది రంభ చేసిన ♦ తగవు వినుము. 46

క. కళ లంటి కఱఁచి తనచె, య్వులఁ జొక్కుటతపసిమది చివు ♦ క్కురు మనఁగా
నలకూబర విను విను రా, యలసితి నని పల్కె మన్మ ♦ థాతివివశతన్. 47

మ. అని చెప్పన్ విని సిద్ధుఁ జూచి నగ నే ♦ లా యింతభవ్యాత్మ యా
వనజాతేక్షణ యేమి సేయును మహా ♦ వాల్లభ్యసౌభాగ్యవ
ర్తన నర్థేశకుమారుఁ డంతరహితా ♦ ద న్నేలుకోఁబోలు నా
యనఁ దా నిత్తఱి నట్టివల్లభకు ద ♦ వ్వై యొందు నున్నాఁడొకో. 48

వ. అతనిఁ బరికించి చూడవలయు ననుటయు సిద్ధుండు నవ్వుచు నీ కిదియే కదా ప్ర
ధానప్రయోజనంబు నని పల్కి యిటునటు పరికించి చూచి యతఁ డున్నచోటు
గని కలభాషిణికి ని ట్లనియె. 49

ఉ. తా వెనువెంటఁ బాయక స ♦ దా గరియించినఁ దద్వినోదమో
దావృతిఁ జిక్కి రంభ తగి ♦ నట్టితపోహతి సల్పలేదు కో
పావహ మింద్రబుద్ధి కది య ♦ ట్లగుటం బ్రియఁ గూడి యట్టికా
ర్యావసరంబులందుఁ జనఁ ♦ డాతఁడు మానఁడు పెన్విరాళిచేన్. 50

క. కావున మణికంధరునిత, పోవనముసమీపభాగ•మున నొకవనిఁ జూ
తావళిలో నున్నాఁ డదె, పూవులను జిగుల్ల నెప్పు•భూజముక్రిందన్. 51

క. తరుణీ యిపు డాతని పైఁ, బరాకుచే నీవు గానపా•టవగుణముం
గరము మెఱయింపవే నే, నరిగెద మఱి లేదె యితర • మగుపని యిచటన్. 52

తే. అంపితే పోయి వచ్చెద•ననుటయుఁ గల, భాషిణిమహాత్మ నిన్ను నా•పాలిభా...
దేవతగ నమ్మియుంటి నా•జీవితంబు, నేమిగాఁ జేసిపోయెద • వెఱుఁగఁ జెపు...

చ. అనుటయు నన్ను నిప్పు డనున•ట్టిది యెయ్యది నాకుఁ జెప్పుమా
వనిత క్రమక్రమంబునను • వచ్చినయట్టుల వచ్చెఁ గాక నా
విని భళి లెస్సమాట యిది • వేఱొకనాఁ డిక మీరు వచ్చియే
ననుఁ గృపఁ గాచుటల్ వినుఁడు • నామదిలోపలిచంద మేర్పడన్. 54

క. ఈవేళన యాతనికడ, కేవిధమున నైనఁ జేర్చు • టింతియతక్కం
ద్రోవ మఱి లేదు నన్నుం, గావన్ క్షణభంగురములు • కాంతలతాల్ముల్. 55

క. తదుపాయము దిద్దుటకున్, మది నెన్నఁ బ్రభావఘనులు • మఱి లేరు మహా
భ్యుదయానుభావగుణసం, పదఁ బొదలినమీర తక్కఁ • బావనచరితా. 56

చ. అన విని సిద్ధుఁ డి ట్లనియె • నంబుజలోచన నిన్ను నేఁడ యా
యనకడఁ జేర్చునంతటియుపా•యము నేర్చిన నేను డాతునే
యనుకొనరాదు గాక నినుఁ • బ్రాణవిభుం దగఁ గూర్చి ప్రోచి యా
వెనుకట నీదుపాట విను•వేడుక నె ట్లగుచున్న వాఁడనో. 57

తే. చింత సేయుము నీవ య•నంతశయన
పద్మనాభసమీపభూ•భాగవర్తి
యైనకొఁ జేరి యెక్కడ • యతనిద్వార
కాజనులు నేఁడ చేర్చు టెక్కడ లతాంగి. 58

క. మించుగ మాగురువులు శి, క్షించినయామెక్కిరింత•సింగమునకు నూ
హించ నొక నాల్గుగడియల, సంచారము వలయు నతని•సన్నిధిఁ జేరన్. 59

వ. దీని కెంతవలసిన నేమి యిది దడవం బని లేదు నిన్ను దీనిపై నునిచికొనిపో...
ద నంటినేని యోపూఁబోఁడి యోడిసిద్ధు లిది వేఱొక్కలాగుగా నెంతు రెవ...
యంతస్సారం బెవ్వ రెఱుంగుదు రదియునుం గాక మీబోంట్లసంస్పర్శమాత్ర...
బు నస్మదాదులకు సమ్మతింప నుచితంబు గాదు మఱి వేఱొండుసామర్థ్య...
లేదు నాకుఁ గలదూరదృష్టిదూరశ్రవణశక్తి యిం దేమియు నుపకరింప...
నీవు చెప్పినప్రకారంబు గావించెదఁ జెప్పు మనుటయు నాసిద్ధునకుఁ గలభాషి...
యి ట్లనియె. 60

సీ. ఓసిద్ధపురుష మీ • రేసరణిని గొని, చన్న నే మగుఁ దక్కు•శంక గలదె
నీమహాత్త్వము గాన•నిజడాత్మ లేమన్న, నేమికన్న మహాత్మ • లించుకయును

వేఱొక్కగతిగ భా♦వింపర మముబోంట్ల, సంస్పర్శమాత్రంబు ♦ సమ్మతింప
నుచితంబుగా దంటి ♦ రుచితంబె మఱిసాదు, ప్రాణహానికి నోర్చు ♦ టరసిచూడఁ

తే. బలుపలుకు లేల యింక నా♦చెలులు గిలులు
నేగుదెంచి విఘ్న మొనర్తు రిత ♦ మెఱుఁగక
గాననం గొనిపొమ్ము శీ♦ఘ్రంబ నీదు
వెనుక నిడుకొని నన్ను మ♦ద్విభునికడకు. 61

సీ. అన నియ్యకొని సిద్ధుఁ ♦ డరు దైనపులితోలు, పల్లంబుతోడ ని♦బ్బరపుబిగిని
బొట్టప ట్టెడ గాఁగఁ ♦ గట్టినపెనుబాఁప, దట్టంబుతోడ వా♦దపుఁబసిండి
యంకవన్నెలతోడ ♦ సంకుపేరులతోడ, పశ్యోపధపుఁదీఁగె♦వాగెతోడ
నేకపార్శ్వమున భ♦ల్లూకచర్మపుటొఱ, ఘటియించినట్టిబ♦ల్గత్తితోడ

తే. వఱలునేసికదండివా♦ర్వమ్ము దోలుతఁ
గాఁగఁ దా నెక్కి నన్నుఁ దాఁ♦కకయ దీని
కటివిభాగంబు నెక్కి రాఁ♦గలవె యబల
వెనుక మరగొమ్ము నూఁతగాఁ♦ గొనుచు ననియె. 62

క. అన విని యీపాటిగ మీ, యనుగ్రహము గల్గి యుండ న♦క్కట యింక నే
జనుదేక యేమి యని తన, కనుపుగ హరి నతఁడు నిలుప ♦ నంగన యెక్కెన్. 63

తే. ఎక్కి సిద్ధేశ యెవ్వరు ♦ నెఱుఁగకుండ, నెట్లు గొనిపోయెదో ♦ యన నేల శంక
యొదు నెద్దులు బడియు ♦ నేకమైనఁ, గొండమీఁదికిఁబోవునో♦కొమ్మ యనుచు.

క. నింగికి ధే యని కదలిం, చెం గడు వడి గలుగుతనదు♦సింగముఁ బలుమా
ఱుం గలభాషిణి దేఱి క, నుఁగొని పదిలమ్ము సుమ్మ♦నుచు శీఘ్రగతిన్. 65

ఆ. మగులుగోడమీఁద ♦ ప్రమాఁకులు చిగురుజొం
పములు వాసిమీఁదఁ ♦ బ్రచుపదోహ
దములధూపములును ♦ దనకు మాటుగ గూఢ
గతిని గాంతఁ గొనుచు ♦ నతఁడు సనియె. 66

చ. చని చని యొక్కచో నతఁడు ♦ చాలుగ నక్కజ మందుచుం గనుం
గొనఁ దమమేఘరంజిఁ బొది♦గొన్నఘనావళిలోన నుండి దా
రున నెదు రైరి వైభవని♦రూఢిఁ జెలంగెడుకొందఱంగనల్
ఘనతరచాతురీమధుర♦గానకళాకలనాకలాప లై. 67

క. తమపాటఁ జినుకుచినుకుల, దుమదుమ నాఁ దడిసినట్టి♦చువ్వాలువలతో
ఘుమఘుమ యనుపరిమళబృం, దముతో నప్పు డొకయింపొ♦నర్చిరి నారల్.

వ. అట్లింపొనర్చుచు నెదు రైన నతండు వారిని సంభాషణక్రమంబున రంభాసఖు
లగుట యెఱింగి యిది యేమి యనుంగునెచ్చెలి నచ్చట విడిచి వచ్చితి రచ్చెలు
వ మణికంధరుమీఁదియనుగ్రహంబు వదలక యింకనుం గొన్నినాళ్లు తద్వనం

బున నిలుచునో యనుటయును నగుచు వా రిట్లనిరి. 69

క. ఎక్కడిమణికంధరుఁ డతఁ, డెక్కడఁబోయెనో యెఱుంగ • మిపుడు ముదముఁ [illegible]
నక్కొమ్మ పొదలుచున్నది, తక్కక నలకూబరుండుఁ • దానున్ రతులన్. 70

చ. ప్రియునిసమాగమోత్సవము • పెంపున నిం పలరారునామృగా
క్షి యిపుడు తద్వనిన్ రతివి • శేషముసొంపులఁ జిక్కి యున్కి యా
రయుచుఁ దదిష్టమున్ విడిచి • రమ్మనఁ జాలక యాకె నుంచి యే
మ యరుగుచున్నవార మని • మానిను లచ్చటు వాసి పోవుచున్. 71

క. వేళాకోళపుఁదీఁగలుఁ, జేలికలుఁ గళాసములును • బీఱజడలు దాఁ
దాలుచు శెట్లొకొ మింటన్, లీలాహరిఁ దోలఁ నింత • నేర్పరి యయ్యెన్. 72

క. ఎక్కడ దొరకెనొకో యీ, చొక్కపుగుబ్బెత బెడంగు • జోగికి నహహా
యిక్కలికి గుత్తగొనుఁబో, తక్కక దివి నిమిష మున్న • దైవతవిటులన్. 73

క. నలకూబరుండు రంభం, గలయుట విని చిన్నఁబోక • కలభాషిణిరీ
తులు దిరిగి చూచి దీనిం, గలఁచెర యివ్వార్త తాప • కర మై యనుచున్. 74

ఉ. సిద్ధుఁడు నవ్వి యోచెలువ • చింతిలఁగా వల దిప్పు డెంతయున్
బుద్ధి దిరంబు గాఁగ ధృతిఁ • బూను మొకించుక సేపులోన నే
శుద్ధము గాఁగ నీమనము • శోకము సర్వముఁ బుచ్చివైచెదన్
సిద్ధము నాదుపల్కనియెఁ • జెల్వయు మోము వికాస మందఁగన్. 75

క. ఏరీతి నింతమిక్కిలి, చేరికగా నాడి తనియె • సిద్ధుఁడు చూడం
గారాదె కుడువఁ బోవుచుఁ, గూరలచవు లడుగ నేల • కోమలి యనియెన్. 76

క. కంఠీరవ మట్టియెడం, గంఠం బెగ నెత్తి చూచి • కదలక నిలిచెం
గుంఠితగతి యై యెందు న, కుంఠితగతి యనఁగఁ దొల్లి • గుణము నెఱపియున్.

వ. అప్పుడు. 78

సీ. హుంకారములతోడ • నుచ్చాటనపుబద, నికతీఁగతఱటునన్ • వ్రేసి వ్రేసి
కడుడాక మీఱంగ • మడమలు దాఁటించు, చును ముందఱికి లివ • చూపి [illegible]
మొగము పార్శ్వములకు • మగుడింపకుండవా, కట్టుమూలికవాగెఁ • బట్టి [illegible]
వడి నూర్ధ్వగతిని లే • వకయుండఁ దననాగ, బెత్తానమూర్ధంబు • మొత్తి మొ[illegible]

తే. సిద్ధుఁ డధికప్రయత్నస • న్నద్ధుఁ డగుచు, నెంతచేసిన నాసింహ • మెదుటి క[illegible]
వెట్టదయ్యెనుగర్జావి • భీషణముగఁ, దోఁకఁద్రిప్పుచుఁగడువెన్కఁ • ద్రొక్కుఁగా[illegible].

ఉ. అప్పుడు చాల సంక్షుభిత • యై పడ జాఱి యిదే మిదే మయా
యిప్పుడు దీనిచంద మని • యెం గలభాషిణి మేఁ జెమర్పఁగాఁ
గొప్పు విడంగఁ జాఱఁ జను • గుబ్బలఁ బయ్యెద వాయ సుస్థితిం
దప్పి పిఱుందఁ బల్లటిలఁ • దా మరగొమ్మిరుగేలఁ బట్టుచున్. 80

క. తరుణీ వెఱవకు పల్లవు, మరగొమ్మెమఱకు నాకు • మర్యాదావి.

స్మరణం బైనది మాటల, పరాకుచే ననుచుఁ దనదు♦పారీంద్రంబున్. 81

వ. కొన్ని యడుగులు దిగఁ బట్టి ధరణికి డిగఁ దోలుకొని వచ్చి యచ్చట నచ్చెలు
వతోడ సవరోహణంబు సేసి కేసరిని మేఁతకు విడిచి యోపడఁతి యోకలభాషిణి
యీపుందరీనికటంబున నాద మృగేంద్రవాహన యనుశక్తి గలదు తన్మందిరంబు
ముందఱ నున్న మృగేంద్రంబునకుఁ గ్రిందు మీఁదఁ జుట్టుపట్టున నెట్టిబెట్టిదంపు
సింగంబులున్ జని వెఱచు నది మఱచి యే నెంత తోలిన మనవాహనం బచటి
కిట్టవరు నడదు మన మమ్మహాశక్తికి నభివందనంబు చేసి పోయినం గార్యసిద్ధి
యగు ర మ్మనుచు నల్లనఁ దనభల్లాకచర్మకోశంబుతోడి ఖడ్గంబు పుచ్చికొని
సింగపుఁబల్లసము పోక యక్కడను యొక్కమఱుంగున డాఁచి యాచపలలోచ
నను మృగేంద్రవాహనగుడికిం దోడ్కొని చని తద్బాహ్యమంటపంబున ను
నిచి యద్దేవిపూజకుఁ బువ్వులు దెచ్చెద నని పూఁదోఁటకరిగె నప్పు డత్తెఱం
గు గనుంగొని. 82

సీ. పసిమిపో నొడిసిన♦కిసలుబట్టియుఁబోలె, నరవెండ్రుకలఁ బర్వు♦శిరమువలన
నులి గొన్న చెలఁదిపు♦ర్వులనూలివల్లి నా, నమరెడుమురుతక♦న్బొమలవలనఁ
గసిఁ జట్టెనట్టిబా♦గరుఫ్రాంతపొక్కిళ్ళు, వసువుఁ జూపెడిమేని♦వళులవలనఁ
మునిసి వ్రేలెడుస్రూఁకు♦తునుకల వలపించు, బాహువత్తోజలం♦బనమువలన

తే. ఘూకగనములచాఱ్పన♦ఘోరవృత్తిఁ, దనరుఘనకానవుహీకుహీ♦ధ్వనులవలన
భావజుఁడు వెళ్లిపోయిన♦పాడుమేడ, పగిదిఁ గాన్పించుముదుసలి♦పడఁతియొకతె.

క. కలభాషిణిఁ జేరఁగ వ,చ్చి లతాంగీ యెచటనుండి ♦ చేరితి వకటా
నలుగుపవుబాప్రదుపిల్లిని, జలుకయుబలె నిద్దురాత్మ ♦ సిద్ధుం డనుచున్. 84

ఉ. ఎంతయు వింత చెల్వమున ♦ నివ్వన మెల్ల నలంకరించుచుం
గాంతవు నెవ్వమేనిపస ♦ గిన్నులపంచుపు సేయునిన్ను న
ల్లంతన చూచి దైవ మకటా ♦ దొరకించెనె యిట్టిసిద్ధయు
స్వాంతుని చేతి కీభువన♦సారము నంచుఁ గడుం గలంగితిన్. 85

క. ఆకలుషాత్ముఁడు క్రమ్మఱ, రాకమును పె తొలఁగి పోవ ♦ రాదా యెటకే
నోకూన యీమనోజ్ఞత, రాకృతి యేఁ జూడఁ జాల ♦ నసిపాల్ గాఁగన్. 86

తే. అమ్మ వినుము ఇంక నొక యించు♦కంతతడవు, నీశరవుఁ జూడ నీపేరు ♦ నీ తెఱంగు
నడిగిపరికింపమదియున్న♦దైన వాఁడు, రాకమునునీవు తొలఁగుట♦నాకుఁ బ్రియము.

శా. సీ కెంతే నితఁ డౌ పుడో జనకుఁడో ♦ నెయ్యంపుఁ దోఁబుట్టువో
సీకార్యార్థము పూని తా నెచటికే♦నిం గొంచుఁ బోచున్నవాఁ
డో కాఁగా దిటువంటిపల్కునకుఁ దో♦డ్తో నింత బెట్టాడ నే
నోకాంతామణి నెట్రిగా నితనిచే♦య్యాల్ మున్ను వీక్షింపుదున్. 88

వ. అని పల్కుపల్కు లన్నియు విని కలభాషిణి తనమనంబున. 89

క. ఈయపూర్వవాక్యములు దలఁ, పోయఁగ నాయుల్లమునకుఁ • బొందుపడినయ
ట్లై యున్నవి యీసిద్ధుఁడు, మాయావియె యొక్కమాట • మదినూహింపన్.

తే. ఇంత సొక్కింత సేపున • కెల్ల వగవుఁ, బుచ్చి వైచెద నని పల్కె • నిచ్చటికిని
జేరునప్పుడది యీయిమ్మ • చెప్పినట్లు, శక్తికిడియెడు ననుట ని • స్సంశయంబు.

సీ. ప్రజల కందఱకు నాపదలు వాపెడునట్టి, చక్రిపట్టణములో • జనన మంది
వారకామిని నయ్యు • గౌరవంబున సఖ్య, జను లిటు చేర ర • మ్మనఁగ బ్రదికి
త్రైలోక్యగురుఁడు నారదమౌని ప్రియశిష్య, నిర్విశేషముగ మ • న్నింపఁబడఁగ
జగదీశురాణివా • సపుసతుల్ శిక్షగా, వింపంగ సంగీత • విద్య నేర్చి

తే. తుద కొకానొకకపటసి • ద్ధుం డొనర్చు, శక్తిపూజకుఁ బశువైతిఁ • జర్చసేయ
నెంతవారికిఁ దప్పింప • నెట్లు వచ్చు, బ్రహ్మ దా మున్ను వ్రాసిన • వ్రాఁతఫలము.

క. అనిమదినడలుచుఁ బ్రియసఖు,లను మొఱఁగుటఁదలఁచికడుఁగ • లంగుచుఁ నెగులా
యనుభావ్య మెంతయంతయు, ననుభవమునఁగాక యనుచు • ననయముఁగుందెన్.

వ. తదనంతరంబ డెందంబు డిందుపఱచుకొని ధైర్యబలంబునఁ గంఠగద్గదిక నాపు
చుచు నావృద్ధభామినితో నిట్లనియె. 94

శా. అమ్మా నీపలు కెల్ల నెంతయు నిజం • బై యిప్డు గాన్పించె నే
నిమ్మాయావిప్రకార మిట్లగుట యూ • హింపంగ లేకొక్కయ
ర్థమ్ముల్ వీనికృపం గడింతు నని య • త్యంతాశ ప్రేరేఁపఁగా
నిమ్మాడ్కిం దెగి వచ్చితిం దెరువు లే • దీపాటు దప్పింపఁగాన్. 95

క. ఎక్కడికిఁ బాఱిపోయెదఁ, జిక్కుపడక యేను వీని • శీఘ్రగతిక నో
యక్క యిఁక దూరదృష్టియు, నెక్కుడు వీనికిని గాంచు • నెచ్చట నున్నన్. 96

సీ. అన విని యాకె యో • వనిత నీవు నెఱుంగు, దే వీనియాదూర • దృష్టి యనిన
దానన కాదెయా • తఁడునన్ను భ్రమియించి, యీరీతిఁదాఁ దెచ్చె ని • చటికి ననుచు
బలికి యాతఁడుదన్నుఁ • బ్రథమంబునందుగ్ర, హారామమునఁగాంచు • టాది గాఁగ
నది తుద గాఁగ స • మస్తంబు వినిపించి, తత్ప్రసంగంబునఁ • దనదు పేరు

తే. కులము విద్యయు నప్పటి • కోరికయును
జెప్పి యాకోర్కి సాధించు • చింత దక్క
చింత యెఱుఁగక యేగుదెం • చితిఁ గొరకకుఁ
బోవఁ బిడిగల్లు వడియె నో • పొలఁతి యనియె. 97

చ. అన విని యట్ల యా నిది య • థార్థము నీకటు లాస చూపి త్రో
ద్యోని చనుదెంచెఁ దాఁ దనదు • కోర్కి యొనర్చుట కీవినిందృవ
ర్తనుఁడు మనుష్యయత్నమునఁ • దక్కఁగ నేరఁడు దూరదృష్టి సా
ధన మయినట్టి పిమ్మట ని • తం డొనరించువిచారమారయన్. 98

తే. ఇంతపాట్లను బడికన్న • యీవిచిత్ర
మహిమమునుం దగ రాజ్యసం • పదలు గనిన
నెంత యుప్పగునే యని • యేను వినఁగఁ
బలుమఱును వీఁడు ముచ్చట • పడుచు నుండు. 99

క. ఆకోరికకై కలదొకొ, లోకోత్తరగానయుతయు • లోకోత్తరగర
మ్యాకృతియు నొకతె వార, స్త్రీకులమున ననుచు దూర • దృష్టిఁ వెదకున్.

క. తానును గిన్నర యొకటి మ, హానందత మీఁటుచుండు • ననిశంబును ద
ద్గానరసజ్ఞత నిలఁ గల, గానము దూరశ్రవణము • కతమున ననియెన్. 101

సీ. తొల్లి యుచ్చటన యా • దూరదృష్టియును దూ, రశ్రవణము నిద్దు • రాత్ముఁ డుండు
సాధించి నాఁడె త • త్సాధన కెందఱొం, దఱు కుతుకలు గోసి • చెఱిచె నొక్కొ
యది కొంత యెఱుఁగుదే • సంగిన యెఱుఁగింపు, విని యెదఁ గాలయా • పనము కొఱకు
మీఁదటఁ గాఁగల • మేలుగీ ల్లేరికిఁ, దప్పింపరాను యెం • తయు ధ్రువంబు

ఆ. ఇంక వాఁడు నచ్చి • యేమేమి సేయునో, చచ్చు టెట్లొ యనువి • చారమునను
బెగడు చుండ నేల • జగదంబ యాశక్తి, సేయ వలసినట్లు • సేయుఁ గాక. 102

క. అన విని యాయమ మెచ్చుచు, ఘనధైర్యవివేకమహిమ • గలయుత్తమభా
మిని కాదు మేలు మేలీ, వనినట్ల వచింతు నీకు • నని యిట్లనియెన్. 103

క. ఓరమణి దూరదృష్టియు, దూరశ్రవణంబుఁ బడయు • త్రోవ లితరముల్
ఘోరముల యైనఁ బరిహిం, సారూపంబు లవి గావు సాహ • సపువిధుల్. 104

క. ఆరెండు నితఁడు నడపెం, గోరిక నలగోరుగల్లు కొని • నిజనయనో
ద్ధారి మొనర్చియు నీనుల, ఘోరపునారిసముఁ బరవు • కొనియుఁ వరుసన్. 105

వ. అనుచుఁ దన్మందిరాగ్రభాగంబున మృగేంద్రవాహనంబు దండ నేకాక్షురపం
క్తిచిహ్నితశిలాస్తంభంబున వ్రేలఁగట్టిన యాశస్త్రియుగ్మంబును మఱియు న
చ్చట గంధపుష్పాద్యర్చితంబులై యున్న యొక్కఛురియయు గండకత్తెరయు
దగ్గఱిం దోడ్కొనిపోయి చూపి యిట్లనియె. 106

క. ~~ఈ~~కోరిక కిది దెరు విది, యీకోరిక కనుచు వ్రాసి • యిడినా రదె యా
కాకంబుబునం జదువుము నీ, కాలిపి తెలియునేని • నీరజవదనా. 107

సీ. అనుడు నమ్మాట దా • విని కలభాషిణి, యందు నున్నర్థ మి • ట్లనుచుఁ జదివె
నిచట రెండేండ్లు జి • తేంద్రియత్వంబున, భువనేశ్వరీమంత్ర • మును జపింప
నెల్లకోర్కులు నిచ్చు • నిద్దేవి మఱి యట్లు, గాక సద్యస్సిద్ధి • గావలసిన
దూరవీక్షార్థి యా • గోరుగంట హృతాక్షుఁ, డయ్యు దూరశ్రవ • ణార్థి చెవిని

తే. ఘోర మైనట్టియాబలు • నారసంబు, పరపుకొనియు సారస్వత • ప్రౌఢిమార్థి
యానురియచేత నాలుకఁ • గోసికొనియు, నిమ్మహాశక్తిమెప్పించి • యిష్ట మొందు.

గీ. ఈమెఱుఁగు◆గండగత్తెర, చే మిడిదల యిచ్చుసాహ◆సికుఁడు శిరం బ
త్తై మగుడఁగ ◆ నదుకుకొనం, గా మని చంపుఁ దనుఁ జంపఁ ◆ గడఁగినవానిన్.

క. పదిలముగ నిర్విపత్తా, భ్యుదయమహారాజ్యలక్ష్మి ◆ పొందుదు వశతన్
సదమలరూపసుగానా, స్పద వారవధూటి నిచట ◆ బలిగా నిడినన్. 110

తే. అని చదివి దానఁ దలఁపులో ◆ నాత్మనిధన
శంక నిస్సంశయం బయి ◆ చాలఁ బ్రబలఁ
గలఁగి చలియించుతద్ధైర్య◆గౌరవంబు
నంతన మగుడ్చి కడమ యి ◆ ట్లనుచుఁ జదివె. 111

ఉ. ఈవిధులందు నెందును నొ◆కింత సమర్థత లేనివృద్ధ లి
ద్దేవతయొద్ద నిర్భయత ◆ దేహము నెమ్మెయిఁ బాసిరేని లస
ద్యావనరూపసిద్ధి యగు ◆ నప్పుడ యంగవిమోక్షవేళ ని
చ్ఛావృత మెద్ది వారి కది ◆ సంఘటిలుం దిరమై తదాదిగన్. 112

క. అని చదివిన నందుఁ దుదన్, వినబడినవిధానమునకు ◆ వృద్ధాంగన యిం
పున నవ్వుచు నిది విని సు, మ్మనిశము నే నిచట నునికి ◆ యంబుజనయనా. 113

తే. అబ్జముఖి సుముఖాసత్తి◆ యండ్రు నన్నుఁ
గరము కాశ్మీరభూమిఁ బ్ర◆ఖ్యాతమైన
శారదాపీఠమున సర◆స్వతిని గొల్చు
నట్టిపూజారిబ్రాహ్మణు◆పట్టి నేను. 114

వ. అనునంతట సిద్ధుండు దేవీపూజకుఁ దగినగంధమాల్యాదులు సంపాదించికొని
వచ్చి యమ్ముదుసలిపడంతిం జూచి యోయవ్వ కుశలంబున నున్నదానవే నిర్మ
నుష్యం బైనయీశక్తిస్థానంబునఁ జిరకాలంబునంబట్టి యెట్టు వేగించుచున్నదా
నవని పలికి కలభాషిణిం బిలిచి యోచెలువ మనకు నవ్వలఁ జనవలయుఁ గడు
మిక్కిలి ప్రొద్దు పోవుచున్నయది శక్తిం బూజించి పోవుద మాయమ్మచేత సని
పించుకొని రమ్మనుటయు నది భయాకులమానస యగుచు వృద్ధాంగనం జూచి.

క. ఏ నొంటిఁ బోవ వెఱతున్, లోనికి నోయమ్మ నీవు◆నున్ రాఁగదె నా
తో నన నెవ్వరు నేటికి, నే నుండఁగ ననుచు సిద్ధుఁ ◆ డింతిం బలికెన్. 116

సీ. పలికి యప్పటిదాని◆భయచేష్ట భావించి, యిమ్ముదిజంతచే ◆ నిది యొకింత
యేమైన నాతలం◆పెఱిఁగెఁ గాఁబోలు విఘ్నంబేమి యగునో వి◆లంబ మైన
నని సిద్ధుఁ డాత్మలో ◆ ననయంబు వేగిరం, పుచు నోసి చెల్లి యి◆మ్ముసలివగ్గు
నీకుఁ దోడై వచ్చు◆నో కలదో మఱి, యేమైన ననుచు నా◆యిగురుఁబోఁడి

తే. కొప్పుఁబట్టితివంబోవ ◆ నప్పుడంతి, ప్రాణభయమునఁ గలఁగి యో◆యవ్వ నీకు
బిడ్డనే కావవే నాకు◆నడ్డ పడవె, యనుచు నావృద్ధ నారిమా◆టునకు నొదిఁగె.

క. ఆవృద్ధనారియును గరు, ణావిలమతి యగుచు నాభ•యార్త మృగాక్షిన్
దా వెనుక నిముడుకొనుచుం, గావుము కావు మని వాని•కరములు పట్టెన్.

సీ. పట్టిన సతిఁడులో • పలికి రాకుండవి, ఘ్నము సేసె దింతియ • కద యటంచుఁ
దద్దేవి కిచటుముం•దఱఁగాదె యంచు న, ప్పడఁతిచేతులు నుల్చి • పాఱఁద్రొబ్బి
బలిమిఁ దార్కొని కల•భాషిణివేనలి, యొకకేలఁ బట్టి వే•ఱొక్కకేల
నొఱఁ గత్తి వెఱికి నీ•కొప్పున మిదె యంచు, సత్తికిఁ గత్తిచే•యెత్తి మ్రొక్కి

ఆ. వ్రేయఁ బూన దీని • వ్రేసిన నిద్దేవి, యాన సుమ్ము నీకు • ననుచు డాసి
యానెలంత మెడకు•నడ్డంబుగా మెడ, యొగ్గె వృద్ధసతి య•నూనకృపను. 119

వ. ఇవ్విధంబునం గలభాషిణికంఠంబునకుఁ దనకంఠంబు నడ్డంబుఁ జేర్చి వ్రేటు కను
వీక దాని నిరుఁగేలం బొదుగఁ బట్టుకొని పరమకరుణాపరవశత్వంబునం దొలంగక
యావృద్ధభామిని యోయిసిద్ధుండ నీకుం గార్యసిద్ధి గాదుసుమీ యద్దేవిమీఁది
యాన నతిక్రమించిన ననుచు నోమహాశక్తి నన్ను సత్యవచనం గావింపుమీ య
నుచు నుండ నతం డఖండరోషంబున మున్ను దానిమెడ ఖండితంబు సేసి విచి
త్రవేగంబునఁ గలభాషిణికొప్పుఁ బట్టి పట్టంబు ఝళిపించి వ్రేయ నెత్తుట
యు నెత్తినచెయి తత్క్షణంబ యాదుకొని మృగేంద్రవాహన నిజపథసముల్లంఘ
నోత్సాహసాహసదోషదూషితుం డగునతని నతిదూరంబునం బడవైచె సుము
ఖాసత్తియు నట్లు సంప్రాప్త యైనయసివిఘాతంబునం దనజరద్దేహంబు వడిన
ట్టిచుణాబునంద. 120

సీ. నిండుచందురు నవ్వు•నెమ్మోముసిరితోడ, నిరులు గ్రమ్మెడు వేణి•భరముతోడ
నాకర్ణలోలంబు • లగునేత్రములతోడఁ, దళుకొత్తుచెక్కుట•ద్దములతోడ
నిగుల మిటారించు•బిగిచనుంగవతోడ, లలితంపుబాహువ•ల్లరులతోడ
నతికృశత్వమున జ•వ్వాడుమధ్యముతోడ, నభినవం బైననూఁ•గారుతోడ

తే. నలువమీఁదికిఁ దొలఁకుసు•వర్ణపులిన
గురునితంబప్రభాపరం•పరలతోడ
మహితసర్వాంగలావణ్య•మహిమతోడ
నమరుప్రాయంపురూపు చి•త్రముగఁ దాల్చె. 121

తే. దాల్చి యావికచోత్పల•దళనిభాక్షి
కనుఁగొనియె నభ్రమున శక్తి•కరవినున్న
గాత్రు సిద్ధుని నొకకేలఁ • గత్తి యొక్క
కేలఁ గలభాషిణిని విడ•కే చనంగ. 122

క. ఆకరణిఁ జూచినది యై, యాకలభాషిణియవస్థ కాత్మఁ • గలఁగుచుఁ జా
వ్యాకులత నొందెఁ దనమది, రాకాంక్షితసిద్ధి పెంపు • నరయనిమదితోన్. 123

సీ. అంతఁ గ్రమంబున ♦ నాసరోజాక్షి సం, సారస్వభావవి♦చారమహిమ
వలనఁ దద్దుఃఖంబు ♦ వారించుకొని దానఁ, దాను భోగ్యార్థచిం♦తనము నదలి
దేవిసత్కృపఁ బ్రసా♦దించినయట్టిజ, వ్వనపుసత్త్వము వృథా ♦ చనక యుండ
యోగవిద్యాభ్యాస♦నోపయోగంబునఁ, గడపెదఁ గా కంచు ♦ విసువ కెపుడు
తే. యమనియమవర్తనములతో ♦ నాసనాదు, లభ్యసింపఁగఁదొడఁగెన♦త్యాదరమున
దాను మును విన్నభంగుల ♦ దాఁపుగాఁగ, నచటిశక్తినిగురువుగా♦నాత్మ నునిచి.

వ. అంతటం గలభాషిణి యచ్చటికేగుదెంచి యాచంచలాక్షి నీక్షించి నీ వెవ్వదాన వెం
డివచ్చి తెట్టిదాన వని యడుగుటయు నప్పడంతి యేను మును నీకు వర్ణించిన
సిద్ధునిచేత ఖండితమైనసుముఖాసత్తి యనువృద్ధవనితం జుమ్ము క్రమ్మఱ నిమ్మ
హాశక్తికారుణ్యాశక్తివలన నిట్టియెల్లప్రాయంపుసొంపు వడసి యున్నదాన నని
తత్ప్రకారం బెఱుంగించి యోకలభాషిణి యట్లు సిద్ధునితోడ నిమ్మహాశక్తిచేతం
దూరవిక్షిప్తవై యెచటం బడి తేమియునొవ్వక యిట్లు దిరిగి వచ్చుట యద్భుతం
బగుచున్నది యనుటయుం గలభాషిణి యోయమ్మ ధర్మగుణంబున నిమ్మహాదే
విని మెప్పించి యిప్పగిది నీవు దిరుగం బ్రాయంబు గనుట యద్భుతంబు గాని యి
తటిమహాపుణ్యనిధివై ననీకారుణ్యంబు గలుగ నేఁ దిరిగి వచ్చుట యేమియద్భు
తంబు నావిధం బంతయు విన్నవించెద నని పలుకుచుండ. 125

క. బంధురవీణాసహిత, స్కంధముతో రత్నమాలి♦కాఘటిత జటా
బంధముతో నంతట మణి, కంధరుఁ డచ్చటికి వచ్చె ♦ గంభీరగతిన్. 126

క. వచ్చినఁ గని యతిమోదము, నచ్చెరువుఁ దలిర్ప మ్రొక్కె ♦ నతని కతఁ డా
నచ్చెలువఁ జూచి మోదము, నచ్చెరువుఁ దలిర్ప వికసి♦తాననుఁ డగుచున్. 127

క. ఓహో హో మాబంధు, వ్యూహం బంతయును వచ్చి♦యున్నట్లయ్యెన్
నాహృదయమునకుఁ బరమ, స్నేహనిధిన్ నిన్నుఁ గనుట ♦ నేఁడు లతాంగీ.

మత్తకోకిల. మచ్చెకంటి మముం దలంతువె ♦ మానసంబున నిందు నీ
వచ్చు టెట్లు కదుర్ విచిత్రము ♦ ద్వారకాపురి వాయ నీ
కిచ్చ పుట్టుట యెన్నఁడుర్ మఱి ♦ యిట్ట లేఁగి యెఱుంగ నీ
వచ్చెలుల్ మణిగేహముల్ సిరు♦లట్ల యున్నవియే కదా. 129

సీ. ఉత్తమశ్లోకుఁ బ♦యోజాక్షు సేవింప, నేగితే యీవెన్క ♦ నెన్నఁ డైన
నాజగత్పతి తొంటి♦యలవజ్రమణిసభ, కేతెంచి కొలువు సే♦యించుకొనునె
తనసేవగాఁ బురం♦దరుఁడు గట్టించు కెం, పులహజారము కడ ♦ ముట్టనేకొ
మనవీణియ లడం♦చుకొని భ్రమియించు నీ, లపుటరుంగులకుఁ బో♦నిపుడుగలదె
తే. యంతకంతకు వర్ధిల్లు♦హరికుమాళ్ల, బలగమున కిది చాల దన్♦తలఁపుతోడఁ
దిరుగఁ గట్టించ మనుపైఁడి♦గరడిసాల, యట్ల యున్నదియే వికచా♦బ్జవదన. 130

మ. చిగురుంబోఁడి యెఱుంగుదే యదుపతి • స్త్రీ లెన్వగే నిందు తే
రు గదా యంచును శంకఁ గ్రమ్మఱితిఁ జా • రుద్యోతగేహంబు క్రొ
త్తగ నీ వొక్కటిఁ జూపఁ దోడ్కొని చనం • దచ్చోక చౌవంచి యు
త్తిగ భారాదుగ యంచుఁ జిల్కఁ గొదలు • ద్దీపింపఁ జూడన్వలెన్. 131

చ. కుటిలకచా యెఱుంగుదువె • గొబ్బున నేఁ జని కొల్వునంట మొ
క్కటి కడ నున్కి యారయక • కట్టెమటం బటికంపుగోడఁ బ్ర
స్ఫుటముగ దానియందు సారిఁ • జూచుచు మ్రొక్కఁగ వెన్కనుండి య
ట్టటు మొగ మాచు సర్వసభ • యెల్లను దస్స్ఫటికభిత్తి యున్నదే. 132

క. అని యడిగిన నన్నియు శో, భనవర్తనఁ దొంటియట్ల • భాసిల్లెను నో
యనఘ సురరాజుసేవయు, ననుపమముగఁ బూర్ణమయ్యె • నని యది పలికెన్.

వ. అని పలికిన నతండు. 134

సీ. సంగీతవిద్యాప్ర • సంగంబు సంగతైన, మముఁ దలంతువొ లేదొ • మునుసు నాదు
దనుజారి కేనొస • గ్గినదండకంబు నీ, వెంతైన మఱచి నెల • యుంచితొ కొ
యుష్మాసు నారదుం • డస్ఫుటస్ఫటికిన, చ్చనో నాఁడొ నను వీన • నూనుఁ గొలువ
నాలోకవిభుసతుల్ • మే లెచ్చ యిచ్చిన, వీణె యే మయ్యెఁ దే • విచ్చలోకన
తే. నేమి యేమియొ నాఁడు నీ • హృదయమునను
గోర్కె యొక్కటి గలుగుట • కొమ్మ వింటి
నది ప్రవృద్ధంబుగాఁ బెంచి • యాత్మలోన
విడిచిపెట్టితొ వీణెపై • వేడ్క లెల్ల. 135

చ. అనుటయు లజ్జ సజ్జలరు • హాసన యించుక యోరగాఁగ వం
చిన మొగి మొప్ప నేమనుచుఁ • జెప్పెద దానన చేసి కాదె యో
యనఘ చరిత్ర నాకుఁ గల • యట్టిబలంగము లెల్లఁ బాసి యుం
ఘనగహనప్రదేశములఁ • గష్టసుఁ బాటులఁ గుందితిం గనున్. 136

వ. అని పలికి తనగానవిద్యాభ్యాసపరిసమాప్తి యైనపిమ్మటఁ దనయున్నచోటికి
మణిస్తంభుండు వచ్చినప్రకారంబు దెలుపించి యతండు దూరదృష్టిదూరశ్రవణ
శక్తిబలంబునఁ దనకుం జెప్పినయర్థము సకలంబునుం జెప్పి తన్నుఁ నతండు మృగే
ంద్రవాహనాభవనంబునకుం దెచ్చిన తెఱంగును బలిశరణాగతోద్యమప్రకారం
బును సుముఖాసక్తి తన్ను రక్షించుటయు వివరించి యాపుణ్యసాధ్వి యుండునది
యని యాయక్కం జూపి తత్కాలస్థానవర్తనంబులు దెలిపి యాగంధర్వుండు నను
యింక నాకు నీచందంబు వినవలయు నవ్విధంబున రంభచేత సితగంబు విన్నం
బు నొందుట యామణిస్తంభునిచేత నేను విన్నప్రకారంబు వింటివి కదా య
టమీఁదటిభవదీయవర్తనం బెఱింగింపు మనునంతట మణిస్తంభుండు వచ్చు
టయు నిప్పుడ జెప్పినసిద్ధాశ్రితం డసి చూపిన నితండా యని దరహాసతనిసిత

ననుం డగుచు మణికంధరుం డతనిం దగు నెఱుంగున సంభావించె సతంసును.

క. ఇచ్చట దదాగమనమునకు, నచ్చెరువు జనింప నిది మ♦హాశ్చర్యము మీ
రెచ్చోటనుండి యిచటికి, విచ్చేసితి రని వినీత♦వృత్తిం బలికెన్. 138

సీ. పలికి యంతటఁ గల♦భాషిణిఁ జూచి యో, యింతి సీ వెదకితి ♦ నెల్లచోట్ల
నెందుఁ గానక చోద్య♦ మందుచు నప్పుడ, క్కడ నుంటి విప్పు డి♦క్కడికి వచ్చి
తని పల్కుచును సుము♦ఖాసక్తిఁ జూచి యె,చ్చటనుండి వచ్చి తి♦చ్చటికి నీవు
పే రెద్ది యని తత్ప్ర♦కారంబు దానిచే, తన విని వెఱఁ గంది ♦ వినుతి సేసు

తే. నాసతి యతనిఁ గనుఁగొని ♦ యరుసుపడుచు
ని ట్లనియె నోయిసిద్ధుండ♦ యొచటఁ బడితి
రీవుఁ గలభాషిణియును ని♦ద్దేవిచేత
నట్లు సరభసవిక్షి ప్తు ♦ లగుచుఁ బోయి. 139

వ. మీర లేమియు నొవ్వక తిరిగి వచ్చుటయు నచ్చెరు వై యున్న యది నాకు
నింతయు వినిపింపవలయు ననిన విని మణిస్తంభుం డోయంబుజముఖి నీకు నట్లు
వినుపించెద విను మదియ కాదు మఱియు నెన్ని యేని విచిత్రంబులు గని వచ్చి
నాఁడ నది యొక్కరిఁకోడం జెప్పెదునందాఁక హృదయంబు వేగిరపడుచున్న
ది గావున నన్నిటం బూజ్యురాల వైననీకు వినిపించెద నని యి ట్లనియె. 140

ఉ. ఆవిధి నీపయిం బెగి మ♦దాతిశయంబునఁ గన్ను గానమిన్
దేవతమీఁదియానయు గ♦ణింపక యీకలభాషిణిన్ శిరో
జావళిఁ బట్టి త్రుంచుటకు ♦ నాయుధ మెత్తితి నెత్తినట్టికేల్
దేవి వహించి వైవఁ జని♦తిం గడు దవ్వుగ నివ్వధూటితోన్. 141

మ. అనుమానన్ నీ విది చెప్పఁగా వలవ దే ♦ నాయున్న యీరూపు గై
కొని వీక్షించితి నిన్ను నీచిగురుటా♦కుంబోఁడిమూర్ధంబు వ
ట్టిన కేల్ పట్టినయట్ల యుండ దృఢము♦ష్టిం బూని బల్గత్తి యె
త్తినకే లెత్తినయట్ల యుండ దివి ను♦ద్వేగంబునం బోవుచోన్. 142

క. వినుపింపు నాకు నట మీఁ, దన నతఁ డి ట్లనుచుఁ జెప్పె ♦ న ట్లురువడి వ
చనమున వైచినగతి నభ, మునఁ జని మణికంధరునిత♦పోవనభూమిన్. 143

క. ఇత్తరుణియు నేనును నొక, మొత్తనిక్రొత్తలిరుఁబాన్పు♦మీఁదఁ బడితి మో
మత్తేభగమన యట్లే, సత్తియుఁ గృపసేయఁ బోలుఁ ♦ జావక యుండన్. 144

క. మునుపటిభయమున బ్రమసి పడి, యునికి నపుడు చేతికత్తి♦యును దనదుశిరం
బును విడువఁగ నెఱుఁగనినను, గనుఁగొని నెమ్మేను మిగుల ♦ గడగడవడఁకన్.

సీ. అమృతంబు దొలఁకున ♦ ట్లమరంగ వెల్వెలఁ, బాఱుముఖేందుబిం♦బంబుతోడ
బాలకర్ణద్వయీ♦కూలంకషంబు లై, తల్లడం బందు నే♦త్రములతోడఁ

గిపఁ జెమర్చినయట్టి కలికి లేఁజెక్కుల, నంటుడువిగిళత్క చాళిత్రోడఁ
వలిగుబ్బపాలిండ్ల నిలువకట్టులు సం, క్షోభించుపయ్యెద కొంగుతోడ

తే. వెఱపు నొకయొజ్జయై వింత విలసనములు
గఱపఁ జూపట్టుసౌందర్య గరిమతోడ
సరభసాకర్షణాక్షోభ చకితయైన
మదనుజయలక్ష్మిలీల నిమ్మగువ దనర. 146

క. కనుఁగొంటిం గనుఁగొనునం, తన మస్తకవశుఁడ నగుచుఁ దగఁ బరిరంభం
బును గావించితి నేఁ జే, సినపాపముఁ జెప్పవలయు శీతాంశుముఖీ. 147

మ. అది సైరింపక బాల పేరెలుఁగుతో నాక్రోశముం జేసి న
న్నిదె యీపాతకి బల్మిఁ బట్టుఁ గృపన్ వీక్షింపరే కావరే
సదయత్వంబున నో స్వసత్పురుషు లిచ్చో నెవ్వరున్ లేరె యా
పద వారింప శరణ్యులార యని యాపద్మాక్షి యత్యంతమున్. 148

వ. అప్పుడు. 149

క. నెఱయఁగ ససహ్యమగుస, న్మొఱ వీనులఁబడిన మిన్ను ముట్టు నెలుఁగుతో
వెఱవకు వెఱవకు మే నిదె, యఱతెంచితి సత్వరముగ భామిని యనుచున్. 150

క. నెఱవక యెవ్వఁడురా నెత, ఱఱపెను నిట్లు తఱిన నెందుఁ బాఱినఁ గూడం
బఱతెంచుఁ దలసరములఁగోఁ, బెఱకెద ననుచున్ నితాంతభీషణగతితోన్. 151

చ. ఒకపొదరిల్లు నల్వడి రయోద్ధతుఁడై సలకూబరుండు రాఁ
బ్రకటముగాఁ గనుంగొని యభంగురభీతిఁ గలంగి దీని నే
నికలమనోధృతిన్ విడిచి వేగమ దవ్వుగఁ బాఱిపోయితిం
బ్రకుపితుఁడై యతండు ననుఁ బాయక వెన్కొని పట్టె నుగ్రతన్. 152

వ. అట్లు నూఁతిముట్టి పట్టుకొని. 153

శా. ఓరీ యెవ్వఁడ వీవు పాతకముతో నున్మాదివై యిప్డు డీ
నారిం బట్టితి బెట్టుగా మొఱ యిడన్ నాదండ నీదుండఁగం
బారా రమ్మటు దానిఁ జూపుదువు ప్రాయశ్చిత్త మామీఁద నీ
కేరీతిం దగు నట్లొనర్తు నని తా నెంతే నమర్షంబునన్. 154

వ. కొంతమేర నన్నుం గ్రమ్మఱఁ దెచ్చునంత. 155

సీ. తిరముగా ముడువమి విరియఁ బాఱెడుకొప్పు, శోద్యోడనొక కేలఁ దుఱిమికొనుచు
వల్లెవాటుగఁ గొంత వలువ చన్గవ నిల్పి, పెఱచేత నీవి గల్పించుకొనుచు
నుదుటిపై నెక్కినంత చెదరినముంగురుల్, పాపటకును బొందుపఱచుకొనుచు
సారెకు జాఱెడు శ్రవణకల్హారంబు, లందంద మూఁపున నానుకొనుచుఁ

తే. జెమట నంటినపానుపుఁ జివురుఁ దునుక
లెడనెడ నఖక్షతాశంకఁ దడవుకొనుచు

రంభ యేతెంచె మిగుల సం♦రంభ మమరఁ
దొలుతఁ బ్రియుఁ డేగుదెంచిన♦త్రోవఁబట్టి. 156

శా. ఈలీలం జనుదెంచి యక్కటకటా ♦ యే మంచు నిర్ దూఱుదుం
గేలం గైదువు గీదు వేమియును లే♦ కేయిమ్మెయిర్ వత్తురే
చాలుర్ దూరము గాఁగ నే నిదె పరి♦శ్రాంతిం గదుర్ నొచ్చితిం
జాలుం జాలుఁ గరంబు మెచ్చఁ దగు నీ♦చందంబు ప్రాణేశ్వరా. 157

వ. అని తనదుప్రియుం బలికి నన్నుం గనుంగొంచు నతనితోడ. 158

క. పీఁడా యట్లన్యాయపుఁ, బోఁడుములకుఁ బూనినట్టి♦పుణ్యుఁడు పూవి
ల్కాఁడో వల్లభ యెంతటి, వాఁడైన నగుర్ విశంక♦వర్తనుఁ డెందున్. 159

క. ఆయింతి యెందుఁ బోయెనో, కో యనుటయు దానిఁ జూపు♦కొఱకు న [illegible]
యీయయ్యఁ బట్టి తెచ్చుట, యోయంగనయిప్పుడనుట♦యునుగృప నృత [illegible]

వ. ఆయింతిం జూపక యితం డింక నీముందట నెందుఁ బోయెడుఁ జెయి నవి [illegible]
నుచుఁ బ్రార్థించి. 161

తే. విభునిచే విడిపించె న♦వ్వేలఁది నన్ను
నేను వారలఁ దోడ్కొని ♦ యీనెలంత
యున్నచో టారయుచు మును ♦ పున్నతలిరుఁ
బొన్నఁ జూపితిఁ గాన ని♦ప్పడఁతి నచట. 162

క. తానును మనతో ల్తటియీ, పానుపుఁ జేర్చుకొనఁబోలుఁ ♦ బడఁతుక [illegible]
బోసీ సిద్ధుఁడు గాన న, నూనం బగుసిద్ధశయ్య ♦ కుచితుఁడ యనుచున్. 163

క. అట్టియెడ నచ్చటర్ నా, పట్టముఁ గని పుచ్చుకొనియెఁ ♦ బొలస్త్యసుతు
డిట్టివియుఁ దనకుఁ గొన్నియె, గట్టిగ నీజోగి బంటు ♦ గదె యని నగుచున్. 164

తే. బంటు గా కున్న నిది యిందుఁ ♦ బొఱనైచి
వెళ్లునే యని నవ్వె న♦వ్విబుధకాంత
యంత నన్నియు నయ్యె న♦య్యతివ నెచట
నడఁచి తని నన్ను ధట్టించి ♦ యడిగె నతఁడు. 165

సీ. కినుకతో ని ట్లెంత♦యును బెదరింపుచుఁ, బిఱుపీఁకు సేయఁ ద♦త్ప్రియవధూ [illegible]
నీనితో నిది యేమి ♦ విడిచిపెట్టుము పీఁడు, తను నట్లుడించి వె♦ళ్లిస నెడ [illegible]
యాయింతి డాగి యెం ♦ దరిగెనో యెచటఁజూ, పెడునంచు ననువిడి♦పించి [illegible]
మనమింక వెదకుద ♦ మని తానునాతండు, నేఁదొల్తఁ బొఱిపో♦యిన తెరు [illegible]

తే. జనియెఁ గడు దవ్వుగాఁ గుచ♦స్తబక మొకటి
వరునిభుజముతో నొఱయ న♦వ్వలితదంస
భాగమునఁ దనకోమల♦పాణిఁ జేర్చి
యనుపదంబును రోమాంచి♦తాంగి యగుచు. 166

ఉ. ఏనును వారి వెంబడిన ♦ యేగితిఁ బాయక యింతనంత నెం
దేని మనోభవక్రియల ♦ నింపున నేమఱి పెట్టిపోవునో
యానలకూబరుండను మదం♦దగ్రకృపాణము నంచు దాని న
న్యూనగురుప్రసాదమహి♦మోన్నతిఁ గాంచుటఁ బాయఁ జాలమిన్. 167

చ. అదియును గాక యావిపిన ♦ మంతయు నెంతయు సావధానతన్
బదిలము గాఁగ నప్పుడతిఁ ♦ బాయక యప్పుడు దూరదృష్టిచే
వెదకి కనంగ లేక కడు ♦ విస్మయ మందుచు నేమి మాయయో
యిది యని వీరి కైన నొక♦యీగడ వెళ్లునో యంచు నేగితిన్. 168

క. అంతట నాయిరువురు న, త్యంతము నంగాంగసక్తి ♦ నాత్మలు గఱఁగన్
గంతుక్రీడలు గైకొని, రెంతయు నెడ గలుగ నేగి ♦ యేను నిలిచితిన్. 169

శా. ఆలీలన్ రతికేళిఁ దేలి తుదయం ♦ దాయిద్దఱుం గేలిభి
న్నాలంకారము లొక్కరొక్కరికి నిం ♦ పౌనట్లుగా దిద్దుచున్
లోలత్వంబున నుండ నచ్చటికి నా♦లోలత్పదశ్రేణిచే
నాలోకింపుచు రంభ వేఱొకతె డా♦యన్ వచ్చెఁ జిత్రంబుగన్. 170

ఆ. వచ్చి రిచ్చవడియె ♦ నచ్చెరు వందుచు, నచ్చకోరనయన ♦ వచ్చు టరసి
యద్భుతంబు నొందె ♦ యక్షేశసుతుఁడు న, వ్విధముఁ జూచి యేను ♦ వెఱఁగుపడితి.

ఉ. అంతట యక్షరాజసుతుఁ ♦ డాకరణిం జనుదెంచి యున్న యా
కాంతప్రకారముం దనదు ♦ కాంతప్రకారముఁ గొంతప్రొద్దు వి
భ్రాంతి మహావధానమునఁ ♦ గ్రమ్మఱిక్రమ్మఱి చూచె నెందు నొ
క్కంతవిభేద మేర్పడమి ♦ కెంతయు నద్భుత మావహిల్లఁగన్. 172

క. ఈమాడ్కిఁ జూచి నను న, క్కామినిఁ గడుఁ దిరిగి తిరిగి ♦ కనుఁగొని యెదు నీ
వేమి యిది నాకుఁ జెపుమా, నీమది యని యతని నతని ♦ నెలఁతుక పలికెన్. 173

వ. ఇట్లు పలికిన నతండు. 174

తే. నిన్ను ప్రతిబింబ మదియొ చా♦ని ప్రతిబింబ
మీవు యే మని చెప్పుదు ♦ నిగురుఁబోఁడి
యేర్పఱుప రాక యున్నవా ♦ రీవు నదియు
దీని కరు దంది చూచెదఁ ♦ దిరిగి తిరిగి. 175

క. తుద నేమి చెప్పి నాదం, డఁ దొలంగిన దాని నినుఁ ద♦డంబడ కుండన్
మదిలోన నేర్పఱచుట, సుదుర్లభ మ టన్న నతని♦సుదతి గలఁగుచున్. 176

సీ. అ ట్లైనఁ బ్రాణనా♦యక నినుఁ గౌఁగిటఁ, బాయ నే వెఱతు నీ♦మాయలాఁడి
యీరూపుతో మన♦కెడసేయ నేతెంచి, నదియొ తొల్లియునొక్క♦యసురజంత
జనకనందనకు రా♦మునకును నెడసేయఁ, గడఁగి వచ్చుట విన♦బడుచు నుండుఁ
గావున దీని ని♦క్కడఁ బట్టిపట్టిన, నూఁడంగి నిచ్చిన ♦ నొప్పు కుండు

తే. వట్టిమొగమాట లాలించి ♦ గట్టిగాఁగ
నదరవైచుచుఁ జను మంచు ♦ నౌర నీవు
గదలెదు సు మంచు సంభ్రమం ♦ బొదవ నపుడు
కాంతుకంఠంబు నెకకేలఁ ♦ గాఁగిలించె. 177

క. క్రొత్తగ వచ్చినరంభయు, నత్తెఱఁ గంతయును గని క♦రాంగుళి నాసన్
హత్తించి తలఁ గదల్చుచు, నుత్తలపా టేర్పడంగ ♦ నుస్సురు మనియెన్. 178

ఉ. అక్కమలాక్షిఁ జూచి యల♦కాధిపనందనుఁ డోపడంతి నీ
వెక్కడనుండి వచ్చితివి ♦ యేటికి నుస్సురు మంటి నీకు నీ
యక్కజ మేల వచ్చెను మ♦దంగనరూపముఁ దాల్చి తేగతిన్
రక్కసివో పిశాచివొ క♦రం బిది చిత్ర మెఱుంగఁ జెప్పుమా. 179

క. అన నయ్యంగన నా కే, మన నోరున్నయది మీర ♦ లనినంతయుఁ జె
ల్లున మీ కొఁగాములు దె, ల్ప నుపాయం బొకటి గానఁ♦బడునందాఁకన్. 180

ఉ. రక్కసి నన్నఁ గా ననఁగ ♦ రాదు పిశాచియు నాదు నాదురూ
పెక్కడఁ దాల్ప నేరిచియొ ♦ యిమ్మెయి నెంతయు హత్తుకొన్నయీ
చక్కనిముద్దరాలు తన♦సత్యము లోక మెఱుంగ నింకఁ దా
రక్కసియో పిశాచియొ తి♦రంబుగ నేర్పడి పోవునంతకున్. 181

క. విను మాయేర్పాటు దనం, తన యగుచున్నయది యెట్లుఁ ♦ దప్పదు సత్యం
బనఁగా దైవం బనఁగా, జనులకు లేకున్న నెట్లు ♦ జగములు నడుచున్. 182

క. దైవం బనఁగా నా కిఁక, నోవల్లభ వేఱ యొక్కఁ ♦ డున్నాఁడే యా
దైవమవు నీవ చేయం, గావలసిన నీవ చేయఁ♦గల వేర్పాటున్. 183

సీ. అల్లప్పు డొకచోటఁ ♦ జల్లనిసురపొన్న, నీడ మెచ్చుచును నా♦తోడఁ గూడి
యందుఁ బల్లవశయ్యఁ ♦ గందర్పకేళి నిం, పొందుచోఁ బడమటి♦యందు నొక్క
వనితయాక్రందన♦ధ్వని వినఁబడుటయు, నీవు డిగ్గున లేచి ♦ పోవుచుండ
నేను నీతోడన ♦ యేతెంచుచో నొక, యిట్టి డాపలివంక ♦ నేగుటయును

తే. జూచి నిలిచితి నేను ని♦ల్చుటఁ గనుఁగొని
యెచట నెట్లిది హత్తెనో ♦ యెఱుకపడద
వేగిరించక నీవ భా♦వించుకొనుము
కల్లనిజములు క్రమముగాఁ ♦ గానవచ్చు. 184

చ. అనుడుఁ గుబేరసూనుమొగ ♦ మారసి తత్ప్రియ యొక్కకేల నా
తని మెడఁ గాఁగిలించియు యు♦దంచితహాసముతోడ నిట్లనున్
మనచరితంబుఁ జెప్పెను స♦మస్తము వేల్పులసాని చెప్పిన
ట్లు నిజము గాఁగ నివ్వెరవి♦లాసిని మెచ్చుటనుండి చూచెనో. 185

తే. అచట నప్పుడట్లు నినుఁ గూడి • యలిగినదియు
నట్లు నీ వేగుచోఁ బచ్చి•నదియుఁ దాన
యగుచుఁ దోఁప నందదికి యె • ట్లాడ నేర్చె
మగువ గానుర యిది పెను•దగర గాని. 186

ఉ. ఇప్పగిదిన్ మదాకృతి న•హించి నినున్ సనుఁ బాయఁ జేయ నే
నొప్పున నైనఁ దాఁ గలయఁ • జూచు దురాశలమాయలాఁడి నా
తప్పక యింతఁ దత్తదుచి•తంపుఁ గుయుక్తులమాట లెన్ని యే
నొప్పఁగ నాపుకో నెఱుఁగ • కూరును నిట్టివి చెప్ప నేటికిన్. 187

క. విను వల్లభ కన్నుఁగవఁ, గను బాపం దివియ నేర్పు•గలమునిముచ్చి
ననిత తగ దిచట నుండక, వెనుకను దిద్దుకొన వచ్చునే • యొక పైనన్. 188

వ. అని యచ్చటఁ దన్ను నిలువనీక పోఁదోలుటకు నిజవల్లభుని సత్వరంబుగా బోధించు నా చంచలాక్షి పలుకులకు నలుక బలియ మనంబు సైరింప లేక యాకంబు నింపి దాని సధిక్షేపించుచు నిట్లనియె. 189

క. త్రుళ్ళఁగ నేటికి నిలునిలు, మిల్లలికినఁ బంపు నగునె • యింతటిలోనే
వల్లభునకుఁ గొంపం వచ్చిన, యిల్లాలవె యేను లాఁతి•నే పోఁదోలన్. 190

క. మగఁ డాపట్టాంబునఁ దలఁ, దెగఁ గొట్టినఁ గొట్టుఁ గాక • తెక తేరఁగ నీ
కెగ విడిచి పోయెదనె ప్రా, వగ నాకాణాచి మైన•వలపులపంటన్. 191

క. ఈకీలిని మద్వల్లభుఁ, గోరిక మెడఁ గౌఁగిలించు•కొని నీ వుండన్
సైరించుట కోఱగా దిది, రార మ్మిఁక నోర్వఁ జుమ్ము • రావే యనుచున్. 192

క. వెడ పెరువ్వలి చటఁ జెల్లను, పుడమి నహహా దొంగ లానఁ•బొడిచినఁ గోకల్
విడుతురె గడితునే యె, క్కడి గతిమాలినపిశాచి•కవ్వె నీమాటల్. 193

వ. అనుటయు నాయింతి సైరింపక. 194

మానినీవృత్తము. అంత మదింపకువే యని పల్కిన • నంత మదింపకువే యనుచున్
గంతు లడంచెద లెమ్మని పల్కిన • గంతు లడంచెద లెమ్మనుచున్
రంతుల నేమిఫలం బని పల్కిన • రంతుల నేమిఫలం బనుచున్
బంతము చూడఁగ దే యని పల్కినఁ • బంతము చూడఁగ దే యనుచున్. 195

సీ. ఒట్టు సుమీ యన్న • నొట్టుసుమీ యంచు, నేమేమి యనిన నే•మేమి యనుచుఁ
గానిగదే యన్నఁ • గాని గదే యంచు, నింకేల యనిన నిం•కేల యనుచు
నోసి పోవే యన్న • నోసి పోవే యంచు, నానంటి వనిన నా • నంటి వనుచు
మఱువకు మిది యన్న • మఱువకు మిది యంచు, నీ వెంత యనిన నీ•వెంత య [నుచు
తే. నొకతె మగనికి నాసించు • టొప్పదనిన
నొకతె మగనికి నాసించు • టొప్పదనుచుఁ

బట్టి యాడె నారంభతోఁ • బ్రథమరంభ
ప్రియుఁడు నిలు మన్న నిలువక • పెద్దరొదగ. 19

చ. జగడపుఁగూటిన త్తరువు • సారెకుఁ గోరుచు వీరి వారినిన్
దగిలెడుతందనాలజడ • దారి పొరింబొరిఁ గూఁచె నీచుచున్
మిగులఁగ వీణె మీటుచును • నేఁడు పడంతులయొద్దనుం గనున్
నెగడెడువిందు గల్గె నని • నెమ్మది మెచ్చుచు వచ్చెఁ జెచ్చెరన్. 19

క. వచ్చినఁ గుబేరసూనుఁడు, నచ్చెలువలు నెదురు గాఁగ • నరిగి యతనికిన్
నిచ్చల మగుతాత్పర్యం, బచ్చుపడఁగ మ్రొక్కి గతఁడు • నల్లన నగుచున్. 19

క. నలకూబర నీ కిం దే, చెలువ ప్రియవధూటి నామఁ • జెపుమా దానిన్
దెలియక దీవింపఁగరా, దలరుఁ జోకరొకళ్లప్రేమ • ననుచున్ మిస్టున్. 19

మ. తనకంటెం బ్రియ నీకు లేదు తనసౌం • దర్యంబె సౌందర్య మం
చును గర్వింపుచు నున్నరంభమదముం • జూడంగ లే కిట్టు చా
నిని నీవే సృజియించితో యిదియ తా • నింతోడఁ గ్రీడింపఁగాఁ
దనమే నొక్కటి చాల దంచుఁ గడఁకన్ • ద్వైరూప్యముం బొల్చెనో. 20

తే. ఎట్లయైన నీప్రేమ యీ • యిరువురందు
సమ మగునో కాదో చెప్పుమా • చాలఁ దడవు
వీరిఁ బోరించి తద్వేడ్క • విరియఁ జిమ్మ
లేక కనుఁగొంచు నుంటి నే • నాకసమున. 20

క. అనుటయు నే నెక్కడ నీ, రిని బోరించితి నయో వి • రించితనయ నా
కును వీరలసమరూపత, యును బోరును వెఱఁ గొసఱ్చు • చున్నది మిగులన్.

వ. అని పలికి మున్ను దా నందు నొక్కరంభఁ గూడి క్రీడించుచుండి యున్న ...
దూరంబున వనితాకృతం బైనయాక్రందనంబు వినంబడినఁ గారుణ్యా...
బున నద్దిక్కునకై చనుటయు నంతం దనదృష్టిపథంబునం బలాయమాన...
గునన్నుం దరిమి పట్టుకొని యొకకొంతదవ్వు దియగఁ గొంపోవుటయు ...
కిఁ దనకాంత గూడ వచ్చుటయుఁ దత్ప్రార్థనంబున నన్ను విడిచి ...
విహారంబుల నదియుం దానుఁ గొంత ప్రొద్దుపుచ్చుటయు నంత ...
వచ్చుటయు దానివచనప్రకారంబును గలహాభంగులుం జెప్పి యానల...
రుం డాయిద్దఱురంభలయందు. 20

సీ. తా నటమున్ను క్రొ • త్తగఁ దీర్చినట్టిక, స్తూరికాతిలకంబు • సొంపుతోడఁ
గన్నె గేదఁగిరేకు • లన్నువగాఁ గొనల్, గాన్పించ నిడినకీ • ల్గంటుతోడ
బంగారుపస మించు • పసనిపుప్పొడి రేఖఁ, జూపట్టు పాపట • సొబగుతోడ
సరివాటు గాఁగఁ గే • సరములు గ్రుచ్చిన, కురువిందవిరిగుబ్బ • సరముతోడ

తే. నొప్పు మీఱుచు నున్నట్టి • యొకతెఁ జూపి
యీసరోజాయతాక్షియు • నేను నున్న
చోటి కింతకుము న్నావ • ధూటి వచ్చె
ననుచు రెండవయింతి ని • మ్మునికిఁ జూపె. 204

ఉ. చూపిన నాలతాంగి యజ • సూనున కంజలి చేసి యోమహా
తాపస యల్లనాఁడు మము • ద్వారకచేర్పున నాడినట్టిమీ
యాపలు కింత చేసె నన • నన్యయు నట్ల యనన్ మునీశ్వరుం
డాపువ్వుఁబోండ్ల నిద్దఱ య • థార్థము పల్కితి రంచు నవ్వుచున్. 205

క. ఆమాటలు సరిదాఁకెఁ గ, దా మా కీక్షిత్కుణోత్స • వాతిశయంబుల్
ప్రేమమునఁ జూడఁ గల్గెను, వామేక్షణలార పోయి • వచ్చెద ననుచున్. 206

క. అనుటయు నలకూబరుఁ డో, మునివర యిద్దఱ యథార్థ • ముగఁ బల్కితి రం
చును బల్కితి రెట్లొకొ యిది, వినవలయుం దేటపఱచి • విచ్చేయుఁ డనన్.

సీ. నాఁడు దా నాత్మసౌం • దర్యవైభవపతి, వాల్లభ్యమహిమగ • ర్వమున నాడు
కొనువాక్యములు నేను • వినలేక సవతియే, గతిఁ గల్గునో మీఁదు • గంటివె యని
యట్టిమాటఁ దలంచి • యాపలు కింతసే, సె నటంచుఁ దార్కాణ • సేసె నొకతె
యొక నేరంభారూప • యుక్తిచేఁ బ్రియుఁగూడఁ, గాంక్షించియొకకార్య • ఘటనవేళ

తే. నాదియందును నాచేత • నది వరముగఁ
దనకు నిచ్చితి ననిపంచు • కొనుట యిపుడు
హృదయమున నిల్పి యాపలు • కింత సేసె
ననుచుఁ దార్కాణ సేసె రెం • డును నిజంబు. 208

క. నా విని యిపు డీభావం, బీవనితకు నీవనితకు • నిది యనుచు బయల్
గావించి తథ్యమిథ్యా, భావంబులు మీర లేరు • పఱుపఁగ వలయున్. 209

క. నావుడును దథ్యమిథ్యా, భావంబుల కేమి నీకు • భావింపఁగ స్వా
భావికమే యీయాకృతి, భావము నిజ మెద్ది యీప్ర • పంచమునందున్. 210

క. ని పట్టురునడ నొక్కతెఁ, జూపి యొకతె గర్వ మడఁపు • చుక్ వలయుగతిన్
ప్రాపింప వచ్చు భోగము, నీపుణ్యాం బినుమడించి • నేఁడు ఫలించెన్. 211

ఉత్సాహ. అనుచు నోమహాత్మ పెద్ద • లైనవారిఁ దడవుగా
నునిచి యిట్టు నట్టు పలుకి • నొప్ప కేని వచ్చునో
చనుచు నిలుప వెఱతు ననినఁ • జనియె నాతఁ డట్ల యా
ననుచు నుచితలీల నుండు • మనుచు నల్ల నవ్వుచున్. 212

సీ. అర్థేశనందనుఁ • డంతట నెప్పటి, తనపువ్వుఁబోఁడి కై • దండఁ గొనుచు
నిది యెంత లేదు నె • మ్మది నిట్టివిఘ్నముల్, గుఱిచేసి మనకేలి • మఱువ నేల

ర మ్మంచు రెండవ•రంభఁ గనుంగొని, నీ వెంత నేర్పులు • నెఱపితేని
మాయలే యని తోఁచు • మాకుఁ గావున నీదు, సత్య మెఱింగించఁ•జాలినట్టి
తే. సాక్షిఁ దెమ్ము పొ మ్మని తిర•స్కారసరణి
దోఁపఁ బలికెఁ దాత్కాలిక•దుర్నివార
మార కేళీకుతూహల•మహిమచేత
నెచటికేనియు నపుడు దా • రేఁగఁ దలఁచి. 213

ఉ. ఆసుదతిం గనుంగొని త•దంగన యప్పుడు హెచ్చినట్టిపే
రీసున నీసడింపుచు నొ•కించుక నీకును సిగ్గు లేదొకో
దోసము గాదె యిద్దఱు•వధూవరు లేకత మున్న చోటికిం
డాసిన నిట్టియాసలఁ గ•డంగిన నే మని చెప్ప నావుడున్. 214

వ. ఆరంభ యమ్మాటలకు నలిగి రోషకషాయితవీక్షణంబుల నాపక్ష్మలాక్షి నీక్షించి.

శా. ఓసీ నీకొఱగామియే యిది నిజం • బూహింప కిట్లంగజ
వ్యాసక్తుం డగునాథుచేష్టితము గా • కైనం గుబేరుండు లేఁ
డో సుత్రాముఁడు లేఁడొ పద్మజుఁడు లేఁ•డో ధర్మపుంబ్రాపు లే
దో సత్యంబును నిల్ప నింతన కడుం • బ్రుల్లంగ నీ కేటికిన్. 216

క. అనిన విని నాయకాదర, ఘనగర్వము నిరసనంబు • గడుఁ జిత్తములోఁ
దనరఁగ నప్పలు కించుక, యును గైకొన కవ్విధూటి • యుద్ధతిఁ బలికెన్. 217

క. అఱవు లుడిగి పోపో నీ, యఱచేతం బండ్లు వచ్చి•నప్పుడు మమ్ముం
గఱచెదవు గాని తగునెడ, మొఱయిడు మది మెట్టిదైవ•ములు వినియెడినో. 218

వ. అనుటయు. 219

క. కానిమ్ము వేగిరింపకు, నీనుడుటనె ప్రొద్దు వొడిచె•నే యేదైవం
బైనను విన నిప్పుడె యిదె, నానిజ మేర్పఱచి నీకొ•నర్చెద శిక్షల్. 220

వ. అని పలికి యచ్చోటు వాసి కొన్ని యడుగు లరిగి యంతటఁ దనకోపంబును నిం
చి దీపించుప్రియవియోగదర్పితానల్పకందర్పహేతిఘాతజాతచేతస్తాపంబున కో
క యాపడఁతి కడుం గృశించి గళితకంకణ యగుచు నిలిచి యొక్కయుపా
యంబు చింతించి తిరిగి వచ్చి యి ట్లనియె. 221

క. నీ విచ్చో మెరియత వై, కావరమున వలసినట్లు • గయ్యాళించం
గా నెఱచి పెద్దమొఱ గా, దే పేరిని వారిఁ దగిలి • యేల వచింతున్. 222

క. నీవును రా ర మ్మిప్పుడు, దేవసభం దేటి యేగు•దెంత మనుచుఁ దా
నావనజాక్షిని డగ్గఱి, తీవరమునఁ గొంగుఁ బట్టి • తిగిచెం గినుకన్. 223

చ. తిగిచినఁ జూచి తే నిను మ•దిం గణియింపక యెంత సేతకుం
దెగియె భయంబుదక్కి పెను•దిమ్మరితక్కసి గాక భూమిలో

మగువయె యీగయాళి ప్రథ♦మంబున నోర్చినతప్పు నూవె యీ
పగిది ఫలించె నంచు బ్రియుఁ ♦ బల్కెఁ గరం బది సంభ్రమించుచున్. 224

క. పలికిన మన కేమీ విబు, ధులసభలోపలన తనదు♦దుండగ మెల్లం
దెలిపి తగుశిక్ష సేయుద, మలిగి యిపుడు పదర నేల♦యని యతఁ డాడెన్. 225

తే. అంతఁ బ్రతిరంభ చూచి నీ♦యాత్మలోన
నింత యుండిన నీసత్య ♦ మెఱుఁగవలయు
దిరుగఁబడినను విడువఁ జూ ♦ దేవసభకుఁ
బద మనుచు దానిఁ గూడి పోఁ ♦ గదలుటయును. 226

వ. కొంత చింతించి యిట్లనియె. 227

సీ. అప్సరః స్త్రీలలో ♦ నగ్రగణ్యత్వంబు, జగదుపశ్లోకితం♦బుగ వహించి
యూర్వశీమేనకా♦ద్యుత్తమ స్త్రీలు రా, వమ్మ పోవమ్మ నా ♦ నతిశయిల్లి
యెన్నఁడు నెచ్చోట ♦ నెవ్వారిచే వ్రేలఁ, జూపించుకొనక ప్ర♦స్తుతికి నెక్కి
నలకూబరుఁడు ధ♦న్యతరుండ నా గరు, వతనంబుచే నీకు ♦ వన్నెఁ దెచ్చి

తే. యొప్పునే యిఁకఁ గడపట ♦ నిప్పిశాచి, నాకు సరిచేసికొని దేవ♦లోకసభకు
నీపు నూ నీవు సుమ్మని ♦ యేవిధమునఁ, గలహమాడెద నిది నీవె♦తలఁచిచూడు.

క. కోపము పాపమునకుఁ బొ, త్తీపెనుఁదగవునకుఁ దగఁగ ♦ నేతిట్లాటల్
ప్రాపించునో పడఁతుల, కోపురుషశ్రేష్ఠ యవియు ♦ నొక్కబ్రదుకులే. 229

వ. అదియునుం గాక. 230

క. రంభకు నహహా యొకప్రతి, రంభ గలిగి తిగిచి తెచ్చె ♦ రచ్చల కనినం
స్తంభింపనీరు హాస్యా, రంభణ మీపోరు నిర్జ♦రవిటుల్ నగుచున్. 231

క. నానడకలకును యోగ్యము, కానిది యిపు డిచట నైనఁ ♦ గలహమ బ్రదుకె
ల్లైన నగుఁ గాని యిఁక నీ, యాన ధరణి విడిచి దివికి ♦ నడుగటు వెట్టన్. 232

క. ఈకలహ మపుడు వినఁబడు, నాకంబున సురల యాన♦నము లేగతి నా
లోకింతుఁ దెగినఁ దెగనీ, నాకు మఱఁదు నిన్ను నిలు మ♦నక రాకునికిన్. 233

వ. అనుడు రెండవకొమ్మ యమ్మాట లాకర్ణించి యోకాంతుండయీకాంత నేర్పుచూ
చితే వేల్పులకడకు నేఁ గెంచినఁ దనమాయ బట్టబయలం బడు నని యెడుతలంపున
రాఁ గూడక సురలయాననంబు లేగతి నాలోకింతు నని నాకగమనంబు పరిహరిం
చె నాఁగును ధరణివిడిచి యడు గటువెట్టనని తోడిఁబడన నీమీఁదియాన పెట్టు
కొనుట ఖేచరత్వంబుకలిమియు సందియంబ యింతతడవు ప్రియకాంత యనుచు
నెట్లు నమ్మితని పల్కిన నది వివేకమార్గంబ యగునని నలకూబరుండు తద్వాక్యం
బులకు నిరుత్తర యై యున్న తనదండ చెలువ నుండనీక యోసి మాయలాడివి గదె
యని మెడపట్టి పాయం ద్రోయుటయు నదియు సందుగా నాయిందుముఖి నందంద

ఘట్టించి యిట్టివెడ సేఁతలచేత నాథుని కెడసేసి చేతోజాతహేతిఘాతంబుల పాలు
పఱచి తని పలికి యాతరళాక్షిని హేతిఘాతనిమిత్తంబుచేతన కాయవియోగం
బు నొందు మని శపించె నలకూబరుండును దత్కాలం బెట్టిదియొ కాని యాశాపం
ములు వివేకింపలేక యిది యిట్టిశాపంబునకుఁ దగు నని పలికి యోగసి
ద్ధి యెట్టిదాన వని యడిగె నప్పుడు తత్ప్రతిరంభ సైరింపక. 234

శా. ఇంద్రార్కుల్ నినుఁ జేరనీక నను న ♦ క్లాంతే మనోజవ్యథల్
గుందం జేయుట చాల కే మడిగె దీ ♦ గొంటుల్ వృథా యంచు నా
కందర్పత్వరఁ గానలే వనుచు నా ♦ కంజాక్షిఁ బోద్రోబ్బెఁ దా
నెందుల్ నిల్వఁగనీక పేరలుకతో ♦ నెంతేఁ గడుల్ దవ్వుగన్. 235

వ. అని చెప్పి యాసిద్ధుఁ డాసుముఖాసత్తి కిట్లనియె. 236

తే. అట్లు పోద్రోబ్బుటయు నతఁ ♦ డాత్మ నిచ్చ
గించుకొని యుండెఁ గాని తా ♦ నెంచఁ డయ్యొ
రంభయాఁగాము లాప్రతి ♦ రంభమీఁది
ప్రేమఁ గాముకుల్ నూతన ♦ ప్రియులు గారె. 237

క. అనుటయు నీ వం దేయిం, తిని సత్యపురంభ యనుచుఁ ♦ దెలిసితి వాఁ
గున భంగమొంది యూరక, చను టరయఁగ నదియ కపట ♦ సతి గానం

క. త న్నట్లు పలికి ద్రోబ్బఁగ, మిన్నక చన నంత నోరు ♦ మెదపక యది యా
ము న్నాడినమాటలబిఱు, సెన్నఁగ నిది గనియె నతఁ డు ♦ పేక్షయొనర్చెన్.

క. అది యట్టిద కాని మ్మా, తుద చెప్పుము సిద్ధపురుష ♦ తొల్లి యెచటఁ గ
న్నది విన్నదిగా దద్భుత, మిది వినవలయు నన నాతఁ ♦ డిట్లని పలికెన్. 240

సీ. ఇఁకమీఁద నింక నొ ♦ క్కటి యద్భుతము విను, మోపయోజానన ♦ యు
నారీతి నెంతయు ♦ దూరంబుగాఁగఁ బో, ద్రోబ్బి యే తెంచి యా ♦ తో
ప్రియుఁ జూచి మగవారి ♦ ప్రేమ లిట్టివిగదా, యెట్లు నమ్మఁగ వచ్చు ♦ నిచ్చ
బ్రాణేశ యటు దండ ♦ వాసినమాత్ర నీ, ద్రిమ్మరి నెచ్చోటఁ ♦ బెచ్చు

తే. నిన్ను నే మన నున్నది ♦ నిరభిమాన
గుణత నినుఁ జేరు న న్ననుఁ ♦ గొనుట గాక
నాకు నా యిన్ని పా ట్లంచు ♦ నాకులమతి
నడలెఁ గన్నుల బొటబొట ♦ నశ్రు లొలుక. 241

చ. అడలిన నాదరంబునఁ ద ♦ దశ్రుజలంబులు కేల నొయ్యనం
దుడుచుచు నామెడం గలదె ♦ దోస మొకింతయు నెంచి చూడ నో
పడఁతుక దాని నీవ యను ♦ భ్రాంతిఁ గరం బిటు లాదరించి యే
ర్పడినఁ బరిత్యజించితిని ♦ బట్టఁగరా దిది తప్పుగా మదిన్. 242

మ. అని యింతిం నలకూబరుం డురముతో ♦ హత్తించుచుం దుఃఖ మా
ర్చి నికుంజంబునకుం రతిక్రియకు నై ♦ చేర్పంగ వేఱొక్క డం
తన వచ్చెం నలకూబరుం డచటికిం ♦ నారూపముం దాల్చి వం
చన నెవ్వాఁ డుర జేరినాఁ డట దురా♦శం రంభ నంచుం వెసన్. 243

తే. ఇట్లు వచ్చినఁ గనుఁగొని ♦ యేను మిగుల
నుల్లమున వెఱఁ గందితి ♦ నొకటివెనుక
నొకటి రాఁ జొచ్చె మాయ లీ♦యుర్వి మహిమ
తెలియఁగు గాదు గదా యని ♦ ధృతి చలింప. 244

సీ. అ ట్లేఁగుదెంచుచో ♦ నతని గన్గొని రంభ, బెదరు నాశ్చర్యంబు ♦ మది జనింప
విభున కిట్లనియె న♦ల్లభ యిది యొక్కమా,యాప్రపంచము చూడు♦మద్భుతంబు
నీదురూపముఁ దాల్చి ♦ భేద మొకించుక, యును లేక కాన్పించు♦చున్నవాఁడు
తనదురూపము నీవు ♦ ధరియించినాఁడవం, చున్నవాఁ డిది గెల్వ♦యుక్తి చెపుము

తే. యపుడు నారూపుతో నది ♦ యన్ని వెతలఁ
బెట్టె నది గడచితి మన ♦ బెట్టిదముగ
నిపుడు నీరూపుతోడ నీఁ ♦ డేఁగుదెంచెఁ
దిరుగఁ డొకమాత్రమున నచ్చు♦బిఱుసుఁ జూడు. 245

క. మనయభిమతఖేలనములు, మనమున సైరింప కెన్ని♦మాయ లకట యే
దనుజుఁడొకో మాత్సర్యాం, బూనరఁగఁ జలపట్టి పన్ను♦చున్నాఁడు గడున్. 246

న. అని పల్కుచుండె. 247

శా. అంతం జేరఁగ నేగుదెంచి యతఁ డో♦యబ్జాక్షి యే మంచు వి
భ్రాంతిం బల్కెదు కల్లయుం నిజము నీ♦డ్పా టొందఁగా నిప్డు నీ
కాంతుం నన్నుఁ బరిగ్రహింపుము మదా♦కారంబు నీఁ డెవ్వఁడో
యెంతే నొప్పుగఁ దాల్చె వంచితవు నీ ♦ వేతన్మహామాయచేన్. 249

మ. మది నామాటలు నమ్మవేనియు నిఁకం ♦ నమ్మిద్దఱం ధైర్యసం
పదఁ బెంపారఁగ దవ్వులం నిలిచి యో♦పద్మాక్షి వీక్షింపు మే
నివె ఖండించెద నీని మామకమహా♦హేతిప్రకాండంబుచేఁ
దుద శోధించెదు గాని నీకుఁ గలయు♦క్తుల్ మీఱు నాసత్యమున్. 249

చ. అన విని చాలఁ దల్లడిలి ♦ యాయక నాయకుకంఠముం రయం
బునఁ దనకౌఁగిటం బొదివె ♦ భూరికృపం ననుఁ గావరే ప్రియుం
మనుపరె వేల్పులార యొక♦మాయపురక్కసుఁ డాక్రమించి తాఁ
దునుముచు నున్నవాఁ డలుక♦తోన నిరాయుధు నంచు నేడ్చుచున్. 250

చ. అది గని వాఁడు నవ్వి యిది ♦ యేూర వివేకము గట్టి గాఁగ న
న్నె దనుజుఁ జేసితే ముగుద ♦ నీవు దలంకకు నే నిరాయుధుం

మదమతి పాఱునానిని బ్రమత్తుని జంపెదువాఁడఁ గాను నా
కెదిరిచి నిల్చునో యనుచు నీతనిఁ ద్రుంచెద నంటి నిత్తఱిన్. 251

వ. ఎదిరించి నిల్చునోపునేని తనకైదు వెచ్చట నున్నది తెచ్చుకొమ్మను మోకాహ్వా
నెమ్మనంబున నితండ నిక్కపునలకూబరుం డనియు యుద్ధంబున జయాపజయంబు
లెంచినట్టురావు తోడింబడ నితని కొక్కటియయ్యోనేని యేనేమి యగుదాన న
నియు విచారించి తేని నితనితథ్యమిథ్యాభావంబు తేర్పడునందాఁక నేనును యు
ద్ధంబునకు వేగిరింపక సహించెద నింకను మాయిరువురవాక్యప్రకారంబులు విని
యు నీవెఱింగినపూర్వరహస్యంబు లడిగియు మఱియు నుచిత మగు తెఱంగుల వల
న మాకపటాకపటవర్తనంబులు దెలిసికొనుము నాకుం బ్రియవనిత వైనసీవు
నాయెదుటన యిట్లు పరుని గంఠాలింగనం బొనర్చి యుండ నిచ్చలోన మచ్చరంబు
పెచ్చుపెరుఁగక యుండఁడు పెచ్చుపెరిఁగెడుమచ్చరంబు సత్యాసత్యవివేచనప
ర్యంతంబు నిలువ కెట్లొనర్చునో యెఱుంగరాదు గావున నాత్మహితంబు గోరి తొ
యతని విడిచి యెడ గలుగ నిలిచి నాపలుకులు విను మని పలికిన. 252

క. ఆచెలువ తనదుప్రియునిం, గాచుకొనఁగ నప్పు డదియె గతిగా మది నా
లోచించి చూచి మఱి త, ద్వాచాగతి నతని కెడఁగఁ దాఁ జని నిలిచెన్. 253

క. అతఁడు నోతొయ్యలి యివు, డీతనియాకత్తిగిత్తి యేను గణింపన్
భీతిలకు మన్న మానవు, భీతప్రకృతి వని యొప్పెఁ బ్రియ యటు చనఁగన్.

శా. ఆరీతిం గడ కేగి తా నిలిచి ప్రేమాంచత్కటాక్షంబులన్
ఘోరాసూయనిరీక్షలన్ వరుసఁ గాంతుల్ దత్సమాకారు న
న్నారీరత్నము చూచుచుండె నెచటన్ వ్యర్థంబు లత్యుజ్జ్వలా
కారశ్రీసమతల్ జనించు ననురాగంబుల్ మమత్వంబుచేన్. 25

సీ. రెండవనలకూబరుం డంత రంభఁ గ, న్గొని చెల్వ భావించుకొనుము నీవ
యమరేంద్రుఁ డంపనిందరుగుదెంచితిగద, మణికంధరునితపోమహిమఁ జెఱుచు
నతని నేచెట్లఁ గట్టితి నీతఁ డెచ్చోట, లంకించుకొనియె నలంఘ్య మైన
విరహతాపంబునఁ బొరలుచు నీరాక, కెదురుచూచుచునున్న యే నటుండ

తే. నకట సురకార్యవిఘ్నమో యనుభయమున
వెంట రాలేనిపాపమి ట్లేతలు దెచ్చెఁ
దేరకాఁ డిట్లు నిన్ను భ్రాంతిని బొరల్ప
బాస సేయంగవలసె నే భర్త ననుచు. 25

మత్తకోకిల. వెంట వచ్చిన నీవు నాపయి వేడ్కఁ జిక్కి తపఃక్రియల్
గెంటఁ జేయ నెఱుంగ కుండినఁ గీడు వాసవుచేత నే
వెంట రా కటు నిల్చినన్ సనవింటివానికిఁ గోప మీ
రెంటఁ జింతలు గొంతప్రొద్దొనరించినన్ బిఱుపీఁకుగాన్. 25

మత్తకోకిల. అంతఁ గంతునిపంత మెంతయు • నంతకంత కనంతవి
క్రాంతిఁ బర్వఁగ నోర్వ కె ట్టటు • కాని యింద్రునియల్క పై
రింతు నంచుసు సాహసం బొన • రించి యే నిటు వచ్చితిం
గొంత వెండియు నింద్రు నెంచుచుఁ • గొంచితిన్ నిను డగ్గఱన్. 258

చ. తపసితపఃక్రియల్ చెఱిచి • దైవతకార్యము నిగ్రహించి నీ
వెపుడెపు డేగుదెంతు నిను • నెప్పుడు కౌఁగిటఁ జేర్తు నంచు నే
నపరిమితాశ నోజలరు • హానన యివ్వనిచేరువం బ్రయా
సపడుచు నిల్చుకొంటిఁ బిక • సంచయపంచమవంచితాసువుల్. 259

క. ఇక్కడ నిను నీ వెవ్వఁడొ, యిక్కరణిన్ మోసపుచ్చి • యేలుకొనంగా
నక్కట నలవనిశంకల, నక్కడనే పొడుకొంపు • లాగతి నుంటిన్. 260

ఉ. ఇంతకుమున్న నారదము • నీశ్వరుఁ డచ్చటి కేగుదెంచి నీ
వెంతయు మన్మథార్తిఁ బడి • యేమిటి కిచ్చట నున్నవాఁడ వో
భ్రాంతుఁడ నీదురూపమున • రంభ నొకం డవలం గరంబు వి
భ్రాంతిని ముంపుచున్ వివిధ • భంగుల నేలుచు నున్నవాఁ డనన్. 261

క. విని వచ్చితి నేసమయం, బున నేగతి సందుకొనియొఁ • బొలఁతుక యితఁ డీ
తని తెలుఁగుఁ జెప్పు మన నే, మని చెప్పెద ననుచుఁ జూచె • నది ప్రియుమొగమున్.

తే. చూచుటయు నేమిచూచెదు • శోభనాంగి, నిన్నుఁ జెందినపాట్లెల్ల • నన్నుఁ జెంద
కుండు నే నాఁటియులనార • దోక్తియరయు, నాఁడు నీతోడ నమ్మునిఁ • నాయకుండు.

క. నినుఁ బోలువనిత నీకును, వనజముఖీ యితనిఁ బోలు • వాఁ డితనికి నెం
దును గలిగి కలంచునె యి, ట్టనిగాథపుసొంపుమదము • లీనృలు చనునే. 264

క. అని పలికెఁ గాదె యది వృథ, చనునే యైనను లతాంగి • శంకింపకు నీ
మనమున నీగతి నిప్పుడు, తునిమెద నాఖడ్గమునను • దుర్దమలీలన్. 265

వ. ఆఖడ్గం బపు డల్లయుచటి కేళినికుంజంబునం బెట్టినవాఁడ నిదె తెచ్చుకొనియెద నని పోవం జూచినఁ దత్ప్రతిభటుండు నీకింతభీరంబు గలిగినం బోరు దూరంబు చేసి యిటు నటుం జన నేల నిరాయుధు నంటేని నేను నాయుధం బిదె విడిచితి నని విడిచి యడ్డంబుగా నడిచిన బెడిదంపుటీరసంబున వీరరసంబును ఘోరంబులగు చు నుల్లసిల్ల మల్లయుద్ధం బొయిద్దఱకుం దద్దయుం బ్రవర్తిల్లె నప్పు డొండొరులయుద్దండదోర్దండచండాస్ఫాలనాభీలఘోషవిజృంభణంబులు కుంభినీధరగహ్వరసముద్ధతప్రతిధ్వానంబులచేత నినుమడించి ప్రళయజలధరవర్గనిర్గళితంబు లగుబలుపిడుగులమ్రోఁత ననుకరింప నిశ్శంకనిరంకుశాహాంకారహుంకారగంభీరారావంబులయార్భటులు నిర్భరసముద్భటంబు లై దిగ్భిత్తులఁ బిక్కటిల్లుచు వర్కిక్కలింప నొక్కొక్కరిమిక్కుటపువిక్రమంబులపెక్కువ లెక్కగొననియ క్కజపుఁజేతుక్కున మిక్కిలి పేర్చునిచ్చలపుటగ్గలికలఁ డగ్గుమొగ్గు లేక డగ్గఱి

యాగ్రహంబు నెఱప నుద్ధారింపుచు గద్దరకనీక యడ్డంబుగా నొడ్డుకొని మొ...
నెదిరిపిడికిలి పాయం దట్టి బెట్టిదంపుటురువడిం దొడిఁబడఁగఁ దీసి కీలాగి...
ష్ఠురముష్టిఘాతప్రయోగనైపుణంబుల దీపించుచుఁ గోపంబున నేపు చూపె...
నాటోపంబుల నాఁపరానియనూనంపుబిఱుసునం బరుసఁదనంబునఁ హెచ్చ...
జెచ్చెరఁ జొచ్చి పట్టికొని హెచ్చరికం గచ్చువదలఁ బెరిఁగెడియచ్చలంబులు ...
లంబును బ్రబలంబుఁ జేయుగళంబుల ముంజేతు లిడి పెడమర నొక్కి నెక్కి...
విఱిచి పడవైచియుఁ బడవైచిన విడువక తోడన పరునిం బడం దిగుచుచుఁ ...
చిన బిగివదలక పయిం బడి కదలమెదలనీక పొదివి పట్టుచుఁ బట్టిన నిట్టట్టు...
నంగి పట్టు వదలించి కరంబులు నురంబుల నడిమికి ముడించి మొపముకొని ...
బడిం బొడుచుచుం బొడిచినఁ బొడవనీక కడిందికడిమి నడంగం బట్టి పగతుచే...
లు తొడలనిఱికి పరాక్రమించుచుఁ బరాక్రమించినను విక్రమంబు దక్కక ...
కటిదట్టికట్టు పిడికిటఁ దొడివి యెత్తి తెరపిగొని పఱపి మోఁకాళ్లు నడునె...
బున నానివెల్లకిలఁద్రెళ్ల బిల్లమీఁటుగాఁ జిమ్ముచుఁ జిమ్మి ముమ్మరపువేగంబు...
డన లేచి పైఁబడఁ గడంగిన నెడయీక పదంబులు చాఁచి యెదు రొడ్డుచు ...
ముఱి నొక్కింత తఱిఁ గని యద్భుతరయంబున దిగ్గున లేచి మెడ యొడిసి ...
గ్రుద్దు వెలికుఱుక నొక్కుచు నొక్కినఁ జిక్కువడక యొకకేలఁ గోకకట్టు ...
కేలఁ దొడయుఁ బట్టి కూలవైచి మఱియు మల్లచఱిచి క్రమ్మఱ లెమ్ము ...
గర్జిల్లుచు గర్జిల్లిన నూర్జితరయంబున మగుడఁ దలపడి పౌరుషంబు సేయు...
వెండియుం బాయుచు డాయుచు ననేకప్రకారంబులఁ బోరుచుండ. 266

ఆ. అట్టియెడను బచ్చ♦పట్టుదట్టీచేత, నొప్పుతనదుప్రియుని ♦ నుజ్జ్వలాంగు
శివి నెఱపుచంద్ర♦కావిదట్టీచేతఁ, బరుని గుఱుతెఱింగె ♦ సురవధూటి. 267

క. ఇక్కరణి నించుకంతయు, నెక్కువతక్కువలు లేక ♦ యిరువురు సరిగా
నుక్కునఁ బోరాడి శ్రమం, బెక్కుడుగాఁ జేసి నిలిచి ♦ రెడగా సాతెన్. 268

ఉ. రంభయు వారిరూపు ననిఁ ♦ బ్రౌఢియుఁ దుల్యతఁ బోల్చి సంశయా
రంభ మొనర్ప నెవ్వరిఁ ది♦రంబుగ నమ్మక హాహా నిలుంపు సం
రంభము మాని యే నడుగు♦ప్రాప్తనవర్తన మొక్కటిఁ రహ
స్సంభవమైనదాని వరు♦సన్ వచియింపుఁడు మీర లిత్తఱిన్. 269

క. దానన్ సత్యాసత్యత, నే నామతికొలఁది నిశ్చ♦యించుకొనఁగ నె
వ్వానికి నెయ్యది యుచితం, బానియతి యతండు పొప్పు ♦ టర్హం బనినన్.

వ. అని యావనిత యాడుమాటకు వార లియ్యకొన నిద్దఱం బాయం బాయం ...
బిలిచి యొకఁడు వినకుండ నొకనితోడ మనకుఁ దొల్లి కళాపూర్ణుం డను ...
ప్రసంగం బెచ్చటఁ గలిగెఁ దత్ప్రకారం బేమి నీవు వింటి వని యడుగుటయు ...
ద్వితీయుండు దానికి సమ్మతంబుగా నుత్తరం బిచ్చెఁ బ్రథముండు వెలవెల...

ఱుచు నూరకుండె నయ్యతివయు నతనిం జూచి కటకటా యిందాఁక నేను నిన్ను నిక్కపుఁబ్రియుం డనుచు నమ్మి యుండితి నీవు కపటరూపధరుండవే య ని యద్భుతంబును జుగుప్సయు భీతియు నాకారంబును దీపింప నతని విడిచి యి తరునిం బరిగ్రహించె నతం డమ్మాయ విలోకించి యాతని నల్పావశిష్టాయువుగా శపియించె నప్పుడు రంభ యక్కపటవర్తనుం జూచి నీ వెవ్వండ వెవ్విధంబున నిట్టిరూపంబు ధరియించి నన్ను వంచించి తని యడుగుటయు సత్యానలకూబ రుండు. 271

సీ. ఇందాఁక నినుఁ జేర♦నీక నన్నిట్లల, యించుట చాలక ♦ యింక నిలిపి
వాని నే మడిగె దె♦వ్వాఁడు గాక నీ కేమి, యిది కాకదంతప♦రీక్ష సుమ్ము
నామన్మథార్తి యెం♦న్నఁగ వలదే చాలు, రా రమ్మటంచు నా♦రంభ నపుడ
తోడ్కొని చనియెను♦ వేడ్కతో మోముఁదా, మర వికసింపఁగా♦సురపథమున

తే. నంత నితరుండు చింతతో ♦ నంత నింతఁ
గొంతవడి నిల్చి దీనతఁ ♦ గొమరు దఱుఁగఁ
జనియె మణికంధరునిపర్ణ♦శాలదిశకు
నల్లనల్లన మిక్కిలి ♦ నలసగతిని. 272

వ. అట్టియెడ ము న్నతండు తన కేళికానికుంజంబునం బెట్టిననాపట్టంబుఁ బుచ్చుకొ ని తత్సంతోషంబున నుబ్బుచు నిచటికి వచ్చితి నిది యిచ్చినప్పుడు మద్గురుండు నాతోడ దీని నెవ్వరి గ్రేవేయం బూనితి వవశ్యంబును వారిని వధియింపక మాన దని యానతిచ్చినవాఁ డేను నిమ్మహాయుధంబు కలభాషిణికంఠంబు గ్రేవేయ నట్లు ఘూన్చితిం గావున నప్పటికిఁ దప్పిచనియు మీఁదట నవశ్యం బగు నని పలుకుచు నంతం గలభాషిణిం జూచి కడమపలుకక గ్రక్కుటయు నాకలభాషిణి యతని వీక్షించి సంకోచం బేల భవితవ్యతావశంబునఁ గా నున్నయర్థంబు గాక మాన దనుటయు నమ్మాటకు మెచ్చుచు నతండు. 273

క. నీవు వివేకధురీణవు, గావున నిమ్మాట యంటి ♦ గాక యవశ్యం
భావి యగుదుఃఖమును జను, నే వాక్రువ్వంగ నిజము ♦ నిష్ఠుర మెందున్. 274

తే. ఇంక నీవృత్త మెఱిఁగింపు ♦ మేను బలిమిఁ
బట్ట మొఱఁ బెట్టునిను డించి ♦ పాఱిపోయి
క్రమ్మఱఁగ వచ్చి మఱి నిన్నుఁ ♦ గాన నెచట
నుండి తది మొదల్కొని చెప్పు ♦ మువిద యనిన. 275

శా. మేఘాంభోనిధికామధేనుసురభూ♦మీజాతచింతామణి
శ్లాఘాలంఘనజాంఘికత్వసముదం♦చద్దానలీలాసఘం
టాఘోషానిశఘోష్యమాణపరిపూ♦ర్ణశ్రీకటాక్షోదయ
ద్రాఘీయోధనసంపదూర్జితయనం♦తప్రాభవస్ఫూర్జితా. 276

క. కంజముఖీలోచన జీ, వంజీవాజీవమృదున • వస్మితశోభా
మంజులముఖచంద్ర సదా, రంజితవిద్వత్కవీంద్ర • ప్రణుతోపేంద్రా. 277

స్వాగతము. నిర్వికారమధుర • ణీభరణాంకా, గర్వితారిజయ • కర్మవిశంకా
సర్వదిక్చరవి • శంకటకీర్తీ, శర్వరీరమణ • సన్నిభమూర్తీ. 278

గద్యము ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళియమరనార్యతనూభవసౌజన్యజేయసూరయనామధేయప్రణీతం బైనకళాపూర్ణోదయం బను మహాకావ్యంబునందుఁ దృతీయాశ్వాసము.



SRI JONNA SUBRAHMANYAM
11, NO 5-12-500
NAYUDUPET-524126.
NELLORE DIST. (A P)

శ్రీరస్తు.

ఓం నమః కామేశ్వర్యై.

కళాపూర్ణోదయము.

చతుర్థాశ్వాసము.

శ్రీ
సౌభాగ్యవిభూతివి
లాసాలంకార నిత్య♦లలితాకారా
భాసురయశఃప్రసూనను
వాసితసకలాశ కృష్ణ♦వసుధాధీశా. 1

సీ. ఆవధూమణి నవ్వి ♦ నావర్తనము నీవ, చెప్పితి వింక నేఁ ♦ జెప్పవలెనె
గురుసత్త్వుఁ డగునల♦కూబరు చేఁ బట్టు, వడి నీవు ననుఁ జూపఁ ♦ గడఁగి యట్లు
వచ్చుచో నెదురుగా ♦ వచ్చినరంభ నేఁ, జుమ్ము నిక్క విడిపించి ♦ యిమ్మెయిఁ జని
యభిమతం బైనయ ♦ ట్లంగజలీలావి, హారంబు సలిపితి ♦ నంతలోన

తే. నరుగుదెంచినయదియ సు♦మ్మాద్యరంభ, యారమణిఁ బ్రాణవిభుఁ డండఁ ♦ జేరనీక
యవ్విధంబునఁ బోరాడి ♦ యంతమునను, దద్గతిని శాపమొందిన♦దాన నేను. 2

చ. అన విని వార లందఱును ♦ నత్యధికం బగువిస్మయంబునన్
మునుఁగుచు నెట్టటూ చెపుమ ♦ ముద్దియ యేగతి నట్లు రంభరూ
పును ధరియింప నేర్చితివి ♦ పొందుగ నెమ్మెయి సందుకొంటి వా
యనఘుని నట్లు గూడఁగఁ జి♦రాభిమతం బిది నీకు నావుడున్. 3

సీ. ఆకాంత సిద్ధు నా♦లోకించి నిన్ను న, వ్విధమునఁ దరమెడు♦వేళఁ దనదు
ప్రాణేశు వెంటన ♦ యారంభ గదలి తా, నేతెంచినంతట ♦ నిట్ట్రె యొకటి
యెదురుగా వచ్చుట ♦ కెంతయు శంకించి, యటముందు పోవక ♦ యచట నిల్చె
నప్పు డే నీక్షించి ♦ యదియ వచ్చినయట్లు, గాఁ దదాకృతి గట్టి♦గాఁగఁ దాల్చి

తే. వచ్చితి నతండు నినుఁ బట్టి ♦ తెచ్చుచోటి
కాచెలువ రాక మసలుట ♦ యతని కెఱుక

పడక యునికి నాకృతివేష • భాషణాదు
లాగతిన యుక్కి నాచేత • లమరె నట్లు. 4

తే. ఆచెలువరూప మె ట్లెట్ల • యగుచు నుండఁ
దాల్చు నేరుపు ము న్నొకని • తఱిని నాకు
నారదుం డిచ్చె నదియు వి • నంగఁబడియెఁ
గద యతఁడ చెప్ప నీకు మా • కలహవేళ. 5

క. అమ్మెయిఁ జెప్పియు నతఁ డవు, డమ్మాయారంభ యిది య • టంచు సనుఁ బ్రకా
శమ్ముగఁ జేయక కారు, ణ్యమ్మున మన్నించె మన్మ • థాకృతిఁ గనుచున్. 6

వ. అది యెల్లఁ జెప్ప నేమి కడపట నిట్టిశాపంబునకుఁ గారణం బైనయామాయారూపు నొసి యది యంతయు నుజ్జగించి యవశ్యభోగ్యం బైనతచ్ఛాపఫలం బిద్దేవిసన్నిధి ననుభవించినఁ బరోపకారం బగు నని వచ్చితి నని చెప్పి కలభాషిణి యమ్మహా స్తంభున కిట్లనియె. 7

తే. నీదుగురుఁ డన్నయట్ల నీ • నిశితఖడ్గ, మవితథోద్యమ మగుట సు • వ్యక్త మయ్యె
దిరుగ నిన్నును నన్నును • దెచ్చె దైవ, మిచ్చటికి ధన్య నైతి నీ • యిష్టమెుసఁగు.

చ. అది యటు లుండె నాపదప్ర • యాసము లూరక పోక యుండ న
ట్లొదవెఁ బ్రియుర్ భజింప నని • యుండఁగఁ జెప్పితి వీవు దానికిన్
గొద గలుగంగ సత్యనల • కూబరుఁ డొక్కఁడు వేఱ వచ్చి సం
తుద నతనిన్ శపించె నని • తొల్లిటియాకపటాత్ముఁ డెవ్వఁడో. 9

క. అన విని యేమియు మిక్కిలి, యనఁబోయెదు సుమ్ము తరుణి • యట్లపు రూపం
బున నున్నవాఁడ నేఁ జు, మ్మని మణికంధరుఁడు పల్కె • నల్లన నగుచున్. 10

వ. ఇట్లు పలికినం గలభాషిణి యాశ్చర్యంబు నొందుచు. 11

క. విని నీ వపు డె ట్లారూ, పును దాల్చితి చెప్పు మని త • పోహతి గావిం
చిన నేర్పునంద రంభయు, ధనదసుతుఁడు గూడె ననిరి • తత్సఖు లెదు[illegible]. 12

సీ. అని రంభ నట్లు గూ • డినవాఁడ నేనె యే, ర్పడ విను మట్లు త • పంబు చేసి
మును నన్ను నది గూడి • తన రెఱుతనమాన, సము నలకూబరా • సక్త మగుట
ప్రకటంబు గాఁగ గో • త్రస్ఖలితత్వంబు, చే నెఱింగించిన • నేను నొసి
దానివీక్షించి యెం • దేనిఁ బోయెద నని, వీడ్కొని చనుచు న • న్వాలఁది పలుకుఁ

తే. దనియమిఁ దదాత్మరంజన • దనరఁ గలయ
వలయు నని యంత మత్తపో • వ్యయముచేఁ ద
దీయవిభురూపుఁ దాల్చి వే • తిరిగి వచ్చి
పానఁగఁ బల్కి రమించితిఁ • బూర్ణరతుల. 13

వ. అత్తెఱంగున నద్దివ్యాంగనతో రమించుచు నికిం జేసి తత్ప్రకారంబున నొసి విని నీతోడిక్రీడ లనుభవించి యమ్మాయారూపంబునకు సద్యఃఫలంబుగా నట్టిశాపం

బుఁ దెచ్చుకొని యంతట బుద్ధిమంతుండ నై యప్పటిపర్ణశాలకుం జని మెల్లమా
యలఁ జాలించి నాపేరిటి రత్నమాలికయుఁ బుచ్చుకొని యచ్చటిమహిమ
లు తొల్లి యెఱింగినవాఁడ నై యిం దేమివిశేషంబులు దొరకునో యని వచ్చి
తి నని చెప్పి నగుచు ని ట్లనియె. 14

చ. నెలఁతుక రంభపొందు విడ నేరక యెంతఘనప్రయత్నతన్
నెలకొని యే రమింప నది నీ వయితే మని చెప్ప నీవు న
త్యలఘుతరప్రయత్నపరతన్ నలకూబరుఁ గోరి కూడి రం
జిలఁగ ననండ యే నయితిఁ జిక్కితి వెట్లును నాదుకోర్కికిన్. 15

చ. జలజదళాక్షి యేను మునిశాపభయంబున నొందు నేరికిం
దెలివిపడంగనీక మది ధీరతఁ ద్రిప్పుదుఁ గాని నీపయిన్
గలదు సుమీ తలంపు మనగానకళాభ్యసనంబువేళలన్
ఫల మిటు లొందె దానికిని భాగ్యవిశేషవశంబునం దుదన్. 16

చ. అనుమతిఁ గృతార్థ నైతిఁ గుటిలాత్మకుఁ డెవ్వఁడు నన్ను నట్లు వం
చనమునఁ గూడునో యనువిచారము వాసెను నీదుపొందు నా
కు నభిమతంబె నీకుఁ దగ నన్నతలంపున నీతలంపు నేఁ
గనుమని ద్రిప్పుదున్ హృదయకాంక్షు నినుం గనుఁగొన్నవేళలన్. 17

శా. సౌందర్యవిలాసభాసురతనూనిర్నిద్రసౌభాగ్యమున్
సంగీతవిశేషకౌశలము నిర్దోషనానాగుణో
ల్లాసంబున్ నను నప్పు డెంతపరమాహ్లాదంబు నొందించునో
యాసుద్దుల్ హృదయైకసాక్షికము లే మన్నన్ వృథా యిత్తఱిన్. 18

ఉ. ఆవిధ మున్న యంతట నొకప్పుడు నిన్నును జూచుచో మణి
గ్రీవునికరు దోఁచె మదికిన్ మణికంధర యేకదేశసా
మ్యావహగుణంబుచే నతని నాతనియన్నను మద్దిచెట్లుగా
నైనతపోనిధి ద్దిట్టినవిధంబు మనంబునఁ బాఱె నంతటన్. 19

ఉ. బాసిన గుండె ఘుబ్బుమన దా నెరియన్ విడిచెం ద్వదంగసం
గానుభవేచ్ఛ యి ట్లెడినయట్టిది యొడిగ నాదుచిత్తమో
మానితశీల యంతట సమంచితతానకరూపరేఖచో
క్కొ నొకకొంత గిల్గఁ గని యిచ్చఁ గుబేరతనూజుఁ గోరితిన్. 20

క. శాపభయంబున నెఱియఁగ, నీపైకోరికె మరల్చి నిధిపతిసుతు నే
నాపువేళను జూచితి, నో ప్రియ పొలఁ గేను మఱి కనుంగొన గుఱిగాన్. 21

క. ఆయుష్మత తనయుఁ డని ని, న్నే యేఁ బొందితిఁ దుదన్ వనిన్ మనభాగ్య
శ్రీ యెమని చెప్పుదుఁ బడఁ, బోయినఁ బూఁబాన్పునఁ బడు పోలిక యయ్యెన్.

ఉ. శ్రీయుత మైనదివ్యమణి • చేతికి నబ్బఁగఁ బారవైచి త
చ్ఛాయ యొకింత యున్కిఁ గని • చాలఁ గృశించితి గాజుపూసకై
నాయవివేక మే మనుకొ•నం దుదఁ దన్మణి యబ్బె నన్న న
త్యాయతతత్సమాగమసు•ఖాప్తికి నోఁచమి నెంచి కుందెదన్. 23

ఆ. ఇట్టిమాట లిప్పు • డే నాడుకొనుటయు, ననుచితంబు వార•వనితపలుకు
లిచ్చకంబు లనక • యెవ్వరు నమ్మెద, రదియుఁ గాక దృష్ట • మన్యవాంఛ. 24

వ. అని లజ్జాశోకంబు లడర నవనతముఖి యైనకలభాషిణిం జూచి మణికంధరుం డి ట్ల నియె నోయుత్తమవిలాసిని నిన్ను నితరవారవనితలయ ట్లసత్యవాదినిగాఁ దల ప నంత వింతవాఁడనే నీపలికినట్ల నీకు మున్ను నాయందుఁ గోరిక గలుగుటగు గుఱు తొకటి యున్నది యది యెద్ది యం టేని నారదుండు కడపట నిన్ను నిం కి ననుపుచు నేను విన నీతోడ. 25

తే. కొమ్మ నీవాత్మలో మును • గోరినట్టి, కాంతు రంభామనోహరా•కారుఁ డగుచు
మెఱయువానిని గూడి ర•మించఁగలవు, నమ్ము పొమ్మిఁక నీభవ•నమున కనిరా.

క. నలకూబరుఁ గూడెద వని, పలుకక యి ట్లనినసత్య•భాషణుపలుకుల్
ఫలసిద్ధిని నరయఁగఁ దొ, య్యాలి నను మును నీవు గోరు • టనృతం బగునే. 27

క. ఆకోరిక శాపభయమ్మో, ద్రేకవిశేషమున నెఱయఁ • దెగుటరుదును గా
దోకామిని లోకమున వి, వేకింపఁగ గలవ యట్టి•వియు నొక్కొకచోన్. 28

వ. రంభాసాన్నిధ్యశోభితాభినవవిలాసభాసురుం డై ననలకూబరునిరూపున హా ట్టిచిత్తంబునకుఁ దదన్యం బెట్టిది యైనను మఱి యింపుగామియుఁ జిత్రంబు గా పురుషులందు నొక్కొక్కవేళ గుణంబున నిట్టివి గలవు తత్ప్రకాశకం బై యొక్కకథగల దది పాపనాశం బై యొప్పుచుండుఁ గావునఁ దాత్పర్యంబున నా కర్ణింపుము తన్మూలంబు మొదలుకొని చెప్పెద నని యి ట్లనియె. 29

సీ. కాంత యేఁ దొల్లి య•నంతదేవవ్రతమో, ద్యాపనకొఱకు న•నంతపద్మ
నాభునిసన్నిధా•నమునకు వచ్చితి, వచ్చి యచ్చటఁ గరం • బచ్చుపడఁగఁ
గవితచే నద్దేవు • వివిధభంగుల నుతి, సేయుసత్కవుల నీ•క్షించి యిట్టి
సౌభాగ్య మేగతి • సంభవించును యను, వాంఛతో నచ్చటి•వారివలన

తే. నిమ్మృగేంద్రవాహనసుద్దు • లెల్ల వినుచు, నచటి కిద్దేవి యనతిదూ•రాంతర
యగుటయు నెఱింగి యేతెంచి•తగశిలాక్షు, రోక్తసాహసవిధినిష్ఠ•మొందితిఁ గ.

వ. అరిగి యద్దేవునియగ్రమంటపమున. 31

ఉ. అంతము గాఁగ గౌతమక•ణాదమతంబులు భేదవాదసి
ద్ధాంతము జైమినీయ మురు•గాధిపశాస్త్రియుఁ గాపిలంబు న
త్యంతము నాకలించి యవి • యాత్మల మెచ్చనిపాంచరాత్రరా
ద్ధాంతవిధాసమర్థనస•మర్థకృతార్థమతిప్రదీప్తులన్. 32

సీ. శ్రీమహితాష్టాక్ష♦రీమంత్రజపపరా, యణుల నారాయణ♦ధ్యానపరుల
దేవతాంతరచింత♦నావిదూరులఁ గామ, రోషాదిరహితుల ♦ రూఢమతులఁ
జడచిదీశ్వరతత్త్వ♦విదులఁ ద్రైలోక్యపా, వనచరిత్రుల బుధ♦వంద్యపదుల
నకలంకశీలుర ♦ నఖిలశ్రుతిస్మృతి, శాస్త్రపురాణవి♦జ్ఞానఘనులఁ
తే. దమకుఁ జక్రికి నిత్యసి♦ద్ధంబులైన, శేషశేషిత్వములు చింత ♦ చేసికొనుచు
నతనిదాస్యంబుగతి గాఁగ♦నరయుపరమ, వైష్ణవులఁ గంటి సభయైప్ర♦వర్తిలంగ.

క. కని యే దండనమస్కృతు, లనేకము లొనర్చి వార ♦ లడుగఁగ నాపే
రును గంధర్వత్వంబును, వినిపించి హరిస్తవేచ్ఛ♦విధముఁ దెలిపితిన్. 34

ఆ. తెలిపి యోసుబోధ♦విలసితులార మీ, రాయనంతశయను♦నట్లు నాకు
నాకవిత్వసేవఁ ♦ గైకొనుఁ డని తగు, వర్ణనకుఁ గడంగ ♦ వారు చూచి. 35

సీ. ప్రకృతిపూరుషులందు♦బహిరంతములను నె, ప్పుడుఁ జలింపక పరి♦పూర్ణుఁ డగుచు
దనకు నాదియును మ♦ధ్యంబునంతముసమా, నుఁడునధికుండు నెం♦దునుగలుగక
సర్వజ్ఞుఁడై సర్వ♦శక్తియై సర్వని, యంతయై సర్వాత్ముఁ ♦ డై వెలయుచు
సర్వంబుఁ దనకు శే♦షముగ సర్వమునకు, శేషి దా నగుచు ల♦క్ష్మియును దాను
తే. రుచియు రవియుఁ జంద్రికయుఁ జం♦ద్రుండువోలె
నయుతసిద్ధత్వ మొప్పంగ ♦ నాదిమిథున
మనఁగ సకలవేదాంత వే♦ద్యతఁ దనర్చు
పరమపదనాథుఁ బొగడు నీ♦ప్రౌఢికోలఁది. 36

క. అని యట్టిటు నాచేఁ ద, ద్వినుతులు సేయించి మెచ్చి ♦ విశ్వహితార్థం
బును జెప్పించిరి త్రిజగ, జ్జననీపరమపదనాథ♦సంవాదకథల్. 37

క. చెప్పించి యీకవితచే, నిప్పుడు గాకున్న నీకు ♦ నింక నొకమేనన్
దప్పక యొదవు తిరంబుగ, నప్పరమునిపరమభక్తి ♦ యని రధికదయన్. 38

వ. ఏనును దాదృశంబైనమదీయకవిత్వాధార శారదాపీఠంబునందలియందఱివినుతి కెక్కునందాఁక మిక్కిలి మెచ్చుకొనరా దని యచ్చోటికి నంత నరిగితి నని పలికి యింకఁ బ్రకృతకథ వచ్చుచున్నది యాకర్ణింపు మట్లు శారదాపీఠంబునకు నేఁ జను నప్పుడు తత్సన్నిధియందు. 39

సీ. ఋగ్వేదఘోషస♦మృద్ధిపెం పొకచోట, నొకచోటయాజుషా♦భ్యుదయమహిమ
సామగానధ్యాన♦చాతుర్య మొకచోట, నొకచోట నాథర్వ♦ణోక్తిగరిమ
గృహ్యాసూత్రనిపాఠ♦ఖేలనం బొకచోట, నొకచోట శబ్దతం♦త్రోపచయము
జ్యౌతిషసిద్ధాంత♦సంఘర్ష మొకచోట, నొకచోట ధర్మశా♦స్త్రకలనంబు
తే. లుభయమీమాంసలప్రసంగ ♦ మొక్కచోట
నొక్కచోటను బటుతర్క♦యుక్తికథలు

యోగసద్గోష్ఠి యొకచోట • నొక్కచోటఁ
గావ్యకలకల మొప్పారఁ • గనుచు నంత. 40

సీ. పదవర్ణసౌష్ఠవ • ప్రకటనం బెంతయు, నింపు మీఱంగ రు • వ్విచ్చి యిచ్చి
తగ నుదాత్తాదిభే • దములు గొంటక పర్వఁ, గనుబొమ్మచేష్టలఁ • గఱపి కఱపి
యెడనెడలఁ గవళ్ళఁ • దడఁబడకుండంగ, గుఱుతులు మదిఁ బాదు • కొలిపి కొ
నిజశిషులో బుద్ధి • నిలక విస్వరములు, పలికిన బుగ్గలు • నులిమి నులిమి

ఆ. యొక్కమండపమున • నుజ్జ్వలబ్రహ్మవ, ర్చసముతోడ బ్రహ్మ • చారులకును
బరమనియమవృత్తి • పరత వేదముఁ జెప్పు, చున్నయట్టియొక్క • యొజ్జఁ గ

క. కని డగ్గఱఁ బోయిన నా, యన రా రమ్మనుచు నెవ్వ • రయ్యా మీరల్
ఘనతేజంబున నొప్పెద, రనుచుఁ జో టిచ్చి మత్కు • లాఖ్యలు వినియెన్. 42

క. విని పూజ్యులు వచ్చిన యపు, డు ననధ్యాయ మని యప్పు • డు వటుప్రకరం
బును జదువు మాన్చి నాతో, ననుగుణవిహితోపచారుఁ • డై వర్తిలఁగన్. 43

సీ. మెఱుఁగాఱుముంజియు • మేనికోమలికంబుఁ, గడుఁదిట్టగుణముగు • ల్కెడు మొ
పసపుగోఁచులయొప్పు • బ్రహ్మతేజంబును, జారుకృష్ణాజిన • ధారణంబు [బు
తళుకుజన్నిదము మే • ధావిబొట్టును జిన్ని, పట్టవర్ధనమును • జిట్టితడుపు
మొలవంకయుంగరం • బులసొంపు దండపుఁ, గోలయు సన్నపు • వ్రేలుసిగయు

ఆ. నొప్పు బ్రహ్మచారి • యొకఁ డేగుదెంచెఁ బు, స్తకముఁ గొంచుమిగుల • సంభ్రమమున
నొజ్జ యతనిఁ జూచి • యోరి యేమిర కడు, నాలసించి తనియె • ననిన నత

వ. ఏ నాలసించుటకు నిమిత్తంబు చాలఁ గలదు మీ కేమియు వినఁబడదు గా
యు వినిపించెద వినుం డని పలికి యిట్లనియె నట్లు ఘూరు ననిచిన నేఁ జను
ప్పుడు శాలీనుండు తమపువ్వుఁదోఁటలోన నొక్కలతాగృహంబునందుఁ దన పా
దంబులు సుగాత్రి వేడుకతోడఁ దొడలమీఁద నిడుకొని యొత్తుచుండ
సల్లాపంబుల నలరుచుండి నన్నుం జూచి నగుచు నుపాధ్యాయులు పుస్తక
నకుఁ బంచిరే యది యిక్కడన యిదే డాచినాఁడ నని తమయుపరిభాగ
జూపికొంచుఁ బోదువు గాని యటఁ గూర్చుండు మని యెదుట నున్న యొక
హార వేదికతోడి లేమావినీడఁ జూపినఁ గూర్చుంటి నంతఁ దనయింతిమొగంబు
జే యిడి యాయమ కి ట్లనియె. 45

క. అమృతము సేవించితివో, రమణీ యేమైనసిద్ధ • రస మబ్బెనొకో
కొమరుంబ్రాయము మిక్కిలి, గొమరొందెడుదినముకొ • త్తక్రొత్తగ నెలఁతా.

క. మగవానికంటె మునుపుగ, మగువ కెడలుఁ బ్రాయ మండ్రు • మానవతీ
జిగిబిగువు లంతకంతకు, మిగులఁగఁ బొలుపొందుటకు ని • మిత్తముఁ జెపుమా.

వ. అనుటయు నవ్వనిత చిఱునవ్వుతోడ నాయనం జూచి. 48

లయగ్రాహి. ఏ నెఱుఁగ నేమియును ♦ దీనికి నిమిత్తము న♦నూనమమతామహిమ♦
చే నైనఁ దోఁచున్, లేనికొమరుందనము ♦ లేనిచెలువంబు నన ♦ నోనెలఁత
యీగతిన ♦ లేనియవి గావి, మ్మనిపస లీవెఱుఁగ ♦ వేని వినుపింతు విను ♦ దీనికి
నిమిత్త మది ♦ యేన యనుచున్ శా, లీనుఁడు సుగాత్రి దన♦పై నొరుఁగ వంచి
చెవి♦లో నొకటి యే మనుచు♦నో నగుచుఁ జెప్పెన్. 49

ఉ. చెప్పిన మోముఁ ద్రిప్పి కను♦చిత్రము నొందుచు నాథువక్త్రమున్
దప్పక చూచి యే మొకటి ♦ తన్ మును వేఁడిన సమ్మతించెఁ దా
నప్పలు కేమి సేయునొకో ♦ యాజగదంబ యిఁకన్ వినుం డదిన్
జెప్పెద నంచు మోము చెవిఁ ♦ జేరిచి యేమియొ చెప్పెఁ జెప్పినన్. 50

క. ఘనరోషుఁ డగుచు నతఁ డా, వనితయుఁ దో నరుగుదేర ♦ వడిఁ జని యాచే
ర్వనను శతతాళదఘ్నం, బను పేరన్ వెలసియున్న♦హ్రదమున నుఱికెన్. 51

క. పడఁతియు నాకుం గతి దన, యనుగుందామరలకాక ♦ యన్యము గలదే
విడిచెద నే తను ననుఁ దా, విడిచిన నని పాఱి యుఱికె♦ విభుఁ డుఱికినచోన్.

క. కను నెడ గావున నది యి, క్కడ వినఁబడ దేమొ నీటఁ ♦ గలవా రెల్లన్
వడి నేగి వలలచే న, మ్మను గిటు నటు నరసి యిపుడు ♦ మగిడిరి నగత్రోన్. 53

వ. ఏనును దిరిగి శాలీనుండు మున్ను చూపినచోటిపుస్తకంబుఁ బుచ్చుకొని వచ్చితి
నని చెప్పిన. 54

క. విని యావిప్రవరేణ్యుం, డనయంబును శోకవిస్మ♦యవిషాదములన్
మునుఁగుచు నాశుభదంపతులను జెంచెనె యకట యితరు♦ల కెఱుం గనుచున్.

చ. ఇవె శతతాళదఘ్న మను♦సార్థపునామముతోడ నుత్తమ
హ్రదములలోఁ బొగడ్తఁ గని♦నట్టిది యందును బడ్డవారికిం
బ్రదుకులె యంచుఁ దప్పదు పు♦రాకృత మెవ్వరి కైన నంచుఁ గొం
తదడవు గుందెనే నపుడు ♦ తద్ద్విజముఖ్యునిఁ జూచి యొయ్యనన్. 56

క. అనఘా యాశాలీనుం, డనఁగ సుగాత్రి యన నెవ్వ ♦ రాదంపతులన్
వినుతించెదు కనునుత్తము, లని తత్కథఁ జెప్పవలయు ♦ నంటి ననుటయున్.

క. ఆయనఘులచరితము గా, దే యీపుస్తకములోని♦దియు మాకు నిఁకన్
శ్రేయస్కర మది వినుటయుఁ, బోయెం దద్దర్శనంబు♦పుణ్యోత్సవముల్. 58

వ. అని యాబ్రహ్మచారి తెచ్చినపుస్తకంబుఁ బుచ్చుకొని శిరంబున మోపుకొని కన్ను
ల కద్దుకొని తిరుగ నతనిచేతిక యిచ్చి చదువు మనుటయు నతం డిట్లనుచుం
జదివె. 59

సీ. కాశ్మీరభూమికిఁ ♦ గర్ణిక యగుశార, దాపీఠమున శార♦దను భజించు
పూజారిబ్రాహ్మణు♦పుత్త్రి యొకర్తు సు, గాత్రి నాఁ బరఁగెడు♦కాంత గలదు
దానివరుండు శా♦లీనాహ్వయుం డిల్ల, టపుటల్లుఁ డత్తయిం♦టను వసించు

నాతండు దనకడ • కాకన్యఁ బ్రథమసం, గమవేళఁ గనుఁ నలం•కారకలితఁ
ఆ. జేసి యనిపి దాని• చెలు లింతటంతటఁ, బొంచి యుండఁ దద్వి•భూషణాది
మహిమఁ దలఁకిపట్టి • మదిని సంకోచించె, దరుణి యుండియుండి • తిరిగిపోవె.
ఉ. పోయినఁ దద్విధం బపుడు • బోంట్లు తదంబకుఁ జెప్పి భూమిలో
నేమెడ లేనిచంద మిది • యేమినిమిత్తమొ యంచు మంచిలేఁ
బ్రాయపువాఁడు గల్గె భళి•రా యితఁ డంచు నెపైన నేఁటికిన్
బోయెనొ కాక యెల్లి తమ•పోకలు చూడమ యంచు నవ్వినన్. 61
క. ఆయన వినఁ బ్రేలెదరు సుఁ, డీ యిట్లు గయాళులార • డిగవిడుతురు ల
జ్జాయుతులు సర్వమును దము, నేయెడ హాసాస్పదం బొ•కింత ప్రేరసినన్. 62
తే. అని పలికి రెండుమూఁడునా•ళ్లట్ల యనిపె, నల్లునొద్దకుఁ బుత్త్రిక•నపు డతఁడు
నాది నేభావమునఁ జూచె • నట్ల చూచె, వట్టి రాకపోక,లొనర్చె • వానిసతియు.
వ. అంత లజ్జావతికిఁ దజ్జననియనుమతిఁ బ్రియవయస్య లేకాంతంబున ని ట్లనిరి. 64
ఆ. పోలఁతి యాలిమగని•పొందుము లేమియుఁ, గలిగినట్టిచొప్పు • గానరాదు
మీ తెఱంగు చూడ • మేల్మేలు దంపతు, లిరువురును వివేకు • లేమి చెప్పు. 65
క. కాంతుఁ డుచితజ్ఞుఁ డైనను, గాంతకు సిగ్గువడఁ జెల్లుఁ • గాక కటకటా
కాంతుఁడు సిబ్బితికాఁ డై, కాంతయు న ట్లైన నెట్లు • కాఁపుర మింకన్. 66
ఆ. నలినవదన యెన్ని•నాళ్లైనఁ జిన్నకూఁ, తురవు గావు నీవు • తొడఁగి పతికిఁ
దగినసేవ సేయ • కగునె యూరక యుండ, నాతఁ డేమియు ననఁ•డనుచు నీవు.
క. మగవాఁడు భాగ్యవంతుఁడు, మగువకు నొప్పగునె యిట్లు • మానపుబిగి గ
ట్టిగఁ దాల్పఁ దనంతన యూ, డిగ మిటు నటు సేయ నతని•డెందము గరఁగున్.
క. గారామునఁ దోడ్తోడన, రా ర మ్మనఁ డనుచు మగుడి • రానేటికిఁ గ
ర్పూరంబుతోడిబాగా, లీగాదో యాకు మడిచి • యీరాదో చెలీ. 69
క. వెంగలివి గాక నీ వో, యంగన భోగములపంట•యామని యగునీ
బంగారువంటిప్రాయము, సంగతియే యకట రిత్త•శయ్యకు నొసఁగన్. 70
క. యౌవనము గలిగినప్పుడ, పూవుంబోఁడులకుఁ బతుల•భోగంబులు గా
కావిభవములకుఁ గొఱయే, యౌవనజాతాక్షి ప్రాయ • ముడిగిన వెనుకన్.
క. అన విని యాపెడమాటల, నను నేటికిఁ జంపెదరు వి•నక కైంపవు నా
కనిసిగ్గునఁ బలుకుచు నాఁ, డొనరించి చూచెను దదీయ•యుక్తుల తెఱఁగున్. 72
వ. చూచి యెంతను ఫలంబు గానక యాసుగాత్రి యాయన నింకేమి ప్రపంచంబుఁ
జేసిన నెఱయ నెడసిపోవుట దక్కఁ బ్రయోజనం బేమియు లేదు నాకును మాం
గళసూత్రం బీపాటిశుభస్థితి నుండుటయ పదివే లనుచు నెంచుకొనియు వేళ్లో
క్కలాగున నుండక యతనికి నాయురభివృద్ధికరంబు లని వివిధాలంకారంబు నె

స్వాపు నేమరక తాల్చుచుఁ దనతల్లి యతని నేమియు నిట్టట్టాడకుండం బ్రార్థింపు
చుండె నదియును దత్ప్రార్థనావశంబునఁ బెక్కుదివసంబు లెడనెడఁ గూఁతుచే
త నివారితదురాలాప యగుచు నోర్చి యోర్చి యంత నొక్కనాఁ డమ్మెలుం
గుఁబోఁడితోడ. 73

ఉ. ఇట్టినిరర్థు నొపుఁ గని ♦ మేము మనఁ బోయిన నీవు మిక్కిలిన్
దిట్టపుదు నాయనసంపదకు ♦ దిక్కగుచున్ మొగమొల్క నీ కిఁకన్
బుట్టునొ యంటిమే నితని ♦ పోఁడిమిఁ గంటిమె వట్టిగొడ్డుతా
కట్టితెఁ గెంత యున్న నినుఁ ♦ గాఁకయపెట్టుట వెళ్లఁగొట్టినన్. 74

ఉ. పూవులకోఁటకై న నటు ♦ వోయి విచారము చేసి రమ్మనం
గావలయుం గదా యనుచు ♦ గారవ మొప్పఁగ నట్లు పిల్చి ము
న్నావిధ కంప యంపుఁ గల ♦ యట్టిపనుల్ సకలంబుఁ జేయ నే
ర్పానహిలంగఁ దా నతని ♦ నంతటఁ గట్టడఁ జేసెఁ జేసినన్. 75

తే. దివిజనుత యైన శారదా ♦ దేవిపూజ, కుపకరించు కార్యం బిది ♦ యొప్ప ననుచు
నధిక మోదంబుతో నతఁ ♦ డాదరించి, సంతతంబు తదేకని ♦ ష్ఠతఁ దలిర్చె. 76

క. సమధికమధుమదగరిమా, సమచంచలచంచరీక ♦ సంచయసంచా
రమనోరమసుమనోరమ, సమరంగ నాపూఁవుఁదోఁట ♦ ననిశము బెంచెన్. 77

సీ. సరిరత్నవేళల ♦ సిరత్నుఁ బానుపా, దునకుఁ గాలువలు పొం ♦ దుగ సమర్చి
త్రిన్వటంబులతిఱఁ ♦ ద్రవ్వటంబులు నెట్టెఁ, దగినట్టికట్టు గు ♦ ద్దలి గడించి
యెరుపుఁ జల్లెడువేళ ♦ నెరుపుఁ జల్లుగ తాభి, మానుఁడై గంపలఁ ♦ దాన తెచ్చి
యుంట్లొత్తుపదనున ♦ నుంట్లొత్తు నెలమిఁ గా, న్పించు లేఁగొమ్మలు ♦ వంచి వంచి
తే. నాటినాఁటియుంగవలయుచో ♦ నారువోయుఁ, గొమ్మినాటంగఁదగు నెడఁ ♦ గొమ్మినాఁటు
నొకటికి విసువక యంతకం ♦ తకును హెచ్చు, సొంపుతోడను శాలీనుఁ ♦ డవిరతంబు.

లయగ్రాహి. అంగపరిఖేదము నెం ♦ చుంగ కతఁ డీగతిఁ గ ♦ డంగి తులసీవనముఁ ♦ జెం
గలువలుం గేఁ, దగులును జంపకము ♦ లుం గురువకంబులు ల ♦ వంగములు జా
నులును ♦ లుంగితతులుం గొ, జ్జంగులును మల్లెలును ♦ రంగములుఁ బాటలము ♦
లుం గదలికాచయముఁ ♦ దుంగతతులున్ నా, రంగములు నాదిగ ధ ♦ రం గలు
గునట్టిహృద ♦ యంగమబహుద్రుమకు ♦ పుంగములుఁ బెంచెన్. 79

చ. రవికిరణాళి కెంపును జొ ♦ రంగ నగోచర మైననీడచే
నవిరళపుష్పరేణుయుత ♦ మై పొలుపొందుమరందవృష్టిచే
సవముగొనంగఁ దద్వనస ♦ మృద్ధిఁ గనుంగొని యవ్వసుంధరా
దివిజకులప్రసూతుఁడు మ ♦ దిం బరితోషము నొంది యత్తఱిన్. 80

క. ఎంతయుఁ బ్రొద్దున లేచి ని, తాంతాచరితస్వజాతి ♦ ధర్ముఁ డగుచు ని
శ్చింతుఁ డయి గురుపరంపరఁ, జింతించి తమ త్రిజపము ♦ చేసి ముదముతోన్.

తే. నియమమునఁ బుష్పములు గోసి • నేర్పు మీఱఁ
బలు తెఱంగుల వింతవిం•తలుగ మాలి
కలను బొండులు కందుకం•బులు రచించి
బ్రహ్మయిల్లాలికిని సమ•ర్పణము సేయు. 82

వ. అప్పుడు సుగాత్రి పాతివ్రత్యధర్మనిష్ఠకతంబున. 83

తే. తల్లిమాటలచే నిట్లు • తనవిభుండు, తనువు బడలంగఁ బూఁదోఁట•పనులు సేయఁ
జూడనోర్వక తాను న•చ్చోటి కరిగి, తోడుపడియెద నని చూచు•వ్రీడనుడుగ.

వ. అప్పు డొకనాఁడు శాలీనుఁడు తోఁటకుం జని యుండ నాసమయంబున. 85

క. ధళధళమెఱుపులు మెఱయఁగఁ, బెళపెళనుఱుముచుఁ బెటిల్లు• పెకలునఁబిడుగుల్
నలుఁగడఁ బడ బెడిదపుధా, రలు గలబలువాన జలధ•రంబులు గురిసెన్. 86

చ. మిగుల జగంబు బెగ్గడిల • మించెఁ దదుద్ధతవృష్టి యద్భుతం
బగుచు ఘనాఘనౌఘసము•దగ్రనిరర్గళఘర్ఘరార్భటీ
లగనఘనోచ్ఛలజ్జలఝు•ళంఝుళనిర్ఝరజర్ఝరీభవ
న్నగవిగళచ్ఛిలాగణఘు•ణంఘుణఘోషణభీషణంబుగన్. 87

సీ. ఉదధిసమేతపీ•తోద్వాంతబాడబ, జ్వాలయితోగ్రశం•పాలతంబు
నిర్ఘాతరవసరం•ధ్రీకృతాజాండబ, హిర్జలభ్రమదధా•రోర్జితంబు
నిర్జాడ్యగర్జిత•స్ఫూర్జిఘూర్జజ్జిత, ప్రళయభైరవరట•త్పటహరవము
జంఝాప్రభంజన•జాతసంఘట్టన, పరిగళత్తారక•త్కారకగణము

తే. నగుచుఘనఘనాఘనసంఘ • మవ్విధమునఁ
బూని హోరారున బెడిదంపు•వాన గురియఁ
గరము భూనభోంతరము చీఁ•కట్లు గొనియె
నఖిలలోకంబు నుదకమ•యత్వ మొందె. [

క. అటమున్న మొగులు బలియుచుఁ, జిటిపోట మని పాటపాట•చినుకులు వ
చ్చుటయాదిగాఁగఁ దనపెని,మిటి దడియునో యని సుగాత్రి•మిగులవగపుఁ న.

చ. అపుడు మనంబులోన నన•యంబు పతిం దలపోసి యిట్టిఘో
రపుఁ బెనువాన నెట్లయితొ • ప్రాణవిభుండ యటంచు నీకఁ బా
పపుఁబువుఁదోఁటపాల్పైచటఁ • బ్రాప్తము లయ్యెనటంచు నెంతయుఁ
విపులతరార్తిఁ జేడ్పడుచు • నింగిఁ బొరింబొరిఁ దొంగి చూచుచున్. 90

క. ఓశారద యోపరమద, యాశాలిని యోమదంబ • యారసి మత్ప్రా
ణేశు నటు చూడుమీ నీ, వే శరణము గాని యేను • వేఱొం డెఱుఁగన్. 91

శా. ఈదేహంబునఁ బూర్వదేహములయం•దేసఁగ వ్రతధ్యానదా
నాదిప్రోద్భవ మేమి యేమి గలదా • యాపుణ్య మీవర్షపీ

వాదోషంబును మత్పతిం బొరయ కుండఁ గా మానుపుఁ గాత నే
నాదుం గాఁపుతఁ దన్ని మిత్తపతిపా•పాక్రాంతికిన్ బాత్రమున్. 92

వ. అని హృదయంబునఁ దమకులదైవతం బైనసరస్వతిం బ్రార్థించుచు నంతట ని లువం జాలక తద్వర్ష ఘోరతయుఁ గైకొనక యత్యంతసాహసంబునఁ దల్లియు నె ఱుఁగకుండ నిల్లువెడలి తనదుపాతివ్రత్యధర్మంబుచేత వృష్టిబాధఁ బొరయక తొ లఁగుచుండం బొలుపు వెల్లి యైనజలపూరంబు పాయ యిచ్చుచుఁ దెరువు విడువఁ బ్రాణవల్లభుం డున్నవనంబున కరిగి కడన యుండి పలికించి యప్పటియవ్వాతవ ర్షోపద్రవం బొక్కింతయు లేక యాత్మసంప్రార్థితబ్రాహ్మీప్రసాదవిశేషంబున నెప్పటియట్ల శుభవర్తనంబున నున్నతనభర్తను దదారామంబును జూచి నాత ల్లి యీసరస్వతీ నిభక్తవాత్సల్యచింత ప్రకటించితే యని తత్కారుణ్యంబునకు నుబ్బుచుఁ గ్రమ్మఱ గృహంబునకు వచ్చి తనవచ్చుటయుం బోవుటయు నెవ్వరికి నెఱుకపడనీక వ్రీడావశంబున నడఁగి మడఁగి యథాపూర్వస్థితిఁ బ్రవర్తిల్లుచుం డె నప్పు డప్పువ్వుఁదోఁట గాటంబుగాలివానచేత నేకీడునుం బొరయ కునికి జను లు వెఱఁగందుచుండి రాసుగాత్రియు మఱియు గొన్నిదినంబులు లజ్జపెంపున వల్లభుని యుపమపాట్ల కోర్చి యోర్చి. 93

ఉ. అంతట లజ్జ గ్రిందుపడ • నత్యధికంబుగ మించి మానసా
భ్యంతరపూర్ణ మైనపతి•భక్తికతంబునఁ దల్లిమాట యొ
క్కింతయుఁ దాను గైకొనక • యెప్పటియట్ల యలంకృతాంగి యై
యెంతయు నింపుతోడఁ జని•యేఁగెఁ బ్రియుఁ డున్నవనంబులోనికిన్. 94

క. చని యాతఁడు దా సలిపెడు, పనులకు నీయకొన కున్న • బలిమి నడంగెన్
పని సొమ్ము లెల్ల నొకమఱుఁ, గున నిడి పిరిసుట్టు సుట్టు•కొనినవలువతోన్. 95

సీ. కోరంపుఁజనుదోయి • త్రుళ్ళింతల నిడంగఁ, దగుచోట్లు గుద్దంటఁ • ద్రవ్వి త్రవ్వి
వేఁగైనపిఱుఁదు బ•ల్విడిఁ జలింపంగను, వడి నిట్టు నట్టును • నడచి నడచి
యపుసుతుంపురు చెక్కు•టద్దంబులను బర్వ, మళ్లకు మడవలు • మార్చి మార్చి
నసము లేదివియ • నకనకల్ గుడున నిం, పునఁ దగుమోఁపులు • మోసి మోసి

తే. చిఱుచెమటఁ జేర్చువింత క్రొ•మ్మెఱుఁగుతోడఁ
గోమరుమే నొప్ప సారెకుఁ • గొప్పు వదల
నేమిటికి నైనఁ దా మున్న • యేగి యేగి
యెల్లపనులు నొనర్చె నిం•పెసక మెసఁగ. 96

తే. పడఁతి సంభ్రమించుచు నిట్లు • పనులు సేయఁ
బిఱుఁదు పాలిండ్లు గొప్పుఁ గం•పించు టొప్పు
గనుఁగొనుచు నేఁచుకొనుగతిఁ • గాంతుమదిని
బెల్లుశరముల వైచె ద•ర్పించి మరుఁడు. 97

చ. అపు డతఁ డట్లు పేర్చుకుసు♦మాస్త్రనియుద్ధతి యోపలేక నె
త్తిపడుచ యెంతమాన్చిన నె♦ఱింగెడుదానవు గావు నీకుఁ దోఁ
టపనుల కెంతదూర మక♦టా యనుచుం దనయుత్తరీయవ
స్త్రపుమునికొంగునం దుడిచెఁ ♦ దన్వికపోలపుఘర్మబిందువుల్. 98

చ. తుడిచినఁ బోక మన్మథుని♦దుర్జనతామహిమన్ బొరింబొరిం
బడఁతి మెఱుంగుచెక్కిళులఁ♦ బర్విడుఘర్మము గాంచి యంత నా
బడలిక చూడలే కిడుమ♦పాట్లకుఁ జొచ్చి నలంగి తంచు నె
క్కుడుతమకంబుతోడఁ దల♦గ్రుచ్చి కవుంగిటఁ గూర్చె సత్రిజన్. 99

క. తదనంతరంబ మిక్కిలి, పొదిగొన్న చిగుళ్లజొంప♦మున సొంపగుపూఁ
బొదరింటికిఁ దార్చి సతిన్, మదనమహారాజ్యభోగ♦మహిమము దేర్చెన్. 100

తే. ఇట్లు దేర్చుచు సతి నతఁ♦ డపుడు విడక
కౌఁగిట బిగించె పైఁబయిఁ♦ గాముఁ డడర
నివి మిగులఁ గ్రొత్త లింటికి♦ నేగవలదె
యని ప్రియముఁ జెప్పి విడిపించు♦కొనియె సతియు. 101

క. విడిపించుకొని మఱుంగున, నిడినతనదుభూషణంబు♦ లెల్లను బ్రేమన్
దొడిగి గృహంబున కల్లన, నడచెఁ బతిచరిత్రభావ♦నల మనస మలరన్. 102

క. వసివాళ్లు వాడి యప్పుడు, వసంతసమయంపుటెండ♦వలనన్ నెఱవోఁ
గసుగందులు గందిన నవ,కుసుమలతికవోలె మిగులఁ♦ గోమలి యొప్పెన్. 103

వ. ఇవ్విధంబునఁ బతియనుగ్రహంబు వడసి భాసిల్లుసుగాత్రి గృహంబునకుఁ జనియె
నప్పు డప్పడంతిసఖులు ముఖవికాసాదులవలనం దన్మనోరథసిద్ధి యెఱింగి సరసా
లాపంబుల వినోదించుచుండిరి తల్లియుం బ్రమోదంబు నొందె నంత నాఁటిరా
సమయంబున నయ్యంబుజాక్షికిఁ దద్వయస్యలు కౌతుకాతిశయంబున నొప్పారున
ట్టు మిగుల నలంకరించి కేళికాభవనంబున నున్నతత్ప్రియునికడ కనిపి రప్పుడు.

సీ. గతిసంభ్రమంబునఁ♦ గరము బెడంకుచు, నకనకల్ గుడుచు నె♦న్నడుముసొబగుఁ
గుఱుమాపుదడిమంపుఁ♦గోకలోఁ దోఁచెడు,కంపమాననితంబ♦కాంతిసొంపు
బిగువుపయ్యెదలోనఁ♦ బిక్కటిల్లుచుఁ జాలఁ, ద్రుళ్లుచన్నుల సొంపు♦ముల్లసిలఁగ
చెమటచిత్తడిఁ జిట్టి♦ యమరు కస్తురిచుక్క, బొట్టుతోడిపసపు♦బొట్టుసిరియుఁ

తే. గునిసి సారెకు వడఁకెడు♦గొప్పకొప్పు
గలిగి యాకె దన్నొకటియు♦ సలుపనీక
తోడఁ బఱువులువాఱుచుఁ♦ దోఁటపనులు
సేయురూపు మదిన్ హత్తి♦ పాయ కునికి. 105

ఉ. అప్పటితద్విలేపనప♦టాభరణాదులవైభవోన్నతుల్
రెప్పలు విచ్చి చూడక చ♦రింపనియట్టిపరాకుచేతఁ దా

నెప్పటియట్ల యుండె నతఁ • డింటికడం దడ వుండి యుండి నా
యొప్పమి యేమి సంఘటిలె • నొక్కొ - యటంచు విషాద మొందఁగన్. 106

తే. గొలుదొలుత నట్లు సాధ్వసా • ద్భుతకరంబు
లగుచు మరుసుద్ది లేకుండ • నెగయ మీఁటి
పెక్కునాళ్లు తద్వాసన • బ్రిదులనీని
ఘనవిభూషాదు లవు డింపు • గామి యరుదె. 107

ఆ. తిరిగి యరుగఁ జూచి • యరిగి యే నెచట నె, వ్వారిదాన నచట • నూరక పడి
యుండ నైదెన మెద్ది • యొనరించె నది యగుఁ, గాక యనుచుఁ దలుపు • కడనయుండె.

ఉ. ఆలలితాంగి చాలఁ దడ • నచ్చట నమ్మెయి నుండి సాహసో
ద్వేలత నంతఁ జేరి కషుఁ • ద్రిమ్మటచే శ్రమ మొందినారు గాఁ
బోలును బోగునా నిదురఁ • బోయెద రే యని కప్పురంపుఁదాం
బూలముతావి భుగ్గు రని • ముంచుకొనం జెవిదండఁ బల్కనన్. 109

క. పైకొన్న పరాకున నతఁ, డేకోర్కిని వచ్చి తనియె • నింతియు వగతో
లోకమువారలు పతికడ, కేకోర్కిని వత్తు రనుచు • నొంతయుఁ బొలసెన్. 110

క. ఓనాయక యితరంబులు, పోని మ్మాపాటి వైన • బుద్ధి గలిగి నా
మానసములోనికోర్కుల, పూనిక యడిగితిరి లోక • పూజిత నైతిన్. 111

మ. అకటా యే మని దూఱుదాన మిము నాథా వేగుజా మయ్యెఁ బొం
దికగాఁ బాదము లొత్త ర మ్మనుట గా • నీ యొంటి యేమో కదా
నికటక్షోణికి నేగుదె మ్మనుట గా • నీ కొంత నెయ్యంపుఁబూ
నికతోఁ గన్నులు విచ్చి చూచుటయె కా • నీ లేద యొక్కింతయున్. 112

ఉ. నేఁ డలఁతోఁటలో నపుడు • నిబ్బర మైనమదీయభాగ్యముల్
బోఁడిమి యేమిపాకమునఁ • బొందెనో మీకృప యట్లు గాంచి పె
న్వాఁడిఁ దసర్చునాచనువు • నన్ మిము నెమ్మెయి నంటిఁ గాని యే
నాఁడును బుణ్యసాధ్వికి గుణం బిది గా దని నే నెఱుంగుదున్. 113

వ. అని పలికి యంతరంగంబున నంతకంతకుం బ్రబలుకంతుసంతాపంబున వంత నొం
దుచుఁ గొంత చింతించి. 114

క. రా వైనఁ గొంతమేల్ నా, రాయణ మీమనసుకంటె • రహి నీక నెపుడున్
మీయంతఁ గడ వెదరె యని, యాయంగన యతనిపాద • మల్లన పట్టెన్. 115

ఉ. పట్టి యొకింత యొత్తుచు నె • పాన్పుకడన్ వెసఁ గూరుచుండి హాఁ
బట్టున నొప్పునూరువుల • పై నిడి యొత్తి తదంఘ్రి యంతఁ జ
న్కట్టుపయిన్ ఘటించుచును • గన్నులు చేరుచుకొంచుఁ జెక్కిటన్
గట్టిగ నద్దుకొంచుఁ దన • గాటపుఁగూరిమిఁ దెల్పె మిక్కిలిన్. 116

క. ఎంపుఁ బరాకుశుగమికిన్, సందియ మందుచు ని దేమి♦చందమకో యం
చుం దన డెందము గొందల, మందఁగ నిందుముఖి యతని♦ నల్లన పలికెన్.

ఉ. చిత్తము వేఱొకర్తుపయిఁ ♦ జేర్చి మరల్పఁగ నేర కేమొ మీ
రత్తరళాక్షిఁ దెచ్చుకొనుఁ ♦ డాయక నావశ మైనఁ బాపుఁ డేఁ
దెత్తు నవశ్యమున్ మఱియు ♦ దేవరకుం బలె నవ్వధూటికిం
దొత్తగుచున్ బనుల్ సలుపు♦దున్ నిజ మాడెద దైవసాక్షిగన్. 118

క. తుదఁ జిక్కులేల మీమది, కొద దీఱినఁ జాలు నమ్ము♦కొనవలసిన వ
చ్చెద నమ్ముకొనుఁడు నన్నో, హృదయేశ్వర యేమిచింత ♦ యిది చెల్వఁదగున్. 120

వ. అని యిట్లు పలుకుచుం బాదసంవాహన సేవలు సలుపుచుండ.

చ. అది యొకయించుకైన నర♦యంగ నెఱుంగక యాతఁ డత్తఱిన్
మదిఁ గడు నాఁటి యున్న ప్రథ♦మంపుఁ దదాకృతియొప్పిదంబు లా
చెదరినవన్నెయాపనులు ♦ సేయుఘనత్వర యావినీతి యా
పదిలపుఁ బ్రేమ యారతుల♦భంగులు చాల విరాళి గొల్పఁగన్. 121

క. ఆసతియును దత్పదయుగ, ళీసంవాహనము విసువు ♦ లేక సలుపుచున్
భాసురపాతివ్రత్యగు, ణాసక్తిఁ దదన్య మెన్న ♦ కన్నిశి గడపెన్. 122

తే. అంతఁ దొలునాఁటియట్ల య♦త్యాదరమునఁ
బోయి పూఁదోఁటఁ బను లెల్లఁ ♦ జేయుచుఁ బతి
మన్ననలు గాంచి యొంచెఁ ద♦న్మతికి నట్టి
సొంపులే గాని భూషణా ♦ లింపుగామి. 123

ఆ. ఎంచి దినము నట్ల♦ యేగి యాఁతోఁటలో, నట్టి పనులు సేసి ♦ ప్రాణవిభుని
నట్లు నిష్టరతుల ♦ నలరించెఁ దద్విధం, బంత నంతయును ద♦దంబ యెఱిఁగి. 124

వ. ఎఱిఁగి కూఁతుతో నేకతంబున నున్నవేళ నిట్లనియె. 125

ఉ. అమ్మ సరస్వతీవరమ♦హత్త్వమునన్ జనియించి తీవు నా
కిమ్ముగ సర్వధర్మములు ♦ నీవ యెఱుంగుదు వంశ మెల్లఁ బూ
తమ్మగు నీదుచర్య నని ♦ ధాతపడంతియె యానతిచ్చె స్వ
ప్నమ్మున వచ్చి తావకగు♦ణంబులు చూచిన నట్ల గట్టిగన్. 126

క. పెనిమిటి దేశాంతరి యై, చనినన్ భవదీయ మైన♦సంతతి నాము
ష్మిక కయ్యెడు ననుచును ద, జ్జననంబున కెదురుచూతు ♦ సతతము నాత్మన్.

సీ. ఆయాశ విఫల మై♦ పోయెనో యనియెడు, బుద్ధిని జేసి యో♦పుత్త్రి యేను
నీపతి నిటమున్ను ♦ నిన్నుఁ జేపట్టక, యుండుకాలంబున ♦ నోర్వలేక
విసివి యే మాడిన ♦ విని సహింపక నీవు, నన్నుఁ గోపించుచం♦దంబు దలఁచి
నిలఁ బతివ్రతలలో ♦ నిలువు గలయట్టి, తల్లివి కొంద వాకిం♦తయును లేదు

తే. చిన్ననాఁడును బ్రియు నొక • చిన్నమంత
నూట యాడిన విని తాప • మగ్న వగుదు
తద్గుణము లెవ్వ రేపాటి • దడవిన విని
యలరు దొంగడొరుఁ బఱిపి నె • చ్చెలులు నగఁగ. 128

సీ. మఱచి తప్పియు నన్య • మహిమ విమర్శింపఁ, జూడ వీ వన్యుని • సొబగు వేడ్కఁ
బతిభక్తియందుఁ గీ • డ్పడ నీవు వేఁడుదు, తత్పుష్టి యే దైవ • తంబు గనిన
నధిపుఁడు హర్షింప • హర్షింతు చింతింపఁ, జింతింతు చిక్కినఁ • జిక్కు చెపుదు
గనుఁ జన విచ్చినన్ • గర్వింపనీక యుం, డిన భేద మొందవు • డెందమునను

ఆ. నిందుఁగడవరీతి • నుందు చెపుడును గం, భీరతరుఁ గలంగి • చేరనీక
పతిప్రవాసవేళఁ • బాటించుకొనవు నె, మ్మేన గరగరికలు • మెఱుఁగుఁబోఁడి.

క. రాత్రిరిపగల్లు దృఢ నే, వాతాత్పర్యమున నున్న • వార ల టుండన్
స్త్రీతోడ మాటలాడుం, బాతివ్రత్యమునఁ గాదె • భారతి కృపతోన్. 130

క. ఓతల్లి కొదన యొక్కటి, నాతలఁపునఁ దోఁచినది వి • నన్ వలయు గుణా
న్వితుఁడు గానిసుతుఁడు ప్ర, సూతుం డగు నఁట యకాల • సురతక్రియలన్. 131

ఉ. నాఁటికి నేఁటికి న్బెనఘుట • నంబుననో నిను నెల్ల కెంతయున్
గాటపుఁ గోపమున్ బెనుపఁ • గాఁ దను నెమ్మొయి నంటిఁ గాక పూఁ
దోఁటకు జీతగాఁడు మన • తొల్లిటివారలు లేరె నీవిభుం
డేటికిఁ బోనఁగావలయు • నీ వటు పోవఁగ నేల కూఁతురా. 132

క. ధవళాక్షి నయసునఁ బి, న్నవు గాని వివేకగుణము • నన్ మిక్కిలి పె
ద్దవు నీకుం దెలియనియ, ట్టివిధినిషేధమ్ము లెక్క • డివి తలపోయన్. 133

వ. అని పలికిన మొలకనగువు మొగంబున నిగురొత్తఁ దల్లిం జూచి సుగాత్రి యి
ట్లనియె. 134

చ. సరుసకు నెద్దియుం బది ను • వర్తన గాఁగఁ దదప్రియం బన
చ్చరితము గాఁగ నెన్నుదు ని • సర్గము నా కిది మానరాద యీ
శ్వరుఁడును వేదమున్ గురుఁడు • సర్వము భర్తయ యేఁ దదాజ్ఞ ను
స్థిరమతిఁ జేయుచున్ విధిని • షేధము లెవ్వియుఁ గైకొనం దుదిన్. 135

క. విను మొయ్యదియు నిషిద్ధం, బని విడుచుట లేను విహిత • మని సేయుట లే
దనుమానింపక యెద్దియుఁ, బెనిమిటి యొల్లనిది విడుతుఁ • బ్రియ మొనరింతున్.

సీ. అని తల్లితోడ ని • ట్లాయింతి పలుకఁ ద, త్పతిభక్తిమహిమ కెం • తయును మెచ్చి
వాణి ప్రత్యక్షమై • వాత్సల్యమున మిక్కి, లిని గారవించి త • జ్జననిఁ జూచి
యీసాధ్వివర్తన • కిట్టట్టు వంకలు, దిద్దఁ జూడకుము సు • స్థిరత నొప్పు
పతిభక్తిచే నిజ • పాపంబ కాదు నీ, యుభయవంశములపా • పోత్కరములు

తే. నెఱియ నిర్ధూతములుగ ని • న్నెలఁత చేసె, నిదియ కా దింక నిమ్మీఁద • నీసతికథ

వెలయు మత్ప్రీతికరముఁ బ • విత్రము నయి, నేన వెలయించుదాన నం • చానతిచ్చె.

క. అని యిట్లు చదివి పుస్తక, మును గట్టిక వటువు విప్ర • పుంగవుఁడు నసుఁ
గనుఁగొని యిదిగో నయ్యా, యనఘము వారలచరిత్ర • మని యిట్లనియెన్.

వ. ఆసుగాత్రీశాలీనులయందు నరవిందభవునికాంత కెంతదయయో యెఱుంగము నాకు నద్దేవియ కలలోన వచ్చి యీపుస్తకంబు నిత్యంబును బ్రాతఃకాలంబునం జదువుకొమ్ము మని యిచ్చె మఱియు నక్షీటం జదువ వ్రాయ నేర్చినవారి కెల్ల నా రాత్రియంద యట్ల యిచ్చినది యందఱు నిది యొండొరులతోడఁ జెప్పుకొని వెఱఁగుపడిరి నిన్న నే నాపుణ్యదంపతులసందర్శనంబుకొఱకుఁ దత్కుసుమోద్యానంబులో వారలచేతం బ్రత్యుత్థానాసనార్ఘ్యపాద్యాదివిధుల నుపచరితుండనగుచు నచ్చట నీపుస్తకంబు మఱచి వచ్చి నేఁడు రేపకడఁ జదువంబోయి తలంచుకొని యది దెచ్చుటకుం బంపిన నిట్టిఘోరంపువార్త వచ్చె నని వెండియు నయ్యుత్తములహ్రదపాతంబునకుఁ బెక్కులాగుల వగచె నేను నాయధ్యాపకుని వీడుకొని యప్పటికి నప్పురంబు తత్ప్రసంగాకులంబగుట యరసి నావిద్య నెఱయరసి చూచుట కిది సమయంబుగా దని నాగలోకంబున కరిగి యంతఁ గొంతకాలంబునకు సంగీతవిద్య సవిశేషంబుగా నభ్యసింప వేడ్కపుట్టిన నారదమహామునిం గొలిచి తిరుగ దొరకొంటి నని చెప్పి మణికంధరుం డాకలభాషిణి యట్లు శాలీనుని చిత్తంబు జానపదత్వముగ్ధత్వదోషంబునం జేసి మున్నత్యంతాపూర్వవస్త్రవిభూషణాద్యాడంబరంబునం దలంకి తదలంకృతపత్నీరూపంబునకు నెఱయ గొలుపకుండుటయు వెనుకఁ దోఁటపనుల నాకులితం బైనయత్తన్వివిచ్ఛిత్తివిలసితాకారంబున హత్తి యితరంబు నెఱుంగమి భవదీయవృత్తంబునకు దృష్టాంతంబు లని పలికి సుముఖాసత్తిం జూచి. 139

తే. నీకులస్థానవార్త గ • ణించి చూడ
నాసుగాత్రిచరిత్రంబు • నంతవట్టు
నీ వెఱుఁగ కున్కి యె ట్లన్న • నేల యెఱుఁగ
నాసుగాత్రిన యే నని • యాకె నగియె 140

క. అమ్మాటకు వా రందఱు, నెమ్మనములఁ జోద్య మంది • నీ వా సతి వే
నెమ్మెయిఁ బ్రతికితి వేమిక, తమ్ముల నిమ్మాఱుపేరు • దాలిచి తనుడున్. 141

సీ. శతతాళదఘ్నసం • జ్ఞితమైనయట్టిపె, న్మడువున నేనట్టు • వడియెడుతఱి
మత్పతిపాదప • ద్మము లాత్మలోనఁ ది, రంబుగా నిడితద • న్యం బెఱుఁగక [ప్రేక
మునుఁగుచో నడుమఁ గో • ర్మోసలి మ్రింగెనది మ్రింగినవెన్క నటిగించు • కొనఁగ
మఱునాఁడు తత్తీర • మహిఁ బడి పొరలుచు, వెడలఁ గ్రాసినది య • వ్వేళయందు

తే. నచట నున్నవా రిది చెప్పి • రంత నేను
నెల్లజనులును వెఱఁ గంద • నింటి కేగి

వాణికిని మ్రొక్కుకొనుచుంటి ♦ వదల కెపుడు
పతి దిరుగఁ గూర్ప నింక నీ♦భార మనుచు. 142

సీ. దేవి నాలీలఁ బ్రా♦ర్థింపుచుండఁగ వచ్చె, నరలు నా కప్పుడె ♦ నాథుసేవ
యెక్కడి దీవాణి ♦ యెటు సేసె నట్లుగా, నిమ్మది యని విరా♦గమ్ము పొడమ
వేదాంతశాస్త్రకో♦విదులగోష్ఠిని గొంత, యోగశాస్త్రజ్ఞుల♦యొద్దఁ గొంత
ప్రొద్దుపుచ్చుచు యోగ♦ములకు సంగము లైన, యాసనాదులకు స♦మర్థ మైన
తే. ప్రాయ ముడివోవుటకు వెతఁ♦బడుచు నూటి
నా కపుడు సుముఖాసక్తి♦నామ మొదవె
సుముఖులను శాస్త్రవిదులు ని♦త్యమును దత్స
మీపవర్తన గలిగి యే ♦ మెలఁగుచునికి. 143

తే. అట్టిపేరఁ బ్రసిద్ధ నై ♦ యంతలోనఁ, దల్లితగు లూడఁ దీర్థయా♦త్రగ ధరిత్రిఁ
గ్రుమ్మరుచుఁ బదనిద్దేవి♦గుణములువిని, యిచటఁ జేరితిఁ గడమమీ♦రెఱిఁగినదియ.

క. అమ్మాడ్కిని బాతివ్ర, త్యమ్మున నుతి గనియు నిట్టి♦దశ నొందితి నేఁ
గ్రమ్మఱఁ బ్రతికి యొకింతయు, సమ్మదముగనఁ గాంతుఁ జేమి♦యయ్యెనొ యెఱుఁగన్.

మ. అనుచున్ గ్రాహము మ్రింగి యుండ మరునాఁ ♦ డాలీల నక్లిష్టమూ
ర్తని రా నేర్చిన నియసంకుచితపా♦తివ్రత్యమో యుత్తమాం
గన సినాథుని బ్రోవకున్న పెఱశం♦కల్ మాను ప్రాపించె దా
తసపొంసుం దుద నాతఁ డే సని మణి♦స్తంభుండు నూపెం దనున్. 146

సీ. చూపు నేఁ బ్రదికిన♦చో నెప్పెల్ల విను మట్లు, నీమాటఁ గడు నల్గి ♦ యేమికర్మ
వశతనో యాయల్క♦నడి యాఁపలేక నే, గోద్ధతిఁ జని నీట ♦ మునుకితిఁ గద
యోూవన్క నొక్కించు♦కంతసేపునకు జ, లస్తంభవిద్యావి♦లాసగుప్తు
నొకసిద్ధునింటిలో ♦ నున్నట్లు యున్నను, హాత్తుఁ దేజోపిధూ♦తాంధకారుఁ
తే. జేరితిం జేరి యటమున్ను ♦ దూరపాత
సంభవం బైనయప్పరి♦శ్రాంతిచేతఁ
బ్రక్క లెగయుంగ రోఁజుచు ♦ నొక్కక్షణము
నిలిచి కనుఁగొంటని సమాధి♦నిష్ఠు నతని. 147

తే. అంతఁ గనువిచ్చి చూచె న♦న్నాతఁ డేను, బ్రణుతిచేసితిఁ జేసి త♦త్ప్రణుతిసరణి
నెంబడిని జెప్పితిని నాదు♦వృత్తమతఁడు, నింతకోపివే యనుచు నొ♦క్కింత నవ్వె.

క. ఇది మిక్కిలి యేకాంతపు, పద మని యిట్లున్న వాఁడఁ ♦ బదుల నునుపఁ గూ
డదు క్షణమునందు నని మ, ద్వదనము దెస యంతఁ జూచి ♦ దాక్షిణ్యమునన్.

సీ. నాఁడెల్లఁ దనయొద్ద♦ననునుంచుకొనినాఁడు, గురుభక్తితెఱఁగుఁ గ♦న్గొనుచు నలరి
నాకు వయఃస్తంభ♦నపుమణి యొకటియుఁ, దా నెక్కసింగంపుఁ♦దత్తడియును

దద్వశీకరణౌష♦ధజ్ఞానమును వాద, విద్యయు నిచ్చెలు ♦ వేడ్క నిచ్చి
పొమ్మని యనిపిన♦ప్పుడు గాదె యీపట్టె, మెవ్వరి వ్రేయంగ ♦ నెత్తఁజాలను
తే. వారిఁ జంపును దుద ననువాక్యమునకుఁ
గడు నలరి మ్రొక్కి యతనియా♦కర్ణనమున
నటకు మును వచ్చినట్టిసిం♦హంబు నెక్కి
మడమ మొక్కింత దాఁకించు♦మాత్రలోన. 15
శా. గంభీరధ్వనిమైఁ బడిన్ వెడలి యా♦కాశంబునం బోలు నా
కుంభిద్వేషిని మెచ్చి యెన్నిగల వీ♦క్షోణిన్ విచిత్రంబు లా
శుంభద్వస్తువు లెల్లఁ జూతు నని పో♦చున్ వేడ్క నుండిన్ భయ
స్తంభంబున్ మణిచేతఁ గాంచుట మణి♦స్తంభుండు నా నొప్పుచున్. 15
ఆ. అతివ నాదుగురువు ♦ లంగీకరించిన, యట్టిది యని మిగుల ♦ నాదరమున
నేను నాఁడుమొదలు♦గా నిట్టిసిద్ధవే, షమున వలయుచోట్ల ♦ సంచరింతు. 15
క. ఆవేడ్కలతమి నెప్పుడు, నీవిధమె తలంప నంత ♦ సెప్ప నెలుఁగు ది
చ్చో వచ్చియున్న తెలుఁగులు, నావుడు నవ్వారిజాక్షి ♦ నగి యిట్లనియెన్. 15
స్రగ్ధర. ఆశాలీనుండ వీవే ♦ యగుట గలిగ నా♦యల్లనాఁ డంత క్రోధా
వేశం బేతేర నీ వే♦వికటపు బలుకుల్ ♦ వింటి నాచేతఁ గర్ణా
భ్యాసంబుం జేరి చెప్పన్ ♦ బ్రథమమున నయః♦ప్రస్తుతుల్ చేసి గూఢా
బై శోభిల్లంగ నీ వే♦ మని పలికితి మా ♦ కాసతి మ్మాతనప్పున్. 15
సీ. అని కలభాషిణిఁ ♦ గనుఁగొని నీ విటు, రమ్ము నీ కారహ♦స్యమ్ము మును నీవు
చెప్పి తార్కాణగాఁ ♦ జెప్పింపఁ దగు మఱి, యాఁయనచె నని ♦ యుప్పతిల
చెవిలోనఁ జెప్పంగఁ ♦ జేరి యోహో యది, గాదు పాయ నుత ♦ గల్గ
దూరశ్రవణశక్తి ♦ తోడ్తోడ వినియెడు, నటుగాన వ్రాసి నీ ♦ కను
తే. ననిన దూరదృష్టిని గను ♦ నదియుఁ గూడ
దనుచు మణికంధరునిఁ జూచి ♦ వినుము నీవు
మును పతనిచేతఁ జెప్పించు♦కొనుతదర్థ
మంత నేఁ జెప్పెదను గాని ♦ యనుడు నతఁడు. 15
వ. అమ్మణిస్తంభుని నేకాంతంబునకుం దోడ్కొనిపోయి యతనిచేతఁ
త్రోక్కపకారగణంబును నట మునుపటిరహస్యవాక్యంబులను జెప్పించి
సుముఖాసత్తిం జూచి యింక నీ వేమని చెప్పెదో చెప్పు మనుటయు న
మణి యిట్లని చెప్పె నట్లు శాలీనుండు మఱువునం బఱుటకు మునువు నా
నేకాంతంబున నుండి ప్రసంగవశంబున. 15
క. అమృతము సేవించితివో, రమణీ యే మైన సిద్ధ♦రస మబ్బెనొకో
కొమరుం బ్రాయముమిక్కిలి, కొమరొందెడు మిగులఁ గ్రొత్త♦క్రొత్తగ నెలమిన్

క. మగవానికంటె మునుపుగ, మగువ కెడలుఁ బ్రాయ మండ్రు ♦ మానవతీ నీ
జిగిబిగువు లంతకంతకు, మిగులఁగఁ బాలు పొందుటకు ని♦మిత్తముఁ జెపుమా.

క. అని యడిగిన నే నెయ్యది, యు నిమిత్తం బెఱుఁగ ననుడు ♦ నూరక యి ట్లం
టిని గాని యేన చెప్పెద, విను మని మొగము చెవిఁ జేర్చి ♦ విభుఁ డిట్లనియెన్.

చ. అనిశము నీద యౌవనశు♦భాకృతిఁ గౌఁగిటఁ జేర్చువేడుకన్
దనియమిఁ జేసి వేఁడితిని ♦ దక్కక నీకును గర్భ మెన్నఁడున్
జనితము కాక యుండ నల♦శారదఁ బూజ యొనర్చువేళ వా
రనికృప నట్టు లిచ్చితి వ♦రం బని యాయమ పల్కె నత్తఱిన్. 160

క. దానన సుమ్మీ నానె, మ్మేనన్ సౌందర్యగుణస♦మృద్ధి దలిర్పం
గా నవయౌవన మెప్పుడు, గానఁబడుట యనుడు నేను ♦ గడు వెఱఁగొందన్. 161

తే. నాదుసంగంబునన నీకు ♦ నందనుండు, గలుగువర మిచ్చె నాకున♦న్నలు వసతియు
నేన వేఁడిన నొక్కనాఁ♦డిదియు నదియు, నొనరు టెట్లకో యట్లన♦య్యనఘుఁతోడ.

క. నావుడు నాయిష్టమునకు, నీవు విరుద్ధముగ వరము ♦ ని ట్లడిగితె య
ద్దేవి నని మర్దమక్రో, ధావిలమతిఁ జని యతండు ♦ హ్రదమున నుఱికెన్. 163

క. అని చెప్పుటయు మణిస్తం, భునిమాటయు నదియు నైక్య♦మున శోభిల్లన్
విని మణికంధరుఁ డోహో, నిని సందియపడకు మితఁడ ♦ నీవిభుఁ డనియెన్. 164

సీ. ఆవధూటియును స♦ద్యఃకందళత్త్రపా, లంకృతం బగుసద్వి♦లాస మమతఁ
బతిఁ జూచి సంతోష♦భయభక్తివిసయంబు, లుదయింపఁ దగురీతి ♦ నుపచరించి
యిందాఁక నెఱుఁగ కే♦నేమియంటినొమిమ్ము, ననుచుఁ గన్నీళ్లురాఁ♦నడఁచుకొనుచు
నడపుల మాటల ♦ నగవులమీయందుఁ, దొంటికైవడిఁ గొంత ♦ దోఁచుచున్న
తే. వసుధ మానిసిఁ బోల మా♦నుసులు లేరె
యనుచు నుండుదు భాగ్య మ♦ట్లునికిఁ జేసి
యిప్పు డీయన్న చే ఫలి♦యించె నదియు
సజ్జనులగోష్ఠి యిహపర♦సాధకంబు. 165

క. అని మణికంధరుఁ గనుఁగొని, వినుచుండుదు మునుపు నిన్ను ♦ వేమఱు నిచ్చో
టన దూరశ్రవణబలం, బున నీయన నీదుగాన♦మున్ విని పొగడన్. 166

శా. గంధర్వుండవు జాతి యెంచఁగ శుభా♦కారంబు చంద్రత్రపా
సంధానక్షమ మద్వితీయుఁడ విఁకన్ ♦ సంగీతసాహిత్యధౌ
రంధర్యం బరయం దపస్వి వసుర♦ప్రద్వేషిభక్తుండవున్
బంధం బొక్కటి గల్గె శాప మనఁగా ♦ నాయన్న నీకుం దుదన్. 167

తే. అనినఁ దచ్ఛాపగతి కాత్మ♦యందు వగపు
దనరఁ గలభాషిణి మణికం♦ధరుని జూచి

మును కళాపూర్ణకథ నీవు ♦ వినవె ధనదు
పట్టిచే సంత యశ్లీల ♦ తిట్టువడితి. 16

చ. అన నతఁ డెందు నే నెఱిఁగి ♦ నట్టిది గాదని నీకు నెచ్చటన్
వినఁబడి యున్కొనో యది వి♦వేకము సేయఁగ లేక పల్కెఁ ద
ట్లనుడు మదిం దలంచుకొని ♦ యా నవు నీ వెడ గాఁగఁ బోయి యి
టి నిజము తత్ప్రసంగము ఘ♦టిల్లినయప్పుడు పల్కె యత్తఱిన్. 16

సీ. నారదుప్రథమసం♦దర్శనం బైనట్టి, నాఁడు తత్కథఁ బ్ర♦శ్నప్రసంగి
మే తెంచినవిధంబు ♦ నాతపస్వియు నపూ, ర్వం బిది యని యన్న♦తి బు నా
భూతభవద్భావి♦భువనవస్తువు లెల్ల, నిజయోగదృష్టిచే ♦ నసుగ కాంచు
తన కది చెప్పరా♦దని పల్కుటయుఁ జెప్ప, రాకయుండుటయుఁ గా♦రణము గాఁ
తే. నతఁడు దెల్పిన బహుసంప♦దాదిఫలము
దాను వినినంతవట్టొకం♦తయును నీడఁ
బూస గ్రుచ్చినరీతి నా♦పువ్వుఁబోఁడి
చెప్పినది విని వార ల♦చ్చెరువు నంద. 17

వ. అప్పుడు. 17

క. మళయాళపుబ్రాహ్మణుఁ డొకఁ, డలఘువ్రతనామధేయుఁ ♦ డెచటికేని సు
త్కలనాకాముఁడు జపవిధి, తలఁపున నేతెంచి వినియెఁ ♦ దత్కథవిధమున్. 17

సీ. వినియా కళాపూర్ణుఁ♦డనఁ బుట్టెఁ ఘనుఁ డొక, త్కథయంతయును వినఁ♦గలుగు నృపుఁడు
సంపదర్థంబున ♦ జపము చేసిన నయ్య, పూర్వపుకథ విను♦పుణ్య మబ్బు
నది వినునట్టిభా♦గ్యంబు సాధించినఁ, దన్మహత్త్వంబుచే♦తను సను
భోగవైభవమాత్ర♦ములుగాక దీర్ఘాయు, వును బుత్త్రపౌత్త్రాది♦ఘనవిభవము
తే. గలుగునఁట కడు మంచిమా♦ర్గంబు దొరికెఁ
దత్కథాశ్రవణార్థ మీ♦తల్లి నే బ్ర
సన్నఁ గావింతు ననుచుఁ దా ♦ సలుపఁ దొడఁగె
మహిత మగుభువనేశ్వరీ♦మంత్రజపము. 17

క. మనమునఁ గలభాషిణియున్, దనశాపముఁ దలఁచుకొని నృ♦థావాహిని చ్చోఁ
జనఁబడునో తడసిన నం, చును సిద్ధుని నతనివాలుఁ ♦ జూచి ఘనధృతిన్. 17

క. ఏల యిఁకఁ దడయ నీబలు, వాలు నియమమునకుఁ ద్రిదివ♦వారాంగనయా
భీలపుశాపమునకు నను, కూలంబుగ నడచి చేర్చు♦కొను రాజ్యంబున్. 17

సీ. ఆమణిస్తంభుఁ డా♦యకఁ జూచి యీసుము, ఖాసత్తి యో హరి♦ణాక్షి తొలు
నేను నీపైఁ గత్తి ♦ యెత్తిన నిన్ను వేఁ, యక యుండ నీజగ♦దంబ మీఁది
యాన వెట్టదె యటు♦గాన నే వెఱతు నీ, పయిఁ దెగ మునుపటి♦పాట్లు చాలు
నని మణికంధరుం ♦ గనుఁగొనినాడు వా, లొసఁగవె గొని యీపు♦యోరుహాక్షి

తే. చెప్పినట్లు చేసి • చేకొను మత్యంత, విపుల మైనరాజ్య•విభవలక్ష్మి
ననుచుఁ బలికె నతని•వనితయు నోమణి, కంధర యిది మంచి•కార్య మనియె.

వ. అనిన నతం డతనితోడ వెండియు నిట్లను నలకూబరుశాపానుభవంబునకుం గాచుకొనియున్నవానికి నీదుష్కర్మంబున సాధించినరాజ్యవైభవం బేమికీర్తిసుకృతంబులకు సాధకంబు నయ్యెడు నని చింతింపవల దనివార్యం బైనశాపానుభవంబు పరోపకారంబు నెక్కింప నుద్యోగించి తనయంతనచేరి యత్యంత ప్రార్థనంబు చేయుచున్నయిన్నెలంతచేత మహాదేవికి సంతర్పణము సేయుట దుష్కర్మం బనరాదు కావున నప్పడంతి చెప్పినచొప్పున నడపు మని యత్తెఱంగున మఱియుఁ బెక్కుప్రకారంబుల నొడంబఱచిన నెట్టకేలకు నాదయాళుం డియ్యకొని నియమపూర్వకంబుగా నవ్విధికిఁ గడంగెఁ గలభాషిణియు మణిస్తంభునకుఁ దదంగనకుం బ్రణామంబు చేసి కన్నీళ్లు గ్రుక్కుకొనుచు నిక్కలంకపాటు తక్కనభయంబునకుఁ గాదునుండు మిమ్ము నెప్పుడు గురుభావన నారాధింపుచుండ లేమికిం గాని యనుటయును సుముఖాసత్తియు నోయమ్మ మననెమ్మనంబులనూర్మి యింతటన పోయెనే మీఁదటనైన నీపతియు నీవుఁ గోరినట్లు మమ్ము గురుభావంబు నమపుకొనియెద రనినఁ గలభాషిణి పునఃపునఃప్రణామంబు లాచరించి ముకుళితకరకమల యగుచు నిట్లనియె. 177

శా. పూతం బైనమదీయపుణ్యయుగ మో•పుణ్యాంపుటిల్లాల నీ
పాతివ్రత్యముచందముల్ విన మదిన్ • భావింపఁగా నెట్టిదు
ర్నీతిప్రక్రియవారి కైనఁ గృపతో • నీవచ్చినం గల్గుఁ ద
త్పాతివ్రత్యము నాకు మీఁద నయినం • బ్రాపింప దీవింపవే. 178

క. నావుడుఁ బరమపతివ్రత, వై వెలయుము రాజ్యవైభ•వానుభవం బెం
తే వర్ధిల్లఁగ నలరుచుఁ, బ్రోవుండు మముబోంట్ల నీవి•భుండును నీవున్. 179

ఉ. అట్టిటు చంచలింపకు దృ•ఢాత్మత నుండు మ టంచు నిప్పడే
మిట్టివి నీకుఁ దెల్పునవి • యెయ్యవి పెండ్లికిఁ బోవునట్లు గ
న్పట్టుచు నున్నదాన వతి•భవ్యవికాసము నుబ్బఁ జూడ నిక్
గట్టిగ నెన్న దేవతవు • గాక నరాంగనవే మృగేక్షణా. 180

చ. అని తనుఁ బల్కునజ్జలరు•హాక్షిని వీడ్కొని సిద్ధవర్త్రిమున్
గనుఁగొని నన్ను నంపితిరె • ఖడ్గము నిచ్చెదరే యటంచు నా
తనిబలుకత్తిఁ బుచ్చుకొని • తా మణికంధరుచేతి కిచ్చి యో
గ్యనియమ గంధమాల్యవతి • యై కలభాషిణి నిర్విశంకతోన్. 181

క. తగ నాశక్తికి నభిముఖి, యగుచుం బద్ధాసనస్థ • యై కూర్చుండెన్
మొగ మెంతయు వికసింపఁగ, బిగి వదలక పొదలు మదిగ•భీరత మెఱయన్.

ఉ. కాంత యనంతరంబ మణికంధరుఁ గన్గొని నీ విరక్తి విచి
శ్చింతత దేవి కర్పణము సేయుము కొంకక దద్గరిల్ల కొ
క్కింతయు శంక లేక మెఱయింపుము చూచెద నుస్థత[illegible]
త్సంతతికంఠఖండనవిచక్షణదక్షిణబాహుశౌర్యమున్. 183

క. సమరంబున నెదిరించిన, సమదాహితవీరవరులఁ జక్క[illegible]
జము మీకు నిట్టియెడలన్, భ్రమయక చేమఱువకునికి [illegible]

క. అని తెలిపెడికలభాషిణి, మనసు తెలివి కరుదుపడుచు [illegible]
మని చెప్ప నెట్టకేలకుఁ, దనమది సాహ్కొల్పి నడ[illegible]. 185

వ. అప్పుడు మృగేంద్రవాహన యతని నుద్దేశించి యోమను[illegible]
లత్వంబునం జేసి యాబలిసమర్పణవిధానం బొనరించుక విల[illegible]
తివి గావున జన్మాంతరమాత్రవ్యవధానంబున [illegible]
హారాజ్యవైభవంబు లనుభవించెదు కలభాషిణియుఁ [illegible]
లేక మత్పరిణామతాత్పర్యధైర్యాదిగుణంబులచేతను [illegible]
మామకప్రసాదవిశేషంబునం జేసి యిపుడు నసన్నహి[illegible]
యు నై తనబంధుమిత్రాదుల నలరించు నని యానతిచ్చి [illegible]
దికి కనువిచ్చి నలుదిక్కులు పరికించి యప్పుడు చా[illegible]
శవాటిభూషణాయమానస్వభవనారామభూమి నైన యు[illegible]
దుచు నిది యంతయు మృగేంద్రవాహనామహాశక్తి[illegible]
లు నని యద్దేవిం గొనియాడి తనగమనాగమన[illegible]
జనంబులకు వినిపించి ఘనతరాద్భుతంబులు గావించుచు [illegible]
రాదులు నవ్వరవర్ణినీశిరఖండంబులు సదృశ్యంబు[illegible]
య్యాదిమశక్తిసూక్తిమహిమ పలుదెఱంగులం బ్రశం[illegible]
డు మృగేంద్రవాహనకు దండప్రణామంబు గావించి [illegible]
లఁ దగువిధంబుల వీడ్కొని శాసానుభవకాలంబు [illegible]
బైనతనరత్నమాలిక యచ్చట జపపరుం డై యున్న[illegible]
ష్ణార్పణబుద్ధిని సమర్పించి విపంచి యద్దేవిగృహంబున [illegible]
బున నన్యులకుం గానరాకుండ గుప్తంబు చేసి. 186

క. అమ్మణికంధరుఁ డంత మ, నమ్మునఁ బ్రేరేచుచున్న సలనగాబ[illegible]
పమ్మునఁ జనియెను శ్రీశై, లమ్మునకును భృగునిపాత[illegible]. 187

సీ. తనసుముఖాసక్తి దనకు శుశ్రూష సే, యఁగ మణిస్తంభు[illegible]
వాహనాదేవినివాసంబునందు న, త్యంతజితేంద్రియత్వంబు [illegible]
యష్టాంగయోగవిద్యాభ్యాసప్రౌఢిఁ, దనరె నజ్జలజనేత్రయును [illegible]
వలసినపరిచర్య సలిపినతుదను ద, దాజ్ఞను మునుప[illegible]

ఆ. వర్తనంబు ప్రేమ ♦ వదలక తత్పురి, శీలనంబు నెపుడు ♦ సేయుచుండెఁ
దదనిశప్రయత్న ♦ తాత్పర్యమున నల, బ్ధావకాశుఁ డగుచు ♦ నతనుఁ డుడుగ. 188

క. అంత మణిస్తంభుఁడు దన, యంతఃకరణంబునందు ♦ నలరారెడు దే
శాంతరవస్తువిశేషా, త్యంతదిదృక్షఁ దిగంత ♦ యాత్రాపరుఁ డై. 189

క. వరజవశాలిం దనకే, సరి యాకర్షించి యాత్మ ♦ సతియుం దానుం
బరమోత్సాహమునఁ గృతా, ధిరోహుఁ డై గగనమున య ♦ థేచ్ఛాగతులన్.

క. అరుగుచుఁ గనుఁగొనియెను భీ, కరమకరతిమింగిలాది ♦ ఘనజలజంతూ
త్కరవిహరణభృశసాంద్రున్, నిరుపమఘుమఘుమరవాప ♦ నిద్రుసముద్రున్. 191

వ. ఇవ్విధంబున నయ్యంబుధిం గనుంగొని తత్ప్రకారంబు కౌతుకకారణం బగుచు
సొంపు మీఱఁ దనవనిత కతం డిట్లనియె. 192

ఉ. శీకరబృంద మెంతయు న ♦ శీతమరీచిమరీచిజాలమై
త్రీకృతఫాళధళ్య మయి ♦ తేజరిలన్ నిజధర్మ మైనర
త్నాకరభావ మీజలధి ♦ యంబుజలోచన చూచితే కడుం
బ్రాకట మై తనర్పఁ దన ♦ బాహ్యవిభాగమునందుఁ జూపెడున్. 193

ఉ. ఓలలితాంగి చూడు కడు ♦ నొప్పెడునీరము నిండఁ గాఁగఁ దాఁ
గ్రోలి తిమిప్రకాండము శి ♦ రోవివరంబున వెల్వరించును
ద్వేలపుటూర్ధ్వధార యల ♦ వేలుపుటేటిపయిం గుతూహల
శ్రీల మరున్నదీవిభుఁడు ♦ చిమ్మెడుచిమ్మనగ్రోవినీ రనన్. 194

తే. ఉగ్రతిమిశిరోరంధ్రని ♦ ష్ఠ్యూత మగుచు
నెగయుసలిలౌఘ మది యెందు ♦ నిగుల నొప్పె
నబ్ధిపేరిటికుండలి ♦ తాంగభోగి
యుస్సు రనఁ దనపడి గెత్తె ♦ నో యనంగ. 195

ఉ. ఔర్వము పేర ఘోరవిర ♦ హానల మెంతయు నంతరంబునన్
బర్వఁ దరంగబాహువులు ♦ బారలు చాఁచుచు నీపయోధి యో
పర్వసుధాంశుబింబముఖి ♦ భాసిలెడుం గడు నుల్లసద్రసా
ఖర్వసుపర్వసింధువును ♦ గాఁగిట నెంతయుఁ జేర్చు కై వడిన్. 196

మ. వికచాబ్జానన యీపయోధి శశియా ♦ విర్భూతకాలంబునన్
సకలద్వీపవతీగణంబు యుగప ♦ త్సంప్రాప్తినవ్యోల్లస
న్మకరీభంగపయోధరత్వమునఁ గ ♦ న్పట్టన్ రసోజ్జృంభణా
ధికతం జేయుచు నాచరింపఁ గడఁగున్ ♦ దివ్యాపగాశ్లేషమున్. 197

చ. ఉదకముఁ గ్రోలఁ బ్రాలెడుప ♦ యోదము పౌరుషకేళిసంభ్రమా
ద్భుతవిగళద్రమాకబరి ♦ పోలిక నొప్పెఁ దటిద్విలాసముల్

తదభివ్యక్తాంగకస్ఫురణ♦లం దలపింపఁగ నీపయోధియో
ప్పిదము శయించినట్టిమురభేది తెలుంగు వహించెఁ జూచితే. 198

క. అని పలుకుతనదుపలుకుల, కును ముసిముసినగవుతోడఁ ♦ గోమలి లజ్జా
వనతముఖి యయినఁ దద్విల, సనజృంభితకుసుమశరవ♦శంవదుఁ డగుచున్. 199

తే. తనదుభావంబు తెలుప న♦వ్వనిత మీకు
వలసినవిధంబునం బ్రవ♦ర్తిలుట గాక
యిందు నాకు స్వతంత్రత్వ♦ మెక్కడియది
యనియె ననుటయు నాసిద్ధుఁ♦ డాత్మ నలరి. 200

మాలిని. కిసలయకుసుమాఘా♦కీర్ణనానావనాంతో
ల్లసదభినవకుంజ♦శ్లాఘ్యభాగంబులందున్
బిసరుహదళనేత్రన్ ♦ బ్రేమతోఁ గూడి నానా
ప్రసవశరవిహార♦ప్రౌఢిఁ గ్రీడింపుచుండెన్. 201

క. అలఘువ్రతాహ్వయుం డను, మలయాళపుబ్రాహ్మణుండు ♦ మహనీయసము
జ్జ్వలనియమంబున జపవిధి, సలిపెం బూర్ణముగ రెండు♦సంవత్సరముల్. 202

ఉ. శీతలసత్యభాషణవి♦శేషవిలాససమార్జితాఖిల
శ్రోతృజనానురంజన వి♦రోధినరాధిపగర్వభంజనా
నీతికలాతికౌశలవి♦నిర్మితభార్గవదేవమంత్రివి
ఖ్యాతివిభూతిగర్హణ ని♦రంతరకల్పితవిద్వదర్హణా. 203

క. నరసింహప్రభునందన, నరసింహబలారిగమను♦నస్థేమబలా
నరసింహకృపాస్పదకీ, న్నరసింహాసనపదస్థ♦నతికృద్రివిణా. 204

తోటకవృత్తము.

మానసుమోధన ♦ మంజులనిత్యా, నూనయశోధన ♦ యుజ్జ్వలకృత్యా
దానసుబోధన ♦ ధర్మదకృత్యా, దీనమహాధన ♦ దీపితసత్యా. 205

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళియమరనార్యత
నూభవసౌజన్యజేయసూరయనామధేయప్రణీతంబైన కళాపూర్ణోదయం బను
మహాకావ్యంబునందుఁ జతుర్థాశ్వాసము.



శ్రీరస్తు.

ఓం నమః కామేశ్వర్యై.

కళాపూర్ణోదయము.



పంచమాశ్వాసము.



దఖ్యాతినిరాకృతి
వైదుష్యసుపుష్యదర్థ • వైభవ యపరి
చ్ఛేదప్రాభవ యాచక
ఖేదప్రశమనవిలోల • కృష్ణనృపాలా. 1

. అవధరింపు మవ్విధంబున నలఘువ్రతుండు భువనేశ్వరీమంత్రజపంబు రెండుసంవత్సరంబులు పరిపూర్ణంబుగాఁ జేయ నంతట మృగేంద్రవాహన యోబ్రాహ్మణుండ నీయభీష్టంబు వేఱొకచోట సిద్ధించు నని పల్కె నప్పలుకులు వినంబడునంత నతం డాకస్మికోద్ధూతతీవ్రవాతనిపతితుం డగుచు ననేకజనపదవ్యవహితం బైన యొక్కపురంబునడుమ రాజస్థానమధ్యంబునం బడి తదీయక్షోభాకులత్వంబున నొక్కింతతడ వ్రాఁడీ మూసినకనుఱెప్ప లంత విచ్చి నలుదిక్కులుం బరికించి తనపతనప్రకారంబునకు వెఱఁగుపడుచుఁ జుట్టును నున్నసభాసదులఁ గొందఱను గట్టెదుర రెండవదేవేంద్రుంబోలె నపూర్వవైభవంబున నున్నయొక్కరాజును నతని యగ్రభాగంబునఁ బసిఁడితొట్టియలలోపలఁ బొత్తులఁగో నున్నయొక్కచక్కని బాలికనుం జూచి యొక్కింతతడవు నిర్వ్యాజపాటున నిశ్చలుం డగుచు నుండి పదంపడి దిగ్గున లేచి మణికంధరదత్తం బైనతనరత్నమాలిక యాశీర్వాదపూర్వకంబుగా నారాజునకుఁ గానుకపెట్టుటయు నతండు నత్యాదరంబునం గైకొని కొంతసమీపంబునం గూర్చుండ నియమించి యప్పటికిఁ దత్కులనామమాత్రంబు లడిగి తెలిసి యిప్పటినీయాగమనప్రకారం బత్యద్భుతం బది చెప్పెదవు గాని యిటు మాటలాడక యొక్కింత నిలువు మని పలికి యిప్పటికానుక లెవ్వియైనను దీనిసొమ్ములు యని యమ్మణిహారంబు దనయొద్ద నున్నయాశిశువునకుఁ బెట్టించె. 2

క. అత్తఱిన తదీక్షుల నా, పొత్తులలోఁ శిశువు చిబుక•ము గళంబుపయిన్
హత్తి నది చూచి తెలిదళ్లు, కొత్తుచు లేఁజెక్కు లమర • నొయ్యన నగియెన్.

క. తిరుగా రెండేండ్లకు నీ, సురుచిరహారోత్తమంబుఁ • జూడఁగ నాకున్
దొరకెను గనుఁగవ చేసిన, యురుపుణ్యము నేఁడు వెండి•యును ఫలియించెన్.

తే. అనిన విని యేమి చెప్పంగ • నచట నున్న, వారలెల్లఁ జిత్తరువున • వ్రాసినట్టి
ప్రతిమలునుబోలె నతినిశ్చ•లత నొకింత, తడవు గనుపట్టి రత్యద్భు•తంబునొంది.

ఉ. ఎంతయు విస్మయంబున మ•హీశుఁడు బాలికమోముఁ జూచి య
త్యంతము వింత లీపలుకు • లారయఁగా నిది యెట్టిదేవతా
కాంతయొ కాక యేవిధపుఁ•గారణజన్మయొ యింక మాటలా
డింతము గాక యంచు దన•డెందమునం దలపోసి యిట్లనున్. 6

క. ఓయద్భుతంపుబాలిక, నీయుదయం బగయ రెండు•నెల లయ్యెనొ కా
దో యెట్టు పలికితిమ్మెయి, నేమెడ రెండేండ్లకింద • నిది చూచితివో. 7

క. అన విని యిటమునుపటినా, జననంబున నేను దీనిఁ • జాల గుఱుతుగాఁ
గనుఁగొన్నదానఁ గావున, ననఘా యామాట యంటి • నని యది పలికెన్. 8

వ. అమ్మహీపాలుండును నబ్బాలికను జూచి నీవు కారణజన్మవుగాని సామాన్యం బైన మనుజశిశుమాత్రంబు గావు కావున నీ తెఱంగంతయు నెఱుంగునందాఁక నా డెందం బమందకౌతుకసంరంభంబున సంభ్రమింపుచున్న యది నీపూర్వజన్మవర్తనంబు లెవ్వి యేమికారణంబున నిచ్చటఁ బుట్టితి వెఱింగింపవలయు నని ప్రార్థించుటయు నది తనపూర్వజన్మవర్తనంబును దజ్జన్మనిమిత్తం బైనతత్పూర్వవర్తనంబును సంస్మరణసంబంధపరంపరావశంబున సమస్తంబును గరతలామలకంబుగా నాకళించి తనపలుకు లాస్థానం బెల్ల సావధానం బగుచు వింజమాకిడినట్లు వినుచుండ నన్నరేంద్రచంద్రునకు నిట్లని చెప్పం దొడంగె. 9

సీ. వినవయ్య యోకీర్తి•ధన యిటమునుపటి, పుట్టువు గాక త•త్పూర్వ మైన
పుట్టువునందు నం•బుజగర్భదేవి పెం, చినయట్టి పోదిరా•చిల్క నేను
నాకుఁ దజ్జన్మంబు•నన్ శాప మొక్కటి, తగుల రెండవమేను • దాల్పవలసెఁ
దచ్ఛాపమూలమం•తయు నీకు వినుపించె,దను విను మిది నిమి•త్తముగ నైన

ఆ. నొకయపూర్వకథ స•ముజ్జ్వలరసభావ, మాయురభ్యుదయకు•లాభివృద్ధి
హేతు వతిపవిత్ర • మిప్పుడు వినుపింపఁ, గలిగె జిహ్వ కలిమి•ఫలము నొందె.

మత్తకోకిల. అంబుజాసనురాణివాసము•నందు నేను వసించుకా
లంబునం దొకనాఁడు మోద మె•లర్ప నాయన వాణితో
నంబరాభరణాంగరాగస•మంచితాకృతివైభవా
డంబరంబు కరంబు వింత బె•డంగునం గనుపట్టఁగాన్. 11

క. భవనారామమునకుఁ జని, నవనానాఖేలనము లొ•నర్చుచు నరవిం

దవనామోదభరాలస, పవనామోదములచేత • భావము లెసఁగన్. 12

తే. తరుణసంతానకచ్ఛాయఁ • దలిరుఁబాన్పు
నందు నాసరోవరమున • కభిముఖముగఁ
బవ్వళించెను దనపాద•పల్లవంబు
లూరువులఁ జేర్చుకొని వాణి • యొత్తుచుండ. 13

ఉ. అంతట నంతకంతకు ని•రంతరమై తనరారుమారదు
స్వాంతతఁ గాంతఁ బాన్పునకు • దార్చెను దన్మధురాధరామృతా
క్రాంతిరసోద్ధతిన్ దనమొ•గంబులు నాలుగు నొక్కమాఱె య
త్యంతముఁ దత్తరిల్లఁగఁ ద•దాననముం దనకై మరల్చుచున్. 14

సీ. ఆలీలలకు నవ్వి • మేలుమే లెంతయు, నీవింత లన్యాయ • మింత గలదె
మీమొగంబులు నాల్గు • నీమాడ్కి నువ్విళ్లు, లూరిన నేకాస్య • నొకతె నేను
జాలుదునే యివి • చాలించెదరొ మఱి, యేమైనఁగలదొ యం•చామృగాక్షి
మెడ బిగించుచు నించు•కెడగ వక్త్రము నిల్పి, యధరంబుననపాణి•యడ్డమిడుచు

తే. మొలకనగవును గోపంబు • చెలువు చిలుకు
తళుకుచూపులు చూపులోఁ • దర్జనముల
వక్రితభ్రూలతాతాండ•వంబు సిరుల
మిగులఁ గెరలించెఁ బ్రియుమది • మెఱయుమరుని. 15

ఉ. ఆయజుఁ డప్పు డంగనము•ఖాబ్జము బల్మిని వంచి మోవిపైఁ
జే యటు పారద్రొబ్బి పలు • చేర్చె నొకించుక నాటునట్లుగా
నాయమకుం గళాభిదుర • మై మది నిం పొనరింప మోహనం
బై యుదయించె నొక్కమధు•రాంచితశబ్దము కంఠసీమలోన్. 16

వ. అంత నావాగ్దేవి యీవిధంబున నొదవినకళామర్మభేదనసామ్రాజ్యసంపదనుభవావస్థమానలాఘవశంకి నప్రకాశంబుగాఁ గడపిపుచ్చుటకు నుపాయంబుఁ జింతించి తద్విరోధకారిణి యైనవిభునియభిమతకేళికి విఘాతంబుగ నధరపీడనాసహత్వనాటితకంబున నలుకఁగల్పించుకొని యవ్వలిమొగంబుగాఁ బొరలె నేనప్పుడు తదీయభావం బంతయు నూరుశ్లేషనయనాంతమీలనాదు లైనశాస్త్రప్రసిద్ధలక్షణంబులచేత నూహించితి నజ్జలజభవుండు తద్విరహదశావికలితధైర్యుం డయ్యు నుల్లంబున నల్గుట నట్టు నెట్టుకొలిపి యి ట్టటు దెల్పుటకుం జొరకుండె యంతటఁ బురోవర్తిశాఖాసమాసంజితసమంజసరత్నపంజరంబున నున్ననన్నుం జూచి యోచిలుకచెలువ యబుసుపోదు కథ యొక్కటిఁ జెప్పవుగా యనుటయు నేను నోదేవ దేవరముందఱ నెట్టికథయు నేను జెప్ప భాజనంబనే మీరు చెప్పితిరేని విని యెద ననుడు నట్లేని వినుము చెప్పెద నని యి ట్లనియె. 17

క. కాసారసంజ్ఞతోడను, భాసిల్లుచు నున్న యొక్క•పట్టణమున ల

క్ష్మీసంపద నొప్పెడుసువి, లాసుఁడు రాజోక్కరుఁడు క♦ళాపూర్ణుఁ డనన్. 18

క. ఈజగములఁ గలతనసరి, రాజుల నందఱను జయధు♦రంధరుఁడు మహో
రాజితఁ దొనరించెను నిజ, రాజితలీలాకళాప♦రాజితు లనఁగన్. 19

క. ఆతఁడు సద్యోయావనుఁ, డై తోడన యొకస్వభావుఁ ♦ డనుసిద్ధునిచే
నూతన మొకమణియు సము, ద్యోతితశార్ఙ్గము మెఱుంగు♦తూపులుఁ బడసెన్.

తే. ఆమణిశలాక యరుణ మై ♦ యద్భుతంపు
రంగు గలిగినయది యామె♦ఱుంగుఁదూపు
లక్షయము లాశరాసన ♦ మతనువిజయ
గౌరవానీకసంప్రాప్తి♦కారణంబు. 21

సీ. అంతట నొకఁడు మ♦దాశయుం డనుజగ, తీనాయకుండు రూ♦పానుభూతి [చ్ఛ
యనుభార్యయును దాను ♦ ధనమంత్రిధీరభా, వాఖ్యుండు దోడురా ♦ నట యదృ
నొక్కింత పొలయుట♦యును దత్కళాపూర్ణుఁ, డాత్మకోదండవి♦హారపటుత
ధీరభావునిఁ గడు♦దూరంబుగాఁ బఱా, యనము నొందించి మ♦దాశయాఖ్యుఁ

తే. దనకు శరణు చొచ్చినవానిఁ ♦ దత్కళత్ర
యుక్తముగ దాసుఁగా నేలి ♦ యూడిగంపుఁ
బనులు సేయించుకొనుచు నిం♦పెనయ నిలిపి
యతఁడు వర్తిలుచుండెఁ ద♦దాజ్ఞలోన. 22

వ. అని చెప్పిన నప్పలుకులు సభ్రూవిలాసలోచనాంచలకషితకర్ణిక యగుచు నాక
ర్ణించి యించుక నగుచు శారద నన్నుం జూచి యాకళాపూర్ణుండు మఱి గా
మి యయ్యె నతనికిఁ దల్లిదండ్రు లెవ్వ రడుగు మని కఱప నేను నట్ల యడుగుట
యు నజ్జగద్గురుం డిట్లనియె. 23

సీ. అభినవకౌముది ♦ యనుకాంతచే నంత, వరియింపఁబడియె స♦ర్వ్వరవిలాసుఁ
డాతనికిని సుము♦ఖాసత్తి యనునది, తండ్రియు మఱి మణి♦స్తంభుఁ డనెడి
వాఁడు తల్లియు నన ♦ వాణి హాసంబుతో, గ్రక్కునఁ గ్రమ్మఱి ♦ కౌఁగిలించి
యింతలోనన యకార ♦ యెన్నితబ్బిబ్బులు, దద్దరిల్లకుఁ డంచు ♦ ధవునివీఁపు

తే. చఱచి యెట్టెటు లారాజు♦జనని మొగది
యును జనకుఁ డాఁడువాఁడునా ♦ యనుచు మఱియు
మిగుల నవ్వుచుఁ జెప్పఁ డా♦మీఁదు ప్రాణ
రమణ మఱి యేమి యయ్యె నా♦రా జనుటయు. 24

క. ఆనర్మలీలచేత శ, తానందుం డధికసంభృ♦తానందుం డై
తానును మే లొప్పఁగ న, మ్మానినిమెడఁ గౌఁగిలించె ♦ మక్కువ మీఱన్.

తే. వదనములు నాలుగిటికిని ♦ వరుసఁ గలియ
మెలపుతోడన కంఠంబు ♦ మలఁచి మలఁచి

యొసఁగెఁ దదధరపానమ♦హోత్సవంబు
గళము గాఁగిలితోన చె♦క్కులు నిమురుచు. 26

వ. చెలువయు నంత నం దొకటి♦చే జనితాధరపీడ యై మదిం
గొలఁది యెఱుంగ రెందు నని ♦ కోపముఁ జూపుచుఁ జాలుఁ జాలు న
వ్వలఁ జెపుఁ డేమి యయ్యెను భ♦వత్కథితుం డలరా జటంచుఁ గాఁ
గిలి విడిపించి మోము లిరుఁ♦గేలను బాయఁగఁ బట్టెఁ బట్టినన్. 27

ఉ. దానఁ బ్రకాశితంబు లగు♦తత్కుచకుంభవిజృంభణంబు లేఁ
గానుబెడంగుఁ గొంతవడిఁ ♦ గన్గొని చొక్కుచు నంత మోవితీ
పానె నజుండు వెండియుఁ బ్రి♦యత్వముతో నివి యెల్ల నేర్తు గా
నౌ నృపుఁ డేమి యయ్యెఁ గథ ♦ యానతి యిం డని పల్కె వాణియున్. 28

సీ. ఏమియు నేల య♦య్యెడు నమ్మహారాజు, సత్యదాత్ముం డను♦సచివుఁ డంత
రమణితో నంగదే♦శమునందుఁ గ్రముకకం, ఠోత్తరం బనుపట్ట♦ణోత్తమమునఁ
దన్నుఁ బట్టము గట్టి ♦ నున్నతసామ్రాజ్య, వైభవశ్రీసము♦జ్జ్వలత నొప్పె
నతనియాపురికి మం♦దాశయుండు పసిండి, కోట పెట్టించి యొ♦క్కుడుగ నతని
తే. దయ నడపె నంతఁ దనదుభా♦ర్యయును దాను
నుడుగ కభినవకౌముదీ♦యుతుని నతనిఁ
గొలుచుచును దన్మణివిలోక♦గుణమహత్వ
మునను మధురలాలస యను♦తనయఁ గనియె. 29

సీ. కని తన్మణీగుణాం♦బునకు మెచ్చుచుఁ బ్రథ, మాగముండును ద్వితీ♦యాగముఁడుతృ
తీయాగముండుఁ దు♦రీయాగముండు నాఁ, బ్రఖ్యాతి నొప్పువా♦రలు నలువురు
తత్పురోహితులు స♦త్వరము కళాపూర్ణుఁ, జేరి యాతఁడుదాల్చు ♦ చారుమణిని
బర్యాయమునఁ దారు ♦ పట్టి తత్సంస్పర్శ, మహిమచే నానంద♦మగ్ను లయిరి
ఆ. యతఁడు తద్వశీకృ♦తాత్ములై వారాశ్ర, యించి యునికిఁ దనదు♦హృదయమునకు
నియతివశతఁ జాలఁ♦బ్రియ మగుచునికిఁ ద, త్క్రియలకెల్ల నిచ్చ♦గించి యుండె.

వ. అంత వారిలో నొక్కరుండు మిక్కిలి మందెమేలమ్మున నమ్మణిని గరంబు నొక్కి
పట్టుటయుఁ గళాపూర్ణుండు కోపగించుకొని వారిఁ బాయందోలి తదపరాధంబు
నం జేసి తత్స్వామి యైనమదాశయునికనకప్రాకారంబు నెల్లక విఘటితంబుగాఁ
జేయించె నతండును దానికిఁ దలంకక యందుల కేమి యెట్లైనను దనవాఁడ నతని
దేశంబునందె యెందైనను బ్రదికెద నని కళాపూర్ణుసేవ విడిచి కుటుంబసహితం
బుగాఁ గ్రముకకంఠోత్తరపురంబు వెల్వడి యొక్కించుక చనుచుండె. 31

సీ. కట్టెదుటను బూర్ణ♦కలశద్వయం బతి, శోభనస్ఫూర్తిమై ♦ సొంపు మీఱఁ
గని వేడ్క నుబ్బుచుఁ ♦ జని సుఖంబున మధ్య, దేశంబునను జిర♦స్థితిఁ దనర్చు

క్రముకకంఠోత్తరా♦ఖ్యపురంబు వెడలున, ప్పుడు ప్రయాణక్షో♦భమునఁ గృశత్వ
మును బొంది తేరని♦ముద్దులపట్టిని, మధురలాలసఁ దలం♦పఁగ నెఱుఁగఁడ

ఆ. అప్పు డేమి సెప్ప ♦ నాతఁ డాపువుఁబోఁడి, యెట్టివా రని గణి♦యింప దంత
మీఁదమీఁద సుఖని♦మిత్తంబు లొదవుచో, నడుమఁ జెందునిజజ♦నంబుపీడ. 32

తే. క్రముకకంఠోత్తరపురో త్త♦మమున కంత, నడుగు డెంచెను దిరిగి మ♦దాళయుండు
నిజకుటుంబయు క్తముగన♦న్నిసువు భాగ్య, మెట్లు పేరేచెనో మఱి♦యెందునిలక.

క. ఈపగిది నేగుదెంచి క, ళాపూర్ణుని గనుఁగొనం జె♦లంగె నిజకృశ
త్వాపగమోల్లాసిని యై, యేపునఁ దత్పుత్త్రి యంత ♦ నెంతయుఁ దెలివిన్.

సీ. అంత మదాళయుం♦ డట్లు దేటి కరంబు, పొదలెడు సుతఁ గళా♦పూర్ణునొద్దఁ
దగ నిల్పి యతనికిఁ ♦ దత్ప్రకారము దెల్పి, యిట్టిచిత్రమహత్వ ♦ మేరి కైనఁ
గలదె యెందును నీక♦కాకంచుభార్యయుఁ, దానుదన్మహిమయం♦తయునురమణఁ
బొగడుచు నింపునఁ♦బొదలి రత్యంతంబు, నతనిపురోహితు ♦ లపుడు వినయ

తే. పరతఁ బ్రథమాగమాదులు ♦ తిరుగఁ జేరి
రాకళాపూర్ణు నాతండు ♦ నాత్మ నిచ్చ
గించుకొని యుండె నోతటి♦చ్చంచలాక్షి
సుప్రసన్నత్వ మెంతయు ♦ సొంపు మీఱ. 35

తే. మధురలాలస యంతఁ గ్ర♦మంబుతోడఁ, దల్లిదండ్రులప్రోదిని ♦ దరుణి యగుచు
నాకళాపూర్ణుచేత న♦నన్యసదృశ, మైనయౌవనఫలము దా ♦ ననుభవించె. 36

క. నిరవధికప్రేమోదయ, దురపహ్నవకందళన్మ్ర♦దుస్మితశోభా
సురుచిరకృత్రిమరోష, స్ఫురణంబున బొమలు ముడువు♦చుఁ సతి పతితోన్.

చ. అటు దలఁ డౌర యెంతటిమ♦హాత్ములు మీరలు నాదుమీఁదనా
కటకట మీవచోరచన♦కౌశల మోభువనప్రపంచసం
ఘటనధురీణ యన్న నగి♦ కామిని యిం దిపు డేమి గాంచి యీ
కిటుకు గడించి పల్కె దెఱుఁ♦గింపుము కల్గిన నాకు నావుడున్. 38

సీ. చెల్లుఁబో మీసేవ ♦ సేయుచు నింతమా, త్రము నెఱుంగఁగలేన ♦ ప్రాణనాథ
యీదంటమాటలు ♦ నిట్టిభావంబుల, విధము నే నిచ్చిన♦విద్య లకట
యిప్పటిమనవృత్త ♦ మీకథ సర్వంబు, తుదముట్ట నేమిసె♦ప్పెదరొ యనుచు
నూరక యుండాక ♦ నుంటి నంతయుఁ జెప్పె, దను నది వినవల♦సిన వినుండు

తే. కొలఁదు కాసారపురముగాఁ ♦ బలికి యందుఁ
బొలుచునామోఁమునీడ సం♦పూర్ణశశియు
ననుతలంపునఁ బలికితి ♦ రపుడు దానిఁ
బ్రకటముగఁ గళాపూర్ణుఁ డ♦రాజు గాఁగ. 39

. ఆ రాజు=ఆకళాపూర్ణుఁడు ; సరిరాజుల నెల్ల లీలాకళాపరాజితులం జేసె ననుట=
అవదనప్రతిబింబచంద్రుఁడు = ఎల్లముఖచంద్రులకు నెక్కుడైన సౌందర్యముగల
వాఁ డని యతిశయోక్తి; మీమహత్త్వవిశేషంబు దెలిపితిరి. ఇది యంతయు
విస్పష్టంబు ; మఱి యతండు స్వభావుం డనుసిద్ధునిచేత ధనుర్బాణంబులు నొ
క్కయరుణమణిశలాకయుం బడసె ననుట—భ్రూలతావీక్షణంబులు నధరంబు
ను స్వభావంబుచేతన కలిగియున్నవి యనుట; అని యెవ్వరి కెఱుంగఁబడదు.
మదాశయుఁ డనువాఁడు రూపానుభూతి యనుభార్యయుం దాను ధీరభావుం
డనుమంత్రితో నలవ్రాక యటుల వలసినమాత్రఁ గళాపూర్ణుం డాధీరభావుని
దనధనుర్విలాసంబునం బలాయనంబు నొందించి మదాశయు నతనిభార్యతోడఁ
గూడ నొక్కించుక ప్రవర్తించిన నది—మత్ప్రతిబింబంబు నిజభ్రూవిలాసంబున
ధైర్యంబుం బాఱఁ దఱిమి మీహృదయంబును దృష్టిసహితంబుగా నాకర్షించి
విడువ దనుట యై కానుపించుచున్న యది ; అంత నిప్పలుకులకు నాకు నవ్వు
వచ్చినది—మత్ప్రతిబింబంబునం దోఁచి చూచి యీనవ్వును లేఁతవెన్నెలతో
సామ్యాతిశయంబు దోఁపఁ దదభేదాధ్యవసాయంబు గల్పించి యభినవకౌముదీ
శబ్దంబునఁ బలికి యది స్త్రీలింగత్వసామర్థ్యంబున స్త్రీనామధేయం బై కాను
పింప నభినవకౌముది యనుకాంతచేత నతండు వరియింపఁబడె నంటిరి. ఆకళాపూ
ర్ణునకు సుముఖాసత్తి యనునది తండ్రియు మణిస్తంభుఁ డనువాఁడు దల్లియు
ననుట, ఆప్రతిబింబంబు శోభనముఖసామీప్యంబు కారణంబుగాఁ దత్కాసార
మధ్యమణిస్తంభగర్భంబున నుదయించె నని చెప్పుటకాదె యందు స్త్రీత్వపురు
షత్వంబులు మీర లేమితడఁబాటుననో విజ్ఞోదుపడఁ గల్పించి పలికిన నేను హా
సౌత్సుక్యంబుల నాఁపలేక మీ కభిముఖంబుగాఁ బొరలినఁ గాసారమధ్యవిద్యో
తమానప్రతిబింబంబువోలె యి మన్ముఖంబు మీకు నెదుటఁ గాన్పించిన నది మదీ
యదేహంబునానుఁ గంఠోపరిభాగంబునం గనుపట్టుటం జేసి - యీకళాపూర్ణుం
డంగదేశంబునఁ గ్రముకకంఠోత్తరపురంబునం బట్టంబుఁ గట్టుకొనియె నంటిరి.
అదియు మదీయాత్మాధీనంబు గావున సత్త్వదాత్ముం డనుమంత్రిపట్టంబు గట్టుట
గాఁ జెప్పితిరి ; సత్త్వదాత్ముం డనఁగ—సమీచీనత్వదాత్ముం డనుట తోఁచు
చున్న యదియు ; అంతట మీరు మత్కంఠపరిరంభణంబు గావించి యిది యు
ష్మదాత్మాధీనం బగుటను మీబాహువులు సువర్ణవర్ణంబు లగుటను మదాశ
యుండు క్రముకకంఠోత్తరంబునకుఁ బసిఁడికోటఁ బెట్టించె నంటిరి ; మీ
యాత్మయు దృష్టియు నట్టిమమతావశంబుననో మన్ముఖంబునం బాయక వర్తి
ల్లుచు మధురాధరేచ్ఛ యార్జించుట యరసి మదాశయుండు రూపానుభూతిస
హితుం డై యాకళాపూర్ణునకు సేవఁ జేయుచుఁ దన్మణిశలాకమహత్త్వంబున
మధురలాలస యనుతనయం గాంచె నంటిరి;అట్లు మధురలాలసఁ గనిన దన్మణిశ

లోకమహిమకు మెచ్చుచుఁ బ్రథమాగమప్రముఖు లయినమదాశయునిపురో
హితు లమ్మణిశిలాకం బట్టి చూచుచుఁ దత్సంస్పర్శనమహత్త్వంబున నానందమ
గ్న లయి రనుట—చుంబనేచ్ఛానంతరంబున మీముఖంబులునాల్గును మదీ
యాధరపానంబున నింపొందె ననుట గాదె? యీముఖంబులు ఋగ్యజుస్సామా
థర్వణప్రాదుర్భావకారణంబు లగుటను మీయాత్మకు నధీనంబు లగుటను గ్ర
మంబునఁ బ్రథమాగమాదినామధేయు లైనమదాశయుని పురోహితు లంటిరి.
అంతట నేను మీముఖచేష్టలచేత నధరపీడజనించినఁ గోపించి వానివారించి కౌఁ
గిలి విడిపించుకొనిన నది కళాపూర్ణుండు తనతాల్చినమణిశిలాక యాబ్రాహ్మణు
లయందు నొక్కరునిచేతఁ గొంతపీడితం బైనఁ గనలి వారిం బాయఁద్రోలించె న
నియుఁ, దత్స్వామి యైనమదాశయునిఁ గనకప్రాకారంబు విఘటితంబు చేయిం
చె ననియుఁ బలికితిరి; అంత దేవరచిత్తంబు దృష్టిసహితం బై మన్ముఖంబును
విడిచి పరిరంభవిశ్లేషప్రకాశితంబు లైనయితరావయవంబులకుఁ బోయిన నమ్మ
దాశయుండు నిజభార్యాసమేతుం డగుచు నాకళాపూర్ణుసేవ విడిచి తదాశ్ర
యం బైనయంగదేశంబునకుం బోయె నంటిరి; అట్లుపోవుచు నెదుట నొదవిన
పూర్ణకలశద్వయశుభనిమిత్తదర్శనంబున నుబ్బుచు నేగి మధ్యదేశంబునం జిర
నివాసంబు గావించె ననుట వక్షోజయుగళసందర్శనంబున నానందింపుచు నరిగి
వలగ్నభాగంబు నవలంబించి తడవు నిలిచె నని పలుకుట గాదె ముఖంబుఁ బా
యుట యాదిగాఁగ నధరేచ్ఛ యడంగిన - ప్రయాణక్షోభంబున మధురలాల
సకృశత్వంబు నొందె నంటిరి; అంత దృష్టిసహితంబుగా మీయాత్మ తిరిగి నా
న్ముఖంబునకు వచ్చుటయు దానఁ జుంబనేచ్ఛ మగుడఁ బరితుష్టినొందుటయు నది
ముఖపానంబుచేత సఫల మగుటయుఁ గ్రమంబున మదాశయుండు కుటుంబస
హితంబుగా మరలి కళాపూర్ణునిసేవకు వచ్చె ననియుఁ దత్కారణంబున మధు
రలాలసకుఁ గృశత్వంబు మానె ననియును, అది యావనంబునఁ గళాపూర్ణునను
గ్రహంబు వడసె ననియును మీకాముకత సముచితవచనరచనలఁ దేటపఱిచితి
రి; ఇది యంతయు నిట్ల యగునో కాదో యానతీవలయు ననిన నతం డిట్లు తప్ప
దని నగుటయు నతనియథార్థవాదిత్వంబునకు మెచ్చుచు ని ట్లనియె. 4

క. ఇమ్మగుపరిహాసపువా, క్యమ్ములయెడ బొంకు వినము♦గా మీవలనన్
మిమ్ముఁ గనినహరిపొక్కిటి, తమ్మికడుపు చల్లనై స♦దా మనవలయున్. 4

క. అని పలికినతనప్రియభా, మినిపలుకులకును బ్రమోద♦మేదురహృదయుం
డును దత్పరిరంభణపరుఁ, డును నై యాపద్మజుఁడు గ♦డుం బొలుపొందెన్.

ఆ. అని సరస్వతికిని ♦ గనకగర్భుఁడు రహ, స్యమునఁ జెప్పినట్టి♦సరసపుఁగథ
యేర్పడంగఁ జెప్పి ♦ యి ట్లని పలికె నా, శిశువు వినుజనులకుఁ ♦ జిత్ర మొదవ

ఆ. తమయభీష్టకేళి♦తమినె తిర్యగ్జంతు, వనియొ నను గణింప ♦ కవ్విధమునఁ

జెప్పుకొనఁగ వింటి • నప్పలుక్కు లేను నా, నడుముఁ గదలిపోవ • జడిసి యుంటి.

ఉత్సాహ. అంతఁ బంజరంబు వెడలి • యట్టు నిట్టు నొయ్యనన్
గంతు లిడుచు జాతిజాతి • కడకుఁ దొలఁగి వచ్చితిన్
జంత సేయ మింతతడవు • చిలుకయున్కి యనుచు నా
యింతి గొంత యలుగ నున్న • నేమి యనుచుఁ బల్కినన్. 45

సీ. అంతట నొకసమ•యంబున సంభోజ, సంభవు సేవ తా • జరుపుకొఱకుఁ
జనుదెంచు నిర్జరే•శ్వరుని వెంటను రంభ, చనుదెంచి భారతీ•శ్వరునిఁ గొల్వ
నంతఃపురంబుక•క్ష్యాంతరంబులు గొన్ని, గొచ్చి యేతెంచి య•చ్చోట నొక్క
పంజరంబునను ము•న్నపటియట్ల వాగ్దేవి, మణితవిశేష మా•త్మకు సుఖముగ

తే. నొయ్యనొయ్యన వర్తించు•చున్న నన్నుఁ, జూచి దగ్గఱవచ్చియా•సొంపుమిగులఁ
జిత్ర మిది యయ్యొ వాణిసం•సేవవేళ, నమ్మవా రుగ్గడించిరో • యనుచు నడిగె.

ఉ. ఏనును దానిపురం బెఱుఁగఁ • గేర్పడఁ జెప్పితిఁ దత్స్వరోదయం
బైన తెఱంగుఁ దత్ప్రభవ • మైనకథాకథనంబు నంతటన్
మానఁగనీక యవ్విబుధ•మానవతీమణి ప్రేమతోడఁ బై
పై నడుగన్ వివేక మొక•పాటియె చిల్కల కేమి నేర్పినన్. 47

ఆ. ఇట్లు చెప్ప యంత • నే నవ్విలాసిని, పలుకు మనఁగఁ దొంటి•పలుకులకును
రెండుమూఁడుమార్లు • నెండియుఁ బలుకఁగ, నచటి కేగుదెంచె • నజునియతివ.

వ. ఇట్లుగుదెంచి కనుబొమలు ముడుపుచు నన్ను నవలోకించె. 49

చ. తలఁకక యోసి యోపుటిక•తల్ దలపెట్టినదాన విచ్చటన్
దెలియము గాన నిప్డు పెను•ద్రిమ్మరికూఁతలదానవే కదా
భళిభళి యీవిహారములు • భ్రాంతి యవిఘ్నత బాగిలంబ వై
యిపుడయిఁ బుట్టె నంచు శపి•యించె మనంబున నల్క హెచ్చఁగన్. 50

క. రంభయుఁ దత్కోపమునకు, రంభమునకు వెఱచి యొక్క•రత్నమయోరు
స్తంభముమఱుఁగున నొదిఁగె వి, జృంభితతద్రోషభాష • వినఁబడ నంతన్.

సీ. నలువ యేతెంచి యొ•న్నఁడు లేనియింతకో, పపుఁబలు కిది యేమి•పడఁతి యనుచుఁ
దనభార్యఁ బలికె న•వ్వనితయుఁ గోపంబు, మించి శోభిలుమృదు•స్మితముతోడ
వినరుగా యీచిల్క•విధము మున్నుద్యాన, వనములో మనమాడు•కొనినయట్టి
యేకాంతమాట లా•ద్యంతంబు రంభతోఁ, జెప్పుచున్నది యేను • నప్పలుకులు

తే. వింటి నిపుడు వచ్చుచు గోడ•వెనుక నిలిచి
యనుచు నది యేమి యెఱుఁగు ని•ట్లదయవృత్తిఁ
దిట్టుదు రె యంచు సతిఁ బల్కి • యట్టిశాప
గతికిఁ గుందెడున న్నంతఁ • గరుణఁ జూచి. 52

వ. మీయమ్మ శాపంబునకు నోఁ గాదన నెవ్వరికి నెట్లు వచ్చు నని యిట్లనుభవించి దనంతరజన్మంబున మదాశయుం డనుజగతీపతికి మధురలాలస యను [illegible] జనియించి కళాపూర్ణుం డను రాజునకు భార్యనై యనన్యసాధారణం [illegible] ర్యభోగంబు లనుభవించుచు సహజం బైనపరమపాతివ్రత్యం [illegible] ఫలంబులను సాధించి కృతార్థ నయ్యెదు విచారింపకు మని పలికిన [illegible] ముని భునిం జూచి యిది యే మయ్యా నెండియు మదాశయుం డను మధురలాలసయను గళాపూర్ణుం డనుచుం బల్కుచున్నవారు దేవరకు [illegible] రంత లై యున్నవి యనుచుం బలికి నవ్వినఁ [illegible] కథలయందు నాకుం గలవరింతలు సంతతంబును గలుగుట [illegible] ట్లు గాదు మేదినిమీఁద నింకఁ గళాపూర్ణుఁ డనురాజు [illegible] త్నియుం గాఁగల దనుటయు నే దత్కథ వినవలయు నా [illegible] పల్కిన నిట్లనియె.

సీ. కాంత ము న్విన్నయా◆కథ యీకథయ నాఁగ, [illegible]
జాతిక్రియాదిక◆సకలపదార్థవా, క్యార్థాంతరము లెవ్వి◆యవియు [illegible]
గలయవి యిందుఁ ద◆త్కథకంబు భేదంబు, [illegible]
ననునివి మొదలైన◆యట్టిభూతార్థంబు, క్రియలు [illegible]

తే. నిలుపు ననునివి యాదిగాఁ◆గలభవిష్య
దర్థవచనంబు లైనక్రి◆యాపదంబు
లునుచుకొనుటయె నానియం◆దును డలం
నోసుధాంశువిలాసప్ర◆హాసివదన.

వ. మఱియు శ్రోతృజనాపేక్షానుసారంబున [illegible] నిదియ గొంత విస్తారంబు నొందఁ గల దని చెప్పఁ [illegible] గం బింతియె కావున.

సీ. అసిన సరస్వతి◆యద్భుతం బంది యు, క్కాంత విచా [illegible]
యారాజునకు సుము◆ఖాసత్తి యనునది, తండ్రియు మఱి [illegible]
డగువాఁడు దల్లియు◆నయ్యెద వే యన్న, నం [illegible]
శ్లేషావిశేషంబు◆చేతనఁ గాఁ గల, దని బ్రహ్మ పలికి [illegible]

తే. మిగుల వెఱఁగంది యంతట◆నగుచు మీఁదు, సృష్టి [illegible]
మదిక వలసినయట్లు చే◆యుదురు గాని, వట్టికోడుములు నాకును◆నిట్టి [illegible]

క. తల పెట్టకు డిఁక నెన్నఁడుఁ, గల నైనను మత్ప్రసంగి◆[illegible]
త్తలినట్టియీకథాస్థితి, యిల నిట్టివి గోరఁ దివియ◆నే [illegible] వాఱున్.

సీ. మన మంత నేకతం◆బునఁ జెప్పికొనినట్టి, కథ [illegible]

సంతమాత్రముగాక ♦ నిటమీఁద నీకథ, పృథివిపైఁ గలుగఁ జె♦ప్పితిరి మీరు
తొలుతన యిది బ్రహ్మ♦వలన వచ్చినయది, యనఁగ దన్మూల మె♦ట్టిదియొ యనఁగ
నాస్యముఖప్రతిబింబ♦వర్ణన యనఁగ ని, ట్టిప్రసక్తి నిది సంఘ♦టిల్లె ననఁగ [వక
వచ్చె నగుఁబాట్లు నాకు మీ♦వలన నాథ, నన్ను మన్నించి యింక నై♦ననుదడ
మీర లూరక యున్న నె♦వ్వారు నంత, వినరు గాన గుప్తంబు గా♦వింపవచ్చు.

. అనుడుం బైపయిమాట గాక యిది యా♦హా యాత్మశృంగారశో
భనలీలాయశ మేరి కప్రియము నీ♦పల్కుల్ మనోవర్తనం
బును నేఁ డం బగునేని నాలుకతుదల్ ♦ ముక్కంటికొమ్మా విలా
సిని యే నమ్మెద నంచు బ్రహ్మ నగిపిం♦చెన్ మేలుమాటల్ సతిన్. 59

. ఘనయత్నంబున నవ్వడంచికొనుచుం ♦ గంజాక్షియున్ నాథ యే
మనినం గోపము వచ్చుచున్నది సుఁడీ ♦ యత్యంతమున్ నన్నిఁకం
జెనకన్ రాకుఁడు చాలు నవ్వు లని వై♦చెం గాంతుమీఁదన్ నిజ
స్తనగుచ్ఛప్రతిమల్లహల్లకదళో♦ద్యత్కందుకం బంతటన్. 60

. అనయంబుం జల మొప్పఁగా మఱియు నా♦యబ్జాసనుం డట్ల యా
ననను మానుం డిది యంచు వాణియును వే♦డ్కన్ జేరి తా నొక్కచే
తన కంఠంబును గౌఁగిలించి యొకచే♦తన్ గడ్డమున్ బట్టి చె
క్కునఁ జెక్కానుచు నొక్కుచన్మోన యురః♦కోణంబుతో రాయఁగన్. 61

ల. అతఁడు నేల పెనంగ దోజల♦జాక్షి పల్కాటు లున్న నీ
కితఁ బ్రకాశిత మాట నీమదిఁ ♦ గాంక్షితంబ యవశ్యమున్
క్షితిఁ బ్రసిద్ధము గాఁగ నున్నవి♦చిత్రసత్కథ నీ కస
మ్మతమె యట్లగునేని యేమహి♦మం బ్రసిద్ధతఁ గల్గెడున్. 62

వివరింప సకలవ♦స్తువుల ప్రసిద్ధి వా, గ్జాలమూలంబు వా♦గ్జాల మెల్లఁ
దస్మయం బిట్లుండఁ ♦ దనరు నీమది కసమ్మత మైనయట్టిది ♦ మహి వెలయునె
యాకథాపూర్ణమ♦హారాజుకథ తావకీనశృంగారలీ♦లానిమిత్త
మనుచు మన్ముఖజాత ♦ మగుచు నవశ్యంబు, గరము ప్రసిద్ధంబు ♦ గాఁగలయది
. నికుఁ బ్రియ మని వేఱ వ♦ర్ణింప నేల, నీ విపుడు పల్కుపల్కు స్వా♦భావికంబ
పతులయనురాగలీల లే♦పగిదినైన, వెలయఁ గోరియు దాఁచు టిం♦తులగుణంబు.

అనిన విని యాభారతీదేవి యావాగ్జాసనుం జూచి మీర లింతచలముఁ గొని
సమర్థింప నాకు నొఁగా దన నేల యదియునుంగాక యారాజు వాలాయంబు
గా ధరణిం బుట్టఁ గలం డఁట. రాజ్యంబునుం జేయు నఁట. అతనిచరిత్రం బెట్లు
ను వెలయం గల దఁట. ఇది సిద్ధంబు దానిసంగడిన నస్మద్రహస్యకథ వెలయుట
కు నియమం బే యనుటయు, నతం డిది మునుపును నది వెనుకనుంగా వెలయు
నని పలుక నట్లేని వెలయుభంగు లెవ్వియో యెఱుంగవలయు మీర లెక్కడ

నుడువకుండుఁ డని ప్రార్థించి నుడువ ననిపించుకొని తన్నుఁ గనుంగొని యిది యి
ప్పుడు వారాంగనాజన్మంబునఁ బుట్టనున్నయది. యందాఁ నేతద్వృత్తాంతము నెఱ
యఁ లేదని పలికి. రంభ యనునది యిప్పు డెందుఁ బోయె దానికిఁ దగినబుద్ధి చెప్పిన
లయు ననుడు నప్పుడంతి గడగడ వడంకుచుఁ గంబంబుమఱుఁగు వెడలి వచ్చి యు
ముగుల కెఱఁగిన లే లెమ్ము నీ వీకథ యెక్కడం దడవిన నాలో నెఱుంగుదుగద
యని పలికిన నలువ నగుచు నిలాగు మఱి యెవ్వరు నెఱుంగరుగదయా. ఈకథ
యింకఁ జెప్పినట్టివారును వినినట్టివారును ధాత్రియందుఁ బుత్రపౌత్త్రి
ప్రపౌత్త్రాదిబహుసంతతిఁ దనర్చుచుఁ జిరకాలంబు ప్రచురసంపదభివృద్ధిశోభిత
శుభసౌఖ్యంబులు గాంతు రిది యంతయు నావశ్యకంబుగ నుదయాశీర్వాద
బని పల్కిన. 64

చ. సతి పతిఁ జూచి మీఁచలము ♦ సాగినఁ జాలును మీఁది లబ్ధిసం
ద్గతియ కడుఙ్ నిరర్గళత ♦ ధాత్రిఁ బ్రవర్తిలనిం డటంచు నిం
పతిశయిలంగ నవ్వె నపు ♦ డచ్చటు నాసి తదాజ్ఞ నేను సా
క్షితిపయి ద్వారకాపురిని ♦ జెందితి జన్మము వారకాంతనై. 65

క. అని యీజన్మంబునఁ గల, తనవర్తన మించుకయును ♦ దప్పక యీ[illegible]
వినుపించి విచిత్రజ్ఞా, ననిధానము శిశువు రాజు ♦ నకు నిట్లనియెన్. 66

క. కలభాషిణి యనుపేరన్, వెలయుచు నే నానెలఁతి ♦ విదగ్ధల వారా
లలఁ గడప నోదవె నంతట, నలినజునదయోక్తఫలము ♦ నా కానున్నై. 67

తే. శక్తిగుడిలోనఁ బ్రాగ్జన్మ♦సమయమునను
నాకు నిద్దివ్యహారసం♦దర్శనంబు
కలిమి వింటిఁ గదా యది ♦ దలఁచి యిప్పు
గ్రమ్మరంగ రెండేండ్లకుఁ ♦ గంటి ననుట. 68

క. అలరుచుఁ బ్రమదాశ్చర్యం, బులు మనమునఁ దనరి వినయ♦మున నుతిసేయన్
యలఘువ్రతుఁ డాబాలిక, కిలఁ జాఁగిలి మ్రొక్కి లేచి ♦ యిట్లని పలికెన్. 69

క. తొలుతటిజన్మమునందును, గలభాషిణి యనఁగఁ బరఁగి ♦ [illegible]
యలఘుచరిత్రలలో నా, తలఁపున నొకవర్తనంబు ♦ దార్కాణయ్యెన్. 70

తే. అనుడు నీ కేమి దార్కాణ ♦ మయ్యెఁ జెప్పు
మనుచు నానృపుఁ డడుగ న♦య్యతివవలనఁ
దగఁ గళాపూర్ణునినిచం♦దము జపంబు
తెఱఁగు నాసభఁ బడినరీ♦తియును చెప్పె. 71

ఉ. చెప్పి యతండు బాలికకుఁ ♦ జేతులు మోడ్చుచు నిమవాక్యముల్
దప్పవ యందు నామధుర♦లాలసవైనవిధంబ యిప్పు డే

యొప్పిఁక నీకు నాథుఁడుగ ♦ నున్న మహామహు నాన్నృపాలు నా
కెప్పుడు చూడఁగాఁ గలుగు ♦ నింతయుఁ జెప్పుము నీవె నావుడున్. 72

ఆ. క్షితిసుపర్వ యేను ♦ జెప్పిన నిఁక లెస్స, యుండ దది యెఱింగి ♦ యున్నవారు
మీరలెల్ల నడిగి ♦ వీరు చెప్పఁగ విను, మనియె శిశు వతండు ♦ నాదరమున. 73

తే. ఆసభాపతిఁ జూచి యా♦యమ్మయాఁడు, పలుకు వింటి నృపాల యే♦ర్పఱుపవలయు
నాకు మీపేళ్ల మీవర్త♦నముల నేత, దీయనామవర్తనములు♦దెలియఁబడఁగ.

మ. ఇది యేలోకమొ యేపురంబొ మఱి మీ ♦ రెవ్వారొ యీబాల యె
ట్టిదియో యేమియుఁ గాన కెంతయును నా♦డెందంబు విభ్రాంతతన్
జెదరన్ మూర్ఛపడి యున్నవాఁడఁ దెలియం ♦ జెప్పించుకోవేళ గ
ల్గద యిందాఁకను దత్కథాకథనలీ♦లాభవ్యవైచిత్రిచేన్. 75

సీ. అనుచు సజ్జనపాలుఁ ♦ డట్లు యీవేళ గ, ల్గద యన్నమాట నీ♦కతయు నాకు
సమఁగఁగ నెడలేద ♦ యంతకంతకు నద్భు, తపుఁగథ లోదవ నిం♦దాఁక ననఘ
వింటిమి కొంత నీ♦వృత్తాంతమిపుడు మీ, విధ మింకఁ జెప్పెద♦వినుము దెలియ
నేఁ గళాపూర్ణుఁడ ♦ నీవె స్వభావుఁ డి, చ్చినయట్టిమణియును ♦ శింగిణియును

తే. నమ్ములును వీరు ప్రథమాగ♦మాదులైన
యట్టినలువురు మఱి సత్వ♦దాత్మఁ డాతఁ
డాతఁడు మదాశయుండు రూ♦పానుభూతి
యల్లయది యాకెబిడ్డ యా♦యరిదిశిశువు. 76

చ. తనగురుఁ డమ్మదాశయుఁడ ♦ తప్పక యట్లు మమున్ భజించి మున్
జని చనుదెంచినాఁ డిపుడు ♦ నాకసకుం దను నట్లు నాదుద
ర్శనమున సేద దేఱె నని ♦ జాయయుఁ దాను ముదద్భుతంబులన్
దనరుచు నిట్లు ముందట న♦తం డిడినాఁడు పసిండితొట్టితోన్. 77

వ. దీనిపేరు మధురలాలస యనం బరఁగు నని యాయాపేళ్లవారి నందఱిం జూపి చె
ప్పి యిది యంగదేశంబు నగు నీపురంబును గ్రముకకంఠోత్తరనామధేయంబ నే
జనియించినదియుఁ గాసారపురంబ యది యిచ్చటి కనతిదూరంబున నున్న య
ది యన్నియుఁ జెప్పనేల వెరసుమాట యొకటి గల దని యిట్లనియె. 78

సీ. అజుఁడు వాణికిఁ జెప్పి♦నట్టి యాకథలోని, వారిపేళ్లును వారి♦వర్తనంబు
నొకటియుఁ దప్పక♦యుండ మాపేళ్లును, మావర్తనములు నై♦మదికి మిగులఁ
బరమాద్భుతం బొన♦ర్పఁగ శారదావద, నప్రతిబింబాది♦నామకర్మ
కల్పనాకేళిప్ర♦కారమాత్రములైన, యస్మదాఖ్యానక్రి♦యాదికముల

తే. నోడ నెందు నొకింత వి♦జ్ఞోసుపడక
సమ మగుట యెట్లొ యనువిచా♦రము గలిగియు

సమముఁ దత్కథలకును విఘ్నంబు సేయఁ
జనమి యూరక యుంటిమి ♦ వినుచు మేము. 79

క. అంతటఁ దత్కథతుదవృ, త్తాంతముచే దీని మాకు ♦ నాసందేహం
బంతయు ననుటయును మహీ, కాంతున కిట్లనియె నతఁడు ♦ గడు చోద్యముగాన్.

తే. అజుఁడు చెప్పినకథలోని♦యట్ల తండ్రి
యాఁడుమానిసియును మగ♦వాఁడు దల్లి
యును మహీపాల నీకు నా♦యుల్లమునకు
నిది వెలి గొనర్చుచున్నది ♦ యెఱుఁగఁ జెపుమ. 81

క. అన నాకును దద్వాక్యం, బనయము చిత్ర మగుచున్న♦యది యాశిశు నా
త్మ నెఱుంగనియది లేదీ, యనుభావము చూడ నహుగు ♦ మది దెల్పపడన్. 82

క. ఆవాక్యము నీబాలిక, యావనఫలకథయు నవిది♦తార్థము లెందుకా
భావింప నొకటి పోసఁగుఁ, భావి యగుటను మొద లిది వి♦నం దగుఁ దెలియన్.

క. అలఘువ్రతుఁ డపుడు కృతాం, జలి యై యాశిశువుఁ జూచి ♦ సర్వము నీకుం
దలఁపఁగ విదితమ యీభూ, తలపతిజన్మము తెఱంగు ♦ దయఁ దెలుపఁ దగున్.

వ. మున్ను నీకారణంబున నీకళాపూర్ణకథాకర్ణనఫలమహాత్త్వంబు వింటిఁ బడసి యిట్టినాజపంబునకు ఫలం బైనయితనికథ వినికియు నీకృపసే కలిగెను తనమాత్రం బును గాక యీకల్యాణచరిత్రుని ప్రత్యక్షంబు చూడఁగంటి నత్యద్భుతం బైనయీతనిజన్మ ప్రకారంబును సవిస్తారంబుగా నానతి యిచ్చి నన్ను గృతార్థునిఁ జేయు మనిన నమ్మధురలాలస యి ట్లని వినుపించె. 85

సీ. భూవిబుధోత్తమ ♦ నీవు మృగేంద్రవా, హనగేహమునకు ము ♦ న్నట్లు వచ్చి
నపుడు మణిస్తంభుఁ ♦ డనుసిద్ధుఁడును సుము, ఖాసత్తి యనియెడు♦నతనిసఖియు
నాతోడిసంభాష♦ణమున వర్తిలుచుండి, రెఱుఁగుదు దగ నని ♦ యేర్పడఁగ
దత్పూర్వవృత్త మం♦తయుఁ దెల్పి యి ట్లను, వారలు యోగప్ర♦వర్తనమున

తే. నమ్మహాశక్తిభవనంబు♦నందుఁ గొన్ని
నాళ్లు విజితేంద్రియతఁ బ్రవ♦ర్తిల్లుచుండి
రదియు నీకును దెలిసిన♦యదియె యంత
వా రచటు వాసి చని యొక్క♦వనములోన. 86

తే. రతిసలిపి రందు సిద్ధుఁడో♦యతివ నీవు, పురుషుఁడవుగమ్ము నాకిత్వ♦మును భజింతు
నే ననుచు విపరీతర♦తేచ్ఛఁ బలికి, పలుకుటయు నాదరమున న♦జ్జలజముఖియు.

క. స్త్రీత్వము నీ వొందుము పురు, షత్వము నేఁ దాల్తు నని ని♦జప్రియుఁ బలికెక్
సత్వరత నట్ల వారల, స్త్రీత్వము పురుషత్వము విప♦రీతము లయ్యెన్. 88

వ. అప్పుడు. 89

మానినీవృత్తము. ఎక్కడనుండియొ కల్గెను సిద్ధున • కేమఱుపాటఁ గృశోదరమున్
జొక్కుపుగుబ్బలు గొప్పపిఱుందులు • సోగకనుంగవ యొప్పిదమున్
జక్కనిముద్దుమొగంబు నితాంతల•సత్కబరీభరవైభవమున్
మిక్కిలిఁ గోమలమైనశరీరము • మీఱఁగ నాఁడుదనంబుపసల్. 90

ఆ. చాలనద్భుతముగ • నాలలితాంగియు, ధవునిరూపొకింత • దప్పకుండఁ
బూనె నాతఁడంబ • నూనూఁగుమీసలు, గుఱుచపల్లజడలు • కొమరుమిగుల.

ఆ. నలువుగిలుప్ప దంప•తుల కొకప్పుడు దడం,బడను గాని యెట్టి•యెడల నట్లు
జగతి నాఁడుదనము•మగతనమునుదడం,బడుచుకొనుట యెందు•నెఱుఁగఁబడదు.

తే. స్త్రీత్వపురుషత్వదశ లిట్లు•చెందువేళ, వారి కొండొరులపై దృష్టి•వర్తిలుటను
దొరికె నొండొరుచూపులొం•డొరులకట్లు,భావనయెప్రధానం బెట్టి•పట్లనరయ.

ఆ. అమ్మెయిం బరస్ప•రాకృతివ్యత్యయం, బగుటఁ జూచికొని మ•హాద్భుతంబు
హృదయమునవహించి•రిది యేమిమాయయొ, కోయటంచువారు•గొంతతడవు.

సీ. అంతట నాసుము•ఖాసక్తి యాత్మలోఁ, దన్నిమిత్తంబును • దలఁచుకొనుచుఁ
దననాథువదనంబుఁ • గనుఁగొని యిప్పుడే, ననినట్టిమాటమ•హత్త్వమ యిది
తప్పదు మును జర•త్కాయ మే నలశక్తి,సన్నిధి వీడ్కొను•సమయమునను
నను సత్యవచనఁగా • నొనరింప నాయమఁ, బ్రార్థించితిని వృథ • యైచన దది
తే. శాసనస్తంభలిఖిరీతిఁ • జర్చ సేయ, ననిన విని యింక నేమియు • ననకు మెద్ది
యాడఁబోనఁగ నెల్లనో•యనుచుఁబలికె, నమ్మణిస్తంభుఁడు భవిష్య•దర్థవశత.

వ. ఇట్లు పలికి వెండియు నిట్లనియె. 96

తే. నీను గర్భంబు గాకుండ • నాకు నాకు
కొడుకు నీమాటమిన గలు•గుటకు నీకు
వరము లిచ్చినయవ్వాణి•వాక్య మెట్లు
ఫలితముగ నున్నదియొ యెందుఁ • బదరఁ జనదు. 97

చ. అదియును గాక యంగనల • కంగజసంగరకేళికావిశే
షదశలయందు నెక్కుడఁట • సౌఖ్యగతుల్ మగవారికంటె నా
కిదియు నెఱింగికొ నిపు డ•భీష్టము గావున నిట్టు లుండఁ గొ
రెద నొకకొన్నినాళ్లు విహ•రింపుము నీవును బూరుషాకృతిన్. 98

వ. అనిన విని సుముఖాసక్తి యాయనఘ నీ వేరూపంబున నుండు మన్న నీదువాక్యం
బు నాకు వేదవిధిసమానంబు గావున నీపల్కినయట్ల చేసెద నని తదుక్తప్రకారం
బునఁ దనపురుషరూపంబుతోడ నమపుచుండె మణిస్తంభుండును నట్టినారీరూ
పంబున మదనక్రీడలు సలుపుచుండె నప్పుడు దమసుముఖాసక్తిమణిస్తంభనామ
ధేయంబులు స్త్రీత్వపురుషత్వంబులవెంబడిన వీడ్పాటుగా సంకేతంబులు చేసికొ
ని రంత నాకృత్రిమవనిత తనపురుషుండును దానును నానావిహారయోగ్యంబు

లైనయారామప్రదేశంబులు చూచువేడ్కఁ దనసింహంబు నాకర్షించి తదారు
ఢులై దానియభీష్టసంచారవేగంబునకు సంతసిల్లుచు నంతరిక్షంబునం జరియి
చుచుండి యెదుట నొక్కపురంబుఁ గని తనహృదయవల్లభున కిట్లనియె. 9

క. పురమల్లదె యద్భుతగో, పురమై వరణమిషలసిత◆పుణ్యస్త్రీనా
పురమై విభవములకుఁ గాఁ, పురమై శోభిలెడు నగ్ర◆మునఁ గనుఁగొంటే. 10

చ. కలకలహంససారసబ◆కప్రముఖాంబువిహంగమండలీ
కలకలనాదలీలఁ దన◆కైరవతామరసాటలక్ష్మిజో
కలకలమానసాభ్యుదయ◆గౌరవముల్ సరిగా దటంచుఁ దాఁ
గలకల నవ్వుచున్న పరి◆ఖావలయంబువిధంబుఁ జూచితే. 1

క. ఈరమ్యపరిఖనడుమన్, సారపుశృంగములతోడ ◆ సాలము పద్మా
కారత నొప్పెఁగ నిది కా, సారపురం బండ్రు కొలని◆చాడ్పున నునికిన్. 1

క. తోరణములింద్రధనువుల, తోరణము లొనర్ప నొప్పు◆తోరపుఁబుగముల్
సారపురీతుల నీకా, సారపురీతులకు రావు ◆ చర్చింపంగన్. 1

ఉ. తోరపువస్తుసంపదల◆తో రమణీయత నొప్పు నిప్పురం
బోరమణుండ రత్నఖచి◆తోజ్జ్వలసౌధవిహారిణీసక
ర్పూరపువీటికారుచిర◆భూరిసుగంధసమేతవాతసం
చాలకృతావిదూరసుర◆సంపదపూర్వమనఃప్రమోద నై. 1

క. ఇచ్చోటికిఁ దొల్లియు నే, వచ్చి యెఱుంగుదును దీని◆వైభవమహిమం
బచ్చెరు విందు వసింపఁగ, నిచ్చ యగుచు నున్నయది య◆ధీశ్వర నాకున్. 1

క. అని పలికి యంతటను దీ, నిన దిగవలయు నని యపుడ ◆ నేలకు డిగ్గం
దనసింహవాహనముఁ బ, ట్టి నిజేశుఁడుఁ దాను దాని ◆ డిగి నడిచి చనన్. 1

వ. అప్పట్టణంబేలురాజు సత్వదాత్ముం డనెడువాఁడు వాహ్యాళిం బోయి తి
యరుగుదెంచుచు నాపూఁబోఁడిరూపలావణ్యంబు లాపోవక నిర్నిమేషుం
నిరీక్షించి తదనంతరంబున. 1

క. ఒంటనిరాజులఁ గప్పము, గొంటిఁ మే లేర్చి కలికి◆గుబ్బెతలను వా
రింటఁ గల రంతకంటెను, గంటికి నింపైనవాలుఁ◆గంటిఁ గంటిన్. 1

క. అనరాదు గాక నాయిం, టన కాదిటువంటిచెలువ ◆ నాకంబునఁ గ
ల్గునె చెప్పనేల సకలా, వనితలనాయకులయిండ్ల ◆ వనితలసుద్దుల్. 1

క. ఆసిద్ధునిసంబంధం, బీసౌందర్యైకనిధికి ◆ నేరీతినొకో
దోసం బిట్టటు భావన, చేసినఁ దెలియుదము వారు◆చెప్పిన నింకన్. 1

మ. అని చింతింప యదృచ్ఛ నచ్చెలువ త◆న్నావేళ నీక్షించినన్
ఘనసైన్యంబులు గొంత మించఁ దనతు◆త్ఖాణంబు తేజీ జవు

క్కున దాటించి గుదించి చిత్తరువుబా•గుల్ మీఱ నాడించె శో
భనతద్వల్గనవల్గదగ్రిమరుచి•స్ఫాయత్కిరీటంబుతోన్. 111

వ. ఇవ్విధంబున ఘోటకంబును నొకింతవడి యిట్టట్టు ద్రొక్కించి యాఁకించి కించి
మదంచితరత్నకంకణక్రేంకారంబులు కందళింపఁ గందం బప్పళింపుచు నిలిపి
యుండు. 112

సీ. కేయూరమాణిక్య•కిరణముల్ మెఱయంగఁ, జెలికానిమూఁపునఁ • జెయ్యిఁ జేర్చి
రత్నాంగుళీయక•ప్రభ పేరెములు వాఱఁ, గేలిపద్మంబు కెం•గేలఁ ద్రిప్పు
లలితదంతాగ్రకాం•తులు దొలంకఁగ దండ, ధరునితో రిత్తమం•తనము నడపు
తెలినవ్వుడాలు ము•త్తియపుఁ జౌకట్లఁ బెం, పఁగ నర్మసచివుతో • సరసమాడు

తే. మణికిరీటంబు చాలించి • మగుడ దిద్దుఁ, దళుకుకొనగోర మీసల•నులి యడల్చు
నాచకోరాక్షి తనుఁజూచు•టరసి యరసి, భావజవికారములు కపుఁ•బరిఢవిల్ల.

ఉ. కంతువికార మీకరణి • గాటముగాఁ దనయందుఁ బ్రస్ఫుట
క్రాంతిగ నున్నచో నొకఁడు • కానుక యిచ్చినపూవుబంతి భా
స్వాంతరసీమ నద్దుకొని • యామృగలోచనఁ జూచెఁ దాన న
క్కాంత యొకింతజాఱుచను•కప్పు ఘటింపుచు మోము వంపఁగన్. 114

వ. అంత నశ్వంబు డిగ్గి తా నొక్కరుండ యాసిద్ధునిఁ జేరంబోయి మహాత్మా మీర
లెచ్చటనుండి వచ్చితి రెందుఁ బోవుచున్నవారు మీనామధేయంబు లెవ్వి యి
వ్వనిత మీ కేమి యగు నని యడిగిన నతండు తమవచ్చినతెఱంగు చెప్పి యే మ
ణిస్తంభుం డనువాఁడ నాపూఁబోఁడి సుముఖాసత్తి యనుపేరం బరఁగు నని ప
లికి యిది తనభార్య యని యెఱింగించిన నీకురంగలోచన యేతెఱంగుననైన
సన్నిధి నున్నం జాలు నటమీఁద భాగ్యవశంబున నైనయట్లయ్యెడుఁ గాని య
ని చింతింపుచు నతం డతనికిం గపటవినయంబునం గృతాంజలి యై. 115

చ. హృదయము రంజిలంగ మిము • నెంతయు భక్తిని గొన్నినాళ్లు మా
సదనమునందు నుంచికొని • శక్త్యనుసారకృతోపచారసం
పదఁ బరిచర్య సేయుటకు • మామది నున్నది వేడ్క మీర లే
తదభిమతం బొనర్చు టుచి•తంబు మహాత్మక సిద్ధశేఖరా. 116

క. అనిన మణిస్తంభుం డం, గనవదనముఁ జూడ నట్ల • కాని మ్మెందుం
డిన మన కేమీ యని భ, ర్తను బలికెఁ నగుచు నాకు•రంగేక్షణయున్. 117

క. ఆరీతి ననుమతించిన, వారలఁ దోడ్కొనుచుఁ జనియె • వసుభావరుఁ డిం
పారెడునవమణిమయశిబి, కారూఢులఁ జేసికొని ని•జాలయమునకున్. 118

తే. ఇట్లు దోడ్కొనిచని కరం•బింపుమీఱు, నట్టిమణిగేహములు పైఁడి•పట్టెమంచ
ములును సొమ్ములు పరిమళ•మ్ములును జేటి, కాజనంబులుఁ గడు నధి•కముగ నిచ్చె.

క. ఇచ్చి పలుమాఱు వారల, నచ్చటికిం జని వినీతుఁ • డై కొలుచుచుఁ దా

నచ్చెలువను దనయొద్దకు, వచ్చుట కడిగించెఁ దగిన◆వారలచేతన్. 120

ఆ. ఆలతాంగియుఁ దన◆కప్పటి కొక్కింత, గర్భజననశంక◆ గల దటంచుఁ
జెప్పి సిద్ధసుతుని◆ సిద్ధున కీక యేఁ, గలయ నన్యు ననుచుఁ◆ గడపిపుచ్చె. 121

క. ఆవారిజముఖి కంతట, వేవిళ్లుదయించెఁ జిక్కె◆ నెమ్మేను గడున్
భావము మృద్భక్షణవాం, ఛావర్తనఁ జెందె గర్భ◆సంసూచనగాన్. 122

కవిరాజవిరాజితము.

కడుఁ గృశమైనసనాభిని మధ్యముఁ◆ గన్గొని కన్గొని యేమొ బలం
బెడలఁగఁ జిక్కెఁ గరం బపు డంగము◆ లెల్లఁ దదీయకృశత్వముఁ బోఁ
గడఁగుటయుం బొదలెన్ గఠినం బగు◆కాంతచనుంగవ మున్నునఁ దా
బడలదు తత్పరిపుష్టితతిం గను◆పట్టె మొగంబుల నవ్వొదవన్. 123

మ. కడుఁ దోరంపుఁబయోధరంబులమొనల్◆ గప్పారుచుం బర్వెన
ప్పుడు తద్వక్త్రసుధాంశుబింబ మనయం◆బుం బాండురశ్రీ గనం
బడియెన్ గార్తికపూర్ణిమాతిథిబలెన్◆ భావించి చూడంగ నె
య్యెడనున్ స్థానగుణంబునం గలుగవే◆ యేమేమియుం జిత్రముల్. 124

తే. అంతఁ గడుఁ గాను పొదలె ర◆త్యాశ వదలె
వళులు విరియంగఁ బాఱెఁ బే◆రలఁత మీఱె
నాభి వికసించె గతులమాం◆ద్యంబు మించె
సతికిఁ బ్రొద్దులనెల చొచ్చె◆ జడత హెచ్చె. 125

క. ఈరాజోత్తముఁ డంతట, నారమణికి నుద్భవిల్లె◆ నైదుగ్రహంబుల్
సారగుణత నుచ్చస్థా, నారూఢిం దనర భవ్య◆మగులగ్నమునన్. 126

సీ. సకలదిక్కులను బ్ర◆సన్నతఁ గాన్పించెఁ, జలువ నెత్తావిగా◆డ్పులు చరించెఁ
గుసుమవర్షంబు లో◆కుల కద్భుతము చేసె, శుభలీల దివ్యదుం◆దుభులు మ్రో[illegible]
సర్వామరులజయ◆శబ్దముల్ విలసిల్లెఁ, బరఁగఁ ద్రేతాగ్నులు◆ ప్రజ్వరిల్లెఁ
బరమసాధుజనంబు◆ భావంబు లుప్పొంగెఁ, గలుషచారిత్రుల◆బలిమి గ్రుం[illegible]

తే. శౌర్యగాంభీర్యధైర్యసౌ◆జన్యనీతి, సత్యకీర్తిప్రతాపాది◆సకలసుగుణ
పుంజరంజిష్యమాణభూ◆భువనుఁడగుచు, నిమ్మహారాజవరుఁ డుద◆యించునపు[illegible].

వ. బ్రహ్మదేవుం డితనితల్లిదండ్రులకు నాగంతుకంబులైన వర్తమానస్త్రీత్వపురు[illegible] త్వనామధేయంబులు చూడక సహజస్త్రీత్వపురుషత్వనామధేయంబు ల[illegible] బెంచి యవ్విధంబున నవ్విభునకు మణిస్తంభుండు తల్లి యనియు సుముఖాస[illegible] తండ్రియనియుఁ బలికినవాఁడతనివాక్యంబున కన్యథాభావశంక గలదే యమ్మ[illegible] స్తంభుండు పుత్త్రోదయం బైనయనంతరంబ తనతొల్లిటిమగతనంబు [illegible] కును సుముఖాసత్తియాఁడుతనంబు సుముఖాసత్తికిని గలుగునట్లు నాయా[illegible] చేతం బలికించి యాభార్యయుం దాను దమతమపూర్వనామధేయంబుల[illegible]

ననఁ దిరిగి యోగాభ్యాసభాసురు లగుచుఁ గాసారపురంబునన యున్నవార
లీరహస్యంబు వారివలనం దార్క్ష్యుణిగాఁ దెలియవలసినఁ దెలియుం డని పలికి
యి ట్లనియె. 128

ఉ. ఎప్పు డితండు పల్లి కుద • యించెఁ గిరంబు విచిత్రలీలమై
నప్పుడె గల్గె గహ్వరవనము • గహ్వరవన మెప్పుడు గల్గె నిచ్చెఁ దా
నప్పుడె వచ్చి యొక్కముని • యమ్ములు విల్లు స్వభావసంజ్ఞతో
నొప్పెనుసద్ధుఁ డిందుఁ బ్రథ•మోత్తమభావము గాన రెవ్వరున్. 129

సీ. అంతఁ గళాపూర్ణుఁ • డనునాము మితనికి, నిడియె నాసిద్ధలో•కేశ్వరుండు
నప్పుడె తత్పట్ట•ణాధీశుఁ డతనిన, ద్యోయహ్వవనాదిమ•హోన్నతి విని
యితఁ డెవ్వఁడో మహా•ద్భుతనైభవుఁడు దివ్య,పురుష వర్యుండుగాఁ•బోలు నితని
తల్లి నే నితరసా•ధారణంబుగఁ జూచి, కామించి పాపంబు • గట్టుకొంటి

తే. నిది యెఱుఁగఁ జేయఁ దగు నేమి • యిచ్చి యైన
ననుచు నాసాధ్వికడ కేగి • యమ్మ మిమ్ము
నెఱుఁగ కొనరించినట్టినా•యెగ్గు లెవ్వి
గల్గినఁ గృతార్థచిత్త వై • కావు మనుచు. 130

వ. తత్ప్రియంబుగా నితనికి రాజ్యాధిపత్యం బెల్ల సమర్పించి తాను మంత్రి యై కొలి
చి యుండె నని చెప్పిన నలఘువ్రతుం డాబాలికం జూచి స్వభావుం డనంబరఁగు
నాసిద్ధుఁ డెవ్వఁ డేమికారణంబున నమ్మణియు శరచాపంబు లితనికిఁ దెచ్చి యి
చ్చె నని యడిగిన నది యి ట్లని చెప్పె. 131

సీ. ఓవిప్రవర యాస్వ•భావాఖ్యసిద్ధుండు, విను సుముఖాసత్తి•జనకుఁ డాతఁ
డాపుత్త్రి జనియించి•నట్టిపిమ్మటఁ దన, కాంతను విడిచి దే•శాంతరి యయి
తిరుగుచు నాహూరి•పురమున కేతెంచి, యందు దత్తాత్రేయు • నఖిలయోగి
విద్యారహస్యకో•విదుమహామహుఁ దప, శ్చర్యచేఁ దనకుఁ బ్ర•సన్నుఁ జేసి

తే. కనియెఁ దత్కృపచేత యో•గప్రకార
ములు సమస్తంబు తద్యోగ•విలసనమున
భావ మెప్పుడు దనయందుఁ • బాదుకొలుపు
చునికిఁ దాను స్వభావాఖ్య • నొసరఁ దాల్చె. 132

ఆ. అనుడు వినయ మొప్ప • నలఘువ్రతుండు కే, ల్మోడ్చి సకలబోధ•ములకు నిధివి
నీ వెఱుంగనియవి • లే వెవ్వి యోగముల్, చెప్పవలయు ననిన • శిశువు పలికె.

క. విమలాత్మక వినుము ప్రశ, స్తము జీవాత్మపరమాత్మ•సంయోగము యో
గ మనఁ దదంగము లెనిమిది, క్రమమున వినుపింతుఁ దత్ప్ర•కారము దెలియన్.

వ. ఆయోగాంగంబులు యమనియమాసనప్రాణాయామప్రత్యాహారధారణాధ్యాన

సమాధులనం బ్రసిద్ధంబులై యుండు నందు నొక్కొక్కటి యనేకభేదంబు లగు
నవి యెఱుంగించెద వినుము. 135

మ. యమములన్ సత్యదయాక్షమాధృతిమితాహారార్జవబ్రహ్మచ
ర్యము లస్తేయ మహింస శౌచ మన నొప్పారున్ ధరిత్రీసురో
త్తమ యందున్ దశభంగులై పరుల బాధం బెట్టకింపారు బొం
కమి సత్యంబు పరార్తి కోర్వమి దయాఖ్యం బెంపు మీఱుం గడున్. 136

క. విను మొరులతప్పులందున్, గనలక సైరించి యునికి క్షమ యనఁ బరఁగున్
ధనబంధువియోగాదుల, కును హృదయము కలఁగమికిని గొఱలు ధృతి యనన్.

క. ఎనిమిదికబళంబులు యతి, కినుమడి వనవాసి కతని కినుమడి గృహికిన్
విను లఘుభోజన మితరుల, కనఘ మితాహార మనఁగ నభినుతి కెక్కున్. 138

తే. విహితకర్మంబు లెందుఁగావించు నెడల, మఱి నిషిద్ధకర్మంబులు మాను నెడల
వాఙ్మనఃకాయకర్మప్రవర్తనంబు, నూవె యార్జవమన మహీసురవరేణ్య. 139

సీ. సన్న్యాసికిని బ్రహ్మచారికి నైష్ఠికుం, డగు వనస్థునకు నో యనఘచరిత
స్త్రీసంగమంబును త్రికరణంబులయందు,నొకయప్పుడును జేయకునికి బ్రహ్మ
చర్యంబు ఋతుకాలభార్యాభిగమనంబు, దక్కనబోంట్లతోఁ దద్విహార
మును మానుటయు గృహస్థునకును బ్రహ్మచర్యంబిఁక నస్తేయమనఁగ నెందు

తే. శౌర్య మెఱుఁగమి యెపుడు నేజంతువులకు
నెగ్గొనర్పక యునికి యహింస యనఁగ
శౌచ మన రెండుతెఱఁగులై శాస్త్రములను
బాహ్యమును నాంతరంబు నాఁ బ్రణుతి కెక్కు. 140

ఆ. అందు బాహ్యశౌచ మనఁగ మృజ్జలములఁ, జేయఁబడినయది ప్రసిద్ధి కెక్కు
నాంతరం బనంగ ననఘ ధర్మమున న,ధ్యాత్మవిద్యచేత నయినశుద్ధి. 141

క. విను నియమంబులు పది తప, మును సంతోషాస్తికత్వములు దానేశా
ర్చనసిద్ధాంతశ్రవణము, లును హ్రీయును మతిజపంబులును వ్రతము ననన్.

తే. కృఛ్రచాంద్రాయణాదికక్రియలు కాయ
శోషణము సేసి తపము సంతోష మనఁగ
నిప్పుడమి లాభమును గల్గె హృదయవృత్తి
నదియ చాలు నంచునికి సుమ్మనఘచరిత. 143

క. విను పుణ్యపాపములు గల, వనియెడువిశ్వాస మెద్ది యది యాస్తిక్యం
బనఁ బరఁగున్ న్యాయార్జిత, ధన మర్థుల కొసఁగు టొప్పు దానం బనఁగన్.

క. ఈశార్చన మన హరిఁ బర, మేశుం బూజించుటయును నెపుడును రాగా
వేశానతహింసాప్రమము, ఖాశంకలు లేనిహృద్వశోంగస్థితియున్. 145

సీ. అనఘాత్మ వినుము సిద్ధాంతశ్రవణమును, వేదాంతశాస్త్రంబు వినుచు నుని

వైదికలౌకిక♦వర్తనలకు దూర, మగునింద్యకర్మంబు♦నందు లజ్జ
యెయ్యది యది సుమ్ము ♦ హ్రీశబ్దవాచ్యంబు, విహితసదాచార♦విధులమీఁది
శ్రద్ధ మతి యనంగఁ ♦ బ్రస్తుతికెక్కును, వేదబాహ్యము గాని♦విమలమంత్ర

ఆ. మును గురూక్తమార్గ♦మున జపించుటయు న, ధీత మగుశ్రుతిస్మృ♦తీతిహాస
ముఖ్యవాఙ్మయంబు ♦ మునుకొని యావర్త, నంబు సేత జప మ♦నంగఁ బరఁగు.

క. వినుము విశిష్టాచారం, బును ధర్మప్రముఖనిఖిల♦పురుషార్థకరం
బును నగు నుపవాసాదిక, మనఘాత్మక సుప్రసిద్ధ ♦ మగువ్రత మనఁగన్. 147

క. ఈయమనియమంబులు గల, ధీయుతుఁ డధికారి వసుమ♦తీసురవర నీ
శ్రేయస్కరాసనప్రా, ణాయామాద్యుత్తరప్ర♦యత్నంబులకున్. 148

వ. ఆసనంబు లనేకభేదంబులం బ్రవర్తిల్లు నం దుత్తమంబు లయినకొన్నింటిని
వివరించెద. 149

క. వినుజానూర్వంతరభా, గనివేశితపాదతలుఁడుఁ ♦ గడు ఋజుకాయుం
డును నై కూర్చుండఁగ యో, యనఘాత్మక వెలయు స్వస్తి♦కాసన మనఁగన్.

తే. వామపృష్ఠపార్శ్వమునన ♦ వామగుల్ఫ
మమరఁ బార్శ్వాంతరమున గు♦ల్ఫాంతరంబు
నునిచి గోముఖాకృతి దృఢా♦సనత నునికి
యమలగుణ గోముఖాసన ♦ మనఁగఁ బరఁగు. 151

సీ. దక్షిణపాదంబు ♦ దక్షిణాంకమునన, దక్షిణాపాదంబు ♦ దక్షిణాంక
మున నిడి యిరుగేలు ♦ వెనుకగా వీడ్వడ, నిగుడించి బొటవ్రేళ్లు ♦ దగులఁబట్టి
యురముపైఁ జుబుకాగ్ర♦ మొనరంగ హత్తించి, దృష్టి నాసాగ్రసు♦స్థితము సేసి
యునికి పద్మాసన ♦ మన నొప్పు నిందుఁగొం, దఱు చిబుకవ్యవ♦స్థానియమము

తే. చెప్ప రొకకొంద ఱూరుసు♦స్థితిఁ గనఁ దగు
దోయి యుత్తానముగ నిడి♦ తొడలనడుమ
నట్ల పాణులు నిలిపి నా♦సాగ్రదృష్టి
యగుచు నునికి పద్మాసనం ♦ బండ్రు బుధులు. 152

తే. అనఘ తుదఁ జెప్పినట్టిప♦ద్మాసనవిధి
యందుఁ జుబుకాగ్రమును హృద♦యమునఁ జేర్చి
రాజదంతమూలంబున ♦ రసన చేర్చి
వాయుకర్షణ మొయ్యనఁ ♦ జేయవలయు. 153

క. కుడితొడపై వామపదం, బిడి యితరముమీఁద నితర ♦ మిడి నిశ్చలతన్
గడు కుదురై కూర్చుండుట, పుడమిన్ వీరాసనాఖ్యఁ ♦ బొలుచు మహాత్మా.

శా. అండాధఃస్థిత మైనరేఖ యుభయో♦పాంతంబులన్ గుల్ఫముల్
రెండున్ వీడ్వడఁ జేర్చి బాహుయుగమున్ ♦ వ్రేళ్లన్ గడుం జిక్కనై

యుండఁగ జానువులందుఁ బూన్చి వివృతాస్యుం డైననాసాగ్రవీ
క్షుం డై యుండెడునట్టియాసనము మించుఁ సింహసంజ్ఞాక మై. 155

మ. తనగుల్ఫంబులు రెండు నంటి యుగళాధశ్శైవనీపార్శ్వ వ
ర్తన నుండఁగ ఘటియించి హస్తములఁ దత్పార్శ్వంబు లత్యంతయు
క్తి నిరూఢిం గ్రహియించి వర్తిలుట యోధర్మాత్మ భద్రాసనం
బనఁ బ్రఖ్యాతి వహించి యుండు నది సర్వారోగ్యదం బెప్పుడున్. 156

క. తగ మేహనంబుపై స, వ్యగుల్ఫ మిడి దానిపైఁ దదన్యం బిడి గి
ట్టిగఁ గూర్చుండుట యోభ, వ్యగుణా ముక్తాసనాఖ్య మై సొంపొందున్. 157

క. కొందఱు సిద్ధాసన మని, కొందఱు వజ్రాసన మని కొనియాడుదు రిం
పొందఁగ దీనిని మఱియొక, కొందఱు గుప్తాసన మను కొంద్రు మహాత్మా. 158

చ. కరతలముల్ ధరిత్రిపయి గట్టిగ రెండును నూఁది వానికూ
ర్పరముల నాభిపార్శ్వములఁ బన్పడ నాని శరీర మెల్ల నం
బరమున దండలీలఁ గనుపట్టఁగఁ జక్కఁగఁ జాగి యున్కి సు
స్థిరయ మయూరసంజ్ఞ మగు నాసన మోధరణీసురోత్తమా. 159

తే. జగతిపైఁ బాదములు రెండుఁ జక్కఁ జూచి
పాణులఁ దదగ్రములు బిగఁబట్టి నుదురు
జానువులఁ జేర్చి యున్కి యోసాధుచరిత
తాపసేంద్రులు పశ్చిమస్థాన మండ్రు. 160

క. ఈయాసనములు మిక్కిలి, కాయలఘుత్వమును సకలగదనాశనముం
జేయుచుఁ బాపనికాయము, పాయం దోలుచును బరఁగు భవ్యచరిత్రా. 161

సీ. ధౌతనేతికపాలభాతినత్రిస్త్రాటి, కములు నాళియు నాగ సముదయోగ
షట్కర్మముల దేహసంశుద్ధికలితుఁ డై, పరఁగ నీచెప్పినభద్రసింహ
పద్మాసనాదులఁ బరిచయం బమరంగఁ, బ్రణవసంఖ్యాభేదగుణనిరూఢిఁ
గొమరొందుపూరకకుంభకరేచకం, బులవిశేషంబులఁ గొలుపునీవు
తే. చున్న యట్టిప్రాణాయామ మోమహాత్మ
సలుపఁ జలుపంగ మారుతజయము గల్గు
నంతకంతకు సంసిద్ధి నతిశయిల్లు
నాఁడునాఁటికి మేనిలో నాళు లెల్ల. 162

తే. విను మపానంబునకు రెండువ్రేళ్లయెడను
బైని నెసఁగుపావకునియున్కిపట్టునకును
బైని తొమ్మిదివ్రేళులపాటియెడను
ధరణిసురవర్య నాడికందంబు వెలుఁగు. 163

తే. ఉండుఁ దనువున నెబ్బది• రెండువేలు
నాడు లొకటియు నూఱు గ•ణ్యంబులందు
నందుఁ బదునాల్గు శ్రేష్ఠంబు • లందులోన
మూఁడు నుతి కెక్కు నందును • ముఖ్య మొకటి. 164

వ. పదునాల్గునాడులలోపల సరస్వతీప్రముఖంబు లైన యేకాదశనాడులు, జిహ్వా
దివ్యాపారకారణంబు లై పరఁగు నిడాపింగళ లనునాడీద్వయంబు వామదక్షి
ణనాసారంధ్రగామిను లగుచుఁ బ్రాణాయామసాధనం బై ప్రవర్తిల్లుచుఁ బ్ర
ధానతమం బైనసుషుమ్నాహ్వయనాడి బ్రహ్మనాడి యనం బరఁగుచు నాడీకం
దమధ్యవర్తిని యై బ్రహ్మరంధ్రగామిని యై యుండు నందుఁ బవనంబుఁ బ్రవే
శింపఁజేయుట యుత్తమయోగం బనం బరఁగు నింకఁ బ్రత్యాహారప్రకారంబు
లు వినుమని యిట్లనియె. 165

సీ. ఇంద్రియార్థములందు • నింద్రియంబులఁ బ్రవ, ర్తిలనీక కుదియించి• త్రిప్పుటొకటి
యవియందుఁ జరియించె•నదిసమస్తంబు నా, త్మయకాఁగ మనసులోఁ• దలఁచు టొకటి
నిత్యకర్మంబు ల•న్నియు నాత్మయంద సం, తతము చిత్తముచే నో•నర్చు టొకటి
తనువునఁ గలపదు•నెనిమిదిమర్మసీ, మలఁ గ్రమంబున గాఢప్పు • నిలుపు టొకటి
ఆ. యోగశాస్త్రశీల•యుతులు ప్రత్యాహార, భేదరీతు లనుచు • నాదరమున
సాంప్రదాయకముగ • సలుపుచు నుందురు, రోవసుంధరాసు•రావతంస. 166

సీ. పాదాదిగా జాను•పర్యంత ముర్వి యు, ర్వ్యాదిగాఁ బాయుప•ర్యంత ముదక
ముదకాదిగా మఱి • హృదయాబ్జపర్యంత, మగ్నియగ్న్యాదిగా • నందుమీఁద
భ్రూమధ్యపర్యంత•ము మరుత్తు మరుదాది, గా మూర్ధపర్యంత • మోమహాత్మ
నభము వర్తిల్లుఁ దా•నిక మది నైను భా, వింపఁగా వేత్వేఱ • విహితగతిని
తే. ధాతృవిష్ణురుద్రేశస•దాశివాఖ్య
దైవతములఁ బృథివ్యాది•తత్త్వపంచ
కమున ధారణ మొనరింపఁ • గా వలయును
బ్రణవమునను బ్రాణాయామ•భంగు లమర. 167

ఆ. అని మఱియును దద్ర•హస్యవిశేషంబు, లన్నియును వచించి • ప్రాణముఖ్య
పవనగతుల తెఱఁగు•పదునెనిమిదిమర్మ, ములును నాడు లుండు•పోలువుఁ దెలిపె.

వ. తెలిపి యింక ధ్యానప్రకారంబు వినుమని యిట్లనియె. 169

క. అప్రతిమముగ విజాతీ, యప్రత్యయవాసనాని•రాసవిచ్ఛి
న్నప్రవహదురుసజాతీ, యప్రత్యయరూప మగుచు • ధ్యానము వెలయున్. 170

క. అది సగుణధ్యాన మనన్, సదమలగుణ వినుము నిర్గు•ణధ్యాన మనన్
విదితముగ నిరుతెఱంగుల, మొదలిటి యది చేయ నితర•మును సిద్ధించున్.

చ. సగుణ మనంగ నింక విను • శంఖసుదర్శనముఖ్యచిహ్నితం
బగుపురుషోత్తమాకృతిఁ ద•దన్యము నిర్మలనిత్యచిన్మయం
బగుపరమాత్మరూప మది • యబ్బుట దుర్లభ మెట్టివారికిన్
సగుణవిలాసచింతనము • సల్పఁగ సల్పఁగ దాని భూసురా. 17

క. మానసము విష్ణునందున్, లీన మగుచు నించుకయుఁ జ•లింపక యుండన్
బూనుట సమాధి యగు వి, ద్యానిరతా యుక్తరూప • మది భావింపన్. 17

వ. యోగవిద్యాప్రకారంబు దీనిమహత్త్వంబునం జేసి యత్తైలంగున ధ్యానంబు ద
యందుఁ దిరంబుగా నిలుపుచు నాసిద్ధుండు స్వభావుఁ డనఁగ బరఁగె. 17

తరల. అతఁడు నిత్యము నాత్మయోగస•మాధికిన్ విజనస్థల
స్థితి మనంబునఁ గోరి పెక్కులు • దేశముల్ చరియింపుచున్
గతివశంబున జన్మదేశము • గాంచి యందుఁ గడున్ వివి
క్తతల మంచు వసించెఁ దా శత•తాళదఘ్నహ్రదంబులోన్. 1

సీ. అట్లు వసించి యో•గారూఢి నుండుచోఁ, దనయల్లుఁ డాలిసైఁ • గినుకవలన
మడువున నారీతిఁ • బడి తన్నుఁ జేర వ, యఃస్తంభమణి మొద • లైనయట్టి
వానిఁ గొన్నిటి నిచ్చి•తా నంపెఁ గానియ,ప్పుడు దనబాధుత్వ•ముచు వెలుపఁ
బోయిన బంధంబు • పోనీక తగిలించు, కొన నేల మగుడఁగ • ననుతలఁపున

తే. నంత నెంతయు బహుకాల•మరుగ నతఁడు,నియతివశమునఁ దద్యోగ•నిష్ఠ నా
హ్రదములోపల వెలువడి • యరుగుదెంచె, సకలబుధసేవ్య మైనశ్రీ•శైలమునకు.

ఉ. శీలితయోగవైభవుఁడు • సిద్ధుఁడు వేడుక మించఁ గాంచె శ్రీ
శైలము నీలలోహితల•సన్మణిచిత్రితసానువైభవో
త్తాలము సేవకేష్టఫల•దానవిధాననవీనదేవతా
సాలము నిత్యవర్ణగుణ•జాలము ముక్తిలతాలవాలమున్. 1

ఉ. పెల్లగిలెన్ గుబేరు మల • పెంపఱి ఘూర్ణిలె మందరంబు దా
విల్లయి వంగె మేరుగిరి • వింధ్య మిలన్ నెఱయంగఁ గ్రుంగె మా
పెల్లఁ దుషారమాత్ర మగు • నెన్న హిమాద్రికి సాజ మైప్రవ
ర్తిల్లెను గాన శ్రీనగము • శ్రీనగ మన్ ఘనకీర్తికిం దగున్.

సీ. నవపుష్పవనము నా•నామణుల్ గ్రుచ్చిన, పచ్చపట్టుఁ గబాయి•బాగు నె
ధాతుస్థలంబు లా•తతకుంకుమాంగరా, గప్రకారంబునఁ • గానుపింపఁ
దెలిడాలు పచరించు•సెలయేటికాలువల్, హారవల్లరులసో•యగము దాల్ప
బహువిధోపలయుతో•పత్యకాభాగభ, ద్రాసనలీలల • నతిశయిల్ల

తే. నపరిధరణిభృన్మూర్ధస•మాదరార్హ, పాదకటకంబు లమరంగఁ • బ్రణుతిఁ గ
యన్నగేంద్రునికిని గిరీ•టార్పణ కరి, యైనయుడిగంపుఁగత్తె మ•ధ్యాహ్నలఁ

క. సిద్ధమణుల్ గనుగనులున్, సిద్ధౌషధమూలికావి•శేషపుఁబనులున్

సిద్ధరసధునులు గూడి ప్ర, సిద్ధిగఁ జేకొన్నరూపు • శ్రీగిరి యయ్యెన్. 180

క. పాతాళగంగ యనియెడు, కైతవమున సన్నగేంద్రు•కాలికడియ ము
ద్ద్యోతించు గండశైల, వ్రాతమిషస్థితనగాంత•రప్రతిమలతోన్. 181

చ. ఘనపరిరంభసంభ్రమవి•కాసములం గనుపట్టినట్టిమి
న్ననుహారిపేరురంబు దన•యందును దార్కొనకుండ నొత్తి ప
ట్టిననిధిగర్భబాహువన•కీవిఁ బ్రవర్తిలు సన్నగంబు శో
భనఖచరద్రుమావిరళ•పల్లవతల్లజశోణపాణి నై. 182

వ. ఇవ్విధంబున నతిపవిత్రవిచిత్రమహిమంబున నతిశయిల్లుచున్న నగోత్తమంబు న
త్యంతభక్తియుక్తుఁ డగుచు నధిరోహణుం డగుచు మల్లికార్జునమహాదేవసేవా
విధానం బనూనంబున నడపి యదృచ్ఛావిహారంబున సంచరించువాఁ డొండు
నంతట భృగుపాతంబున కాయత్తపడు చున్న మణికంధరుం జూచి నీ వెవ్వండ
వీసాహసోత్సాహంబునకుం గారణం బేమి యెఱింగింప వలయు ననుటయు న
తండు దనపేరునుం జాతియుం దెలిపి తద్భృగుపాతోత్సాహపర్యంతంబు తన
పూర్వవర్తనంబు సకలంబునుం జెప్ప నందు వినంబడిననిజపుత్త్రీజామాతలవృ
త్తాంతంబున నత్యంతమానమానసుం డగుచు మఱియుం దద్విశేషం బతనిక
నెఱుకపడినంత యడిగి తెలిసి తాను సుగాత్రిజనకుం డగుట వినుపించి తనవర్త
నం బంతయుం జెప్పి శారదాదేవి యాసుగాత్రీశాలీనులకు నిచ్చినవరంబు లె
ట్లు ఫలితంబు లగునో యని యొకింత చింతించి యవి యట్లట్ల సఫలంబులు గాక
మానవుగా యని నిశ్చయించి మణికంధరున కట్లనియె. 183

సీ. నారదుపరిచర్య•చే రుక్మిణీకాంతు, శిక్షను సంగీత•సిద్ధిఁ గనుట
యమ్మానికరుణచే • హరిభక్తితీర్థయా, త్రాదిపుణ్యంబుల • నతిశయిలుట
నసమప్రమాదంపు•నడకఁ జేకుఱినశా,పము రాజ్యఫలముగాఁ • బనుపఱచుట
యధికపుణ్యప్రాప్య • మైనగంధర్వజా, తిని సముద్భవ మంది • తేజరిలుట

తే. యూహ సేయంగ నీ వింక • నొందుజన్మ
మమితసద్గుణసంపన్న • మగుట ధ్రువము
పుణ్యవాసన లూరక•పోవు సూవె
యెట్లుఁ దమతమఫలముల • నిచ్చుఁ గాని. 184

క. సుగుణగణైకనివాసం, బగుజన్మము నీకుఁ గలిమి • కాదిమహేతూ
పగమంబ చాలు నిచ్చట, భృగుపాతంబునకు నేమ•పేక్షిత మింకన్. 185

చ. అనుడు నతండు శ్రీమహితు • లై శుచివర్తను లైనవారికిం
దనయుఁడ నై జనించుటయె • తద్వ్రత మంచుఁ దలంచినాఁడ నా
విని యెటు లైన నెంతయుఁ బ•విత్రచరిత్రత నీకుఁ గాన్పడం
దనరినవారు మత్సుతయుఁ • దత్పతియుం దలపోసి చూడఁగన్. 186

ఉ. వారలు తల్లిదండ్రులుగ ♦ వాంఛ యొనర్చుట మేలు గాదె యుం
పారఁగ దాన నాకును బ్రి♦యం బగుటొక్కటి యెక్కు డప్రసం
బూరక పోదు నీమదికి ♦ నోపమి యట్టిమహోపకార మో
సారగుణాఢ్య యే సలుప ♦ శక్తుఁడ మీఁదట నీకు నెంతయున్. 187

సీ. తొల్లి యొకపుడు మ♦ద్గురువుల నే నాత్మఁ, బరిరక్షకొఱకును ♦ బట్టి నొకట
కావలయు నటంచు ♦ దైవసంప్రేరణ, నడిగిన నృపయించి ♦ యట్లు నాకు
నొసఁగుచు నిది యమో♦ఘోద్యమం బని పల్కి, వారలు నన్ను సిం♦హాసనమున
క్షత్రవంశంబు గాఁ♦గల దని రావాక్య, మరసిన నిప్పు నా♦యుల్లమునను
తే. గోడుక నై పుట్టుటకె యను♦కూల మగుచు
నున్న యది క్షత్రధర్మ మ♦త్యుజ్జ్వలముగ
జగతియే లేదు తక్కిన♦సందియంబు
లన్నియును మాని నామాట ♦ యాచరించు. 188

సీ. అనుపు నట్లేని నా♦యాత్మచందము విను, మట్లేను మానుచు ♦ ...
రాజ నౌటకును గా♦రణములు నున్న వింక,ను బవిత్రులౌచుంట♦ జనసము ...
కాంక్షచే నిష్ఠ డీ♦కరిమేశ్వరపుచరి, నులుకుచున్నాఁడను ♦ నుదియుఁ గాక
మదిలోని మెరమెర ♦ మాన దేమిటికి నం, టేని నెంతటిరాజ ♦ నైన నెట్టి
తే. పావనులయింటఁ బుట్టిన ♦ బహిరబహిర,రాతివర్గజయం బజ♦స్రమును గలిగి
వర్తిలుట యబ్బురము గాన ♦ వగపుగలదు,చిత్తమున నాకు నోమనఁ♦ పథ్యమన్య.
ఆ. అదియుఁ గాక రాజ్య♦మక్కమహాభూతంబు, సోఁకినన్ని ...♦సుజనులకును
లేనిచీఁకుఁదనము ♦ లేనిమూఁగితనంబు, లేనిచెవుడు గొడ్డ ♦ నొసఁగు నిలను. 190
తే. వేదశాస్త్రాదిసకలస♦ద్విద్యలందు
నెందుఁ గొదవ యించుకయు లేక ♦ నెసఁగునట్టి
బ్రాహ్మణులగోష్ఠిచే నట్టి♦రాజ్యదోష
ములు నివారింప నగు నని ♦ తలఁచితేని. 191

ఉత్సాహ. భోగ్యవస్తుతృష్ణ లేని♦పుడమిఱేనిదానముల్
యోగ్యములును గామిఁ జేర ♦ నొల్ల రు తనుద్విజుల్
మృగ్యతముల వారి వెదక♦ వచ్చుఁ గొలిచి యిట్టిచో
భాగ్య మతని కబ్బు టరుదు ♦ బ్రమకె యదియు నెక్కుడౌ. 192

వ. అట్లుత్తమద్విజులచిత్తంబు నారాధించి చెర్చుకొనియెద నన్నుఁ బద్నావకం
బెన్నినాళ్లకుఁ గలుగవలయు నవియే యొంచిచూచిన నొక్కొక్కటియ మిగు
లనసహ్యంబు లగుచు హృదయశల్యంబు లై యున్నవి నిప్పు సకలకార్యఘటనా
తిసమర్థుండవు నాకు నివ్విచారంబు వాయ నొక్క తెరువుసూప దక్షుఁడవు మని

మణికంధరుం డాస్వభావాఖ్యసిద్ధు నెంతయుం బ్రార్థించె నతండు నతనికి విషా
దనివారణంబుగా ని ట్లనియె. 193

క. సతతముఁ బెంపొందుజయో, న్నతి యొసఁగఁడునొక్కవిల్లు నవశరములు నీ
మతికిఁ దగినవి సృజించెద, క్షితి దత్తాత్రేయుదయక కృత్యము గలదే. 194

శా. నీ కింకన్ సృజయించి యద్భుతపుమాణిక్యంబు నే నిత్తుఁ దా
నాకర్షించును నీదుసేవ గాన సర్వామ్నాయశాస్త్రాదివి
ద్యాకారార్థత నొప్పువారి నది యాత్మాలోకమాత్రంబునం
జేకూర్చున్ సకలాశ్రితాళి కిఖిల క్షేమాయురారోగ్యముల్. 195

క. అని యపుడొకసింగిణి వి, ల్లును వాఁడిమెఱుంగుటమ్ములును గెంజాయం
దనరారు మణిశిలాకయుఁ, దనమాహాత్మ్యప్రకాశితముగ సృజించెన్. 196

తే. ఇట్లు సృజియించి దీని నీ వెప్పు డుదయ
మొంది తట మున్న యట్ల నీ కొసఁగ నిత్తు
నేను గనిపెట్టుకొని వచ్చి యివి యొదవుట
యెట్లొ యెన్నినాళ్లకొ యని యెన్నవలదు. 197

వ. అని పలుకుచుండ. 198

సీ. అప్పుడు చెరువ నరుగుచుఁ దద్వాక్య, ములు విని శివరాత్రిపుణ్యకాల
శోభితమల్లికార్జునదేవభజనోత్స, వాయాతులై నమదాశయుండు
నతనిభార్యయుఁ బురోహితులు నచ్చోటికి, నరుదెంచి యాసిద్ధవరుని నామ
మడిగి యెఱింగి మహాసమ్మదమున సా, ష్టాంగప్రణామంబు లాచరించి
ఆ. మాకు ఫలిత మయ్యె మల్లికార్జునదేవు, సేవమహిమ యిపుడు సిద్ధవర్య
నిన్ను వెదకి వెదకి కన్నులు సాఫల్య, గరిమఁ జెందె నిచటఁ గనుటఁ జేసి.

వ. అని పలికినంతలో నృపాలుండు. 200

మత్తకోకిల. ఏ మదాశయుఁ డక్షమహీశుఁడ హైహయాన్వయజుండ ని
బ్భామ యోయనఘాత్మ మత్ప్రియభార్య వీరు పురోహితుల్
ధీమహత్త్వగుణాభిరాములు దివ్యతేజులు ఋగ్యజు
స్సామతుర్యమహాగమక్రమసంప్రదాయధురంధరుల్. 201

క. ఓయనఘాత్మక దత్తా, త్రేయమహామునిని మాహురీపురనిలయున్
జాయయు నేనును వెరస, హాయతఁ గొలిచితిమి బహువిధారాధనలన్. 202

తే. కార్తవీర్యార్జునుఁడు చక్రవర్తి యగుచు
నంత ఘనుఁ డౌట నాయోగి నాశ్రయించి
కాదె తద్రాజకులజుఁడఁ గాన నేను
నమ్మునీంద్రు భజించితి నవ్విధమున. 203

వ. ఆదత్తాత్రేయుం డంతట నాకుం గలలోనం గానుపించి మదీయభక్తుండగు స్వభావుం డనుసిద్ధుం డొక్కరుండు గలం డతనివలన నీకాంక్షితార్థం బీడేఱు నతనిసందర్శనంబు సాధించునది యని చెప్పిన నేను దేవరయున్నచోటును స్వరూపంబును నెఱుంగక యనేకవిధంబుల నరయుచు నిచ్చటికి నిద్దేవతామాహాత్మ్యంబున వచ్చి యిప్పటిమీమాటల దత్తాత్రేయశబ్దంబు వినంబడుట నిది దెలిసిపోదము గాక యని చేర నేతెంచితిమి మాకుం జిరప్రార్థితం బైనభవద్దర్శనంబు దొరకె నింక మాయభీష్టంబులు సిద్ధించిన ట్లయ్యె ననఁ విని యాసిద్ధుండును తనుబ్రసిద్ధునిం జేయఁ బన్నినగురువులపన్నుగడకు నద్భుతసంతోషంబు లంతరంగంబుల నెంతయుఁ గందళింప నింత భక్తవత్సలుండవే యని యమ్మునిం దలంచి కేలు మొగిచి యంత నారాజునుం జూచి యి ట్లనియె. 204

క. ఏ నెవ్వఁడ నీకోరిక, లీ నైనను మద్గురూక్త • మిది యంటి గదా
యానియతిచేత నెల్లవి, గా నున్నవి యట్లొదవెడుఁ • గానీ చెపుమా. 205

క. అనుఁడు జయంబును సంతతి, యును నాయభివాంఛితంబు • లోయంచితవ
ర్తన యనుచు విన్నవించెను, జననాయకుఁ డతని కపుడు • సంయమివరుఁడున్.

వ. అటమున్న దా సృజించినధనుర్బాణంబులు మణికంధరునకుం జూపుచు ని ట్లనియె. 207

సీ. మానవనాథ యీ • మణికంధరునకు భా, విభవంబునందును • విజయసిద్ధి
గావించుకొఱకు నే • నీవిలు నమ్ములు, నిటమున్న గా సృజి • యించినాఁడ
గావున నతని కొ • క్కనికిఁ దక్కఁగ నన్య, రాజుల కెందుఁ బ • రాజితుఁడవు
గాక నీవు జయింతు • గట్టిగ నన నట్లు, కానింపు మీకృప • గలిగినదియె

తే. చాలుఁ గడమకు మఱి యేన • చాలుదు మణి
కంధరునికి ధనుస్సాయ • కముల నవుడు
గాఁ గలజయంబు తదితర • కర్మకత్వ
మునను సిద్ధింప నేర్చునే • యనియె రాజు. 208

మ. అనఁ దద్గర్వపుమాటకుం గనలి యా • యస్త్రప్రభావంబుచే
నిను నీజన్మమునం దితండు గెలుచున్ • నిస్సంశయం బట్లు గె
ల్చినమాత్రంబును గాక యూడిగము నీ • చేతం గళత్రంబుచే
తను జేయించుకొనం గలం డనియె సి • ద్ధశ్రేష్ఠుఁ డారాజుతోన్. 209

ఉత్సాహ. అనుడుఁ దమపురోహితుల్ మ • హావిభూతితోడ నా
తనికిఁ గేలు మొగిచి యోయు • దాత్తచరిత యేమి యీ
యనకుఁ దెలియు మూఁడుమాట • లాడుతప్పు లేము మీ
కొనరఁ బల్కఁ గలమె యస్మ • దుక్తి కెఱుఁగు లెంతురే. 210

తే. మీరు గురువుల రగుటను ♦ మిమ్ము వెదకి
కొనుచు వచ్చుట యొకటియే ♦ గుఱిగఁ జూచి
యీనృపతికోర్కె లీడేర్పు ♦ మెట్టు లైన
ననుడు వారలఁ జూచి యి ♦ ట్లనియె నతఁడు. 211

ఉ. తప్పదు నాదుమాటలు వి♦ధాత లిఖించినవ్రాఁత సుండిలం
దప్పక యెల్లరాజులను ♦ దాను జయించెను మీనృపాలుఁ డేఁ
జెప్పినవానిఁ దక్క నిఁక ♦ సేవయు నానికిఁ జేయఁ జాలఁ డెం
పొప్పఁగ నాఁడు దాను దన♦యుల్లమునందు విముక్తమానుఁడై. 212

క. మీనరపతిమదిఁ గలసం, తానపుఁగోర్కెయు ఫలించుఁ ♦ దత్సేవతఱిన్
దానును భార్యయు నేలిక, పూనిన యొకమణివిశేష♦మును గనుఁగొనఁగన్.

వ. అనిన విని వారలొకింతఁ జింతించి. 214

శా. మాభోగంబులె యాత్మభోగములుగా ♦ మామాటయే మాటగా
నోభవ్యాత్మక మమ్ముఁ దా నడుపుకొం♦చున్నాఁ డితం డిమ్మహా
సౌభాగ్యంబుగ నున్న మాకును దగన్ ♦ సంసేవ్యుఁ డెవ్వాఁడొ దా
నీభావంబున నీతఁ డట్లు పరుఁ దా ♦ నేలించుకాలంబునన్. 215

మ. అనినన్ మీమహిభర్త యేలికయె మీ ♦ కారాధ్యుఁ డావేళ నా
తనిభూషామణి మీకు నెంతయుఁ బ్రమో♦దస్ఫూర్తి గావించుచున్
దనరున్ మీరలు నిమ్మదాశయుఁడు త♦త్సాంగత్యనిత్యోత్సవం
బునఁ బూర్వోన్నతు లన్నియున్ మఱచి యిం♦పున్ గాంతు రత్యంతమున్.

వ. కావున మణికంధరుండు వసుంధరాపతి యగుచు జన్మించునందాఁక యభీష్ట
విజయవిహారంబుల మీరాజు ప్రవర్తిల్లఁగలం డటమీఁద మదుక్తప్రకారంబు
నం దత్సేవ సేయంగలండు మీరుం దన్మణిస్పర్శమహిమంబున మహానందంబు
నొందెద రని పలికి స్వభావనామసిద్ధుండు వారినందఱి ననిపి తానును మణికం
ధరుని వీడ్కొని నిజేచ్ఛం జనియెం దద్వచనప్రకారంబున మదాశయుండును
సకలశత్రుజయంబునఁ దేజరిల్లె ననిన విని యలఘువ్రతుండు మణికంధరుం డ
ట్లు సిద్ధుని వీడ్కొని యటమీఁద నేమిచేసెఁ దద్వృత్తాంతంబు వినవలతుం జె
ప్పు మనుటయు. 217

ఉ. కావ్యకళారసానుభవ♦కౌశలనూతనభోజరాజ సం
స్తవ్యనవీనగానసర♦సత్వమహత్త్వమరుత్తనూజ క
ర్తవ్యవివేచనారచన♦ధార్మ్యగుణావరధర్మరాజ శా
స్త్రివ్యరసానుపాలన బు♦ధవ్రజపాలన పుణ్యఖేలనా. 218

క. కించిదుదంచితరాగదృ, గంచలరుచినూతనాత♦పాంకురరేఖా
వంచితసకలప్రతిభట, సంచయగర్వాంధకార ♦ జలధిగభీరా. 219

మణిగణనికరము. సమధికవితరణ•చతురిమగరిమ
క్రమజితరవిసుత•ఘనశితకరణా
శమదమముఖగుణ•సముదయకలనా
విమలితనిజమతి•వృతగురుచరణా. 220

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళియమరనార్య తనూభవసౌజన్యధేయసూరయనామధేయప్రణీతంబైన కళాపూర్ణోదయం బను మహాకావ్యంబునందుఁ బంచమాశ్వాసము.



శ్రీరస్తు.


ఓం నమః కామేశ్వర్యై.

కళాపూర్ణోదయము.



షష్ఠాశ్వాసము.

PRESENTED BY
CUMPARTHI R... NAIAH
in memory of my late Father
SRI ...
H. NO. 6-12-5...
NAYUDUPET 524...
NELLORE DIST.



క. మత్పదనఖకాంతి
స్తోమప్రచితానతారి•చూడామణిని
ష్కామోద్దామప్రభావ
క్షేమశ్రీకృష్ణ నార•సింహునికృష్ణా. 1

వ. అవధరింపు మమ్మధురలాలస యలఘువ్రతుం జూచి నీ వడిగినమణికంధరుని
వృత్తాంతంబు సకలంబును వినుపించెద విను మని యి ట్లనియె. 2

క. అచలధృతి నతఁడు తద్జ్ఞుల, వచనసరణిఁ దగిననియమ•వర్తన మమరన్
శుచి యై యాచరిడగ్గఱి, యుచితస్థితి నిలిచి యుఱక • నుంకించుతఱిన్. 3

ఆ. మథనసమయఘూర్ణ•మానాబ్ధివోలెఁ బెన్
బ్రోఁతలడరఁ బరుస•మూఁకలెల్ల
బిట్టు గలఁగి తల్లి • బిడ్డ పట్టకపాఱె
నతనిమది మహోద్భు•తాకులముగ. 4

వ. అంత. 5

మ. బిగిచన్నుత్తులు గుత్తపుంబయిఁటలోఁ • బింపిల్లు గూయంగ శీ
ఘ్రగతిన్ భామ యొకర్తు వచ్చి యిదె యో•గంధర్వ నీ వెంచె దీ
భృగుపాతంబుఫలంబు నీపరుసవా•రిం గావు మంచున్ ధగ
ద్ధగితాశాంతర మైనఖడ్గ మొకటిం • దత్పాణి కిచ్చెన్ వెసన్. 6

వ. తదనంతరంబ. 7

సీ. చుట్టుపట్టుల నున్న•యట్టిపెన్నాఁకులు, బలువిడిమై దూరి • పాఱునవియు
గండోపలంబు లు•ద్దండవేగాధికో, ద్ధతిఁ జెక్కలై తూలఁ • దాఁకునవియుఁ

గరిసింహశార్దూల•శరభాదిమృగముల, నుగ్గునూచంబుగా • నుఱుచుసవియు
నంతరిక్షమున న•త్యంతంబు దట్టమై, పందిటిభాగుగాఁ • బఱ్వసవియు

తే. నగుచు బలితంపుటినుపక • ట్టమఱి నొప్పు
వెండిగునుపంబులో కాక • వెండికట్ల
యినుపగునుపంబులో యనఁ • దనరి కురిసె
నెంతయును జిత్తజల్లుగ • నేదముండ్లు. 8

క. మణికంధరుండు తద్దా, రుణశలలీవృష్టి మిగులఁ • గ్రొత్తయగుచు నీ
క్షణముల కత్యద్భుతకా, రణమై తనరారఁ జూచి • ప్రమదము బలికెన్. 9

ఆ. చెలువ యీయపూర్వ•శలలీప్రవర్ష మొ, క్కడిది యీమహాసిఁ • గాసి యేమి
సేయు మనుచు నాదు•చేతికి నిచ్చితే, వ్వారెవ్వు నీవు వినఁగ•వలయు నాకు. 10

ఉ. నా విని యింక నేమియు వి•నన్ రణకోవిద నీ కొకింతయున్
దావల మెద్ది యాకపట•దైత్యుఁడు చేర్పున కేగుదెంచునే
మో వడిఁ బర్వఁ జొచ్చెఁ గను • ముండులనాస యెసఁగుప్ప మింతటన్
నీవు మహాసిచేత నవి • నిర్భరవేగతఁ జక్కుఁ జేయుచున్. 11

ఆ. ఏదురూపుతోడ • నిదిగో నొకించుక, దవ్వనుండు నాఁడు•దగ్రవృత్తి
నీకు నెదురువచ్చు•నాకష్టు నిటు మించి, రాకయుండఁ దునుము•రయముతోడ.

వ. అని సత్వరంబుగాఁ బ్రార్థించిన నాయింతిం జూచి. 13

చ. అమరవిరోధిఁ ద్రుంతు నిదె • యంగన భీరుల కెల్ల భీతి దీ
ర్చుము వెసఁ బొమ్ము నమ్ము మను•చుం గదలెన్ రయ మొప్ప నప్పుడ
ర్దమరిపుఖండకాండభుజ•దండమునందుఁ బ్రచండమండలా
గ్రము ఝుళిపించుచున్ గిరగి•రన్ దిరుగన్ నెగవైచి పట్టుచున్. 14

వ. ఇత్తెఱంగున నత్యంతోత్సాహసంభ్రమంబున గదలి. 15

మహాస్రగ్ధర. శలలీసందోహముం దో•స్సమధికలఘిమా•శ్చర్యచాతుర్యచర్యా
విలసద్ఘోరాసిధారా•విహృతిహతము గా•వింపుచుం బోయి కాంచెన్
శలసంతానంబు మేనన్ • గగురుపొడిచి క•న్పట్ట నున్నట్టియేదుం
దులితానూనప్రసూన•ద్యుతిశలలవనీ•ధుర్యధాత్రీధరంబున్. 16

వ. ఇట్లు గాంచి నిరంతరాసారంబైన తద్ఘోరశలలీవృష్టి తనకృపాణవిహరణవిచిత్ర
వేగంబునఁ దుత్తుమురు సేయుచు నక్కపటదానవు నుద్దేశించి. 17

క. ఓరి యవివేకి రాక్షస, యీరూపవికారవృత్తి • నేమి గలను దు
ర్వారత నీదుజగద్ద్రో, హారంభము నిన్నుఁ జెఱుప • కకట విడుచునే. 18

సీ. దిగ్గజంబులకును • దేటి చూడఁగ రాక, యేపారుగజదైత్యుఁ • డేమి యయ్యె
మొగులులో నుండి య•మ్ములవాన గురియించు, నింద్రజిద్దానవుం • డేమి యయ్యె
విశ్వమంతయునిండి•వృద్ధిఁబొందుచునురా, హితకారియగువృత్రుఁ•డేమియయ్యె

జగ మెల్లం జూపచుఁ◆ట్టుగ ఘనశక్తిచే, నెసఁగుహిరణ్యాక్షుఁ ◆ డేమి యయ్యె

తే. వెండియును బెక్కుమాయల ◆ వెలయునట్టి
వారు శంబరప్రముఖు లే◆మైరి వినవె
యకట యోరిదురాత్మ యీ◆వికృతరూప
మేమిటికి వచ్చు నిదె వధి◆యింతు నిన్ను. 19

చ. అన విని రక్కసుండు నగి ◆ యక్కట యెక్కడివాఁడు వీఁ డచే
తనుఁడొ మతిభ్రమార్తుఁడొ మ◆దస్ఖలితాత్ముఁడొ పుట్టువెఱ్ఱియో
తనభుజసత్త్వ మెక్కడ య◆ధఃకృతదిక్కరివిక్రమప్రవ
ర్తను సనుఁ దాఁకు టెక్కడ వి◆ధాత కపుం జెడ రేచెనో సుమీ. 20

వ. అని యతని నుద్దేశించి. 21

క. బ్రదు కొల్లకున్న రారి, మ్మెదురుగ నిటువంటిమాట ◆ లిమ్మెయి నేలా
వదరఁగ దొంతుల కోపని, గుడియలునుం గలవె నీదు◆క్రొవ్వడఁగింతున్. 22

చ. అనుచు నొకింత మే మలచి ◆ యత్యధికోగ్రశిలాఘవృష్టిచే
మునుఁగఁగఁ జేయ దానిని స◆ముద్ధతఖడ్గవిహారచాతురిన్
మనుముచుఁ జేరి తద్గళముఁ ◆ ద్రుంచె నడిన్ మణికంధరుండు త
ద్ఘనశిలజాల మాగెలిపి ◆ తన్ వెసఁ దాఁకి గతాసుఁ జేయఁగన్. 23

క. అని చెప్పిన నలఘువ్రతుఁ, డనయంబునుఁ గుతుకయుక్తుఁ ◆ డై యెవ్వాఁ డ
ద్దనుజుం జాతని నారీ, తిని దునిమించినది యెవతె ◆ తెలియఁగ నలయున్. 24

వ. అనిన విని యా శిశువు వా రిరువురి తెఱంగును వివరించెద విను మని యిట్ల
నియె. 25

క. మహాత్మకు యాప్రత్యుఁడు, మహిషాసురుమాతులునికు◆మారుఁడు దుర్గా
నిహతుఁ డగువాని విని తా, సహితము దుర్గకు నొసర్ప ◆ నాత్మం గోరున్. 26

తే. వాఁడు శల్యాసురుం డన ◆ వసుధఁ బరఁగు
శల్యరూపత నునికిఁ ద◆చ్ఛలలచయము
గడ్డపాఱలకైవడిఁ ◆ గానుపించి
పేర్చుట ఖనిత్రశలుఁ డను◆పేరు గలదు. 27

వ. మహిషాసురునిఁ జంపినసూడు తనమనంబున బాయక యివ్విధంబున దుర్గ
యందు బద్ధమత్సరుం డై యారాక్షసుండు తనమనంబున. 28

చ. క్షితితల మంతయున్ వెదకి ◆ చెండుదునో వెసఁ గాళికార్చనా
వ్రతపరు లెంద ఱందఱ న◆వారణ నెయ్యెడలందుఁ జండికా
యతనము పేరు లేక ఖల ◆ నైచనఁ గూల్తునో యోర్చు టెట్లకో
మతి నొకయప్పుడున్ విడక ◆ మండఁగఁ బెట్టుచు నున్న కోపమున్. 29

ఆ. ఏను గినుకఁ బూని ◆ యిట్లు గావింప నే, మనుచు నుడుకు నొకబ◆లాంతకుండు

పేదకోప మెందుఁ ♦ బెదవులచేటుగా, కుడికి యేమి సేయ ♦ నోపు నన్ను. 30

క. భార్గవుదీవన గన్నయ, నర్గళసద్విపులబలమ♦హత్త్వము సుమనో
వర్గమునకు లోఁబడునే, దుర్గాశక్తికిని వెఱవ♦ దుర్దమశక్తిన్. 31

తే. ఏయుపాయంబుచే నైన ♦ నెచ్చరిలఁగ
నీక రాక్షసకులము ర♦మేశ్వరుండు
దునుము ననుశంక యొక్కటి ♦ మనమునందు
నున్నయది దీని కెద్దియో ♦ యుక్తి యింక. 32

క. వీనికిఁ దగినయుపాయము, గానంబడుఁ గాక శాంతి ♦ కందఁగఁ దనువుం
బూని చరించుట మేలా, దానవకులుఁ డయ్యు నితఁడు ♦ ధార్మికుఁ డనఁగన్.

తే. అనువిచారంబుతో నొక♦వనములోన, వాఁడు వర్తిలఁగా దైవ♦వశత వచ్చె
నచటి కభినవకౌముది ♦ యనుతుషార, కరకిరణజాప్సరోజాతి♦కన్నె యొకతె. 34

ఉ. వచ్చినఁ దద్విలాసవిభ♦వంబున కద్దనుజేంద్రుమానసం
బచ్చెరు వంది మున్పటిస♦మస్తవిచారము దక్కి మిక్కిలిన్
హెచ్చినపచ్చవిల్తుపస ♦ నెంతయుఁ జంచలభావ మొందఁ దా
నచ్చపలాక్షి కిట్లనియె ♦ నద్దివిజప్రతిపక్షుఁ డయ్యెడన్. 35

ఉ. కోమలి నాకు నెట్టియెడఁ ♦ గొట్టినపిండి సమస్తలోకముల్
నీమది కింపులైన యవి ♦ నిర్భరశక్తిని దే సమర్థుఁడన్
నీమహనీయరూపరమ♦ణీయతకుం దగునట్లు గాఁగ నే
నేమగరూపులైన ధరి♦యింపఁగ నేర్తును గామరూపి నై. 36

ఆ. నన్ను నేలుకొనుము ♦ నావుడు నేమియు, ననక తన్ననాద♦రానలోక
ములఁ దిరస్కరించి ♦ జలజాక్షి యటు వాసి, చనుచునుండ నతఁడు♦కనుక[illegible]

ఆ. నాతి యిట్లు వేఁడు♦న న్నాదరింపక, పోవునిన్ను నింకఁ♦ బురుషుఁ డొక్కఁ
డెవఁడు నేఁ దలంక ♦ నేరికి నెన్నిగుం, డియలు గలవు నాదు♦ప్రియను జేర. 38

క. అని వెఱపించిన నది దన, మనమునఁ జల మొదవ నిన్ను ♦ మడియించినవా
నిని దక్క నే వరింపను, విను మిది నాప్రతిన దీని ♦ విడ నీక ననియెన్. 39

చ. అనుడుఁ దదుక్తిక్రూరతకు ♦ నద్దనుజుండు గడున్ ఘనంబుగాఁ
గినిసియుఁ బోవ నిచ్చె నొక♦కీడును జేయక యవ్విలాసినిన్
మనమున నెప్పుడే తెఱఁగు♦నం దన కబ్బునొ దానిసంగమం
బని యడియాస యాకినుక ♦ కత్యధికం బగుచుం బ్రవర్తిలన్. 40

తే. అది మొదలు గాఁగ నాకన్య ♦ యరయుచుండె
వాని మడియింప శక్తుఁ డె♦వ్వాఁడొ యనుచు
వాఁడు దనుఁ జంపఁ బూనిన♦వానిఁ జంపఁ
దనకు వర మెట్లు సాధింతు ♦ ననుచు నుండె. 41

తే. అంతట మృగేంద్రవాహన•యాలయమున
కతఁడు దైవవశంబున • నరిగి యందుఁ
బ్రస్తరస్తంభలిఖితాక్ష•రములు చూచి
చదువుకొనుచోఁ దదంతర•సరణియందు. 42

క. ఈమెఱుఁగుఁగుగండకత్తెర, చే మిడిదల యిచ్చుసాహ•సికుఁడు శిరం బ
ట్లే మగుడఁగ నదుకుకొనం, గా మని చంపుఁ దనుఁ జంపఁ • గడఁగినవానిన్. 43

క. అని యెడియర్థముఁ గనుఁగొని, తనయభిమతసిద్ధి కది ని•దానం బగుటన్
మనమునఁ గడు సంతోషము, దనరారఁ దదుక్తరీతి • దప్పక నడిపెన్. 44

తే. నడిపి తత్ఫలసంసిద్ధి•నమ్మికఁ దన
కెందు నెదు రింక లే దని • డెందమునను
గరము గర్వించి యపుడ యా•ఖలుఁడు పూనె
నమ్మహాశక్తిగుడి • నవనిఁ గూల్ప. 45

క. అభినవకౌముదియును స, ర్వభూమిమండలమునందు • వానిఁ దునుమఁ జా
లుభుజాబలాఢ్యు నరయుచు, శుభ మగుతచ్ఛక్తిమహిమ•సుద్ది విని మదిన్. 46

క. తనకోర్కి కెద్దియే నొక, యనుకూలం బైనత్రోవ • యచ్చో సమకూ
ఱు నని యని యిక్కడికిని దాఁ, జనుదెంచుచు నాఖనిత్ర•శలునిం గనియెన్. 47

క. కని వీఁ డిక్కడి కేచోటనుండి ప్రత్యక్ష మయ్యె • డగ్గఱ కెడగాఁ
జను పెరువు లేదొకో యని, మనమునఁ దలపోసె నంత•మాత్రన వాఁడున్. 48

తే. ఆచకోరాక్షిఁ జూచి యో•యలరుఁబోఁడి
యేను బ్రార్థింపఁ గైకోని • యిట్టివానిఁ
గాని వరియింప నంటివి • గర్వవృత్తి
నల్లనాఁ డొకవనములో • ననుచుఁ బలికె. 49

చ. తనకపు డబ్బినట్టినర•దర్పముచే నతఁ డిట్లు పల్కె ని
న్ననరఁగ మీర లెవ్వరును • నూఁకొనకుం డిటు చూచి చెప్పెదన్
నిను హరియించునట్టిమహ•నీయబలాఢ్యుని గాని యే వరిం
ప ననుచుఁ బల్కితిం గలదె • పల్కిన కెగ్గనియెన్ వధూటియున్. 50

తరల. అనిన నెగ్గని నీకె నెన్నియొ • యంబుజాక్షి యెఱుంగ నే
నమవుగా నలతాటికంబము•నందు వ్రాసినవ్రాఁత గ
న్గొనుము మూర్ధము గండకత్తెర • గూలఁ దన్నియుఁ గ్రమ్మఱన్
మనినయట్టినరుం గనుంగొను • మాట లెవ్వియు నేటికిన్. 51

వనమయూరము. నా విని సుపర్వలల•నామణి వెసం ద
ద్గ్రావలిఖితాక్షరక•దంబకము నారం

ఠీవరునిమ స్తకము • గొంత యదుకుఁ ర
క్తావనియుఁ జూచి కడు • నాకులతఁ జెందెన్. 52

స్రగ్ధర. ఈరీతిఁ ఖిన్నయై నా•హృదయము వెత యూ•హించి వారింప దిక్కె
వ్వారుఁ లే రింక నిర్దే•వత కె యురు కృపా•వర్తనఁ నన్నుఁ బ్రోవఁ
భారం బంచుఁ వెసం ద•త్పదముల కెఱఁగెం • బర్వానం బోయి గర్భా
గారంబుం జొచ్చి వాఁ డ•క్కడనె తనదురా•కం బ్రతీక్షింపుచుండన్. 53

వ. ఇవ్విధంబునఁ బాదంబులం బడి లేవక తనతొల్లింటిప్రతిజ్ఞాప్రకారంబును ఖని త్రశలలుండు పలికినయుల్లసంపుఁబలుకులును నతనిగర్వకారణంబును వినుపించి యోమహాదేవీ యేను వెనుకముందర గానక కళవళవడి యున్నదాన నాకు నెట్టనఁ బ్రతిజ్ఞాభంగంబు గాక యుండఁ ద్రోవ యొకటి సంఘటించి రక్షింపు మని ప్రార్థించె మృగేంద్రవాహనయు నమ్మహారాక్షసునిచేతితనసద్మోపహ్వా ప్రద్రవంబునకు నివారకం బగుచు నోదవినయాయువిదరాకకు సంతసిల్లు చున్నఁ జేసి యప్పటితత్ప్రార్థనంబునకు శీఘ్రప్రసన్న యగుచు నిట్లనియె. 54

ఉ. ఈదనుజుండు దన్ను వధి•యింపఁ గడంగినవానిఁ జంపుటో
పైదలి తప్ప దుక్తమగు•పద్ధతి నిచ్చట నాత్మమస్తక
చ్ఛేద మొనర్చుకొన్న తనిఁ • జెందుఫలంబును మాన్ప వచ్చునే
నీదుప్రతిజ్ఞకుం బరిగ•ణించి ఘటించెద నొండుపాయమున్. 55

సీ. అని కొంత చింతించి • యద్దేవి యభినవ, కౌముదిఁ జూచి యో•కమలవదన
వీనిసాహసకర్మ•వృత్తికి ఫల మెన్నఁ, దనుఁ జంపఁ బూను నా•తనిని జంపు
టింతియ కాని తా • నెట్లును వానిచే, మడియకుండఁగ నియ•మంబు లేదు
కావున నధికవి•క్రముఁ డగువాఁడు వీ, నిని జంపి చచ్చు న•న్నియమశక్త

తే. నీప్రతిజ్ఞయుఁ దలఁప వీ•నిని దునిమిన, తీవ్రశౌర్యువరించు టం•తియ కదమ్మ
యతనిమఱుమేన నైన నీ•ప్రతిన దప్ప, కుండ వరియింపవచ్చు నీ•కుచితవిధిని.

ఆ. ఇంక నట్టివరుని • నెన్నిక మీఱంగ, నిశ్చయింపవలయు • నీరజాక్షి
యని యొకింతచింత•యొనరించి తదుపాయ,మాత్మఁగాంచిమోద•మలరఁ బలికె.

సీ. మణికంధరుం డన • గుణనిధి యొక్కఁగం, ధర్వకుమారుఁ డో•తలిరుఁబోఁడి
తన కొకకారణం•బునఁ జేసి యొదవిన, యవితథోద్యమము మ•హాసి యొకటి
యిదె నాదుసన్నిధి • నిడి పోయినాఁ డని, యాయింతి కాఖడ్గ • మపుడు చూపి
నీ విది గొనిపోయి • యావీరవరుచేతి, కిచ్చి వే చంపింపు • మిద్దురాత్ము

తే. వీఁడు నీరూపుపసఁ జిక్కి • వెంట వెంట, వచ్చు నలయించుకొని పొమ్ము • వానికడకు
నెంతవిసివియు నీమీఁద•నించుకయును, దెగఁడితఁడు డెందమున నీవు• బెగడవలదు.

వ. ఇమ్మహాఖడ్గంబు దొల్లి దత్తాత్రేయుండు స్వభావనామధేయుం డగు సిద్ధున కిచ్చె నతండు మణిస్తంభుం డనుతనయల్లున కిచ్చె నతండును నిక్కడ నొకప్రమా

జనంబుకొఱకు గంధర్వుం డైనమణికంధరున కిచ్చె దానంజేసి యిద్దివ్యాయుధం బమ్మణికంధరునకు సంప్రదాయాగతం బగుచుం గార్యకారి యగు నితరులకుం బనుపు సేయదు గావున నతనిచేతిక యీావలయు నతండు నిప్పుడు శ్రీశైలంబున నొక్క-శాపంబు కారణంబుగా భృగుపాతంబున కాయత్తపడుచున్న వాఁడు నీవు వేగంబ చని తత్ఫలంబు దీనిచేతనే యగు నని యాభృగుపాతంబు మాన్పి యిద్దానవువధంబునకు నియోగింపు మాగంధర్వుండు రెండవమేనం గళాపూర్ణుం డనం గాసారనామధేయం బగుపట్టణంబునం బుట్టం గలఁ డతనివరియించి ప్రతిజ్ఞం జెల్లించికొనుము పొమ్మని యనిపిన. 59

చ. పయఁట బిగించి నెన్నడుము♦పైఁ బిరిచుట్టుగఁ జుట్టి కుంతలో
చ్చయము దృఢంబుగా ముడిచి ♦ చయ్యన నచ్చటిమండలాగ్రముం
శయమునఁ బూని వెల్వడియె ♦ శక్తినివాస మనక్రవిక్రమో
దయపరిభాసమాన యగు♦దర్పకవైభవలక్ష్మియో యనన్. 60

తే. ఇవ్విధంబున వెలునడి ♦ యేగుదెంచు
నట్టియీయింతిఁ గనుఁగొని ♦ యసుగ వెఱచెఁ
దనుఁ దునుమఁ బూని వచ్చెనో ♦ యని తలంచి
దానఁ దన్నాశ మగునొ యం♦స్థలఁపువ్రేడమ. 61

చ. అతఁ డపు డాసుధాకరని♦భాననఁ గన్గొని సంభ్రమింపుచుం
మతి గలగంగి నిట్లనియె ♦ నాపయి వచ్చిన నీకు నిష్టమై
నతములయాన సుమ్ము పర♦వర్ణిని యెందుఁ దలంక నేను దు
ర్మతి నయి నీవు నాకుఁ దెగి ♦ ప్రమగ్గదవో యని తల్లడిల్లెదన్. 62

సీ. అనుడు నయ్యింతియో♦యసురేంద్ర నీవు నా, హానికి నోర్వకి ♦ ట్లాన లిడఁగ
నకట నీమీఁద రా ♦ నంత యెఱుంగని, దాననే యేను నీ♦తలఁపుబడిన
నడిచెద నని తన్నుఁ ♦ గడచి చనఁగఁ ద, ద్వాక్యరీతినిజాభి♦వాంఛితమున
కనుకూల మైనయ ♦ శ్లై ఘ్నోచుటయు నతఁ, డక్కన్య వెనువెంట♦నంత నింత

తే. సరిగ నెందును నిలువక ♦ యబ్జముఖియు
మిగుల నెడఁబాయ కొక్కొక్క♦మిషముతోడ
నప్పటప్పటి కొక్కింత ♦ యాలసించి
కూడ నిచ్చుచు నెలయించు♦కొనుచుఁ జనియె. 63

శా. ఆతండుం మదిఁ దత్ప్రియాణవు తెఱం ♦ గాత్మానురాగక్రియా
రీతిన్ మానసముం హరింపఁ జనియెన్ ♦ శ్రీశైలపర్యంత ము
ద్భూతానంగవిజృంభణంబువలనన్ ♦ దూరత్వముం గాన కా
నాతిం జూచుచు మన్మథాతురుఁడు గా♦నన్ నేర్చునే యేమియున్. 64

తే. అంతట విసివి యతఁ డాలఁ • దాంగిఁ బిల్చి
నాతలంపు వెంబడి నీవు • నడిచె దనుచుఁ
బలికి తిది యేమి చెపుమ నీ • భంగు లిపుడు
వనిత నను భ్రమియించెదో • యనుచుఁ బలికె. 65

చ. పలికిన నేను నీతలఁపు • పద్ధతి గాకిపు డేమి మీఱి వ
ర్తిలితిఁ దొడింబడిక్ నిను వ • ధింపఁగ వచ్చెదనో యటంచు నా
కలుగుచు రాక మాను మని • యానలు పెట్టఁగ నప్పు డేను నీ
తలఁపుబడిం బ్రవర్తిలఁగ • దానవ పల్కితి తప్పు నిప్పుడున్. 66

సీ. అనినఁ గ్రోధించి యేఁ • బ్రాణభయంబున, నీ కలిగెడువాఁడ • నే వధింపఁ
జాలక నిన్ను నీ • సరణిఁ గరంబు ద, వ్వనుసరించుట నన్ను • నసదు గాఁగఁ
దలఁచెదు గాఁబోలుఁ • దెలుప కేరికి నెట్లు, తెలియయుక్తమయిది • తలఁచిచూ[illegible]
గావున నాలావుఁ • గనుఁగొను మనుచు నా, తరలాక్షి నప్పుడు • దాఁక[illegible]

ఆ. ఘోరశిలలవృష్టి • గురియించె నోడలు నీఁ, గించి యతఁడు నికట • గిరులు [illegible]
గురుతరద్రుమములు • గుది గ్రుచ్చునట్లుగ, నిఖిలజంతుతతులు • నేలఁ [illegible].

తే. ఇత్తెఱంగునఁ దనశక్తి • యెఱుకపఱచి
యింక వరింపక చనియదే • యీవు చనిన
చోటు లన్నియు నాబల • స్ఫూర్తిచేతఁ
బిడుగుఁబాఱినడొంక యై • పెంపడంగు. 68

ఆ. దాన నఖిలభయని • దానంబ వగుదు నీ, యన్వయమున లేని • యట్టిటిట్టు
గుడువ నీకుఁ దగునె • కోమలి యది యెంచి, యైన నను వరింపు • మనియుఁ[illegible].

క. అన విని యింక నిట్టిటు దడ, సినకార్యము దప్పు ననుచు • శ్రీగిరికి వడిన్
జనియె సతి యింత నంతన్, దనుజుఁడు వెన్కొనియె శిలల • తతులుగురియు[illegible].

వ. అంత నాయింతియు నత్యంతరయంబునం జనియె నప్పు డప్పర్వతంబునందు [illegible] త్రిమహోత్సవమునకుఁ జేరినసకలదిగ్దేశజనసముదయంబునకు వానిరా[illegible] ఱింగించి కన్యగతులు చూచుకొం డని పల్కి మణికంధరుం [illegible]చోట[illegible] కించి వేవేగ నేగి యతనిచేతికిం దనచేతియమోఘోద్యమఖడ్గంబు నొసంగ [illegible] వ్విధంబున నాశల్యాసురునిఁ జంపించి యతనిచేతఁ బొలిసినమణికంధరుని[illegible] జన్మంబుఁ గనిపెట్టుకొని యుండె నతం డంతఁ గళాపూర్ణుం డై జనియిం[illegible] తగతిం జేరి తనపూర్వవృత్తంబు వినరించి దివంబునకుం జనక యావ[illegible] నవ్విభుం డునిచినచోటన యునికికి నొడంబడి గాంధర్వవివాహవిధిని వరి[illegible] నంతట మదాశయుండు స్వభావసిద్ధునివచనప్రకారంబునసకలశత్రుజయగ[illegible] డగుచు నెందు నడ్డంబు లేక చరియించువాఁడు గతివశంబునఁ గాసారపుర[illegible] పై నేతెంచి యిమ్మహారాజునకుఁ బరాజితుం డై తనభార్యయుఁ దానును [illegible]

త్వంబునఁ బనులు సేయుచుండె నక్కాలంబునందు వారికి నేతదీయమణిసందర్శ
నమహిమవలన నే నుదయించితి నంతట నాతల్లిదండ్రులు నేలికచిత్తంబున కె
డసిరి తత్ప్రకారంబున సరస్వతీకనకగర్భులసల్లాపకథయందు వినంబడినది యది
యయ్యెడసి వార లీక్రముకకంఠోత్తరపురంబు వెలువడి పోయి ప్రయాణక్షో
భంబునఁ గృశత్వంబు నొంది తేఱక యున్న నన్నుం జూచి నన్నుం గొనుచుఁ దిరి
గి వచ్చి నేఁ డింతకుమున్ను గా నొదవిన యేతన్మాణిక్యవిలోకనమహత్త్వంబున నే
నారోగ్యంబు వొంది మిక్కిలి నెలమిం బొదల హృదయంబుల ముదంబు నద్భుతం
బు నొందుచు నివ్విధంబున నవ్విభుసన్నిధి నిడి మదీయదౌర్బల్యనివర్తనప్రకా
రంబు విన్నవించి సన్నుతించిరి తత్పురోహితులును మణిమహిమవశీకృతు ల
గుచు నిమ్మేదినీశ్వరుఁ గ్రమ్మఱ నాశ్రయించి యిదె యున్నవా రని చెప్పిన నల
ఘువ్రతుం డబ్బాలికకుఁ గేలు మొగిచి యోదివ్యమహిమశోభిని యాపురోహితు
లెవ్వరు వారి తెఱం గెఱుంగవలయు నని యడిగిన. 71

క. వారి తెఱం గే మెఱిఁగెదు, సారగుణా వారు నీదు • సత్పుత్త్రులు నీ
తోరపుభాగ్యము నిన్నును, జేరిచె నని పలికె శిశువు • చిఱునగ వెసఁగన్. 72

క. ఆపలుకున కత్యాశ్చ, ర్యాపూర్ణమనస్కుఁ డగుచు • నలఘువ్రతుఁ డా
పాపం గనుఁగొని వారలు, నాపుత్త్రికు లగుట యెట్లు • నవ్వాక చెపుమా. 73

వ. అనిన సభాపతిం జూచి యి ట్లనియె. 74

ఆ. అంటికుంచి యాడు • నట్టిప్రాయ మొకింత, నడఁచునంతలోన • నాదుసతులఁ
బుణ్యశీలయుతలఁ • బోకార్చుకొన్నట్టి, నాకుఁ బుత్త్రు లనుట • నగవుగాదె.

చ. తలఁపక వారిపోక యును • దక్కినయట్టిది గాదు వార్ధిలో
పలఁ బడి యందుఁ బడ్డదియె • పాటుగఁ దీర మునింగిపోయి రే
నలఘుతదన్వయాకృతిగు • ణాదులమక్కువ నన్యసంగమే
చ్ఛ లుడిగినాఁడఁ బుత్త్రు లను • సంశయ మైనను గల్గనేర్చునే 76

ఆ. నాకుఁ జూడ ధరణి • నాయక యది యసం, గతమ యీవిచిత్ర • కథలఁ దల్లి
దీని కొనర నేగ • తిని బట్టతలలు మోఁ, కాళ్లు ముళ్లు పెట్టఁ • గలదో కాని. 77

వ. అనుటయు నట్ల దప్ప దనుచు నవ్వి యవ్వసుమతీధవుండు నమ్మధురలాలస నాలో
కించి యోబాలికాతిలకంబ యీసందియంబు దీర నీబ్రాహ్మణునిజన్మాదివర్తనంబు
నితనికిఁ బ్రథమాగమాదులు పుత్త్రు లైనప్రకారంబును వారు మదాశయునకుఁ
బురోహితు లైన తెఱంగును నెఱుంగింపు మనిన నట్ల చేసెద నని యబ్బాల యి
ట్లని చెప్పె. 78

సీ. జననాథ పాండ్యదే • శమునందు నురగాఖ్య, పట్టణంబున నొక • బ్రాహ్మణుండు
సోమశర్మాఖ్యుఁడు • శ్రుతిపారగుఁడు తపో, యోగాధికుండు శ్రీ • యుతుఁడు గలఁడు

తత్త్వజ్ఞుఁడయ్యు నాతఁడు గుప్తమాహాత్మ్యుఁడగుచు గృహస్థాశ్రమార్హవిధులు
జగదనుగ్రహణార్థముగ నడుపుచు నందు, సతిముఖ్య మని సంతతాన్నదాన
తే. విధిని విప్రులఁ దనుపుచు వెలసె నతని
యాత్మజుఁడు యజ్ఞశర్మాఖ్యుఁ డతని కంటె
దయ్యె వేదాదివిద్యలయం దొకటియుఁ
బరమయత్నంబుతో నెన్ని పాట్లుపడిన. 79
క. ఆదుఃఖము మఱపించుట, కై దివ్యాంగనలఁ బోలు నతివలఁ గులశీ
లాదిగుణాఢ్యల నలువుర, నాదరమునఁ బెండ్లిఁ జేసె నతనికి గురుఁడున్. 80
క. ఆకొడుకు సొమ్ములు, కోకలు ననులేపనములు కోర [illegible]చుకయున్
లేక ప్రవర్తిల నడపెన, నాకులతం గొమరుఁ బెంచె మ[illegible]సక్తుండై. 81
క. కడపటిదెసయం దాతఁడు, కొడుకుఁ బిలిచి యిట్టు లనియెఁ గోడ్రాప్ర వినర
నడుపుము నీ వెల్లైనను, విడువక మనయన్నదానవిధినియమంబున్. 82
క. దానను జతురాగమసం, తానం బుదయించు నీకుఁ దప్పదు మద్వా
చానియమం బిది యనుటయుఁ, గాని మ్మని యియ్యకొనియెఁ గ[illegible]క సతంబున్.
ఉ. ఆయన తండ్రియాజ్ఞఁ దన యాదలఁ దాల్చి యొకప్పుడున్ మ[illegible]
బాయక పెంచునట్టిపితృభక్తిపసం గలమాన్నముల్ [illegible]
పాయసపూపసూపబహుపక్వఫలాదుల నాతకంత కిం
పై యమరంగఁ బెట్టె వసుధామరకోటి కనేకవర్షముల్. 84
చ. పయిఁబయిఁ బండుకోల్చువిరిపైఁడియు గట్టి దినస్సురాయు[illegible]
ప్పయు మఱి బంటుబానిసలు బైరము పెయ్యలు చేలు [illegible]లో
నయినసమస్తసంపదలు నన్నవితీర్ణికి వెచ్చపెట్టఁగాఁ
బ్రియలు ధరించుసొమ్ములకుఁ బెట్టినపెట్టెఁ జలి[illegible] కంతటన్. 85
వ. ఇట్లు గడంగి పరమపతివ్రతలం దనసతులనలువురను నుపలక్షించి. 86
ఉ. ఏకలకంఠిసొమ్ము హారి యింతును మున్నని చింతిలెన్ సమ
స్తోకమనోనురాగతసతుల్ దను నంతట నాదుసొమ్మె మున్
గైకొను నాదుసొమ్ము మును గైకొను మంచుఁ గడంగి వేఁడఁగా
నేకలకంఠిసొమ్ము హారి యింతును మున్నని యట్లు చింతిలెన్. 87
వ. అప్పుడు. 88
ఉ. మంగళసూత్ర మొక్కటియె మాని సమస్తవిభూషణంబులున్
రంగదభంగురప్రణయరమ్యత నొండొరు మీఱ నూఁచ్చుచుం
బొంగుచుఁ దెచ్చి ముందటను బో విడుకాంతలరూపు తోఁచిన
ఱం గరగించెఁ గాంతుఁ బ్రకటీకృతభక్తియె సొమ్ము సాధ్వికిన్. 89

తే. వెచ్చ మన్న దానమ్మఁట • వేఁడువాఁ డ
దీశ్వరుండఁట తాము ప•తివ్రతలఁట
యెుండొరుల మీఁటి యెట్లు సొ • మ్మొసఁగు టరుదె
యది యలంకృతికం పె ర•మ్యంబు గాదె. 90

ఉ. సొమ్ములు వేఁడి పుచ్చుకొను•చోట్ల సపత్నులమత్సరంబు లో
కమ్మున నెచ్చుటం గలదు • గాని నిజాభరణంబు లెల్లఁ దా
రిమ్మెయి నాథు వెచ్చమున • కిచ్చుట కొండొరు మీఱుపుణ్యపుం
గొమ్మలు వీరె యంచు జన•కోటి నుతించెను వారి నత్తఱిన్. 91

వ. ఇవ్విధంబునం దమతమసొమ్ములే మున్ను పుచ్చుకొనుటకుం ద్రికరణైక్యంబు గానుపింపం బ్రార్థించునిజసతులయందు నెవ్వారి నతిక్రమింపం జాలక యాతం డందఱిం బ్రియంబునం జేకొని తదాభరణంబు లన్నియు నొకమాఱె పుచ్చుకొని వెచ్చపెట్టం దొడంగెఁ దత్కాలంబున. 92

క. మతిలోఁ జతురాగమసం, తతి నీ కుదయించు నని న•తం డ్రిపలుకు సు
స్థితముగఁ దదాశకతమున, సతతము నతఁ డుండుఁ జదువు•సంధ్యలదండన్. 93

క. దానికి ఫల మపు డేమియుఁ, గానక యుండియు గురూ క్తి•క్రమ మెద్దియొ యె
వ్వానికిఁ దెలియ దటంచును, దా నెప్పటియట్ల నన్న•దానము నడపున్. 94

క. ఆయజ్ఞశర్ముఁడే సు, మ్మీ యలఘువ్రతుఁడు మేది•నీశ్వర యీపే
రాయన్నదానసువ్రత, మే యెడ విడువ కునికి యపు • డితనికిఁ గలిగెన్. 95

ఉ. ఏ మని చెప్పవచ్చు నపు • డింతులసొమ్ములు చెల్లిపోవఁ ద
త్ప్రేమము నెక్కడం జదువఁ•బెట్టెను గట్టిగ నిశ్చయించె నా
భామలఁ బట్టి యిచ్చి తన•పట్టినయట్టికడింది నేమముం
దా మదిఁ గొన్ని నాళ్లు విహి•తంబుగ నిల్పుకొనెన్ మనంబులోన్. 96

వ. ఇట్లు నిశ్చయించి వారి కది యెఱింగింపక కపటమార్గంబుగ సమ్ముకొనునుపాయంబు చింతించి యొక్కనాఁడు కొమ్మలతో ని ట్లనియె. 97

ఆ. తామ్రపర్ణి రేవు•దండ నోడలు డిగి, యున్నవియఁట యేను • నువిదలార
యొకనిపొత్తు గూడి • యోడబేరము వోయె,దను సదాన్న దాన•ధనముకొఱకు.

చ. అనవుడు నిన్నుఁ బాసి క్షణ • మైన గృహంబున నుండ నోప మే
మును నినుఁ గూడి వచ్చెదము • మోదముతో మముఁ దోడుకొంచుఁ బో
మ్మన నిది లెస్సకార్య మని • యందఱి కొక్కబెహారిచే రహ
స్యనియతి మూల్య మందుకొని • యచ్చటికిన్ గొనిపోయె వారలన్. 99

క. విను మధిప యిట్లు గొనిపో, యి నయంబున నొక్కనావ • యెక్కించెఁ దుదం
దన కెక్కడ నెడ లేకుం, డను మునుపటిపదరుగట్టు•డఁ గలం బరిగెన్. 100

క. పదియైదుబార లెడగా, నది యాగతిఁ గదలి పోవ • నపు డే మని చె

ప్పును నరవరశోకమహా, భిదుర మితనిధైర్యగిరిని ♦ బిట్టు పగిల్చెన్. 101

వ. ఇట్లు విశకలితధైర్యుం డై. 102

మ. అతిదుష్టం బగునాధనేచ్ఛ తుద నా♦హా యింతకుం దెచ్చెనే
సతులారా మిము నంచు రూపగుణవం♦శస్ఫూర్జితల్ మీర లి
ట్లతికష్టస్థితి నొందఁ బేహరులపా♦లై పోవ నాచెట్ట ప
ట్టితిరే యంచు మహారవం బడర నే♦డ్చెన్ శోకవేగంబునన్. 103

క. ఆయేడ్పు విని సతుల్ తము, నాయకు వంచించి యిట్లు ♦ నావ పతియుఁ గొం
పోయెడునో యని ఘనశో, కాయత్తత నలువురును మ♦హాసంభ్రమతన్. 104

క. జడనిధిలోఁ బడ నుఱికిరి, పడ నెవ్వారలును నొడిచి ♦ పట్టంగా నే
యెడఁ గానక హాహారవ, మడరమహాశోకసంభ్ర♦మాకలితులుగన్. 105

ఉ. పట్టఁగలేమి కొండొరులఁ ♦ బల్మఱు చాల దిసంతు గొట్టుచున్
దిట్టుచు నీటిలో నలలు ♦ తీవ్రరయంబున వైచియున్ గడున్
దిట్టల నీతకాంద్ర జడ♦ధిన్ బడఁదోలియుఁ దజ్జనుల్ గరం
బట్టియెడన్ రయంబు మెఱ♦యన్ వెదకించిరి వారిఁ బల్మఱున్. 106

వ. ఇవ్విధంబునం దడవుగా వెదకి ముదితలఁ గాన రైరి వారిం గొన్నట్టిసెట్టి యు
తట నవ్విప్రుని బలాత్కారంబున నాక్రమించి నీయేడ్పుకతన నింత పుట్టె నని
తన్మూల్యధనంబు గ్రమ్మఱం గొని విడిచిపెట్టె నట్టిపాట్లం బడిన యితండు తాఁ కను
సుతు లనియెడునామాట నమ్మ కిట్లాడిన నుచితంబ. 107

క. అత్తలిరుఁబోండ్లయవ్వలి, వృత్తము వినుపింతు మింక ♦ విను మోభూపా
లోత్తమ వారత్తెఱఁగునఁ, దత్తఱపడి నీట నుఱుకు♦తత్సమయమునన్. 108

క. బలుమీను నొక్కటి నోరన్, సలిలం బెగఁ గ్రోలుచుండఁ ♦ జని రాచెలువల్
నలువురుఁ దద్వదనములో, పలి కాసలిలంబువెంటఁ ♦ బార్థివతిలకా. 109

ఉ. అంతన దవ్వుగాఁ బఱచి ♦ యంబుచరంబు సమోషపూర్ణవ
క్త్రాంతరతోయ మూర్ధ్వముఖ ♦ మై ప్రవహింపఁగ మూర్ధరంధ్రని
ష్క్రాంతము చేసి తజ్జలము ♦ రాజిలె వారుణకేతులీల నా
యింతులు వొల్చి రందు లిఖి♦యించిన బంగరుతీఁగలో యనన్. 110

సీ. ఆపీతజలవలా♦హకముతో గగనంబు, దిరుగఁ బ్రాఁకుమెఱుంగు♦తీఁగ లనఁగ
సురనదిఁ జల్లఁ జూ♦చుసముద్రుచేతి కా, శ్మీరజంబాలంపు♦చార లనఁగ
బలుమీలచమరుజో♦బ్బిలఁ బొగతోఁ బర్వు, తోయెంధనవుమంట♦తునుక లనఁగ
నదులకుఁ గూర్మి య♦న్పసిఁడిమేల్ దెలుపువా, రధినిల్పు తెఱఁగంటి♦రేఖ లనఁగ

ఆ. విపుల మీనమస్త♦వివరనిర్గమితోర్ధ్వ, గామితతమహాంబు♦కప్రవాహ
సంగతిని బయోద♦సరణికి నెగయునా, సతులు గానుపించి ♦ రతులలీల. 111

తే. మిగుల దవ్వుగ నెగసియు • మగువ లంత
నుత్తరంబుగఁ జను చున్న • యొకవిమాన
వరముమీఁదటఁ బడి రందు • గరిమ జూద
మాడుచును బోవుయువయుగ్మ • మరుదుపడఁగ. 112

వ. ఇవ్విధంబున నద్దివ్యవిమానంబుమీఁదం బడి యొక్కింతతడవునకు మూర్ఛఁ దేఱి కనువిచ్చినయచ్చెలువలతడిపలువలు చూచి యలఘుకారుణ్యంబున నద్దివ్యమిథునంబు దివ్యాంబరంబు లొసంగి యూరడించి మీ రెవ్వ రెచ్చటనుండి యిచ్చటం బడితి రని యడుగుటయు నప్పడంతులు వడవడ వడంకులు గుడుచు కులుకుఁబలుంగులతోఁ బలుకం దొడంగిన. 113

క. తాంబూలరాగకించి, చ్చుంబితతద్దంతకాంతి•సొబ గెంతయు ర
మ్యం బగుచు నందు దివ్యని, తంబినిచిత్తమున కద్భు•తం బొనరించెన్. 114

తే. మున్ను తద్రూపలావణ్య•ములకుఁ దనదు
నాయకునిచిత్త మె ట్లగు•నో యటంచు
దలఁకుదివ్యవధూటి నా•తలిరుఁబోండ్ల
పలువరుస యొప్పుపలుకులు • గలఁచె మిగుల. 115

తే. ఇట్లు శంకిత యగుచు నా•యిగురుఁబోఁడి, కాంతునీక్షించి వారల•కత యటుండ
నిచ్చి నీపందె మాడుకొ•మ్మెల యాల, సింప నీయాట మోడవ•చ్చినది యనియె.

ఉత్సాహ. అని యొకింత వారిఁ జూచి • యమ్మలార యిప్పు డే
ననినమాట మీకుఁ గోప • మైన నయ్యెఁ గాని యీ
యన ననుం బరాకుపఱచి • యాటగెలువు తనదిగా
వెనుక వాదులాడ నేను • వినఁగఁ జాల నని తగన్. 117

వ. విభునిం జూచి. 118

ఉ. ఆడితె నీదుపందె మని • హస్తనఖప్రసరచ్ఛవిచ్ఛటా
మ్రేడితపాండురద్యుతిస•మృద్ధి గరం బమరంగఁ బాచికల్
వేడుకతోడఁ బుచ్చుకొని • వ్రేళ్లను నిట్టు నటుల్ బొరల్చి వి
భ్రాడకలంకకంకణవి•రావము మీఱఁ గదల్చి వైచుచున్. [మనుచుఁ

సీ. నిలుమహో బొంకకు • నెత్త కమ్మో యంచుఁ, బత్తు లుక్కడునెయ్యఁ•బలుకు
జిక్కె నీసారె నా•చే నంచుఁ జిక్కెనా, దీనిపాలిటికూడు • దిన్న ననుచు
నదె దుగ తివకుమీ•సుదతి నీ వంచు నౌ, నిదె సారె దాఁకె నీ•యిచ్చ యంచు
నినుమాటు దంచిన • నెసటిపోఁత లటంచు, నౌ నట్లయుడి కెడు•గాని యంచు
తే. నిట్టిదంటమాటలు నేర్చి• తెచట ననుచు, దంటనే నౌట నీసంగ•తమున నంచుఁ
దమపరస్పరసరసవా•క్యములు దనర, నెలఁత తనవిభుఁడును దాను • నెత్తమాడె.

చ. తుపఁగవ వాసి కుందుటను ♦ జక్కవజోళ్లమనోనురాగ మే
ల పొగడ నక్షపాతిశయ♦లబ్ధసుసంగమశారికల్ క్షణం
బపుడ వియోగ మొంది యహా♦హా వెసఁ జావఁ దొడంగెఁ దుల్యరా
గపుఁబసయున్ బరిస్ఫుటము ♦ కాదె తదీయమ మెల్లవారికిన్. **121**

ఉ. సారెకుఁ బోటు దాఁకినను ♦ జాడ్యము నొందక జోడు విచ్చి పో
సారెఁగడంకతోఁ బొడిచి ♦ చాటుచుఁ దీవ్రరణస్ఫురత్సహా
శారిఫలప్రఘట్టనలఁ ♦ జాలఁగ మచ్చర మెక్క నయ్యెడన్
వారలు జోదులుం బలె నె♦నర్చిరి జూదపుఁబోరు మీఱుచున్. **122**

తే. అంతఁ బతి గెల్చి తత్పణ ♦ మైనయట్టి
యాస్యమద్యసద్యోదాన ♦ మధురసంజ్ఞ
నడుగఁదల యొయ్య నూఁపుచు ♦ నన్యసతుల
యునికి గనుసన్న సూపుచు ♦ నుత్పలాక్షి. **123**

ఉ. ఆమధురంపుసొంపు కడు ♦ నాత్మఁ గెరల్ప నతండు చూడ్కి నే
వేమఱుఁ దా నదల్చియును ♦ వేఁడియు మ్రొక్కియు బుజ్జగించియున్
భామిని నప్పుడే తనదు♦పన్నిదమా పురికొల్పి వారు మా
ర్మోమిడి చూడకున్కిఁ దన♦మో మొకకొంత మలంచి తెల్పుచున్. **124**

చ. చెలువయు మున్న యాయితము ♦ సేసి సమీపమునందు నిడ్డయు
జ్జ్వలమణిపాత్రికామధుర♦సంబు నిజాస్యమునందు నుంచి తాఁ
జెలువునినోరి కిచ్చెఁ బెఱ♦చెల్వలు చూచెదరో యటంచుఁ జం
చలితకటాక్షవీక్షణము ♦ సారెకు వారలపై నిగుడ్చుచున్. **125**

ఉ. అంతటఁ బోక పేర్చుప్రణ♦యవ్యసనం బెసకొల్పఁ గ్రోలి రా
కాంతుఁడుఁ గాంతయున్ మఱియుఁ ♦ గల్పకుజాసవముం బరస్పరా
క్రాంతమిథఃకపోలఫల♦కప్రతిబింబవిలోకనామృతా
త్యంతవితీర్ణనూతనర♦సానుభవంబున నేకపాత్రికన్. **126**

ఉ. చెక్కునఁ జెక్కు హత్తి విల♦సిల్లఁగఁ దత్ప్రతిబింబవీక్షలం
జొక్కుచుఁ బెక్కువాసనల♦సొంపున నింపు జనింప జుట్టునన్
గ్రుక్కెడుగ్రుక్కెడే మధువుఁ ♦ గ్రోలుచు మోవులు నంజుకొంచు వా
రెక్కుడు గాఁగఁ దన్పిరి ని♦జేంద్రియపంచకదైవతంబులన్. **127**

ఉ. నిబ్బితిపేరు పోఁ దుడిచి ♦ సీధుమదం బపుడన్నుకొల్పుచుం
బ్రబ్బఁగ మాట లక్షరవి♦భాగము చాలక యేమొ యేమొ త
బ్బిబ్బులు గాఁగ వెల్వడియె ♦ భేదిల మానము సోలుచూపులున్
నిబ్బర మైనకెంజిగియు ♦ నేత్రములం మదఘుంచె వారికిన్. **128**

ఉ. అంతటఁ బానపాత్రమున • నాత్మముఖంబు నధీశుమోము సీ
మంతిని చూచి యోరి పర•మానిని పానసహాయ మయ్యెనే
యింతటిలోన నీడ యది • యెవ్వతె యంచును జిహ్వ యాడక
త్యంతము దొట్రిలం బలికెఁ • దన్మధు వానక మానె నల్కతోన్. 129

వ. అప్పు డతండు. 130

ఉ. చేడియ లెస్స చూడు పెఱ•చేడియ యెయ్యది యిందులోన నీ
నీడయ కాక యన్న నవ•నీసురభార్యలఁ జూపి యాకె నా
నీడలె వీరు నట్లయిన • నీవు ననుం బలె నౌర వీరలన్
వేడుకఁ జూతువా నలగు • వీరికి నిచ్చట నంచు భీతిలెన్. 131

వ. ఇవ్విధంబున నవ్వధూమణి మధుమదంబున మది చెదర యుక్తాయుక్తవివేకం
బు లేక యాక్రోశమ్మలవలనం దలంకుపుట్టి యిలకు డింప నుద్యోగించి కించిదవ
నతవదనంబుతో నధోభాగంబు పరికించునపుడు నిజవిమానయానానుసారంబున
గోదావరీసరిత్సమీపపరిదృశ్యమానధర్మపురినామనగరవాస్తవ్యవారముఖ్యా కేళి
సౌధంబు గగనంబుతో నొరయుచు సమీపంబున దీపింపఁ దదీయచంద్రశాలా
ప్రాంగణంబు చేర నాత్మీయదివ్యవిమానంబు నియోగించి యాగరితలనలువురం
గ్రమంబునఁ దాన కైదండ యిచ్చి యచ్చట దించి తనచేత కనుమతింపక యి
ట్టట్టు నట్టుకొట్టుచున్నవల్లభుం జూచి యుల్లంబునం దక్కినచింత వదలి పో
దండు పోదండు వీరలచేరిక జారభావంబునం గోరువాఁడు నాచేత నవశ్యంబును
నొచ్చు ననుచు వాహనారోహణం బొనర్చిన నతండు నాకు నిట్టితలం పేమియు
లే దిమ్ముగుదల కాహారాదు లెట్లని విచారించెదం గాని యనుటయు నాయువిద
యతనికి నాసౌధోత్తమంబులోపలిపలు తెఱంగులయరలు కరంబునం జూపుచు.

చ. అదె ఘృతతండులప్రకర • మల్లవె చీరలు భూషణాదిసం
పద లవె రాజురాక కులు•షా యొనఁగూర్చినయట్లు మీ కెదుర్
ముదితల కేమియచ్చికము • మూఢత నిం దొరు లెవ్వి ముట్టినన్
బ్రదుకనివారు వా రనుచు • భామిని యేగె నిజేచ్ఛఁ గాంతుతోన్. 133

తే. ఆత్మవిభుచిత్తచలనశం•కాంకురంబు, వలనఁ గాదంబరీమదా•కులతవలన
వెడలుతద్వాక్యములచొప్పు • విప్రసతుల, ప్రాణశీలాదిరక్షకై • పరిణమించె.

క. ఆమగువ యట్లు పలుకుచు, నామేడన్ వారి నిలిపి • యరుగు తెఱఁగుఁ ద
త్స్వామిని యగుగణికామణి, దా మఱుఁగున నుండి చూచి•తలఁకెడుమదితోన్.

క. ఎవ్వారో దివ్యస్త్రీ, లివ్వరసౌధంబు నాశ్ర•యించి రిచటికిన్
దవ్వైవతి మిచటివస్తువు, లెవ్వియు నాశింపు టొప్ప • దిఁక మా కనుచున్.

మ. తలపోఁతల్ పొడమంగ ఘోషసరణిం • దత్సౌధమున్ డిగ్గి యా
తలిరుంబోఁడి తదాభిముఖ్య మమరం • దా మ్రొక్కి యిమ్మేడ నిం

పొలయక్ నిల్చినయమ్మలార యిపు డిం ♦ దున్నట్టినాసర్వవ
స్తులు మీ కిచ్చితి ధారవోసి యిదె యం♦చుం జల్లెం దోయాతుతల్. 137

క. చెల్లి మదీయ మ్మై వ, ర్తిల్లెడునీచుట్టుపట్టు♦గృహావసముఖ్యం
బెల్లను మీసొమ్మిఁక మముఁ, జల్లఁగఁ జలిగాలఁ దన్ని ♦ సాకుం డనియెన్. 138

క. అని యాయాచోటులఁ దన, జనులఁ బిలుచుకొని వెడలి ♦ చని యాసుద్దుల్
వినుపించెఁ బట్టణములో, మనుజుల కందఱకు వెలుఁగు ♦ మనమున దనరన్.

ఆ. ఆమెఱుంగుఁబోండ్లు ♦ నపు డవ్విధం బెల్లఁ, జూచి యిగి నగంబు♦చోద్య మనుచు
దీన జనులపాల ♦ దేవుఁ డెందును గలఁ, డనుచు సాగెఁ జెప్ప♦గొనుచు నగి.

క. వారలు తమతలవాకిటి, జోరుఁ దలుపువెట్టి సమయ♦ములఁ దెఱునని నా
రారసి పదిలము సేయుచు, నారూఢస్థితి వహింతు ♦ రాసౌధములోన్. 141

క. శకునాదులచే నిజనా, యకపునరభిసంగమాశ ♦ లపు డందఁగ నెం
వికలత నొందని ధైర్యా, ధికతన్ వ్రతిలి రభీష్ట♦దేహాభిగణా [illegible]. 142

చ. పురజను లప్పటప్పటికిఁ ♦ బుణ్యచరిత్రల వారలన్ విభా
స్వరమణిసౌధమార్గముల ♦ వచ్చుచుఁ బోవుచు నుండి చూచుచుం
గరములు మోడ్చి మ్రొక్కుదురు ♦ గాని తదీయసుమానసస్థక
వ్వరుఁ బెఱదీక పోరు మును♦వ్రాత్రవిధం బెద నిల్చి చేయుచున్. 143

శా. గంధర్వాంగనలో మరుత్సతులో య♦క్షస్త్రీలో సుమ్మోహలో
నింధానద్యుతితో మెలంగుదు రటే ♦ యెన్నాఁడు పారిస్పృహా
గంధిస్వాంతతఁ జూచినన్ మనఁ డటే ♦ కన్గొం డటంచుం బ్రబు
బంధుల్ వేళలు గాచి చూతు రతితా♦త్పర్యంబునన్ వారలన్. 144

సీ. నభమున మణివిమా♦నమునఁ గ్రుమ్మరువార, లీమేడఁ బెక్కునా ♦ ళ్ళున్న నిలిచి
యిలలోనిజనముల♦బలె వండుకొని వార్చు, కొని గణికావృత్తి ♦ ననుభవింప
నేమిటవ్రత మొకొ♦యిదియెన్ని నాళ్లకొ, యీవేశ్య యెట్టిధ♦న్యాత్మ యొక్కొ
యేము సమర్పింప ♦ నిల్లె కైకొని కరు, ణింతునో యని సాగు ♦ నంతఁ దెచ్చి

తే. పెట్టసాగిరి తద్వార♦పృథివి యలికి, ముగ్గతండులపుష్పచం♦ద్రముఖ్యనితతు
లప్పటప్పటికిని వారు ♦ నవి పరిగ్ర, హించి రాజను లరిదిగా ♦ నగి మ్రొక్క.

ఆ. అంతఁ గొన్ని నాళ్ల ♦ కాపతివ్రతలకు, నలువురకును శోభ♦నత్వ మొదవ
గర్భలక్షణములు ♦ గాన్పించెఁ బరిపూర్ణ, గర్భతయుఁ దనర్చెఁ ♦ గ్రమముతోడ.

ఉ. గర్భములందు నుండియుఁ బ్ర♦కాశత నప్పుడు నేర్పులర్పఁగా
నర్భకు లొక్కవేళఁ జతు♦రాగమసూక్తుల నొక్కవేళ శా
స్త్రార్భటి నొక్కవేళ నితి♦హాసమయోక్తుల నొక్కవేళ నా
విర్భవదర్థశాస్త్రముల ♦ వేడ్కఁ జెలంగుదు రద్భుతంబుగన్. 147

వ. అంత. 148

క. జ్యేష్ఠానుపూర్వి నార్యు, ల్శ్రేష్ఠులు పుట్టిరి శుభోల్ల♦సితలగ్నమునన్
నిష్ఠాగుణసౌభాగ్యగ, రిష్ఠుల కానలువురకు ధ♦రిత్రీనాథా. 149

క. వారలకు యదృచ్ఛాసం, చారంబున నొదవి యొక్క♦సంయమి విహితా
చారము నడుపుచు శుభసం, స్కారము లొనరించె జాత♦కర్మాదికముల్. 150

వ. నామకరణసమయంబున నతం డాశిశువులయనుభావంబు దనదువిజ్ఞానదృష్టిం బరికించి వీరలు మూర్తిమంతంబు లైనవేదంబు లని నిశ్చయించియు జన్మాగమప్రకారంబు ననుసరించియు వరుస నన్నలువురకుం బ్రథమాగమద్వితీయాగమతృతీయాగమతుర్యాగము లను పేళ్లు గల్పించెఁ దన్మాతలు పూర్వకాలంబునఁ దమమామ పలికినచతురాగమసంతానశబ్దంబునకు నర్థంబు వీర యని తమలోఁ దారు సరిపుచ్చుకొని సంతసిలుచు నప్పటిసంయమీంద్రునియొఱుకకు వెఱఁగుపడుచు నక్కుమారులకు నుచితకాలంబున వచ్చియు నుపనయనసిద్ధి యొదవించుటకు నాతపస్విని వేడుకొని యట్లు సేయించి రాబ్రహ్మచారులు స్వయంప్రకాశితసకలవిద్యు లయ్యు శాస్త్రసిద్ధికొఱకు నతనియొద్దన యఖిలవిద్యలు నత్యల్పకాలంబులోపలన యధ్యయనంబు చేసి రంతఁ దన్మాత లెంతకాలంబున ని ట్లున్నను దమపెనిమిటిసమాగమంబు దుర్లభంబ యని విచారించి యచ్చోటు విడిచి యెచ్చటి కేనియుం బోవఁ దలంచి యది తమకుమారులఁ బిలిచి తెలిపించిన వార లి ట్లనిరి. 151

క. పెద్దతల లేక మీ రీ, నిద్దపురూపముల నెచట ♦ నిల్చిన మనకుం
బెద్దఱికము చాలదు పెఱ, సుద్దులు గల్పింతు రందు ♦ సుజనులు గలరే. 152

క. కావున నిచటన మీ రీ, దైవతవనిత లనుగుట్టు ♦ దప్పక యుండన్
ద్రోయుఁడు దివసము లే మొక, భూవరుఁ గని వైభవంబు ♦ బొందెదుదాఁకన్.

తే. అపుడు గాని మాతండ్రి యు♦న్నట్టిచోటు
నరసి సంధించుకొనుటకు ♦ వెరవుపడదు
తప్ప దిది యని వారలు ♦ తమనివాస
మొరు లెఱుఁగ కుండ వెలువడి ♦ యరిగి రంత. 154

వ. అ ట్లరిగి యాబ్రహ్మచారులు నలువురు పురంబులోనం గొంతసంచారంబు చేసి యప్పు డది యేలెడురాజు మదాశయుండు గావున నతనివాకిటికిం జని యతండు సకలవిద్యావిశేషజ్ఞుం డనియుఁ దద్దర్శనంబు పురోహితునియనుమతి లేక బ్రాహ్మణుల కెవ్వరికి దొరక దనియు నతండు దాను విద్యాధికుండు కాకుండుటం జేసి నిజగౌరవశైథిల్యభయంబున నితరు లగువిద్యాధికులకు రాజగృహంబునఁ బ్రవేశంబు లేకయుండ దౌవారికాదిసకలపరిజనచక్రంబును వలకట్టుకొనియుండుటయుఁ బ్రభువునకు యాగేచ్ఛ గలిగి తనతోడ విచారించినఁ దదార్త్విజ్య

జ్యసమర్థుల నెచ్చటం గాన మని పరిహరించుటయు నచ్చటిజనంబులవలన వి
మఱియును. 15

సీ. ఎవ్వరి నేసుద్ది • ద్రవ్వించి యచ్చట, నేశాస్త్రఘను కల్మి • యెఱంగికొనును
మను జేశుం డనుచు నే•పనికిని వెల్పలి, వాక్పృగల్భత లేని • వారిం గాని
చొరనీరు రాజమం•దిరమును ద్వారి, కులు మఱి యట్టివా•రలను మిమ్ము
నరసి సేమము గీమ • మరసిన రాజుతో, నీయిల నేలంగ • నెవ్వం సుభము

తే. యనెడుమాటగా నాడుకొం • డనియు నా [illegible]
లేమి యడిగిన మేము మా•యిండ్లలోనె
యుండుదు మెఱుంగ మనుం డని•యును [illegible]
మాన లిడి కాని చొరంగనీ • రనుచు వినిరి. 1[illegible]

క. విని తదుచితమును బ్రభువ్రన, కును దమమహిమ[illegible] [illegible]
బును గా నొకవాక్పద్ధతి, నొనరించికొని సిచబాల•యోగ్యా[illegible] [illegible]

ఉ. భూవరముఖ్యుసన్నిధికిఁ • బోయెదుమా[illegible]
మోవఁగఁ గూర్చుకొని • మూఢత [illegible]
బానహీలంగ నేగి ప్రతి•హారజనంబుల కీర్తి [illegible]
చావిధి కొప్పి [illegible] ప్రభు•సన్నిధిఁ బెట్టిరి [illegible]. 1

క. పెట్టి వెనువెనుక కటు చని, య[illegible] భయచపలచేష్ట • [illegible]
పట్టెడియాబాలురఁ గృప, యుట్టిపడఁగఁ జూచి నృపతి • [illegible]

క. సంతోషమె కద యెయ్యెడఁ, జంత యొకప్పుడు నొకింత • [illegible]
కొంత మఱుంగిడక కలిగిన, యంతయు నిక్కముగఁ [illegible]

* క. మాయమ్మానసు నీవే, రాయల నై కావ దేవ•రాజ [illegible]
మాయాతుమ లానిన యది, పాయక సంతోషముస్న • [illegible]. 1

క. అన నమ్మాటలచందము, తనయప్పటివాక్యములకుఁ • దగును [illegible]
యనయముఁ గ్రతుబుధసేనా, ఘనోపదేశంబు నగుచుఁ • [illegible]

---

* ఇందలిపదము లీప్రకారమునవిభజించిన సాంస్కృతికము [illegible].

మా, ఆయమ్, మాన, సునీవే, రా, అలనా, ఏకా, అవత్, ఏన, [illegible]. మా, ఆ
తు, మలాని, న, యది, పాయక, సంతః, అసముత్, న, పల, [illegible].

అర్థము.

సునీవే=శోభనమైన మాలధనము గలరాజా (ని) [illegible]
యమ్=వచ్చుబడిని, మామాన=గౌరవింపకుము, వచ్చుబడిని గౌరవించి [illegible]
వెచ్చింపవ మని యాశయము. రాః=ధనము. (ని) [illegible]. అలనా=నాశము[illegible]

చ. విరివిగ నంతరంగమున • విస్మయ మావహిలంగ వారిరూ
పరయుచు భస్మసంవృతమ•హాగ్నికణంబులువోలె గూఢవి
స్ఫురణత నున్కిఁ గాంచి పరి•పూర్ణవినీతి సుమోదభక్తిత
త్పరత దలిర్ప లేచి నర•పాలుఁడు సాగిలి మ్రొక్కె వారికిన్. 163

క. అని చెప్పఁ గలాపూర్ణుఁడు, విని యాతం డింతశబ్ద•విదుఁడే యిటు తో
త్త నెఱుంగ మని మహాశయుఁ, గనుఁగొనియెన్ సబహుమాన•గౌరవదృష్టిన్.

వ. కనుఁగొని మహాశయుండ కూర్చుండు మని ముమ్మాటుదాఁక ముదుల పెట్టి యంతట బలిమిన కూర్చుండ నియమించి మధురలాలసం గటాక్షించి యట మీఁదఁ జెప్పు మనుటయు నది యిట్లని చెప్పె నట్లు మహాశయుండు మొక్కి యానలువుర నాసనపాద్యాదివిధులం బూజించి నిజాస్థానజనులం జూచి యిప్పటి వీరలవాక్యంబులందు నేమివిశేషంబు గలుగఁ దెలిసి యంతఁ బూజించె నని మీమనంబుల నున్నవి యేమొ యవ్వాక్యంబులమహిమ వినుండు. 165

సీ. ఆయంబు సరకు సే•యకుము శోభనమూల, ధనుఁడ ధనం బచ్చి•దంబుముఖ్య

ఏకా=ముఖ్యమైనదియును, అవత్ + ఏవ-అవదేవ=(తన్నురక్షించువానిని) కాపాడునదియు (అగును). అజేజే=(అజంయజతీతిఅజేట్ తస్మై) విష్ణుని బూజించెడు, (అజశ్శంభౌవిష్ణుధాత్రోః కామేభాగేర ఘోపస్సుతే నానా. రాజే=రాజుకొఱకు, మా=లక్ష్మి, ఆయాతు=వచ్చును.(ని) (ఇందిరాలోకమాతా మా అ. మలాని=పాపములు, ఇ=చేగవు, విష్ణునుద్దేశించి క్రతువులు చేయువారికి సకలసంపదలు గల్గు ననియుఁ బాపములు తొలఁగు ననియు నాశయము. పాయక=ఓరక్షకుఁడా, సంతః=విద్వాంసులు, యది=(వచ్చిరి) యేని, అసముత=సంతోషము లేనివాఁడవై, నపల=తొలఁగిపోకుము, ములా=(సంతోషముతో వారిని) కూడికొనుము. విద్వాంసులు వచ్చినయెడ వారికి విముఖుఁడవు గాక సత్కరింపుమ్మని యాశయము. (ఏలయన) అవిగా=ఈవిద్వాంసులు, సా=ఆలక్ష్మియే, విద్వాంసులరాక సంపత్కర మని భావము.

ఇందలిపదములే యిట్లు విభజించిన నచ్చతెలుఁగువ యగును.

మాయమ్మన, చు, నీవు, ఏ, రాయలవు, ఐ, కావన్, దేవరా, జే, జే, జే, మాయాతుమలు, ఆనినయది, పాయక, సంతోసము, ఉన్నపలము, ఇలసామీ.

అర్థము.

దేవరా=ఓరాజా, జే జే జే=జయ జయ జయ యని యాశీర్వచనము, ఎల్లవారికంటె నుత్కర్షము గల్గియుండు మని యర్థము. ఇలసామీ=ఓమహాశయుఁడా, నీవే, రాయలవై=రాజవై (బహువచనము గౌరవార్థము) కావన్=రక్షింపఁగాన్, సంతోసము=ఆనందము, పాయక=విడువక, మాయాతుమలు=మామనసులను, ద్వితీయార్థమునం బ్రథమ, ఆనినయది=ఆశ్రయించినది, ఉన్నపలము=తక్కిన ప్రయోజనముసహితము, ఆనినయది=నీవు పాలనము సేయఁగా మాకు సంతోషమును దక్కినయుల్లప్రయోజనములును సమకూడె నని భావము.

మాయమ్మన=మాతల్లియాన, చు=చుమా, చూచుధాతువు ప్రార్థనార్థకరూపాంతరము. మీఁదఁ జెప్పినయర్థము నిజ మని నమ్మించుట కీవాక్యము లోకరీతి ననుసరించి చెప్పఁబడెను.

మైనయట్టిది ధన్వి • నదియ తేసి కజయ, జంచువానిక లక్ష్మి • చెరుం బాత
కములు చేరవు రక్ష•కాకోవిదులు కల్గి, రాయసమోదు • నై యయుగకు
సమ్మిశ్రభావంబు • సలుపుచు మాలక్ష్మి, కోవిదు లనియెడు• దీనభాను
ఆ. వరుసఁ బదవిభాగ•విరచనతో నర్థ, మరయఁ దోఁచుచున్న•యది గిరింబు
తెలియఁ జూడుఁ జేత•దీయాంధ్రవచనసం, దర్భమునను శబ్ద•తంత్రవిదులు.
వ. అని పలికి మదాశయుండు ప్రథమాగమున కభిముఖుఁ డై వినయవినమితుండును ముకుళితకరుండును నగుచు మీ రెవ్వ రిట్టి ప్రచ్ఛన్న వేషంబుస నేల వచ్చితిరి మీవిధం బంతయు నాకుఁ దెలియ నానతీవలయు నని ప్రార్థించిన నతిం తమ తండ్రి యన్నదాననియమంబు మొదలుకొని పూర్వవృత్తాంతంబు తమతల్లుల వలన విన్నదియుం దారు గన్నదియుం దద్దర్శనపర్యంతంబు సకలంబుఁ జెప్పిన నతండు నిజపురోహితదోషాయత్తతఁ జేసి పూజార్హు లని విచారింపక నరిసితిన దుర్వివేకంబునకు సిగ్గుపడుచు ని ట్లనియె. 167
క. ఇది దెలిసియె కావలయుఁ, మదాశయుం డనుచుఁ బేరు • నాకు సిపంట య
నిదిగో కననేరన కో, విదులఁ బురోహితునికపట•నృత్యకలోనై. 168
చ. అని యవు డమ్మహామహుల•ప్రార్థన బల్మిని దక్కినట్టి డ
డసము నరేంద్రుఁ డాతని కొం•నర్పక యాత్మపురోహితత్వవ
ర్తనమును మాన్పి తత్కపట•తంత్రములో పలినాని నై చెం
చినజనులన్ లఘుప్రబల•శిక్షవినీతులఁ జేసె నంతయున్. 169
ఆ. ప్రార్థనం బొనర్చి • ప్రథమాగమాదుల, ధర్మవిధిఁ బురోహి•తత్వమునకు
నిలుపుకొనియె వారు • నిజమాత్యయుక్తులై, తగినగతి గృహీత•దానులగుచు.
వ. ప్రభుసన్మానంబున నత్యంతవైభవంబునం బ్రవర్తిల్లుచు నతిని నిత్యనూతనంబు లైన క్రతువులు సేయింపుచుఁ దమజనకునియునికి యెఱిగినట్టి వారిని బంధువులగొని పాండ్య కేరళచోళద్రవిళాదిదేశంబులం బరికింపఁ దగినవారిని బనిచి యనేకవిధ నల బ్ధవృత్తాంతు లయి చింతాక్రాంతు లగుచుఁ దల్లుల నుచితవిధిం గొన్ని కొన్ని యాశలు చూపి యూరార్చుచుండి రలఘువ్రతుండును నల్లిని ధాన్యాన్నదాని క్రియలజ్జితుం డగుచుఁ దజ్జనపదంబుల సుహృజ్జనులకుఁ దెలియనీక దూర దేశాంతరంబుల యాయావరవృత్తి నర్థార్జనం బొనర్చుచుఁ దత్సరిమితాన్నదానం బు నడుపుచు నది నెఱయక సాగకున్న నన్నవర్జనంబు చేసి తాను గందమూల పయఃఫలాదుల దేహయాత్ర సలుపుచు నంతరాంతరప్రసన్నసైతసృల్పాన్నదా నాచరణంబులం దనియక బహుధనార్జనంబునకు నుపాయంబు వెదకుచు నంతట మృగేంద్రవాహనామహాశక్తిమహిమ విని తదారాధనంబునకు నొకని వలన మంత్రోపదేశంబు సాధించి యద్దేవిసన్నిధికిం జని యచ్చటిభవత్కథా శ్రవణఫలంబున సకలసంపదాయురభివృద్ధిపుత్రపౌత్త్రాదిలాభంబు విని యం

డుఁ దనకుఁ బుత్త్రపౌత్త్రాదు లనుమాట య టుండినఁ దక్కినఫలంబు గల్గుట
సిద్ధంబు గదా యనియెడుతలఁపున జపంబుచేత భవత్కథాశ్రవణంబు సాధిం
చెఁ దుద నది యత్యంతసంభావనీయం బైనపుత్త్రాదిలాభంబును గలిగింపక మా
న దయ్యెం జూచితే యోమణిస్తంభతనయ యిట్టిది సుమీ దేవరకథామహి
మ యని పలికి మధురలాలస యూరకుండెఁ గళాపూర్ణుండును నలఘువ్రతుం
జూచి నీసందియం బెల్లను దీఱెఁ గదా యని పలికి ప్రథమాగమాదుల నిరీక్షించి
మీతండ్రికిఁ దగినయుపచారంబులు నడపక యిప్పుడు ననుమానించినం బాత
కంబు రాదే యని పలికెఁ బ్రథమాగమాదులును భయభక్తివినయసమ్మోద
సంభ్రమంబులతోడ నలువురును లేచి వచ్చి యలఘువ్రతునిపాదంబులకుం
బ్రణామంబులు గావించి యానందబాష్పపులకవిలసితశరీరుం డైనయాజనకుని
యాలింగనమూర్ధాఘ్రాణాదివివిధోపలాలనంబుల నానందించి యతనిచేరువం
గొలిచి యుండి రప్పు డమ్మహాత్ములతోంటియాంధ్రగీర్వాణభాషాశ్లేషవైచిత్రీ
చిత్తంబునం బాఱఁ గళాపూర్ణుండు వారలం జూచి యిట్టివిచిత్రకవిత మీమతు
లకు నిపుడు దోఁచునొకొ యని కౌతుకసంబంధగంధమందరహాసితంబుతో
డఁ బలికిన నందుఁ బ్రథమాగముండు. 171

* క. తా వినువారికి సరవిగ, భావనతో నాను నతివి ♦ భావిసు తేజా
దేవరగౌరవమహిమన, మావలసినకవిత మరిగి ♦ మాకు నధీశా. 172

చ. అస భళిరా మహాకవిశి ♦ ఖాభరణంబ మదుక్తభాషణం
బున కిపు డిచ్చునుత్తరమ ♦ పూని విచిత్రపుఁబద్య మయ్యె మే
లని విభుఁ డాడె న ట్లది య ♦ టంచుఁ గవీంద్రుఁడు నవ్వె నవ్వె నా
యన పఠియింపుమా తిరుగి ♦ నన్నుఁ దదుక్తికి మెచ్చె విప్రుఁడున్. 173

---

* ఈపద్యము చివరనుండి చదివిన సంస్కృతమును మొదటినుండి చదివినఁ దెనుఁగు నగును.

చివరనుండి పదవిభాగము.

శాధి, ఇన, కుమ్, ఆగిరి, మత, వికనసి, లవమాన, మహిమవరగౌరవదే, జాతే, సువిభో, ఇతి, నా, అంతః, నవభాః, గవి, రసకిరి, వా, అనువితా.

అర్థము.

ఇన=ఓప్రభువా, (ని) 'ఇనస్సూర్యేప్రభౌ' అ. కుమ్=భూమిని, (ని) 'గోత్రాకుః పృథివీపృథ్వీ' అ. ఆగిరి=పర్వతము లున్నంతకాలము, శాధి=శాసింపుము, చిరకాలము భూమిని బాలింపు మని భావము. మత=ఓసమ్మతుఁడా, వికనసి=మిగులశోభిల్లెదు, లవమాన=రామునికుమారుఁ డైనలవునకు వలెఁ జిత్తౌన్నత్యము గలరాజా, (ని) 'మానః స్త్రీణాంకోపభేదే గర్వేచిత్తోన్నతావపి' నానా. మహిమవరగౌరవదే=గొప్పతనముచే నెక్కువగౌరవము నిచ్చెదు, సువిభో=మంచిరాజా, ఇతి=ఇట్లు, జాతే=కలుగఁ

క. ఆరీతిం దమలోనం, దారే సరిపుచ్ఛుకొనఁగఁ • దత్పద్యచమ
త్కారం బపుడు సభాజన, మారసి యేమియును గాన • కద్భుత మందెన్.

వ. అంత నవనీకాంతుండు సభాసదులం జూచి యిప్పు డాపద్యంబు తిరుగం బఠియింపుమనుట మఱియును బఠియింపు మనుట గాదు వినుం డని యిట్లనియె. 175

సీ. ఏలు మో నాయక • యిల గిరు లెంతకా, ల మ్మంతకాల మో • సమ్మతుండ
మిపుల శోభిల్లెడు • లవకుమారసమాన, మానుఁడ మహిమ న • నూన మైన
గారవం బొసఁగుచ • క్కని ప్రభు విట్లు గ, ల్కఁగ నోయి పురుషుఁ డీ • గారవమున
నభినవ తేజస్కుఁ • డై వాణి రసములు, గులికెడునట్టిది • గలుగఁగాను

తే. వినుతి సేయనివాఁడె యం • చును మహార్థ
మున్నయది సంస్కృతంబునఁ • జెన్ను మీఱ
వరుసఁ దుదనుండి మొదలికిఁ • దిరుగఁ జదువ
నా తెనుఁగుపద్యమున బుధు • లరసికొనుఁడు. 176

ఆ. అనుడు వారు నట్లు • యవరోహమున దానిఁ, జదువుకొనుచుఁ దెలిసి • సంతసిలుచు
నెఱియ మెచ్చిరి కవి • నృపులయాశువిచిత్ర, మృదుకవిత్వకృతియుఁ • దదవగతియు.

వ. కళాపూర్ణుం డంత ననేకమణివిభూషణవిచిత్రాంబరప్రధానం బైన పారితోషిక దానంబునం బ్రథమాగము నలంకరించె నప్పు డతనియమాత్యుండు సత్వదాత్త నామధేయుండు మధురలాలసకుం బ్రణామంబుఁ జేసి యిట్లనియె. 178

ఉ. ఓ రుచిరాత్మ యోపరమ • యోగిని యే నటుపూర్వ మైన నా
పేరుఁ గులాదులున్ మఱచి • బిమ్మిట నొక్కెడ నుండఁ దెచ్చి కా
సారపురంబువా రిడిరి • సమ్మతి నాకును సత్వదాత్తుఁ డన్
పేరవి దెల్పవమ్మ మఱి • పెద్దలఁ గానమ యెందుఁ దద్జ్ఞులన్. 179

గాన్, నను=ఓయి, నా=మనుజుఁడు, అత్ఃఁ=ఆరాజు చేయుగౌరవమువలన, నవభాః=నూతనమైన తేజముగలవాఁడై, రసకిరి=శృంగారాదిరసముల వెదచల్లెడు, గవి=వాణి విద్య యని యర్థము. కలుగఁగా, అనువితావా=స్తోత్రముచేయనివాఁడా? చేయువాఁడే యని యర్థము.

ఉదారబుద్ధి గలవాఁడును గౌరవించువాఁడును నగురాజు పాలింప విద్వాంసు లందఱు స్తుతియింతు రని భావము.

మొదటినుండి పదవిభాగము సులభము.

అర్థము.

అతివిభావిసు తేజా=మిక్కిలిగా వ్యాపించెడుమంచిప్రతాపముఁ గల, అధీశా=ఓరాజా, దేవర గౌరవమహిమన=మీ గౌరవాతిశయముచేతనే, మావలసినకవిత=మాకుఁ గావలసినకవిత్వము, తాన్=అది, వినువారికిన్=శ్రోతలకున్, సరవిగన్ = ఆనుకూల్యము గలుగునట్లు, భావనతోన్ = తలఁపుతోన్, మాకున్, మరిగి=వశపడినదియై (మఱగి యని యుండవలెను) అనున్=ఆశ్రయించును.

క. అని యడుగుచుండ బాలిక, కను నులుముచుఁ బెదవి విఱిచి ♦ కటకట వాపో
యెను మొగ్గవాలుచుండఁ, బున నడు మెగనెత్తికొనుచుఁ ♦ బొత్తులమీఁదన్.

క. అపు డది గని యింతన యీ, విపరీతపుఁజేఁత లేల ♦ వివరింపఁగదే
యిపు డే నడిగినయది చో, ద్యపుఁదల్లీయనుచు మఱియు ♦ నాతఁడు మ్రొక్కెన్.

చ. కలుదలపూప లై మునులు ♦ గాననియట్టికతల్ వచింపఁగా
నెఱిఁగిన నీకు నాఁకలియు ♦ నేష్పలు నా యనువారు మాయలం
బఱచిన నేమొ పో మిఁక స్వ♦భావపుదివ్యవిభూతిఁదోడనే
వఱలుచు మమ్ముఁ బ్రోవు మను♦వారును నై రవు డాసభాసదుల్. 182

ఆ. ఇఁక నేమిర్గమైన ♦ నెఱుఁగింగవలయు నఁ, దేహాపదము నీవు ♦ దెలిపె దనుచు
నమ్మి యున్న వార ♦ మమ్మ యీవెడమాయ, లందనేల యనిరి ♦ కొందఱంత.

క. అమ్మాడ్కి మఱియు నెవ్వా, రెమ్మెయిఁ దనువేఁడుకొన్న ♦ నెఱుకకలిమి లే
శమ్మును గాన్పింపక న, త్యమ్ముగ నాఁకటన యేడ్చె ♦ నాశిసువు గడున్. 184

శా. ఆవాక్ప్రౌఢియు నాసుబోధముఁ దిరం ♦ బై యున్కి యట్లబ్బవై
వావేశం బవు డెద్దియో తదతిమా♦హాత్మ్యంబు రప్పించెఁ గా
కావేశం దెలియాగ లేమ తగ సం♦ప్రార్థించి తద్దివ్యబో
ధావిర్భావనిధానముం గటకటా ♦ యం చుండె నుర్వీశుఁడున్. 185

వ. తదనంతరంబ యమ్మునిసత్తమనందనుండును రూపానుభూతిని మదాశయుం బిలిచి మీబాలికకథ లన్నియు వింటిరే కదా మీభాగ్యవైభవంబునకు నెందు నీడు లే దిది మొదలు నాకు మీర లత్తమామ లైతిరి సందియంబు లేదు మీర లింకం దక్కనకొలువు మాని యీశిశువు నింటికిం గొనిపోయి పోషింపుం డనుటయు నతనికి సత్యవాత్మ్యం డిట్లనియె. 186

ఆ. పార్థివేంద్ర వారి♦పసుచుమెడన్ మణి, హార మెవుడు వెట్టి ♦ తపుడ నీకు
వార లత్తమామ ♦ లై రని యున్నాఁడఁ, దదనుగుణము లయ్యెఁ♦దత్కథలును.

క. ఈనిసువు సులక్షణము ల, నూనంబుగఁ జూడ నిది నృ♦పోత్తమ నానా
భూనాథనధూమాళిమ, ణీనిర్మితనూపురార్చ♦నీయాంఘ్రి సుమీ. 188

చ. అని యతఁ డాసుమాటలకు ♦ నాత్మఁ గరం బలరన్ దరస్మితా
ననుఁ డగుచున్ మహీశుఁడు ఘ♦నప్రమదంబున వారి నంతఁ దా
ననిపెఁ జనుండు మీరలు గృ♦హంబున కాత్మజఁ గొంచు నంచు గాం
చనమణిభూషణప్రముఖ♦సంపద క్రొత్తగ వెంట నంపుచున్. 189

క. ఆమధురలాలసాకథ, లేమియు శుద్ధాంతమునకు ♦ నేగక యుండన్
భూమిపతి యడఁచె నభినవ, కౌముది విన నేల యనుచు ♦ ఘనయత్నముతోన్.

తే. అంత నలఘువ్రతుని యథే♦ష్టాన్నదాన
కరణపర్యాప్తబహుధన♦గ్రామదాన

ములమిగులఁ దన్పి యనిపె సం॥పుత్త్రికముగఁ
దత్పురంధ్రీనివాసస॥ద్మమున కతఁడు. 191

క. క్షితిపతి చేసినగౌరవ, మతిమోద మొనర్ప [illegible]
సుతఁ గొనిపోయె మదాళస, యతియుఁ బ్రియుత్ప్న [illegible] ప్రేమన్.

క. పలుమఱు తలయంటి తగక్, నలుఁ గిడి దోయిళ్ల జలము॥ [illegible]
చి లలిఁ జన్నిచ్చుచు ను,య్యాల నుంఁపుచుఁ బెనుపఁ [illegible] నుపున్.

వ. బ్రహ్మవచనసామర్థ్యలబ్ధం బైనసహజపాతివ్రత్యంబుఁ [illegible] బున.

చ. పొలుపఱఁ దన్ను వే నిదురఁ॥ బుచ్చుటకై తనుతల్లి [illegible]
య్యాల నిడి యూఁపుచోఁ గువల॥యాధిపుపాటలు [illegible]
బలరుచుఁ గేరికేరి నగు॥ సన్న్యలపాటలు [illegible]
బలయుచు నేడ్చు లోకు లవుం॥రా పతిభ క్తి యటం[illegible] 195

సీ. లీలఁ బొత్తులమీఁద॥ లేచి కూర్చుండుచోఁ, [illegible] ముద్దుఁ జెలువు
క్షితిమీఁద లేఁతకెం॥గే లిడి తడపుచోఁ, మొన [illegible] ముద్దుఁ జెలువు
నల్లనల్లన తప్పం॥టడుగులు వెట్టుచోఁ, [illegible] ముద్దుఁ జెలువు [లువు
కొదలుమాటలు తేనెం॥గులుకుచుఁ బలుకుచోఁ, [illegible] ముద్దుచె

తే. కలిగి యాబాల నవచంద్ర॥కళ యనంగఁ, దిపుట నానుఁ [illegible] యనంగ
నంతకంతకుఁ బ్రోదిచే॥ నతిశయిలుచుఁ, బగఁ [illegible] నగుచు.

ఆ. ఎల్లబంధువులకు॥ నల్లారుచెల్లమై, యరిది గారవ [illegible]
దల్లిప్రేమకరము॥ దనరారె ముంగిటి, ముత్య [illegible]

ఉత్సాహ. చేతిప్రాలు చూచి యిది య॥ శేష రాజ్యవిధ [illegible]
గాతిశయము గలిగి యలరు॥ ననియు మృదులచర [illegible]
జాతరేఖ లరసి రాజ॥సతులనతుల కర్హ యీ
నాతి యనియు నపుడు లక్ష॥ణజ్ఞు లాడుకొని రలన్. 198

చ. గలగలమ్రోయునందెలును॥ గజ్జెలు మువ్వలు పైఁడి [illegible]
బులు పులిగోరు సంకులును॥ బొగ్గులు గాజులు [illegible]
జెలు వలరంగ నెంతయును॥ జె న్నెసలారుచుఁ [illegible]
బులు ముద మందఁ జేసెఁ గడు॥ముద్దులసేఁతలఁ దల్లి [illegible]. 199

ఉ. విందులు విందు లంచుఁ దను॥ వేడుక నెత్తుకొన [illegible]
పొందఁగ నేగి పైఁబడుచు॥ నుబ్బునఁ గేరుచుఁ జెంగలి [illegible]
సందిలి వట్టి యాడు మన॥ నాట్యము లాడుచు ముద్దులాక [illegible]
నంద మొనర్చె బాలిక ది॥నంబును జుట్టపుఁబూవుఁబోఁడికిన్. 200

క. పుట్టకయతొల్లి యెక్కడ, నిట్టివి నేర్చి తని చూడ॥ [illegible]
ముట్టుచు లాలింపఁగ నా, చిట్టికలికి చిందులాడు॥ [illegible]. 201

మ. దినముల్ కొన్ని చనంగ నంతఁ గడు నర్థిం బొమ్మపెండ్లిండ్లు గు
జ్జెనగూళ్లచ్చనగండ్లు పింపిళులు కుచ్చిల్ గీతనంగింజ లో
మనగుంటల్ కనుమూసిగంతనలు కంబాలాట లో నైనఖే
లనముల్ మీఱఁగ బొంట్లతో నలరె బాలారత్న మెల్లప్పుడున్. 202

సీ. ఆపిన్నపాప దానంత నై యింత యై, యోలి నొయ్యన బాల్యకేళిఁ దనరె
మగవారియెదుటఁ బల్క ననుండుటకుఁ గొంకెఁ, దఱచుగా రాదయ్యెఁ దండ్రికడకు
నంగకంబులబాగు లరసి యోమ దొడంగె, సడలనీదయ్యె నెప్పుడును బైటఁ
గ్రేల్లుఁజూపులకలికితనంబుపస నేర్చెఁ, బలుకుచో బొమలార్చు భంగు లెఱిఁగె
తే. ముదురుఁబ్రాయంపుఁబడతుల మదనకథలు
పొడముచో సిగ్గుపడి పాఱిపోవఁ జొచ్చె
శైశవముఁ బాఱ నెత్తుచు జవ్వనంబు
క్రమముతో నంతకంతకుఁ గానుపింప. 203

తే. స్తనజఘనభారములఁ బెరజవ్వనంబు
మించి యిరుదిక్కులను నాక్రమించి బలియ
నడుమఁ జిక్కినబాల్యమో నాఁ గృశత్వ
మంతకంతకు నొందె నాయతివనడుము. 204

క. గౌరవపుఁగచభారము కుచ, భారము కటిభారముల్ విభాసిలుచుండన్
మారుని త్రిభువనరాజ్యపు, భారములు వహించినట్లు బాలిక యొప్పెన్. 205

సీ. గురుతరస్తనకేళిగిరులును గంభీర, తరనాభికూపమతల్లికయును
జారురోమాళిశృంగారధారాసర,ణియు నంగుళీకిసలయచయంబు
సుకుమారబాహువల్లికలును రమ్యోరు, కదళికాస్తంభప్రకాండములును
సలలితాధరబింబఫలవిలాసము పుష్ప, విసరపాండిమహాసవిభ్రమంబు
తే. కలిగి పలుకులు శుకపికకలకలముగఁ, గుంతలంబులు మధుకరకులము గాఁగ
శంబరారాతికేళీవనంబుఁ బోలె, సుదతి యపు డొప్పె నొకవింతసోయగమున.

తే. ఆలతాంగియు నాలోన నభ్యసించె, వివిధసంగీతసాహిత్యవిద్య లెల్లఁ
గావ్యరచన యొనర్చెఁ బ్రాగ్జన్మవాస,నాతిశయముచే ననతిప్రయత్నమునన.

వ. కళాపూర్ణుండు నమ్మధురలాలసను మున్ను తల్లిదండ్రులయింటన పెరుఁగనిమ్మ
ని యనుచుట యాదిగా నభినవకౌముదివిహారవిశేషంబులవలనను రాజ్యకా
ర్యవ్యాసంగంబులవలనను మఱచి మఱి యెన్నఁడుఁ దడవఁ డయ్యె మదాశ
యుండు నతనిచిత్తంబు తెఱంగెఱుంగక యూరకుండె నంత నామధురలాలస
యు నవ్విధంబున జవ్వనంబు ప్రాపించి యంకురితమదనవికార యగుచు నా
కళాపూర్ణుపాణిగ్రహణం బభిలషింపుచున్నంత. 208

చ. మునుకొని కూర్మి నెచ్చెలులు ♦ ముచ్చటవేళలఁ దద్గుణౌఘముల్
వినివిని విన్నయర్థ మొక ♦ వేళను మాననినిత్యభావనం
గనికని కన్నయంతయును ♦ గావ్యవినిర్మితిచేతఁ దారుచుం
గొనికొని మిక్కిలిం బెనిచెఁ ♦ గోమలప్రేమము నామహీశుపైన్. 209

క. అంతటఁ బ్రత్యక్షంబుగఁ, గాంతుం గనుఁగొనఁగ బిగువుఁ ♦ గౌఁగిటఁ జేర్పం
గంతువిహారంబుల న, త్యంతము మోదింపఁ గోరె ♦ నంగన మదిలోన్. 210

క. అనలుం గొనలుం జాఱుచు, మనమున నాకోర్కితీఁగె ♦ మగువకు మిగులన్
ఘనముగఁ దత్కుసుమద్యుతి, పనుపడ వెలిఁ బర్వె ననఁగఁ ♦ బాండిమ దోఁచెన్.

వ. అందు. 212

ఉ. ఒక్కతెఁ బిల్వఁ బోయి మఱి ♦ యొక్కతెఁ జేర్కొని పిల్చు మేన సొ
మ్మొక్కటిఁ దాల్పఁ బూని మఱి ♦ యొక్కటి వీడ్వడఁ దాల్చు నర్థిమై
నొక్కెడ కేగఁ జూచి మఱి ♦ యొక్కెడ కేగుఁ బయోరుహాక్షి దా
మిక్కిలిఁ బేర్చుభూవిభుని ♦ మీఁదిపరాకునఁ జేసి నిచ్చలున్. 213

సీ. ఏమి కన్నులఁ గన్న ♦ హృదయేశురూపంబు, దోఁపక యది మున్ను ♦ దోఁచకుండ
నేమి వీనులవిన్న ♦ హృదయేశుమధురోక్తి, దోఁపక యది మున్ను ♦ దోఁపకుండ
నేమి మైసోఁకిన ♦ హృదయేశుసంస్పర్శ, దోఁపక యదిమున్ను ♦ దోఁచకుండ
నేమి దాఁ జవిగొన్న ♦ హృదయేశు కెమ్మోవి, దోఁపక యది మున్ను ♦ దోఁచకుండ

తే. గాంత కంతట సంతత ♦ కంతుకేళి, వివిధసంకల్పవాసన ♦ పవలు రేలు
తనరుపులకలు కలవరిం ♦ తలును మాట, పీడుపాటులు చెలులకు ♦ వెఱఁ గొసర్ప.

ఆ. తరుణి తాఁ బగళ్లు ♦ తామరసాక్షి యన్, పేరుపోలె నుచిత ♦ నియతిఁ బరఁగ
నిర్వహించె రేలు ♦ నీలోత్పలాక్షి యన్, పేరు నృపునిమీఁది ♦ ప్రేమ నంత. 215

క. సితకరునిశుక్లపక్షు, ప్రతిపత్కళ చూచి చూడ ♦ భామిని నెమ్మే
నితనుత్వముఁ బాండిమసం, గతియును గడు నెక్కుడగుచుఁ ♦ గానంబడియెన్.

ఉ. వీణియ ముట్టుటల్ మిగుల ♦ వింతలు పెంపుడుచిల్కబోదఁతో
రాణ దలిర్పఁ బల్కుట గ ♦ రం బపురూప మపూర్వ మెంతయుం
బ్రాణసఖీరహస్యముల ♦ భ్రాంతియుఁ గ్రీడలు కాని వావి యా
యేణవిలోలలోచనకు ♦ హెచ్చినమన్మథచేష్ట నయ్యెడన్. 217

క. నిచ్చలు నీగతిఁ బైపై, హెచ్చి వియోగానలమున ♦ నెంతయుఁ దాపం
బచ్చుపడఁ బ్రవర్తిల్లఁగ, నెచ్చెలు లచ్చెలువఁ జూచి ♦ నెమ్మది గలఁగన్. 218

క. పెక్కుదినంబులనుండియు, నిక్కన్నియ వర్తనంబు ♦ లెల్ల నరయ వే
ఱొక్కగతిఁ దోఁచుచున్నవి, మిక్కిలి నూహింపుఁ డాని ♦ మిత్తము మీరల్.

క. కొమ్మ గడుఁ జిక్కుచున్నది, నెమ్మొగమునఁ బాండిమంబు ♦ నిబ్బర మయ్యెన్
నెమ్మదిలోనివిచారము, ముమ్మర మివి మన్మథకృత ♦ ములు గావలయున్. 220

మ. మన మొక్కొక్కతఱిన్ సమస్తగుణసం◆పన్నుం గళాపూర్ణుశో
భనరూపున్ వినుతింపకుంటి మది యు◆ప్పాటన్ సఖుల్ మించె దు
ర్జనచూడామణి కాముఁ డిట్టికొమరుం◆బ్రాయంపుఁబూఁబోండ్లనొ
క్కనిమిత్తం బిసుమంతఁ గల్గినఁ గడుం◆గాఱించు దుర్వారతన్. 221

క. కావున నిపు డీభామిని, భావజుబారిం బడి మిగుల◆బడలుట నిజ మీ
భావంబును మఱపింపం, గావలయును వనవిహార◆కలనలచేతన్. 222

తే. అని విచారించి యాచంచ◆లాక్షిమదికి
వేడ్కఁ బుట్టించి తోడ్కొంచు◆వెలఁదు లేగి
రమితమకరందనిష్యంద◆రమితముఖరి
తాళిసంతాన మైనయు◆ద్యానమునకు. 223

వ. అప్పు డయ్యుపవనంబునకుఁ దూఱరాక కాఱుకొనుచుం జూపఱయిచ్చు మెచ్చు
నచ్చెరువు హెచ్చం బచ్చపట్టుబల్లాడదట్టీలలీలఁ జాల నెరపుచు నోఱుపుమిగులు
మొగలిగములగుమురులనడుమఁ బొడవులుగ దీపించుతోఁపుగుడారంబులచె
లువు నలవరించుచివురుటెలమావితండంబులును దండతండంబులై మెండుకొ
న నెదవుమదమునం బెనురొదలు పొలమెదలుకొదమతుమ్మెదలపదుపలినుపస
రవేణులపెనుపునఁ బనుపఱుపుచుఁ గనుపట్టి దట్టం బగుచిగురుజొంపపుకెంపు
సొంపుసిందూరంపుకెందూళిచందంబు సందపఱుప నుపరిభాగజాగరూకపల్లవప్ర
సూనదళపటలశబలిమవిలసనంబు లలితకుముదమతల్లికలయుల్లాసంబు వెల్లి
గొలుప వెలుతురు లేనిపూఁదేనెసోనవాన ధారాప్రకారంబునం దోరం బగు
చుఁ దనరారుమారుతప్రచారంబుల నప్పటప్పటికి నుప్పతిల్లుపుప్పొడులకేళి
ధూళిపాళికలపోలి నేలికొనంగ నేనికెబూమియలు పూని కానుపించుచున్న
పొన్నలును నవిరళదళకిసలయవిలసితలతావితానంబులు మరకతకురువిందని
చయఖచితంబు లగుసగతులపగిదిఁ జూపట్ట సమకట్టుజిల్లులమొల్లమి నుల్లసిల్లు
చు నిరుగడలవ్రేలునిడుసోగపూవుగెలలు పొలుపొంద నగ్రభాగపల్లవంబు లిం
ద్రగోపంబుటుల్లారులయోజ రాజిల్లఁ దేజీలపోలిక భాసిల్ల వాసంతికాకుడుం
గంబులును గడుదళంబుగఁ బొదిగి యెదగం గలభంగులఁ జెంగలింపుచు నమ
రుతమలపాకుతీఁగెయల్లికలమీఁద మించివెల్లితలచుట్టుగట్టడలునెట్టుకొలుపుఁ గో
లుఁబట్టలపొదుగుళ్లపైఁ గ్రొమ్మఱుగు నెఱిబిఱుసుచుంగులనిక్కుటుక్కును మిక్కు
లిం గడలుకొలుపుచున్న యరవిరిచిగురుమొగిలియాకులతోడ సీరభటులజోకలు
జోకపఱచుచు లేఁబోఁకమ్రాఁకులును వివిధజనకోలాహలంబులకరణిం బరిఢ
విల్లుశుకపికశారికానికరకలకలంబులును గలిగి విరహిసముదయంబుపైఁ గదలి
నకుసుమకోదండుదండువిడునుంబోలె నాలోకనీయం బగుచుండ నందు నిం
దువదనలు మందగమనస్వభావంబు నత్కరించుకుతుకరయంబునకుఁ బ్రతిశూ

లంబు లగుచుం బిగువుపాలిండ్ల వ్రేఁగునకుం బిఱుఁదులగరిమయుఁ దరము గాక
కర మలయం జేయుచుండ నొండొరులం గడచుచు నుద్దవిడి నడచుచుఁ గూఁకే
మికిం గేలిచేయుచుఁ గ్రొవ్విరులు మించికోయుచుఁ గమ్మగొజ్జంగులకుం జేరుచుఁ
గన్నెగేదంగులకుం బోరుచుఁ బొన్నలకు మూఁగుచు బొండుమల్లెలకు నేగుచు
సంపెంగలకు డాయుచు జాతికుడుంగంబుల రోయుచు మల్లెలకు నిగుడుచు మ
రువంబునకు మగుడుచుఁ గురువేరు గొల్లలాడుచు గంధంబులకు మల్లాడుచుఁ బొ
గడలకు జరుగుచుఁ బోఁకపాళికలకుఁ దిరుగుచుఁ దిలకంబులకుం జనుచు దిరిసెన
పున్నలను గైకొనుచు నవమల్లికలఁ గ్రీడింపుచు నారంగంబులఁ గ్రేడింపుచుఁ గ
లిగొట్లకుఁ దత్తరిల్లుచుఁ గంకేలిమంజరులకు రంజిల్లుచుఁ గ్రొమ్మావిసిడు లాఘ్రా
యించుచుఁ గురువిందపందిరుల విశ్రమింపుచు సీరంబులఁ దూఱుచు నెందేనియుం
బాఱుచుఁ బూఁదేనియలఁ దోఁగుచుఁ బొదరిండ్ల డాగుచుఁ గనిస నవ్వుచుఁ గ్రొ
విరులు రువ్వుచు దీఁగెయుయ్యేలల నాడుచుఁ దియ్యవిలుకానిం బాడుచుఁ బరా
గంబులు రాల్చుచుం బయ్యెదలు విదల్చుచు నందనిపూఁగొమ్మలకు నిక్కుచుఁ బొ
నలఁతిమ్రాను లెక్కుచుఁ గెంజిగుళ్లకుం బదరుచుఁ గెరలు తేంట్లకు బెదరుచుఁ
గోకిలస్వరంబు లాలింపుచు గోరవంక లాలోకింపుచుఁ జిలుకలకుం బలుకు లం ది
చ్చుచుఁ జిన్నిరాయంచలనడలు మెచ్చుచుఁ బూబంతుల వేట్లాడుచుఁ బొ
నుద్దులు గూడుచు గెలిచి పోనీక పట్టుచుఁ గేకిసలు గొట్టుచు నొకరొకరిఁ
చు నుబ్బునం గేరుచు సిబ్బరంపుఁదమిని దమకుఁ దమకంబు గమకంబు హెచ్చ
ప నింపు మీఱువిహారంబులచేత నడరుబడలికలం బొడము నెడ నెడఁ జెమట
తడియొడళ్లం గడుఁ బ్రబలి గుబులుకొను మృగమదఘనసారగంధసారకాశ్మీర
లేపనపరిమళంబులు పరిమిళితదిగంతంబు లగుచు నంతటం జోడు ముట్టి స
హజకృశత్వంబునకుం దోడు క్రీడలయలంత నెంతయు ఘనం బైనబడలిక
నంబునం దడఁబడుచు వడవడంకు లుడుగుచు నడుములం దడబాటువలన న
బాఱునిలువుతావులం జిక్కం జెక్కుకొనుతఱిఁ బొక్కిళ్లం బ్రవేశించి నా
దంచితకురువిందకందళసందర్భసంగతాంగుళీయకప్రచురరుచినిచయకవచి
తలరాగంబు లడుగుల నిర్గమింప నినుమడించెనో యనఁగ నతిమాత్రసంచా
క్షుభితంబు లగుచుఁ జరణతలంబు లత్యంతరక్తిమ యుట్టిపడుచుండ ని
పైఁట చెఱంగున విసరుకొన నెసఁగుకరకంకణమణిఝుణత్కారంబులకు న
కరణిఁ దఱచుటూర్పుల పెంపున నుత్కంపమానంబు లగుచుఁ జన్నుఁ
క్కువకవలకెలంకులఁ జొక్కపుఁజెక్కులకదలికలు ముదలకింపుచు నిగు
నిగలతరగలయందంబు సందిదండలతళుకులకుఁ జెలికారంబు నెఱప నల
లయికల నొకవింతయొయ్యారంబు చూపుచూపులపసకుం జూపోపక
లీలం జాల వసివాళ్లువాడినక్రీడావతంసితకర్ణనీలోత్పలదళంబులు నిజప్రణా

పటపరిదృశ్యమానసోదరాలింగనలోలుపంబులువోలెఁ జెక్కిళ్లి మిక్కిలి నం
టుకొనుచుండ నొసల నసలుకొనుకమ్మకస్తూరియుమ్మలింబడి కదలమెదలలేని
నీలాలకజాలంబుల నిజబాలకశంకం జేసి వెడలఁ దివియ సందడించుచందంబున
నందంద క్రందుకొనియెడునిశ్వాసవాసనాసమాకృష్టచంచరీకసంచయంబులకు
నుదరి యదలించుమృదులంపుఁగలికిపలుకులు దమనిసువులకొసరుకులుంగు
లచవి కొసరక ముసురుకొనుపసనిరాచిలుకగిములం దొలంగం దోలుకేలు కెం
జిగురాకులకు మూఁక లై కవియు కోకిలంబులచేత నాకులంబు లగుచు మైదీఁ
గెబాగుల వసంతాగమశ్రీవిభూషితవసదేవతావిలాసవిశేషంబు నభినయింప నా
త్మసాదృశ్యసంభావనాగర్వంబు పెల్లునం ద్రుళ్లుమల్లఱపుకల్లరితేఁటితండంబుల
కండక్రొవ్వు సైరింపక వానిజీవిక లాక్రమించి తదనుసరణంబున దయ వృషమి
కొంత మగుడ విడుచువడువు గనంబడఁగ నెడనెడం గులుకునడబడిబడిం దొఱుఁ
గువిరిగముల నమరెడియరవిడుకొప్పులయొప్పిదంబు చెప్ప నలవి గాక యతిశయి
ల్లఁ జెదరినసింగారంబులును జిగురుంగొనలచేరులును నంటినపరాగంబులును న
కరువులఁ గోడిపాపటలును వాడుదేఱడినెమ్మోములును వడఁకెడుకులుకుకులుం
గులునుం గలిగి యపూర్వవిభ్రమంబున సొంపు మీఱుచుం దదనంతరంబ. 224

క్రౌంచపదవృత్తము.

చంచలవీచీసంచయలీలా♦సలలితతరళితజలరుహపాళీ
సంచితహాసోదంచితభంగీ♦జనితమదసమతసరణిగుణవ్యా
ఖ్యాంచితగోష్ఠీసంచరణప్ర♦త్యయసముచితహాళిహాళికలతో రా
యంచలు క్రోయం గొంచలు గూయన్♦వ్యవహితపరరవ మయినకొలంకున్.

ఉ. చేరఁగఁ బోయి రంగనలు♦ చెల్వపుమోములసోయగంబు త
ద్వారిజలక్ష్మిఁ గేరఁగ న♦వారితవారితరంగరంగలీ
లారతహంససారసకు♦లస్ఖలదారవసారవంచనా
సారగనూపురాదిబహు♦భవ్యవిభూషణఘోష మొప్పఁగన్. 226

ఉ. అంతట సంతరంగముల♦ నంబువిహారకుతూహలంబు ల
త్యంతము మీఱ మెట్లు డిగి♦ రామగువల్ మునికొంగు లూరుగా
ఘాంతరసీమఁ బట్టుచు జ♦లాశయలక్ష్మిసయిన్ నఖచ్ఛటా
కాంతులచేఁ బదాబ్జములు♦ కప్ప్రిపుధూళినసంత చూడఁగన్. 227

సీ. అలఁతిగాడ్పులచేతఁ♦ దొలఁగుపయ్యెదకడ, లిరువంకలను జిక్క♦ నిఱికికొనుచుఁ
దరగల నిట్టట్టు♦ దరలుముంగొంగులు, తిరుగ జంఘలను సం♦ధించుకొనుచు
మునువుగాఁ జొచ్చిన♦వనితలు చల్లెడి, యుదకంబునకుఁ జేతు♦ లొడ్డుకొనుచు
నెడనెడ మిట్టించి♦పడుమీలబెళుకుల, కులికిపా టొదవఁగ♦ నోసరిలుచుఁ

తే. దొగలమఱుఁగుననుండి బి • ట్టెగయువిహగ
కులమురవళిక బెదరుచూ • పులు దలిర్పఁ
దమ్మికొలను ప్రవేశించు • తలిరుఁబోండ్ల
విలసనము లంత నెంతయు • వింత లయ్యె. 228

ఉ. ఆరమణీమణుల్ సరసి • నట్లు ప్రవేశ మొనర్చువేళఁ ద
త్కారణవీచికాచలిత • కంజములన్ మధులోలభృంగముల్
వారక సారెకున్ నెగసి • వ్రాలుచు నొప్పెఁ దదంబుదేవతల్
నేరుపుతోడ నాడుహరి • నీలపుటచ్చనగండ్లకై వడిన్. 229

లయగ్రాహి. నెమ్మొగములం గరత • లమ్ములఁ గుచమ్ములఁ గ • చమ్ములను జూడ్కి న
య • నమ్ములఁ బరాభవ, తమ్ములును బోలె విరి • తమ్ములును రక్తజల • జమ్ములునుగో
కమిథు • నమ్ములును శైవా, లమ్ములును భృంగనిచ • యమ్ములును మీననిక • రమ్ము
లు గలంగెఁ జల • నమ్ములు భజింపం, గొమ్మ లపు డెంతయును • సమ్మదకుతూహ
లభ • రమ్ముల నొనర్చిరి క • రమ్ము జలకేళిన్. 230

లయగ్రాహి. ఓల యనుచున్ వలదు • గేలి యనుచుం బఱవఁ • జాల వనుచుం గడుఁ
బి • సాళి వనుచుం బ, ద్మాళిఁ గొని కొట్టుచును • దోలి వడిఁ బట్టుచును • మేల
ములఁ దిట్టుచు గ • యాళితన మింకం, జాలు ననుచున్ భళిర • గోల యనుచుం
బగట • నేల యనుచున్ ముగుద • బాల వనుచుం గ, య్యాల కెస పెట్టుచును •
హాళిఁ జలపట్టుచు సు • మాళిములఁ గిట్టుచును • బాలికలు వేడ్కన్. 231

కవిరాజవిరాజితము.

గుభులుగుభు ల్లను • ఘోషణఁ దోయశ • కుంతతతుల్ గలఁ • గుందువడన్
క్షుభితఘనస్తన • కుంభపరిచ్యుత • కుంకుమచందన • కుంతలసూ
నభరవిలాసము • నన్ బహువర్ణము • నవ్యసుగంధగు • ణంబు గొలం
కభినుతిభాజన • మై భజియింపఁగ • నంబువిహారిణు • లై పొసఁగన్. 232

మాలిని. తడిసి తనువులన్ భే • దంబు గాన్పింప కుండం
గడు నడఁగిన చేలల్ • గల్మి స్రుక్కల్లిపట్టై
ర్పడఁ దెలుప ఘనాంభో • భారతం గుంతలంబుల్
మడమలపయి వ్రేలన్ • మత్తమాతంగయానల్. 233

వ. కాసారంబు వెలువడి నవీనవస్త్రాభరణగంధమాల్యంబుల నలంకృత లైరి మధుర
లాలసయుం గాంతునిమీఁదిపరాకునఁ జెలికత్తియలబలిమిని వనక్రీడాదు లెట్ట
కేలకు నిట్టట్టు సలుపుచుండె. 234

ఉ. వర్ణనపాత్రచిత్రగుణ • వైభవశోభితుఁ డత్తఱిం గళా
పూర్ణుఁడు డేగవేఁటతమి • పూన్పున వచ్చి ముదంబునం దద

భ్యర్ణమహిం జరించునొక♦పక్షికిఁ బాఱినడేగఁ బిల్చుచుం
దూర్ణత నేగె నానిజవ♦ఘోటియు బోటులు నున్నచోటికిన్. 235

వ. అప్పుడు. 236

ఉ. నిద్దపుఁజెక్కుటద్దముల♦ నింపులుగాఁ బులకల్ జనింప న
మ్ముద్దియ బోటిమూఁపుపయి♦ మోమరదోఁపఁగ నిల్పి యత్తఱిం
దద్దయుఁ బ్రేమఁ జూచె నిజ♦నాథు నతండును దానిఁ జూచె నా
యిద్దఱచూపులున్ నడుమ♦ నించుక దార్కొని లజ్జ గ్రమ్మఱన్. 237

చ. వనజదళాక్షి చూచినను♦ వల్లభుచూపు లతండు చూచినన్
వనజదళాక్షిచూపులు ఘ♦నత్రపచే వెనువెన్కకున్ వెసం
జనుచు నొకొల్లొకళ్లకయి♦ సారెకు వచ్చుచుఁ బొల్పు మీఱఁగ
న్గొన రతిపంచబాణులవి♦నోదపుటుయ్యెలచేరులో యనన్. 238

చ. వినుకలిచేత మున్ మిగుల♦ వింతలు గాఁగ విరాళిఁ గొన్నయ
వ్వనజదళాక్షి యట్లు దన♦వల్లభురూపముఁ గన్నులారఁగా
గనుఁగొని యేమి చెప్పఁ గడుఁ♦ గంతుశరాహతిఁ దాప మొందుచున్
మనమునఁ గుందె నప్పు డటు♦ నాథునిఁ గౌఁగిటఁ జేర్ప లేమికిన్. 239

తే. అతఁడు మధురలాలసయందు♦ నాత్మ దగిలి
మగుడి రా కలయింపఁగ♦ మఱలి మఱలి
యొక్కొకనెపంబుతో దాని♦యొప్పిదంబుఁ
గనుఁగొనుచు నెట్టకేలకుఁ♦ జనియెఁ దిరిగి. 240

వ. అంత నక్కాంతయు నంతరంగంబునం గాంతుఁ జింతింపుచు. 241

ఉ. ఆమృదుపాదపద్మములు♦ హస్తతలంబున నొత్తఁ గోరు నా
శ్రీమహనీయవక్షమునఁ♦ జేర్పఁగఁ గోరుఁ గుచద్వయంబు నా
కోమలగండపాళికలఁ గూర్పఁగఁ గోరును గండపాలికల్
కాముని బారి కగ్గమయి♦ కామిని తాలిమి చంచలింపఁగన్. 242

ఉ. అప్పుడు తత్పయోజముఖి♦యాకృతిచందము బోటు లందఱుం
దప్పక చూచి యక్కట వృ♦థావనఖేలల హాళి నించుకే
నిప్పుడుచుం దలంపము మృ♦గేక్షణలార గణించి చూడఁడా
యెప్పుడు నేవినోదములు♦ నీచెలి కింపులు గా వొకింతయున్. 243

ఉ. ఈనళినాక్షిచింత హరి♦యింత మొకింత పరాకు చేసియుం
బూనికతోడ వచ్చి మన♦పోకడ లే మని చెప్ప నాటలే
కాని నృపాత్మజం దలఁపఁ♦ గానము దీనివిచార మేమియున్
మానుట లేద మిక్కిలి ఘ♦నం బగుచున్నది గాని యెన్నఁగన్. 244

వ. అదియునుం గాక. 245

స్రగ్ధర. శ్యైనంపాతావిహారా♦శ్రయణమధురవే♦షంబుతోఁ జూడ్కి వేడ్కం
బూనంగా నింతకున్ మున్ ♦ పురుషమణి కళా♦పూర్ణుఁ డేతెంచెఁ బేర్మిం
దా నిచ్చోటం జరించెం ♦ దరుణి యతని న♦త్యంతమున్ వింతప్రేమన్
మే నుబ్బం జూచిన ట్లుం♦డె నది మొదలు సుం♦డీ కడుం దాప మొందెన్. 246

ఉ. కావున నీవసంతమదు♦గర్వితకోకిలకీరశారికా
రావముఁ దేఁటిపిండురవ♦రావము మెల్లనిచల్లగాడ్పు పూఁ
దావులసొంపుఁ గెంజిగురు♦తండము లేఁబొదరిండ్లయొప్పులున్
భావజుపక్షమై మిగుల ♦ బాలికతాలిమిఁ గొల్లలాడెడిన్. 247

ఉ. ఇట్టిది గానలేము మన ♦ మిందఱముం దరళాక్షికిన్ మదిం
బుట్టినపంచబాణువెఱ♦పుల్ మఱపింపఁగఁ బూని వానికిం
బట్టపురాజధాని యనఁ ♦ బట్టగుతోఁటకుఁ దెచ్చుటొప్పునే
ఘట్టకుటీప్రభాత మనఁ♦గా నిది వో పరికించి చూడఁగన్. 248

క. అనునంతట నయ్యంగన, యనయముఁ బ్రబల మగునట్టి♦యంగజతాపం
బున నుస్సు రస్సు రనుచుం, గనుఱెప్పలు దేల వైచి ♦ కను సొలయుటయున్.

మణిగణనికరము.

పడఁతులు చిడిముడి ♦ పడియెడుమదితోఁ, నడుగులు తడఁబడ ♦ సడరెడునడుపుం
గడఁకల నడుములు ♦ గడగడవడఁకం, బడిబడిఁ బొడమఁగ ♦ బడలికఁ జెమటల్.

సీ. విరిదమ్మితావులు ♦ వెదచల్లుకొలనిచెం, గటఁ గమ్మపన్నీటి♦కాలువలును
గడు నివతాళించు♦కప్రంపుటరఁటుల, యిరవులఁ బూవుఁజ♦ప్పరముఁ బన్ని
వట్టివేళ్లను దడి ♦ గట్టి శ్రీగంధఁపు, టసలున మెత్తి త♦దంతరమునఁ
గర్పూరవేదికఁ ♦ గావించి చల్లని, చెంగల్వరేకుల ♦ సెజ్జ దీర్చి
తే. చిలుకుతేనియతోఁడిగొం♦జెంగిపూవుఁ
దలగడ యమర్చి యందు నా♦చెలువ నునిచి
జగతిఁ గలసర్వశైత్యోప♦చారవిధులు
సలిపి రందును గడఁ గాన ♦ కలసి రంత. 251

ఉ. అప్పువుఁబోండ్లు వెండియుఁ బ్ర♦యత్నముతోఁ బలుమాఱు నీనులం
గప్పుర మూఁది పూవిసన♦కఱ్ఱలు గొజ్జఁగినీట నూటికిం
దొప్పఁగఁ దోఁచి వీచుచుఁ జ♦నుంగవపై నరకాళ్లఁ బాణులన్
లప్పలు గాఁగఁ జందన మ♦లందుచుఁ గొందల మంది రందఱున్. 252

వ. అంత. 253

క. విరులుఁ జిగుళ్లును జొరుపుగ, సిరిగందపుటసల లొకింత ♦ చిలచిలమని వే
గిర మరువట్లు గొనం గడుఁ, బొరలెడితరళాక్షి తాఁ ద♦ముం గని కలఁకన్.

తే. చతుర యగునట్టిబోటి యా♦సతిని జేరి, చలువచెంగావిపయ్యెద ♦ చక్కఁ గప్పి

నేత్రయుగళంబుమీఁదఁ బం,న్నీటిచేతఁ, దుడిచి చెదరినకురులు దిం,ద్దుచునుబలికె.

క. ఎక్కడ మే నంటినఁ గే, ల్పొక్కెడునం తగుచుఁ గళలు ♦ వొదలెడుభాగం
బెక్కడు శైత్యక్రియలో, యక్క యిఁకం బోదు కోర్కి ♦ యడఁచిన నెపుడున్.

తే. ఇంతి సిగ్గు గదా యని ♦ యింతదాఁకఁ
దలఁపు డాఁచి లోలోగుమా ♦ రిలఁగ వచ్చు
నదియుఁ గా కేను లాఁతినే ♦ యకట నీకు
రమణి నాపట్టునను దాఁపుం,రంబువలదు. 257

క. ప్రాణములకుఁ బ్రాణం బగు, ప్రాణసఖికిఁ జెప్పరాని,పనులుం గలవే
యేణాక్షి కలిగెనేనిం, బ్రాణసఖియు నుసురు నొక్క,పాటియుఁ గావే. 258

మ. అనినన్ మిక్కిలి సాహసంబున నభీ,ష్టార్థంబు చెప్పన్ మనం
బున నుంకింపుచు లజ్జచే నుడుగుచుం ♦ బూఁబోఁడి యొక్కింతసే
పు నితాంతాకుల యయ్యె నంతటను దాఁ ♦ బోనీక యాబోటియుం
దనపై నానలు పెట్టి పెట్టి యడిగెన్ ♦ యత్నంబు సంధిల్లఁగన్. 259

క. ఇమ్మొయి నిర్బంధింపుచు, నమ్ముద్దియ యడుగ నృపవ,రాత్మజ యనుమా
న మ్మొక్కభంగి నుడువుచు, నెమ్మది నూల్కొల్పి పలికె ♦ నిజసఖతోడన్.260

ఉ. ఓహరిణాక్షి నీకు నిఁక ♦ నుల్లము దాఁపఁగ నేటికిన్ జగ
న్మోహనమూర్తితోడ నిటం,ము నొకనాఁటినిశన్ విలాసస
న్నాహము మీఱు మద్విభుఁడు ♦ నాకలలోపలవచ్చి తేర్చెఁ గా
మాహవకేళి నద్భుతసు,ఖైకమయం బది యేమి చెప్పుదున్. 261

క. అనుచుఁ దదుత్సవలీలలు, మనసునఁ బొడముటయు వివశ,మతి యై మోదప్పం
గనుఁగవఁగో నొక్కించుక, వనిత నిలిచి ఘర్మపులక,వతి యై యంతన్. 262

వ. ఆకూర్మి నెచ్చెలిం గటాక్షించి. 263

క. చెప్పెడి దేమె లతాంగీ, యప్పురుషోత్తముఁడు నన్ను ♦ నట్లు రసాబ్ధిం
దెప్పలఁ దేలిచి నిను విడ, నెప్పుడు నని యూరడించి ♦ యెందే నరిగెన్. 264

ఆ. అదియుఁ గాక యాధ,రాధీశుఁ డింతకు, మున్ను మనసమీప,మునకుఁ దనదు
డేగఁ బిలిచికొనుచు,శీవితో రాఁడె యా,యొప్పు మిగులఁ దాల్మి,నుదురఁదోలె.

క. అది మొదలు వదల కొదవెడు, మదనదశావశత వివశ,మతి నైతి నిఁకన్
ముదితా చలువలు గిలువలు, మదికి నసహ్యంబు లతని,మన్నన దక్కన్. 266

క. కటకట మీ రవివేకత, నటు నిటు శైత్యోపచార ♦ మని యేటికి ని
చ్చటఁ దడసెద రిఁక వెన్నెల, మిటమిటఁ గాయంగ మేను ♦ మిగుల నెఱియదే.

ఆ. కొఱవిచేతఁ బట్టుం,కొని చంద్రుఁ డదె వచ్చె, గ్రీష్మసమయభాను,రీతి మెఱయఁ
దనకు నేల యమృత,ధామాఖ్యగోముఖ,వ్యాఘ్రి మనఁగ నిట్టి,వాఁడె సుమ్ము.

క. చిలుకచదు వనుట చదివిన, ములుచకు దృష్టాంత మట్టి♦మూఢపుదుర్జా
తులచిలుక తేలిచినదయ, గలదే మది బెదర వదరుఁ♦గాక నిజేచ్ఛన్. 269

క. కోకిలములఁ దెలిసినఁ బలు, గాకులపొదిఁ బొదలునట్టి♦కష్టపుఁబులుఁగుల్
నాకు నసహ్యాము లని యా,హా కూఁతలు మానఁ గలవె♦ యవి ప్రార్థనలన్.

ఉ. కావునఁ జంద్రు గింద్రుఁ జిలు♦కం గిలుకం బికముం గికంబు నక్
గావు మటంచు వేఁడకుఁడు♦ నాబ్రతు కీరిపుజాతికిం బ్రియం
బే వివరింప మీకు బలెఁ♦ బెంచినవారికి ముద్దు గాక పె
న్బావురుఁబిల్లికిం గలుగు♦నా మొగమోట యొకింత చిల్కపైన్. 271

తే. వేయు నేటికి శీఘ్రింబ♦ విభునిపొందు, సంఘటింపఁగఁ గలవేని♦జలజవదన
యాన నెక్కింత ప్రాణంబు♦ లాఁపవచ్చు, నన్యథాచింత లెల్ల ని♦రర్థకములు.

చ. అన విని పల్కు నీవిభుస♦మాగమ మెంతయు శీఘ్రవృత్తి నో
వనజదళాయతేక్షణ య♦వశ్యము గల్గుట కేను బూఁటనా
కు నవల మారుమాట యవి♦కుంఠితలీలఁ దనర్చు నాదయై
కనిరతుదీనవత్సలత♦ గావున నెమ్మది నమ్ము మెంతయున్. 273

క. అని పలికెడుచెలిపలుకులు, దన కమృతమువోలె హృదయ♦తాపము నడఁ[illegible]
వనజాక్షి సేద దేఱుచుఁ, జనియెన్ నిజభవనమునకు♦ సఖులుం దానున్. 274

ఉ. లోలవిలోచనాహృదయ♦లుంఠనశూరతనూవిలాస సం
ద్యాలపురీనివాస సత♦తాత్మవికాస నృసింహమేదినీ
పాలుప్రపౌత్త్రి నారవిభు♦పౌత్త్రి నృసింహునిపుత్త్రి సర్వథ
ర్మాలయనిత్యవైభవమ♦హత్తమ కృష్ణనృపాలసత్తమా. 275

క. సంగీతాదికళారస, రంగస్థానస మహోతు♦రంగమమదమా
తంగారోహణచతురిమ, సంగత వనితామనోజ♦ సమధికతేజా. 276

తరల. కురు కరూశ విదేహ కోసల♦ కుంత లాంగ కళింగ బ
ర్పర పుళిందక మత్స్య మాళవ♦ పాండ్య కేరళ చోళ ఘూ
ర్జర శకాదిసమస్తదేశధ♦రాత లేశసభానిరం
తరవిభాసురకీర్తిగర్తన♦ ధర్మనిర్మలవర్తనా. 277

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళియమరనార్యత
నూభవసౌజన్యజేయసూరయనామధేయప్రణీతంబైన కళాపూర్ణోదయం బను
మహాకావ్యంబునందు షష్ఠాశ్వాసము.



శ్రీరస్తు.

ఓం నమః కామేశ్వర్యై.

కళాపూర్ణోదయము.



సప్తమాశ్వాసము.



రమణీయస్వగుణాక
ధారంజితలోకహృదయ • తతనిత్యదయా
సూరిజనారాధనసము
దారస్ఫూర్తినయ కొండ•మాంబాతనయా. 1

వ. అవధరింపుము. 2

ఉ. కర్ణరసాయనోల్లసిత•క్రమయశోమహాసీయుఁడా కళా
పూర్ణుఁడు నట్లు కేళివన•భూమిఁ గనుంగొను టాది గాఁగ నా
పూర్ణసుధాంశుబింబముఖి•పొల్పు మనంబున నిల్పి తద్గుణో
దీర్ణలతాంతసాయకవి•దీర్ణమనోధృతి యై యజస్రమున్. 3

క. తలపోయుచుఁ దనతలఁ పా, నెలనాగం బాయ కునికి • నితరవిచారం
బులు విడిచి తాపమునఁ గ్రుఁగు, నలఁగుచు నేకాంతగృహము•నఁ బ్రవర్తిలుచున్.

ఆ. తనకు నర్మసచివుఁ•డును దిథివారతా, రాదిశంసకుండు • నైనయట్టి
యొక్కవృద్ధవిప్రు • నొకనాఁడు పిలిపించి, కొంతతడవు నర్మ•గోష్ఠి నడపి. 5

తే. అనుఁగుఁజెలికాఁడ యొకటి ని • న్నడిగి తెలియ
వలయు నని యుండుదును నీవు • వచ్చియున్న
యప్పు డది యేమి యడిగెద • ననుచు విమతు
నడుగకుండినఁ బో దింక • ననుచుఁ బలికె. 6

చ. మననగరంబుతూర్పుకడ • మంజులరత్నవినూత్నకాంతితో
ననయము నొప్పునట్టివి మ•దాశయునుప్పరిగల్ గదా తదీ
యనవసువర్ణసాలముల • కవ్వల నున్నది నిత్యసాంద్రనూ
తనకుసుమప్రవాళలలి•తం బగు కేళివనం బెఱుంగుదే. 7

క. ఇటమున్నొకనాఁ డేన, చ్చటి కరిగితి వేఁటకేఁగ ♦ చనినఁ బిలుచుచుం
గుటిలాలక నొకతెను ముం, దటఁ గాంచితి నందుఁ జెలులుఁ ♦ దాను జరింపన్. 8

ఉ. ఆలలితాంగిరూపుపస ♦ యారసి చూడఁగ నెన్నియాత్మ లుం
జాలవు దానిసర్వగుణ♦సంపద లెన్నఁగ నెన్నిజిహ్వ లుం
జాలవు తద్విలోకనర♦సస్థితిఁ జొక్కఁగ నెన్నికన్ను లుం
జాలవు వేయు నేల యది ♦ చక్కఁదనంబులరాశి భూసురా. 9

క. ఎక్కడియుపమాకల్పన, లెక్కడియత్యుక్తిరచన ♦ లెక్కడిమతి నే
ర్పెక్కడివర్ణన లెక్కడి, వెక్కడివాఙ్మతుల కంద ♦ వింతబెడంగుల్. 10

సీ. భువనంబులం దెల్ల♦మివుల నెక్కుడుగ నీ, యిల యేమిపుణ్యంబు ♦ సలిపెనొక్కొ
యిలలోనఁ గరము మి♦క్కిలిగ జంబూద్వీప, మేమిభాగ్యంబు వ♦హించెనొక్కొ
తనర జంబూద్వీప♦మునను భారతవర్ష, మేసుకృతంబు మున్ ♦ చేసెనొక్కొ
ప్రఖ్యాతి గాఁగ భా♦రతవర్షమున నంగ, దేశ మేతపము సా♦ధించెనొక్కొ

తే. అంగదేశంబునందు నే♦యధికనియతిఁ
గ్రముకకంఠోత్తరపురంబుఁ ♦ గాంచెనొక్కొ
తద్వధూపాదవిన్యాస♦ధన్య మైన
యట్టియాపూవుఁదోఁటచే ♦ నతిశయిలఁగ. 11

చ. అపగతధైర్యుఁ జేసె నను ♦ నత్తఱి నాశుకవాణివేణి చొ
క్కపుఁబసకాముబల్కిరుచు♦కత్తియుఁబోలె నరాళపార్శ్వ మై
యుపరికృతప్రసూనరచ♦నోజ్జ్వలతావిభవంబుచేత దం
తపుఁబిడికైవడిన్ మొదలు ♦ తద్దయు నింపు జనింపఁ జేయఁగన్. 12

ఉ. ఆకమనీయవేణిభర ♦ మాకురులా బొమతీరు సోయగం
బా కనుదమ్ములా మృదుల♦హాసకపోలము లా ముఖాంబుజం
బా కుచకుంభజృంభణస♦మగ్రత యా కృశమధ్య మా సల
జ్జాకుతుకావలోకముప♦సల్ మదిఁ బాయవు నాకు నెప్పుడున్. 13

ఆ. ఇంక నీకు డాఁప ♦ నేల యాకాంత గ, న్గొనుట యాది గాఁగఁ ♦ గినిసి కసిసి
పంచబాణుఁ డిపుడు ♦ ప్రాణంబులకుఁ దెగి, నన్ను మిగుల నొంచు♦చున్నవాఁడు.

ఉ. ఆనలినాక్షి కన్నెగతి ♦ నప్పుడు దోఁచె మదీయదృష్టికిన్
దాని తెఱంగు నీ వెఱిఁగి♦నన్ వినుపింపు మెఱుంగ కున్న ని
చ్చే నయినట్లెకం దెలిసి ♦ చెప్పు మనన్ మరుబాఁ బడ్డవాఁ
డీనరనాథుఁ డన్యరస ♦ మే నొనరించెద నన్ తలంపుతోన్. 15

వ. నవ్వుచు నావిప్రుం డిట్లనియె. 16

తే. ఇప్పు డాయమ్మ కన్నె గాఁ♦దిమ్ము గాక, మాన నిమ్మింత నిన్నేఁచు♦మాంట విన
జల్ల నయ్యె నాయాత్మ యా♦తల్లి యేల, వలయుఁ బదివేలురాజ్యము♦ల్వాసుమతికి.

వ. ఇంత సంతసిల్లుచు నేల దీవించెద వంటేని. 18

సీ. ఓమన్యథా యంచు♦నోరయు విద్వాంసుల, గోష్ఠి కెన్నఁడుఁ గడు ♦ గుఱుతు లేదు
పౌరాణికులు చేరి ♦ పచరించు శుష్కవా, చాలత విడువని♦వేల మెపుడు
చెవులు చిందఱపోనఁ ♦ జెలఁగుకవీంద్రుల, పోరంటిమే శని♦వారపుజడి
మఱి ప్రధానులనట్టి♦మంతనా లెటు నన, రానివి ప్రేగుల♦లోనితీఁట
తే. అంత నంతఃపురంబున ♦ కరిగి తేని, నీదుకొలువు బుధప్రకా♦శోదయంబు
మమ్ము నున్నారె యనుమాట♦మాత్రకైన, నెడగలదెనీకుమాకొలు♦విపుడుగాక.
వ. అదియునుం గాక. 20

సీ. స్థలశుద్ధిగా వసుం♦ధరఁ ద్రవ్వి పూడ్చిరే, కట్టించుచును బచ్చ♦కప్పురమునఁ
గమ్మపన్నీటియ♦గడ్డలు దీర్చిరే, వెలిఁ బెక్కువరుసల ♦ విస్తరిలఁగ
బిసకాండములు లోన ♦ పసియార్చి నిలిపిరే, మంచిగందమ్మున ♦ మదురుగోడ
నవచంద్రకాంతమం♦డపములోఁ బన్నిరే, తలిరాకుదళ్లచెం♦గలువచవికె
తే. యెన్నఁ డైనను దొల్లి నీ♦కిపుడువోలె, నీమదికి నిల్వసాగెనే ♦ యామృగాక్షి
వెతఁబఱుపఁ బట్టి దినమును♦వింతవింత, యైనయాపనుల్ చూడమా♦కబ్బెఁగాక.
క. అన నతఁ డన్నియు సయ్యెన్, నిను నెఱుఁగమె యఱపులకును ♦ నేర్పరి వని నా
కును జెపు మే నడిగినయా, వనితకులస్థాననామ♦వర్తన లనుడున్. 22
చ. నరవర తత్కులాదులు వి♦నం దమకించెదు నాకుఁ దెల్పుమా
విరహపుశీతలక్రియల♦ వెచ్చము సర్వము నాయముం గొనం
ద్వారపడులాగొ యట్లయినఁ ♦ దద్ధన మెత్తుద మూళ్లమీఁదటన్
విరహపుఁబన్నుపే ఱడిగ♦ణింపరు క్రొవ్వున నెవ్వనిం బ్రజల్. 23
తే. ఇదియు నూరక యంటిఁ గా ♦ కేల నీకు, మాకతల్ విన బంటు కి♦ల్లాకుపోలెఁ
దొత్తుకొడుకులువోలె దో♦డ్తోదిగంత, భూమిపతులంపుచున్నారు♦ కామితములు.
సీ. ఇవె చందనపుమ్రాఁకు ♦ లెన్నికఁ గొనరయ్యా, కేరళదేశభూ♦దారుఁ డనిపెఁ
గట్టాణిముత్యాల♦పెట్టె లయ్యా యివి, పాండ్యదేశపురాజు ♦ పనిచినాఁడు
పన్నిరుచెంబుల♦బండ్లయ్యా యివి కామ, రూపదేశాధీశ్వ♦రుండు పనిచెఁ
జంద్రకాంతంపురా♦చలువలయ్యా యివి, యతులముల్ కాశ్మీరుఁ ♦ డంపినాఁడు
తే. కప్పురపుగోనెలివె తురు♦ష్కపునిసేన, యనుజనులక్రందు వాకిట ♦ నద్భుతంబు
నీకు విరహార్తి యగు టన్య♦నృపుల కెల్ల, నఖిలరాజ్యలక్ష్మివిర♦హార్తి యయ్యె.
చ. తెలియరు గాక యన్యజగ♦తీతలనాథులు నీకు నింతశీ
తలవిధి వెచ్చముల్ నడుపు♦ద్రవ్యములోన సగంబు చాలు నీ
తలఁపునఁ బాయ కీ ట్లలఁచు♦తన్వికి నిన్ వరియించు లంచ మీఁ
గలిగిన నేల త్రోఁచు నది ♦ కారణ మీగతి నుండ వారికిన్. 26

క. అన నిట్టిపలువయఱవుల, కును గోటికిఁ బడగ యెత్తి • గుఱియగుపెద్దన్
నిను నమ్మరాదు గాక, ట్లొనరించితే నిట్టిలంచ • మొసఁగనె నీకున్. 27

వ. అని పలుకుజగతీవిభుమొగంబు దప్పక చూచి. 28

తే. వట్టితానాలు దర్భలు • పుట్టె డుప్పు
గడ్డపాఱయు మ్రింగిన•గతిని బిఱ్ఱ
బిగిసి కూర్చుండుటలు లేక • పెద్దతనము
గలదె యవి లేమి నను నీవు • పలువ యంటి. 29

ఉత్సాహ. అనుచు నలుక దెచ్చుకొనుచు • నతఁ డొకింతమేర వే
చనియె గంగిగోవువంటి•సాదుబాపనిన్ నినుం
జనునె పలువ యనఁగ నింక • సారె కనము పోక ర
మ్మనియె నృపతి యతఁడు దిరిగి • యధిపుతోడ నిట్లనున్. 30

సీ. నీ విపు డనినట్ల • మావచనము నమ్మ, గారాదు నిజము మీ•వార మగుట
రాజకుంజర యథా•రాజా తథాప్రజా, యనుపల్కు వృథసేయ • నర్హ మగునె
యత్తమామలు మీర • లైతి రింతట నుండి,యని యల్లనాఁడు రూ•పానుభూతి
తద్విభుఁ బిలిచి యా•స్థానంబునందు నీ, వాడినమాట యే•మయ్యెఁ జెపుమ

తే. యామఱపుదోస మిట్లని • యాత్మఁ బొదివి
వీఁచుచున్నది యె ట్లన్న • వినుము దెలియ
దానఁ బరితప్త యయ్యె రూ•పానుభూతి
తనయ తదవాప్తి నీయాత్మ • తాప మొందె. 31

చ. అనుటయు నెట్టిటూ తెలుప•వయ్య మహాత్మక యేల సేసెది
ట్లనయము నింపుసొం పెసఁగ • నమ్మెయి నాపువుఁదోఁట నేను గ
న్గొనినది యామదాశయత•నూభవయే యది యింత వేగిరం
బునను మనోజ్ఞయవ్వనముఁ • బూనెనె యద్భుత మెన్న నాన్నృపున్. 32

ఆ. ఏమి దెలుపు మనియె • దింకను సందేహ, మా నృపాల నీదు•మనసు నిండ
కొల్లలాడ సకల•గుణరాశి మాయమ్మ, గాక వేఱొకర్తు • గలదె జగతి. 33

సీ. వివిధనిత్యాచార•విధిఁ గొంతతడవు షా, డ్గుణ్యాదినయచింతఁ • గొంతతడవు
గరడిసాదనలవేఁ•డ్కలఁ గొంతతడ విభ, ఘోటకారూఢిని • గొంతతడవు
దేవవిప్రార్చన•స్థితిఁ గొంతతడవు వే, దాంతవిద్వద్గోష్ఠిఁ • గొంతతడవు
స్నానభోజనవర్త•నలఁ గొంతతడ వింపు, గొలువునాట్యనిరీక్షఁ • గొంతతడవు

తే. మంత్రిసామంతముఖ్యస•మస్తజనులు
గొలువఁ గొలు వుండుమహిమలఁ • గొంతతడవు
చనఁగఁ గాలంబు నీవిన్క • కనఘ తోఁచ
దేమొ తగినజవ్వనమ యా•యింతి కిపుడు. 34

ఉ. ఆయెలప్రాయమున్ భవదు♦దంచితకీర్తియు గోళ్ళు రాచఁగాఁ
గాయజుఁ డాకెపై నలిగి ♦ కత్తులు నూఱుచునుండు సంతతన్
నీయవలోకనం బాదవ ♦ నేలకుఁ గోలకుఁ దెచ్చుచున్నవాఁ
డాయెలనాగబోంట్లు తెలి♦యన్ వినిపింతురు నాకు నెంతయున్. 35

ఉ. పాపపురాచజాతి గుణ♦భంగు లెఱుంగుదు వేమిచెప్ప న
య్యో పెనుగోరముల్ త్రిభువ♦నోత్తమరత్నము ముద్దుఁగూఁతు ప్రా
ణాపద లంతఁ జెందుతఱి ♦ నైనఁ దలంపరు నీకుఁ దెల్ప నీ
వై పరికింప వంచు దుర♦హంకృతి నాయమఁ గన్నదంపతుల్. 36

క. ఆకన్నియవెత చూడఁగ, లేక సఖీజనులె యుమ్మ♦లింపుచు నెపుడున్
నాకు వినుపింతు రొకతఱి, నీ కేఁ జెప్పుదును యనుచు ♦ నృపకులతిలకా. 37

సీ. ఏనును సముచితం ♦ బైనకాలము ప్రతీ, క్షింపుచుండుదు నీదు♦చిత్తవృత్తిఁ
దెలియక యాసుద్ది ♦ తలపెట్ట వెఱతు రూ, పానుభూతికిని మ♦దాశయునకు
మును నీ వనుగ్రహిం♦చినమాట తలఁపు సే, సినఁ జాలు బొంక వీ♦వనుచుఁ దలఁతు
బ్రాహ్మణజాతిచా♦పలమున మఱియుఁ గొం, కుదు నీవిరాళిభం♦గులు గణింతు

తే. నివి యితరమూలములో యంచు ♦ నెంతు నిపుడు
పిలిచి యడుగఁ దదాఖ్యలే ♦ తెలుప నైతి
మనమదాశయుపుత్త్రియే ♦ యనుచు సులభ
తావగుణమున వదలుదో ♦ యనుచు నీకు. 38

ఆ. తమ కసాధ్య మైనఁ ♦ దమితోడఁ గాంక్షింతు, రారనాళమును ధ♦రాధినాథ
తమకు సులభ మైన♦నమృతంబుఁ గైకొన, రెందుఁ బెరటిచెట్టు ♦ మందుగాదు.

క. ఇవి యితరులచొప్పులు గా, ని విశేషజ్ఞతఁ దనర్చు♦నీయందును గ
ల్గవ నిక్కువ మైనను నా, యవివేకము తెఱఁగు లిట్టి ♦ వవనీనాథా. 40

తే. అంత నాయింతిజాత్యాదు ♦ లడుగు టుడిగి
దానిఁ గూర్చిన నే లంచ ♦ మీనె నీకు
ననుచు నీవాఁడ మది కోర్కె ♦ యధిక మగుట
యరసి తెలిపితి నిపుడు త♦చ్చరిత మెల్ల. 41

తే. ఇంక సంబంధసాదృశ్య ♦ మెంచి చూడఁ
గొదవ గలయది గాదు ది♦క్కులఁ బ్రసిద్ధ
మైనయది కార్తవీర్యార్జు♦నాన్వయంబు
దిగ్విజయశాలి యందు నీ♦ తెఱవతండ్రి. 42

క. తనమహిమ నాశ్రయక్షితి, యొనరుచుఁ జనఁ జూచి సుగ్ర♦హుకులీనత యం
చును ధా హరింతు రెఱుఁగుఁడి, యనుజుఁడు సుమ్మాతఁ డిమ్మ♦దాశయుసతికిన్.

చ. కడు నుతి కెక్కునట్టి యధి•కంపుఁగులీనతచే నతండు న
ల్గడల జనాధిపుల్ దనకుఁ • గన్యల నిచ్చెద మంచు నెందరే
బడిబడిఁ జెప్పి పంప నది • పాటిగఁ బట్టక వారియీసుచే
నడపొడలేక పోయెనఁట • యల్పము లయ్యెఁ గులాభిమానముల్. 44

క. జనివేళయందు నురుభా, గ్యనిమిత్తము లగుచుఁ బెక్కు•గ్రహము లునికి నా
తని కిడినారట సుగ్రహుఁ, డనుపేరాశాస్త్రి మేమి•యయ్యెనొ యెఱుఁగన్.

వ. అది యెట్లట్లు కాని యిప్పు డింతయు మధురలాలస యుభయకులశుద్ధి చెప్పె
దు ప్రకారం బింతియ యని పలికి యి ట్లనియె. 46

క. అవనిగ్రామణి నిప్పుడు, జీవితముల్ నిలిపి ప్రోవఁ • జిత్తము గలదే
నో వసుధాధిప పూనుము, వేవేగం దద్వివాహ•విధమంగళమున్. 47

క. అని పంచాంగముపుస్తక, మును విడిచి కడుం బ్రయత్న•మునఁ దిథివారా
దినిరీక్ష చేసి వ్రేళ్లే, న్ని నిరూపించెఁ గ్రహాది•నిఖిలబలంబున్. 48

వ. ఇట్లు నిరూపించి సంతసిల్లుచు దేవరసిద్ధసంకల్పత యేమి చెప్పుదు నెల్లియ మీ
యిరువురపేర నత్యుత్తమం బైనదివాలగ్నం బున్నయది వివాహోత్సవంబున
కుం దగినసకలసామగ్రియు సార్వభౌమునకు నెప్పు డైనను గలిగి యునికి చె
ప్ప వలద యిప్పురం బే ప్రొద్దును విహితమంగళాలంకారంబ యని పలికి మఱి
యు నతం డి ట్లనియె. 49

మహాస్రగ్ధర. ఫలముల్ హారిద్రపంక•ప్రమిళితమణిశో•భల్ వహింపన్ గృహాగ్రి
గళసౌభాగ్యాభినీతి•క్షమితపురముపైఁ • గంఠముల్ మించి యొప్పం
బొలుచున్ నిత్యోత్సవద్వాః•స్ఫురితము లగులేఁ•బోఁకక్రమాఁకుల్ కరంగి
పొలయంగా దానఁ గాదే • యొనరఁ గ్రముకకం•ఠోత్తరం బంద్రపు దీనిన్. 50

శా. ఐనన్ దేవరపెండ్లికిం దగ వినూ•త్నాలంక్రియాసంపదం
బూనంగా వలదే పురం బిపుడు సొం•పుల్ మీఱఁ జాటింపు స
న్మానం బొప్పఁగ మామయింటికిని గ•న్యారత్నయాచ్ఞార్థ మ
న్యూనప్రజ్ఞులఁ బెద్దలం బనుపు మో•యుర్వీశ ధర్మస్థితిన్. 51

చ. అనుటయు సంతసిల్లుచు ధ•రాధిపుఁ డవ్విధమెల్ల సత్వదా
త్ముని బిలిపించి తెల్పి తద•మోఘనయానుగతిన్ నిజాగ్రభా
ర్య ననుమతింపఁజేయఁ బ్రథ•మాగమముఖ్యులఁ బంపె నల్వురన్
జనపతిపూన్కి వారు దగు•జాడను జెప్పిరి తద్వధూటికిన్. 52

వ. చెప్పి దీని కుత్తరం బెయ్యది చెప్పు మనుడు నప్పరమపతివ్రత వారితో నిట్లనియె.

ఆ. చల్లఁదనముతోడ • నెల్లబంధువులకుఁ, దత్తదుచితమధుర•తరగుణములఁ
జిత్తరంజనంబు • చేయుట నభినవ, కౌముది యనుపేరు • గలిగె నాకు. 54

తే. చంద్రకిరణభవాప్సరో♦జాతిఁ బుట్టి
యట్టిపేరొంది వెలయునే♦నకట యిపుడు
తగ సతుల కెల్ల సామాన్య♦ధర్మ మైన
పతిమనోనుకూలతకును♦బాయఁ దెరువె. 55

క. కావున నన్నేమడిగెద, రావసుధాధిపున కేది♦యభిమత మదియే
నావాంఛితంబు నిక్కువ, మీవృత్తాంతంబుఁ దెలుపుఁ♦డేర్పడ నచటన్. 56

వ. అని పలికి వీడ్కొలుపుటయు వారలు చని యావిధంబు భూవిభునకు విన్నవించి తదీయనిదేశంబున మదాశయునిగృహంబున కేగి యాకళాపూర్ణమహారాజునకుం గలిగినవివాహోద్యోగంబుఁ దెలిపి సుముహూర్తంబున సాక్షితాంబూలాదిసముచితశుభవర్తనంబులు నడపి రంత మంత్రిజనులు తద్వివాహోత్సవంబునకు నాయత్తపడఁ బురంబులోనం జాటించిన. 57

సీ. ఎక్కడఁ జూచిన♦నిండ్లపైఁ బసిఁడికుం, డలు క్రొత్తమెఱుఁగిడి♦నిలుపువార
లేవంకఁ జూచిన♦హిమవారితో గంధ, సారంబు కలయంపి♦జల్లువార
లెచ్చోటఁ జూచిన♦నెలమిగోడలఁ దట్టు, పునుఁగుజవ్వాదియుఁ♦బూయువార
లేదిక్కుఁ జూచిన♦సింపుగా మణివేది, కలు గమ్మకస్తురి♦నలుకువారు

తే. ప్రేమఁ గప్రంపుముగ్గులు♦పెట్టువారు
కలువడంబులు మేల్కట్లు♦గట్టువారు
పచ్చఁదోరణములు పొందు♦పఱచువారు
నై రహోరాత్రసంభ్రమం♦బలర జనులు. 58

ఉ. పెండ్లి నృపాలునింట నని♦పేరఁటముల్ ప్రియ మొప్పఁ జెప్ప నిం
డ్లిండ్లకు శోభనాక్షతలు♦హేమపుఁబాత్రలఁ గొంచుఁ బెద్దపూఁ
బోండ్లు చరించి రాకులును♦బోఁకలుఁ గుంకుమపాళ్లు నూనెయుం
బండ్లును గొంచు వాద్యపురు♦భధ్వనితోఁ దగువారు వెంటరాన్. 59

సీ. కర్పూరమృగమద♦గంధసారాదులు, విరివిగాఁ బసిఁడికో♦ప్పెరలఁ గలిపి
మల్లికాకుందచం♦పకజాతివకుళాది, పుష్పముల్ హేరాళ♦ముగను గూర్చి
మంచివాసనల వా♦సించిననెలవత్తి, బాగాలు రాసులు♦పడఁగఁ బోసి
బంగారుచరపల♦పస మించుతమలపా, కులమావటాలు కొం♦డలుగ వైచి

తే. తత్తదధికారపురుషు ల♦త్యంతమోద
గరిమ నేవీథిఁ జూచినఁ♦గ్రందుకొనుచుఁ
బురములో గంధమాల్యతాం♦బూలముల న
శేషజనములఁ దనియంగఁ♦జేసి రపుడు. 60

తే. అయిదువతనంబు సుతసమృ♦ద్ధియును గలుగు
సతులు శుభవేళ మంగళ♦స్నానవిధులు

నడుమఁ దొడఁగిరి బహువాద్య◆నాద మెల్ల
దెసల నెఱపంగ మధురలా◆లసకు నంత. 61

ఉ. క్రొత్తగ నల్కెఁ గస్తురిని ◆ గోమలి యొక్కతె యొక్క వేదికన్
ముత్తెపుముగ్గు వెట్టె నొక◆ముద్దియ తద్దయు వేడ్క మీఱఁగాఁ
బుత్తడిపెండ్లిపీఁట యొక◆బోటి రయంబునఁ బెట్టె దానిపై
నుత్తరపుంజెఱుంగులుగ ◆ నొక్కతె గప్పె విశుద్ధవస్త్రమున్. 62

తే. పెద్దముత్తైదు వొక్కర్తు ◆ పెండ్లికూఁతుఁ
గాంత లిరువురు తూర్పుమొ◆గంబు గాఁగఁ
బెండ్లిపీఁటపైఁ గూర్చుండఁ◆బెట్టి నేర్పు
నెరయ సంపెంగనూనె యం◆టిరి ముదమున. 63

క. ప్రేమమున సంభ్రమింపుచుఁ, గామిను లంతటను బసపు ◆ గలపినశుభగం
ధామలకముఁ బెట్టిరి మఱి, హైమఘటాంబువుల జలక ◆ మార్చిరి సతికిన్. 64

సీ. దడిమంపుఁజేలలఁ ◆ దడి యొత్తి పసపుకొం, గుల తెల్లపట్టుదు◆వ్వలువ గట్టి
తలవెండ్రుకలఁ బావ◆డల నద్ది యద్ది శీ, ఘ్రమె తడియార్చిపు◆ష్పములు [illegible]
మలయజ మంగకం◆బులఁ బూసి ఘనవాస, నాశేషముగ నది ◆ నలిచి [illegible]
పాలిండ్లఁ గుంకుమ◆పత్రవల్లులు వ్రాసి, కమ్మకస్తురి తిల◆కంబు దీర్చి

తే. ముగుద తొంగలిఱెప్పల ◆ మొదల మిగుల,సన్నమై కనుపట్టఁ గ◆జ్జల [illegible]
లాక్షఁ బాదాంబుజంబు ల◆లంకరించి, యామదాశయతనయకు ◆ నలిన [illegible]తి.

సీ. తలుకుఁబిల్లాండ్లు బ◆బ్బిలికాయలునుమట్టె, యలు పీరముద్దెలు ◆ సందియ[illegible]
మొలనూళ్లునొడ్డాణ◆ములునేవళంబుఁబుం, జాలదండయుఁబన్న◆సరము [illegible]
దీఁగయు నాణిము◆త్తెపుఁబేర్లు సందిదం, డలు సూడిగములు గొ◆డసరము[illegible]
గడియాలుఁ బెక్కుఁజో◆కలయుంగరములుముం, గరయుఁగోలాటపుఁ◆గమ్మ[illegible]

తే. చెవులపూవులు బవిరెలు ◆ చేరుచుక్క
కొప్పువలయును సవరించి ◆ రొప్పు మీఱ
భూషణములకుఁ దా నొక◆భూషణమయి
పడఁతి యపు డొప్పెఁ గన్నుల◆పండు వగుచు. 6[illegible]

సీ. ఇట్లు సైసేసి యా◆యింతులు తజ్జన, యిత్రిని బిల్చి నీ◆పుత్త్రిసొబగు
లెస్సగాఁ జూడు మో◆లేమ మాచూపొక, లాగు నీచూపొక◆లాగు [illegible]
రూపానుభూతి నా◆రూపి కెక్కినదాన, వెవ్వరు నీపాటి ◆ యెఱుఁగ లే[illegible]
రూపవిశేషంబు ◆ రూపింప ననుడు నా, కొమ్మ నవ్వుచు నటు ◆ గొంత యెడ[illegible]

తే. నేగి తనకూఁతుసింగార ◆ మెల్లఁ జెక్కు
ఘూఁఘు లెగదిగఁ ద్రేఁగంటఁ ◆ బాఱఁ జూచి

యింతకంటెను గయిసేయ • నెవ్వ రింక
నేర్తు రనుచును వారల • నేర్పు మెచ్చె. 67

సీ. మెచ్చి యాచెలువంబు • మిక్కిలి చూడ్కికి, వెక్కసం బై తోఁప • వెఱఁగుపాటు
గరము లోలోనన • కప్పిపుచ్చుచు దృష్టి, దాఁకునో యనుచును • దల్లడిల్లి
పుష్పదండల నెపం • బునఁ గొంత యిదిమాటు, పఱచెదననిముద్దు • పట్టియఱుతఁ
దగునొక్క చెంగల్వ • దండ మున్నమరించి, యదిగుబ్బచనుఁగవ • యందుమిగుల

తే. వింత గాఁగ నొకానొక • విలసనంబుఁ, జూప నయ్యింతిఁ గడుఁదాను • జూడవెఱచి
కడమపూఁదండ లెల్ల నొ • క్కటిగఁ బట్టి, బాల కపుడు సువాళించి • పాఱవైచె.

వ. అట్టిసమయంబునం గళాపూర్ణుండును వివాహంబునకుం గట్టాయితం బై ప్ర
థమాగమాదిభూదేవసముదయాశీర్వాదనాదంబులు వివిధపుణ్యాంగనాసంఘా
తమంగళగీతగానస్వనంబులును, వందివైతాళికసూతమాగధస్తుతికోలాహలం
బులును, సందర్శనసమయాపేక్షసామంతసేవాప్రబోధనాయాతవేత్రహస్తజన
స్తోమవిస్తారితాలోకశబ్దంబులును, సర్వసర్వంసహాజనజనితజయజయశబ్దంబులు
ను, శంఖకాహళభేరీపటహఝల్లరీపణవమర్దళతమ్మటప్రముఖనిఖిలవాద్యనిర్ఘోషం
బులును మిక్కుటం బగుచు నొక్కమొగి నలుదిక్కులుఁ బిక్కటిల్ల మిక్కిలి
యెక్కుడగువైభవంబున నగరు వెడలి శుభశోభనాభరణభరణాభిరామరూ
పంబున దీపించునౌపవాహ్యంబు నారోహణంబుచేసి భాసమానాసమాననానా
దేశభూమీశభూషాసంఘర్ష రేణుపటలంబులును, గరటిఘటాకరతటోత్కటస్యం
దమానదానధారాప్రసారంబులును, సంకలితంబు లగుచుఁ గుంకుమపంకాలం
కారవాసీరనిర్వర్తితావిశేషసంవిధానంబునకుఁ బౌనరుక్త్యప్రసంగంబు నొసంగఁ
గుసుమకిసలయవిసరవిరచితనీరంధ్రవందనమాలికాబృందంబు పందిరిచందంబు
నందపఱచుచు నందికనిలుపల నరుణకిరణమండలిచండిమ బెండువడి యుండుటం
జేసి నీసరపోనిచలువ చెలువంద మకరందబిందుకందళసందోహంబులఁ బొందునఁ
జంద్రికాసౌందర్యధుర్యం బగుచు విస్తరిల్లుసమస్తపరివారతారహారప్రభావిభవం
బునకు సముచితంబుగఁ బరిపూర్ణచంద్రమండలాయమానం బగుధవళాతపత్రం
బు ధాత్రీజనంబులకు నేత్రోత్సవంబు గావింప నింపు లగుచు మిగుల దిగంతరా
ళంబునఁ బ్రబలి గుబులుకొనుగంధసారగంధోపాయనంబులు పచరించి వెలయు
చు మలయపవనుండును దండతండం బై మెండుకొని దశదిశలును గుసుమైకమ
యంబుల యనిపించుచు, నుల్లసిల్లుమల్లికాకుందచంపకవకుళకురువకతిలకపున్నా
గవనమాలికాశోకముఖ్యవిఖ్యాతవివిధసురభిప్రసూనమాలికలు కానుక లగు
చుఁ బొసఁగ వసంతుండును మునుమున్న గాఁ గొలిచి చిత్తంబువడసియునికి త
నకు నవలంబముగఁ గొలు వభిలషించుతలఁపుతోడఁ దోడుచూపెడుకొఱకుఁ జె
ఱకువిలుతుఁ డిరుగడలఁ బౌఁజుదీర్చినశుకపికమధుకరప్రకరంబులగతి నతిశయి

ల్లుచున్నయుభయోపాంతసంతతవితర్ది కాసిచయఖచితమరకతకురువిందరాజావ ర్తహారినీలజాలంబులు నిజాలోకనాచరితంబులఁ జరితార్థంబు లగుచుండ నగణి తవితానయవనికాదివివిధవిరచనోల్లసితపల్లవప్రసవతల్లజమ్లానిపరిహారార్థంబుగఁ దగువిధంబున దీప్రభాగంబుల నిబంధించినమంచుదిత్తులతుంపర లతిసూక్ష్మంబు వలిపెపమ్యోదలయొయ్యారంబున బాగుమీఱుచునికి భోగత్వరాయాసనము-చి వేషవిస్ఫురితపురలక్ష్మీవక్షోజసాక్షాత్కారసంతానంబునుంబోలెఁబ్రతిగృహద్వా రవేదికావిశేషవిన్యస్తపూర్ణకలశవిలసనానుభవం బెడతెగక పొలుపుమిగుల స గురుధూపధూమస్తోమసంరంభదంభజృంభితాంభోవాహసంభ్రమంబునకు సా ల్యంబు నాపాదించుప్రాసాదభాసురసువాసినీవారాధారాళితలాజవర్షంబులసం గి డిసంగడిఁ గోలమెఱుంగుల తెఱంగున రంగుమీఱుబంగారుజలపోతబెత్తంబులస టన ఘటిల్లఁ గటికివారు సారెకు బరాబరి గయుచు నేగుదేరఁ జారుతరచతురిమాతు రంగలీలావృత్తవర్తితశ్రవణభూషణవినిర్ముక్తముక్తావర్గనిర్గచ్ఛచ్ఛవిగుళుచ్ఛంబుల చేత నినుమడి ముమ్మడి యగుచు రంజిల్లువింజామరలు మంజుహాసామృతస రాయమానగండస్థలప్రదేశంబులఁ గాశనికాశంబులై ప్రకాశింప నాకాశమున ఘృణిమతల్లికలయుల్లాసంబు నోల్లక యటువెనుక చేసి నాసాగ్రంబునం దమ ముఖంబున మగుడి నిలిచినపుండరీకంబునకుం బుష్పంధయబాంధవంబును మక రందంబుమిసిమియుం బరాగంబుపసయు నసదృశంబుగా నొసంగుచు విశేష తం బ్రకటించుముకుటమహానీలహీరచామీకరమరీచివీచికలవైచిత్రి లో చా ర్యంబు నాచరింప సమీచీనసతతజయసుధాసేకంబు నాకులుఁ జిగుళ్లఁ బూ మవ్వంబు లగుచు నామూలచూడంబుగా నుప్పతిల్ల నొప్పుచున్నవియో యు గనప్రతిమరంగదంగుళీయకకంకణాంగదఖచితగారుత్మతపద్మరాగమౌక్తికప్రభా బరిమబలిమిప్రబలబలబాహుస్తంభములస్తంభజృంభణంబు నెఱప నపూ ర్మలత్వయాచ్ఞాపేక్షనుంబోలె నక్షత్రమాలికలచేత బహిరుపాసితంబు లగుచు హృద్యంబు ప్రకటీకరించిన ఖసీభూతకరుణారసరేఖభావంబున స్వభావనాను ద్ధవిశ్రాణితశోణమాణిక్యశలాకావిలోకనమోహనం బగుచు బాహాంతర గరంబు గనుపట్టుచుండ నొండొంటిఁ గదిసి నానావర్ణవిలసదవిరళప్రవాళ సూనసంపదలతోడిమతీఁగలు దడివడువున బెడంగునడపెనువిచిత్రాంబరాభ విభూషితమృదుశరీరంబులును దదగ్రభాగంబున శోభార్థంబుఁ దెరలినయ పంక్తియో యనంగసోయగంబునం బొగ డొందునగుమొగంబులును క్రీడమానకలహంసవిభ్రమప్రాచుర్యసూచనాచాతురీప్రబలంబు లగుకబ బులు గలిగి యొప్పాగువారనారీజనశ్రేణీకటాక్షవీక్షణంబు లక్షుద్రసా శయసమాకృష్యమాణరోలంబజాలంబులుంబోలె వదనాంబుజంబునఁ మింప నదభ్రవిభ్రమభ్రాజనాజినర్తనవర్తనోచ్ఛలితతచ్చరణకటకనాద బులను

సహానువాదంబుగ నిజనాదమంజీరమాణిక్యలక్ష్మీకరపల్లవంబులు వినయవినమిత
పరిసరచరకురుకరూశకోసలమగధమచ్ఛిల్లకమత్స్యవత్సాదిరాజకుమారుల చెక్కు
ళ్లు నల్లనల్లన తాళంబు లొత్తి నత్యంతంబు నిం పొందుచు ముందటిభూభాగంబు
నావరించు సమంచితరత్ననూపురపారిహార్యనిర్యాతనూతనప్రభాపటలపరంపరల
చేత నడుగులకు మడుగు లొత్తుట దోఁచ గభీరగమనంబుల నడచుగుడజీరకహా
రిద్రాదిశుభద్రవ్యపరిపూర్ణభాజనరాజమానహస్తప్రశస్తపురంధ్రీలోకంబు లో
కపావనత్వంబున విలోకనీయం బగుచు నొప్ప లోకాతిశాయివిభవాభిరాముండు
ను రామణీయకవిశేషవిజితకాముండును గామనీయకాఖర్వసర్వగుణసంపదుద్దా
ముండు నగుచు నుచితగాంభీర్యంబున మదాశయునిగృహంబున కఱిగె నతండు న
ఖండవైభవంబున దవుదవ్వులన యెదుర్కోలు చేసె నప్పు డోకించుకవడి య
త్యంతసంభ్రమంబున. 69

క. చెలరేఁగి రెండుదోయం, బుల పేరంటాండ్రు చిత్త•ముల నెంతయు వే
డ్కలు మీఱఁ జల్లులాడిరి, తలఁకక యభినవశుభాక్ష•తవ్రాతములన్. 70

వ. ఆసమయంబున. 71

సీ. కడువేగమునఁ బెండ్లి•కొడుకు నెమ్మొగమున, కరిగె నడ్డముపట్టెఁ • గురువిభుండు
హాయము కేల్లురుకునో • యని రెండుగడలందు, వాగెఁ బట్టిరి మత్స్య•వత్సపతులు
జతన యొచ్చరిక యం • చతిరయంబునఁ జేరి, కైదండ యిచ్చెను • జేదిభర్త
యశ్వాలోచనముల • కాత్మవస్త్రముకొంగు, మాటుగా నొనరించె • మగధరాజు

తే. తమి నెదుర్కోలు సేయు మా•తల్లి చెలుల
యక్షతలవాన సరకుసే•యక చొరంగ
శత్రుశరవృష్టి గాదురా • సామి యన్న
నవ్వెఁగ దుగ్ర మని నవ్వె • నర్మసఖుఁడు. 72

ఉ. శ్రీలు దలిర్ప భూరమణ•శేఖరుఁ డిట్లు మదాశయుం డెదు
ర్కోలొనరించి తెచ్చి మణి•కోమలపీఠిక నుంచి కూర్మి యి
ల్లాలు పసిండిగిండి గొని • యాదటఁ దోయము వోయఁగాఁ బద
క్షాళన మాచరించి నరు•సన్ సలిపెన్ మధుపర్కముఖ్యముల్. 73

మ. క్రమ మొప్పారఁగఁ బెండ్లిపెద్ద లిరువం•కన్ వర్తిలంగాఁ బ్రగ
ల్భమనీషం బ్రథమాగముండు తమితో • లగ్నాష్టకంబుల్ పఠిం
చి మనోజ్ఞం బగులగ్నవేళ శుభముల్ • చేర్పించె శాస్త్రస్థితిన్
విమలశ్రీల మదాశయాత్మజకు మా•ణిస్తంభికిం బ్రేమతోన్. 74

క. మంగళసూత్రము గట్టెఁ గు, రంగాక్షికి నంతరంగ•రాజేంద్రుఁడు పు
ణ్యాంగనలు పెండ్లిపాటలు, మంగిలికోళ్ల మృదుగీతి • మధురిమ నెనయన్. 75

సీ. ఇరువంకఁ జెలు వెత్తు•లిడుచు నుబ్బించంగ, జిఱునవ్వులోఁ గొంత•సిగ్గు వదలి

ఘనతరం బగుగుబ్బ♦చనుదోయి మీఁది కెం,తయు మిటారింప హ♦స్తంబు లెత్తి
కడుదీఁగె సాగుచు♦బడుగు నెన్నడుము మి,క్కిలిఁ గృశంబుగఁ దత్త♦ఱిలుచు నిక్క
ము త్తైదువలు దగ♦నెత్తుబంగరుపళ్లె, ములబ్రాలు దోయిళ్ల ♦ ముంచి ముంచి
తే. ప్రియునిచే వేగిరము నొకిం♦తయును మించ
నీక సాటికి నేటికి ♦ నిందువదన
పొలుపు మీఱంగఁ దలఁబ్రాలు ♦ పోయుకడఁక
చూపరులచూడ్కి కొకవింత♦సొబ గొనర్చె. 76

ఉ. పావకుఁ డగ్రభాగమునఁ ♦ బ్రస్ఫుటకీలలఁ బర్వ లాజహో
మావసరోద్యతాంజలి త♦దంగన శోభిలె నందుకోఁగ హ
స్తావళి యెత్తి యాడెడుగ♦ణాధిపుముద్దులు చూచువేడ్క నిం
పావహిలంగ మీఁదఁ జలి♦తాంజలిఁ బట్టుభవానికైవడిన్. 77

చ. అలరుచు నాలతాంగి ప్రథ♦మాగముపంపున లాజహోమ ము
జ్జ్వలశిఖియందు సల్పుచును ♦ జాలఁగ నొప్పె సమీరలోలకో
మలనవమాలికాతిలక♦మంజులపల్లవతల్లజోల్లస
ల్లలితరసాలకోపరిగ♦ళత్కుసుమావళి నొప్పుచాడ్పునన్. 78

మ. చెలికత్తెల్ ధ్రువదర్శనంబుకొఱకుం ♦ జేముట్టి పల్లాఱు నె
త్తు లిడంగా మొగ మెత్తె నొయ్యనఁ దద♦స్తోకత్రపాభారముం
నెల దోడ్తోడన పైకిఁ బుచ్చుకొనుచు♦న్కింబోలె వ్రీడావతీ
తిలకం బాసతి నమ్రభావము క్రమో♦త్తీర్ణంబు గావింపుచున్. 79

చ. మివులఁగ సూక్ష్మమై మినుకు♦మిన్కు మటంచుఁ బ్రకాశ మొందెడుం
ధ్రువుఁ గనుఁగొంటె యల్లదె య♦రుంధతిఁ జూచితె యంచుఁ దత్సమీ
పవిశదతారలం గుఱుతుఁ ♦ బల్మఱుఁ జెప్పుచు బోంట్లు తెల్పి తె
ల్పి వనితచేతఁ గంటి నని♦పించిరి తత్పతి విన్ను రంజిలన్. 80

సీ. కలవంటకములు బూ♦రెలు దేనెతొలలు చా,పట్లు మండెంగ లొ♦బ్బట్లు వడలు
కుడుములు సుకియలు ♦ గడియంపుటట్లు వె,న్నప్పాలు వడియంబు♦ లప్పడాలు
పొంగరంబులు సొజ్జె ♦ బూరె తాగులు సేవ, లుక్కెర లరిసెలు ♦ చక్కిలములు
ఖర్జూరగోస్తనీ♦కదళికాసహకార, ఫలములు కొబ్బెరి ♦ పనసతొలలు
తే. తేనియలు జున్ను మీఁగడ ♦ లానవాలు
పానకములు రసావళ్లు ♦ పచ్చడులు న
వాజ్య మొలుపుఁబప్పులు కూర ♦ లనుపమాన్న
మపుడు ప్రజ నెల్లఁ దనియించె ♦ నహరహంబు. 81

వ. అది యట్లుండె నట. 82

సీ. వెలయు వియ్యా లంది ♦ వీడుకోళ్లు గుడిచి, నారముల్ ముడిచిన♦నాపసాని

యొజ్జన మొనరింప • నుచితక్రమంబునఁ, బుణ్యాంగనల్ గడఁ•బ్రోలు చొచ్చి
పాలువుమిూఱఁగ నాక•బలికృత్యములు సల్పి, యావధూవరుల నె•య్యంబుతోడఁ
బూర్ణకుంభాంతర•స్వర్ణరౌప్యంబులోం, దొరులకంటె మునుపు•నరయ వృత్తిఁ
తే. బుచ్చికొనుటయు నచ్చెలు • వెచ్చరింపఁ
గరము లిడి యిరువురును నొ•క్కటియె దొరకఁ
బెనఁగులాడుచుఁ జిఱునవ్వు • లొనరఁ బులక
లడరఁ గనిరి మిథఃస్పర్శ•నానుభవము. 83
తే. ఎల్లభంగులఁ జిత్రమై • యెసఁగునట్టి, సతి కళాపూర్ణరాజసం•గతిఁ దనర్చు
జగతి కెల్ల మహాపర్వ • మగుచుఁ బరఁగె, నప్పు డావేళ మఱుఁ జేచు•టరిది గాదె.
క. అనుపమహర్షశ్రీలం, బెనుపొందెడు పెండ్లికూఁతుఁ • బెండ్లికొడుకుఁ గ
న్గొనుజను లప్పుడు దమలో, ననయముఁ బ్రమదాద్భుతంబు • లావహిలంగన్.
తే. కడుఁ గళాపూర్ణుఁ డనుకీర్తి • గన్న యాతఁ
డీసతివిశేష మెఱుఁగుట • యెన్న వలదె
యీమధురవస్తువును గొన • నెఱిఁగెఁ గాన
మధురలాలస యనుపేరు • మగువ కొనరు. 86
ఆ. అని నుతించి రిట్లు • ఘనసమృద్ధిని వివా, హంబు సంపతిల మ•దాశయుండు
పెండ్లికొడుకు వెంటఁ•బ్రియపుత్త్రి నని పె న, న్నంతవస్తుతతుల • నరణ మిచ్చె.
వ. అవ్విధంబున ననుపునప్పుడు సముచితలౌకికవైదికాచారంబు లన్నియును విహి
తంబులు గావించి రూపానుభూతి తనకూఁతుఁ బిలిచి యిట్లని బుద్ధి చెప్పె.
క. సుముఖాసక్తిమణిస్తం, భమహాయోగీంద్రు లత్త•మామలు నీ కో
రమణీమణి నీకోడం, డ్రము నెఱుఁగరు వారు యోగ•రసనిశ్చలతన్. 89
ఆ. అత్తమామ లన్న • నాచార్యుఁ డన్న స, ద్ధర్మ మన్న నిష్ట•దైవ మన్న
నీకుఁ బతియె సుమ్ము•నెయ్యంపుఁగూఁతుర, యిదిమహోపదేశ•మెఱిఁగికొనుము.
క. దివ్యాంగన యొరపరి గడు, భవ్యచరిత నీదుసవతి • పతికంటెను సం
సేవ్య సుమీ యాయమయెడ, నవ్యయభయభక్తివినయ•వై యుండఁ దగున్.
క. సౌందర్యవిలాసాదుల, యందునె తగులునడి యితర • మరయనిమగవా
రుం దఱచుగఁ గల రయిన న, నిందితచరితములె సుమ్ము • నీపతి కింపుల్. 92
ఉ. కొందఱు రూపసంపదనె • కొందఱు సాధుచరిత్రశక్తినే
యెందుఁ బ్రసిద్ధులై పతుల • కిం పొనరింతు రనూనమైనచ
క్కందనముం సువర్తనము • గల్గిన పెన్మిటి కేమిచెప్ప నా
చందనగంధిజాదులు ప్ర•సాదము గాదె చకోరలోచనా. 93
ఉ. కావున రూపయౌవనవి•కస్వరగర్వభయంబుచేతఁ గా
నీ విభుఁ డిచ్చుమన్ననల • నెయ్యపుటాల నటంచు నమ్మి కా

నీ వినయాదు లేమఱక ♦ నీహృదయేశుఁ దదీయబంధుమి
త్రావళులన్ సపత్నిని య♦థార్హవిధిన్ ముద మందఁ జేయుమీ. 94

మ. అని డగ్గుత్తికఁ బెట్టుకొంచు ఘనప♦క్ష్మాంతర్నిరుద్ధాస్రు లై
యనుపం జాలక చాల కంపె సుతఁ గ♦న్యారత్నముం దల్లి పీ
డ్కొనఁగాఁ జాలక చాల కంత మది నె♦ట్లో యొక్కచందాన వీ
డ్కొనిరో వే మఱపింపలేవు పతిభ♦క్తుల్ మాతృవిశ్లేషమున్. 95

వ. ఇవ్విధంబున మధురలాలసాపాణిగ్రహణకల్యాణవైభవంబు నవధరించి కళాపూ
ర్ణుండు గృహప్రవేశమహోత్సవానంతరంబున దేశాంతరాయాతరాజలోకం
బు నస్తోకసత్కారవిశేషంబులం బరితోషంబు నొందించి తత్తద్దేశంబుల కనిపె
నంతఁ దద్వధూతిలకంబు వికసితవదన లగుసకియలమునఁగలవలన. 96

క. తననవసంగమదిన మది, యని విని యుబ్బుచుఁ బ్రహృష్ట ♦ యై మాటికి న
చ్చినచోటికి వచ్చుచుఁ బో, యినచోటికిఁ బోవు చుండె ♦ నేమో కలఁకన్.

సీ. మధురలాలస నేఁడు ♦ మగనిపా ల్పనుచును, నిజకోప మీక్షించి ♦ నిలుచువారు
కోమ మేలె ఫలించెఁ ♦ గోర్కె నీ కని తన, యదరువింతలకు నూ♦ఱలుగువారు
మాయమ్మ యివి కల్ల♦మాట లింతియె నీవు, గైకోను మని శాంతిఁ♦గఱపువారు
లిప్పటనుండి మా ♦ కేల యప్పుడు చూచె, దివ్యార్త నిజ మని ♦ నవ్వువారు

తే. నిజ మయిన నేమి యనఁగదే ♦ నీవు వెఱవ
దరుముకొని వచ్చుచున్నారు ♦ తరుణి వీరు
సారె కనువారు నై బోంట్లు ♦ సరసగోష్ఠి
సలుపఁగా నాఁటిపవ లెల్లఁ ♦ జెలువ గడపె. 98

క. అంతటఁ దల దువ్వి గడున్, వింతలు సింగారములు ప్ర♦వీణతఁ జెలు లా
కాంతకుఁ జేసిరి లజ్జా, క్రాంతత నెల్లమి నటింపఁ♦గాఁ దమబలిమిన్. 99

సీ. ఇట్లు సింగారించి ♦ యెదుట నద్దము వెట్టి, చూచుకొమ్మన లజ్జఁ♦జూడఁ గోనుఁ
జెలు లెడఁగాఁ జన్న ♦నిలువుటద్దము చూచి, కొనగోర నటు దిద్దు♦కురులు విరులు
నంత వారే తేర ♦ నెంతసూక్ష్మగ్రాహి, యిది యంచు ముకురప♦రీక్షు నెఱపు
నాయలంకారకర♦మ్యత చెదరకమున్న, యధిపుఁడు తనుఁ జూడ ♦ నాత్మఁ గోరు

తే. సిగ్గుకతమున సఖియల ♦ చేర్పు వాని
చనువుఁ బరికించుతొడవుల♦యునికి మట్టు
మచ్చుమర లేకయుండ నే♦మఱక మోము
మిగుల మేగరగరికె యా♦మెఱుఁగు బోఁడి. 100

చ. అసదృశభూషణాన్వితవి♦లాసవిచిత్రత నొప్పె నాసము
ల్లసితసువర్ణవర్ణగృహ♦లక్ష్ములచెక్కిళులో యనంగ నిం

పెసఁగెడునిల్వుటద్దముల ♦ నేణమదాదివిచిత్రలోచనా
రసమయపత్రవల్లరుల♦ప్రక్రియతోఁ దనసీడ యేర్పడన్. 101

శా. ఆసౌభాగ్యవతీవతంస మొక యే♦కాంతప్రదేశంబునం
బూసెజ్జన్ విహితోపదేశ యగుచుం ♦ బొల్పొందెఁ బత్రావళీ
న్యాసాప్రచ్యుతభిత్త్యధోఘటితహ♦స్తాంచత్కపోలంబుపైన్
వాసిం గామునినిల్వుటద్దమునకున్ ♦ సౌందర్యముల్ డిందఁగన్. 102

ఆ. ఇవ్విధమున నామృ♦గేక్షణ యేకాంత, వర్తనమున నుండి ♦ వరసమాగ
మావిలంబసిద్ధి ♦ కభిలాష మెంతయు, మహిమ పొలయఁ దనదు♦మానసమున.

చ. విభుఁ డిఁక వచ్చు నెప్పుడొకొ ♦ విఘ్నము లే మయినం ఘటిల్లునో
యభినవకౌముదీయుతము ♦ లైనవి యాకెకు నాదుసంగమం
బభిమత మౌట గూడద యొ♦కప్పుడు నట్టిది గానినాఁడు దు
ర్లభము గణించునే సురవి♦లాసినివల్లభుఁ డన్యకాంతలన్. 104

చ. తనకడ కేగినప్పుడు ప♦దంబుల కేఁ బ్రణమిల్ల నవ్వరాం
గన కృప గల్గినట్లు కడు ♦ గారవ మొప్పఁగఁ గౌఁగిలింపుచుం
దనరుము చాల నైదువత♦నంబున నంచు నొసంగె దీవనల్
తనకును వాంఛితంబ యిది ♦ తత్కృపభంగులు నమ్మ వచ్చునే. 105

చ. అదియును గాక యాత్రిభువ♦నైకసమాదరణీయరూపసం
పద గలవల్లభుం గలసి ♦ భవ్యసుఖంబులు గన్నయింతి దా
మదిని సహించునే నిమిష♦మాత్రముఁ బాయఁగఁ బాయకుండఁ ద
త్తదుచితనీతు లెప్పుడును ♦ దప్పక పన్నుచునుండుఁ గాకిలన్. 106

శా. లోకుల్ కాముఁడు కాముఁ డంచుఁ గొలఁదుల్ ♦ రూపింప కాయుత్తమ
శ్లోకుం బోలిచినం గతానుగతికో♦లోకో యటం చుండుటల్
గా కిట్లీతఁడు నొప్పునే యఖిలదృ♦క్పర్వంబు గా కున్నె ర
మ్యాకారుండఁట శంభుదృష్టి కహహా ♦ యామంట రప్పించునే. 107

మ. తరుణీశాతకటాక్షవీక్షలకొనల్ ♦ దార్కొన్నచోట్లుం బలె
న్నురుశోభావిభవాకరంబు లగుచున్ ♦ రోమాంకురస్థానముల్
పరఁగన్ ముట్టినఁ గందునో యని కడుం ♦ బాల్గాఱుచున్నట్టియా
ధరణీనాథుమెఱుంగుఁజెక్కులు నే♦త్రప్రేమపాత్రంబు లై. 108

శా. మారుం డద్భుతశంఖ మొక్కటిని సం♦పాదించి దోర్మధ్యక
స్తూరీచర్చనెపంబునం దనదు కేల్ ♦ దోపన్ సువర్ణత్వశో
భారిప్సన్ శశి కెత్తి చూప నతఁ డ♦త్యంభోదుఁ డై చేరి యిం
పారం బట్టుట దోఁచుఁ దద్గళము కే♦శౌఘంబు మోముం గనన్. 109

మ. శమగాంభీర్యధృతిక్షమార్జవదయా♦శౌర్యప్రమోదాదికో
త్తమనానాగుణరత్నకోశనిలయో♦ద్యత్కాంచనద్వారబం
ధమహాస్తంభదనూనబాహుఁ డగునా♦ధాత్రీశువక్షఃకవా
టముపై నెప్డాకొ గంధపట్టిగతి నుం♦డన్ నాదు కేల్ సేర్చుటల్. 110

క. ఏలిక వైమె తను రా జొకఁ, డేలఁగ మని యునికి మెచ్చ♦ కేమోయక తా
రాళియుగ మఖిలరాజశి, ఖాలంకృతి యయ్యె మదధి♦పాంఘ్రినఖము లై. 111

తే. ఆలలితచరణము లొత్తు♦ కేలు కేలు
కోర్కెఁ దద్వక్షమునఁ జేర్చు♦కుచము కుచము
దివుటఁ దద్రహఃకథ విను♦చెవులు చెవులు
పలుకు లేల తద్రతి గన్న♦బ్రదుకు బ్రదుకు. 112

చ. అని తలపోయుచున్ నిజవ♦యస్యలు పిల్వఁగ వేళ యైన నం
దునికి యెఱుంగ కెం దరయు♦చుం డెదరో తను నంచు లేదిపో
వ నలరుఁబోఁడి యించుక ప్ర♦వర్తిలునంతన వేడ్కతో సఖీ
జను లరుదెంచి రచ్చటికి ♦ సంభ్రమ మొప్పఁగ నల్ల నవ్వుచున్. 113

వ. అందు నొకప్రౌఢ యగుసతి నయంబుతోడ. 114

సీ. ఓచెలి యెక్కడ ♦ నున్నదానవె యంచు, నల్లన డాసి వా♦లారుగొళ్ల
నూరక ముంగురు ♦ లొకచోటు దువ్వి పా, పటచేరుచుక్క సం♦ఘటన [illegible]
శ్రవణభూషల లేని♦రవ వార దుడుచుచు, నిది వేళయఁట హృద♦యేశు సేవ
కే తేరవలయును ♦ రా తడయక యంచు, నొడివి యొక్కించుక♦తడవు నిలిచి

తే. ఇంతి యామాట కేమంటి ♦ వీ వెఱుఁగని
నీతి లేదు ప్రియుం డదె ♦ నీదు రాక
కెదురుచూచుచు నున్నవాఁ ♦ డిచ్చ యెఱిఁగి
చనుట దగుఁ గేళిగృహమున ♦ కనుచుఁ బలికె. 115

చ. పలికిన మాఱు పల్కక త్ర♦పాభరనమ్రముఖారవింద యై
జలజదళాక్షి యొప్పెఁ దన♦చన్గవ కన్గవడాలు పర్వఁగాఁ
గలయఁగ మంచిగందమునఁ ♦ గస్తురిఁ దత్సమయోత్సవాంగమం
గళకలశార్చనాఖ్యశుభ♦కర్మము సల్పెడుపొల్పు దోఁపఁగన్. 116

ఉ. ఆగతి నున్కిచూచి సఖు♦లందఱు నేమిట వచ్చుటేమి నీ
లా గిది యేమి యింతికి వి♦లక్షణమే చనుదెమ్ము లెమ్మనన్
హ్రీంగరిమంబు వాపుచు నొ♦కించుక లేవఁగఁ బూను మాను నా
లోఁ గొద గొన్నసిగ్గునఁ జె♦లుల్ బలిమిం దను దివ్వఁ గోరుచున్. 117

వ. అంత నొక్కమిక్కిలిప్రగల్భ యగుమగువ మిగులం జనవు పైరసి. 118

మ. పొది వైనాథులు దారు గాఁపురము లిం♦పుల్ మీఱఁగాఁ జేయుచుం
గదిపెంద్రేసికొమాళ్లఁ గూఁతులఁ దగం ♦ గన్నట్టియిల్లాండ్రకుక్
మది లజ్జాదులు లేవె నీకు బళె స♦న్మానంబుతోఁ జక్క వ
చ్చెదొ యేమే గలదే యటంచుఁ దిగిచెం ♦ జేపట్టి యాయంగనన్. 119

వ. అయ్యవసరంబునం గళాపూర్ణుండు తదాగమనంబున కెదురుచూచుచుండి వా రిగజిబిజి కొంత చేరువను వినంబడినం బ్రేయసీవిలోకనోత్కంఠ యాఁపలేక లేచి నచ్చి కౌతుకం బడరఁ గవాక్షమార్గంబునం దద్రూపలావణ్యవిలాసంబు నిరీక్షింపుచు నచ్చెరు వంది యాపాదమస్తకంబుం గ్రమంబునం బరికింపుచుఁ ద నమనంబున. 120

ఉ. క్రిందను మీఁదనుం బడియ ♦ కించిదనూయఁ బెనంగులాడు న
ర్ధేందుఁడు నుల్లసద్బలస♦మృద్ధతమిస్రము ఫ్రాలెఁ జాలఁ జె
న్నొందెడుఫాలముం గబరి♦యుక్ మఱి పాపటము త్రియంపుఁ జే
రుం దులకించుకస్తురియు ♦ రూఢిగ బాహులలీల నెప్పఁగన్. 121

ఉ. ఎత్తినకోలగా మదనుఁ ♦ జేసిన వే చని వచ్చునర్ధచం
ద్రోత్తరబాణమో యనఁగ ♦ నొప్పెడుపాపటతో లలాట మా
యుత్తముఁ డంత దానిఁ బడ♦కుండఁగ విల్ నిడుపెల్ల గాతుకా
యత్తతఁ దన్ముఖంబునకు ♦ నానెనొకో యన నొప్పెడుం బొమల్. 122

లయవిభాతి. తనపడగకై భువన♦మున వెదకఁగాఁ జనిన ♦ వినుతములు రెండు దొర♦కినను మరుఁ డందుం, బెనుగడఁకచూడ మొగ♦మ నెడుహసితామృతపు♦ఘనసరసిఁ బాఱవిడి♦చినసమత నొండొం,టిని దరములాడునయ♦ననిభశుభమీనముల♦కును బతనకృత్యవధి♦పను పరత మధ్యం, బున నిడినచంపకపుఁ♦గనదిషుధియో యనఁగ♦ వనితవరనాస పస ♦ నలరెడు నిరూఢిన్. 123

క. సమదాక్షిమీనసంచా, రమునఁ దొలంకుచును ముఖస♦రస్సున లావ
ణ్యము వెల్లిపాఱ గ్రేవల, నమరించినపిల్లకొలఁకు ♦ లంగనవీనుల్. 124

తే. ఒనర మకరధ్వజుండు చే♦ర్చినతదంక,విలసనముతోడఁ జిన్ని లేఁ♦దళుకుటరిగ
బిల్లలో యన మకరిస♦ముల్లసత్క, పోలఫలకంబు లమరెను ♦ బాలికకును. 125

మ. శిరసందం బరయం బరాత్ములకు నీ♦శీతాంశుబింబాస్యవా
తెరబింబప్రతిబింబభావము సమ♦ర్థించుక్ నిరూఢంబుగా
వరబింబానుభవంబునుం బళె సధో♦వాప్తిక్ విశుద్ధామృతం
పురసం బానుచునే శుకాదులు బలెక్ ♦ మోదింతుఁ జిత్రంబుగన్. 126

తే. సంజఁ గెంపారుసన్నంపు♦జలదరేఖ
యందు నొక్కింత మినుమిను♦మనుచు దోఁచు

చిన్నితారలగతిని రాఁ♦జిల్లుచున్న
చలువపలుమోవి మఱుఁగునఁ ♦ బలుకుబడిని. 127

చ. ప్రతినవచారుకేసరవ♦రాగశలాటుమిళిందబృందచి
త్రితకుహళీయుగంబుగతిఁ ♦ గ్రేవలఁ గర్ణకలాపరత్నని
ర్గతరుచిమంజరుల్ దనరఁ♦గాఁ గ్రముకద్రుమకంఠలక్ష్మికిం
బ్రతిభటవృత్తిఁ జూపెడును ♦ భామినికంఠముసొంపు పెంపుతోన్. 128

సీ. లీలమైఁ గదియ ని♦ల్పినపైఁడితమ్మిమొ, గ్గలనాళయుగ మన ♦ నలరుకొను
నవి ప్రేఁగుచేతఁ ది♦ర్యఙ్ముఖంబునఁ గొంత, నతిఁ జెందె ననఁగఁ జ♦న్గవబెడంగు
పొలుపొందుతన్నాళ♦ములసంధిరేఖ యే, ర్పడుబోటుబలెరోమ♦రాజిపొలుపు
నొండొంటిఁ బాసి పో♦కుండ దానికి నట్లు, వైచినచందాన ♦ వళులసొంపు
తే. నొప్పుచున్నవి యేమని ♦ చెప్ప నౌర, చాల నన్నివి కలఁచుట ♦ సముచితంబు
కామునకు బొట్టుకోలలు♦గావె నాళ, ములఁ బ్రకాశించుతామర♦మొగ్గ లరయ.

చ. అనుపమముల్ రతిస్మరుల♦యాటకు నర్హము లంచుఁ గప్పిపె
ట్టినపువుబంతు లీసతిక♦డిందిచనుంగవ తేంట్లు కేవలం
దును జొరకుండఁ జేరిచిన♦తోరపుసంపఁగిపూవుదండ లీ
వినుతభుజంబు లాతుదల ♦ వేడ్కకు నిడ్డచిగుళ్లు హస్తముల్. 130

తే. అతివయవలగ్నయష్టిఁ బెం♦పారునాభి
మురువు కాంచనస్రగ్బిల♦మో యనంగ
నుల్లమును నెల్ల హరియింపు♦చున్న దార
యతనుశిఖియందు ప్రేల్వ హ♦వ్యమునుబోలె. 131

ఉ. మానవతీవతంసముస♦మగ్రనితంబవిజృంభణంబు జం
బూనదిసైకతస్థలము♦పొల్పు వహింపుచుఁ జాల నొప్పెడుం
బై నునుమంచువ్రాలె వెలి♦పట్టుమడుంగు బెడంగు చూప నా
పై నవసారసాళిపరి♦పాటి నుదంచితకాంచి మించఁగన్. 132

తే. అతివతొడలును జఘనంబు ♦ లరసి చూడఁ
గొమరు మీఱెడుజమిలితొం♦డములశిరసు
తోడివలరాచవారియ♦ద్భుతపుహస్తి
యగ్రభాగంబు చూపఱ ♦ కాత్మఁ దోఁప. 133

మ. ప్రమదారత్నముజంఘ లిం పెసఁగెడుం ♦ బ్రాధ్మాయమానంబులై
నమనోజాతసువర్ణకాహళికలో ♦ నా వానిఁ బూరించువా
రిమెఱుంగుల్ గురుగుబ్బలో యన శుభ♦శ్రీ నొప్పెడుఁ గుల్ఫదే
శము లాపైఁ బిడికిళ్ల నాఁ గనకభూ♦షాపంక్తి నింపారెడున్. 134

చ. జలజదళాయతాక్షిమృదు♦చారుతరప్రపదద్వయీయావిని
ర్మలరుచి ఘల్లుఘల్లుమను♦రత్నపుటందెలమ్రోఁత జృంభణం
బుల ననకంపుఁగచ్ఛపము♦పొల్పు నదల్పుచు గెల్పు దెల్పెడుం
గలుగునె యింక దీనికి జ♦గంబులలో నుపమాప్రసంగముల్. 135

చ. అకలుషతార లేతదబ♦లాంఘ్రిని బట్టినతమ్ములన్ నఖా
త్మకతను గొల్చి పాయ విధి ♦ ధర్మమ యీజలజంబు లాదిఁ దా
రకముల రాజరాజు గ్రహ♦రాజు కరం బిడ నొప్పు పెంపుతో
సకలజయస్మరోదయము ♦ సల్పుట దెల్లమ నాకు నిత్తఱిన్. 136

తే. అతనుదశదిశావిజయకీ♦ర్త్యంకురముల
మీఁద మునుపుగ వెలువడి ♦ మెఱయువిత్తు
లతివపదనఖములు వాని♦యంతికమునఁ
జలువ కిడినలతావిశే♦షంబు మేను. 137

క. అని వర్ణింపుచు మిగులన్, మనము తదాలింగనంబు♦నకుఁ దమకింపన్
జనపతిగోరె నవిఘ్నత, ననయముఁ గొనసాగి రాఁ ద♦దాగమనంబున్. 138

ఉ. ఆయెలనాగ యంతటఁ ద♦దాలయసన్నిధిఁ జేర్చు లజ్జ పెన్
రాయిడిచేత బోంట్లను గ♦రం బలయించెను సాగి పోక భూ
నాయకుఁ డేమి యప్రియ మొ♦నర్చితి నీకును దోసకారి సి
గ్గా యుడికించె దింత ననుఁ ♦ గాంతను రా విడకంచు దూఱఁగన్. 139

క. అంతటఁ దద్గృహదేహళి, చెంతకు నయ్యింతి చేర ♦ శీఘ్రితఁ జని భూ
కాంతుఁడు దనపానుపుపై, సంతసమునఁ బొదలుచుండె ♦ శయనించి తగన్.

వ. అంత. 141

ఆ. ఓసి వెఱ్ఱిపడుచ ♦ యూరక రమ్ము పె
నంగ కెదుట నదె క♦నుంగొనియెడు
ననుచు నెయ్యఁ బలుకు♦చును జూపెఁ బ్రియు నొక్క
ముగుద కేల నోరు ♦ మూసికొనుచు. 142

క. అడుగులు దడఁబడఁ బులకలు,పొడమఁగ సఖి వెనుక కొదుగఁ ♦ బోవుచు నరసె
న్నెడమలఁచి పడఁతి యప్పుడు, కడగంటివిలోకనమునఁ ♦ గాంతునియునికిన్. 143

సీ. రేఖలై మీఁదట ♦ రెప్పలయొప్పుఁ బ,న్నాగంబు కడపళ్ళ♦బాగు నెఱప
నరిదిపట్టుపడాల♦యంచులగతిఁ గ్రింది, పక్ష్మమాలికలు చూ♦పట్టుచుండ
వెలయింపఁ బన్నాగ♦ములకుఁ బై నిడినయం,బురపుదండెలుపోలె♦బొమలుదనర
నెఱగులదెసఁ దోఁచు♦చున్నట్టిశిరసుల, బలెఁ గనీనికలు గొ♦ల్కులు దలిర్ప
తే. శుభ్రిభాగముల్ బిగియుము♦సుంగు దన్ని
మొసఁగుపెఱమేను లన నొప్పు ♦ నెదురఁ బడుర

తిస్మరులయందలము లనఁ • దృష్టిఁ గొలిచె
వెఱపుతో నింతి క్రేగంట • విభుని నరయ. 144

తే. అంత మఱలంగ మఱలంగ • నతివచెలులు
బలిమిఁ బొదవంగఁ బట్టి లో•పలికిఁ దెచ్చి
రప్పు డొకబోటి నృపునిపా•దాంతికమున
రెండుసందిళ్లు పట్టి కూ•ర్చుండఁ బెట్టి. 145

ఆ. పెట్టి యోలతాంగి•ప్రియునంఘ్రిలొత్తు మ,ట్టట్టు పెనఁగి తేని•యెఱుఁగుదాగద
యనినృపాలుఁజూచి•యటుపాదమిడఁగ ద,య్యాపరాకుమాని•యనియె నగుచు.

క. అని తచ్చరణంబు విలా,సినియూరువులందుఁ జేర్పఁ • జేసి బలిమి నా
వనజముఖిచేతఁ బట్టిం,చెను సంవాహన మొనర్పఁ • జేసెఁ గ్రమమునన్ - 147

సీ. అదె యెవ్వరే పిలి•చెదరు నదేమొకో, యరసి వచ్చెద నంచు • నరిగె నొక తె
చిలుకయాఁకలిని ద•ర్శింపరై తిరెయదె,కూయుచున్నది యంచుఁ•బోయె నొక తె
మనజాలవల్లిక•మఱచి వచ్చితిఁగొంచుఁ,జనుదెంతు నది యంచుఁ•జాఱె నొక తె
యదివోయి యెంత సే•పయ్యెఁజూచితే త్రోడు,కొనివత్తు నేనంచుఁ•జనియె నొక తె

తే. అందఱును బోయెదరె నేను • నగుదెంతు
ననుచు నొయ్యనఁ బల్కుచుఁ • బెనఁగ లేవ
మధురలాలస నప్పుడు • మనుజవిభుఁడు
పదమునం దూరుభాగంబు • లదిమిపట్టె. 148

ఉ. లేవఁ బెనంగ వేఁడియును • లేమ విభూషలు మ్రోయఁ దోడనే
యీవిధి మ్రోఁత లైన శర•దిందుముఖీ వినువారు నిన్ను వ్రీ
డావతి యంద్రె యంచుఁ దను • డాయఁగ హస్తము పట్టికొంచు గో
త్రావిభుఁ డొయ్యఁ బల్కెఁ జెవి•దండఁ బెనంగఁ దలంక నెంతయున్. 149

చ. కదలఁగ రా దొకించుకయు • ఘల్లున మ్రోయఁగ నంచు నందియల్
మొదలుగఁ గొంతసొమ్మపుడు • ముద్దియ యొయ్యనకీలెడల్చి మే
లొదవఁగ నూడ్చి వల్లభుఁడు • నోసతి యాయితపాటు లెస్స యం
చు దయితతోఁ గపోలములు • సోఁకఁగ మంతన మాడె నవ్వుచున్. 150

వ. అప్పుడు. 151

ఉ. ఏపలుకుం జెవిం బడఁగ•నీక పెనంగుచు మోము దవ్వగాఁ
బాపుచుఁ ద్రోపు లాడుసతి•పాణితలంబులమేళనంబు ను
ర్వీపతి కింద్రభోగమటు • వేడ్క నొనర్ప ముఖాబ్జముం గడుం
బాపఁగ నాలకించుటయె • బ్రహ్మసుఖోదయ మయ్యె నయ్యెడన్. 152

సీ. ప్రథితమిథోరాగ•కథల మంతనముల, హృదయంబులోపలి•బెదరు దీర్చి
సవ్యాజకృతకుచ•స్పర్శాదిలీలల, నంగాంగమేళన • మలవరించి

జిలిబిలినెయ్యంపు ♦ జిట్టకంబులచేత, నెలనవ్వు చెక్కుల ♦ మొలవఁజేసి
లజ్జాపదంబు ల♦ల్లన మాటిమాటికిఁ, జెనకుచు నొక్కింత ♦ సిగ్గుపఱచి

ఆ. యప్పుడు కుసుమసాయ♦కాగమాధ్యయనాధి, కారసిద్ధిఁ గొంత ♦ గలుగఁజేసె
నానసుంధరాధి♦పావతంసుండు రూ, పానుభూతితనయ ♦ కాదరమున. 153

తే. వరునిచిట్టంబు సేఁతలఁ ♦ గరము ప్రేమ
మెఱుపువోలెఁ దళుక్కన ♦ మెఱచుఁ గాని
నెలఁత సిగ్గను మొగులులో ♦ నిలువలేద
యదియు మిక్కిలి నింపయ్యె ♦ సతనిమదికి. 154

ఉ. భీతియు లజ్జయుం దనరఁ ♦ బెంపటి డాఁగుమనోజుఁ దేర్చి ధా
త్రీతలనాథుఁ డంగనమ♦దిం దలచూపఁగ నట్లు సేయ వాఁ
డాతనికిం బ్రియాసచివుఁ ♦ డై సతి నీవి వదల్చెఁ బాదుకో
నాతని నిల్పె తేఁడు ప్రియ♦యాత్మఁ గరంపుచుఁ జుంబనాదులన్. 155

వ. ఇవ్విధంబున. 156

ఉ. మిక్కిలి మిక్కుటం బగుత♦మిన్ రతికిన్ సతి నూలుకొల్పుచుం
జెక్కిలి నొక్కి చుంబనము ♦ చేసి కవుంగిట నోలలార్చి తాఁ
జొక్కుచుఁ జొక్కఁజేయుచుఁ బ్ర♦సూనశరాసనఖేలనక్రియల్
పెక్కుతెఱంగులన్ సలిపెఁ ♦ బ్రేయసియింపుకొలంది నంతటన్. 157

క. దినదినమున కతివమదిన్, ఘనగరిమన్ మరుఁడు దఱుమఁ♦గా రతులతఁకిన్
దినదినమునకుఁ గృశించెను, గనుకనియెను ద్రపయు నిరవ♦కాశతఁబోలెన్.

వ. అప్పుడు. 159

మ. చనుఁగట్టంటఁగనీక మోవికి ముఖ♦స్పర్శంబు గానీక తా
ఘన యంచున్ గ్రహియింపనీక జఘన♦క్రాంతిం బ్రవర్తిల్లనీ
క నితాంతంబు పెనంగుటల్ క్రమమునం ♦ గంజాక్షి వేసారిన
ట్లొనరన్ మానుచు వేడ్కఁ దేల్చె నృపము♦ఖ్యుం గొన్నిరే లంతటన్. 160

సీ. పరిరంభరోధంబు♦పైఁ బరాకునఁబోలె, నధరపానంబున ♦ కనుమతించి
నెమ్మోవి నిడ్డఁ జిం♦తిలుపరాకునఁబోలె, గోరొత్తులకుఁ జను♦గుబ్బ లొసఁగి
కుచకళికలు చూచు♦కొనుపరాకునఁబోలెఁ, గటివస్త్రహృతి కవ♦కాశ మిచ్చి
నీవి క్రమ్మఱఁగఁ బూ♦నెడుపరాకునఁబోలె, జఘన మంటుటకును ♦ సమ్మతించి

తే. చెలువ తనలజ్జ చెలిమియుఁ ♦ జెడక నడవఁ
దద్విరోధి యైనట్టిచి♦త్తజునిపనియు
హరువు సేయుచుఁ గొన్నినా ♦ ళ్లాత్మ విభుని
హృదయవృత్తికి నొకవింత ♦ యింపొసర్చె. 161

చ. కపటపునిద్ర ఘూర్ణితతఱిఁ ♦ గౌఁగిట నానుచు మోవి మోవిఁ జే
రుపుచును గొన్ని రాత్రులు వ♦రుం దనియించె లతాంగి యంతఁ ద
త్కపటముఁ గాంచియుం గనని♦కైవడి నట్ల యొనర్చెఁ గొన్ని రే
లపు డతఁ డాఁపలేక నగ ♦ నల్లన తానును నవ్వె వేడ్కతోన్. 162

ఉ. అల్లన యంతఁ బ్రేమవిభ♦వాతిశయంబున లజ్జ నోర్చుచున్
వల్లభుచేతు లాచుతఱి ♦ నవ్వులు గుల్కఁగఁ బూనె నంత నే
నొల్లకయున్న మాన విపు♦ డోర్చుమ నీ విది యంచు నవ్వుచుం
బల్లవపాణి యొత్తె ముని♦పంట నిజేశ్వరు మోవి నయ్యెడన్. 163

ఉ. చెప్పినయట్లు సేయ నిఁకఁ ♦ జెల్వ కరంబు పెనంగి తేని నేఁ
జెప్పెద సుమ్ము నీ విపుడు ♦ సేసినవా తెఱగంటి బోటితోఁ
దప్పక యంచు వల్లభుఁడు ♦ దగ్ వెఱపింపఁ దలంకినట్ల తా
నప్పతికోర్కె దీర్చె సతి ♦ యర్థిమెయిం బురుషాయితక్రియన్. 164

సీ. పాలిండ్లు ప్రియపడి ♦ పతిఁ జూడ లజ్జఁ ద,ద్వక్షస్థలంబుపై ♦ వ్రాలి వ్రాలి
మగుడఁ దన్వేఁడుచు♦ నెగనెత్తి పట్టఁగా,ముకునత్తు లిరుగేల ♦ మూసి మూసి
యిఁకఁ జూడఁ గప్పితి♦ నిదె యంచుఁ జనుముక్కు,లతఁడు పాణులనంట♦ నలఁగి యలఁగి
కటిభార మెగయనె♦త్తుటకుఁ దోడ్పడి యెద,నని చాఁపఁ బతిచేతు ♦ లాచి యాచి

తే. తనదుగోప్యాంగముల దాఁచి♦కొనగ రామి
యరసి కెలనికి డిగిపోవ ♦ మరలి మరలి
కొమ్మ పుంభావరతి కాదిఁ ♦ గొంచెఁ గాని
కొలఁది యెఱుఁగద మది దొర♦కొన్న వెనుక. 165

సీ. తరళితతాటంక♦ధాళధళ్యంబులు, మెఱుపుఁదీఁగలరీతి ♦ మెఱయుచుండఁ
బరిగళన్మల్లికా♦ప్రసవవిలాసంబు, తరుణబలాకల♦సరణిఁ బరఁగ
నతిరభసచ్ఛిన్న♦హారమౌక్తికములు, వడగండ్లచందంబు ♦ గడలుగొలుప
నూర్పుగాడ్పులతోడ ♦ నోలిమైఁ బర్వఘు,ర్మకణోదయంబు వ♦ర్షంబు గాఁగఁ

తే. గాంతకబరీభరం బను♦కారుమొగులు
వితతముగ నంతకంతకు ♦ విఱియఁ బాఱెఁ
దన్నుఁ గని సుమాళింపుచు ♦ ధవునిహృదయ
నవమయూరము చెలరేఁగి ♦ నాట్య మాడ. 166

చ. దరముకుళద్విలోచనము ♦ దార్యదుదంచితకాంచినాదమున్
విరమదురోజవల్గనము ♦ విస్ఖలదూరుకముం గళానిరి
త్వరమణితంబునై సతిర♦తంబు తదాత్వరతస్పృహాపునః
పురిషితపూరితం బగుచుఁ ♦ బొందెఁ గడుం బరిపూర్తి నంతటన్. 167

వ. ఇవ్విధంబునం గ్రమప్రవర్ధమానకందర్పదర్పశిల్పంబుల నొప్పునప్పుడంతితోడిక్రీ
డల నాపుడమిఱేఁడు వేడుకం బ్రవర్తిల్లుచున్నంత. 168

ఉ. పాటిలెఁ గృష్ణధర్మ మొక♦పాటిగ నంత వసంతకృంతనో
చ్చాటితహేతిసంపదల♦సత్ప్రసవప్రదరప్రతాపసం
ఘాటహుతాశనోల్ముకని♦కాయమతిప్రతిపాదనోదయ
త్పాటవపాటలాపటల♦పాటలితోపవనావనీక మై. 169

సీ. కమలసౌగంధిక♦గంధవాసితసర్వ, దిక్కులంబు లగు కేలి♦దీర్ఘికలును
బన్నీటితూపరఁ ♦ బరఁగించుధారాగ్ర, హంబులఖేలనా♦డంబరముల
వెలఁదివెన్నెలలఁ జి♦ప్పిలుచంద్రకాంతంబు, మేడలమీఁదిసం♦క్రీడనములఁ
జెంగల్వరేకుల♦సెజ్జల నొప్పఁగ, ర్పూరవేదికలవి♦హారములను

తే. వలిపెచెంగావులను ముత్య♦ములతొడవుల, మల్లెపూవులదండల♦మలయజాంగ
రాగములసంతతము నను♦రాగ మమరఁ, గడపి రాదంపతులు గ్రీష్మ♦కాల మెల్ల.

ఉ. అందము గాఁగ నంతట ఘ♦నాఘనకాలము చాల నొప్పె ని
ర్నిందితగంధబంధనవ♦నీపమనీకమనీభవన్నిజేం
దిందిరబృందముక్తనళి♦నీమలినీభవనాగతారసా
స్పందజుగుప్సదద్ఘనయ♦శాయితయాయమరాళజాల మై. 171

వ. అక్కాలంబున. 172

క. మెఱుపులకును నుఱుములకును, వెఱచుట నెపముగ లతాంగి♦విభుకౌఁగిటిలో
నెఱిఁ బొదివి విడువఁ డతఁడున్, వెఱ పుడుపుట నెపముగాఁగ♦విడకుండె సతిన్.

క. ఇవ్విధమున నొండొరుపై, మవ్వంబుగఁ బ్రబలుప్రేమ♦మహిమంబులతో
జవ్వనపుఁబోఁడుములు కడు, నవ్విభుఁడున్ సతియుఁ గడప ♦ నంతటిలోనన్.

క. తనవిభుఁ డనిశము నవ్విధ, మున నాసతిఁ బాయ కునికిఁ♦బోలెన్ మహిఁ దా
ఘనఫలశాలీక్షుశరా, సనబాణక్రాంతిఁ జెందె ♦ శరదృతు వమరన్. 175

క. ఆరమణీరమణుల కా, శారదవేళలు గరంబు ♦ సరసతఁ బెనిచెన్
శారదగంధానయనవి, శారదపవనములు ఘర్మ♦సలిలము నడపన్. 176

స్రగ్ధర. హేమంతం బంత నంత♦ర్హిమాతకమలబలో♦దీతవిస్ఫీతశీత
క్షామాత్మస్వామిధామ♦క్రమణకృశవపు♦ర్షప్రవిశ్రాణితాతి
క్షేమప్రేమప్రకామ♦శ్రితరతముదిత♦స్త్రీముఖవ్యూహసాహా
ర్దామందానందదిందూ♦దయకలనబలెన్ ♦ యామినుల్ మెచ్చ వచ్చెన్. 177

క. అగలునఁ జవ్వాదినిఁ దే, మగఁ బూసినయట్టివజ్ర♦మణిసౌధములన్
బిగికౌఁగిటఁ జేర్చి విభుం, డిగురాకుంబోఁడి నట్టి♦హేమంతమునన్. 178

వ. అంత. 179

శా. అన్యోన్యోన్నతిఁ బొల్చె మాఘము లనం◆గాసంగభృంగౌఘ మై
యన్యక్కారతుషారభృత్యవరశై◆త్యాచ్ఛన్నకందర్పదా
ర్జన్యాసంగమసంప్రవర్ధితపరీ◆రంభక్రియాసంభృతా
న్యోన్యాంగప్రసభప్రవేశయువయు◆గ్మాంతఃకృతిశ్లాఘ మై. 180

తే. మఱుతపసిమిడిగిండెముల్ ◆ నులజడిజిగి
దోమతెరమంచములు హసం◆తులు జవాది
యగళుసిరులు చిన్నెలు గాఁగ ◆ నతఁడు గడపెఁ
జలినెలలు తద్వ్యథాకుచ◆శరణుఁ డగుచు. 181

వ. తదనంతరంబ. 182

మాలిని. వికసితఘనసూనో◆ద్వేలజాలప్రవాళ
ప్రకటకపటరూఢ◆ప్రౌఢకీర్తిప్రతాప
ప్రకటజయసమంచ◆త్పంచబాణ స్తవోద్గా
యకశుకపికకాంతం ◆ బై వసంతంబు వచ్చెన్. 183

ఉ. శాలికతో వనీరతుల ◆ భాసిలుతేనికిఁ గుంకుమాంకరే
ఖాలలిత స్తనగ్రహణ◆కాంక్షను వాతెఱవాంఛచేతఁ ద
ద్వేళఁ గడుం బచేళిమభి◆దేళిమదాడిమకేళిమత్తకీ
రాళియు బాలపల్లవర◆సాకలనాకులకోకిలంబులన్. 184

తే. ఇవ్విధంబున నతఁ డెల్ల◆ఋతువులందు
నంతకంతకు మఱి ప్రేమ ◆ యగ్గలింపఁ
దత్తదుపభోగ్యవస్తుసం◆తతులచేత
మిగుల నింపుగ రమియించె ◆ మగువఁ గూడి. 185

చ. అరుదుగఁ దెచ్చుకోలుపొల◆యల్క నొకప్పుడు మార్గ్గంబుగాఁ
బొరలిన నింతసాహసము ◆ పోలునె మీ కని నవ్వునవ్వధూ
వరులఁ బ్రవాళశయ్య యిరు◆వంకలఁ దత్తనుతాపయోగని
స్సరదకలంకఫేనలవ◆జాలమిషంబున డాలు సంధిలన్. 186

క. ఆమనుజాధిపుఁ డభినవ, కౌముదికిని వరుసఁ దప్ప◆క సమానమనః
ప్రేమలు మీఱఁగ దక్షిణ, తామహనీయుఁ డయి నడపె ◆ దర్పకలీలల్. 187

చ. అభినవకౌముదీరమణి ◆ యంతటిలో నొకనాఁడు రాగసా
రభము దలిర్పఁగాఁ దనుఁ ది◆రంబుగ వీణియఁ బూని పాడుచుఁ
శుభగతిఁ గొల్వఁ దత్పటిమ◆సొంపు వినం బిలుపించె భూమివ
ల్లభుఁ డొకయింతిచే మధుర◆లాలస నచ్చటి కాదరంబునన్. 188

తే. ఇట్లు పిలుపించి తద్గాన◆ మించుకంత
యాకె వినునంత నధిపుఁ డో◆యబల నినుఁ బ్ర

వీణ యన విందు నేను ద•ద్వీణ నీవు
పుచ్చుకొని పాడు మంచు నా•పొలఁతిఁ బలికె. 189

క. పలికిన నినుఁ గాదన భీ, తిలి యిటు నటు నట్టుకొట్టు• తెఱవ తెఱఁగు భూ
తలవిభుఁడు చూచి యిది యే, మలికుంతల తెలుపు మనుచు•నడిగెఁ బోరిఁబోరిన్.

తే. అపుగుటయు నీవిపంచిస•మంచితశ్రు, తిప్రకాండములకు జగ•తీత లేంద్ర
మామకస్వరపటిమస•మాన మగును, కాదొ యనియెడుశంక యొ•క్కటిజనించె.

క. నా విని యందుల కేమి స్వ, భావగతిం బాడు మనిన • భామిని గాన
ప్రావీణ్యముఁ జూపెను గడు, నావీణియ శ్రుతులు గితులు • నధరితములుగాన్.

క. విభుఁ డపు డాకంఠస్వర, విభవమునకు నేరుపునకు • వెఱఁ గొందెఁ గడుం
ద్రిభువనదుర్లభ మిది యని, యభినవకౌముదియు మిగుల • నద్భుత మొందెన్.

వ. పదంపడి యొక్కింత విచారించి మేదినీనాయకుండు మధురలాలసం జూచి. 194

క. నీ వాయించువిపంచికఁ, దేవలయుఁ దానికొలఁదిఁ • దెలియుద మనినన్
భూవలయాధీశ్వరునకు, నావనరుహదళనిభాయ•తాక్షి వినీతిన్. 195

ఉ. ఏరికి నెట్లు దోఁచిన స•హించుట గాని నిజంబు చెప్ప కే
నేర మఱుంగుపెట్టి ధర•ణీవర యింకను నీవు మత్స్వరో
దీరణ మెత్తికొలునకు • నీడుగఁ బల్కెడువీణ లేద యెం
దారసి చూచినం గొలుప • దాత్మకు దానను బాట మిక్కిలిన్. 196

తే. నగర నవ్వీణయునికి భూ•నాథ యేను
వినుచుఁ జూడఁగవలయు నం•చును దలంతు
దీనికొలఁది యేపాటియో • దేవరకును
తెలియఁ బరికించితిరె తేట•తెల్లముగను. 197

వ. అనుటయు నమ్మహీపాలుం డబ్బాలికతో ని ట్లనియె నేటివర్తమానంబు వీణె
యలందు నిదియె యుత్తమం బగుట చిత్తంబున నిడి యేను మొదల నుండి
యు దీనిపరిచయంబునం దగిలియుండుటం జేసి యిప్పటిదాఁక నెప్పుడు నధికం
బునకు బుద్ధి పాఱదు గాని యిప్పుడు భవదీయగానంబు వినంగ మంద్రమధ్య
మతారస్వరవిలాసవిశేషంబుల కిదియ కడకత్య్ర మనియు నివ్వీణియపలుకులు
సమగ్రంబులు గా వనియును నామనంబునకు సరిదాఁకి యున్నయది యని య
భినవకౌముదిం జూచి దీనికంఠస్వరంబునకుఁ దగినవీణియ యెక్కడ నేనియుం
గలదొకొ యనిన విని యాభామిని యోభూవర దేవరకు గానప్రసంగంబున
ము న్నేను విన్నపంబుచేసితి మదీయం బైనయీవల్లకి యెల్లవీణియలకు నెక్కు
డని తొల్లి తుంబురుండు మెచ్చి ధరియించియుండుఁ దనకుం బ్రియశిష్యురాలం
గావున నతండు నాకు నొసంగె నింక నింతకంటె నుత్తమంబు లెక్కడం గలి
గెడు నని పలికి యొక్కింత చింతించి యి ట్లనియె. 198

క. ఆతుంబురుఁ డీసందున, గీతకళ నారదునకుఁ ♦ గీడ్పడియె నసక
భూతలనాయక వింటిని, జేతోగతిఁ దెలియు మేవి♦శేషము గలదో. 199

వ. అనుటయు నమ్మాటవలనఁ గళాపూర్ణుండు మున్ను మధురలాలసకథలలోఁ దనకు వినఁబడిననారదునితుంబురునిజయోద్యోగంబు దలంచుకొని తత్ప్రసంగంబున నిజపూర్వజన్మవృత్తాంతంబు సంస్మృతం బైన నందు మృగేంద్రవాహనామందిరగుప్తం బైనతనవిపంచియునికి చింతించి మదాశయపుత్త్రికంఠస్వరంబునకు నదియె తగినది యని హృదయంబున వితర్కించుచు దానిం బరికించి తెప్పించుట కుద్యోగించి యాచంచలాక్షిం జూచి యింక నొక్కవీణియ యొక్కచోట నున్నయది నీదుపాటకు ననురూపంబు గాఁబోలు నని పలికెఁ దత్పలుకులకు మున్న యభినవకౌముదిం దదీయసఖులు ప్రక్కబరడి యొక్కెడం దోడ్కొని పోయి యేకతంబున నిట్లనిరి. 200

క. అకటకట ముగుద వన్నం, తకుఁ గలవు సపత్నిపాట♦తగులందుఁ గడుం
బ్రకటించుపతికిఁ దోడై, వికసిల్లుచుఁ జెప్పె దెచటి♦వీణెలసుద్దుల్. 201

తే. ఆకెగానంబు నీవీణె ♦ నతికరించు
టాదియందునె యెఱిఁగి చు ♦ మ్మతఁడు నేఁడు
పిలిచి తెప్పించి నిన్నింత♦చులుకఁ జేయు
కొఱకె తప్పదు మామాట ♦ యెఱిఁగికొనుము. 202

ఉ. నేఁడు దలంప నీవరుఁడు ♦ నీభవనంబునఁ బాట వించు ను
న్నాఁడఁట యాకెమీఁదట మ♦నం బిడఁడే నిడుఁ గాక యంతటం
బోఁడిమిఁ బిల్వఁ బంచెఁ దల♦పోయఁగ నింకొకవింత యాకెపి
ల్లాడికరంబు ప్రేలఁ బది♦లంబుగఁ దాల్చినవాఁడు చూడవే. 203

చ. ఎఱుఁగవు గాక యొక్కపు డొ♦కించుక మార్గ్గ మిడ్డఁ గూర్మికిం
గొఱఁతయె యెంతచెప్పినను ♦ గోమలి నేరవ యల్కఁ దెచ్చుకో
నెఱయ నధీనవౌ శెఱఁగి ♦ నేఁ డిదిగో కయికొమ్మి మిక్కిలిన్
నెఱినె యతండు నీవు విన ♦ నేర్చెడి మాపలు కెప్పు డేనియున్. 204

క. పడఁతి యెటులయినఁ బ్రాణముఁ, బిడికిటఁ బట్టుకొని నేఁడు ♦ ప్రియుతోఁ [illegible]
ప్పుడువలెఁ బలుకక యించుక,తడ వుండుము మాకుఁగాను ♦ దాలిమిఁ [illegible]డన్.

తే. మధురలాలసపాటపై ♦ మదిని దనకు
నింతవేడుక గలిగిన ♦ నేకతమున
సతతమును వింటి గాక యి ♦ ట్లతఁడు నిన్ను
నోటఁబఱచుట దగునె నీ ♦ కోర్వఁ దగునె. 206

క. కావున నీయోటమి నీ, కేవెరవునఁ బాయునది య♦ధీశుఁ [illegible]
కావించు కుణము పలుకక, నీ వుండిన నేమెఱుఁగమె ♦ నెయ్యము కొలఁ[illegible].

వ. అని బోధించినఁ దనమనంబున నాయించుఁబోఁడి. 208

క. నానెయ్యపుఁదమిమహిమము, చేనప్పుడు విభుని తెఱఁగు • చింతింపఁగ లేఁ
గాని సఖీజనకథితం, బైనది యింతయు నిజంబ • యారసి చూడన్. 209

క. కావున నేఁ జనువులకుం, బోవుట యిఁక ననుచితంబు • బుద్ధిఁ దలంపం
గా వినువారలు నగరే, తా వలపున విభునికాదవఁ • దలఁపనికాంతన్. 210

వ. అని విచారించుచు వారి కప్పటికిం దగినయుత్తరం బిచ్చి నిశ్చలం బైనధై
ర్యంబున నెప్పటియట్ల ప్రవర్తిల్లుచుండె నంత నాఁటిరేయి భూనాయకుండు
తదీయగృహంబున కరుగునప్పుడు. 211

క. నాయకునిరాకఁ గనుఁగొని, యాయచ్చరపూవుఁబోఁడి • యత్యంతపరి
స్ఫాయద్భక్తి వినీతి వి,ధేయత ఘనసంభ్రమమునఁ • దేటపడంగన్. 212

శా. అత్యంతంబు నలంకరింపనిమనో•జ్ఞాంగంబుతో తేనికిం
బ్రత్యుత్థానము చేసి మానికి బలెం • బాద్యాదిసంపూజనా
కృత్యంబుల్ ఘటియించెఁ గాని సరసో•క్తిస్మేరవీక్షాదిలా
లిత్యం బేమియుఁ జూప దయ్యె రతి కే•ళీరాగరమ్యంబుగన్. 213

క. తలిమముపై నెరసులు గిర,సులు లేకుండంగఁ దుడిచి • సుకిదడినుపుదు
వ్వాలువ పయిఁబఱచి తలగడ,నిలిపె విభునిశయనమునకు • నెలఁతుక యంతన్.

వ. తదనంతరంబ యందు నాత్మేశుండు పవ్వళించియుండ నాచంచలాక్షి చేరువఁ
దా నొక్కపసిండిగద్దియం గూర్చుండి యాకుమడిచి యొసఁగుచుండెఁ దత్ప్రకా
రంబు గనుంగొని యాభూరమణుండు తనమనంబున. 215

సీ. శృంగారగంధి యై • చిఱునవ్వు తెలిడాలు, చెక్కుటద్దములపైఁ • బిక్కటిల్లుఁ
బుష్పబాణోద్ధతిఁ•బుంఖానుపుంఖమై, తోలఁకుచుండుఁ గటా•క్షవిలసనములు
నాకూతగర్భంబు•లగుచుఁ దేనియలుట్టఁ, గలికిపల్కులు ప్ర•వర్తిలుచు నుండు
గుబ్బచన్నులకెలం•కుల నారు ప్రాసిన, యట్లుప్పతిలుఁ బుల•కాంకురములు

తే. వచ్చి యే నిట్లు నిలిచిన • నెచ్చెలువకు
నిప్పు డవి మాని యేమకో • యిట్లు శుష్క
వినయభక్తిపాతివ్రత్య•విహితవిధుల
నన్ను వంచింపుచున్నది • నళినవదన. 216

వ. అని సంశయించి నేఁటిపాట లీపాటలగంధికిం గౌటిల్యకారణంబు గాఁబోలుఁ బరీ
క్షించి చూచెదం గాక యని యాకమలవదన కిట్లనియె. 217

ఆ. నీ విదేమి చెప్పు • నేఁ డోకలాగునఁ, గానుపించుచున్న•దాన వబల
యెపుడు నే నెఱుంగ • నిట్టివి నీయందు, ననుడు మాఱుపలుక • కబల యున్న.

ద్వ్యక్షరికం. నానెమ్మనమును మానీ, మానని మానమున మనను • మన్నన నన్నో
మానిని నీమనమున నను, మానము మానమును మాని • మనమును నెమ్మిన్.

వ. అనుడు నచ్చెలువ సొలయుచు నిట్లనియె. 220

ఉ. పాటల గెల్చినట్టిసతి♦పల్కులు పల్కులు గాక యిట్లు నేఁ
డోటమి నున్నమాపలుకు♦ లోనృప యేటికి నీకు వట్టియీ
మాటల కేమి ప్రౌఢి మది♦ మక్కువ వే ఱొకచోట నుండఁగా
బోటుఁదనాలు చన్నె మిము♦బోంట్లకుఁ దక్కినవారికిన్ వలెన్. 221

ఉ. మాపని యేమి యున్నయది♦ మానక యొక్కపుడీ తెఱంగునన్
మీపొడగాన్న గల్గుటయు♦ మిక్కిలి నబ్బుర మింతనుండి మీ
కీపరిపాటిసేవ రచి♦యించుట కే తగినట్టిదాన నో
భూపవరేణ్య యేను బెఱ♦పోఁడుము లెంతటిదవ్వు మా కిఁకన్. 222

చ. అనయము నట్టిమన్ననలు♦ నాబహుమానము నాప్రియంబు నా
చనువును గల్గి యున్నపుడ♦ చచ్చుట యుక్తము మాకు నట్టిశో
భనగతికిన్ విరోధి యగు♦పాపపుటాయువు దిట్టుకొంటగా
కనియెడి దేమి యున్నది న♦రాధిప నిన్ను గుణైకభూషణున్. 223

క. సంగీతకళలఁ జెలఁగుకు, రంగాక్షి బెడంగులం గ♦రంగుట దప్పో
భంగించి యితరకాంతఁ దొ, డంగుట తప్పో తడంబ♦ఱచి పురుషులకున్. 224

క. నా విని యేయపరాధము, నావలనం గలుగఁ దెలిసి♦ నారీమణి యీ
భావమున నెన్ని యేనియు, భావంబులు ముట్ట దూఱి♦ పలికెదు గినుకన్. 225

చ. పయికొని నన్ను నిట్లు మరు♦బారికి లోనుగఁ జేయఁ బూని యే
నియతియొ వట్టిసందియము♦ నీ కొనరింపఁగఁబోలుఁ గాని య
ట్టియహిత మేను నీకును ఘ♦టింపను మీచరణంబుమీఁది యా
న యనుచు లేచి వచ్చి పతి♦ నాతిపదాబ్జము వట్టెఁ బట్టినన్. 226

ఉ. ముట్టకు చాలుఁజాలుఁ గడు♦ మోహపుదేవులకాళ్లు పట్టుకో
నెట్టును జెల్లుఁ గాక ధర♦ణీశ్వర యేటికి వట్టిదోసముల్
గట్టెదు నాకు నంచు నెడ♦గాఁ జరణంబు దరల్చికొంచుఁ దా
బట్టెఁ దదీయహస్తములు♦ భామిని యేఁపుచు రెండుచేతులన్. 227

ఆ. అతఁడు నోసరోరు♦హాక్షి నీకంటె మో, హంపుదేవు లెవ్వ♦రంచు సతినిఁ
గ్రుచ్చి కౌఁగిలించు♦కొని మెత్తి యక్కునఁ, గదియఁ జేర్చుకొనియె♦ గారవమున.

ఉ. అత్తలిరాకుఁబోఁడి యపు♦డక్షుల నశ్రుకణంబు లొల్కఁ డ
గ్గుత్తికతోడ నీదయకుఁ♦ గూర్మికి లాలనకుం గొఱంత రా
జోత్తమ కల్గునే కలుగ♦ దొక్కపుడున్ మఱి యేమొ నేఁడు నా
చిత్తములోన మాన దొక♦సిగ్గును విన్నఁదనంబుఁ దాపమున్. 229

వ. అనుటయు నమ్మహీకాంతుం డోకాంత నీచింత తెఱం గెఱుంగుదు నేఁటి
దాఁక నెందు నద్వితీయం బనఁ బొగడ్తంగాంచిన నీవిపంచి యితరనారీగానంబు

చేత నవమానితస్వాంతం బగుట యెట్లని వగచుచున్న దానవు దానికంటె న
త్యుత్తమం బైనవిచిత్రవల్లకి యొక్కటి యేను మత్పూర్వజన్మంబున ధరియించి
నది యొక్కచోట నున్నది యని విన్నవాఁడ నది యెటుల నైనను సాధించి తె
చ్చి తద్వాదనాభ్యాసంబుతోడ నైన ని న్నెంతటివారికిని మీఱ శక్యంబుగాని
గానవిద్యనుద్యోతించునట్లు చేసెద నమ్ము మనియె నవ్వనితయు నతండు పూర్వ
జన్మంబున మణికంధరుం డనుగంధర్వకుమారుం డగుటఁ దాను నెఱింగినది గా
వున నతనికి నట్టివీణె గలుగుట సంభవించున యని మనంబునకు సరిపుచ్చుకొని
సంతసిల్లెఁ గళాపూర్ణుండు నవ్విధంబున నవ్వనిత డెందంబుకందు వాపి సాంద్రా
నందంబున నభిమతక్రీడల రమించె మఱునాఁ డచ్చెలువ నెచ్చెలులముచ్చటలవ
లనఁ గర్ణాకర్ణిక నవ్వార్త మధురలాలసచెలికత్తెలు విని యన్నెలఁత కెఱుంగిం
చిన నయ్యంగన తనమనంబున. 230

క. గానాదికళల కొదవలు, దాన తగం దీర్చి పతి ము♦దం బొనరింపం
గా నునికి కెనయె పతి దమ, గానాదుల మెచ్చఁజేయు♦కాంతలబ్రదుకుల్. 231

ఆ. నాకుఁ దేఁ దలంచు♦లోకోత్తరపువీణెఁ, దనకు నొసఁగఁ జేసి♦కొనియె నార
వరునిప్రేమ నడుమఁ ♦ దెరవాటు గొట్టె ని, ట్లుండ వలదె జగతి ♦ నువిద యైన.

చ. అని తలపోయుచుఁ జలరు♦హానన దాన నొకింత వింతరీ
తిని గనుపట్టఁ గన్గొని ర♦తిక్రియవేళఁ దదీయచింతమా
న్చి నతఁడు కాళ్లమీఁదఁ బడి ♦ శీఘ్రమె తత్పదభూష లప్పది
గ్గజపతిదారమౌళిమణి♦సంతతిఁ జేయఁ గృతప్రతిజ్ఞుఁ డై. 233

తే. ఈగతిం దనకాంతల ♦ కిరువురకును, దా నొడంబడినట్టియ♦ర్థములు రెండు
తలఁపులోపలనుండఁ ద♦త్సాధనార్థ, మొక్కవేళ నృపాలుఁ డి♦ట్లూహఁ జేసె.

సీ. అభినవకౌముది ♦ కావీణె యున్నచో, టెఱిఁగించి పొ మ్మన్న ♦ నిపుడ పోయి
తెచ్చుకోనోపుఁ దా ♦ దివ్యకామిని గాన, నైన నా కనుచితం ♦ బట్ల పనుప
దాన మత్సామర్థ్య♦హీనత దోఁచుఁ గా, వున నట్టుగా దేను ♦ జనులఁ దగిన
వారిఁ బంచినవిఘ్న♦కారు లెవ్వరు గల, రో మాన్చుకొన సమ♦ర్థులుగ వలయు

తే. నింక నటు గాక తద్దేశ ♦ మేలుదొరకుఁ
జెప్పి పంపిన నతఁడ యా♦శించునేమొ
యిన్నియును మాని యేనె దం♦డెత్తి చనిన
నదియుఁ దన్మార్గరిపులసం♦పదలు చేరు. 235

వ. ఇంక మధురలాలస కొడంబడినయందియలు సాధింప దిగ్విజయంబునందుఁ గాని
శక్యంబుగా దని తోఁచుచున్నయది యని విచారించి యూహాపోహార్థంబున
సకలనిజకార్యభారధౌరేయు సత్వదాత్మనామధేయుం బిలుపించి. 236

క. లోనికి నవు డెవ్వారిని, రానీకుండంగ ద్వార♦రక్షకుల నిడి ధా
   త్రీనాథుండే మంత్రవి, ధానోచితభవనమున స♦తంసను దానున్. 23

తే. ఏగి తనతలంపు ప్రకార♦ మెల్లఁ జెప్ప
   నధిప సరిదాఁకెఁ గద నేఁటి♦యత్న మెల్ల
   నాఁడు మధురలాలసలక్ష♦ణములు చూచి
   యే వినినమాట కని ప్రీతి♦ నెసఁగె నతఁడు. 23

తే. అనుడు నతఁ డట్ల యవు నని♦ యవుడు నగుచు
   నింక దీనికిఁ గర్తవ్య♦ మెద్ది మనకుఁ
   బదియుఁ బదియునుగా నీతి♦పదవి నరసి
   తెలియఁ దగు నని యిట్లని♦ పలికె మఱియు. 23

ఆ. అనఘ శ్రుతిచతుష్ట♦ యైకాదిగమ్యమై, నిపుణమ [illegible] మగుచుఁ
   గడు నపూర్వఫలము♦ గావించుమంత్రంబు, యజ్ఞశీలుఁ [illegible]. 24

క. నాకుం జూడఁగ నీతిక, ళాకలనము లల్పశౌర్య♦ [illegible]
   కేకార్యమునకు వచ్చుజ,యైక పదము శౌర్యబలము♦ [illegible]. 24

తే. ఎచట నెవు డెద్ది చేఁబూని♦ యెట్టి నాని
   ప్రబలశౌర్యంబు దాఁకి ప♦రాక్రమించు
   నదియె పోరికిఁ దగుదేశ♦ మదియె సమయ
   మదియె కైదువు శక్తుండు♦ నతఁడె గెలువ. 24

ఉ. ఆల మొనర్పఁ బూనురిపు♦నగ్రమునం గనుఁగొన్న [illegible]
   భీలపుఁదేజ మప్పు డటు♦ బిట్టుదయించును శౌర్యశాలికిన్
   జ్వాలలు మున్ను గూర్చుకొని♦వచ్చి దహించున [illegible]
   త్కాలికహేతిసంపదలఁ♦ గాక [illegible]. 24

ఉ. ఏనుఁగు శైలతుల్యత వ♦హించియు మందగతిత్వదో[illegible]
   బూనుట వధ్యభావమును♦ బొందెఁ దనుస్థితి [illegible]
   చానన మెంతయుఁ గ్ సరభ♦సాతిశయోత్పతనప్రభ[illegible]
   బూనుట ఘాతుకత్వమును♦ బొందె జయంబులు శౌర్య[illegible]. 24

క. సకలకళానిపుణులు నే, వకులై కొలువంగఁ బ్రతా♦[illegible]
   చుకొనుం గావునఁ బోలవు, సకలకళలు నొకప్రతా♦[illegible]. 24

చ. ఇనుఁ డొకచో నొకింత యుద♦యించినమాత్రన విచ్చిపో[illegible]
   చ్చినపెనుచీఁకటుల్ నిరవ♦శేషముగా నవి యట్ల విచ్చిపో
   వనయము శీతధామునిక♦ళౌఘమ్మృజావిధి నైన నీనిచే
   తన కనరాదె యెరికిఁ బ్ర♦తాపకళాగుణతారతమ్యముల్. 24

చ. ఒకఁ డొకకేల నొంచె నధి♦కోన్నతిఁ బేర్చినమేరుశైలనా
యకుఁ బెఱవేల్పు లందఱుఁ జి♦రాశ్రయణంబున వంపలే రొకిం
చుకయును బుద్ధిలో నరసి ♦ చూడ జగంబుల నుగ్రుఁ డక్షప్రసి
ద్ధికి బుధులం బ్రసిద్ధికిని ♦ దెల్లము గానివి సూ ఫలస్థితుల్. 247

మ. ఇది యత్యంతము దుష్కరంబు సుకరం♦బీకార్యమున్ భేదచిం
త దగుం గొంచెపుఁగార్యకర్తయెడ న♦త్యంతప్రతాపాఢ్యునం
దది యెంతే విఫలంబు దారువులశు♦ష్కాశుష్కతాభేద ము
ద్యదతిస్ఫూర్జితదావపావకునెడన్ ♦ వ్యర్థంబు గాదే కడున్. 248

క. కావున శూరుం డుత్సా, హావేశం బైనయపుడె ♦ యహితులమీఁదన్
వేవేగ దరిఁపు గదలం, గావలయుం గదల నిపుడు ♦ కాలోచితమున్. 249

చ. అన విని సత్వదాత్ముఁడు ధ♦రాధిపుతో వినయంబు మీఱని
ట్లను మనుజేంద్ర నీవు గను♦నట్ల నయస్థితి నేను గాన నే
ర్తునె యయినన్ మనంబునకుఁ ♦ దోఁచినలాగున విన్నవింతు నీ
యనుమతిఁజేసి నిర్భయత ♦ నాప్తుల కిచ్చుక మాడ వచ్చునే. 250

ఆ. ధరణినాథ కడుఁ బ్ర♦తాపోజ్జ్వలం బైన, నీదుభావమునకు ♦ నాదుమృదున
యోక్తియొకటఁగొంత♦యొప్పైనఁ గైకొమ్ము, జ్వలితఖడ్గమునకు♦జలముపోలె.

ఆ. నృపతి నీతిపథము ♦ నీరీఁదువాఁడు తె, ప్పను గదాకులుండు ♦ పథ్యవిధిని
విడిచియును నెకొక్క♦యెడ జయించుట గల, దైన నిందఁజెందు♦నజయమైన.

క. నీతిపథంబున నడుచు మ, హీతలనాయకున కొక్క♦యెగ్గొదవినఁ దా
రాతని నిట్టట్టనరు వి, ధాతం దిట్టుదురు గాని ♦ ధరణిన్ లోకుల్. 253

తే. ఎందు నీతివిహీనుని ♦ జెందునట్టి
సిరిని దిట్టుదు రెట్లు దాఁ ♦ జేరె నతని
ననుచు భూజను లందఱు ♦ నినుముఁ గూడి
యున్నయగ్నికిఁ బెట్టు రా♦కుండు నెట్లు. 254

ఉ. ఏయెడ నెంతయున్ వినుతి ♦ కెక్కినయట్టిబలంబునం దనూ
ఛ్రాయము పెర్మిచేతఁ దముఁ ♦ జాలఁగ మించినసామజంబులన్
ధీయుత యడ్డకట్టుకొని ♦ తెచ్చి నరుల్ దమ కెక్కిరింతలం
జేయుట నీతివైభవవి♦శేషము గాదె తలంచి చూడఁగన్. 255

ఉ. ఇమ్మెయి నాచరింపఁదగు ♦ నీపని యీపని యిట్లొనర్ప సా
ధ్య మ్మగు నన్నయుక్తియొక♦దా భువి నీతి యనంగఁ దద్వివే
కమ్ము మహాబలాఢ్యునకుఁ ♦ గానఁగరాదు పురత్రయీజయా
ర్థమ్ము నగంబు చాపముగఁ ♦ దాల్చినరుద్రుఁడె సాక్షి దీనికిన్. 256

ఆ. వింటఁ దొడిగి యేయ ♦ వెసఁ జను నెంతద, వ్వంతదవ్వు చనునె ♦ యంపకోల

దేవుఁడై నరిత్త♦చేనైన నటు గాన, బలిమికంటె ♦ నీతిబలిమి లెస్స. 257

ఆ. వినునృపాల సంధి♦విగ్రహంబులు యాన, మాసనంబు ద్వైధ♦మాశ్రయ [illegible]
దనర షడ్గుణములు ♦ దగువేళ సలుప మే, లొసఁగు ననమయప్ర♦యుక్తిఁ [illegible]

ఆ. ధరణి సామభేద♦దానదండము లన
నాల్గుపాయము లని ♦ నామములును
లక్షణములు చెప్ప ♦ దక్షు లిందఱు ప్రయో
గాప్రయోగవిధులు ♦ గలుగుటరుదు. 259

ఆ. గోరఁబోవుపనికి♦ గొడ్డలియును దాన, సలుపుపనికిఁ గోరు♦బలె నృపాల
గురులఘువ్యవస్థ ♦ యరయ నీచతురుపా, యప్రయోగకరణ♦మనుచితంబు. 260

సీ. సరిగాఁగఁ బదవులొం♦డొరులకు నడవఁగా, సమవిపక్షునియందు ♦ సామవిధియు
మూలబలంబు పెం♦పున దుర్జయుం డయి, పేర్చు శాత్రవునందు ♦ భేదవిధియు
నెందును సంధిని ♦ హితులబలంగంబు, చే నొప్పు రిపునందు ♦ దానవిధియు
సాధునిశ్చితపరా♦జయుఁడై విహీనబ, లుండైనయరియందు ♦ దండవిధియు

తే. సలుపవలయు ధరాతలే♦శ్వరవరేణ్య
బుద్ధియందు క్షయస్థాన♦వృద్ధు లన్మత్రి
వర్గము నెఱింగి పంచాంగ♦వర్తనములఁ
దెలిసి శక్తిత్రయంబున ♦ వెలయవలయు. 261

సీ. మంత్రగోపనము నే♦మఱుటయు దీర్ఘచిం, తయు నిరర్థకపుఁజిం♦తయుఁ బ్రమాద
విరహితత్వము బుధా♦విజ్ఞానము శుభాప్ర, యోగంబు విషయాను♦రాగ [illegible]
ననృతంబు నాలస్య♦మును నాస్తికత్వంబు, నర్థంబులందు న♦సస్థమతియు
దీర్ఘసూత్రత్వంబు ♦ దీర్ఘరోషంబు ని, ర్ణీతకార్యము లాచ♦రింపమియును

ఆ. భూమిపతికి దోష♦ములు నివి పదునాల్గు, వీనిఁ దెలిసి నెఱయ ♦ విడువవలయుఁ
గామరోషజంబులై మీఱినట్టి స, ప్తవ్యసనములందుఁ ♦ దగుల వలదు. 262

క. కొలిచినవారలజీతం, బులు వేళలు దప్పకుండఁ ♦ బూర్ణముగా నీ
వలయును వారల ప్రేమము, బలము నృపాలునకు నెల్ల♦పట్లను మిగుల.న. 263

క. ఏయేకట్టడ లెవ్వరి, కాయాకట్టడలు దప్ప ♦ కధిపతి ప్రజలన్
నాయమునఁ బ్రోవవలయుఁ గృ, పాయుతుఁడై తస్కరాది♦బాధ [illegible]

క. దండార్హుల దండింపమి, దండానర్హు లగువారి ♦ దండించుట యీ
రెండు నకీర్తిదములు భూ, మండలనాయకుల నిరయ♦మగ్నులఁ జేయు.న .265

క. ఇవి యన్నియు నిపుడు ప్రసం, గవశంబునఁ జెప్పఁబడియెఁ ♦ గాని సకల[illegible]
తివిదుఁడ వీ వలఘువిధ, ప్రవర్తనము నీక కలదు ♦ పార్థివముఖ్యా. 266

ఆ. సకలదిగ్జయంబు ♦ సలిపినయట్టిమ, దాశయునిజయించి♦నవుడె సిద్ధ
మెల్లదిశల నీదు♦కిల్లాకు సాగుట, యైన నృపులశాంతి ♦ యస్థిరంబు. 267

వ. కావున నీవును జని యీనడుమ నంకురితదర్పు లగుచు నెదుర్పడం గడంగుగ డుసుదొర లెక్కడెక్కడం గలరో వారి నుక్కడంచి దిక్కుల నప్రతిహతంబు లుగా భవత్ప్రతాపంబు నెఱపుట దగినకార్యంబు దేవరయానతిచ్చినట్ల తదుచిత సమయం బిదియ యెట్లంటేని నీవు మధురలాలసకు సకలదిగ్దేశాధీశశుద్ధాంత కామినీమాళిమాణిక్యనిర్మితనూపురసమర్పణంబు శీఘ్రంబు సేయుటకుఁ బ్రతిన వట్టుట చెప్పుచున్నవాఁడవు తాదృశమంజీరధారణకారణం బైనయానారీమణి యదృష్టంబు శీఘ్రభావిఫలం బగుచు నిన్ను నట్టిప్రతినవట్టించెఁ దప్పదు దానన చేసి జయంబు నవశ్యలభ్యంబ యభినవకౌముదీప్రయోజనంబును దదానుషంగి కఫలం బగుచు సిద్ధించుట చెప్పవలద కావున నీతిచాతురీపూర్వకంబు దండ యాత్రసలుపు మని యిట్లనియె. 268

చ. బలములు గొంత శాత్రవుని • బల్మి నడంగినపిమ్మటన్ ధనం
బులపస దండు వెచ్చములఁ • బొల్పఱి పోయినయట్టిపిమ్మటన్
గెలిచినగెల్పు గెల్పె యగు • నీసతిభాగ్యము సార్థమే యగున్
బలధనహాని యింత కడుఁ • బాటిల కుండును నీతిమైఁ జనన్. 269

శా. ఓరాజేంద్ర ప్రదక్షిణక్రమముగా • యుక్తంబు దిగ్జైత్రయా
త్రారంభం బటుగాన గెల్వు మును ప్రా • చ్యావాచ్యపాశ్చాత్యులన్
నీరాష్ట్రంబున కెగ్గొనర్చుటకుఁ బా • ర్ష్ణిగ్రాహుఁ డివ్వేళకున్
సారోదగ్రుఁడు మాగధుం డిపుడు త • త్సంధాన మర్హం బగున్. 270

వ. అని విన్నవించి. 271

శా. సారప్రస్ఫురితాంగపంచకలస • త్సంధ్యాదిషాడ్గుణ్యని
స్తారోద్యత్సచివైకమత్యకృతమం • త్రప్రక్రియానిర్ణరో
ధారారూఢితశక్తియుగ్మభృతరా • జ్యశ్రీపరిభ్రాజితా
చారుస్ఫూర్తికళావిరాజిత సమ • స్తక్షోణిభృత్పూజితా. 272

క. బంధురభేరీభూరిధ, ణంధణరవచలితవలయ • నగధాతురజో
బంధుత్వప్రత్యుద్గమ, సంధుక్షితదోఃప్రతాప • శౌర్యకలాపా. 273

మాలిని. గురుతరజయధాటీ • ఘోటకస్తోమచంచ
త్ఖురపుటదళితక్ష్మా • ధూళిధూమ్యాఘలాయ
త్పరనృపమశకౌఘా • ధర్మవిధ్వంసితాఘా
నరవినుతచరిత్రా • నారభూపాలపౌత్రా. 274

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళియమరనార్యత నూభవసౌజన్యజేయసూరయనామధేయప్రణీతం బైనకళాపూర్ణోదయం బను మహాకావ్యంబునందు సప్తమాశ్వాసము.



శ్రీరస్తు.

ఓం నమః కామేశ్వర్యై.

కళాపూర్ణోదయము.



అష్టమాశ్వాసము.



క. శ్రీలోకీర్తిసతీసమ
లాలనఖేలనగుణాచలద్దాక్షిణ్యా
శీలితపుణ్యజయత్కా
ర వాలా నంద్యాలకృష్ణవసుధాపాలా.

ఆ. అవధరింపు మమ్మహామాత్యవరునీతి, సరణి విని [illegible] సంతసిల్లి
యిద్ధతేజుఁ డానరేంద్రుఁ డిప్పటికిని, మగధరా[illegible] [illegible]చూనుచు.

ఉ. ఆనరపాలుపాలికి షడంతరరాతిజయంబుకల్మియుఁ
మానగుణంబు నాప్తతయు మాటలనేరుపు ధైర్యముం బనా
స్థానజనానురంజనసుదక్షతయుం వినయోద్ధతిసల్లా
నూనవివేకముం గలనయోన్నతు సంపెను రాయబారిగాన్.

సీ. ఆరాయబారియు నగ్రసంప్రేషిత, జనులచే మగధేశ్వ[illegible]
తప్రధానాదులఁ దగుసామదానవి, వర్తనంబున నిజ[illegible]
యతిగౌరవప్రవేశితుఁడై సభాస్థలిఁ, దద్విభుఁ బ్రజ్ఞోచితంబు గాఁగ
దేశకాలాదివార్తాశంసనముఁ బ్రజే, శ్వరుమహిమత్వముఁ [illegible]

తే. దాన నెదిరికి మానంబు దఱుగకుండఁ, గడును [illegible]
మఱియుఁ గలనీతిపటిమనాత్మప్రభునకు, సతనికిని దాను [illegible]

చ. అనుపమనీతి శౌర్యనిధి యంగమహీరమణుండు [illegible]
ర్తనమునఁ జాల యంత్రధనధాన్యబలప్రముఖంబులం[illegible]
దును గొదలేక యుండఁ గడిదుర్గములుం దనరాజధానియుం
ఘనపరిరక్షణక్రియఁ దనర్పఁగఁ జేసె దృఢప్రయత్నుఁడై.

క. తనబలనాథుల కందఱు, కును జెప్పించెను గరంబు ♦ కోర్కిఁ బ్రయాణం
బును వారలు నుత్సాహము, దనరఁగ జాటించి రపుడు ♦ తమపాళెములన్. 6

ఉ. అంబుజమిత్రుఁ డంత నప♦రాంబుధిఁ జేరఁగఁ బోయె నాత్మబిం
బం బపు డంతకంతకుఁ గ్ర♦మప్రభవన్నికటత్వతారత
మ్యంబున సంక్రమించుతదు♦దంచితవిద్రుమరాగవీచిశై
త్యంబులఁబోలె రక్తిమము ♦ తద్దయుఁ బూనఁగ వేఁడి మానఁగన్. 7

ఉ. కాలకృషీవలుండు గడఁ♦కం బరిణత్యరుణాతపచ్ఛటా
శాలిచయంబు గోసి పెలు♦చం బన మోయుచు నున్నవాఁడు గాఁ
బోలును గుప్పగా నన న♦భోమణిమండల మంతకంతకుం
జాల విశాల మై చరమ♦శైలముచేర్పున నొప్పెఁ జూడ్కికిన్. 8

ఉ. కాలకలాపుఁ డింతయును ♦ గాంచనరేణువు ప్రత్యగాశనాఁ
గ్రాలెడుక్రోవిఁ గూర్చి కరఁ♦గంగఁ బ్రవర్ధన మొందుజాళువా
మేలిమిపూదె నాఁ బొలుపు ♦ మీఱె నినుం డది గాఁక యార్పఁగీ
లాలనిమజ్జితం బయిన♦లాగునఁ గ్రుంకెను బశ్చిమాంబుధిన్. 9

చ. వడిఁ దనుఁ బాఱఁగాఁ దఱుము ♦ వాసరకర్షకుచేతిభానుఁ డన్
బెడిదపుదుండు మూర్చి కడుఁ ♦ బేర్చుచు రోదసిపేరిపంటచే
నుడుగకఁ జొచ్చురే యనువ♦నోద్ధతహస్తిమొగంబునందు నొ
ప్పెడుఘనబిందుబృంద మనఁ ♦ బెంపెసఁగెం గడసంజ చూడ్కికిన్. 10

ఉ. కేశవుఁ డవ్విరాట్తనువు ♦ కృష్ణసమాఖ్య వహింపఁ జేసెనో
యీశుఁడు మూర్తు లెన్మిదియు ♦ నేనికతోలునఁ గప్పెనో సమ
స్తాశలు గూడి వృత్రదను♦జాధిపభూమికిఁ దాల్చెనో యనం
బేశలతం దమఃపటలి ♦ పేర్చి సమస్తము గప్పె నంతటన్. 11

తే. నింగి యనియెడిప్రత్తిచే♦నికిని రక్త
బలియిడి రనంగ నెఱసంజ ♦ తొలుత నమరఁ
దఱుచుగాఁ దాన విఱిసిన ♦ మెఱుఁగుప్రత్తి
విల్లు నాఁ జుక్క లెంతయు ♦ నుల్లసిల్లె. 12

చ. అరయఁగ నూర్ధ్వలోకము ప్ర♦భైకమయం బయి సంశయంబుగా
నరుదుగ నెంతయుం బ్రకట♦మై యదిగో గగనంపుఁబ్రాఁతచ
ప్పరముసుపీవ్రజంబున వి♦భాసిలుచున్నది యంచుఁ జూపఱుల్
గరము కుతూహలంబుమెయిఁ ♦ గన్గొనఁగాఁ దనరారెఁ దారకల్. 13

తే. అంత నమరాధినాథుగృ♦హాంగణమునఁ
జాల గందంపుఁగలయంపిఁ ♦ జల్లి రనఁగఁ

దూర్పు దెలు పయ్యె నంత నం♦దును దదీయ
గజము నిలిపిరో యన సుధా♦కరుఁడు దోఁచె. 14

తే. కాల మనుకువిందుఁడు చంద్రి♦కాపటంబు
నేయఁ బన్ని నమగ్గమొ♦కో యనంగ
నవమయూఖాళి గొనసాఁగి ♦ మిగుల నొప్పె
విధుఁ డమరె వానిగృహాభిత్తి♦వివర మనఁగ. 15

ఆ. వెల్లమడుఁగుఁగోక ♦ విచ్చినరీతిఁ బా, లారఁబోసినట్టి♦యందముగను
బిండిఁ జల్లినట్లు ♦ పండువెన్నెలలు గా,యంగఁదొడఁగెఁ ♦ జెలువ మమర నంత.

మ. కలయన్ లోకములందుఁ బర్వినతమః♦కాలుష్యముం జంద్రికా
ఖ్యాలసత్సత్త్వగుణప్రకర్షమునఁ బ్ర♦క్షాళించుచుం దద్దయుం
బాలు పొందెన్ ద్విజరాజమండలము పెం♦పుల్ మీఱ నొక్కొక్కచో
జలదం బుండెను మీఁదమీఁద భవదో♦షప్రక్రియం బర్వఁగన్. 17

ఉ. ఇట్టిటు యామినీరమణుఁ ♦ డేచఁగ నెప్పటిలీలఁ జాలఁ జూ
పట్టమిఁ జూచి శ్రీనెలవు ♦ పద్మినిఁ గైకొన కప్పు డక్కటా
గట్టిగఁ దత్ప్రియాళితతి ♦ కైరవిణిన్ వెసఁ జేరె రాజు చే
పట్టినవారు దేవు లను♦పల్కు యథార్థము చర్చ సేయఁగన్. 18

సీ. కొనుఁడి వేవిరులన్నఁ♦గొనవేలనినుఁజూడ, మరుఁడురువ్వెడువిరు♦ల్వీరివియనుచు
నీవట్టిమాటల ♦ కా వచ్చు టన్న న, ట్లేమ రా మిది వెల ♦ యింద మనుచు
నిపుడు మీయిష్టంబు♦లిం దెవ్వి యనిన నా, కవ్విడాఁచినగుచ్ఛ♦కము లెయనుచు
నివి చెల్ల కవి యమ్మె♦డివిచాలుఁదలుఁడన్న, నెఱుఁగుదుమిపుడంట♦ మేమనుచు

తే. బైటివాని నొల్లక తడి♦పానడలను, బాదివిపెట్టినయవి దివఁ ♦ బోవునట్టి
యువజనులదంటమాటల ♦ కొప్పి నగుచుఁ, బువ్వులావిక లమ్మిరి♦పువ్వు లపుడు.

వ. అట్టిసమయంబునఁ బట్టణంబునం గలదండనాయకు లందఱుం దమయేలికజయప్రయాణంబునకుం దగినసన్నాహంబున నాయత్తపడుచుండిరి కళాపూర్ణుండు నభినవకౌముదిమందిరంబున కరిగి యయ్యిగురుఁబోఁడితోడ నోకకమలవదన నీకు నొడఁబడినవీణియసాధించుటకు దిగ్విజయం బొనర్చునంతవలసె నేఁటివేకువఁ దత్ప్రయాణం బని యెఱింగించి మధురలాలసపాలికిం జని యాకంజవదనతో ని ట్లనియె. 20

క. నీనూపురంబుమణులకు, నై నిఖిలదిగంతవిజయ♦యాత్ర యొనర్పం
గా నెల్లి మంచిదివసం, బోనెలఁతుక యనుచుఁ జెప్పి ♦ యొగి నలిగించన్. 21

చ. తమతమయంగనల్ కరము ♦ తత్పరతన్ బిగియించుకౌఁగిళుల్
గమనపువేడ్క నించుకయుఁ ♦ గైకొన కెప్పుడు తెల్లవాఱు నన్

తమకము మానసంబులను ♦ దాల్చుచు మాటికి నెల్లవారు సం
భ్రమమునఁ దూర్పు చూడఁ గడు ♦ భాసిలె నాఁటిత్రియామ మిక్కిలిన్. 22

సీ. సమకాంతిఁ జదలఁదోఁ♦చనిసీలి గవిసిన,సిడిమ్రాఁకు తుద నడ్డ♦పడఁగ విధుఁడు
వలసినప్పుడు దాని ♦ వ్రాల్చుటకై కట్టి, నట్టిప్రగ్గములు దీ♦ర్ఘాంశులతలు
రతిరాజు సిరిహెచ్చ ♦ రజనికాళికి నిడి, యాడుకోకిల భటుఁ ♦ డంకశోభ
యతనిమీఁద వసంత ♦ మాడుకప్రపుధూళి, చంద్రిక విరులు న♦క్షత్రసమితి
తే. యారజనికాళి యొండేని ♦ నరుగఁ దలఁచు
చెఱఁగి వ్రాల్పించుచున్నవాఁ ♦ డేమొ యిప్పు
డతఁడు తల నిడుకొమ్ము నా ♦ నంతకంత
గోరి చంద్రుఁడు పడమట ♦ వ్రాలఁ జొచ్చె. 23

తే. కోడి తపతప ఱెక్కలు ♦ గొట్టుకొనుచుఁ
గూయుక్రమ మొప్పు మీఱె వే♦కువ యనియెడు
కనమ గట్టి వధూమాన♦ధనము దోఁచు
ననమశరుఁడు తప్పటఁ గొట్టి ♦ యార్చె ననఁగ. 24

ఉ. పారదబద్ధసద్ఘుటిక♦పాకపరీక్షఁగొనంగఁ జంద్రికా
క్షీరమునంచునర్క సమయ♦సిద్ధుఁడు పెట్టె ననంగఁ జాల నొ
ప్పారెను వేగుచుక్క యది ♦ యంటినచోటు సువర్ణ మయ్యెనో
నా రమణీయ మైనయరు♦ణద్యుతి తద్దయుఁ దూర్పు శోభిలెన్. 25

చ. హిమకరుఁ డప్పు డొప్పెఁ బ్రణ♦యించి తుషావృతి నిడ్డ గార్హప
త్యముక్రియ దక్షిణాగ్నిగతిఁ ♦ దాల్చె నగస్త్యుఁ డనూరుదీప్తిసాం
పమరె సముల్లసద్ద్యుతియు♦తాహవనీయము నా నొకొక్కచో
నుముకలబూది చిందినద♦యో యనఁ జిల్లరచుక్క లుండఁగన్. 26

వ. అంత. 27

సీ. సమయవ్యతిక్రమ♦శంకాససంరంభ, జాగ్రదుద్ధితసర్వ♦జనచయంబు
రథ్యకేతనముఖ్య♦రణకార్యఘటనాది, సంభ్రమాకులసూత♦సంచయంబు
ఘంటాకుథాప్రము♦ఖద్విపసన్నాహ, భూరితరత్వరా♦ధోరణంబు
పల్యయనఖలీన♦బంధాదిసైంధవ, కల్పనాలోలాశ్వి♦కవ్రజంబు
తే. తత్రదధ్యుపదంశాది♦విక్రయకర, భామినీహూతివాచాట♦భటకదంబ
సమవలంబితభోజన♦చాపలంబు, నగుచు నవ్వేళఁ దనరె న♦న్నగర మంత. 28

సీ. పొందుగా నందళం♦బులు పల్లకీలు ద, క్షుత నాయితము సేయు♦శైబికులును
దగువాహనముల నం♦తఃపురకాంతల, నిడి దిద్దువైపించు♦హెగ్గడులును
ద్రోవఁ బౌఁజులఁబెట్టి♦దొలుతగాఁ దమతమ, మొనలగల్పుచుఁ జ♦మూపతులును
నుష్ట్రవామీశక♦టోక్షాదివాహిత, భర్మపేటికు లగు♦భారికులును

ఆ. గగము సంభ్రమింప ♦ ఘనతరమైనతత్కాలకలంబు లపుడు ♦ పొలుపు మీఱెఁ
గైరవప్రియోద ♦ యారంభఘూర్ణమా, నార్ణవారవంబు ♦ ననుకరించి. 29

సీ. ప్రస్థానసముచిత ♦ బ్రహ్మమంత్రములభూ, గీర్వాణపంక్తు లా ♦ శీర్వదింప
జయజయదేవ యన్ ♦ శబ్దజృంభణముతో, బిరుదావళులు వంది ♦ వరులు చదువ
వేత్రహస్తులు పెల్లు ♦ వివరించి చూప సా, మంతభూనాథు లం ♦ తంత ప్రొక్కఁ
బట్టపేనుఁగుపైఁడి ♦ పల్లకి తేజీని, దగ నాయితము సేసి ♦ దండ పెట్ట

తే. జైత్రభేరీధణంధణ ♦ శబ్దమహిమ, గరము ఘూర్ణిల్లె దిక్కులు ♦ గ్రక్కదలఁగ
లలితగుణయుక్తమగుశుభ ♦ లగ్నవేళఁ, దనదుభవనంబు వెడలెభూ ♦ తలవిభుండు.

క. ఇత్తెఱఁగున వెడలి యతం, డుత్తమకరి నెక్కి దిగ్జ ♦ యోత్సాహవిలా
సోత్తంభనకాహళికా, తుత్తుంభధ్వనులు వారి ♦ ధులఁ గలఁగింపన్. 31

చ. గురుతరకేతుధూతఘన ♦ కూటములైనమహారథంబులుం
జలదవనీధరేంద్రముల ♦ చాడ్పున నొప్పెడుసింధురంబులున్
మరుదవమాననాచతుర ♦ మస్ఫుటవేగములైనవాజులున్
వరభటసంచయంబు గొలు ♦ వన్ వెడలెం బుర మాతఁ డంతటన్. 32

వ. అప్పుడు. 33

సీ. మిళితభూగగనాంత ♦ ములసందు విచ్చినఁ, గాన్పించుబ్రహ్మాండ ♦ కాంతి యనఁగ
దిశ లెన్నుచిదిపూర్వ ♦ దిశ యని బ్రహ్మ ని, ల్పినయట్టిమొదలిటె ♦ లెక్క యనఁగ
నుదయాచలాధీశు ♦ నుత్తమాంగంబున, భాసిల్లుహొంబట్టు ♦ పాగ యనఁగ
గగనాఖ్యపనసవృ ♦ క్షప్రకాండోపరి, భ్రాజితం బగుపక్వ ♦ ఫల మనంగఁ

తే. దారకాభర్త చంద్రికా ♦ క్షీరభోజ
నాంతమునఁ బూర్వసంధ్య య ♦ న్కాంత వెలిచి
లీలఁ జేర్చినపసిఁడిప ♦ ళ్లెర మనంగఁ
దరణి విశ్వంబు గాన్పించె ♦ వరుసతోడ. 34

వ. ఇవ్విధంబున సూర్యోదయంబున సకలజనమనోరంజకం బగుచు నొప్పుచున్నంత.

చ. ధళధళనాయుధద్యుతివి ♦ తానము గ్రమ్మఁగఁ జాల నొప్పుచున్
వెలువడుసేనలుం బురము ♦ వీథులు సన్మణిసౌధకోటితోఁ
బొలుపెసఁగెన్ దినేశరుచి ♦ పూగదగద్ధగితాంబుసారిణీ
విలసితపుష్పితోపవన ♦ వీథులుపోలె సురాళిచూడ్కికిన్. 36

క. అంతటఁ బ్రాకారద్వా, రాంతము సమ్మర్ద మెసఁగ ♦ నత్యంతాయు
ష్మంతులము గదా యనుచును, సంతసమునఁ గడచిపోవు ♦ జను లాడికొనన్. 37

వ. ఇవ్విధంబునం గ్రముకకంఠోత్తరపురద్వారంబు నిర్గమించి తద్బలంబులు నడుచు
నప్పుడు. 38

తే. ఎంతదవ్వులవస్తువు ♦ నెదుటఁ గాన, నైరి ప్రథమనిమేషంబు ♦ నందుఁ దక్క

దాని నంతన కడచుర♦ధ్వజంబు, వేగమునఁజేసి రథికులు ♦ వెఱఁగుపడుచు. 39

క. తురగప్రచారమును గుం, జరమదముఁ బరస్పరాతి♦శయచాపగుణ
స్ఫురణము నొదవ నపంకము, నరజస్కము నగుచు మార్గ♦మవు డింపొసఁగెన్.

సీ. జల్లులతోడి పె♦న్బల్లెంబు లెగవైచి, పట్టుచుఁ బేరముల్ ♦ పాఱువారు
మెఱుఁగులుచూడ్కుల♦మిఱుమిట్లు గొలుపంగఁ, జేకతారులబయల్ ♦చిమ్మువారు
బెడిదంపుటరిగెలు ♦ బిఱబిఱఁ ద్రిప్పుచు, వడి బిల్లుమిరములు ♦ వైచువారు
తెగనిండఁ దిగిచి న♦ద్దెసలకుఁ బొట్టికో, లలుచూపి పల్లటీల్ ♦ దాఁటువారు

తే. నొండొరుల కభిముఖమైన ♦ నుబ్బువారుఁ
గడలు చాపుచు వేడుక♦కయ్యమునను
జెలఁగి తమదొరలకు నింపు ♦ సలుపువారు
నగుచు నీరభటుల్ మించి ♦ రతిశయమున. 41

తే. మునుపుగా నేగి యసిమిగొ♦ల్లెనలు వన్ని
త్రోవ నెక్కడెక్కడ నేమి ♦ గావలసిన
యట్టిభక్ష్యభోజ్యాదుల♦యమ్మకమునఁ
దనియఁ జేసిరి వణిజులు ♦ తద్బలముల. 42

చ. వలసినచోటనెల్ల నభి♦వాంఛితవస్తుచయంబు గల్గుటన్
లలనలు దారు సాంద్రవర♦ణంబుల నొప్పెడుపల్లకీలఁ బోఁ
గలుగుట నర్థవంతులకుఁ ♦ గట్టిన నాన్నృపుదండయాత్ర యిం
పలరఁగఁ జేసెఁ బట్టణము♦నట్ల యనర్ఘభోగహేతువై. 43

చ. అలఘుబలప్రతాపయుతుఁ ♦ డై యతఁ డమ్మెయి వచ్చుదండువా
ర్తలు వినుచుం దదగ్రదిశ ♦ రాజులుఁ గొందఱు ముక్తమార్గులై
వలసలు పోవువారుఁ దగు♦వస్తువు లప్పనఁ బంపువారుఁ గే
వలవినయంబుతోఁ గొలుచు♦వారును నైరి యథోచితస్థితిన్. 44

వ. అంత. 45

సీ. సకలసౌభాగ్యల♦క్షణధన్య యైనట్టి, మధురలాలసకు న♦త్యధికపుణ్య
విభవకు జగదేక♦వీరపత్నికి నందె, లఖిలదిగ్దేశధ♦రాధిపతుల
పట్టపుదేవులు ♦ భరియించుమాళిర, త్నములఁ జేయింపఁ ద♦న్నాథుప్రతిన
యేతదర్థంబు దం ♦ డెత్తి తా నిదె యమ్మ,హారాజు వచ్చె మీ♦యర్థములను

తే. ప్రాణముల నిల్పుకొనుఁ డింక ♦ రాజులార
యెదురుగాఁ దగ దిష్టంబు ♦ లిచ్చి యనిపి
యనుచుఁ దనపత్త్రికలు సత్వ♦దాత్ముఁ డనిపె
నరపతుల కెల్లఁ గొందఱు ♦ నడచి రట్ల. 46

క. ఇత్తెఱఁగునఁ దగఁ గానుక, పుత్తెంచిననృపుల నెల్లఁ ♦ బ్రోచుచు నారా

జోత్తముఁడు చని పరాక్రమ, వృత్తిని మత్తిలినగాఢ♦విభుపై విడిసెన్. 47

చ. విడిసిన నల్గి గాఢపృథి♦వీతలనాథుఁడు క్రోధదీప్తుఁడై
బెడిదఁపులీలఁ బేర్చుఘన♦భీషణసేనలతోఁ బురంబుఁ దా
వెడలి పరాక్రమించెఁ దన♦విక్రమసంపద కోహటించి న
ల్గడల నరాతిసైనికని♦కాయము బిట్టు గలంగి పాఱఁగన్. 48

వ. అట్టిసమయంబునఁ గళాపూర్ణుండు. 49

క. తనదుగుడారముదాఁకను, గనుకని తలఁగఁబడి వచ్చు♦ఘననిజసేనం
గనుఁగొని యోడకుఁ డోడకుఁ, డనుచుఁ గాఢవిభుఁ డనికి♦నఱిమెనె యనుచున్.

క. కానుకలు గొనుచు నిటఁ బోఁడ, గానఁగ వచ్చునె యటంచుఁ♦గడుఁ దెగఁ దనపై
నే నిందాఁకం గటకట, యీనెఱి దనకున్న నడఁతు♦ నిప్పుడ యనుచున్. 51

వ. పరిసరవర్తులం గనుంగొని. 52

శా. తేజిం బల్లనకట్టి కూడఁగ వెసం♦ దెం డంచు మత్సేనలన్
రా జొక్కుండె కలంచి పోఁగలఁడె తాఁ♦ బ్రాణంబుతో నంచు మ
త్తేజఃప్రౌఢి గణింపఁ డె ట్లనుచు నే♦దీయఃకృపాణం బతి
భ్రాజిష్ణుద్యుతిగా నొరం దిగుచుచుం♦ బ్రస్ఫీతసంరంభుఁడై. 53

వ. పటభవనంబు వెలువడి పగర కభిముఖంబుగాఁ జనుచుండ. 54

ఉ. సాహిణి యంతఁ గూడ రభ♦సంబున వచ్చె సమిద్ధయుద్ధస
న్నాహముఁ జిత్రసత్త్వజవ♦సత్త్వకృతార్యమఘోటకప్రభా
పోహము రోషభీషణవి♦పోషితహేషితభీషితాహిత
వ్యూహము భూరిభూషణస♦ముజ్జ్వలదేహము నొక్కవాహమున్. 55

ఉ. తెచ్చిన నెక్కె నవ్వసుమ♦తీధవుఁ డాతనిపూన్కిఁ జూచి యు
ద్యచ్చతురంగవాహినులు ♦ దారు తదీయబలాధినాయకుల్
హెచ్చినశౌర్యసాహసస♦మృద్ధుల నొండొరు మీఱి ఱేనికిన్
మెచ్చొనరింపుచున్ వడి న♦మిత్రబలంబులఁ దాఁకి రంతటన్. 56

ఉ. అత్తఱిఁ దద్బలం బరిబ♦లౌఘములన్ నుఱుమాడి వైచె నె
వ్వెత్తుగఁ జుట్టు ముట్టుకొని ♦ యీఁటెల డొంకెనలం గటార్ల బ
ల్గత్తుల నత్తలంబులను ♦ గైదువుపక్కెరజోడు కాలు గే
ల్గుత్తుక డొక్కప్రక్క చెవి ♦ గొమ్మని యేర్పడ గుండునట్లుగన్. 57

ఉ. ఈడితశక్తి నంగజగ♦తీశ్వరుసైనికు లట్ల చెండుబెం
డాడఁగ నాత్మసైనికచ♦యంబు కకావిక లై కలంగి య
వ్రీడతఁ బాఱఁ జొచ్చుటయు ♦ వీఁకను గాఢధరాతలేశ్వరుం
డోడకుఁ డోడకుం డని ప♦టూక్తులచే నిజసేన నిల్పుచున్. 58

చ. కడు వడి మీఱఁ దాఁ దోలుతఁ♦గా రథముల్ బలుపించి ఘోరపుం
బిడుగులవోనితూఁపు లరి♦బృందముపైఁ బరఁగించె నాతనిం
గడచి తదీయసేనలును ♦ గ్రమ్మె నరాతులమీఁద సాహసం
బడరఁగ జేపఁ జేర్దిగిచి♦నట్లు సమస్తము నెక్కమొత్తమై. 59

క. ఆకఠినపుకోల్తలకుల్, గాక కలంగఁబడి నాల్గు♦గడలకు విచ్చెన్
జీకాకుపడుచు నంగమ, హీకాంతునిసేన లెల్ల ♦ నెంతయు భీతిన్. 60

ఉ. ఆకరణిన్ గలంగి చను♦నట్టిబలంబును హాసభాసురా
లోకములం గనుంగొనుచు ♦ లోకజనస్తుతుఁ డంగభర్త యు
గ్రాకృతితో విపక్షనిచ♦యంబుపయిం గదలించె నశ్వముల్
భీకరలీల వాలు ఝుళి♦పించుచుఁ గెంపు వహించుచూడ్కితోన్. 61

చ. హయము నదల్చి ధేయనుచు ♦ నాజికిఁ దోలుట యొండు దోఁచె న
వ్యయరయశక్తి నంత మఱి ♦ వచ్చినత్రోవయుఁ బోయినట్టిత్రో
వయు నొకటం గనంబడద ♦ వాడలువాడలుగా నతం డసి
క్రియలను జక్కఁజేసినహ♦రిద్విరదారులచేతఁ దక్కఁగన్. 62

ఉ. ఇక్కరణిం గడంగి యతఁ♦ డెంతయు మిక్కిలి నక్కజంబుపే
రుక్కునఁ జక్కసేయఁ గడు ♦ నోటమిమోహాత శేషసైన్యముల్
గ్రక్కున విచ్చి వీఁపువెను♦కల్ మఱుమానిసి లేక యమ్మఁగాఁ
జిక్కినమేఁకవోలె వగఁ ♦ జెంది నిజాధిపుఁ డొంటిఁ జిక్కఁగన్. 63

శా. ఆచందంబున నొంటిఁ జిక్కిననిజ♦క్ష్మాధీశు నీక్షించి యా
త్రాభంగుం డనుదండనాయకుఁడు మా♦ద్యద్ఘోటకారోహశి
క్షాచాతుర్యధురంధరుం డగుచు ఖ♦డ్గాఖడ్గి సంగ్రామవి
ద్యాచార్యుం డని ప్రస్తుతుల్ గనినవాఁ♦ డత్యంతశౌర్యంబునన్. 64

క. తురగారోహణమును భీ, కరతరఖడ్గంబు నొప్పఁ♦గాఁ దిరిగి నిజే
శ్వరునకు నడ్డంబై ని, ర్భరరభసముతోడ నంగ♦పతి కెదిరించెన్. 65

సీ. వ్రేటున కను వైన♦రీతిమైఁ దమవాగె, చన్న వెంబడిగ న♦శ్వములు మెలఁగ
నొండొంటిఁగొట్టుచో♦ఖండాలుఖంగుఖం, గునఁదాఁకి పెనుమిణుఁ♦గురులు గ్రక్క
నొకచోటుసూపి వే♦ఱొకచోటువడి వ్రేయు, పూఁవు లెచ్చరికలఁ ♦ బొల్లువోవ
నెక్కువతక్కువ♦ లెందు నించుకయుఁ గ, ల్గక నేర్పుఁ బోకలీ♦లన తనర్ప
తే. వరుణరణకౌతుకాకుల♦స్వర్గయువతి, జనకటాక్షనిరీక్షాను♦సరణవశత
నిర్ధకౌక్షేయకద్యుతు ♦ లినుమడింపఁ, బోరి రప్పుడు వార ల♦ద్భుతము గాఁగ.

క. ఆయెడ యాత్రాభంగుని, యాయుద్ధముఁ జూచి మొత్త ♦ మై గౌడమహీ
నాయకుదండకు విజయా, శాయత్తతఁ దిరుగఁ జేరె ♦ నతనిబలంబుల్. 67

సీ. అమ్మహాయుద్ధంబు • నట్లు ఘోరతఁ బ్రవ, ర్తిలఁ గళాపూర్ణుండు • తీవ్రగతిని
గడుచిత్రహస్తలా•ఘవముఁ జూపుచును ద, త్ప్రోథిలోపల నాత్మ•రక్షయందు
నించు కేమఱుట దోఁ•పించి వ్రేటున కాస, యిచ్చిన వేయ వాఁ • డెత్తినట్టి
బలుకేలు నారాతుఁ • బల్లంబు నశ్వంబు, నెనిమిదితునుక లై • యిలఁ బడంగ
తే. వ్రేసె నేటవాలుగ నొక్క•వ్రేటునన గ, భీరరయమున నసిధారఁ • బెడమరల్చి
కలన వేటాఱుతునియలు•గాఁగ వ్రేయు, బిరుదురాతులవార్తలు • బెండుపడఁగ.

వ. అప్పు డాకాశంబున నుండి విలోకించునాకలోకనివాసు లాకళాపూర్ణునిభుజశ
క్తిశౌర్యసాహసహస్తలాఘవంబులకు నద్భుతంబు నొందుచుఁ దమలోన. 69

ఉ. వ్రేటున కెత్తినట్టిప్రతి•వీరునికత్తికి నొడ్డుకొంట మె
చ్చోటను గల్గినట్టిది య•శోధనుఁ డీఘనుఁ డివ్విచిత్రదోః
పాటవ మెంత నమ్మెనొకొ • వైరి నిజాయుధ మెత్తి వేసెఁ దా
వ్రే టిరునాల్గుతున్కలుగ • వ్రేయుచలంబు ఫలంబు నొందఁగన్. 70

వ. అని కొనియాడి రట్టిసమయంబున. 71

క. సంగరకేళి నతం డీ, భంగిని విహరింప గౌడ•పతి సేనయుఁ దా
నుం గలఁగి పాఱె రేఁగులుఁ, దంగేళ్లుగఁ ద్రొక్కికొనుచుఁ • దద్దయు భీతిన్. 72

వ. ఇవ్విధంబునఁ బలాయనంబు నొంది యతండు నిజపట్టణంబు సొచ్చెఁ గళాపూ
ర్ణుండును బ్రచండతరసింహనాదబంధురజయదుందుభిధణంధణఘోషభీషణం
బగుసేనయుం దానును నతని వెనుకొని చని యతిరయంబునం బురంబు చొర
నురువడించినఁ దద్రక్షకులు తమకపడుచు గవనులు మూయించి చందనంబులు
ఫిరంగులు జబురుజంగులుఁ దుపాకులు మొదలైనసాధనంబుల ముమ్మరమ్ముతోఁ
గ్రమ్ముకొని కొమ్మకొమ్మకుఁ బెక్కండ్రుగా నుక్కుమిగిలి లెక్కకు నెక్కుడగు
చు విక్రమాటోపంబునఁ గోటబలుసుకొనుటయుఁ గటనటద్భ్రుకుటీవికటితము
ఖుం డగుచు సత్వదాత్ముం డనుకళాపూర్ణునిప్రగ్గడ దమమొగ్గరంబు నగ్గలిక
మెఱయ లగ్గలకు డగ్గఱించిన తదుగ్రతకుం గాక చీకాకుపడుప్రజలగజిబిజి లా
లింపుచు గౌడపతి వివిధోపాయనపురస్సరంబుగాఁ బురంబు వెడలి యాకళాపూ
ర్ణమహారాజుం గని కొలిచి యతనిదయ వడసె నివ్విధంబున దుర్వారదోర్వీర్య
భవగర్వంబున నాయుర్వీవల్లభుండు నవ్వల నడచి గడుసుఁదనంబునం దనకు
మెం డొడ్డినయొడ్డనిపై బలంబుల విడియించె నప్పుడు. 73

క. చతురంగబలోన్నతి సం, భృతగర్వత నెదురుపౌఁజుఁ • బెట్టె నతం డు
ద్ధతవీరరసావిస్ఫూ, ర్జిత మగురణ మప్పు డుభయ•సేనల కయ్యెన్. 74

వ. అంత. 75

ఉ. దుమ్మునఁ గొంతసేపు నది • దుర్దమరక్తముచే నడంగ ద
ర్పమ్మునఁ గొంతసేపు నది • పంచినపేరలతం గలంగఁ గ్రో

ధమ్మునఁ గొంత సేపు నడి ♦ తద్విషయారిహతిం దొలంగ గ
ర్వమ్మునఁ గొంత సేపు వరు♦వాసి గణింపఁగఁ బోరె నమ్మెనల్. 76

ఉ. అట్టియెడన్ సమగ్రబలుఁ ♦ డంగవిభుండు చరన్మహాద్రి నాఁ
బట్టగుచుం గడున్ మెఱయు♦పట్టపుటేనుఁగు నెక్కి మిక్కిలిన్
బెట్టిదవుంగడంకఁ గరి♦బృందముతో బలనాయకుల్ దనుం
జుట్టును గొల్చి రాఁ దనరు♦చున్ నడిచెం బ్రతిపక్షసేనపై. 77

ఉ. అప్పు డెదిర్చి యుత్కలధ♦రాధిపునాజ్ఞను దద్గజేంద్రముల్
చెప్ప నశక్య మైనమద♦జృంభణలీల దలిర్పఁ బోలె నే
ర్పొప్పఁగ శాత్రవద్విరద♦యూథముతోడను జూడ మెట్టిచో
నెప్పుడు నిట్టిబెట్టిదపు♦టేనుఁగుపో రని మెచ్చి చూపఱుల్. 78

సీ. ఎడనెడ వడిఁ గూడి ♦ సుడిరీతిఁ దిరుగుచుఁ, దలపడి దర్పంబు ♦ దెలుపునవియు
వెనువెన్క కొక్కింత♦చని యొక్కటొక్కటి, దంతముల్ భేదిల్లఁ ♦ దాఁకునవియు
నెడవాయనీక బ♦ల్మిని నంటఁ గదుముచు, నట్టిట్టు వడిఁ ద్రోపు♦లాడునవియు
మావంతు లన్యోన్య♦మథితు లై కూలినఁ, బూఁపు దప్పకయల్కఁ♦బోరునవియు

తే. నగుచు నపు డగ్గజేంద్రంబు ♦ లతిశయిల్లె
దంతఘట్టననిష్ఠుర♦ధ్వానములను
జటులఘంటాఘణంఘణ♦శబ్దములను
గఠినఘీంకారములను ది♦క్తటము లదర. 79

క. ఆవేళ నంగవిభుదం, తావళమును వడిని దిరిగి ♦ తాఁకినఁ బ్రతిదం
తావళము లెల్ల వెలికిల, మావంతులు గ్రిందు గాఁగ ♦ మహిపైఁ ద్రెళ్లెన్. 80

వ. అపుడు నిజగజేంద్రంబు నత్తెఱఁగిఁ బఱపి నురుపించుక్రముకకంఠోత్తరపురాధీశుని యాటోపవిజృంభణంబునఁ గలంగఁ బడునిజసైన్యంబు వారింపుచు ఘోరాకారం బైనవారణంబు నారోహణంబు చేసి యుత్కళాధీశ్వరుం డక్కడిందిపీరుని మార్కొని యక్కజం బైనవిక్రమంబు నెఱపె నట్టిసమయంబున. 81

మ. సమవృత్తిన్ జవసత్త్వముల్ నెఱపుచున్ ♦ సవ్యాపసవ్యక్రమా
భ్రమణం బొప్పఁ దటాలునం దలపడుం ♦ బల్మాఱు శుండాప్రకాం
డము లొండొంటిఁ బెనంగి ఘీంకృతిమహా♦నాదంబు రోధోంతరా
ళము ఘూర్ణిల్లఁగఁ జేయు నమ్మదకరుల్ ♦ సంరంభఘోరంబు లై. 82

వ. ఇత్తెఱంగున నత్యంతఘోరంబుగా నవ్వారణంబు లవారణీయసారంబు లై పోరుచుండ నంతటఁ గళాపూర్ణుండు. 83

క. ఎడనెడఁ దడఁబడుచో వడిఁ, గుడియెడమలఁ దిరుగునేనుఁ♦గులు పిఱుఁదులు నేర్పడునట్టిక్షణములోనన, పెడమఱలి విపక్షువెనుక ♦ బిట్టుఱికి వెసన్. 84

క. ఊఱుకుచునె కఠినముష్టిన్, నెఱి చెడ నడిపీఁపు వ్రెడిచి ♦ నిజభుజముల నే
ర్త్రైఱి మెఱయ వానిసంధులు, బిఱుసున వెనుకకుఁ గుదించి ♦ పెఱకే ల్పట్టెన్.

క. వెండియు న ట్టిటు గదలక, యుండ నతం డతులబలర♦యోద్ధతిమహనీ
యుం డగుచు వానిఁ దద్వే, దండము నడికట్టుత్రాళ్లఁ ♦ దగ బంధించెన్. 86

ఉ. ఎంతయు విక్రమం బలర ♦ ని ట్లరివీరునిఁ గట్టివైచి తా
నంతట వాని వానిమద♦హస్తిని జెంగున దాఁటి మిక్కిలిన్
వింతగ నంతరాళమున ♦ నెవ్వడిఁ గ్రమ్మఱి వ్రాలె నప్పు డా
దంతి నెదిర్చి పాఱుతన♦దంతిపయిన్ రణసమ్ముఖంబుగన్. 87

తే. అంత నొకబండ్రకోలచే ♦ నహితుకరిని
విఱిగి పాఱఁగఁ బొడిచి పో♦విడక మగుడి
త్రిప్పుకొని తెచ్చి తత్కుంభ♦దేశపార్శ్వ
ములు చుఱుకు ముట్ట నేయుచు ♦ బలము లులుక. 88

ఉ. ప్రాణముతోడ నుత్కళనృ♦పాలకు నెమ్మెయిఁ బట్టి తెచ్చి సం
హ్రీణునిఁ జేసి తా విడిచె ♦ నెన్నఁడు నిట్లు సమానయుద్ధపా
రీణులతోడ నింక నెది♦రింపకుమీ యని బుద్ధి సెప్పి క
ల్యాణగుణాఢ్యుఁ డంగవసు♦ధాధిపుఁ డీప్సితరత్నహారి యై. 89

వ. ఇవ్విధంబున నిరర్గళవిజయస్ఫురణంబున భాసిల్లునాసుముఖాసత్తినందనుండు తనకు నంతటఁ గళిందద్రవిళచోళపాండ్యాదిభూపతులు తమయంతనే వశవర్తు లగుచు నానావిధోపాయనంబులతోడ నెదుర్కొనుచు ననుప దక్షిణసముద్రతీరంబునకుం జని కేరళమహీపాలునిమీఁద విడిసిన నతండు. 90

క. శూరత పాటించి చమూ, వారంబులుఁ దాను నతని ♦ వడి మార్కొనియెన్
భేరీభూరిధ్వానము, హారభటీజితాబ్ధిఘుమఘు♦మారవుఁ డగుచున్. 91

ఉ. అత్తఱి రెండుసేనలు ర♦యంబునఁ దారసిలెం గడంకమై
నుత్తరదక్షిణార్ణవము ♦ లొండొకటన్ వడిఁ దాఁకెనో యనం
దత్తరళత్వదీప్తతఁ ద♦నర్చునవేంధనవహ్నియో యనన్
నెత్తురు వొల్చె నంతమును ♦ నింగికిఁ బర్వఁగ ధూళిధూమముల్. 92

వ. అందు నపుడు. 93

లయవిభాతి. తనదుసకలాయుధము♦లును బరునిచేతఁ దుని♦సినను బోరివోనిమగ♦
తనము గడుప్రాపై, తనర నది వేడ్క నహి♦తునకు నెదురేగి నిజ♦తనువుశరముల్
వెరికి♦కొనుచు బలుమూర్ఛన్, మునుఁగుచుఁ దదీయ మగు♦తనువు ప్రథమంబు
గురు♦తునఁ బొడుచువీరవరుఁ ♦ గని తదుపభోగం, బునకుఁ దమకించుసుర♦వని
తలకుఁ బల్వురకు ♦ ఘనపదము నందు నొక♦పెనుజగడ మయ్యెన్. 94

లయవిభాతి. సరయశరవృష్టి కెదు • రరుగుటకు విఘ్న మని • యరసి తన బెట్టిదపు •
టరిగె ఘనశౌర్య, స్థిరత నటు వైచి నెఱ•బిరుదుమగఁ డొక్కరుఁడు • సరభసగ
తిస్ఫురణఁ • బరుఁ దునుమఁబోఁగా, నురమున నిమగ్నముగఁ • బరఁగినపరాయు
ధము • చరమశిఖిపింఛ మవ•సరనియమలంఘి,త్వరితపరిరంభవిధి•గరిమవలపిన
సురత•తరుణిజవభిన్నకచ•భర మనఁగ నొప్పెన్. 95

లయవిభాతి. వడియుకరిహస్తమును • బిడికిట నెక్రిందిటికి • నడిచి యది మొట్టుకొ
ని • వడిఁ జివచివర్ రెం, డడుగు లెదురుక్కి యొక• బెడిదపుభటుండు తన•యెడ
మచెయి కుంభతటి • నిడి తదుపరిస్థుం, బొడుచుచును బోటువడి • కడుఁ దలఁకె
నాత్మఁ గర • మిడినది కుచస్థలిని • గడుఁ గదిసి వేల్పుం, బడఁతి గనుపట్టఁగను •
జడిసి యిపు డే నెచటుఁ • బొడిచితినొ దీనిఁ దొడిఁ•బడ ననుచు లజ్జన్. 96

సీ. మావంతుగర్వంపు•మాటఁ గోపించి త, న్మదహస్తి కొక్కరౌ • తెదురు నిలిచి
సమకట్టుజల్లుల • నమర నిజోత్తమా, శ్వమును ధే యన నది•చమరమృగముఁ
గినిసి కరంబుపై•కిని దాఁటెఁ గొనియెడు,గతిఁ జౌకళింప నా•క్షణమునందు
నతఁడు వైచినఘనా•యతశూలమహితుమూ,ర్ధము గాడిదంతిన•క్షమున వెడలె

తే. నాతఁ డెదు రొడ్డినట్టిశూ•లాయుధమున
హరియురము గాడి యారౌతు • శిరముపైకి
వెడలె నాశస్త్రకీలిత•ద్విపతురంగ
వీరతనువులదొంతర • వెఱఁ గొనర్చె. 97

వ. ఇత్తెఱంగున నత్యంతశౌర్యసాహసంబుల దేహంబులు సరకుగొనక యిరువాగు
ను ఘోరంబుగాఁ బోరుచుండఁ గేరళభూరమణుండు కళాఘూర్ణకడకు రాయబా
రిం బనిచి యావృథాబలక్షయంబువలన నయ్యెడుఫలం బెద్ది మనమిద్దఱము ను
ద్దించుకొని కటారుల నెక్కటికయ్యంబు గావింపుచు శౌర్యంబుకొలంది నెఱపు
ద మని చెప్పించిన నాతం డట్ల కాని మ్మని యియ్యకొనియె నంత నుభయబలం
బులపోరు వారించి. 98

ఉ. భూరిధృతిన్ బసిండిజల•పోతకటారు గొరళ్లు పూని య
వ్వీరవరుల్ మిథోవితత•వీరరసోగ్రకటాక్షభావగం
భీరతఁ బల్లటీల్ గొనుచుఁ • బేరెము వాఱుచు నింత నంతనుం
జేరుచు నంది చాఁపులను • జిమ్ముకటార్లటు పాఱఁ దట్టుచున్. 99

చ. ప్రిదులని శౌర్యసంపదలఁ • బెట్టినదండలు ద్రివ్వ కే కడుం
గదుముచు హుంకరింపుచును • గైదువుఁ బాపుచు నట్ల యిట్ల యెం
చదె యిదె యంచుఁ దప్పుకొను • మంచుఁ దగుల్ భళి యంచు నెందుఁ గగ్
బెదరుట లేక యొదు పది • సేయక పోరిరి పేరువారుచున్. 100

చ. బిరుదుకటారికాంద్రుఁడు పర♦భీకరసత్త్వులు వార లిద్దఱుం
బరుసఁదనంబు నేర్పు నెఱ♦బంటుతనంబు నొకళ్లొకళ్లకున్
సరియగు చుక్క కోర్చు మని ♦ సంధిలురోషకటాక్షవీక్షణా
స్ఫురణ కటార్లపై నడరెఁ ♦ జూపఱ లోహితశంక నొందఁగన్. 101

క. ఒకని నొకించుకయును జో, కక యుండెఁ గటారిమొనలు ♦ కడు బెట్టునడిన్
నెకబికలుగఁ బోట్లాడుచు, వికసిల్లెడునాకడెంది♦వీరులయందున్. 102

క. అంతఁ గళాపూర్ణుఁడు గడు, వింతగ నతిచిత్రహస్త♦వేగతఁ బరభూ
కాంతుఁ దడఁబఱచి పొడిచె నొ, కింత చొరఁ గటారిమొన న♦నేకస్థలముల్.

వ. అప్పుడు తత్ప్రతివీరుండు. 104

క. ఆనేర్పునకును జంపం, గా నొల్లమికిని మనంబు ♦ గడు వెఱఁగుపడున్
దా నతనిపాదయుగళికి, నానతుఁ డయ్యెను గటారి ♦ యటు వైచి వెసన్. 105

వ. ఇట్లానతుం డై కరకమలంబులు మొగిడ్చి యోమహానుభావా నీవు రాజమా
త్రుండవే దివ్యపురుషుండవు గాక యే నాంధ్రదేశంబున నుండి వచ్చినయొక్క-
యత్యంతచాతురీధురంధరుం డైనకటారిసాధనకానివలన ననేకకాలం బభ్యసించి
పేరుగలబిరుదుమాష్టీలఁ బెక్కండ్ర జయించి యెక్కడను మొక్కపోనిమహాను
షంబున ననూనగర్వుండ నగుచునికిం జేసి నిన్ను నిట్టిపోరునకుం బిలిచితి నన్ను
ట్లు పరిభవించుట యత్యద్భుతంబు గాదె యని కొనియాడి యమ్మధురలాలసాగ
మణి సపరివారంబుగా నిజపురంబునకుఁ బ్రార్థించి తోడుకొనిపోయి మహో
పచారంబులం బూజించి యతని కభిమతంబు లైనతనశుద్ధాంతకాంతల[illegible]
రత్నంబులు సమర్పించి ప్రణయపూర్వకంబుగా ననిపె నపు డంగాధిపతి [illegible]
నివలన మృగేంద్రవాహనానిలయం బున్నచోటు విని యచ్చటి కరిగి యమ్మ
హాదేవిని సేవించి తద్భవనవలభు లరసి తనపూర్వజన్మంబునీణియఁ గని పు[illegible]
కొని యత్యంతసంతుష్టుం డగుచు నంత నుత్తరాభిముఖంబుగా యాత్ర [illegible]
వించె. 106

తే. అప్పు డాచుట్టుపట్ల ధ♦రాధిపతులు
తనకు నిష్టంబు లైనర♦త్నముల నిచ్చి
కొలచి యనుప నాభూపతి ♦ ఘూర్జరేశు
పై నడచె వానిశౌర్యద♦ర్పంబు వినుచు. 107

క. అతఁడును దద్వార్తలు విని, యతిభీషణ మైనయట్టి♦యాత్మధ్వజినీ
తతితోడ వచ్చి తాఁకెం, బ్రతివీరునిదిశలు ధూళి♦పటలము మ్రింగన్. 108

ఉత్సాహ. అబ్బలంబు లొక్కటొకటి ♦ నట్లు గవియునార్పు లా
గుబ్బు గాఁగ నడరె వాద్య♦ఘోషభీషణంబుగా

నిబ్బరంపుటార్భటిని జ•నించె నంత నెల్లచో
డబ్బుడుబ్బు ఖంగుఖంగు • ఠంగుఠంగు మన్ధ్వనుల్. 109

వ. అప్పు డుప్పతిల్లుధూమంబుచొప్పు నుత్పాదించుచు రోధోంతరాళంబు నాచ్ఛాదించుధరాపరాగంబువలనను ధింధీంకృతం బైనయుభయబలంబులు దమతమ మేలికలబిరుదు లుగ్గడించుటలకతన నాత్మపరసైనికవివేకంబు లోకాలోకభంగిని సంఘటిల్లఁ బోరుచో ఖంగుఖంగున నొండొంటిఁ దాఁకుచుఁ దడఁబడు బెడిదంపుటడిదంబుల వెడలుమిడుఁగుఱులవలనను నాటోపంబు లైనయీఁటెపోటుచేత గాటంపుఁబెల్లునఁ జిల్లుచిల్లున వెళ్లునుల్కాజ్వాలామాలికల నాభీలంబు లగుధారాళరక్తపూరోద్గమంబులవలన నుభయసేనానాయకప్రతాపప్రాదుర్భావనిర్భరార్భటీశంక లంకురింప బిరుదకాహళశంఖభేరీపటహరటితపటిమంబును బ్రతిభటార్భటీపటుత్వవిఘట్టనసమయసముదితరసత్వరవిస్ఫురత్వరసింహనాదంబులును మదచండిమోద్దండవేదండమండలాఖండఘీంకారఘోషంబులును భీషణహయహేషితంబులును నఖర్వమార్వీనిర్విరామటంకారనిస్స్వనంబులును వికస్వరస్యందనబృందనేమిశబ్దంబులును నంబరంబు వగుల్ప నందుండ జడిసి పుడమికిడిగిననిబిడంపుజలదసముదయంబులపగిదిఁ బొదలుమదగజంబులమదధారావర్షంబులకుఁ దగినయందంబున నింద్రగోపబృందసందేహకందళనికరంబు లగుచు మాంసశకలంబులు గానుపింప నంతకంతకు నెంతయు నధికంబు లగుక్రోధంబులతోడ యోధవీరులు చేరి ఘోరాసిధారలఁ జక్కడఁచినఁ గఱుక్కనం దెగి బిట్టుమిట్టించిపడుధవళోష్ణీషభూషితమస్తకస్తోమంబులభంగులు సంగ్రామరంగాంబరీషాభీలకాలరాత్రిభర్జ్యమానసముజ్జిహానలాజానుకారంబునఁ బరిఢవిల్ల నురస్థ్సలంబులు నఱకుకఱకుటలుగులకతన వెనుకకొరుగునెఱమేటిబలుమగలప్రథమఘుణాకృష్టనిష్ఠురధనుర్వలయనిష్ఠ్యూతంబు లగుశరవ్రాతంబులు వెడవెడ నార్చుపగఱమొగములఁ బ్రవేశించి పెడతలవెడలుచు సముత్కటతాత్కాలికరోషాధిక్యకర్కశామందసందష్టపుంఖమూలంబు లై చిక్కియుం జిక్కువడక యక్కజపుజవభరంబున నరంబులతోడం బెకలించుకొని మొగయ విగళితచికురంబు లగుశిరంబులు గగనంపుఁజప్పరంబునకుఁ జల్లులు ఫుల్లారవిందంబులు పూవుదండలు నై యొకవిచిత్రపుసొంపు సంపాదింపుచు మృత్యుదేవతామహోత్సాహసన్నాహంబు దలఁపింప నకంపితశౌర్యసాహసముద్భటు లగుభటులును దెసలం బొదివి కదననిపుణత నెఱప నిలువునన యసువులు విడిచి నిరంతరనిఘాతశాతశక్తితోమరప్రముఖశస్త్రిచరమభాగాలంకరణచారుపింఛమాల్యాదివిలసితంబు లై యధోభాగంబులఁ గెంబట్టుపఱపు లెఱపు నెఱపుపలలపంకిలరుధిరప్రవాహంబులతోడ వీరపురుషసంభోగవిలంబాసహారంభాముఖ్యాదివిజకామినులకు నలంకరించి యాయితంబు చేసినచతుస్తంభకుంభనికేతనంబులో య

నం గానుపించు నేనుంగులమీఁద శిఖరంబులచాడ్పునఁ గనకమయకిరీటకవచ
ధారణాధోరణశరీరంబులు రాజిల్ల విదారితానేకచక్రంబు లగుచు నొకకడ నొ
త్తగిల్లినఁ ద్రెళ్లినయరదంబులయితరచక్రంబులు కృష్ణముఖశిలీముఖకృత్తనే
మిఘట్టనంబులబిఱుసున నిరుసులకొనల బిఱబిఱం దిరుగుచు నిపతితరథంబులు
భూరితరవీరరసావేశంబున వైరివీరవ్రాతపాతనార్థంబు చక్రాయుధంబులు ద్రి
ప్పెడినో యనుతలంపు సంపాదింపఁ బెంపు మీఱుచు నొప్పుత్రిప్పుడువడువునం
బరిఢవిల్లుచు నుండఁ దొండంబు లెత్తి తిరుగుగండ్లకరణి నురువడిం దిరుగుచు
నొండొంటిం దాఁకుకరులపరిసరప్రదేశంబునం దొట్టువ గట్టి పొల్లుత్రోడియాధ
కికణరాసులుంబోలెఁ గానుపించురుధిరపలలకరంభితాస్తోకకీకసతీశకూటంబుల
చేర్పున శూర్పంబులనేర్పున నేర్పరింపుచు సంపతితసప్రాణసామజవిధూయమా
నకర్ణవ్యాపారంబులు దీపింప సంగ్రామభూమి యుద్దామరౌద్రభీభత్సభయానక
హేతు వగుచు నుద్ద్యోతించె నట్టిసమయంబున సుముఖాసత్తిపుత్త్రిండు. 110

చ. సరిపడఁ బోరుచుండ నటు ♦ సైన్యము నేమియు మీఱనీనియా
యరిబలముం గనుంగొనుచు ♦ నల్గఁ గనుంగవ కెంపు పూన ని
ష్ఠురగుణటంక్రియానినద♦శుంభదిషుప్రకరప్రవర్షణో
ద్ధురుఁ డయి తద్బలంబుపయిఁ ♦ దోలె రథంబు కడుణ్ రయంబునన్. 111

ఉ. ఘూర్జరభూమిపాలుఁడును ♦ గ్రోధము మీఱఁగ నానృపాలు న
తూర్జితబాణవృష్టి కడు ♦ నుగ్రతఁ గప్పుచుఁ దాఁకి తత్పరి
స్ఫూర్జితసాయకంబుల ని♦షూదితసూతుఁడు భగ్నకేతుఁడుణ్
నిర్జితబాహుశౌర్యుఁడు వి♦నిర్గతధైర్యుఁడు నయ్యెఁ జెచ్చెరన్. 112

ఆ. ఇట్లు దలఁకి యతని♦కిచ్చె నాత్మీయశు, ద్ధాంతకామినీశి♦రోవతంస
మణు లతండు నతని ♦ మన్నించి యవ్వల, నరిగె విజయవార్త ♦ లతిశయిల్ల.

ఉ. అంతటఁ గానుకల్ గొనుచు ♦ నానృపతిం గురుకాదిదేశభూ
కాంతులు వచ్చి కొల్చిరి జ♦గత్పరిరక్షయొనర్ప రుక్మిణీ
కాంతుఁడు శౌరి చన్న వెను♦కణ్ మఱి దక్షుత నీవ యెవ్వరీఁ
డింతయు నొప్పుసద్గుణస♦మృద్ధుల నీ కని సన్నుతించుచున్. 114

సీ. ఆరాజతిలకుఁడుణ్ ♦ ద్వారకానగరంబు, విపథి ముంచుటమున్న ♦ విన్నవాఁడు
గావున వారిత♦త్కథ లాదరంబున, నడుగుచు యదుసింహు ♦ నంబుజాక్షుఁ
దనపూర్వజన్మగాం♦ధర్వవిద్యాగురుం, గనుఁగొనునట్టిభా♦గ్యంబు దనకు
దొరకమి కాత్మయం♦దనుజాల వగచుచు, నౌత్సుక్యమునఁ దత్పు♦రాంతికమున

తే. కరిగి దండప్రణామంబు ♦ లాచరించి, వరుస మాళవబర్బర♦ధరణిపతుల
పై నడిచి భీషణం బైన♦భండనమున. బహువిధాయుధపటిమచే ♦ భంగపఱచె.

శా. ఆవార్తల్ దవుదవ్వులన్ వినుచు హూ♦ణాదిక్షమానాయకుల్
వేవేగన్ వినయంబుతోడ నిజత♦న్వీమాళిరత్నాదినా
నావస్తువ్రజ మంపినం బనిపె స♦న్మానంబు చేయన్ హిమ
గ్రావాంతంబుగ నేగి తోఁ దిరిగె నా♦రా జంతటం దూర్పుగాన్. 116

లయగ్రాహి. ఆతనిమహాజయవి♦భూతిపసమించునవి♦గీతరణకేళిపటి♦మాతిశయగ
ర్వ, శ్వేతునకు నాకితఁడు ♦ వో తగినజోడు వసు♦ధాతలమునం దనుచుఁ ♦ గా
తుకముతోఁ బ్రా, గ్జ్యోతిషపురాధిపుఁ డ♦భీతి నెదు రేగి ఘన♦హేతినికురుం
బమణి♦కేతనసముద్య, న్నూతనగభస్తిపరి♦ఫీతకకుబంతరము లై ♦ తనకు దారు
ణచ♦మూతతులు గొల్వన్. 117

ఉ. వైరిచమూసమూహము ల♦వారణ నన్నియు నప్పు డాతనిన్
ఘోరతఁ జుట్టు ముట్టుకొని ♦ కో యన నార్చెను దోన యద్భుత
స్ఫారతరార్భటిం బిరుదు♦సంకులుఁ దారలు బూరగొమ్ములుం
భేరులుఁ దమ్మటంబులును ♦ భీషణవృత్తిని బిట్టు మ్రోయఁగన్. 118

చ. బెడిదపుభంగిఁ దద్ధ్వనుల♦పెంపు నడంపుచు నంత నెంతయున్
వడి దనరారె నంగజన♦నాథుగుణక్వణనంబు దానిఁ దా
మడమలు ద్రొక్కుచున్ విశిఖ♦మండలి వెన్కనియున్ గరంబు బ
ల్విడిని సమస్తదిఙ్నృపుల♦వీనుల మేనుల నుక్కు దక్కఁగన్. 119

వ. అట్టిసమయంబున. 120

ఆ. అతనివింట వెడలు♦నమ్ములవేగమై, చిత్రి యేమి సెప్ప ♦ సేవలసిన
ముఖువు బిరుసు క్రోవి ♦ ముట్టించినతెఱంగు, చెఱువుకట్ట తెగిన♦బిఱుసు దోఁచె.

చ. డోనపయిఁ బాయ కెప్పుడును ♦ దూపు లెడల్పుచునున్నరీతిఁ దాఁ
జనుమరచేర్పునం దెపుడు ♦ జారక య మ్మరిఁబోని యున్నచా
డ్పున శ్రవణాంతసీమ నెపు♦డున్ వలయీకృతచాప మై నశిం
చినగతిఁ దోఁచెఁ దత్కరముఁ ♦ జిత్రరయంబునఁ బెక్కుదూపు లై. 122

వ. ఇత్తెఱంగున నప్పార్థివోత్తముం డత్యంతచిత్రం బైనధనుర్విద్యానేర్పు నిర్వహిం
చిన నుదంచితంబు లైనబాణపరంపరలచేత నరాతిసైన్యంబులందుఁ జిందఱవం
దఱ లగునరదంబును జినిగినకేతువులును జీకాకు పడురథికులును జడిసినసా
రథులును ద్రుంగినయేనుంగులును దునిసి పడినమావంతులును దుత్తుము రైన
యంకుశంబులును దునుక లైనపరిస్తోమంబులును బొలిసినయశ్వంబులును బొ
రలెడిరౌతులును బొడ వడంగినపల్లంబులును బొడిపొడి యైనపక్కెరలును
నుఱుము లైనపదాతులును నులిసినకంకటంబులును నుసి యైనకైదువులును
నుగ్గునూచం బైనయరిగెలును దెగి పడినయాభరణంబులును దెరలి పాఱుర
క్తంబులును దెట్టువలు గొన్నమాంసంబులును దెట్టలు గట్టినయస్థిశకలంబులు

ను జూపఱకు నద్భుతభయానకభీభత్సరసంబు లావహిల్లఁ జేసె నవ్విధంబున
నమ్మణిస్తంభనందనునియమందవిక్రమంబున నుక్కు దక్కురిపుసేనాంగంబుల
భంగిం గనుంగొని యతనిబలంబులు జయోత్సాహదుర్వారంబు లై యురువ
ణించె నయ్యెడం గలంగి పాఱునిజబలంబుల నిలువరించుచుఁ బ్రాగ్జ్యోతిషాధ్య
క్షుండు రోషకషాయితాత్ముం డగుచు నక్షయం బైనతనవిక్రమోత్సేకంబునఁ
బరానీకంబులు కాందిశీకంబు లై చీకాకు పడ భీకరంబునం దనరథంబు కళా
పూర్ణునిదిక్కునం బఱపించిన నతని దలకడచి తత్ప్రియసఖుండు చండబాహుం
డనువాఁడు వాఁడి మిగిలి యాయంగపతితోడఁ దలపడియె నపు డయ్యిద్దఱకుఁ
దద్దయుం బ్రొద్దు మహాయుద్ధంబు ప్రవర్తిల్లె నందు. 123

తే. పోర లతిచిత్రశరలాఘ•వంబు పేర్చి
పేర్చి యొండొరుపయి నేయఁ • బింజపింజ
గఱచుకొని పాఱుతూపు లొ•క్కటియ ప్రోలెఁ
గానుపించుచుఁ దలపించెఁ • గడలపోరు. 124

క. అనయముఁ గరలాఘవమి, ట్లొనరఁగ నేయుచుఁ బరప్ర•యుక్తము లెల్లం
దునుముచుఁ బోరఁ దదంతర, మునఁ గుప్పలు వడియె బాణ•ములశకలంబుల్.

వ. అట్టిసమయంబున మధురలాలసావల్లభుఁ డెల్లవిధంబులం ద్రుల్లుచుఁ దనకు నె
దిరించి కడుఁ దడవుగాఁ బోరుచున్నయవ్వైరివీరు బవరంబునకు వెఱఁ గందుచు
నతని గెల్చు టెట్లొకో యని తలంపు వొడమ ధనుర్ధరుం డైనస్వభావసిద్ధుం ద
లంచి మనంబునందు నమస్కరించి తదనుగ్రహలబ్ధంబు లైనయమోఘనిజధను
ర్బాణంబుల నుద్దేశించి యేమీ మీకును లోకంబులోనిశరశరాసంబులు సరి
యగుచు నింతసేపు పోరించుట సహింపవచ్చునే మీమహత్త్వంబుఁ జూపుట
కిదియే యవసరం బనుచు హుమ్మనుచు నుత్సాహంబున హెచ్చి మిక్కిలి యె
క్కు డైనహస్తలాఘవవిశేషంబున. 126

సీ. ఆవిభుఁ డేసెఁ గ్రూ•రాస్త్రి మట్టిద యేసె, దానివెన్వెనుకఁ గ్రొ•త్తగఁ బరుండు
నది యొర్వ కమ్మను•జాధినాయకుఁ డాత్మ, విశిఖపుంజము నేసె • వేఱె యొకటి
విమతుఁడు తనదుబా•ణము పింజ యేసిన, ట్లిరువురుఁ బైఁబయి • నేయ నేయ
పొరిది నిద్దఱవిండ్లు • సోఁకుట కొక్కింత, కడమగా శరరాజి•నిడుపు సాగెఁ

తే. దనవరుసయేటు వెస నేసి • ధనువు దునిమి
యంగవిభుఁ డంత రిపునియే • టడఁచి తద్భు
జాంతరముఁ దూఱి పాఱె నా•యంపచాలు
పుంఖముఖ మయ్యుఁ జేబల్మిఁ • బొగడఁ దరమె. 127

క. దానం బ్రాగ్జ్యోతిషధా, త్రీనాథునిసఖుఁడు ధరణిఁ • ద్రెళ్లుటయును ద
త్సేనలు చెల్లాచెద రై, నానాదిక్కులకు భయము•నన్ వెసఁ బఱచెన్. 128

వ. అపు డాచండబాహుపాటువలన నాటోపంబు దప్పి ప్రాగ్జ్యోతిషపతి యంగపతికి శరణు చొచ్చి తనశుద్ధాంతకాంతాశిరోరత్నంబులు కానుక యిచ్చె నంతఁ దద్వార్తచేతన భీతిల్లి కోసలప్రముఖులును మాగధుండును దమయంతన వశవర్తు లగుచు నమ్మణిస్తంభసుతు నభిమతార్థంబులం దనిపి యనుగ్రహంబు వడసి రివ్విధంబునం గళాపూర్ణుండు సకలదిగ్దేశాధీశుల జయించి తత్తత్ప్రియాంగనామౌళిమాణిక్యంబుల మధురలాలసాచరణమంజీరనిర్వాణంబుకొఱకు సాధించి యెందును నెదురు లేక యమందవిజయానందంబునం దిరిగి వందిమాగధవారంబులు కైవారంబులు సేయ నిజపట్టణంబు చేర నరుగుదెంచె నప్పుడు. 129

సీ. ఇంక నించుకవడి ♦ కిండ్లన విశ్రమిం, తము కూడ శారండు ♦ తడయ కనుచు
నెలమిట్టు దాఁటిన ♦ ధళధళ గాన్పించు, మనవీటికనకహ♦ర్మ్యంబు లనుచుఁ
గంటిరే యల్లగం♦గాసరయూసంగ, మప్రాంతవనరాజి♦మహిమ లనుచు
సకలదిగ్దేశముల్ ♦ చరియించితిమి గాని, యిట్టితోఁటలు గాన ♦ మెందు ననుచుఁ
తే. గనుఁగొనుం డోలిఁ గాన్పింపఁ♦గాఁ దొడంగె
గోపురము లవె యవె పైఁడి♦కోట లనుచుఁ
గ్రముకకంఠోత్తరపురంబు ♦ గ్రమ్మఱంగఁ
జూడఁ గంటిమి నేఁడు నీసొంపు ♦ లనుచు. 130

క. ప్రమదమున సంభ్రమించుచుఁ, దమతమవా రెదురుకొనఁగఁ ♦ దత్తద్వాస్తు
క్రమవీక్షణముల నధ్వ, శ్రమ మంతయు మఱచి వేడ్కఁ♦జనుచుఁ మఱియున్.

ఉ. తొల్లిటిప్రాంతపట్టణము♦త్రోవలు నల్లవె రోమపాదుఁ డం
దల్లుని ఋశ్యశృంగుని గృ♦హస్థత నింపుల ముంప సంపద
త్యుల్లసితంబు చేసి ప్రియ ♦ మొప్పఁగ నిల్పినయట్టిమేడ దా
నల్లదె కంటిరే నవన♦వాకృతి నిప్పుడు నొప్పెడుం గడున్. 132

తే. పూని కర్ణాత్మజుఁడు వృష♦సేనుఁ డాత్మ
హయము దాఁటించినట్టివాఁ ♦ గల్లయదిగొ
నాఁటి కది యబ్బురము గాని ♦ వీటిలోని
నేఁటి కిగ్గాడిగుఱ్ఱాలు ♦ దాఁటుచుండు. 133

ఉ. హారిసమృద్ధితో నిచటి ♦ కామడ నున్నది తూర్పునందుఁ గా
సారపురంబు తద్విభుఁడు ♦ సన్నుతశీలుఁడు సత్వదాత్ముఁ డీ
త్రోరవుపీడు కౌతుకము♦తో నొనరించె నతండు నిండు భూ
భారధురీణు నీయదిపఁ ♦ బటము గలెను దా నమూత్యుం గా 134

దంబులు రోధోంతరంబునం బిక్కటిల్ల మిక్కిలి నెక్కుడైనయక్కజపువైభవం
బున భూవిభుండు పురంబు ప్రవేశించె నయ్యవసరంబున. 135

ఉ. భేరులు లోనుగాఁ గలగ • భీరపువాద్యచయంబు మ్రోఁతలం
దోరపుప్రౌఢి మించెను గు • తూహలసంభ్రమజృంభమాణరా
మారభసాధిరోహణస • మాకులసౌధసమంజుహాసమం
జీరఝుళంఝుళధ్వనివి • శేషము లెంత ప్రజాసమృద్ధియో. 136

ఉ. ఆవిభుఁ జూచుకాంతలము • ఖావళి తోరణగండ్లశోభిలం
గా విలసిల్లె సౌధములు • ఖండితదిగ్జయధామచిత్రిత
త్పావనచారుకీర్తికృత • తర్జనభీతిసహస్రభావిభి
న్నావతరత్వహేమకమ • లామరసింధుజలౌఘమో యనన్. 137

తే. అతనిఁ జూడంగఁ బఱతేర • నడరి జాఱి
యొకతె కొప్పు విరాజిల్లె • నొకరిఁ బట్టఁ
బదరుమరునాజ్ఞఁ జని మెడఁ • బట్టి ద్రొబ్బి
తెచ్చు రోలంబభటు లనఁ • దేజరిలుచు. 138

ఉ. క్షోణితలేంద్రుఁ జూడ నొక • కొమ్మ వడిం బఱతెంచి యుల్లస
ద్వేణిభరంబుతో మొగపు • తీఁగె వలగ్నమునం దమర్చి యు
డ్డాణము తీఁగెగా నిడి మొ • దల్ వలగొన్నది చాలమిం గొనల్
ఫాణుల నుండఁ గాను మఱి • బాగుగఁ గానుకఁ బెట్టుకైవడిన్. 139

ఉ. గుబ్బెత యోర్తు వచ్చె నృప • కుంజరుఁ జూడ రతార్తసీవి దా
గొబ్బునఁ గట్టుచుం బయిఁట • కొంగది మాన్పఁగఁ బోలెఁ గాళ్ళపైఁ
బ్రబ్బికొనం గుచోద్ధతభ • రంబునకుం బయికాఁపువ్రాలెఁ ద
బ్బిబ్బుగఁ జేతికిఁ దొరకి • పెన్మిటివస్త్రి మురోవృతంబుగన్. 140

లయవిభాతి. జలక మపు డాడి యొక • చెలువ నునుఁగావిజిగి • వలువ వెసఁ గట్టుకొని •
జిలుఁగురవమాదా, వళపుదడి యొత్తుకచ • ములఁ బెనచి చుట్టుకొని • కెలన కది
కెన్జడల • మెలిపగిదిఁ దోఁపన్, గళితధృతి యోగిణియు • బలె నరుగుదెంచె నృప •
తిలకుని గనుంగొనఁగ • లలితకుచమధ్య, స్థలిఁ దరళమౌక్తికము • కలిగి హృద
యంబు వెలిఁ • దొలఁకిపడుసత్త్వమున • వెలుఁగు నటియింపన్. 141

ఉ. క్ష్మారమణుం గనుంగొనఁగ • గాటపువేడుకఁ బాఱుదెంచె నొ
య్యారి యొకర్తు మున్ జలక • మాడుచు వైచినకీలుగంటు దా
సారెకు జంఘలం బెనఁగ • సవ్యకరంబునఁ బాయఁ బట్టి శృం
గారరసంపుగిండి గల • కామునియూడెపుఁగత్తెయో యనన్. 142

తే. ఇత్తెఱంగునఁ బౌరుల • కెల్లనేత్ర, పర్వ మొనరించురూపునై • భవముతోడఁ
గ్రముకకంఠోత్తరమహాపు • రప్రవేశ, మాచరించి ఘనైశ్వర్య • మతిశయిలఁగ.

క. శుభతర మైనవిపంచిక, యభినవకౌముదికి నొసఁగి ♦ యాత్మసచివ్రున
వ్విభుఁడు నియమించె రూపా, నుభూతిజ్ఞకు నూపురముల♦నుం జేయింపన్. 144

వ. దానం జేసి యమ్మానవతియు నానందంబు నొందుచు నెందు నత్యపూర్వంబు లై
ననానాభూషణవిశేషంబుల నలంకృత యగుసమయంబునఁ బ్రసంగవశంబునఁ
జెలులవలన నాత్మబాల్యసమయసంప్రాప్తరత్నహారంబుసుద్ది విని ప్రాణవల్లభుని
ప్రథమానుగ్రహవిశేషం బైనయాభూషణంబు ధరియించుటకు నభిలాషం
బు వొడమ దానిం దెప్పించి నిజహృదయస్థలలంబి యగుటకుఁ దగునట్లుగా నిరుగ
డల కొన్ని మణులు నిలిపి తనసూత్రంబునం గ్రుచ్చి ధరియించి తనవిలాసంబు ప
రిఢవిల్ల సురటి గొని వరుసకడ కరిగి పరిచర్య సేయుచుండె నంత. 145

సీ. ఆయితంబుగఁ జేసి♦నట్టియందియజోడు, సత్వదాత్ముఁడు కరా♦బ్జమునఁ బూని
యచ్చటి కేతెంచి ♦ యధిపుఁ గన్బొమసంజ్ఞ, నయ్యింతియగ్రంబు♦నందుఁ బెట్టి
స్వామి నీ కొడఁబడ్డ♦సకలదిగ్దేశభూ, నాథశుద్ధాంతకాం♦తాశిరోమ
ణిప్రజల్పితనూపు♦రప్రకాండము లివె, యంఘ్రులఁ బూను మా♦యమ్మ యనుచు

తే. వసుధ సాగిలిమ్రొక్కిన♦వలదు వలదు, మ్రొక్క నాకును వందనా♦ర్హుఁడవు నీవు
మేనమామ వెఱుంగవు ♦ గాని నేఁటి,దాఁక నిది యంచు నతని కాం♦తరుణి మ్రొక్కె..

క. మ్రొక్కిన నతఁ డరు దందుచు, మిక్కిలి వెనువెన్క కొదిగె ♦ మేను వడంకన్
నిక్కం బిది సంకోచము, దక్కు మనియె సతియు లేచి ♦ తగువినయమునన్.

వ. అప్పుడు కళాపూర్ణుండు నవ్వుచు నతనిం జూచి యాచెలువ యన్నట్లు నిజంబుగా
వలయు సంకోచం బేల తత్ప్రకారంబు తెలియ నడుగుట గాక యని యిట్లనియె.

తే. తనదుశైశవమున నీవు ♦ తను నడిగిన
నీకులాఖ్యాదు లింతికి ♦ నేఁడు దోఁచె
నేమొ మే లయ్యెఁ దెలియుద ♦ మిపు డడిగిన
ననుచు నాపువ్వుఁబోఁడియా♦ననముఁ జూచి. 149

ఉ. నీదగుచిన్ననాఁటియల♦నిర్మలబోధవిశేష మిప్డు ల
బ్ధోదయ మయ్యెనో తిరుగ ♦ నుల్లములోన నితండ నీకు నో
పైదలి మేనమామ యగు♦పద్ధతి యెట్లది నేఁడు చెప్పు ట
ట్లాదట నాఁ డితం డడుగ ♦ నప్పుడు చెప్పమి యెట్లు చెప్పుమా. 150

వ. ఆశైశవంబున నట్టివిజ్ఞానంబు గలుగుటకుఁ గారణంబు నాఁ డడిగి తెలిసికొన
లేమికిఁ బశ్చాత్తాపంబు నొందుచుండుము నది యెఱుంగింపవలయు. 151

క. అన విని యాసతి యంతయు, వినుపించెద వినుఁ డటంచు ♦ విభునకు లీలం
దనచేతిసురటి విసరుచు, వినయమధురభణితి నిట్లు ♦ వినుపించెఁ దగన్. 152

సీ. అధిప మున్నతఁడు మ♦హారాష్ట్రదేశ మే, లెడునుగ్రహుం డను♦పుడమిఱేఁడు
మాతల్లి రూపాను♦భూతి యాతనియవ్వ, యితనికులీనత ♦ కెల్లనృపులు

కడు వేడ్కపడి తమ◆కన్నెల నిచ్చి సం, బంధబాంధవులుగాఁ ◆ బ్రాణసఖులఁ
బత్రిక లంప నం◆పఁగ నందు నెవ్వరి, వాంఛ నీడేర్తు నే◆వ్వరిని విడుతు

తే. ననువిచారముత్రోడ ని◆ట్టట్టు నుమనఁ
గడపె బహుకాల మది యన◆గణన గాఁగి
వగచి యొక్కొక్కనెపమున ◆ వారు మేరఁ
దప్పి యతనిపైఁ జేసిరి ◆ దండయాత్ర. 153

క. ఈతఁడు దా వెలుపలి యై, యే తెఱఁగున నైన నా◆గ[illegible]
భూతులఁ జేయుదు నని ప్ర,ఖ్యాతజనహాయాధిరూఢుఁ ◆ [illegible] .154

ఆ. ఇట్లు కడకుఁ దొలఁగు ◆ టెఱిఁగి యారాజులు, తిరిగి యొగి [illegible] ◆ [illegible]
రాజు లేనియట్టి◆రాష్ట్రంబుపైఁ జని, జయము గొనుట [illegible] ◆ [illegible] నుచు.

వ. ఇతండు నయ్యహితభూపతులు తిరిగి పోవు తెఱుంగు [illegible]
గాఁ జని యొకవిపినమధ్యంబున నిలిచి యాత్రేయపుల [illegible]
ననుచింత నొక్కింతతడవుండి చరితవృత్తానుసారంబున [illegible] 156

సీ. మిగులంగ ముట్టుపా ◆ టగుటఁ జేసె కలఁకి, [illegible] ◆ [illegible]
శ్రీఘంబ యేగుడెం◆చితి నసహాయత, నేమయ్యెనో పు[illegible] ◆ [illegible]
ప్రజ లేమియైరో వి◆పక్షభూపాలకు, లిది యెఱుఁగి [illegible] ◆ [illegible]
చొప్పు మార్చితిఁ బెక్కు◆చోట్ల శాత్రవభీతి, నావాగుఁ [illegible] ◆ [illegible]

తే. యేనె తిరిగిపోయెద నంటి◆నేని శత్రు
లెచట నె ట్లడ్డగింతురో ◆ యిదియుఁ దగద
యున్నచోటనె యుండి తా ◆ నుల్లమునను
సకలమును గాంచువాఁ డంత◆సుకృతి యొక్క. 157

క. అట్టిమహత్త్వముఁ గాంచిన, యట్టిబ్రతుకు బ్రతుకుగాక ◆ [illegible]
బెట్టిదియు నేల జనులకు, వట్టిప్రయాసంబు దాని◆[illegible]. 158

వ. అని యట్టిసర్వజ్ఞత్వంబు సాధించుటకు దృఢనిశ్చయంబున [illegible]
డై తురగాధిరోహణంబు నేసి వాసుదేవనిత్యసాన్నిధ్య[illegible] [illegible]యము
నాతీరంబున కరిగి యందు బృందావనంబున. 159

క. తా నెప్పుడు నతిభక్తిం, బూని కొలుచుబాలకృష్ణుఁ ◆ బురుషో[illegible]
త్తానశయుఁ వటపత్రశ, యానుఁ మది నిలిపి సలిపె ◆ [illegible]. 160

సీ. కొమరొందుమట్టియా◆కునఁ బవ్వళించి చూ, [illegible]
బాణియుగ్మంబునఁ ◆ బదిలంబుగాఁ బట్టి, మొగమున నిడుచు దాఁ◆[illegible]
జరణాంగుళీపాన◆జాతలాలాభిషి, క్తం బైనచిన్నిహా◆[illegible]
బూనిచూడ్కులకుఁ బ్ర◆హ్లానందశైత్యంబు, గులుకు నెయ్యపుముద్దు◆[illegible]

తే. నతనిమనమున నతిరత♦ధ్యానమహిమఁ
దిరముగాఁ బాదుకొన్న యా♦దేవిరూపు
వెలిఁ బ్రకాశింపఁ జేయుచు ♦ విష్ణుదేవుఁ
డధికకారుణ్యలీలఁ బ్ర♦త్యక్ష మయ్యె. 161

క. ఆతెఱఁగునఁ బ్రత్యక్షుం, డై తను నిష్టమును వేఁడు ♦ మని హరి పలుకం
బ్రీతివశత నించుకతడ, వీతం డేమియును బలుక ♦ నెఱుఁగక యుండెన్. 162

క. పదపడి ప్రబుద్ధుఁ డై త, త్పదపద్మంబులకు భక్తిఁ ♦ బ్రణమిల్లి తగన్
నుదుట ముకుళితకరమ్ములు, గదియించి వినీతి దనరఁ♦గా ని ట్లనియెన్. 163

క. అలఘుతరానందంబునఁ, బలుక నెఱుఁగకున్న వాఁడఁ ♦ బరమపురుష నీ
వలనన్ సర్వజ్ఞత్వము, గలుగుట నాకోర్కి దానిఁ ♦ గరుణించు దయన్. 164

వ. అని విన్నవించుటయు నద్దేవదేవుండు తనమెడ నున్న రత్నహారంబుఁ దిగిచి దీని నాయకరత్నం బెవ్వరిహృదయస్థలంబున నెంతతడవు సోఁకి యుండు వారికి నంతతడవును సర్వజ్ఞత్వంబును సకలవాక్పటుత్వంబును గలిగి యుండు ననియును బ్రాహ్మణమనోవ్యథఁ గావించువారియొద్ద నిది యుండ దనియు నానతిచ్చి యిది యతనిచేతి కిచ్చి యంతర్ధానంబు నొందె నితండు నమ్మహనీయహారంబు వడసి వచ్చువాఁ డవ్వనంబులో నొక్కదేవాలయంబునందు. 165

సీ. మెఱుఁగెక్కి బిగువు లై ♦ మీఁటిన నవియు న, ట్లొంపొందుగుబ్బపా♦లిండ్లతోడఁ
గడుఁ గృశత్వంబున ♦ బిడికిటిలోపల, నడఁగెడుబడుగునె♦న్నడుముతోడఁ
జిఱునవ్వు వెలినిగ్గు♦చిలుకుచుఁ దనరారు, తళుకు లేఁజెక్కుట♦ద్దములతోడ
జగతి నెందును లేని♦చక్కఁదనాన సొం, పగుచిన్ని ముద్దునె♦మ్మొగముతోడఁ
తే. గరమువిలసిల్లుసకలాంగ♦కములతోడ, రహిఁ దనర్చునలంకార♦మహిమతోడ
ద్వారశాఖలదండ నిం♦పారుచున్న, ప్రతిమ నొక్కటి చూచె భూ♦పాలచంద్ర.

క. చూచి మనంబున మెచ్చుచు, నాచేరువ నితఁ డటుండ ♦ నంతటిలో భ
వ్యాచారశీలుఁ డచటికి, వాచంయముఁ డొకఁడు మార్గ♦వశమునఁ జేరెన్.

తే. చేరి కాషాయవస్త్రంబు♦చెఱఁగు విసరు
కొనుచు హరిహరి యనుచు నిం♦పున నొకింత
తడవు గూర్చుండఁ దత్సవి♦ధప్రదేశ
మంటపంబున నధ్వశ్ర♦మంబుకతన. 168

సీ. ఆయతీశ్వరుఁ డంత ♦ నతిరమ్య మైనయా, మెప్పంపుఁబూఁబోఁడి♦యొప్పుచూచి
భళిర శిల్పకులేంద్ర♦బ్రహ్మను మీఁఱె తే, పగిదిఁ జేసితిర యీ♦ప్రతిమ ననుచుఁ
దనమదిఁ గడు మెచ్చి♦తల యూఁచుచునునిట్టి, పడఁతులుగలరొకో♦పుడమిననుచు
నిట్టిది సన్న్యాసి♦నీక్షింపఁ దగ దని, మాఱొమ్మొము వెట్టుచు ♦ మఱియు మఱియు

తే. నిచ్చఁ గ్రమ్మఱఁ జూచుచు ♦ నేమి చెప్ప
నతనువికృతికి లో నయ్యె ♦ ననుచుఁ జెప్పి
కొంతసంకోచ మంద నా♦కొమ్మ తెఱఁగుఁ
గని తొలఁగి పోయె నొకనెపం♦బునను మంత్రి. 169

క. జనపతియు భార్యవదనముఁ, గనుఁగొని యేమయ్యెఁ గడమ♦కథ కౌతుకముం
దనరింపుచున్నయది నా, కును వినుపింపంగ వలయుఁ ♦ గోమలి యనియెన్.

చ. అన నిఁక నేమి చెప్పుదు జ♦నాధిప యాయతిముఖ్యుఁ డంత నె
మ్మనమునఁ బట్ట లేక ప్రతి♦మన్ బిగియారఁ గవుంగిలించె నిం
పొనరఁగ లేచి వచ్చి కడు ♦ నొక్కమఱుంగున నప్డు సుగ్రహుం
డునికి యెఱుంగమిన్ నగియె ♦ నుండఁగ లే కితఁడుం గికాకికన్. 171

వ. నగుటయు నతం డది వినియు విననిచందంబుఁ గల్పించుకొని తత్ప్రతిమాలింగ
నం బాకయదృచ్ఛాచేష్టావిశేషంబుగాఁ గల్పించుటకుఁ దాత్కాలికయుక్తి న
ద్దేవాలయంబున వెండియుం గలదౌవారికాదిప్రతిమల నట్ల యాలింగనంబు చే
యుచు నమస్కరించి తత్ప్రదక్షిణంబు సేయం దొడంగినసుగ్రహుండును నతని
కపటచేష్టల తెఱం గెఱింగి యింతచేసినఁ బూర్వంబు నేఁత నే నెఱుంగుదును
గదా యది మఱువ ననుచు మఱియుఁ బరిహసించె దాన నయ్యతి యతివ్యథ
మానమానసుం డగుచుఁ గడు నలిగి యిది తుదిగా నీమొదలియెఱుక యెం
తగల దంతయు విని పాతం బయ్యెడు మని శాపం బిచ్చె సుగ్రహుం డతిభ
యాకులుం డగుచు శాపమోక్షణంబు దయసేయు మని పాదంబులం బడి లే
వకుండె నయ్యతీశ్వరుండును. 172

క. నాయీరహస్యచేష్టిత, మేయెడ నేనియును నుబ్బ♦నేని గలుగు నీ
పోయినమది గ్రమ్మఱఁగఁ ద, దాయత్తత వెలయు నప్రి♦యము మది లేమిన్.

ఆ. అనుచుఁ జనియె నతని♦యాశాపమహిమచే, నెఱయసుగ్రహుండు♦మఱచిపోయె
నాక్షణంబ తుదగ ♦ నటు ప్రథమముగ వి, జ్ఞాత మగుప్రపంచ♦జాతమెల్ల. 174

తే. అట్లు విస్మృతసకలపూ♦ర్వాత్మచరితుఁ
డగుట నీతఁ డెఱుంగ లేఁ ♦ డయ్యెఁ దిరుగఁ
గైకొనంగఁ దదాదిమ♦క్షణమునందె
యొకశుచిస్థలి నిడినహా♦రోత్తమమును. 175

తే. బ్రాహ్మణవ్యథ గావించు♦పాపమతికి
నిది నిలువ దంచు హరిపల్క ♦ మొదల వినియు
నతని వెతఁ బెట్టి కోల్పోయె ♦ హార మితఁడు
దైవఘటన యెవ్వారికిఁ ♦ దప్పు టరుదు. 176

క. ధర నెవ్వారలు చేసిన, దురితంబులు నుచ్చరింప • దోసమఁట మహా
పురుషుల కొకకొఁద యొకచోఁ, బొరసిన నది పగటుపాప•ము వృథా జనునే.

ఉ. అంతట దైవసంఘటన • నచ్చటు వాసి యతండు దివ్యదే
శాంతరముం జరించుచు ని•జాహ్వయవంశచరిత్రవిస్మృతిన్
భ్రాంతునిలీల మత్తుగతి • బాలునికైవడి నెద్ది గన్న న
త్యంతము నద్భుతం బగుచు • నాత్మకుఁ దోఁచుచు నుండ వర్తిలెన్. 178

క. ఆదిమసంకేతగ్రహ, ణాదులు విస్మృతము లగుచు • నాభ్యాగుణజా
త్యాదివ్యవహారజ్ఞత, లేదయ్యెను నితని కపుడు • లేశం బైనన్. 179

చ. వెనుకఁ గ్రమక్రమంబున న•వీనముగా నుదయంబు నొంది పెం
పొనరె నృపాల యీతనికి • నుత్తమమధ్యమవృద్ధకర్మద
ర్శనమున ద్రవ్యకర్మగుణ•జాతివిశేషవివేచనంబు బా
లునకునుబోలె మానసము•లో నిఖిలవ్యవహారహేతు వై. 180

క. తనకులనామాదులు ద, క్కన శేషము నిట్లు వెలసెఁ • గాని యతఁడు భూ
జనవర యవి మెఱుఁగఁడె యెం,దును దద్జ్ఞులు నేఁటిదాఁక • దొరకక యునికిన్.

వ. ఇవ్విధంబునఁ బరిభ్రమించుచు నొక్కనాఁడు గంగాసరయూసంగమప్రాంతవనం
బు చేరి వర్తిలుచుండఁ దత్కాలంబునందుఁ గాసారపురం బరాజకం బైన నం
దుఁ గలమంత్రిప్రముఖరాజపురుషులును జారులును రాజనిశ్చయార్థు లై యు
త్తమగజంబు నలంకరించి దానికరంబున నొక్కపుష్పమాలిక యిచ్చి యిది
యెవ్వనికంఠంబునం దగులవైచు నతండు మనకు రా జని దైవప్రార్థనాపూర్వకం
బుగా నియమంబు చేసికొని దానివెంబడి నేతేర నది యేతెంచి తనతొండంబున
నున్న పుష్పమాలిక యాసుగ్రహుని మెడ వైవ నరాజకత్వదుఃఖదుర్బలు లై యు
న్న యామంత్రిముఖ్యుల కందఱకు నటమున్న యితనిదర్శనమాత్రమున నొక్కస
త్త్వవిశేషం బుదయించె నయ్యుభయనిమిత్తంబుల నత్యంతసంతుష్టు లగుచు నత
నిఁ దద్గజారూఢునింగాఁ జేసి పురంబునకుం గొనిపోయి రాజ్యాధిపత్యంబునకుం
బట్టంబుగట్టి తత్స్వరూపమాత్రంబ తమకు మున్ను సత్త్వదాయకం బగుట సం
స్మరించి సత్త్వదాత్ముం డని ప్రశంసించిరి యితనినామజాత్యాదు లప్పటికప్రసిద్ధంబు
లగుట నదియె పెరుఁగుచు దిక్కులం బ్రఖ్యాతం బయ్యె నట్లు కాసారపురాధీశ్వ
రుం డై రాజ్యభోగంబు లనుభవించుచు నంతట భవజ్జననీజనకు లయినసుము
ఖాసత్తిమణిస్తంభులఁ దనపురంబున నిలుపుకొని సేవఁ జేయుచుఁ గ్రమంబున
నీకు నమాత్యుం డయ్యెఁ దత్ప్రకారంబులు విస్తీర్ణంబుగా శైశవంబునంద
యేను నీకు విన్నవించినదానఁ దలంచికొను మవ్విధంబున నమాత్యుం డైనవె
నుక నంగదేశం బాశ్రయించి యందుఁ గ్రముకకంఠోత్తరనామధేయపురం బైన
యీపురంబు నూతనంబుగ నిర్మించి నిన్నుఁ బట్టంబు గట్టినది నీకు విదితం బై

నది చెప్ప నేల యోవిశ్వవిశ్వంభరామండలేశ్వర యీసత్వదాత్మునికులనామా
దిప్రకారంబులు పూర్వంబున నతఁ డడుగ నపు డేను జెప్పకుండుటను నిప్పుడు
చెప్పుటకు మఱియు నాఁటిసకలజ్ఞానోదయంబునకు నిమిత్తం బడిగితి గది విన్న
వించెద విన నవధరింపుఁ డని యి ట్లనియె. 182

సీ. అట్లు సుగ్రహుఁడు ము♦న్నా దేవతాలయం, బునఁ బెట్టి క్రమ్మఱఁ♦ బుచ్చుకొనఁగ
మఱచినయట్టియ♦మ్మణిహారమును మధు, రాపురాశ్రయుఁ డొక♦బ్రాహ్మణుండు
దైవవశంబునఁ♦ దా నచ్చటికి వచ్చి, కని పుచ్చుకొని పోయి♦ తనగృహమున
బహువర్షముల్ వేల్పు♦బలె భక్తిఁ బూజించి, యంతట నిది త్రిలో♦కాధిపతికి

తే. యదుకులాభరణంబున♦కచ్యుతున కు
పాయనంబుగఁ గొనిపోవు♦ టర్హ మనుచు
ద్వారవతి కేగి యతనిసం♦దర్శనంబు
వడసి కానుకగాఁ బెట్టెఁ♦ బార్థివేంద్ర. 183

చ. అనయముఁ బ్రీతితో హరియు♦ నాతనికానుక యాదరించి కై
కొని తదభీష్టవస్తువులు♦ గొబ్బునఁ దాఁ గృపఁ జేసి యప్పు డిం
పొనరుచు దండకాకృతిస♦ముజ్జ్వలసంస్తవలీల కెంతయున్
ఘనముగ మెచ్చి యిచ్చె మణి♦కంధరనామునకున్ ధరాధిపా. 184

చ. అతఁడు మహాప్రసాద మని♦ యప్పుడు దానిఁ దగన్ ధరించి బా
లతఁ గనుపట్టువిష్ణునిక♦లాపము గావునఁ దద్భుజాంతర
స్థితి కిది చాల కొప్పి గళ♦సీమన యెంతయు గుప్త మై తదీ
యతరళమీరుచిద్గుణము♦ నాతనికిన్ హృదయంబు సోఁకమిన్. 185

ఉ. ఆమణికంధరుండు తుద♦యం దలఘుప్రతుఁ జేర్చె దాని నా
భూమిసురుండు నీ కొసఁగె♦ భూరికృపోన్నతి నిచ్చి తీవు నా
కోమహితాత్మ తత్తరళ♦ మొప్పఁగ నాహృదయంబు సోఁక ను
ద్దామసుబోధ నైతి శిశు♦తాసమయంబున నట్లు మిక్కిలిన్. 186

ఉ. క్ష్మావరచంద్ర నీవు ప్రథ♦మంపుజనిన్ మణికంధరుండ వై
యావిధిఁ గృష్ణుచేఁ బడసి♦ యంతట నిజ్జననంబునందు భూ
దేవవరేణ్యుచేఁ బడసి♦ దివ్యము నమ్మణిహారముం గృపై
కావృతబుద్ధి సి ట్లొసఁగి♦ యంతగఁ జేసితి నన్ను మన్ననన్. 187

క. ఇటు నటు నేఁ గదలఁగ నం, తట హృదయస్థలముఁ బాసి♦ తన్మణికడ కే
గుట నుడిగెఁ దెలివి య ట్లా, దట నీమంత్రీశుఁ డడుగు♦తఱి నవనీశా. 188

వ. కావున నప్పుడు సత్వదాత్మునినామజాత్యాదు లేను జెప్పకుండుట కిది కారణం
బు నాఁ డట్లు బోధోదయం బగుటయు నుడుగుటయు నేతన్మాలంబు లని యె
వ్వరు నెఱుంగకుండుటను నిది సామాన్యహారంబ యనుతలంపున మావారు

దాఁచి మఱచుటఁ జేసి నాఁటనుండి నేఁటిదాఁక నిద్దివ్యహారం బెన్నఁడును ధ
రియించుటయు లేదు నేఁ డాభరణభరణసమయంబున బ్రసంగవశంబునఁ దలం
చుకొని చెలులు తత్ప్రాప్తిప్రకారం బెఱుంగింప నిది సుముహూర్తలబ్ధం బైన
ప్రథమభూషణం బనియు భవద్దత్తం బనియు సత్యాదరంబునఁ దెప్పించి హృ
దయభాగస్పర్శనాయకరత్నంబుగా నిపుడు ధరియించియున్నదాన నిచ్చోటికి
నిపుడు నూపురంబులు గొనుచు సత్వదాత్ముం డేగుదెంచిన నింతలోపలికొలు
పునకు వచ్చుపాటిచనువుకలిమికి నితం డింతభాగ్యవంతుఁడొకో యని యొ
క్కించుక భావింప నతనిజాత్యాదు లిన్నియు మదీయహారనాయకమాణిక్యంబు
మాహాత్మ్యంబున నిట్లు చెప్పఁ దోఁచె భూతభవిష్యద్వర్తమానభువనప్రపంచం
బునందు నెద్దియైన దేవరకుఁ దెలియవలసినయది కరతలామలకసమానం బై
కనంబడియెడు దీని ధరియించి చూడుఁ డని యనుపమస్తనకుంభలక్ష్మి తెఱచా
టున నర్తకి తెఱంగునం గించిత్ప్రకాశాప్రకాశరూపం బగుచు నపూర్వంబు
నెఱవ నమ్మహనీయరత్నమాలిక తనదుపయ్యెద వెలుపలికిం దిగిచినం జూచి యా
జగతీవల్లభుండు. 189

ఉత్సాహ. తివకు మట్ల యుండనిమ్ము ♦ తిరుగఁ బుచ్చుకొనుట యొ
ప్పువునె నీకు నిచ్చినట్టి♦హార మట్ల యుండఁగా
నువిద దీనిమహిమఁ దెలుపు ♦ టొప్పుఁ గాక యన భళీ
యవనినాథ జాణవిధియు♦పాయ మనుచు నవ్వుచున్. 190

తే. ఒరుగుమీఁదటఁ జేరి కూ♦ర్చున్నప్రియుని
యురము తరళంబు సోఁక మే♦ నొయ్య వంచి
కనఁగ వలసినయది గనుం♦ డనుచు నంతఁ
గుచభరాలసవోలె న♦క్కునను వ్రాలె. 191

క. వనజాక్షి యిపుడు గనవల, సినయది నా కిదియె యంచుఁ ♦ జెలువుఁడు తమకం
బునఁ గౌఁగిలించె నిరుగే, లను బిగియారంగ మధుర♦లాలసఁ బ్రేమన్. 192

చ. మదితమి నంతటన్ నిలక ♦ మానవనాథుఁడు చిత్తభూవశం
వదబహుచేష్టితుం డగుచు ♦ వర్తిల నేమిటికిం గడంగి యొ
య్యది దొరకొంట మే లనుచు ♦ నబ్జజుఁ డిద్దరఁ జంచలాత్ములన్
సదృశుల లెస్స కూర్చె జత♦నంబున నంచు లతాంగి నవ్వఁగన్. 193

ఉ. అంతట నెట్టకేలకుఁ బ్రి♦యాంగనప్రార్థన నవ్వసుంధరా
కాంతుఁడు తేటతెల్లమిగఁ ♦ గాంచె దదుక్తతథాప్రపంచ మ
త్యంతము సత్య మౌట మహి♦తం బగుతత్కుచమధ్యరత్నసం
క్రాంతునిహృత్ప్రదేశ మెసఁ♦గన్ మది నించుక పారఁ జూచుచున్. 194

వ. అంతట సత్వదాత్ముండు శాపమోక్షంబున నాబాల్యానుభూతపదార్థజాలం బం
తయుఁ దనంతన యాత్మసంస్మరణగోచరం బగుచు నటమున్న మధురలాలసచేతఁ
దా వినినవి కలిగి సరిదాఁకుచుఁ బ్రమోదంబు నద్భుతంబును నాపాదించుచుం
డ నేగుదెంచి తగినయవసరంబు దెలిసి యాకళాపూర్ణమహారాజుం గాంచి త
నకుఁ బునఃప్రాప్తం బైనయామొలుక తెలుఁగు విన్నవించెనేమో యిట్లు శాప
విముక్తుండ నైతి నని యనేకప్రకారంబుల నాపుణ్యదంపతుల సంస్తుతించి తొ
ల్లింటినాఁటిమహారాష్ట్రరాజ్యభోగంబుకంటె ననేకగుణంబుల నధికం బై యిప్పటి
దేవరపాదపద్మసేవ పరిపూర్ణసౌఖ్యంబు నొసంగుచున్నది యది యెల్లకాలంబు నా
కుఁ గలుగ ననుగ్రహింపవలయు నని సాష్టాంగప్రణామం బాచరించె నతండు
మధురలాలసాబంధుత్వవిశేషజ్ఞానంబున నతని నెప్పటికంటె మిక్కిలి గారవించి
గృహంబున కనిపి మఱియు నభిమతవస్తుబోధసాధనేచ్ఛల మధురలాలసాపరిరం
భణసుఖంబు లనుభవించుచుండె నప్పుడు. 195

ఆ. ఉభయహృదయదేశ♦యుగపన్మణిస్పర్శ
మహిమ నొక్కొకరి♦మక్కువపస
లొక్కమాఱె యొక్క♦రొకరి కేర్పడఁ దదా
శ్లేషసుఖము మిగులఁ ♦ జిత్ర మయ్యె. 196

క. శుభధర్మశీల యగువ, ల్లభయత్నముచేత నపు డి♦లాపతి దనపై
నభినవకౌముదికిం గల, సుభక్తి గని తదుచితంబు ♦ చొప్పడ నడిపెన్. 197

చ. అలఘుతరానుభావ యగు♦ హైహయకన్యకహారశక్తిచేఁ
దెలివియు వాక్పటుత్వమును ♦ దేజరిలన్ నిజపూర్వవాసనా
బలముల వల్లకీరణన♦పాటవ మెంతయు మీఱ దిద్దె భూ
తలవిభుఁ డగ్రతం దనరి ♦ తద్దయు గానకళాప్రవీణగన్. 198

చ. సకలమహీజనావనవి♦చారము సంధిల నంత నోలిమై
నకలుషధర్మశోభిని మ♦దాశయపుత్త్రికయత్న మొప్ప భ
ర్తకుఁ దెలిపెన్ స్వరాష్ట్రపర♦రాష్ట్రగుణాగుణవర్తనల్ సనా
యకపరిరంభకాలముల ♦ నప్పటికప్పటి కెచ్చరింపుచున్. 199

సీ. తా విన్నకన్నయ♦ర్థము చెప్ప కడఁచితి, వని తెల్పి శిక్షించుఁ ♦ దనదుచెలుల
రిపులకు లోనిచ్చె ♦ నపరాధి యయ్యె నీఁ,డని యమాత్యులతప్పు♦లరసి యతఁడు
ప్రముచ్చిలఁ దలఁచె నీఁ ♦ డిచ్చలో నని మూఁద,లించి దండించుమ♦లిమ్లుచులను
నాలితో రే యీతఁ ♦ డతిమాత్రమున నగ్గెఁ, దగ దని చెప్పించుఁ ♦ దగినరీతి
తే. మధురలాలస సపరిరం♦భణవిశేష
సమయహృద్దేశఘటితత♦చ్చారుహార

తరళమాహాత్మ్యమున సమ♦స్తజ్ఞుఁ డగుచు
భువన మరుదంద నాకళా♦పూర్ణుఁ డపుడు. 200

వ. అంత నొక్కనాఁ డతండు మధురలాలసతోడ నేకాంతంబున నుండి సర్వజ్ఞత్వకారణదివ్యమాణిక్యప్రశంసాప్రసంగంబున విష్ణుదేవునిమాహాత్మ్యంబు తలంపునం బొడమఁ దదీయకీర్తనం బిహపరసాధనం బని సంభావించుచుఁ దత్ప్రసంగవశంబున. 201

తే. ఆదిజన్మంబునందు న♦నంతశయన, పద్మనాభునిసన్నిధి♦భాగవతుల
వచనమున రమావిష్ణుసం♦వాదనకథ, తా నొనర్చుట మదిలోనఁ♦దలఁచుకొనియె.

క. ఈపగిదిఁ దలఁచుకొని సుక, లాపంబుగ దాని మధుర♦లాలస మధురా
లాపములచేత వినుటకు, భూపాలునిమదిని వేడ్క ♦ పొడమెఁ మిగులన్. 203

ఆ. ఇట్లు వేడ్క వొడమ ♦ నిందుబింబానన, యాననంబు చూచి ♦ యానృపాలుఁ
డాదరాతిశయము ♦ ననురాగమును గరం, బలరుచుండ నిట్టు ♦ లనుచుఁ బలికె.

ఉ. ఆదిమ మైనజన్మమున ♦ నంగన యేను రమాముకుందసం
వాదము కావ్యరూపమున ♦ వర్తిలఁ జేసితి నంచు వింటి బా
ల్యోదితతావకీనమధు♦రోక్తులలో నది నీమణీగుణ
శ్రీ దనరార నారసి య♦శేషము నిప్పుడుఁ జెప్పఁగాఁ దగున్. 205

క. నీపరిరంభణమహిమను, దీపిత మగు తెలివి వేళఁ ♦ దిరముగ నది యే
నోపడఁతి కనుట లే దెదఁ, బైపై నీమీఁదితమిని ♦ భాసిలుచునికిన్. 206

వ. అని పలుకుప్రాణవల్లభునిపలుకులకు నగుచు నమ్మగువ యోజగతీవర దేవరమదికిపు డెయ్యది ప్రియం బదియె చేయుట నాకునుం బరమప్రేమాస్పదంబు గావున నప్పావనకథయెల్ల వినుపించెద విన నవధరింపు మని పలికి తనకు సకలజ్ఞాననిదానం బగుచు హృదయప్రదేశంబున నలంకరింపుచున్న దివ్యహారనాయకమాణిక్యంబునకు నంజలిచేసి తదీయప్రాప్తికారణంబు లైనయాకళాపూర్ణుని నలఘువ్రతు మణికంధరుఁ గృష్ణుని విప్రుని సుగ్రహు వటపత్రశాయిని హృదయంబునఁ దలంచి యీగురుపరంపర నాకు ననుగ్రహకారిణి యగుఁ గావుత మనుచుం బ్రణమిల్లి యాలక్ష్మీనారాయణసంవాదకథ తొల్లిటిమణికంధరోక్తప్రకారంబున నిట్లని చెప్పం దొడంగె. 207

సీ. అమృతపూరాశ్చర్య♦తమవిరజానదీ, సీమావరుద్ధసం♦స్మృతికతంబు
పరిగణనాతిగ♦బ్రహ్మాండబుద్బుద, ప్రకృతిపాథోధిపా♦రాయితంబు
సూర్యచంద్రాగ్నితే♦జోనిరపేక్షణ, ప్రాకృతస్వప్రభా♦భాస్వరంబు
స్వేచ్ఛాగృహీతస♦మిద్ధవిశుద్ధస, త్త్వశరీరసత్యము♦క్తవ్రజంబు
తే. నగుచుఁ బెంపొందునిఖిలవే♦దాంతసిద్ధ
పరమకళ్యాణగుణచణ♦బ్రహ్మతత్త్వ

సతతసాత్త్వికక్రియావిభూ♦షితనిజాను
భవసుఖితకోవిదము శౌరి♦పరమపదము. 208

తే. చిదచిదీశ్వరాత్మకమున♦శేషజగదు, పాశ్రయముతో యహుతవహ♦పవనవియద
హంక్రియామహదవ్యక్త♦కావరణము, నగునజాండాలి కవలన♦జ్జగముమెఱయు.

క. గణుతింపఁ బ్రకృతిదోషము, లణుమాత్రము లేవు గాని♦ యచటఁ బరఁగుస
త్ప్రణుతబ్రహ్మాదిజగ, ద్గుణమహిమ లనంతకోటి♦గుణత సమృద్ధిన్. 210

క. అరము నరణ్యము ననఁగా, శరధు లమృతచయము లచట ♦ శతకోర్మిసము
త్కరశీకరశీతలతల, మరుదురుపులకితతటద్రు♦మము లై యమరున్. 211

క. ఆవిష్ణులోకమున కన, మావాహిని విరజ యమరు ♦ మానితమోక్ష
శ్రీవరణరాగభాగవ, తాళీశుభలగ్నసమయ♦యవనిక పోలెన్. 212

శా. ఆసింధూత్తముచేరువన్ సరసి యొం♦డై రమ్మదీయంబు నా
భాసిల్లున్ జలనీలికాకబరికా♦పద్మాస్యపుష్పంధయా
ళీసంవీక్షణవీచికావళిమృణా♦ళీబాహుకోకస్తన
శ్రీసంవాదితమూర్తిము క్తిపదల♦క్ష్మీమండలీకర్త యై. 213

తే. ఆసరోజాకరముపొంత ♦ నతిశయిల్లు, బిల్వభూరుహ మొకటి శో♦భితపలాశ
విసరకిసలయసముదయో♦ల్లసనమహిమ, నవిరళస్థితశుకపుంజ ♦ మనఁగఁ దనరి.

ఆ. ఇంపు మీఱ నచట ♦ నెంతయు నశ్వత్థ, శాఖి యొకటి సామ♦సదన మనఁగ
మహిమతోసువర్ణ♦మయము శాఖాత్రయీ, శోభితంబు నగుచు♦శ్రుతులుపొగడ.

చ. నెలకొని యమ్మహీరుహము♦నీడను బంచశతాప్సరస్సుమ
ధ్యలు సుమచూర్ణకజ్జలప♦టాభరణంబు లనేకముల్ కరం
బుల ధరియించి వర్తిలుచు ♦ ముక్తత నచ్చటి కేగుదెంచువా
రల కెదురేగి చేయుదురు ♦ ప్రౌఢిమ సంధిలఁగా నలంక్రియల్. 216

సీ. కలికికన్గొనలచూ♦పుల పేరఁ బర్వము, వ్వపునల్లఁగల్వలు ♦ వైచి వైచి
మందహాసము లను♦చందనోదకములు, పలుమాఱు మోములఁ ♦ జిలికి చిలికి
హారంబు లిడుచు బా♦హారుచిచ్ఛలమున, భుజములందు హరిద్రఁ♦బూసి పూసి
శ్రుతిభూషణము లమ♦ర్పుచుహస్తకాంతికుం, కుమములు చెక్కిళ్లఁ♦జమరిచమరి

ఆ. యలరఁ జేయునచ్చ♦రలపిండుముత్తిక, న్యలను బెండ్లియాడి ♦ బులియుచున్న
క్రొత్తపెండ్లికొడుకుఁ ♦ గొమరులసయ్యాట, లాడుతద్విధూవ♦యస్య లనఁగ.

వ. ఇవ్విధంబునఁ బరమాద్భుతం బైనయాభువనోత్తమంబునందు. 218

తే. ఉభయకర్మతంత్రులకు న♦యోధనీయ
మగుట నామ్నాయము లయోధ ♦ యని నుతింప
వాఙ్మనసగోచరము గాని♦వైభవమునఁ
బ్రబలు రాజీవలోచను♦రాజధాని. 219

సీ. ఘటమంచుఁబటమంచుఁ • గాఁగుయుక్తులఁ బెంచు, దుష్టతార్కికులకు • దూరమగుచు
శ్రుతియంచుస్మృతులంచు • శుష్కకర్మము లెంచు, మీమాంసకులకప్ర • మేయమగుచు
ఝరియంచుఖరయంచు • జనులవీనుల నెంచు, శబ్దైకరతులక • సాధ్యమగుచు [గుచు
మృషయంచు నిషయంచు • విషయోక్తిఁ గలహించు, నద్వైతపరుల క • సాధ్య
తే. గృష్ణ విష్ణో హృషీకేశ • కేశవ యను [మగుచుఁ
భక్తున కొకప్పుడును దుర్ల • భంబు గాక
పరఁగుఁ బ్రకృతివికారదు • స్పర్శతరము
గురుతరానందఘురము వై • కుంఠపురము. 220

చ. తడఁబడుచుండు నందు నమృ • తంపుఁగొలంకులు రౌప్యభూములన్
వెడలుపుపచ్చరాచలువ • నేలలు పచ్చికచోట్లు గెంజిగిన్
జడిగొనుపద్మరాగమణి • సౌధములం దలిరాకుబ్రమాఁకులుం
బడఁతులపిండుభిత్తిగత • భాసురతత్ప్రతిబింబజాలముల్. 221

క. పరమసుమనోమనోజ్ఞక, కర మాత్మారామపరవి • కాసము దనరం
గరువపుచరితలగరితల, గరగరికలగరిమ నగరి • గరిమకు నమరున్. 222

చ. విరులు రచింప నేల తమ • విం తగునవ్వులసొంపు గల్గఁ గ
స్తురికలయింపు లేల తమ • చొక్కపుఁజూపులయింపు గల్గఁ గ
ప్పురముల ముగ్గు లేల తమ • పుణ్యనఖద్యుతి పెంపు గల్గ నం
చరుదుగఁ జూపఱుల్ పొగడ • నయ్యెయిలీలఁ జరింతు రంగనల్. 233

సీ. విరులపాండిమ పేరఁ • బరిశుద్ధసత్త్వంబు, తలిరాకునెపమున • నలఘుకృపయు
దళమిషంబున నాత్మఁ • గలకృష్ణకాంతియుఁ, బుప్పొళ్లు నాఁ గల్మి • పొలఁతిడాలు
మధుకైతవమున స • మ్మదబాష్పధారలు, కళికాంచలంబునఁ • బులకములును
సౌరభసంజ్ఞను • జ్ఞానవాసనయుఁ బే, రెలమి పేరిటిసౌఖ్య • విలసనంబు [రూప
తే. వెలిఁ బ్రకాశింప నిత్యము • క్తులు నిజేచ్ఛఁ, గొమరుమీఱంగఁ దరులతా • కుంజ
ధారు లగుచు వర్తింతురు • తత్పురంబు, బహువిధోద్యానవాటికా • భ్యంతర [ములు.

చ. అళిశుకకోకిలాదివపు • రాశ్రయలీల దమున్ భజించుని
త్యుల సుమనఃఫలాదిపరి • తుష్టులఁ జేయుచు వారు దాము ము
క్తులకు వినోదలీల సమ • కూర్తురు వృక్షలతాదులైనవా
రలు హరిదాసు లెప్పుడుఁ బ • రస్పరభక్తిపరాయణుల్ గదా. 225

సీ. కొన్ని సౌభాగ్యసం • పన్నలక్ష్మీపదాం, భోజలాక్షాలక్ష్మ • పూజితములు
కొన్ని భూదేవివి • ఘూర్ణత్కటాక్షవీ, క్షాపక్ష్మలతగుళు • చ్ఛవ్రజములు
కొన్ని నీళానఖాం • కూరవిన్యాసచం, ద్రకితప్రవాళసం • తానకములు
కొన్ని భాగవతలో • కోన్నతక్రీడావి, భూషితచ్ఛాయావి • శేషితములు [దుఁ
తే. నగుచుఁ బరవాసుదేవవి • హారకుతుక, విభవముల కాస్పదంబు లై • వెలయుచుం

దత్పురోద్యానములు నిరం♦తరపరాగ, పుష్పరసవృష్టిశీతల♦భూతలములు. 226

వ. అట్టిదివ్యవస్తువైభవంబులఁగరంబుగనుపట్టునట్టియాపట్టణమధ్యప్రదేశంబునందు.

సీ. రవిచంద్రకోటితి♦రస్కారధౌరేయ, మహనీయదీప్తిసం♦పదలఁ బొదలి
వేదప్రసిద్ధమై♦ వెలయునద్భుతరత్న, మయసహస్రస్తంభ♦మంటపమున
మహితవిభూతియు♦గ్మవిచిత్రరూపమై, ధర్మాదినూరిపా♦దములతోడఁ
జెలువందుమాణిక్య♦సింహాసనమున సహస్రదళాఖ్యప♦ద్మంబునందు [సూఁ

తే. శేషతల్పాధిరూఢుఁడై ♦ సిరియు ధరయు,నీళయును భజియింపంగ ♦ లీలసా
గేవలభూరివిలాసాను♦భావభావి, తాఖిలాజాండవర్తనుం♦ డచ్యుతుండు. 227

తే. ఆసహస్రపత్రంబు పూ♦ర్వాది గాఁగ, సకలదళముల విమలాది♦సతులు నిలిచి
హరి భజింతురు చామర♦హస్తలగుచుఁ, గమలనిలయలీలావతా♦రములరీతి.

చ. అతులితభక్తిఁ బూర్వదిశ♦యందు ననుగ్రహ యన్వధూటి దాఁ
గుతుకము మీఱఁగాఁ బసిఁడి♦కుంచియ వైచుచుఁ గొల్వుసేయు సం
తతమును హస్తకంకణఝు♦ణత్కరణక్వణనంబు లవ్విభుగ్
జతన పరాకు స్వామి యను♦శబ్దములాగున నెచ్చరింపుచున్. 229

సీ. శయనాసనాంశుక♦చ్ఛత్రాదికంబులు, దాన యై ఫణికులో♦త్తముఁడు గొలువ
ధ్వజమువాహనము నీ♦వనయునాదిగఁబెక్కు,రూపమైగరుడుఁడా♦రూఢిఁగొలువ
వఱలువిద్యాధిదే♦వత యైనవేత్రంబు, పూని సూత్రవతీవి♦భుండు గొలువ
నారక్షకత్వ మిం♦పారఁ దత్పురిఁ గాచు, కుముదాదినిత్యసం♦ఘములు గొలువ

తే. భువనములదుష్టనిగ్రహం♦బునకుఁదాన,పాలు వడియున్నయాయుధ♦పంచకంబు
జయజయధ్వను లెసఁగంగఁ ♦ జారుపురుష, భావమునఁ గొల్వ నావిశ్వ♦భర్త [యు.

మధురగతిరగడ.

కెందమ్ముల నడఁ♦కించుపదంబులు, నిందువైభవము ♦ నేలునఖంబులు
గర మరు దగుచొ♦క్కపుజిఱుఁదొడలును, గరికరవిభవము♦ కాదనుదొడలును
బదియార్వన్నియ♦బంగరువలువును, మెదలెడితళుకుల♦మేఖలచెలువును
భువనజనకుఁ గను♦పొక్కిలివిరియును, దవిలి యురంబునఁ ♦ దనరెడుసిరియును
నరయ జీవమయ ♦ మగుకౌస్తుభమును, నెరయ వైజయం♦తీసౌరభమును
బ్రకృతిమయతఁ జొ♦ప్పడుశ్రీవత్సము, వికసిల్లఁగఁ బ♦ర్వెడుఘనవత్సము
నహంక్రియాత్మక ♦ మగుశంఖంబును, మహనీయమనో♦మయచక్రంబును
దనర నొకవిచి♦త్రపుసోయగమును, ననుపుపఱచుహా♦స్తాంబుజయుగమును
నురగతల్పమున ♦ నూఁదినకరమును, బరఁగినజానువు♦పై నొకకరమును
నవ్యమకరకుం♦డలసువిలాసము, భవ్యకపోల♦ప్రకటితహాసము
పవడమును గణిం♦పని నెమ్మోవియు, నవచంపకనిభ♦నాసికఠీవియుఁ
దెలిదమ్ముల నగు♦తీరునయనములు, పొలు పలరెడుకను♦బొమలచెలువములు

కనుఁగొన నింపగు♦కస్తురినామము, ననుపమాన మగు♦నలకస్తోమముఁ
గలకల నగుచ♦క్కనివదనంబును, ధళధళ మనుర♦త్నకిరీటంబును
ననుకృతజలధర ♦ మగువర్ణంబును, నినకోటుల నగి♦యెడు తేజంబును
గలుగుదివ్యమం♦గళవిగ్రహమున, నలరుభక్తిని♦త్యానుగ్రహమునఁ
బరఁగురమావిభుఁ ♦ బరమపదేశ్వరు, నిరవద్యాత్మకు ♦ నిత్యు నిరీశ్వరు
నజు నచ్యుతు హరి ♦ నఘసంహారుని, ద్రిజగన్నాథుని ♦ ద్రిగుణవిదూరుని
నఖిలశేషిఁ గరు♦ణైకపరాయణు, నిఖిలవేదవ♦ర్ణితు నారాయణుఁ
గొలిచి నిత్యము♦క్తులు ప్రమదంబున, నలరుదు రక్కడ ♦ నతివిభవంబున. 231

వ. అందు. 232

సీ. తనవిలోచనసంజ్ఞ ♦ ధవునకు భువనస, ర్గముఖక్రియాచార్య♦కంబు నడుపఁ
దనవిలాసంబు కాం♦తునకు శృంగారసా, మ్రాజ్యనీతిధురీణ♦మంత్రి గాఁగఁ
దనసర్మలీల నా♦థునకు దశాకృతి, ప్రకృతికాసూత్రధా♦రత వహింపఁ
దనముద్దుఁబల్కు భ♦క్తివితానవాత్సల్య, కర్ణికారవికాస♦కారణముగ [బిడ్డ
తే. నఖిలకళలందుఁ దోడునీ ♦ డగుచు మెలఁగు, నధిపునకుఁ బాలమున్నీటి♦యాఁడు
యరిది మక్కువ టెక్కువ ♦ యవిరతంబు, నురుమడింపక యతఁడు ద ♦ న్నుప [చరింప.

ఉ. ఆజగదేకమాత తగు♦నట్టిప్రసంగవశంబునన్ సము
ద్వేజకభూరిసంసృతిన♦వీనదవానలతప్యమానసా
నాజనకోటిఁ బ్రోచుకరు♦ణారస మాత్మఁ గడుం దొలంక నీ
రేజదళాక్షుఁ జూచి మృదు♦రీతి దలిర్పఁగ నప్పు డిట్లనున్. 234

క. దేవా యిపు డొకయర్థము, దేవర నడుగంగ బుద్ధి ♦ దివిరెడు మిగులన్
నావిన్నపముఁ బ్రసాద, శ్రీ వెలయఁగ నొకటి యవధ♦రింపఁగ వలయున్. 235

ఉ. ఈభువనంబు లెల్ల సృజి♦యింప భరింప హరింపఁ గర్తవై
శోభిలువాఁడ వీవ మధు♦సూదన యంబుజసంభవుండుఁ జే
తోభవవైరియున్ గరిమము♦తో భవదీయకృపాసమర్పిత
ప్రాభవులై కదా కనిరి ♦ పన్నడ సర్గలయాధికారముల్. 236

తే. జీవకోటుల నుభయక♦ర్మావళీఫ, లానుభవమున దరిఁ జేర్ప ♦ నాత్మఁ దలఁచి
నీవు బ్రహ్మాండసృష్టిర♦క్షావిలయము, లిట్లు గావింతు వని నుతి♦యించు శ్రుతులు.

ఆ. అదియుఁగాక మొదలు♦తుద లేనిసుకృతదు, ష్క్రియలుభోగమునఁ ద♦రింపరాని
యకట యాత్మబోధ♦నార్థమై వేదశా, స్త్రములు గలుగఁ జేసి ♦ తమలకృపను.

ఉ. అట్టిశ్రుతిస్మృతుల్ దెలుపు♦నట్టియుపాయము నాదరింప కె
ట్టెట్టు చరించి ముక్తి కెడ ♦ యైనజనంబులఁ బ్రోచుసత్కృపన్
నెట్టన రామకృష్ణముఖ♦నిర్మలమూర్తులు దాల్చి తీవు ని
న్నెట్టు నుతింపనేర్తుఁ బర♦మేశ నకారణసత్కృపాపరున్. 239

ఉ. ఇంచుకయేని వేసరక • యీగతిఁ జెక్కిలి గొట్టి పాలు ద్రా
గించువిధంబునన్ బలిమిఁ • గేశవ నీవు హితం బొనర్చుచో
నెంచఁ గృతార్థుఁ డొక్కఁ డొకఁ • డింతియె కాని సమస్తజీవులం
గొంచక యంతకంతకును • గ్రుంకెద రుగ్రభవార్ణవంబులోన్. 240

క. ఇది యెంతయు నీమాయా, భ్యుదయవిలాసంబు దెలియఁ • బురుషోత్తమ నీ
మదిలో నెయ్యది దలఁచిన, నొదవక మాన దని తోఁచు•చున్నది నాకున్. 241

ఉ. కావున నెల్లజీవులకుఁ • గారుణికోత్తమ నీయనుగ్రహ
శ్రీవిభవంబుచే నమృత•సిద్ధిగఁ గోరెద సర్వశేషి వా
దేవరకున్ విభేదము మ•దిం గలదే యొకకొందఱన్ భవా
భావముఁ బొందఁ జేయ భవ•బంధులఁ గొందఱఁ జేయ నచ్యుతా. 242

వ. అని యివ్విధంబున సకలరక్షణార్థంబుగాఁ బరమకరుణావేశకలితహృదయ యగుచుఁ బలుక తననెయ్యంపుఁదొయ్యలితియ్యంపుఁబలుకుల కయ్యంబుజాక్షుం డిచ్చ మెచ్చుచు నత్యాదరంబున నమ్మత్తకాశినిఁ బ్రసాదమేదురదరహసితలోచనంబుల వీక్షించి. 243

క. జనకునకంటెను జననికిఁ, దనయులపై వత్సలత్వ•ధర్మము మిగులన్
ఘన మండ్రు గాన నీకే, యనుపమకారుణ్య ముచిత • మరవిందముఖీ. 244

ఉ. అంబురుహాక్షి నీపలికి•నట్ల యసంకుచితప్రభావధా
ర్ష్ట్యంబున నేఁ బ్రవర్తిలుట • సత్యమ యైనను వారివారిక
ర్మంబులు చూడ కందఱ స•మంబుగ నెవ్విధిఁ బ్రోవవచ్చు నెం
దుం బరికించి చూడ గుణ•దోషవివేక మనార్యకృత్యమే. 245

వ. ఆర్యానార్యకర్మంబు లేను బ్రియాంగంబులుగాఁ గొనుటకును దదుభయవ్యవస్థానిమిత్తంబై వేదరూపాజ్ఞ లోకంబున నిలుపుటకును గారణంబు మత్స్వాతంత్ర్యంబ కావున వారివారికర్మంబులవెంబడినె యేను శుభం బొనరించుట స్వాభావికం బగుఁ దెలిసికొమ్మని యిట్లనియె. 246

క. విను మట్లైనను శుభవ, ర్తన కించుకబుద్ధి జనుఁడు • దలకొల్పినమా
త్రన యది యే నీడేర్పుచు, ఘనకారుణ్యమునఁ బ్రోతుఁ • గంజదళాక్షీ. 847

చ. సుకృతములందునుం బరమ•శోభనమైనమదర్చనాదిసి
ద్ధికి ధరణీజనంబులమ•దిం దలకొల్పిన కాదె యేఁ గృపా
ధికత దశావతారసము•దీర్ణవిహారము పూనుటల్ దురా
త్మకులకుఁ దన్మహామహిమ•దర్శనమున్ వృథ యేమి సేయుదున్. 248

వ. మఱియును. 249

క. అమృతపదప్రాప్తి కుపా, యములను మత్పూజనాదు • లఖిలజనులకున్
సమకూర్పనె యుండుదు ని,త్యము శ్రీరంగాదిదివ్య•ధామములందున్. 250

తరల. ఇదియుఁ జాలక యింకనుం గృప • నెల్లజీవులఁ బ్రోవ నీ
మదిఁ గడుం దమకించితేనియు • మానసంబున నాకు స
మ్మదమ మిక్కిలి యెంచి చూడ స•మస్తజీవదయాళుతా
భ్యుదయ మెవ్వరి కింపు గాదు ప•యోజపత్రవిలోచనా. 251

వ. కావున నీప్రార్థనంబునం జేసి యిప్పు డానర్చవిశేషంబు విను మట్లు లోకానుగ్ర హార్థంబుగా నేను నిత్యసన్నిధిస్థానంబులుగా నంగీకరించినశ్రీరంగకాంచీవేంకటా చలాహోబళపురుషోత్తమాదిదివ్యస్థలంబుల కరిగి సేవింపనోపకున్న నుదమయు న్నచోటనే యుండి తత్తద్దివ్యదేశనివాసు నన్ను నిజేచ్ఛానుసారంబునఁ దలంచి కేలుమొగుచువారికి సంసారంబు నుద్ధరింపఁ జేయుదు నని యానతిచ్చిన సంత సిల్లి యదియె చాలు నని యమ్మహాదేవునిదీనవాత్సల్యంబు ననేకప్రకారంబుల సన్నుతించె నని చెప్పి మధురలాలస యాకళాపూర్ణమహారాజుఁ గనుంగొని య ది యిప్పుడు మీర లడిగినభవదీయపూర్వజన్మవిరచితలక్ష్మీనారాయణసంవాదక థాప్రకారంబు దేవరప్రశ్ననిమిత్తంబున నిశ్శ్రేయససులభోపాయంబు దొరికె నేఁడు సుదినం బయ్యె మదీయజన్మంబు సఫలం బయ్యె నని పలికి శ్రీరంగాదిదివ్య దేశమాహాత్మ్యంబునకు వెఱఁ గందుచు నింత భక్తవత్సలుండవే యని పరమ పురుషు నఖిలలోకైకనాథు నారాయణుఁ దలంచి ప్రణమిల్లెఁ గళాపూర్ణుండును దదాదిగా నత్యాదరంబున విష్ణుసేవ గావింపుచు ధర్మమార్గంబున రాజ్యపరి పాలనంబు సేయుచు. [భుల

తే. సమ్మదము మీఱఁ దనయగ్ర•జాయయందు,మధురలాలసయందు న•మర్త్యని
సుతులఁ గాంచెఁ గ్రమంబున • సుప్రసాదుఁ, డనఁగ సరసుఁ డనంగఁ బెం•పారు [ఘనుల.

క. వల పమరఁగ నవవర్షం, బులసతిఁ దనకేళికొదవి • భోగక్రియ నిం
పల రెడునట్లుగఁ జేసెం, దలఁపఁగ నిది చిత్ర మనఁగ • ధర నితఁ డేలెన్. 254

తే. ఆయిలాతలవిభుమహా•నీయకీర్తి, పుండరీకంబుఁ బాయక • యుండులక్ష్మి
వేడ్కఁ దాల్చినసంపంగి•విరులబంతి, కరణిఁ గాన్పించుబ్రహ్మాండ • మరసిచూడ.

ఉ. ఆయవనీశ్వరుర్విమతు • లాజి నెదుర్కొనుపాటివారు లే
రేయెడఁ గల్గినన్ రణము • లించుక తద్బలపక్షకోటికిన్
జేయఁగ లేరు చేసినను • జృంభితతన్మదకుంభికుంభవ
శ్యాయతనిర్ఝరీకుచము•లం దయవిన్న ఖఘాతమాత్రముల్. 256

శా. తద్ధాటీసమయంబులం జటులగం•ధర్వాళిపాదాహతి
ప్రోద్ధూతక్షితిధూళి నింకెడుమహాం•భోధిన్ ద్విషన్మండలీ
శుద్ధాంతప్రమదావిలోచనము లం•శుప్రౌఢిచేఁ గ్రమ్మఱన్
వృద్ధిం బొందఁగఁ జేయుమీనసఖతా•విఖ్యాతిసార్థంబుగన్. 257

ఉ. రూపవిలాసవైభవని♦రూఢిన కా దసమాస్త్రకౌశలుం
డాపృథివీశుఁ డొండొకక్రి♦యం బరికించిన మన్మథుండ యు
ద్దీపితకాంతుఁ దద్ఘనుఁడు ♦ ధీరవిహారముచేత శాత్రవ
క్ష్మాపతులన్ నిలింపపుర♦కాంతల నొండొరుతోడఁ గూర్చుటన్. 258

ఉ. ధీరుఁడు శూరుఁ డక్షయవి♦తీర్ణవిహారుఁడు బంధులోకమం
దారుఁడు నీతిమార్గసము♦దారుఁడు లోకపవిత్రకీర్తివి
స్తారుఁడు దోషదూరుఁడు ని♦తాంతగభీరుఁడు నిత్యశోభనా
కారుఁడు ధర్మసారుఁ డవి♦కారుఁడు తజ్జనపాలుఁ డెయ్యెడన్. [షణుండు

తే. అతనిగుణము లెన్నఁగఁ జతు♦రాస్యుఁ డైన,నచతురాస్యుండు ధిషణుండు ♦ నధి
ధర నహీనుండు హీనుండు ♦ దక్షముఖులు, దక్షముఖులను మఱివేఱ ♦ తడవ [నేల.

ఉ. పూర్ణసమస్తసద్గుణవి♦భూషితుఁడై పొలుపొందు నాకళా
పూర్ణకథల్ వినం జదువఁ ♦ బొల్పుగ సంతతివైభవాదివి
స్తీర్ణశుభంబు కల్మి కజ♦దీవన మున్నది గల్గెఁ గాన నా
నిర్ణయమార్యు లెల్ల మది ♦ నిల్పి వినుండు పఠింపుఁ డింపుతోన్. 261

ఉ. భవ్యత నెల్లదేశములఁ ♦ బ్రస్తుతి కెక్కుచు మీఱి యిమ్మహా
కావ్యము సుప్రసిద్ధ మగుఁ ♦ గావుత నిత్యము సర్వలోకసం
స్తవ్యనిజస్మృతిన్ వెలయు♦తాండవకృష్ణకృపన్ బవిత్రశా
స్త్రవ్యసనాతిధన్య మగు♦సజ్జనకోటియనుగ్రహంబునన్. 262

శా. శ్రీరోచిష్ణుకటాక్షవీక్షజయల♦క్ష్మీసంతతాశేషయో
గ్యారాజద్భుజ యారువీటిపురబు♦క్కక్షోణిపాలాన్వయ
క్షీరాంభోనిధికౌస్తుభాయితమహా♦స్థేమోదయప్రస్ఫుర
న్నారక్ష్మావరపాత్రగోత్రతిలకా ♦ నంద్యాలకృష్ణాధిపా. 263

క. శోభితవైభవరూపమ, నోభవ కొండాంబికాత♦నూభవ భూతి
శ్రీభవ పరిశమితారి, ప్రాభవ బుధవర్ణ్యమాన ♦ రామసమానా. [త్రా

వనమయూరము. శైలవరధీర నిజ♦సంగరపరిత్రా, ణాలఘువిచారసక♦లాంగనుతగో
పాలనవిహార యవి♦భంగజయయాత్రా, శీల నగధీర నర♦సింగవిభుపుత్రా. 265

గద్యము. ఇది నిఖిలసూరిలోకాంగీకారతరంగితకవిత్వవైభవపింగళియమరనార్య
తనూభవసౌజన్యజేయసూరయనామధేయప్రణీతం బయినకళాపూర్ణోదయం
బనుమహాకావ్యంబునందుఁ బ్రబంధపరిపూర్తిశోభనం బైనయష్టమాశ్వాసము
సర్వంబును సమాప్తము.

శ్రీ కామేశ్వర్యర్పణమస్తు.

